
కథలు

4



కాశీమజిలీ కథలు

1 వ భాగము	వర్మప్రసాదుల కథ	20-00
2 వ భాగము	అదృష్టదీపుని కథ	20-00
3 వ భాగము	మందారవల్లి కథ	20-00
4 వ భాగము	విజయభాస్కరుని కథ	20-00
5 వ భాగము	శంకరుని కథ కాదంబరీ మహాశ్వేతల కథ	20-00
6 వ భాగము	భోజుని కథ	20-00
7 వ భాగము	విభీషణుని కథ	20-00
8 వ భాగము	దత్తకాదుల కథ	20-00
9 వ భాగము	విక్రమార్కుని కథ	20-00
10 వ భాగము	నారదుని కథ	20-00
11 వ భాగము	ప్రహ్లాదుని కథ	20-00
12 వ భాగము	పుండరీకుని కథ	20-00

శ్రీ ర :
శ్రీ విశ్వేశ్వరాయనమః



కాశీమజిలీకథలు

నాలుగవ భాగము

ఇది గోదావరీ తీరస్థితంబగు
రాజమహేంద్రవరంబున నివసించియున్న

బ్రహ్మశ్రీ మధిర సుబ్బన్న దీక్షితకవిచే

రచింపబడినది

పుట్టగుంట వీరయ్యా చౌదరి
అరండల్ పేట : : విజయవాడ - 2
చే ప్రచురింపబడినది

1983
[వెల : రూ. **20-00**



కాశీమజిలీ కథలు
నాలుగవ భాగము

విజయభాస్కరుని కథ

రచన :

బ్రహ్మశ్రీ మధిర సుబ్బన్న దీక్షితకవి

ముఖచిత్రం :
బాపు

ప్రచురణ :
జనవరి : 1983

ముద్రణ :
శ్రీ లక్ష్మీ గణేష్ ప్రింటర్స్,
విజయవాడ - 12.

ప్రతులకు :
డీలక్స్ పబ్లికేషన్స్
విజయవాడ-2

వెల : రూ. 20-00

నా సహాధ్యాయి మధిర సుబ్బన్న దీక్షితకవి సర్వవిధముల ధన్యుఁడని వ్రాయుటకు మిగుల సంతసించుచున్నాను. అతఁడు నాతో మును మున్ను కొన్ని గ్రంథములు గౌతమీ మాహాత్మ్యము లోనగునవి. వ్రాసియుండియు నిపుడు కాలాను సారముగాఁ గథలు వ్రాయుటకుఁ బ్రారంభించినాఁడు. చిన్నతనములో నుబుసుపోకకుఁ జెప్పుకొను కథలను బుచ్చుకొని "కాశీమజిలీలు" అను పేరుతోఁ జమత్కరించి కథా సంవిధానముం జతపఱచి మొదటి భాగముఁ బ్రచురించి ప్రకటించినాడు. అది ప్రజల మదులనాకర్షించినది. ద్వితీయ తృతీయాది భాగములు వ్రాయుటకు బ్రోత్సాహము గలిగించినది. ఇప్పటికి పన్నెండు భాగములైనవి. నేనీ కథలను పూర్ణముగఁ జదువ లేదు గాని యే భాగములోనో యొకటి రెండు కథలు మాత్రము చదివితిని. అది చదివినప్పుడు నాలో నాకే పరమాశ్చర్యము గలిగినది. నా సహాధ్యాయి విషయము నేను జెప్పుట కొంతవరకు దగదేమోకాని పింగళి సూరనార్యుని కళాపూర్ణోదయ కథకుం బోలె మనోహరత్వముం గలిగించినది. ఇట్లు నాబోట్లు వ్రాయుటకుం బూని కృత కృత్యులుగా లేరనియే నా నిశ్చయాభిప్రాయము. ఒక్కొక్క పురుషున కొక్కొక్క దానిలోఁ బ్రావీణ్యము గలుగుననుట నిశ్చయము. వాని కథ లుపకథలతోఁగూడి యొక పెద్దగొలుసువలె మనోహరములై యుండును. ఆ కథలలో ననేక నీతులు, ధర్మములు, ఆచారములు, శృంగారాదిరసములు, అధ్యాత్మావబోధక ప్రదర్శనములెన్నో యుండును. ఇవి సర్వజనాదర పాత్రములగుటయే నా చెప్పిన మాటలు సత్యములను టకుఁ దార్కాణమగుచున్నవి. గద్యశైలియు సుబోధమై పండితపామర హృద్యంబగు చున్నయది. ఈ కథలు బృహత్కథాదులవలె జగద్విఖ్యాతి గాంచుగాకయని కోరు చున్నాను.

ఇట్లు,

శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి

బ్రహ్మశ్రీ పండిత మధిర సుబ్బన్న దీక్షిత కవిగారిచే రచియింపబడిన కాశీమజిలీ కథలు చదివి యానందించితిని. మృదుమధుర శైలిగలిగి నీతిబోధకములగు పద్యములతో నొప్పుచు బండితపామరజన మనోహరమై తగు నీ కథల విషయమై యభిప్రాయమీయ మే మనస్థలమయ్యు దత్కథాపఠన సంజాత హర్షాతిశయమే యిట్లు వ్రాయుటకుఁ బ్రోత్సాహపరచినది.

ఈ కథలు ప్రారంభించిన తరువాత నెంత పనిలోనున్నను చివరవరకు చదివినంగాని విడువకపోవుటయే యిందలి రసాధిక్యము ప్రఖ్యాతమగు చున్నది. ఇందులకు లోకమే ప్రమాణము. వీని కథలని సామాన్యముగాఁ దలంపరాదు. శంకరా చార్యాది మహాపురుషుల చరిత్రములిందు వర్ణింపబడుటచే నిదియొక పురాణగాథా కోశ మని చెప్పుట సమంజసము. ఈ కథ లాంధ్రయోషకు నూత్నభూషా విశేషములై యొప్పుచున్నవని రూఢిగా చెప్పుచున్నాను.

ఇట్లు,

కావ్యనిధి శ్రీ చెలికాని లచ్చారావు

కొలఁది దినములనాఁడు దయాపూర్వకముగ నొసంగిన కాశీమజిలీలు అను పేరుగల భవద్విరచిత గ్రంథము నాకొసఁగుచు వీనిని జదివి యభిప్రాయమును దెలుపవలసినదియని సెలవిచ్చియున్నారు. తదేకదృష్టితో దద్గ్రంథము నందలి కొన్ని కథలను జదివితిని. అవి కేవలము కథలవంటివేకాక వ్యాకరణాదిశాస్త్ర సాంప్రదాయము నందేమి యలంకారాదుల యందేమి మన ప్రాచీనకావ్యముల కించుకయుఁ దీసిపోక పాఠకులకు మంచి సాహిత్యజ్ఞాన మలవఱుచుటకుఁగడుంగడుఁ దగియున్నట్లు గ్రహింపఁగల్గితిని.

ఇట్లు,

శతావధాని చెళ్ళపిళ్ళ వెంకటశాస్త్రి

"కథావినోదమేయని మహర్షులు దాని జతుష్షష్టి విద్యలలో బరిగణించి యనుశాసించి అభివృద్ధి పరచిరి. ఇట్టి కథావినోదము వినోదమాత్ర ఫలజనకముగాఁ ధర్మాదిసాధనోపాయ మహత్తరంబగుట సర్వజనవేద్యమే.

కాశీమజిలీకథా నిబంధనము సర్వజన చిత్తాకర్షకంబనుటకును సందియము లేదు. దీనిలో రసాభావ పుష్టియు గథాసంధాన కౌశల మట్లుండ జతుర్విధ పురుషార్థ తంబులగు మహాకవి వాఙ్మయములోని నవరత్నముల సాధారణ కథా కథనధోరణిలో వెదజల్లబడి యుండుటచే నివి పండితులకును, గావ్యకర్తలకును గూడ బరిశోధేన్వేషణ క్షమంబులని నిస్సంశయముగాఁ జెప్పవచ్చును. ఇందు బారమార్థికులకు దప్ప సామాన్యులకు రుచింపని శంకరాచార్య చరిత్రము అతిరసవంతములుగా బరమార్థబోధకంబులుగ కథాధోరణిగా గూర్పబడినవి."

విశ్రాంతి చింతావినోదులకు జన్మజీవన తరణోపాయంబగు తీయనియౌషధంబువలె నుండు నీ గ్రంథరాజమెంత పెద్దదిగానున్నను విసుగులేక యుత్తరోత్తర సంపుటముల కెల్లరును వేచియుందురని నిశ్శంసయముగా జెప్పవచ్చును.

ఇట్లు,

మానవల్లి రామకృష్ణకవి *M.A.*

"శ్రీమత్పండిత మధిర సుబ్బన్న దీక్షితులు గారిచే రచింపఁబడిన "కాశీ మజిలీకథ" లను పేర నొప్పు కథాసముదాయ మింత కాంధ్రదేశమంతయుఁ జక్కఁగా నెఱింగినదే కావున నేను ప్రశంసింపవలసిన యావశ్యకత లేదు. ఆ గ్రంథముల కిడిన కేవలనామము సహితము మనసుఁ బవిత్రమైన భావమును హృదయమున నుత్పాదింపఁ జేయుటయేకాక పూర్వకాలమున రాకపోకలకు మనకువలె సౌలభ్యములు లేకుండియుఁ గ్లేశపరియైన మన పెద్దలు కాలినడకతో పుణ్యపట్టణమైన కాశిని దర్శించి రాఁగలంత భక్తిశ్రద్ధలు వహించి యుండిరను నాశ్చర్యము గలిగించుచున్నవి. జనసమూహముల నాహ్లాదింపఁజేయుటకుఁ గథాకథనము మన హిందూదేశములో నతిప్రాచీన విద్యయే. దానికి రెండువిధముల ప్రయోజనము గలదు. ఈ కథలు ధర్మపరాక్రమసుగుల తత్త్వ ప్రభావముల నుపదేశించుటయేకాక అప్పటి దీర్ఘకాల మార్గాయాసమును యాత్రికసంక్లేశమును దొలఁగించుచుండును. మతవిషయమునను ఆధ్యాత్మిక విషయమునను విశ్వాసములేక శంకాకళంకితమగు నేఁటికాలమున స్వభాషలో సులభశైలి వ్రాయఁబడిన యీ కథలు హిందూదేశమున నాదియగు వేదశాస్త్ర పురాణాది విద్యాప్రపంచమున నేడియేది శ్రేష్ఠమో శాశ్వత స్మరణీయమో దానినెల్లఁ దప్పక బునరుజ్జీవనము చేయుచున్నవి. ఇవి యవనయామినీ వినోదకథలలోని చమత్కృతి ప్రభావము చూపుచున్నను శబ్దరచనయందును, భావముల యందును అశ్లీలధర్మసాంకర్యాది దోషములు లేక భాసిల్లుచున్నవి. కథలకిచ్చిన పేరును, సంవిధాన ధోరణియు సమస్తవిషయ సంగ్రాహకమగుటచే యల్లే కొనసాగుచుండిన యెడల నిది తప్పక హిందూపురాణ గాథాకోశమై సర్వవాఙ్మయమున కాదర్శమై యొప్పుననుట యసాధ్యముగాదు.

ఇట్లు,

బ్రహ్మశ్రీ శ్రీమాన్ **యమ్. కృష్ణమాచారి**

M. A. M. L. P. H. D.

విషయసూచిక

శ్రీ ర స్తు

శుభమస్తు — అవిఘ్నమస్తు

కాశీమజిలీ కథలు

నాలుగవ భాగము

ముప్పది నాల్గవ మజిలీ

క. శ్రీమణిసిద్ధ యతీంద్ర
స్వామి సమీహితమనీష ఛాత్రసమేతుం
డై ముప్పది నాల్గవమజి
లీ ముదముసఁ జేరి యచటఁ గాలింపఁ భక్తిన్.

ఏ ప్రణవమంత్ర మహిమను విహారంబునంత్తె జపావసాన సమయంబున నాఁ డుపవాసదినం బగుటఁ దీరికగాఁ గూర్చుండి యంతయు మున్ను వింటలంబాంచ జరిగిన గోపకుమారుని రాక నరయుచుండెను.

అంతలో నా గోపాలుం డా గ్రామము నలుమూలలు దిరిగినాఁడు. తన కేదియు వింతగఁ గనబడమిఁ బరితపించుచు గురు సన్నిధికి వచ్చి నమస్కరించి స్వామీ, మనమిల్లు వెడలిన తరువాత నింతపాడు మజిలీ యొందునులేదు. ఈ గ్రామముకన్న నరణ్యమే మేలు. గ్రామ మంతయుఁ బదిసారులు తిరిగితిని. మీ మ్మడుగుట కెచ్చట నే విశేషము గనంబడలేదు. పోనిండు. ఇది పుణ్యదినము. ఊరక కాలాహరణము చేయనేల ? కాశీవిశేషంబులఁ జెప్పి నన్ను గృతార్థుం జేయుఁడని ప్రార్థించెను.

అప్పు డయ్యతిపుంగవుండు సంతసించుచు వానికి విశ్వేశ్వర మహాత్మ్యమును, అభిషేకప్రభావము, పూజామహిమ లోనగు విశేషంబులన్నియు నితిహాసపూర్వకంగా వ్యాఖ్యానించెను. వాఁడు తత్కాలం బాలించి యంచిత వినయంబుతో స్వామీ, మీరు [illegible]

లభింపదుగదా. కాశీయాత్రవలన మీరు సుడివిన ఫలంబు నాకెట్లు వచ్చునని యడిగిన విని యయ్యతీంద్రుండు గోపా! నీవందులకు జింతింపఁబనిలేదు. పంచముఁయుక్కా తక్కిన వారలవారందఱు విశ్వేశ్వర మహాలింగమునకు నభిషేకాద్యర్చనలు స్వయముగాఁ జేసికొనవచ్చును. తదభిషేకపుణ్యలాభంబు నీకునుం దప్పక లభింపఁగలదు. అని పలికిన విని యప్పుమాచుం డిట్లనియె.

ఆర్యా! దీన నాకొక్క సందియము గలుగుచున్నది. వినుండు. ఇదివఱకు మా గ్రామములో నేనును మఱికొందఱు గోపాలురును బసవులను మేపుచుండగా సాయంకాలమునఁ బెద్ద గాలివాన వచ్చినది. పాషాణములవలె వడగండ్లు పడినవి. కవచలతో గృమ్మరించినట్లు వర్షము గురియఁదొడగినది గాలివేగ మిట్టిదని చెప్పలేను. అట్టి సమయమున మేమందఱము పసవులను విడిచి గ్రామాభిముఖముగాఁ బరుగిడి పోయితిమి. వానతాకుడు బలముగనుండి విత్తాసపడి యూరిబయటనున్న శివాలయము తలుపులు తెఱచుకొని దానిలో దూరితిమి. ఆ దినమున సర్పదంష్ట మా పుణ్యావశమునఁ తాళముచెవుట మరచెనఁట.

ఆ గుడిలోఁ బెద్దదీపము వెలుగుచున్నది. లింగము దాపున నరటిపండ్లు టెంకాయముక్కలు లోనగుపదార్థము లున్నవి. గాలి యించుకయైన లోనికి సోకమింజేసి వెచ్చగా నున్నది. మేము మిగుల సంతసించి తడిగోచు లూడఁబారవైచి యా ఫలము లన్నియుం దిని యాకలి యడంచుకొని యా స్వామిదయచే దెల్లవారు వఱకు హాయిగాఁ బరుండి నిద్రపోయితిమి.

అంతలో సర్పదుండు తాళముమాట జ్ఞాపకమువచ్చి తెల్లవాఱకపూర్వమే యా గుడికి వచ్చెను. మే మందు నిద్రపోవుచుంటిమి. మమ్ము దొంగలగా భావించి వెగముపోయి గ్రామస్థుల దీసికొనివచ్చెను. వారు మమ్ములేపి మావలన యదార్థము తెలిసికొని దండించి విడిచిపెట్టిరి.

మే మాగుడిలో చూచి లింగము సోకినందులకు నాలుగు దినంబులు నైవేద్యము మానిపించి పిమ్మట నా ప్రాంతమందలి పెద్ద పెద్ద బాపనయ్యల రప్పించి మూడుదినంబులు మ్మతంబులం బదువుచు సంప్రోషణ చేసి సంతర్పణఁ గావించిరి.

అయ్యా! పల్లెటూరి గుడిలింగమునకే యింతనియమము గలిగి యుండఁ ద్రిభువన ప్రసిద్ధిం[illegible] విశ్వేశ్వరలింగమున కట్టినియమ మేమిటికిలేదు; దానికెట్టిదో కారణ[illegible]వదు; తద్వృత్తాంతము వక్కాణింపుఁ డని యడిగిన విని యయ్యతీంద్రుం డవ్విషయమునడరునఁ దెలియనీయనందే నమ్ముదని మ్రోలనిడికొని దన్నులు మూసి [illegible] తద్వృత్తాంతమంతయు సంతఃకరణగోచరము చేసికొనియెను.

అప్పు [illegible] మండపమును చేయుచు గోపా! నీ పుణ్యము మంచిది. దీన మంచిదే మాట తటస్థించినది. నీ ప్రశ్న మూలక [illegible] యొకకథ నిట్లు చెప్పఁదొడంగెను.

పండితరాయలకథ

కాశీపురంబునఁ బండితభట్టను బ్రాహ్మణుఁడు గలఁడు. అతండు సకల విద్యలయందును సమగ్రమైన పాండిత్యము సంపాదించి పెక్కు విద్వత్సభలలో విజయమును గైకొని మహోపాధ్యాయుం డను బిరుదము వహించెను. మఱియుఁ గాశీపట్టణంబునఁగల పండితుల నెల్ల నాతండే ముఖ్యుండై నానాదేశములనుండి వచ్చి చదివెడు విద్యార్థులకు బహూకారియై పెక్కండ్రు కీర్తి సంపాదించెను. అతనికిఁ గాశీ సభాపతి యను బిరుదము వచ్చినది. దానం జేసి నిత్యము సత్పురంబునకు వచ్చు లౌకికులును రాజులును ధనికులును వలసి దర్శనము తప్పకచేసి సన్మానించి యరుగుచుండిరి. అందుమూలమున నప్పండితుండు స్వల్పకాలములో వేలకొలది ధనముగలవాఁడై యొప్పెను.

తనకు ధనమున్నచోట సంతతి లేకపోవుట కొదువయున్నది. ఆ విప్రునకు కట్టకడ యవ్వనకాలముననే ప్రథమమునఁ బుత్రుండుదయించెను. ఆ శిశురత్న మద్భుత తేజంబునం బ్రకాశింపుచు నెల్లరకు నచ్చెరువు గలుగఁజేసెను. పండితభట్టు ఆ బాలునకు శిశుసంస్కారములఁ గావించి వేలకొలఁది ధనము పంచిపెట్టి విశ్వనాథుం డని నామకరణము జేసెను.

ఆ పండితునింట సంతతము శాస్త్రప్రసంగములు జరుగుచుండుట గావున నా శిశువు సంస్కృత భాషలోనే మాటలాడఁజొచ్చెను. ఆ విద్వాంసుఁ డా బాలు నైదవయేటఁ జదువవేసి కావ్యనాటకాది గ్రంథములు ప్రారంభించి చెప్పించెను. మిక్కిలి సూక్ష్మబుద్ధిగల యా కుమారుండు ప్రతుసుమంచనే గ్రహింపుచు నేడవయేఁడు ముగియు వఱకుఁ దర్కవ్యాకరణములయందుఁ బరిశ్రమ గలుఁగఁ జేసికొనెను. రూపమున మనోహరుండై బాల్యముననే శాస్త్రపరిశ్రమ జేయుచున్న యప్పిల్లవాఁ డెల్లవారి చిత్తంబుల లాగికొనుచుండఁ దల్లిదండ్రుల కోరికలు తీగెలు సాగుచుండెననుట యేమి యబ్బురము!

పండితభట్టు వానికి మిగుల వైభవముతో నుపనయనము జేయఁ బ్రయత్నపడుచున్నంతఁ గృతాంతుండుగూడ బాలుని జూచి వేడుక పడినట్లు నిజభవనాగంతకునిగాఁ జేసికొనియెను. ఆహా! యముండు కృత్యాకృత్యముల విచారింపఁడుగదా? సర్వజనమనోహరుండైన యా బాలుని మరణవార్తవిని కాశీపురంబున విచారింపనివారు లేరు. తల్లిదండ్రుల దుఃఖమేమని చెప్పుదును. పండితభట్టు ప్రాజ్ఞుండుగావున నెట్టకేలా శోకం బుపశమించుకొని కొన్ని దినములు చనినవెనుక గ్రమ్మఱ నింట యథాప్రకారముగా శాస్త్రపాఠములు జరుపుచుండెను.

పండితభట్టుభార్య సంతతము వానిగుఱించి చింతింపుచు గృశించియుండ నింతలోఁ దిరుగా గర్భవతియై యథాకాలమునఁ గుమారునిం గనినది. ఆ శిశువప్పు డుద్భవించినట్లు మొదటివానివలె నొప్పుటంజేసి వాఁడే తల్లిదండ్రుల శోకంబపనయింపఁ

దిరుగాఁ గడుపునఁ బడెనని యెల్లవారుం జెప్పుకొనఁ దొడంగిరి. పండితభట్టు వానికిని జాతకర్మాది క్రియలు నిర్వర్తించి వెనుకటివానిపేరే పెట్టెను. వాఁడు రూపంబుననే కాక విద్యాగ్రహణ సామర్థ్యంబునఁగూడ సోదరుం బోలియుండెను. తదీయసంభాషణ విలోకనాది విశేషంబులఁ దల్లిదండ్రులు గాలక్షేపము చేయుచు వెనుకటి దుఃఖము మఱచి సంతోషముతో నుండిరి. వానికిని దండ్రి యుపనయనము జేయఁదలంచుచుండు నంతలో నాబాలుండు నకాల మృత్యుదేవతా కరాళ జిహ్వాకబళంబయ్యెను. అప్పుడు తల్లిదండ్రులకుఁ గలిగినదుఃఖం బింతింత యని నుడువ నాతరముకాదు.

పిమ్మటఁ బ్రాజ్ఞులచేఁ నూరడింపఁబడి వారు వైరాగ్యవృత్తితోఁ గాలక్షేపము జేయుచుండిరి. ఆహా! దైవము కృతకల్పనలంజేసి లోకుల సంసారసాగరంబున ముంచుచుండును గదా. అంతలో వెండియుం బండితభట్టుభార్య గర్భవతియై పుత్రునిం గనియెను. ఆ సమయంబునఁ దల్లిదండ్రులు మృతిదినంబోలె నేడువఁదొడంగిరి. ఆ ధ్వనివిని చుట్టుపక్కల వారువచ్చి యయ్యా! సంతోషసమయంబున నిట్లు విచారించెదరేల, చెట్టునంబుట్టిన కాయలన్నియును నిల్చునా? అందఱు నొక్కరీతియే యగుదురా? ఈ ముద్దుబాలుండు చిరకాలము బ్రతుకును. ముఖలక్షణము లట్లున్నవని యూరడించిరి.

వారిమాటలం జేరి వారు విచారముడిగి తదనంతర కృత్యములం గావించిరి. ఆ బాలుఁడు దినదినప్రవర్ధమానుండగుచు ముద్దుమాటలచేత జూపులచేతను వారి హృదయము లాకర్షింపుచు వెనుకటి దుఃఖమును మఱుఁపజేసెను. ఈ తేప వీఁడు బ్రతుకునని తల్లిదండ్రుల కాసఁగలిగించుచు నాబాలుఁ డేడేఁడులు పెరిగి యెనిమిదవ యేఁడు ప్రవేశించినతోడనే కాలధర్మము నొందెను.

ఆ దుఃఖము వారికిఁ బరిపాటియైనదిగావున నప్పుడంతగా బాధింపలేదు. పండితభట్టు పుత్రునివిషయమై నిరాశఁ జేసికొని భార్యకుఁ బోధించి విరక్తుండై కాలము గడుపుచుండ వెండియు నతనిపత్ని యంతర్వత్నియై యథాప్రకారము పుత్రరత్నముఁ గనియెను. వాని మృతప్రాయునింగాఁ దలంచి తల్లిదండ్రులు జాతకర్మాది విధు లేమియుం జరుపక విధిలేక పెనుచుచుండ నా బాలుండు సర్వజనదర్శనీయుండై యేడేఁడులు పెరిగి పరలోకంబునకరిగెను. ఈరీతిఁ గ్రమంబున బండితభట్టున కేడుగురు పుత్రులు జనించి యద్భుతకళామనోహరులై యేక ప్రాయంబున నుపనయనము సేయకమున్న కాలధర్మము నొందిరి. పుట్టిన పుత్రుండెల్ల నట్లు గిట్టుచుండుటంజూచి పండితభట్టు దానంబులు జపంబులు తర్పణములు హోమంబు లెన్నియేనిఁ గావించెను, గాని యించుకయు నుపయోగము లేకపోయినది.

ఎనిమిదవ గర్భమునకు నెలదప్పినప్పుడు పండితభట్టుభార్య గోలుగోలున నేడ్చుచు మగనిపైఁ బడి నాథా! యీ ప్రమాతివ్యథ నేను సైరింపనున్న దాననిది నాకు శరీరాయాసమునకంటెను దుఃఖమునకుఁ గారణంబగుచున్నది. ఏడ్గురు

ముద్దుబాలుర గోఁతంబెట్టితిని, పితృపవనంబంతయు మెఱకయగుచున్నది. కొంతవులు గలుగనేల, చావనేల? యిప్పుడే యీ గర్భంబున్ దిగిపోవు నుపాయం బాలోచింపుడు. మీరును నేను సుఖపడుదుమని పలికిన విని యా బ్రాహ్మణుం డిట్లనియె.

తరుణీ! పూర్వకృతము లెట్టివారలకు ననుభవింపక తీఱవుసుమీ! పశుపుత్ర గృహక్షేత్రాదులు ఋణానుబంధ రూపమునఁ బ్రాప్తించుచుండును. తొలి పుట్టువునందెట్టి ఘోరకృత్యములఁ గావించితిమో యిప్పు డనుభవించుచుంటిమి. అంతటితోఁగాక ముందరి జన్మంబులగూడ గష్టంబు లనుభవింపవలయునా? నీవు చెప్పినట్లు చేసితినేని భ్రూణహత్యాపాతక మనుభవింతుము, తటస్థులమై దుఃఖ మనుభవింపుచుండవలయును. ఇంతకన్నఁ బ్రారబ్ధమునకుఁ బ్రతీకారములేదు. సర్వధర్మముల నెఱింగిన నేనధర్మకృత్యంబుల నాచరింతునా? యని బోధించి భార్య నూరడించెను.

ఆనాతి ప్రసూతివేదనకుఁగాక పుత్రశోకం బనుభవింపలేక యెట్లైనఁ దన గర్భమును జెడఁగొట్టుకొను తలంపుతోనుండి చింతింపుచుండగా నొకనాఁడు ప్రాతఃకాలమున యవనసన్యాసి (ఫకీరు) యవన భాషతో దీవెనలం జదువుచు భిక్షార్థమై వారింటికి వచ్చెను.

పలువిధములగు రంగులుగల పూసలపేరు లురమున మెఱయ నల్లని యంగీలందొరగి నీలోష్ణీషముతో నొప్పుచున్న యతనివేషము చూచినవారికి వానియొద్ద నెద్దియో సిద్ధియున్నట్లు తోచకమానదు. వానింజూచి పండితభట్టుభార్య దాసీముఖముగా గర్భస్రావకమగు నోషధి నెద్దియేని నియ్యఁ గలవాయని యడిగినది. ఆ మాటవిని ఫకీరు నోరు గొట్టుకొనుచు అయ్యో! మేము ద్రోహకార్యములు చేయువారముకాము. మీ యజమానురాలి కట్టియవసర మేటికివచ్చినది? మగనాలికాదాయని యడిగిన నా పరిచారిక వారి వృత్తాంత మంతయు నతనితోఁ జెప్పినది. అప్పుడా ఫకీరు జాలిపడి యా మాట జెప్పకపోతివేమి? మీ యజమానురాలి నిచ్చటికిఁ దీసుకొనిరమ్ము. పరీక్షించి రక్ష రేకిచ్చెదను. ఈసారి తప్పక పుత్రుండు జీవించునని చెప్పిన విని యాదాది సమ్మోదమునొంది యా వృత్తాంతమంతయుఁ బండితభట్టు భార్యకుం జెప్పి యామె నతనియొద్దకు దీసికొనిపోయినది.

అప్పుడా ఫకీరు ఆమెంజూచి యవనమంత్రములతో దీవించుచు అమ్మా! నేను దైవముతోడుగాఁ జెప్పుచున్నాను. నా యిచ్చిన పూసలపేరు సంతతము నడుమునఁ గట్టికొని పుత్రుండు గలిగిన పిమ్మట నా బాలుని మెడయందుంచవలయును. ఆ పిల్లవానికి ఫకీరని పేరుపెట్టవలయును. రెండుపూటలయందు మసీదునకుఁ దీసికొనిపోయి యందు (నమాజు) దైవప్రార్థన జేయుచున్న యవనసన్యాసులచే దీవనలిప్పించుచు యవనవేదము (ఖురాన్) చెప్పించవలయును. అట్లు జరిగించితివేని మీ పుత్రుఁడు జీవించును. సందియముపలదు. నిప్పుగాని పలుకులని నిరసింపవలదు.

శపథముజూచి చెప్పుచున్నాను. నా మాటనమ్మి యట్లు చేయుండని యెన్నియో శపథముల జేసెను.

ఆ మాటలువిని యా యిల్లాలు మిక్కిలి సంతసించుచు ఫకీరూ ! మా కట్టి యదృష్టము పట్టునా ? అయ్యో ! చల్లనిమాటగాఁ జెప్పితివి. కానిమ్ము. నీ మాట ప్రకారము చేసిచూచెదను. నీ పుణ్యమువలననైన జీవించెనేని నీ శరీరమంతయు బంగారుపూసలపేరులు వేయింతు నిప్పుడు చెప్పనేల నీవును దైవమును బ్రార్థింపు చుండుమని పలుకుచున్నంతలో వీధినుండి పండితభట్టింటికి వచ్చెను.

అప్పుడామె మగనితో ఫకీరు చెప్పిన మాటలన్నియుం జెప్పినది. అతండు నవ్వుచు బాలుడాలు మనమిదివఱకుఁ జేసినవ్రతములు, నియమములు నింత యుపయోగపడినవికదా. ఇంక తురకదేవతలా మనల రక్షించువారు ? బిచ్చమునకై యెన్ని యేనియుం జెప్పుదురు వాని సత్యములని నమ్మవచ్చునాయని పలికిన నక్కలికి వెండియు నిట్లనియె.

నాథా ! మన దైవములకన్న తురకదైవములే మంచివారు. ఈ ఫకీరు బిచ్చము నిమిత్తము చెప్పినమాటలుగాలేవు. ఇప్పుడేమియు నిమ్మని కోరలేదు. పరోపకారపారీణు లన్నికులములలో నున్నారు. లోకములోఁగూడ నష్టపుత్రు లట్లు చేయుటయు నాచారమున్నదిగదా. ఓసం జెప్పెమి యట్లుచేసి చూచెదముగాక. మనపుణ్య మెట్లుండెనో యట్లు జరుగును. వీరి మాటలకు నాకుఁగొంచె మాసగా నున్నదని పలికిన యవ్విప్రుండు కానిమ్ము, నీ యిష్టమువచ్చినట్లు చేయుమని చెప్పెను.

పిమ్మట నమ్మగువయు నా ఫకీరిచ్చిన పూసలపేరు భక్తితోఁ బుచ్చుకొని యతండు వచ్చుచుండ దోసెడు బంగారునాణెము లతని యొడిలోఁబోసి యంపి యా పూసలపేరు పొగవేసి నియమముగా నడుమునకుఁ గట్టుకొని యదిమొదలు నతడు చెప్పినరీతిగా జరుపుచుండెను.

కాలక్రమంబున బండితభట్టుభార్య వాడుకప్రకారము మంచిలగ్నమునఁ గుమారునిం గనెను. ఆ పాపని రూపము తేజము లక్షణములు లగ్నబలమును బరిశీలించి పండితభట్టు హృదయమున జీవించునని యించుక యాసజనింప నాశిశువునకు జాతకర్మాది విధులేమియు సమంత్రకముగాఁ గావింపక ఫకీరు చెప్పినరీతిగా జరిగించి యా బాలుని పిన్నఫకీరని పిలువఁజొచ్చెను.

మఱియుఁ బండితభట్టుభార్య ఫకీరిచ్చిన పూసలపేరు తన కుమారుని మెడలో వైచి తురకపిల్లలకుఁబెట్టు నగలును దుస్తులును బెట్టి యత్యాదరముగాఁ బెంచుచుండెను. పిన్నఫకీరు బాలచంద్రుడువలె దినదిన ప్రవర్ధమానుండగుచుఁ బ్రజ్ఞాగుణరూపములచే నెల్లరకు నద్భుతముఁ గలుగఁ జేయుచుండెను.

ఫకీరు చెప్పిన ప్రకారము పిన్నఫకీరునకు సంవత్సరము దాటిన తరువాత ప్రతిదినము వెండిపూసలపేరుంబోలె బండితభట్టు కాశీపురంబున గల మసీదునకుఁ

దీసికొనిపోయి యందు నమాజు చేయుచున్న తురకలచేఁ దీవెనలిప్పించుచు మఱల నింటికిఁ దీసికొనిపోవుచుండెను.

పండితభట్టు మసీదునం గల తురకలకును ఫకీరులకును మంచి [illegible] లిచ్చుటంజేసి వారు నిత్యము పిన్నఫకీరును దీవించుచుఁ బిడ్డతనపు [illegible] కొని లాలించుచుందురు. మఱియుఁ బండితభట్టు బాలునకై దేఁడులు వచ్చినతోడనే మసీదులోనే యవనభాషలోఁ జదువనేసి యొక వృద్ధయవనుని గురువుగా నేర్పఱచి యవనభాషయే చెప్పించుచుండెను. ఒకదాది యా బాలుని బ్రతిదినము మసీదునకుఁ దీసికొనిపోయి పగలెల్ల జదివించి యింటికిఁ దీసికొనిపోవుచుండును. పిన్నఫకీరు మిగుల బుద్ధిమంతుఁడగుటచే నల్పకాలములోనే యవనవిద్య నేర్చుకొనియెను.

రాత్రులయందుఁ బండితభట్టుగారి యింటఁ గావ్యనాటకములు తర్క-వ్యాకరణముల పాఠములు జరుగుచుండును. గావున [illegible] వలననే యాబాలుండు గీర్వాణభాషయందును నసమానమైనఁ బ్రజ్ఞ గలవాఁడయ్యెను. ఆబాలున కేడేఁడులు ప్రాయమువచ్చినది మొదలు తల్లిదండ్రులు పిన్నఫకీరును మసీదులోనే యుంచి యవనదేవతల నారాధింపఁజేయుచు ఫకీరులచే జపములు చేయించుచు మసీదంతయు నలంకరించి యవనులకు సంతర్పణలఁ జేయుచుండెను.

రెండుమూఁడు దినములలో నేడేఁడులు గతించుచుండఁగా వారి హృదయములు తామరాకులపై నీటిబిందువులవలెఁ జలింపఁదొడంగెను. క్షణక్షణము నాబాలునంటి చూచుచు నేఁడే సోకునేమో యని బెదరుచు క్షణమొక యుగములాగున [illegible]ప్పించిరి. పండితభట్టు కుమారుని యేడవయేట యంత్యక్షణమందుఁ గన్నులు మూసుకొని పరమేశ్వరుని ధ్యానించుచుఁ [illegible] నాపుత్రుండు [illegible] మంచమం దెట్లున్నవాఁడు? బ్రతికియున్నవాఁడా? నాకట్టియదృష్టముపట్టినదా? యని పలికినచో ఫకీరులు "అయ్యా! తురకదైవము మీదైవమువంటివాఁడు కాఁడు. తోడఁబలుకుచుండును. మీపట్టికేమియు భయములేదు. గండము గడచినది, నూఱేండ్లు బ్రతుకును" అని పలికిరి.

ఆ మాటలువిని పిన్నఫకీరు నాయనా! మీరు నావిషయమైయెట్లు భయపడుచున్నారేమి. నాకేమియు భయములేదు. సంతోషముగా నుండుఁడని పలికెను. ఆమాటలువిని పండితభట్టు పట్టరాని సంతోషముతోఁ బుత్రా! నీయన్న [illegible] ప్రాయమున నీల్గిరి. ఎనిమిదవయేటలో నిమిషమైన జీవించినవారుకారు. అందుచే నీ సంతతి మృతినొందుటచే నిందు బడియున్నాను. భగవంతుఁడు కనికరించి [illegible] నట్లు తలంచుచున్నాను. అదియుఁగాఁడే ఫకీరురూపమున [illegible] యవనుల దీవెనలే నీకుజీవిత మిచ్చినవని యనేక ప్రకారంబుల [illegible] తురకలకే సంతర్పణలు చేయుచుఁ [illegible] వారలనే [illegible] నరఁడు భార్యతోఁగూడ [illegible] ప్రహర్ష సాగరంబున నీదులాడుచుండెను.

అట్లు పండితభట్టు యమునితోఁ గలహించి కుమారుని బ్రతికించుకొని యునిమి దవయేటనే వానికి నుపనయనముఁ గావించెను. పీటలపైఁ గూర్చుండి కుమారుని మెడలో జన్నిదము వైచుట యాదంపతులకుఁ బట్టభద్రుని జేసినంత సంతసము గలిగినది. పండితభట్టు కుమారునుపవీతుని జేసియు మసీదునకుఁ బంపుటమానలేదు. యవన విద్యయే చెప్పించుచుండెను. పిన్నఫకీరునకిష్టము వచ్చినప్పుడు వేదము చెప్పుటకుగాను నింటియొద్ద నొక యుపాధ్యాయుని నియమించెను. దానంజేసి పిన్నఫకీరు క్రీడా లాపంబులంబోలె వేదవాక్యంబుల నక్రమముగా నేర్చుకొనియెను.

మఱియుఁ బిన్నఫకీరు యవనసాహవాసమువలన గుఱ్ఱమెక్కుటయుఁ గత్తి త్రిప్పుటయు సాముజేయుటయు వేదురపని తంత్రిం గోరుకొనినఁ బండితభట్టు అట్టి హాంద్రం బిలిపించి యావిద్యలన్నియుఁ గుమారునికి నేర్పించుచుండెను. పిన్నఫకీరు గురువులనుండి యేవిద్యనైనను దర్పణము ప్రతిబింబమువలె నక్రమముగా నాకర్షించు చుండును. ఆ బాలుండు రాత్రులయందు వేదశాస్త్రపరిశ్రమయుఁ బగలెల్ల నాయుధ పరిశ్రమయు నప్పుడప్పుడు యవనవిద్యాప్రసక్తియుఁ జేయుచుండుటచే బదియారేడుల ప్రాయమువచ్చువరకు నన్నిటియందును దానికసమాన పాండిత్యము కుదిరినది.

ఆ విప్రకుమారుంజూచి రూపంబు మెచ్చువారు సహదేవుండనియు నశ్వ యానపాటవముఁ జూచువారు నకులుండేయనియు నాయుధ సాధనము విమర్శించువా రర్జునుండేయనియు మల్లసంగర నైపుణ్యముఁ దిలకించువారు భీముండనియు నిరు పమ విద్యాకౌశల్యముగను వారు ధర్మజుండనియు స్తోత్రములు చేయుచుందురు. అతనికి ఫకీరు పేరు స్వార్థనముగా లేదని కాశీశ్వరములో మహావీరుండని శూరులును పండిత రాయవల నూరుబును నిలువదొడంగిరి. దానంజేసి యతండు మహావీరుం డనియుఁ బండితరాయలనియుఁ బిలువ బడుచుండెను. తల్లి దండ్రులు మాత్రము పిన్నఫకీరనియే పిలుచుచుండిరి.

ఆ వీరుండు తలుపు బుద్ధిమంతుండు ధరించుచుండును. గావున యువనప్రభు రీతి నొప్పుచుండును. పండితభట్టు వానికి వివాహము చేయువలయునని ప్రయత్నిం చెను. గాని వీరరసమునందుఁ దన యభిలాష శృంగారరసమునందుఁ గలుగక పోవుటచే నందుల కప్పుడు వారు సమ్మతింపరయ్యెను. ఒకనాఁడమ్మహావీరుండు మసీదులోఁ గూర్చుండి యవన మతమునకును హిందూమతమునకునుంగల తారతమ్యం బుల గురించి చక్కఁగా నుపన్యసించి యందుఁగల పెద్దఫకీరు వాని యవన విద్యాపాండిత్యమునకు కచ్చెరువందుచు ఓయ్యా! నీపాండిత్యము నీవీరత్వము నీగాంభీ ర్యము ననన్యసామాన్యములు గానున్నయవి. నీ వింతవరకు వారవు కావు ఢిల్లీకిఁ బొమ్ము. పాదుషాగారు నిన్ను జూచెనేని నన్నుడికిఁ జేయునంత గౌరవముఁ జేయు దురు. మా మసీదునకాయన ప్రతిసంవత్సరము బహుధనము పంపుచుండును. ఆయన్ను రేపో నేఁడో రాఁగలడు. ఆ వితముఁ దెచ్చిన భటులిపుడు నయగము. నీయుద్దరము

వ్రాసి యిచ్చెదనని చెప్పుచుండఁగనే ఢిల్లీనుండి విత్తసహితముగాఁ గొప[illegible]వచ్చి యొకయుత్తరము మా పెద్దఫకీరున కిచ్చిరి.

ఆఫకీరు వీరుండు వినుచుండ నాయుత్తరము విప్పియిట్లు చదివెను. కాశీ పట్టణంబునఁగల మసీదు ఫకీరున కనేకనమస్కారములుచేసి ఢిల్లీ పాదుషాగారి వజీరు (మంత్రి) విన్నవించునది యేమనగా మనపాదుషా గారికి లవంగియనుపేరుఁగలయు[illegible]. ఆచిన్నది యిప్పుడు పదియారేడుల ప్రాయముకలిగియున్నది. చిన్నతనమునుండియు హిందూమతము నందభిమానము గండగుటచే నావిద్యలయందే యెక్కువ పరిశ్రమ చేసినది.

ఈ నడుమఁ గాశీఖండమను గ్రంథమును జదివినదఁట అప్పటినుండియుఁ గాశీక్షేత్ర సేవింపవలయునని మిగుల వేడుకపడుచున్నది. రేపు రాఁబోవు శివరాత్రి కప్పటికి వచ్చి విశ్వేశ్వరునికి స్వయముగా నభిషేకము చేయునఁట. తనయభిలాష నాయాపాపత్న్యము తండ్రితోఁ జెప్పికొనఁగా పాదుషాగారు మీకిట్లు వ్రాయమని యాన తిచ్చిరి. ఇదివరకు మనపాదుషాగారికి వరుసగా నేడుగురు పుత్రికలు పుట్టి యేడేండ్ల వరకు పెరిగి కాలముచేసిరి. ఇప్పుడీమె యెనిమిదవ సంతానము యొక్కరితయై యున్నది. దానంజేసి పాదుషాగారీకోమలిని గారాబముగాఁ జూచుచు నేమికోరినను గాదనక తీర్చుచుందురు. కావున నందలి హిందువుల యభిప్రాయము లెట్లున్నవో తెలిసికొని వ్రాయవలయును. బలవంతముగనైనను నాకార్యము సేయింపక మానము.

అనియున్న యుత్తరపు సంగతులు విని యాపెద్దఫకీరు వీరునితో నన్నా! యీయుత్తరము నీవువింటివిగదా! యీ కాశీ క్షేత్రము యెన్నంటికిం గాలి యున్నమాట. యీయుత్తరములోసంగతు లాయాయనం జెప్పి యేమని వ్రాయవలయునో సర్వరసముగాఁ దెలిసికొనిరమ్ము. చివరవాక్యమున కర్థము గ్రహించితివిగదా. పాదుషాగారి శాసనమును రద్దుసేయువాఁడు గలఁడా యని పలికినంత మందహాసము చేయుచు వీరుండిట్లనియె.

ఏమేమీ! హిందూదేవాలయములోనికి వచ్చి యవన పుత్రిక యభిషేకము చేయునా? చాలుచాలు నిందులకు మామతస్థులు సమ్మతింపరు. మీమతంబులో నన్ని మతములవారి గలుపుకొందురు. మేమన్యులనం జేర్చుకొనుటకు మాశాస్త్రములు సమ్మతింపవు. బలాత్కారముగాఁ జేయించుటకు పాదుషా యెంత యెక్కుడు వీరుఁడైనా [illegible]? యిప్పటిమాత్రము బలవంతులు లేరా యని పలికిన నాపెద్దఫకీరు నెండియు నిట్లనియె.

అప్పా! పాదుషాగారివృత్తాంతము నీ వెరింగినచో నిట్లనవు. భూమండలమం దతని [illegible]! ఈ రాజులెల్ల నాయనకుఁ గప్పములు గట్టుచుందురు. ఇప్పటి[illegible] [illegible] సామర్థ్యము [illegible]. అటువంటివానితోఁ [illegible] గాని [illegible] చెప్పి పనిగా రమ్ము ప్రత్యుత్తరము వ్రాయవలయు [illegible].

నతం డిల్లీ నిడెను. అతండెట్టివాఁడైనను మతవిరుద్ధములగు కార్యములు చేయఁబూనినచోఁ ప్రజలు సమ్మతింతురా? ఇదియా చక్రవర్తియగుటకు ఫలము? గానిమ్ము. నాకీతల చెప్ప నేల మావారితో నాలోచించి రేపు ప్రత్యుత్తర మిచ్చెద నని వారికి యప్పుడే తంత్రి యొద్దకుం బోయి యా వృత్తాంతమంతయుం జెప్పెను.

పాదుషాగారి శాసనమువిని పండితభట్టు వెంటనే నాయూరిలోఁ బేరుపొందిన వారికెల్ల నాకథచెప్పి వారితోఁగూడఁ గాశీరాజు నొద్దకుంజని పాదుషాగారి యుత్తరువు ప్రకారమంతయుం జెప్పెను. ఆవిషయము విమర్శింపఁ గాశీరాజు మఱునాఁడు విశ్వేశ్వరుని దేవాలయములో నొక సభఁజేసెను. ఆ సభకుఁ గాశీలోనున్న వారందరు వచ్చిరి. ఆ సభలోఁ బండితభట్టు నిలువంబడి పాదుషాగారి కూతురు శివరాత్రి వచ్చి స్వామికి స్వయముగా నభిషేకము చేయునఁట మనము వలదంటిమేని బలాత్కారముగా నప్పని సేయింతురట. దీనికిప్పుడు మనమేమి సేయవలయునో మీ మీ యభిప్రాయములు చెప్పవలయునని యుపన్యసించెను.

అప్పుడు కొందరు పాదుషాగారితోఁ బగఁబూని మనము నిలువఁజాలము గావున సత్యము చెప్పవలదనియు మఱికొందరు వినయముతో నాయన కిట్లనవలెనని మా మత విరుద్ధమగుట మానిపింపుఁడని ప్రార్థనపత్రికలు పంపవలయుననియు నొకరు మనరాజుగారి యభిప్రాయ మెట్లో యట్లు సేయవలయుననియు మఱికొందరు ప్రాణములు విడిచియైన మానము గాపాడుకొనవలయు ననియుఁ బలువురీతిం బలికిరి. పిమ్మటఁ గాశీరాజు సభలో నిలువంబడి పాదుషాగారు మనకందఱకు జక్రవర్తియై యున్నవాఁడు వారిశాసనము తిరస్కరించుట మాటలతో నిర్వహింపదగినదికాదు. ఆయన యధీనములో ననేక లక్షల సైన్యమున్నది. రెండులక్షల సైన్యముగల నేనాయనతోఁ బగఁబూని నిలువగలనా ? ప్రార్థనాపత్రికఁ బంపుటయే యుచితమని నాకుఁదోఁచినదని యుపన్యసించెను.

అప్పుడు వీరుఁడు లేచి సభలో నిలువంబడి నలుదెసలఁగలయఁ గనుంగొనుచు గంభీరస్వరంబున నిట్లనియె. "సభ్యులారా ! పాదుషా చక్రవర్తియని మీరందరు వెఱచుచున్నారు. అతనికి మనలో నొక సామాన్యునకుఁ గల బలము లేదని నమ్ముఁడు. విశ్వేశ్వర లింగము హిందూమతస్థులకెల్ల ప్రాణమువంటిది. ఆ లింగము గాపాడుట మనకేగాక మన హిందూదేశమున కంతకు నావశ్యకమైయున్నదిఁ. అల్ప సారముగల తృణములు గూడికొని యేనుఁగును బంధించుచున్నవి. మన దేశమంతయు నేకమైనచో నీటి పాదుషాలు పలువురైన నేమియుఁ జేయలేరు. మానము మిన్న ప్రాణము లెక్కసేయవద్దు. దేశముమాట యటుండనిండు. ఈ పట్టణమంతయు నొక్క మాటమీఁద నుండినంజాలదా? మన రాజుగారు పాదుషాకు వెఱచిరి. ఆయనతోఁ బని లేదు. రెండులక్షల సైన్యమును నాయధీనము చేయుడు. శివరాత్రినాఁడు

పాదుషాగారి సైన్యమును పొలిమేరకు రాకుండఁ గొట్టెద. నతండు ప్రార్థనాపత్రికలను
సమ్మతించువాఁడుఁ కాఁడు. వ్రాసినయుత్తర మట్లున్నదని పలికి యాసభ్యుల యుల్ల
ముల వీరరసముఁ బొంగజేసెను.

అప్పుడచ్చోటివారలందరు వీరునిమాటల మెచ్చుకొని వీరావేశముతో పాదుషా
గారి కూఁతురు గుడిలోఁ బ్రవేశించుటకు సమ్మతింపము బలవంతము చేసి వచ్చినేని
ప్రాణములకుఁ దెగించి యాబాలవృద్ధముగాఁ బోరెదము. ఈ మహావీరుడే మాకు
సేనాధిపతిగా నుండుఁగాక ఇతండు చెప్పినట్లు రెండులక్షల సైన్యము మాయధీనము
చేయవలయునని యేకవాక్యముగాఁ బలికిరి. అప్పుడు కాశీరాజునకును రోషమావేశించి
నది. కావున "ఓహో! మీరందఱు వీరులును నేను బిరికివాఁడననియా మీరు తలంచు
చుంటిరి. ఈవీరునకు సర్వసేనాధిపత్య మొసంగితిని. అతనియిష్టము వచ్చినట్లు
చేయవచ్చును. సంగరమయ్యెనేని నేను సహాయుఁడగానుండు" నని పలికెను.
ఆమాటల కందఱు సమ్మతించి యప్పుడే యమ్మహావీరుని సేనాధిపతిగా నియమించు
కొని యంతటితో నాసభ చాలించిరి.

మఱునాఁడు వీరుండు మిసీదునకుంజని ఫకీరుతో "మా మతస్థులు పాదుషా
కూఁతురు గుడిలోఁ బ్రవేశించుటకు సమ్మతించినారు కారు. మతవిరుద్ధధర్మములఁ
జేయఁదగదని మందలించి పాదుషాగారికిఁ బ్రత్యుత్తరము వ్రాయుమని పలికెను.
ఆ మాటలువిని ఫకీరు తలపంకించుచుఁ 'గానిండు. మాకేమి మీమేలునకే చెప్పితిమి.
హిందువులకు ముప్పు రానైయున్నది మాన్పింప నెవ్వరితరం' బని పలికి యప్పుడే
వజీరున కావిషయములు వ్రాసిపంపెను. మఱికొన్ని దినములకు ఢిల్లీనుండి మసీదున
కొకయుత్తరము వచ్చినది, అట్టిసమయమున వీరుఁ డందే యున్నవాఁడు కావున
సందలి సంగతులు తెలిసికొనియెను.

'కాశీపురమునకు నాలుగు క్రోశముల దూరములో హుస్సేన్‌బాదను కోట
కలదు. అది పాదుషాగారి యధీనములోనున్నది. లవంగి పదివేల సైన్యముతో శివ
రాత్రికిఁ బూర్వమువచ్చి యా కోటలోఁ బ్రవేశించును. శివరాత్రినాఁడు గంగాస్నానముఁ
జేసి లింగమున కభిషేకము చేయఁ గలదు. అర్థమువచ్చినవారిం బరిమార్పవలయు
నని పాదుషాగారి యాజ్ఞయైనది. మీరును వారికిఁ దగిన సహాయముఁ జేయుచుండ
వలయు' నని వజీరు వ్రాసిన విషయములు రహస్యములైనను ఫకీరులు వీరునియందుఁ
గల విశ్వాసమునఁ దెలియఁజేసిరి.

సంగరోత్సవముఁ గోరుచున్న వీరుఁ డామాటలువిని యప్పుడు పసువారి
కెల్ల నారహస్యములం దెలియఁజేసి కాశీరాజునడిగి లక్షసైన్యమును మాత్రము తెప్పించు
కొని శివరాత్రికిఁ బూర్వము పట్టణముచుట్టును వీధులయందును దేవాలయ ద్వారముల
యందును గాపుగా నిలువంబెట్టి చక్రవ్యూహము పన్ని తాను గుఱ్ఱమెక్కి యున్నచోటు

లకుం బోవుచు వ్యూహమును గాపాడుచుండెను. హిందువుల యుద్యమము వజీరునకుఁ దెలియమిచేఁ బదివేల యవన సైన్యముతో లవంగిని హుసేన్‌బాదు కోటలోని కనిపెను.

లవంగి కథ

యవనసేనానాయకుఁడు తన సైన్యమంతయు హుసేన్‌బాదు చుట్టును నిలుపంబెట్టి కాశీవిశేషములం దెలియ వేగులవారినంపి వారిచే హిందువుల సన్నాహము విని వెఱఁగుపడుచు లవంగి కొక యుత్తరమిట్లు వ్రాసికొనియెను. 'రాజపుత్రీ ! మన రాకఁ దెలిసికొని హిందువులు కాశీపట్టణము చుట్టును గాపువెట్టుకొనిరి. వారి బలము మన బలముకన్న నధికమగానున్నది. ఈ విషయము తెలియక మేము సామాన్య సన్నాహముతో వచ్చితిమి. ఇప్పుడే మరికొంత సైన్యమును బంపుమని వజీరునకు వ్రాసితిని. ఆసేన వచ్చువరకు రివర్రాత్రి మిగిలిపోవును. ఇప్పటి బలముతో వారిం ద్రోసికొని పోవంజాలము. కావున సంగతి విశదపఱచుకొంటిని. సేవకునకు గర్తవ్యమెద్దియో యాజ్ఞాపింప వలయును.'

ఆ యుత్తరముఁ జదివికొని లవంగి యెక్కింతతడవు వివశయై మాటలు తడబడ 'సఖీ ! సంగీతచంద్రిక ! ఇటురా. ఈ యుత్తరముఁ జూడుము; అభాగ్యులకు సుకృతకార్యములు లభించునా ? అయ్యో ! గంగాస్నానము విశ్వానాథదర్శనముఁ గలుగునని యెంతయో యభిలాషతో వచ్చితిమి. ఏదియు లేకపోయెను. ఈపొడుకులంబున నేమిటికిఁ బుట్టితిని. మాతండ్రియొద్ద సేనలు లేకపోయెనా ! ఇంత యల్పముగాఁ బంపనేల ? అదియు నా దురదృష్టమే. ఇప్పుడేమి చేయుదుము. మన ప్రాణసఖి కుందలతిక యెక్కడ నున్న'దని పరితపించుచున్న లవంగి నూరడించుచు సంగీతచంద్రిక యిట్లనియె.

'సఖీ ! మాకీవార్త నిన్ననే తెలిసినది. నీవు విచారింతువని నీతోఁ జెప్ప లేదు. చిన్నెట్లయిన రేపు గంగాస్నానముఁ జేయించి విశ్వనాథుని యాలయమునకుఁ దీసికొని పోవుదుము. నీవు విచారింపకుము. మేమిదుపరము నాలోచించుకొంటిమి. నేఁటియుదమునంగుందలతిక కాశీపురంబున కరిగినది. అచటి రహస్యములం దెలిసికొని రాఁగలదు. వచ్చినతరువాత యుక్తానుసారము గావింత'మని పలుకుచుండఁగ కుందలతిక యచ్చోటికి వచ్చినది. లవంగి యాయింతింజూచి సంతోషముతో 'వయస్యా ! ఏమి ఏర్పాటు చేసికొని వచ్చితివి. మనము రేపు పోవుట సాగునా ! నీవంటి యాప్తులుండ నాకుఁ గొదువయే'మని పలికిన విని కుందలతిక యిట్లనియె.

'బోటీ ! నేను మాఱువేషముతోఁ గాశీపురమున కరిగితిని. కాపలివారల యానతి లేక నావీటిలోఁ జీమైనం దూరశక్యము గాదు. పట్టణముచుట్టును వీథివీథులను రాజభటులు కాచి యున్నారు. యాత్రార్థులైన హిందువులు నిరాటంకముగాఁ బోవ

చ్చును. దారులలోఁ బరీక్షించుచుందురు. నేను జూచుచుండఁగనే పెక్కండ్రు హిందు
వులు స్వారులెక్కి పురిలోని కరిగిరి. ఇప్పుడు బలవంతముచేసి యరుగలేము. నీవేష
భాషలు స్వభావముచేతనే హిందువులం బురుడించుచుండును. మే మిరువురము హిందు
వులముకదా ? మనము పురుషవేషములు వైచికొని హిందువులమని చెప్పి యరుగుదము.
నిరాటంకముగాఁ బోవచ్చును. ఇంతకన్న వేఱొక రీతిఁ గార్యసాఫల్యము కాదు.' అ
మాటల విని రాజపుత్రి మిక్కిలి సంతసించుచు నట్లుజేయుటకు సమ్మతించి యొరు
లెఱుఁగకుండఁ గోటలోనికి రాకపోకలు జరిగించుట యెట్లని శంకచేసినఁ గుందలతిక
యిట్లనియె.

'ద్వారపాలురు మాయెఱుంగని వారు కారు. మావెంట నీవు పురుషవేషముతో
వచ్చుచుండ శంకింపరుగదా. దీన నభ్యంతరమేమి యున్న' దని పలికిన విని సంగీత
చంద్రిక 'సఖీ ! అదియంత యుచితముగా లేదు. మనము పురుషవేషములు వైచికొని
పోవలయుంగదా అట్టి పని రహస్యముగా జరుపవలయునుగాని దాసరివారి పోలికమారి
బయల వేషములు మార్చుట యుక్తముగాదు. సాయంకాలములోపున భగవంతుఁడు
వేఱొక యుపాయము తోపింపకపోవునా ! ఏదియు దొరకనప్పుడు నీవు చెప్పినట్లే
చేయుద' మని పలికినది. ఆ మాటకు రాజపుత్రియు ననుమోదించినది.

పిమ్మట నాయంగనాజన లిరువురుఁ గోట వెడలునుపాయ మాలోచించుచుఁ
గోటగోడ దాట నేవియేని సాధనములున్న వేమోయని యాప్రాకారముచుట్టును విమ
ర్శనపూర్వకముగాఁ దిరుగఁజొచ్చిరి. అందునయః పేటికాసదృశంబైన గుప్తభవనంబున
నొక యినుప కవాటమొకటి కనంబడినది. దానిం బరీక్షించి వారిరువురు ప్రయత్న
పూర్వకముగా గడియఁ గనుంగొని యెట్టకేదానిం దెఱచిరి. అందు సోపానములున్నవి.
వానివెంబడిన కొంతదూరముపోయిరి. ఆ మార్గము నున్నని పాషాణములచేఁ గట్టం
బడుటచే నడచుటకు మృదువుగానున్నది. నిర్భయముగా నా తరుణు లా తెరువునంబడి
పోవఁబోవ గొంతదూరమున నొక తలుపడ్డమైనది. దాని చీలం గనుంగొని యాతలుపుఁ
దెఱచిరి. ఆ మార్గము కాశీపురమున కనతిదూరములోనున్న యొక చిన్న మెట్టమీదికిఁ
బోయినది. ఆ గుఱుతు లన్నియు గ్రహించి యమ్మించుబోఁడులు జెందుచు మరల
నాతలుపులు వైచికొని యథాగతముగాఁ బోయి రాజపుత్రితో నా వృత్తాంతమంతయుం
జెప్పిరి.

శత్రువులు కోట ముట్టడించినప్పుడు తప్పించుకొని పోవుటకై కోటఁ గట్టి
నప్పుడు గుప్తమార్గము లుంచుట వాడుక యగుటచే నాదారి యట్టిదని తెలిసికొని యా
లవంగి దానిం దెలియఁజేయుట విశ్వేశ్వరుని యనుగ్రహమే యని పరమానందము
నొందుచుఁ బ్రయాణ సన్నాహముఁ గావింపుఁడని తొందరపెట్టినది.

పిమ్మట నాకొమ్మ లిరువురు లవంగికిఁ బట్టుదుసులఁగట్టి యంగీలుతొడిగి
కౌశేయోష్ణీషము శిరంబునం జుట్టి రత్నకటిబంధనముంచి వస్తువిశేషముల నలంకరించి

పురుషవేషము వైచి మందహాసముతో నద్దముఁ జూపుచుఁ దరుణీ ! ఇప్పుడు నీవు కంతు వసంతజయంతాదుల మించి యుంటివి. నీ మనోహరాకారముఁ జూచినంతనె యువతులు మోహవివశలు కాకుందురా ? ఆహా ! పురుషవేషమున నీ మోమెంతవింతగా నున్నదియో చూచికొనుము. తుమ్మెదబారు చేరని బాలకమలము వలె మెఱయుచున్నది సుమా ! అని పొగడఁగా విని యమ్ముద్దియ తన వేషము నిలువుటద్దములోఁ జూచికొని వెరఁగందుచు నిట్లనియె.

అగు నగు మీరని నట్లు నామొగము నాకే క్రొత్త యగుచున్నది. తరుచు స్త్రీలు పురుషవేషము వైచినప్పుడు మనోహరముగా నుందురు. నన్నుఁ జూచి యెవ్వరును గురుతు పట్టఁజాలరు కదా ! కానిండు. ఈయుపాయము నపాయరహితమైనదే ఇఁక మీవేషములనుంగూడఁ దగిన దుస్తుల నేరి యుంపుడు. సాయంకాల మగుచున్నది. మనము చీకటిపడకముందే లేచిపోవలయును. ఈగుహామార్గ మెంతదూర ముండునో యని పలికిన విని యాయిరువురును పరిచారక వేషములు వైచికొని యామెవద్దకు వచ్చిరి. లవంగి మొదట వారెవరో క్రొత్తవారనుకొని సందియమందుచు నవ్వినంతనె గుఱుతుపట్టి యచ్చెరుపందుచు వోహో ! సఖులారా ! మిమ్ము నించుకయు గుఱుతు పట్టలేకపోయితిని సుమీ నవ్వినం దెలిసినది. మీవేషములు సమయోచితములుగానున్నయవి. మనకు భగవంతుఁడు మంచి యుపాయమే తోఁపించెను. నాకు నెడమకన్ను మోదము నదురు చున్నవి. తప్పక మనకోరిక తీరఁగలదు. రేపీవేళకు మనము విశ్వనాథుని నభిషేకము చేయగలము. మఱి యే యంతరాయములు రాకుండ నుండవలయునని యనేక ప్రకారములఁ దలంచుచు నెట్టకే నాదివసముఁ గడిపినది.

అంత నా రాత్రి నా పద్మనేత్రలు తమ యంతఃపురములోనికి నితరులు రాకుండ నియమించి చీకటిపడకముందలేచి పురుషవేషముతో నా పాతాళ మార్గమునఁ గరదీపికలు గయికొని నడువం దొడంగిరి. ముందు చెలికత్తియలు నడుచుచు దారిఁ జూపుచుండ నా రాజపుత్రిక తదేకధ్యానమున నడుచుటచే గమనాయాస మించుకయు గణింపదయ్యెను. అట్లు రెండుగడియలు నడచువరకు నొకచోట నడ్డముగా దలుపు కనంబడినది.

వారు తలుపుచీల నూడలాగి తలుపుఁ దెరచి యా దారియందున్న మెట్ల నెక్కిరి. ఆ ప్రదేశము గుఱుతు పెట్టుకుని మఱల నా తలుపుమూసి మఱికొంత దూరము నడచినంత క్రోశముదూరములోఁ గాశీపట్టణము కనంబడినది. అప్పు డరుణోదయ మగుచున్నది. కావున నందుగల యాలయ ప్రాకారమంటపాదులు తెల్లముగాఁ దెలియఁబడుచున్నవి. అప్పుడు లవంగిమేనుపొంగ హస్తంబులు జోడించి గద్గద కంఠముతో ....

శా॥ అంత ప్రపవిత్ర ప్రభాపయుత దివ్య ప్రవాహదీన త్రిథా :
భాగాంచ త్ప్రథమసౌధమధ్యగత దేవాగారసందీప్రమై
శ్వేతాభ్యాక మహేశలింగ మది నీవే కావె ? యిక్కస్థితిన్
గాశీపట్టణరాజమా ! యిదె నమస్కారంబు నీకిస్తున్॥

అని నమస్కరించి పరమానందముతోఁ గాశీఖండంబునంజదివి విశేషం బులు జ్ఞాపకము చెప్పుకొనుచు సఖులతో ...

మ॥ అదె గంగానది హారమట్లు నగరాభ్యర్ణంబునం బొల్పు న
ల్లదె విశ్వేశ్వరునాలయం బనఁ దదభ్యాశంబునం బార్వతీ
సదనం బొప్పెడు బిందుమాధవుని వేశ్మం బల్లదే ! కామిత
ప్రమదంబొసంగు గణేశ నాలయము నాప్రాంతంబునం జూచుఁడీ !

అని తదీయమందిర విశేషంబుల నెఱింగి నట్లు వారి కెఱింగించుచుఁ గాశీపురాభిముఖముగా నాచేడియ నడువం దొడంగినది. లవంగి చిన్నతనమునందియు సర్వగుణాంబోధికారోహణ క్రీడల శిక్షింపఁబడినది కావున నాపయనమును శ్రమగా గణింపక నడుచుచుండెను. ఇంతలో సూర్యోదయమైనది. అప్పు వా తెరువరులు పెద్దతెరువునంబడి కాశికింబోవు త్రైర్థికులం గలసికొని యరిగిరి.

పురద్వారంబున రక్షక పురుషులు వారిం బరీక్షించి మీ రెవ్వరని యడిగిన నితం డొక రాజకుమారుడు. యాత్రార్థమై యరుదెంచినాఁడు. పరిజనం బంతయు వెనుక వచ్చుచున్నది. స్నానమునకు వేళమిగులునని ముందుగా నడచి వచ్చుచున్నాఁ డని చెప్పి యా సఖురాండ్రు లవంగితోఁ గూడ నీటిలోఁ బ్రవేశించిరి. అంతవఱకు నే యంతరాయము వచ్చునో యని యమ్మచ్చెకంటి వెఱచుచునే యున్నది. అప్పుడు నూపిరిగొని సంతసముతో వడివడి రాజమార్గంబున నడచుచు నడుమ నడుమఁ దైర్థికులఁ బరీక్షించుచున్న రాజభటులఁ జూచి వెరచుచు సమ్మర్దములోఁ దూరుచుఁ దొరులకుఁ దెలియకుండఁ దప్పించుకొని యెట్లో గంగానదికిఁ జనిరి. లవంగి యా గంగానదిం జూచి యంతరంగం బుప్పొంగ మేనం బులకలుద్భవింపఁ జేతులు ఫాలంబునం జేర్చి నమస్కరించుచు ...

శా॥ గంగా ! నిస్తులదివ్యపద స్మరణముసోగంగాఁ దలంపంగ వే
గం గారుణ్యముతోడ ముక్తిపథగం గాపింతు వన్నవ్యచిం
తంగా నేటికిఁదాపరాంబుకణసుస్నానంతుడు పూరుండఁటం
చుం గైవల్యము గానిదొక్కి దివిజక్షోణిజుల్లై యుప్పుడే ?

అని యనేక స్తోత్రములు సేయుచు పరంగుదుస్తుల నూడ్చి గట్టునం బెట్టి [illegible] [illegible] స్నానముచేసి మరల నా వస్త్రములు ధరించి యం[illegible] [illegible] రుడుకొనుచు నొక్కింతతడవు గంగయొక్కయం దచ్చుందన యప్పటి విశేషములఁ జూచుచుండెను.

లవంగి యంగరాగవాసనలు కేశముల నలమిన పసుపులై లహరిమారుతముం గలసి దెసల నావరించుటయు నా తావి యాఘ్రాణించి యందలి జను లచ్చెరువందుచు పలుదెసల బరికించి యా యంబుజాక్షి చెంతకరుదెంచి చూడ్కింపం దొడంగిరి. నిగ నిగ వెల్గుచున్న గుబ్బల మెఱుంగుబిగువులు నీళ్ళ యొప్పు తళుకుబెక్కుల సొంపు నుదుటి తిలకంబు నాటి మెరుంగు పడుచుం బురుషం డని స్త్రీలును స్త్రీయని పురుషులును విభ్రాంతిలో మోహింపం దొడంగిరి. ప్రజలు తన్నాపరించి చూచుచుండుటం గిలకించి యక్కలికి వెంట్రుకల ముడివైచుకొని యుష్ణీషముం బెట్టుకొని యట్టె లేచి విశ్వనాథు నాలయ మునకుం బోవ నొక వీథింబడి నడుచుచుండెను. అట్టి సమయమునం గొందఱు తెరిగి యా వీథిం బోవుచు నొకరితో నొకరిట్లు సంభాషించుకొనుచుండిరి. కొందఱు "నిరిటి శివరాత్రికి మే మీ తీర్థమునకు వచ్చితిమి. ఏ యలజడియు లేదు. ఇప్పు డిన్ని పరీక్షలు చేయుచున్నారేమి? దేవతా దర్శనమునకు రానీయరు గాఁబోలు" మఱికొందఱు "అయ్యో! మీ రెఱుంగరా? వినుండు. పాదుషాగారి కూఁతురు లవంగి యను చిన్నది విశ్వేశ్వరలింగమునకు స్వయముగా నభిషేకముం జేయవలయు నని కోరిన నామె తండ్రి యప్పనిం జేయింతునని శపథమునం జేసి యిచ్చటికిం బంపి నాఁడట. ఈ యూరం బండితభట్టుగారి కుమారుఁడు వీరుఁడను వాఁడు తురకలు రాకుండ వ్యూహములు పన్ని కాచుచున్నాఁడు. మన కాటంకములేదు. మనము తురకలమేమో యని పరీక్షలు చేయుచున్నారు. అంతియకాని మఱియొకటి కాదు.

మఱియొకచోట మంగలివాడు తలాపినాసం బిలుచుచుండ నిట్టి సంవాదము వినవచ్చెను.

మంగలి—ఓరీ! తలారివెంకా! గంగఁడేమి చేయుచున్నాఁడు?

వెంకి—రాత్రి తెల్లోర్లు గస్తీతిరిగి యిప్పుడే కాదంటయా వచ్చి తొంగు న్నాఁడు. ఇంతలో ఏంపని వచ్చింది.

మంగ—ఈ వేళేమో పాదుషాగారి లవంగి వచ్చి గుళ్ళో ప్రవేశిస్తుందట. యిప్పుడేమో పూళ్ళోవాళ్ళందఱికీ దిత్తిపట్టుకొని సిద్ధముగా వుండమని చాటించాలంట. వేగిలేపు శంకరుఁడుగారు సెప్పింరు.

వెంకి—ఓరిబాబోయ్ యిలాంటి చాటింపులతో చస్తున్నాము మేమేటయ్యా నీ కత్తమాసం గనిపిస్తాము ఈ ఏళ పిరదిడి చాటింపువంతు.

మంగలి—ఇప్పుడు వంతులు పనికిరావు. పూరంతా అల్లరిగావుంది. అందఱు పనిచేయాలంట; లేపు.

వెంకి—లెగు లెగు ఇంకా తొంగున్నావేమి? నాయుడు (పొడిక్కి)నది. మంగలివాడునీ పిలుస్తున్నాడు. చాటించాలంట.

గంగడు— (దొర్లుచు) ఓసిముండా! వంతుమంచిదా?.. చాటింపునుకు

పీరడిది. ఈయేల దిక్కులేని పీనుగులలాగు పంతు మంది. మంగలాయనలో పిరచి వద్దకు పొమ్మని సెప్పు.

వెంకి — చెప్పినాను. పంతులు పనికిరానంట సివంగియేమో వూరుమీదపడి యల్లరి చేస్తుందంట వేగ రమ్మంటున్నాడు.

గంగడు — నే రాను ఏం ముండా యీమాటు లేపేనంటే బుర్ర పగలు కొట్టుతాను.

మంగలి — కానియ్యి. తొంగో అదిగో బంట్రోతుగారు వస్తూన్నారులే.

వెంకి — వేగలెగు వేగలెగు బంట్రోతయ్య వస్తూన్నాడంట.

బంట్రోతు — (ప్రవేశించి) తొత్తుకొడకా! యిక్కడ కూర్చున్నావేమి ? నీవు వచ్చి యెంతసేపయినది. గంగడేడీ ?

మంగ — అయ్యోబాబు నన్నేమంటారు ? గంగడిది వంతుకాదంట. తొంగుండి లెగకున్నాడు.

బంట్రోతు — లంజకొడకా! గంగా! వంతు నీదికాదా! యిటురా యేమన్నావు ?

గంగడు — లేదండి బాబు లేదు. వస్తున్నాను. (అని దుప్పటిగిలించుకొని వచ్చుచున్నాడు.)

బంట్రోతు — వూరు [illegible] గత్త. టము వేమని వేయవలయునో తెలుసునా ?

గంగడు — తెలుసు యున్నాను.

బం — ఏమి [illegible] చెప్పుమంతగా నోటిమాటు వేయి.

గం — చిత్తము. పాదుసాగారి సివంగిపిల్ల వచ్చి వూరుమీదబడి గుడిలో దూరగలదు. యిప్పుడు వున్న పేటలో వున్నది. కాబట్టి గ్రామస్తులందరు కత్తి కట్టుకొని సిద్ధంగా వుండవలెను.

బం — (పక పక నవ్వుచు) వోరోయి! పాదుసాగారి సివంగి యేమిటిరా ?

గం — ఏమో మంగలాయన నా కాలా సెప్పినాడు.

బం — సివంగి కాదు లవంగి.

గం — లవంగం టె యేమిటండి ?

బం — ఆయన కూతురు పేరు.

గం — ఆయన కూతురు మనవూరుమీద పడటి [illegible]. అంత కొవ్వు [illegible]దా యేమి

బం — [illegible] సగా [illegible]. పాదుషాగారి [illegible] చిన్నది వచ్చి మన [illegible] [illegible] ప్రవేశించి యున్నది. [illegible]

గుడిలోనికి వచ్చునేమో కనుక గ్రామస్థు లందఱు కాచికొని యుండవలయును. అని చాటింపరా !

గం — ఓయిబాబో ! అన్నిమాటలు నాకు నోటబట్టునా తగ్గించి చెప్పండి.

బం — మహామివద్దు లవంగి వచ్చువేళయైనది. అందఱు కాచుకొనియుండ వలయును. అని చెప్పగలవా ?

గం — ఈమాట చెప్పఁగలను. (అని యాప్రకారము వీధుల వెంబడి చాటించుచున్నాఁడు.)

అట్లనేక ప్రకారముల జెప్పుకొనెడు ప్రజలమాట లాలించుచు నమ్మింపు బోఁటులు తైర్థికులం గలసి నడుచుచుఁ గ్రమంబున విశ్వేశ్వరు నాలయంబున కరిగిరి. అందు బెక్కెంద్రుడు రాజభటులు గాచియుండి లోనికిఁ బోవువారినెల్ల బరీక్షించుచు సలజడి లేకుండఁ గొంచెముగా జనులవిడిచి లోనివారు వచ్చినతరువాతఁ దక్కువారిం బోనిచ్చుచుండిరి. అప్పుడు సమయమరసి లవంగి చెలికత్తియ లిరువురు ముందు నడచుచు ద్వారపాలురతో 'అయ్యా ! ఈతం దొక రాజపుత్రుండు. సమ్మర్దము సైరింపలేఁడు. స్వామిని సేవించి వచ్చువఱకుఁ బెక్కెంద్ర జనుల విడువకుఁడు. మీకుఁ బారితోషిక మిప్పింతు' మని చెప్పి లోపలకుం దీసుకొనిపోయిరి. లవంగి సఖులతోఁగూడ స్తుతిశ్లోకములు జదువుచు మేనువొంగఁ బ్రదక్షిణములు చేయఁ దొడంగినది.

అప్పుడు కుండలతిక మెల్లగా బల్లవపాణీ ! ఇప్పటికి నీ కోరిక యీడేరి నది. ఇంక మనల నాటంకము సేయువారుండరు. గుడిలోనికింబోయి యభిషేకము చేసికొని వేగఁబోవుదమురమ్ము. అనుగడుగునకు నాలస్యము చేయకుమని పలికిన విని యక్కలికి యిట్లనియె. 'మీ బుద్ధిబలమునఁ గార్యసాఫల్యమైనట్లె తలంచెదను. కాని మీరా ద్వారమునఁ జేయత్నముగాఁ బెట్టికొని కాచియున్న పురుషునింజూచితిరా ? గర్భాలయములోనికిం బోవుటకు నతని యాటంకము గలుగునట్లు తోఁచుచున్నది. నేనదియే పరీక్షించి చూచుచుంటిని. ప్రతి మనుజుని పెద్దగా విమర్శించుచున్నాఁడు. ఈసారి జనమరదన కరిగినప్పుడు విచారింపు' దని పలికినది.

ఆ దినమున వీరం దన్నిద్వారములందు నితరులను గాపుపెట్టి తాను విశ్వేశ్వర మహాదేవుని గర్భాలయము పడమర గుమ్మమున నిలిచి వచ్చిపోవువారిం బరీక్షించుచుండెను. ఆ జవ్వనులు మువ్వురు నట్లు ప్రదక్షిణములుచేసి ముఖమంటపము నకుం బోయి యందు ఘంటానాదములు చేయుచు వీరసింహునిఁ జూచి బెదరుచు నల్లనల్లన గర్భాలయములోఁ బ్రవేశింపఁబోయిరి. అప్పుడు వీరుఁడు లవంగి చేయిపట్టుకొని నిలు [illegible] సన్నిషముతో స్వామియెదుట కపటముంటివేమి ! నీ వెవ్వరవు యనియడిగెను. ఆ మాటలు విని చెలికత్తియలు ముందరనిలిచి అయ్యా ! ఈతండు నేపాళదేశ రాజకుమారుండు. తలపాగయు నంగీలును దీసి బయటనుంచుట మా దేశా

కారము కాదు. అది లేనిదే మేమేపనియుఁ జేయము. మమ్ముఁ బోషింపుఁడని వినయ ముగాఁ బ్రార్థించిరి. లవంగి యతండు తనపాణిగ్రహణము చేసినదిమొదలు విషణ్ణయై తదీయరూపలక్షణంబులు విస్మయముగఁ గలుగఁజేయ నతని మొగ మట్టెచూచుచుం డెను. ఆబోటులమాటలు విని వీరుఁడు చేయివిడువక మీదేశాచారములు మాకేమియునుం బనికిరావు. ఇష్టమగునేని నంగీలును దలపాగయుఁ దీసి లోపలకుఁ బొండు. లేనిచో నందే నిలువుండు. అని మోమోట ముడిగి పలికెను

అప్పుడు లవంగి చేయి విదిలించుకొని యించుక వెనుకకుం జని యతని మొగముపైఁ జూపులు నెరయఁజేయుచు ధైర్యముతో 'అయ్యా ! నావేషము యవన వేషమువలె నున్నదని పలికితిరి. మీవేష మెట్లున్నది ? మీరెవ్వరు ? సన్న్యాసింపని మీరిట్టివేషముతో నిందుంటిరేల ? యని యడిగినది.

వీరుఁడు నేను బ్రాహ్మణకుమారుండను ద్వారమును గాచుచుంటిని. గాన నిట్టివేషము వైచికొంటిని. ఈవేషముతో లోపలకు బోవను.

లవంగి—అహో ! భవదీయ విప్రత్వం, శాస్త్రాభ్యాసంవా, వేదపఠనంవా, ఉత యజ్ఞకరణంవా విశిష్యతే కింతేభ్యోత విప్రాణాం సేవకావృత్తిః॥ మీ బ్రాహ్మణత్వమంత కొనియాడఁదగియున్నది. ఇది శాస్త్రములు చదువుటా ? లేక వేదము వల్లించుటా ? యజ్ఞములు చేయుటా ? వానికంటె నెక్కుడి బ్రాహ్మణులకు సేవకావృత్తియే యెక్కుడు కాబోలు అని గీర్వాణభాషతో నాక్షేపించినది.

వీరుఁడు—శాస్త్రేషువా వేదేషువా పరిచయోస్తి కింభవతో యస్మిన్ కస్మి న్నాం పృచ్ఛం నాహం సేవకః వీరోహం యవనస్త్రీ ప్రవేశభయా దేవతాలయ ద్వారం రక్షామి॥ మీకు శాస్త్రముల యందైనఁ వేదమందైనఁ బరిచయము గలిగియున్న యెడల మీ యిష్టమువచ్చినదానిలో నడుగుఁడు. నేను సేవకుండనుగాను వీరుండను. లవంగి యను చిన్నది బలాత్కారముగా నాలయములోఁ బ్రవేశించునని యీద్వారము గాపాడుచుంటిని.

లవంగి—ఉచితంవా విప్రస్యవీరత్వం దయామయ హృదయస్య॥ దయా హృదయుం డగు బ్రాహ్మణునికిఁ బౌరుషము తగునా ?

వీరుఁడు—కోయం పరశురామః. పరశురాముఁ డెవ్వఁడు ? బ్రాహ్మ ణుఁడు కాఁడా ? అతం డెట్లు వీరుండయ్యెను.

అని యారీతి వారిరువురకు యుక్తిప్రయుక్తులుగా రెండు గడియలు శాస్త్ర ములయందును బురాణములయందును బ్రసంగము జరిగినది. అంత నిరువురు మాటలు ముగిలియుండెను. అప్పుడు వీరుఁడు అయ్యా ! యిది పర్వదినము. యాత్రికులు పెక్కండ్రు వచ్చుచుందురు. మనప్రసంగము పెక్కండ్రు నిలఁబెట్టినది. ఇప్పుడు సమయము కాదు. వెండియు దర్శనమిత్తురేనిఁ బ్రసంగింతము. మీతో మాటాడుటకు

ముచ్చటగా నున్నది. మీ సుముఖత్వము మనోహరమై యున్నది. అని పొగిడిన నతనిమాటలకు సందియమందుచు నయ్యిందువదన యంతటితోఁ బ్రసంగము విరమించి చేతులు మోడించి అందుండియే విశ్వేశ్వరు నిట్లు వినుతించినది.

జయ శంకర పంకజనాభ విధి
ప్రముఖామరసేవిత పాదయుగ
స్థిరముక్తిద భక్తనిదాన భవా
వ్రజలే పతితా మవమాం కృపయా ॥౧॥
ధరణీధరమందిర! బాలనిశా
కరశేఖర! భూతిమనోహర! హే
హర! పాప భయంకర! ఘోరభవా
వ్రజలే పతితా మవమాం కృపయా ॥౨॥
గిరిచాప! మహీధర! వారిధితూ
ణ! రమాధవబాణ! మహారథిక!
త్రిపురాసురభంజన! ఘోరభవా
వ్రజలే పతితా మవమాం కృపయా ॥౩॥

అని యవ్వనితారత్నము విశ్వేశ్వరమహాదేవుని నినుతించిన విని యవ్వీరుండు సంశయాకులహృదయుండై (అహో కిమేతత్ పతితా మిత్యంగనావిశేషణసౌషి) అయ్యో యిదియేమి ? నీవు వనితాం అని స్త్రీవిశేషణము వైచికొని స్తోత్రము చేయుచున్నా వని యడుగఁగా వనితారచిత స్తుతిస్తుత్రరత్నానియమా ఫణితాని) స్త్రీచేత రచియింపబడిన వృత్తములు నాచే నిప్పుడు చదువబడిన వని యుత్తరముఁజెప్పి యమ్మత్తకాశిని తత్తరముఁ జెందుచుఁ జెలికత్తియలతోఁగూడ నచ్చోటు కదలి సత్వరముగా వచ్చినదారి ననుసరించి తన యంతఃపురమునకుం జనినది. అని యెఱింగించు వఱకు వేళ యతిక్రమించుటయు మణిసిద్ధుం డంతటితో నావృత్తాంతముఁ జెప్పుటఁ జాలించి పైమజిలీయందుఁ దదనంతర వృత్తాంతమిట్లని చెప్పఁదొడంగెను.

ముప్పదియైదవ మజిలీ.

గోపా! విను మట్లు లవంగి సఖులతో నంతఃపురంబునం బ్రవేశించి భుజించిన వెనుక నొక రహస్యప్రదేశంబునం గూర్చుండి వారితో నిట్లు సంభాషించినది.

లవంగి — కుంచలతికా ! నేడు మీదయావిశేషంబునం గదా విశ్వేశ్వరునిం జూడగంటిని. కాకున్న నందఱు మఱిగి యా యాలయంబున బ్రవేశింపశక్యమా ?

కుంద — నీచే విశ్వేశ్వరలింగమున కభిషేకముఁ జేయించలేక పోయితిమని లజ్జించుచున్నాము. ఆ గుమ్మముఁగాచియున్న బ్రాహ్మణకుమారుం డసాధ్యుండుగదా! ఏమి చేయుదుము.

లవంగి — అసాధ్యంబని మెల్లగాఁజెప్పెదవేమి ? అమ్మయ్యో ! అతఁడు నాచేయి పట్టుకొనినప్పుడు వణకువచ్చినది. చూచితివా ? మన మాఁడువాండ్రమైనట్టు అనుమానము జెందినాఁడు సుఁడీ !

కుంద — అవును. నీసుముఖత్వము మనోహరముగా నున్నదన్నమాట యూరక పలికినదికాదు.

లవంగి — అదియునుంగాక నేను మఱచిపోయి స్తుతిశ్లోకములలో పతితాం అని స్త్రీలింగవిశేషణము వైచితిని. దానికేగదా యతండు శంకించెను.

సంగీతచంద్రిక — నీవాయనతోఁ బ్రసంగించితివిగదా. విద్యలలో నేపాటి వాఁడు !

లవంగి — విద్యలలో బృహస్పతియే యని చెప్పవలయు. నేనన్నిటిలో నూపి చూచితిని. నిర్లక్ష్యముగాఁ జెప్పివిడిచెను.

కుంద — వాని రూపము మిక్కిలి మనోహరముగా నున్నది సుమీ. వాని రంగు నీరంగు నొక్కసమముగా నున్నవి.

లవంగి — రంగుమాట యటుండనిమ్ము. సుదురు సౌరుఁజెక్కుల తళుకు గన్నులయందము నెట్లున్నవో చూచితివా !

సంగీత — అతండు నవ్వుచుండ మొగ మూరక చూడముచ్చటయైనదిగదా. ఆహా ! పలువరుస యాణిముత్తియములు గ్రుచ్చినట్లే యున్నది

లవంగి — పెక్కేల యావిప్రకుమారుండు యువతీమన్మథుండని జెప్పఁదగినదిసుమీ.

సంగీత — అట్టి మనోహరుండు నీకు లభించిన మేము సంతసింతుము.

లవంగి — అతని కాతఁడే సాటి. అట్టివాఁడు మఱియొకఁడుండి నప్పుడు గదా.

కుంద — అతఁడే విశ్వేశ్వరసాక్షిగా నీపాణిగ్రహణము గావించెనే !

లవంగి — దాన నేమి యయ్యెను ?

కుంద — ఏమికావలయునో యవియే కాఁగలదు.

లవంగి — అది పరిహాసజల్పితమా యేమి ?

కుంద — పరిహాసమేమి ? నీయభీష్ట మెట్లో యట్లే కావింతుము మాయొద్ద మోమోట మందెదవేల ?

లవంగి — సఖీ ! అది యేమియోకాని వానింజూచినది మొదలు నా హృదయమున నేదియో వికారముగలిగి బాధించుచున్నదేమి !

సంగీత — ప్రేమదియే యనుకొనుచుంటిమి యుక్తమే.

లవంగి — అన్నా ! వాని సలలీల నామంబు లేమింపుం పెరిగినప్పు. అట్టి

యపరిచితు నొక్కసారి చూచినంతనే యింతకుమున్ను కంతువిలాసముల నేవంగించు మదీయస్వాంతమున వింతసంకల్పములు వొడముచున్నవి. ఆహా : స్త్రీహృదయము కన్న చంచలమైనది మఱియొకటి లేదుగదా.

కుంద—మాధవీలత సహకారమును విడిచి దుత్తూరముపైఁ బ్రాకినప్పుడు గదా నిందించుట.

లవంగి—దుత్తూరమో సహకారమో నాకుఁ దెలియదు. కాని యీకార్యము కొనసాగునదియా ?

కుంద—మన ప్రయత్న మక్కఱలేకుండ దైవమే కొనసాగింపఁగలఁడు. లక్షణము లట్లు గనంబడుచున్నవి.

లవంగి—ఊరడింపుమాటలు మాని కార్యసాఫల్యమగు తెరువరయుఁడు.

కుంద—సిరి రా వలదనువా రుందురా యేమి ?

లవంగి—ఇప్పు డెంతకాలమైనది ? నేఁటి యుదయముననే మనమతనిం జూచినది.

లవంగి—అబ్బా ! యుగాంతరము లైనట్లు తోచుచున్నది.

సంగీత—ఆలాగే యుండనిమ్ము. ప్రొద్దుపోయినది. నిద్రపొమ్ము. శేషము విచారింతము.

అని సంభాషించుకొని యాచేడియలు నిద్రపోయిరి. కాశీపట్టణములోని మసీదుఫకీరులు పీరునియందు మక్కువగలవా రగుటచే యవనసేనలోనికిం జని యచ్చటివిశేషములు ప్రతిదినమువచ్చి సాయంకాలమునఁ జెప్పుచుందురు. దానంజేసిన వారికి రాకపోకలవిషయమై యాటంక మేమియు జరిగింపఁ బడలేదు. యవనసేనాపతులు ఫకీరులను తలంపుతోఁ దమరహస్యములం జెప్పుచుందురు. శివరాత్రినాఁడు సాయం కాలమున లవంగి యాదినమున గుడికి రాదనియుఁ దిరుగ సేనలకు ప్రాపసిరనియు రెండు మూడు దినములలో సేన వచ్చిన తరువాత మీయూరిమీఁదఁబడుదురనియు ఫకీరులు పీరునకుఁ దెలియఁ జేసిరి. ఆ వార్తవిని పీరుఁడందు మఱియొకనిగాపుంచి తాను సేనాముఖములన్నియుం జూచికొని యింటికింజని నిత్యక్రియాకలాపంబులం దీర్చుకొని తల్పంబున శయనించి యిట్లు ధ్యానించెను.

అయ్యో ! నేను లవంగి రాకుండఁగాపాడితి ననుకొంటిని గాని దాసిపని యదిచేసికొని పోయినది. నేనే మోసపోయితిని. పురుషుని కరమంత మృదువుగ నుండునా ? స్వరమునవలన స్పష్టముగాఁ దెలియఁబడుచున్నది. చూపులు లేడిచూపుల వలె నున్నయవి. కన్నులఁ గాటుక గుఱుతు లున్నను నూహింపనైతిని. అది యంతయు నట్లున్నను స్తుతిశ్లోకము లదిరచించినవే. అందు స్త్రీలింగ విశేషణము వైచు కొని నాతో మఱియొకరీతిఁ బలికినది. అయ్యారే ! ఎన్ని విద్యలలో బరిశ్రమచేసినది ! వక్తృ మెంత కొనియాడదగినది! దానంజేసియే హిందూమతాభిమానినియైనది. అట్టి

చిన్నది గుడిలో ప్రవేశించినను దోషములేదు. స్వామికభిషేకముఁ జేసినను జేయ వచ్చును. దాని చూపులు తలంచుకొనిన నా హృదయము వివశమగుచున్నది. మంచి సమయము మించఁబెట్టితినిగదా. అయ్యో! మఱికొంతసేపు దానితో ముచ్చటింపక పొమ్మంటి నావంటి వెంగలి యెందైన గలడా? అమ్మహారాజపుత్రిక మాటకు వేయి దీనారము లిచ్చినను సంభాషించునా? మైత్రిపట్టునఁ బోగొట్టుకొంటి వెండియు దర్శనము సేయుదునంటిగాని నివాసదేశం బడుగనైతి. అడిగినను నిజము చెప్పునా? తదీయ శృంగార విలోకనములు నాయందనురాగముఁ గలిగినట్లు తెలియఁజేయు చున్నవి. కానిమ్ము. అదియే సత్యమైనచోఁ గామునుపకారముఁ జేయక మానఁడని తలంచి యంతలో నవ్వుకొనుచు మఱియు నిట్లు తలంచెను.

ఇప్పుడు నేనుచేసిన శపథముమాని కామకుండనైతినేల? కమను లిట్లే దలంచుచుందురు. మగవానింజూచి ప్రియని తలంచి తద్విలాసములు తనయందారోపించుకొనినవాఁడు నేనుదక్క మఱియొకఁడు గలఁడా? సీ! [illegible] సంకల్పము నాకేమిటికిఁ గలుగవలయు? యవనపుత్రిక యట్లేలవచ్చును? నేనే భ్రమపడితినని క్రమ్మఱ జిత్తమును మరలించుకొని మఱునాఁడు చేయవలసిన కృత్యము లాలోచించుకొనుచు నిదురపోయెను.

మఱునాఁడు వీరుండు కాశీరాజుగారికి పాదుషాగారి సైన్యం కొంతతిరుగ రానైయున్నది.' కనుక మిగిలియున్న మీ సైన్యముఁ బంపుఁడని వ్రాసి తెప్పించుకొని యాయుద్ధరంగమునం గాపువెట్టి తానన్ని పట్టులం దిరుగుచు నప్పురం గాపాడుచుండెను. సంపలతిలక యమ్మరునాఁడు మణి[illegible]ముతోఁ గాశీపట్టణమున కరిగి వీరుని వృత్తాంతమంతయుఁ దెలిసికొనివచ్చి యచ్చిగురుబోఁడితో నిట్లనియె 'సఖీ! నిన్నటి దినము విశ్వనాథుని పడమర ద్వారమునఁ గున్నవాఁడు వీరుఁడను బ్రాహ్మణకుమారుఁడు. వాని తండ్రిపేరు పండితభట్టుఁట. ఆ విద్వాంసుఁ డీపట్టణమున మిగులఁ బేరుపొందినవాఁడఁట. ఏడుగురు పుత్రులు పుట్టి చచ్చినవెనుక నీతండు పుట్టె. తురక దేవతల యారాధనా విశేషమునఁ బ్రతికియున్నాఁడఁట. దానంజేసియే యతని వేషము తురక వేషముగా నున్నది. అమ్మహావీరుండు విద్యచేఁ గాక పరాక్రమముచేఁ గూడ ననన్యసామాన్యుఁడై యున్నాఁడఁట. ఈ సన్నాహం బంతయు నతనిదే యని తదీయవృత్తాంత మంతయుం జెప్పినది. ఆ మాటలువిని యయ్యోషారత్నంబు సంతోష విషాదంబులు మనంబునం బెనఁగొన సంపలతిలకతో బోటీ! మనవారి యుద్యమ మెట్లున్నది? సేనాని వ్రాసిన జాబున కేమని యుత్తరము వచ్చినది తెలిసికొనిరమ్మని చెప్పిన నప్పుడే సేనాపతి [illegible]రిగివచ్చి లవంగితో నిట్లనియె.

యువతీ! మన పక్షమున మఱికొంత సైన్యమునకుఁ దప్పక [illegible] వచ్చుచున్నదఁట. ఎల్లుండి వీటిపైఁబడి పోరాటము సేయుదురట. ఇదియే మన [illegible]

కృత్యమని చెప్పినది. ఆ మాట విని యప్పాటలగంధి వీరున కేమి యుపాయము గలుగునోయని యెంచుచు నిష్టదైవమును బ్రార్థింపఁ దొడంగినది.

అంత నమ్మరునాఁడు సాయంకాలమునను విశేషబలముతో మంత్రివచ్చి హుస్సేనుబాషులోఁ బ్రవేశించెను. వజీరు రాకవిని కాశీపురములోని మసీదులోని లాతానిం జూడబోయిరి. మంత్రిగారిని గౌరవించి కుశలప్రశ్నానంతరమున నిప్పుడు హిందువు లింత కావరించియున్నా రేమి? పాదుషా శాసనమంత నవ్వులాటగా నున్నదా? కాశీపురముం ద్రవించి గంగలోఁ గలిపింతు జూడుఁడు. మీరెవ్వరిమాటనెట్టి పనికుద్యోగించిరి. మీకిబలము బెట్టిపనసియడిగిన ఫకీరులిట్లనిరి కాశీరాజు మీకు మెచ్చి సహాయము రానని చెప్పెను. ఈ దేశమువ కెల్ల నాలింగము ప్రాణమువంటిది కావున హిందువులందఱు నేకమైరి.

కాశీరాజు సమ్మతిలేకయే తదీయ సైన్యమంతయు వచ్చి యప్పురిఁ గాచుచున్నది. హిందువులు ప్రబాల వృద్ధముగాఁ బోరుటకుఁ సిద్ధముగా నున్నవారు. ప్రాణములఁ దృణముగాఁ జూచుచున్నారు. ఒకరి ప్రోత్సాహము వీరికిలేదు. అందఱు వీరులుగానేయున్నారని యతండు వెఱచునట్లు వీరునందుగల యభిమానమునం జేసి చెప్పిరి. ఆమాటలువిని మీసములు దువ్వుచు నాహా! మేక పిల్లలకెంత క్రొవ్వువచ్చినది. కానిండు. గొర్రెబలిసిన గొల్లకు లాభమేకదా! అక్కాఫరుల పచ్చినెత్తురులు త్రావి తురకలు మత్తులై నాట్యములు సేయగలరు మీరేచూతురుగాక యని పలుకుచు నప్పుడు యుద్ధమున కుత్తరువీయక మఱుదినంబునఁ గొన్నిసన్నాహములు గావించుకొనిపోయెను.

ఫకీరులు కొంత సేపందుండి యప్పటిరహస్యము లన్నియుం దెలిసికొని ప్రోలికింజని వీరునితో రహస్యముగా నిట్లనిరి. అప్పా! మా చెప్పిన మాటల వింటివి కావు. ఇప్పుడు పాదుషాగారి మంత్రి మితిలేని బలముతో వచ్చి యున్నాఁడు. ఎల్లుండి యుదయమున నుద్వేత్తుగా మీపురిపైఁబడుదురట. రేపు ప్రొద్దున పాదుషాగారి పుత్రికను ఢిల్లీకి బంపివేయును. ఆచిన్నది యిక్కడనే యుండెదనని చెప్పి పెద్దతడవు పోవుటకు సమ్మతించినదికాదు. పెద్దయుద్ధము జరుగును. గావున స్త్రీలిందుండరాదని చెప్పి యెట్టకేలకు బయనమునకు సమ్మతింపఁజేసెను. సామాన్యసైన్యమును సహాయముగా నిచ్చి పల్లకీమీఁదఁ బంపుదురఁట. ఇవియే యప్పటి విశేషములు. తరువాత కృత్యములు నీవే యోజించు కొనుమనిచెప్పి వారు మసీదునకుంబోయిరి. వీరుండాత్మగతంబున నూహించుకొని యమ్మఱునాడు కొందఱు రాజభటులు సహాయముగాఁ గొని రహస్యముగాఁ జని యడంగి యరుగు తెరువుఁ గాచుకొనియుండెను.

అంతలో నాకాంతారత్నము పల్లకీబోయల కంఠధ్వనులు వినంబడినవి. అప్పుడు వీరుండు సారంగములఁ దోలు బెబ్బులివలె గుఱ్ఱముతో నెగసి యుపశమ ములం బొడిచి యురుగవ దండించి పట్టితోలి పరుగిడ వెలికత్తెలం దోలి నప్పల్లకి తెరఁ దెరవించి మాటు ప్రతాపం గాశీపురంబునకుం దీసికొనిపోయి యంతఃపురమున్న

సిద్ధపఱచి యుంచిన సిద్ధాంతములో సుయ్యంతులఁ బ్రవేశపెట్టి వలయునట్టి సామగ్రి
యంతయు నిచ్చి యితరులం దోసియక రావుపట్టి యతిగుప్తముగాఁ గాపాడుచుండెను.
లవంగియు నట్టిబంగంతయు పీడనపడని గలిగినదని చెలికత్తియలచేఁ దెలిసికొని
యబ్బంధనంబు నైన మిక బంధుకృత్యముగాఁ దలంచుచు తనగౌరవమును కించు
కేనియు పోని రావుండఁ గాపాడు వీరునయందు మిగుల ననురాగము జనింపఁ దండ్రి
వలన నతనికేమిముప్పు వచ్చునోయని వెఱచుచుండెను. అట్లు తురక రావుపట్టిని బంధీ
గృహంబునబెట్టి నాఁటిసాయంకాలమున గవనులమూసి వీరభటులకాయోధన ప్రకారం
బెఱింగించి రణభేరి నినాదంబులు ఘనఘోంతరాళంబులు నిండ ఘంటనంబునకు నాయి
తము చేసి నిలువంబెట్టెను.

ఆర్భాసిఖిని యవనభటులు చటులగతినుబ్బుచు బవరమునకు వేగ నాజ్ఞ
యిమ్మని వతీయం గోరుకొనిరి. అతండును రణభేరి వాయింప నియమించి సేనల
బారులు నిలువఁబెట్టి యుద్ధమునకు వెడలునమయమున రాజపుత్రికతో నరిగినభటులు
వచ్చి శత్రువులు లవంగిం జెఱఁదీసికొని పోయిన వృత్తాంతమంతయు జెప్పిరి. ఆవార్త
విని మంత్రి తెక్కలు విరిగిన పక్షివలె నేలగూలి యుక్కింతతడవు వొడలెఱుంగక
యుట్టకేలకుఁ దెప్పరిల్లి రణఘోషంబు లుడిగించి చింతించుచు సేనాధిపతిని రప్పించి
యిట్లనియె.

అయ్యయ్యో! ఎంతమోసము వచ్చెనదో చూచితివా? నేను బ్రమాదవశంబున
మనరాజపుత్రికను యుద్ధమును చూడ నెంచుంతవలదని బలత్కారముగా నిన్న యింటికి
బంపితిని. దారిలో నెదురువచ్చి యొప్పలను సంపదలయంతోఁగూడాఁ దీసికొనిపోయిరి
రట. ఏమి చేయుదునోదైవా! బలత్కారముగాఁ బంపక విడుతునా! శత్రువులకు జారి
కలుగునా! నాదు పాదుషాగారి సెలవులేనిదే యావాల్లంటి నింటికిం బంపితిని. పంపి
నను దగుసేన నిచ్చిన నింత ముప్పు వచ్చునా? ఇప్పుడేమిచేయుదును. ఈమాటలువినిన
పాదుషా నన్ను శిరచ్ఛేదము చేయక విడుచునా? అదిన్నది యాయనకుఁ బంచ
ప్రాణములలో నొక ప్రాణమైయున్నది. ఆమెకోరిక నెట్టిపనియయినఁ జేయించు
చున్నాడు. మఱియు వంశాంతమునకే నాకిట్టి బుద్ధిపుట్టినది. అని దుఃఖించుచున్న
మంత్రిని నూరడించుచు దళవాయి యిట్లనియె.

స్వామీ! మీరుపకరించినయే యప్పనిఁ జేసితిరి. మనలఁదటి మఱించి
పగతురు రాజపుత్రిక నెత్తుకొనిపోయిరి కావున. ఇప్పుడు మాకాజ్ఞయిండు. వీరవెంబడి
శత్రువుల మర్దించి స్వామి పుత్రికను వెదకి తీసికొనివత్తుము. మేము మాత్రము
మగలముగావా యని పలికినను మంత్రి "అయ్యో! అంతవరకు [illegible]
[illegible] పగ సాధించువారు ప్రియముం చేయుదురా? [illegible]
[illegible] నన్ని. సాహసమునకే [illegible]
ప్రస్తుతము సంగరము నిలుపుచేయుము. రహస్యముగా నరిగి యుప్పరిలో స్త్రీయ

తెలుఁగరయని యెఱింపుడు. తెలిసికొని వచ్చినవారికిఁ గానుకలనొసఁగింతుమని చెప్పి యప్పుడే యతండా రహస్యసదనమునకుం జని మంత్రులతో నాలోచించుచుండెను.

అప్పటి వీరుండు గూఢకాపులవలన లవంగికతండుగు యపను లాదివసంబున సంగరము మానుకొనిరను వార్తవిని సంతసముతో గవనుల రక్షించుకొనుచు నుండుఁడని భటుల రణసన్నాహము మానిపించి యమ్మునాఁడు సాయంకాలమునఁ దాను ప్రచ్ఛన్నముగా స్త్రీవేషము వైచికొని ద్వారపాలకులకు వీరుని యానతి నరుగు చున్న దాసనని యయ్యుత్తరవుఁజూపి లవంగి యున్న యంతఃపురమునకుం జనియెను. ఆ సేవకు డారమున నెయ్యుండి యందున్న కుందలతిలకను హస్తసంజ్ఞచేఁ జీరి యనుకఁ దెచ్చి యప్పలువయొద్ద కనిపెను.

అక్కనకగాత్రి యప్పుత్రికిం జదువుకొని తలయూచుచుఁ గుందలతికతో సఖీ! వీరుని చెల్లెలఁట. మల్లిక యను చిన్నది మనతో ముచ్చటింప వచ్చినదఁట. రమ్మనుట కేమి యాక్షేపణమున్నది? నాడు మన గౌరవము నిలిపిరికాని యవమానప రచినవో నేమిచేయుదుము? ప్రవేశపెట్టుమని పలికిన నప్పడఁతి యయ సత్వరంబునం జని యక్కపట వనితం దీసికొనివచ్చినది. రాజపుత్రిక పదియడుగు లెదురు చని యతనిచేయిఁ బట్టుకొని ముద్దుపెట్టుకొనుచుఁ దీసికొనివచ్చి యుచిత పీఠంబున గూర్చుండబెట్టి యెక్కుడు సత్కారములం గావించినది. పిమ్మట నారిరువురకు నిట్టి సంభాషణములు జరిగినవి.

లవంగి—మల్లికా! నీ తలిదండ్రులు నీ రూపమునకుఁ దగినపేరు పెట్టిరి. సంతసించితిని. నీ వకులముఁ బవిత్రముఁ జేసితివి? నీ తండ్రి పేరెయ్యది? ఆ పన్నిమన్నరాల నగు నన్నుఁజూచు నీ కేమిటికి వేడుకపుట్టినది.

మల్లిక—నేను బండితభట్టను బ్రాహ్మణుని కూఁతురను. వీరుఁడు నాకు సోదరుండు. మా గ్రామమంతయును నిన్నబ్బురముగాఁ జెప్పుకొనుచుండుటచే జూడ వచ్చితిని.

లవంగి—నన్ను మీ యూరిలో నేమని చెప్పుకొనుచున్నారు?

మల్లిక—విద్యారూపగుణశీలంబుల ననవద్యవని.

లవంగి—కాదు కాదు. హిందువుల పాలిఁటి మారికని చెప్పుకొనుచుందురు. [illegible] కుందలతిలకా! వీరుండన...

కుం—సందియమేల? మనఁ బెంచిచ్చిన యాతండే.

లవంగి—[illegible]? [illegible] నీవు అట్లైన మాకు [illegible] [illegible].

మల్లిక—సందియమేల [illegible] [illegible].

లవంగి—(నవ్వుచు) మీ యన్నగా [illegible] పండితుఁ [illegible]: [illegible] మనం జదివితివా? మీలో [illegible]?

మల్లిక — మాలోఁ బ్రాయము వచ్చువరకే స్త్రీలు విద్యాభ్యాసము చేయుదురు. నేను నంతవఱకు కొంతకొంత చదివితిని.

లవంగి—ఏ విద్యయందుఁ బరిశ్రమచేసితివి ?

మల్లిక—ఇదియదియని చెప్పలేను.

లవంగి—వ్యాకరణ మేమైనం జూచితివా ?

మల్లిక — అదియుం దెలియకపోవలయునా ?

లవంగి— తర్కమో ?

మల్లిక—తర్కము జదివినంతనే యయ్యెనా యేమి ?

లవంగి—వేదమో ?

మల్లిక—బ్రాహ్మణులకు వేదముఁజదువుటయు నొక యబ్బురమే !

లవంగి—వేదార్థ మెఱింగితివా ?

మల్లిక—అర్థము తెలియనిదే వేదము వచ్చునని మాలోఁ జెప్పుకొనరుగదా. అంగసహితముగాఁ జదివినప్పుడే వేదము తెలియునని చెప్పుకొనవలయును.

లవంగి— ఈ విద్య లన్నియు నీవు ప్రాయము వచ్చులోపలనే చదివితివా ?

మల్లిక—పడఁతీ! ఇట్లడుగుచుంటివేమి ? ఈ విద్యలు ప్రాయము వచ్చువఱకుఁ జదువవలయునా ? నా బుద్ధిమాంద్యతకుఁ బరిహాసమాడుచుంటివికాఁబోలు. వినుము. నేనివి ప్రత్యేకముగాఁ జదువలేదు. మా యన్నగారు చదువుచుండ నేనప్పుడప్పుడు విని గ్రహించితిని.

లవంగి—మీ యన్నగా రెన్ని సంవత్సరములు జదివిరి ?

మల్లిక—అస్త్రవిద్యాపరిశ్రమయం దెక్కుడు వేడుక కలుగుటచే సకలవిద్యలఁ బూర్తిచేయుటకు నాలుగైదు సంవత్సరములు పట్టినది. రాత్రులందుమాత్రమే చదువువాడు.

లవంగి—(కుందలతిలకవంకఁ జూచుచు) సఖీ! ఈమె మాటలు వింటివా? అబ్బురముగాఁ జెప్పుచున్నది.

కుం—నీకీ సందియ మేమిటికి ? ప్రశంసించిచూడుము.

మల్లిక—తప్పక ప్రశంసింపవలసినదే. నాకును ముచ్చటగానే యున్నది.

లవంగి—(పదునాలుగు విద్యలలో స్థాలీపులాకన్యాయముగా గొన్ని గొన్ని తరములు వడసి యచ్చెరువందుచు) కుందలతిలకా! ఈ సుందరి పలుకులం [illegible] చెప్పఁదగినదిసుమీ. ఓహో! మోహనాంగీ! నీవే యింత [illegible] నీ యన్నగారెంతవాఁడోగదా.

మల్లిక—సుందరీ! నిందాగర్భస్తుతివచనములేల? మమ్ము నేమిటికి చెప్పెదవు

పొడిచెదవు ? తురకవిద్దవై పదునాలుగు విద్యలలోఁ బ్రశంసించిన నిన్ను మెచ్చుకొన వలయునుగాని బ్రాహ్మణులమగు మాకిది స్తుతిహేతువుగాదు సుమీ !

లవంగి — సఖీ ! ఆ పక్షపాతంబునం జెప్పుచుంటి; నాకు మొదటినుండియు బాండిత్యమునం దభిలాష మెండుగనుక నిన్నుఁజూచి వేడుకపడితి నింతియకాని నింద యని తలంచుకొనరాదుసుమీ.

మల్లిక — మాటవరుస కట్లంటిసిగాన నీ పలుకుల నింద యేమున్నది. మరియొకటి యడిగెదఁ దప్పుగాదేనిఁ జెప్పుము — యవనకుల సంజాతవగు నీకు హిందూవిద్యయం దభిలాష యేమిటికిఁ గలిగినది. హిందూదేవతల నారాధింప నేమి టికి వచ్చితివి ? నీ వృత్తాంతమించుక జెప్పుము.

లవంగి — మా తల్లికి నేడుగురు పుత్రికలు పుట్టి యేడేఁడులు పెరిగి యెనిమి దవ యేఁడు చొరబడినతోడనే మృతినొందిరి. ఎనిమిదవమారు నేను గర్భమునఁ బడితిని. అప్పుడు మా తల్లి మిగులఁజింతసింపుచు గర్భం బెవఁగొట్టుకొను తలంపుతో నొక పరిచారికను రహస్యముగా నట్టిమెషధి నెవరినేని నడిగితెమ్మని పంపినది. ఆ దాదిపోయి తా నెఱింగిన యొకబ్రాహ్మణుని నా మందడిగినది.

ఆ విప్రుం డట్టిపని సేయనొల్లక తత్కారణము దెలిసికొని మంత్రాక్షత లిచ్చి సంతానము నిలుచునట్లు చేయఁగలనని శపథముఁజేసెను. ఆ విప్రుని రహస్య ముగా నాయంగణాస యంతఃపురమునకుఁ దీసికొనిపోయి మా తల్లితో నతనిమాటలం జెప్పినది. అప్పుడు మా తల్లి కానఁజనించి చేయఁదగినకృత్యములేమని యాపారు నడిగినది. ఆయన మంత్రాక్షతలిచ్చి హిందూమతానుసారముగాఁ బిల్ల పుట్టినదిమొదలు దేవాలయములలో నుత్సవములు చేయించుచు జపములు మంత్రములు బ్రాహ్మణుల చేతఁ జేయించుచుండవలయును. హిందూ విద్యయే చెప్పించుచుండవలయు నట్లయిన నీ పుత్రిక బ్రతుకునని చెప్పెను.

ఆ మాటలన్నియు మా తండ్రి కెఱిఁగించి యట్లు చేయుటకు సమ్మతించి నది. పిమ్మట నేను జనించితిని. పుట్టిన పదిదినములలో జాతకర్మాద్యుత్సవములుజేసి బ్రాహ్మణ గృహమందే నన్నుఁ బెనుప నియోగించెను. ఏడేండ్లు వెళ్ళువఱకు నన్ను మా తల్లిదండ్రులు కన్నెత్తిచూడలేదు. హిందూవిద్యలే చదువుకొనుచుంటిని. గండము గడచిన పిమ్మట బ్రాహ్మణుల కనేక దానధర్మములు గావించి వేదశాస్త్రములే నాకుఁ జెప్పించిరి. దానంజేసి నేనావిద్యల జదివితిని. ఆ విద్యలే ప్రియమైనవి. కాశీమహిమ నీ వరుమఁ జదివితిని. తత్పభావము భావమున కామోదము గలుగఁజేయు నీ ప్రయాణ సన్నాహంబుఁ గావించితినని తన వృత్తాంతమంతయు జెప్పినది.

ఆ మాటలు విని యతండు వెఱగుపడుచుఁ దరుణీ! నీ చరిత్రము మా యన్న చరిత్రమును బోలియున్నది. అతనికిని నీకును బూర్వజన్మ సంబంధ సిద్ధియేనఁ గలిగియున్నదేమోకదా! యని యా వృత్తాంత మంతయుం జెప్పెను.

అప్పుడు లవంగి "మల్లికా! దాసంజేసియే కాబోలు మీ యన్న పేరు
వినినంత నాకు మనంబున నెద్దియో యానందము గలుగుచుండును. ప్రీతికి నుపాధు
పులు కావునుమీ. ఇప్పుడు మీ యన్న యెక్కడునాసితోఁ దగనిపగఁ దెచ్చి పెట్టు
కొనియెను. అదియునుంగాక నన్నుఁ జెఱబట్టినవార్త వినినంత మా తండ్రి పుడమి
నేలువనిచ్చునా? ఆయనకుఁ బాండిత్యము చాలదా? పాలికుఁ బౌరుష మేమిటికి?
ఇప్పటికైనను దప్పించుకొనిపోయిన నొప్పిదముగా నుండును. నీ కంఠధ్వని మీ
యన్న కంఠధ్వని యొక్కదేసుమీ" యని పలికిన విని యక్కలికి యిట్లనియె.
'బోటీ! మా మాటలే పలుమారు మా తండ్రి పీయనితోఁ జెప్పుచుండును. వాఁడువినక
సంగరాభికాంక్షియై యున్నవాఁడు. ఏమిచేయుదుము. నీవనిన వానికిష్టమేసుమీ! మొన్న
మాటల 'రణిని గ్రహించితి' ననుటయు నయ్యువతి మఱల నిట్లనియె.

"పసిలా! నాపూవు యశం దేమిటికిఁ జెప్పెదు? నాయందిష్టమని యెట్లు
గ్రహించితివి? నిజముగా నప్పు దేమి ప్రశంస వచ్చినదో చెప్పు" మని యడిగిన
నవ్వుచు నతం డప్పనిత కిట్లనియె. కాంతా అంతగా నడుగుచుంటివేల? మఱియేమి
యును లేదు. ఈయుప్పునకు హేతుభూతురాలవని నిన్నెవరో నిందించిరి. అందుల
కతండు సమ్మతింపక నీపాండిత్యమును గుఱించి భూషించుచు నీతండ్రిని దూషించెను.
నీరూప మాసేచనకమని యెద్దియో ప్రశంసలమీఁదఁ గొనియాడెను. ప్రొద్దుపోయినది.
ఇఁక నేను బోయివత్తు ననుజ్ఞయిత్తువా' యని యడిగిన నచ్చేడియ యిట్లనియె.

'బోటీ! నీమాటలచే నాదుఃఖము మఱచిపోయితిని. చెఱదెచ్చియు నవమాన
పఱుపక గౌరవముగాఁ గాపాడుచుండెడు మీయన్న కనేక నమస్కారములని
చెప్పుము. ఈపగ విడచి మైత్రిగలిగి వర్తింపుమనియు నీయాపద దాటించుకొను తెరు
వరసియుండుమనియు నుడువుము. దయజూచుచుండుమని పెక్కుమాటలు సెప్పి
యరుగునప్పుడు మల్లికయే వీరుడను సంధియముగలిగి యది కులాచారమని తెలుపుచు
నచ్చెలువ యతని చెక్కుల ముద్దుపెట్టుకొనినది. అతండు తత్స్పర్శ సుఖంబున మేను
పరవశముజెంద నాసుందరి వా తెరుపుడికి నగలాడి తనంబున జిట్టకంబులు గావించిన
నదరుచు నమ్మందగమన యతని నట్టెచూచుచు 'నిట్టి చిట్టకము లాఁడువాండ్రు వాఁడు
వాండ్ర యెడఁ గనఁబఱుతురా? పండితులౌ చెల్లెలవు కాబట్టియా నీవలన నింతలం గంటి
నని యుల్లసమాడుటయు నది తమ కులాచారమగుటఁ జేయనయ్యె నీచేతలుమాత్రము
విపరీతములు కావా' యని యుత్తరము జెప్పెను. పిమ్మటనతం డతివా! ప్రొద్దుపోయి
నది. నేను వచ్చి పెద్దతడవైనది. నీ మాటలతీపునకుఁ జొక్కి యొడలెఱుంగ నైతిని.
పోయివత్తు నాజ్ఞయిమ్మని పలికిన నక్కలికి మేమనవలసినమాట నీవనుచుంటివి.
కానిమ్ము. పంపితినిఁ దర్శనమియ్యకఁ గోరుచున్నదాన. మీ యన్నగారితోఁ బగని
మాని పెట్టుకొనవలదని పలుమారు బోధింపుము. బంధనంబునను విడిచి పెట్టిన
నూరుగాఁ నుండవలదు తమ మేలుకొఱకే చెప్పితిని. ఈ యుప్పు దాటినచో మా

తండ్రితోఁ జెప్పి యాయనను నాయొద్ద బందీతునిగా నుంచుకొనగలను. నిన్నుఁ జూచినదిమొదలు నాకట్టిదలంపు గలుగుచున్నదని యనేక ప్రియాలాపములు పలికి యంపినది

అతం డరిగినవెనుక లవంగి కొంతతడ వాదెసం జూచుచు మిన్ను పంక మెగంబై యెద్దియో యాలోచించుచుండెను అప్పుడు కుండలతిలక 'సఖీ ! మాటాడక యూరక యెద్దియో ధ్యానించుచుంటివి. ఆ విషయము మా కెరింగింపరాదా' యని యడిగిన నప్పడతి నిట్టూర్పు నిగుడించుచు, 'ఎందుబోయితివి ? మల్లికయెవరో యెఱుంగవుగా ? ఏమిచేసినదో చూచితివా' యని పలికిన నది యిట్లనియె. 'అట్లడిగెదవేల ? మల్లిక నీవుని చెల్లెలని చెప్పినదికాదా ! ఏమిచేసిపోయినది ? మీరెద్దియో రహస్యములు మాటాడుదురని దూరముగాఁ బోయితిమి. ఏమిజరిగినదో చెప్పు' మని యడిగిన నవ్వనిత నీయుండే యావేషము వైచుకొని వచ్చెను. నేను మొదట గ్రహింపలేక పోయితిని. చెల్లెలు గనుక పోలిక వచ్చినదనుకొంటిని. వెళ్ళబోవు సమయమున తెలిసినది. అతం డప్పుడు పురుషచర్యలం గావించెనని చెప్పినది. కుండలతిలక అయ్యో! ఇంతక నాకు సూచింతువేని గుట్టు బయల్పెట్టక పోవుదునా ? ఎంతపని చేసితివి ? దూరముగానుండి యెన్నియో చెప్పితివే ! మఱి యప్పు డేమిచేసితివని యడిగిన లవంగి నాకు వణఁకు వచ్చినది. దానంజేసి యేమాటయు వచ్చినదికాదు. ఏమాట పలుకుటకును దోచినది కాదు. ఒకటిచెప్పఁబోయి యొకటి చెప్పితిని సీ ! యూ సిగ్గు నన్నుగ్గడించుకొనినది. ఎఱుంగనట్లే మాటాడితిని. కాని చేయిపట్టుకొని నీవిట్టిరూపమున వచ్చి మమ్ము వంచింతువా యని యడిగిననేమి చెప్పునో, తెలిసిన పిమ్మట నేమి చేయునో వానికి నామనసు తెలియక పోవుటచే నన్ని పోకలం బోయెను.

అప్పుడైన స్పష్టపఱచితినా ! వెఱ్ఱిమాటలం జెప్పితినని పశ్చాత్తాపముఁ జెందుచున్న యారాజపుత్రిక నూరడించుచు సఖురాం డిట్లనిరి 'బోటీ ! యిప్పుడు మించినదేమియును లేదు తిరుగా దెల్లవారదా ! అతండు నీయందు బద్ధానురాగుం డైనట్లు తెల్లమైనదికదా ! ఇకముందు మనము దే యదను జెప్పెను. విచారింపకు' మని పలికిరి. ఆరాత్రి యంతయు నక్కాంత యతని మాటలు చూపులు చేతలు తలంచుకొనుచు నిద్రబోయినదికాదు.

అంత మఱునాడు ఫకీరులు యవనసేనావిశేషములం దెలిసికొని వచ్చి వీర నితో రహస్యముగా నిట్లనిరి. "అప్పా ! నీకార్యము మిగులఁ గొనియాడఁదగియున్నది. రాజపుత్రికనే చెఱదెచ్చితివంట. ఎంతమోసమోకదా ! మంత్రి యిప్పుడు మిగుల విచారించుచున్నాఁడు. నీవు మాకుఁ బరిచితుఁడవని యెఱుఁగడు. ఆయన జంపుదురని వెఱచుచున్నాఁడు. పాదుషాగారి యానతిలేనిదే యింటికిఁ బయనముఁ జేయించెనఁట. ఈ వార్తవిని పాదుషా యతనికి శిరచ్ఛేదము చేయించునని యనుకొనుచున్నారు. సంధికిదియే సమయము. ఆ రాజపుత్రికను జీవములతోఁ దక్కించితేని మన మనసు నిండు

[illegible] తిండి [illegible]. [illegible] మాతోఁ జెప్పఁగాఁ దెలిసికొనవలెనని చెప్పి వచ్చితిమి. [illegible] మన [illegible] చేతితో [illegible]. లవంగిని దీసికొనిపోయి యప్పగించు [illegible] మంత్రితో [illegible] మాటలం జెప్పుము అని గినవత్తు" మని పలు [illegible] గా [illegible]. "స్వాములారా! మీరు పలుమాఱిట్లు బోధించుచుండ వినుటకు కృతజ్ఞుండగానుండుము. పాదుషా భయము నాకించుకయును లేదు. రాణిం [illegible] యాసతి [illegible]. నన్నుఁ [illegible] గాశీపురము [illegible] దండెత్తకుండుటకు హిందూ [illegible] ల [illegible] ప్రమాణపత్రిక వ్రాసి యిమ్మనుఁడు. ఈ తప్పుఁగాపుఁ [illegible] అట్లైన లవంగి నప్పగింతుఁ గానిచోఁ [illegible]" నని పలికెను.

ఆ మాటలు విని ఫకీరులు వజీరునొద్దకరిగి "స్వామీ! మేము హిందువుల [illegible] కరిగి సంధిమాటలం జెప్పితిమి. లవంగిని దుర్గకు బలియిచ్చుటకు సిద్ధముగా నున్నారు ఎక్కడదాచిరో తెలియదు. కార్యము మిగిలిన నేమిచేయఁగలము. అందొకరి [illegible] కారములేదు. అందరు సభాపతులే. [illegible] బతిమాలుకొని యెట్టకేలకు రెండుగడియలు మితిఁగోరికొని వచ్చితిమి. వారు కోరిన నిబంధనలకు సమ్మతించితిమి. శీఘ్రము వ్రాసి యిమ్ము పోవలయు" నని పలికిన విని యతండెట్టులయిన లవంగి వచ్చినం [illegible] లనని వారు చెప్పినట్లు వ్రాసి వారిచేతికే యావత్రిక నిచ్చెను.

[illegible] పత్రికం [illegible] సికొనిపోయి [illegible] నిలిచి సభఁజేసి పేరోలగం [illegible] పత్రికం జదివిరి. హిందువులందరు [illegible] సామర్థ్యమును [illegible] [illegible] [illegible] లగ్నేకొని [illegible] రాజపుత్రిక నప్పుడే యాందోళిక [illegible] మోటారు [illegible] లతో [illegible] కోటలోనికి నంపించెను. ఆమె [illegible] మంత్రి దన్నుఁ [illegible] దలంచుకొనుచు వీరభటుల యుద్ధవిము [illegible] గావించి ప్రయాణోన్ముఖుం జైయున్న సమయంబున పాదుషాగారి యొద్దనుండి [illegible] వచ్చినది. ఆ పత్రికవిప్పి చదివిన నిట్లున్నది. వజీరునకు పాదుషా [illegible] నిరూపించిన యాజ్ఞ యేమనఁగా నీవు మాయానతిలేనిదే ప్రాణసమయగు లవంగి నిచ్చుటకుఁ బయనముచేయుట యపరాధమైయున్నది. పంపితివిపో, తగిన సేనలసహాయముగానియ్యక చిఱుగుపరిమితోఁబంపుట రెండవతప్పు. హిందువు [illegible] దీసికొని పోయినపిమ్మట నేమిచేసినది వ్రాయకపోవుట మూడవతప్పు. ఈ యపరాధ [illegible] నిన్నుఁ బ్రస్తుతముద్యోగమునుండి తప్పించితిమి. [illegible] పిమ్మట [illegible] శిక్ష విధింపఁబడును. [illegible] [illegible] యిట్టిపట్టి [illegible] తుల [illegible] [illegible] కి వచ్చుచున్నాము. హిందువుల [illegible] చెప్పుము. పెక్కేటికి నప్పటికి [illegible] బంతయు [illegible] యున్న [illegible]

కొని యామంత్రి దుఃఖించుచు నా పత్రికను రాజపుత్రికయొద్ద కనిపి తన యుపకారము చేయుమని వేడుకొనియెను.

దయాహృదయముగు రాజపుత్రిక యా పత్రికను జదివికొని జాలిపడుచు నోపినంతయుపకారముఁ జేయుదుమని ప్రత్యుత్తరమువ్రాసి యూరడించినది. అప్పుడు నాఁటి యుదయమునకు హేమషాచక్రవర్తి అరబ్బులు సిద్దులు రోహిలాలు లోనగు యవన సేనావిశేషులు ధణిల్లింపఁ బటహభేరీ శంఖాదిఘోషంబుల నాకాశంబు బీటలు వారఁ బాణ వారంబులు మేఘపటలీ ధారాశీకరంబులఁ గురియించుచున్నట్లు పటురయంబున బాణ వాహినులతో నక్కోటముట్టడింపఁ గరుదెంచెను. అప్పుడు వకీల సేనానాయకుఁడు లోనగువా రెదురేగి లవంగి సురక్షితయై కోటలోనున్నదని చెప్పిరి. ఆ మాటలువిని యతండించుక యుపశమించి హృదయము సంచలింప సరగ నరిగి పుత్రికం గలసికొని మాటాడెను. యవనులలో జనకచంద్రుఁడు తండ్రితో నయితము ప్రత్యక్షముగా మాటాడదు. లవంగి తెరమఱుఁగున నుండియే తండ్రి కుత్తరము చెప్పినది. వీరునియందుగల మక్కువచే నక్కలికి యతం డడుగమిఁ దనబంధనవృత్తాంతమించుకయుం జెప్పినది కాదు. భూపతుల చిత్తములు పరాయత్తములుగదా! అంతలోనే యతం డాశత మంచి వీరభటుల ప్రోత్సాహమున మరునాఁ డుదయ కాలంబున యుద్ధము చేయుట కాజ్ఞ యిచ్చెను.

అంతకుఁ బూర్వమే ఫకీరులవలనఁ జక్రవర్తి యుద్యమము దెలిసికొని వీరుఁడు తన బలంబులఁ బోరున కాయిత్తముఁ జేసికొని యుంచెను. మఱునాఁ డుదయ కాలంబున యవనభటులు నేల యీనినట్లు భూమియంతయు నిండి కాశీపురాభిముఖముగా నడవఁ జొచ్చిరి. యవనుల ప్రయాణ సన్నాహంబు విని వీరుండును రణభేరిం గొట్టించుచుఁ దన దళంబుల యవనసేన కెదురుగా నడిపించెను. వీరుండు పలువిధము లగు నాయుధముల ధరించి తురగ మెక్కి తన సేనచుట్టును దిరుగుచు నెక్కడఁ జూచిన దానయై విజృంభించి యవనసేనను గాశీపురము దాపునకు రాకుండఁ బ్రతీహారము తలఁచెను. యవనసేనాపతి తన సేన వెనుకఁ దిరుగుటఁ జూచి యోధులం బురికొలుపుచు దిరుగా హిందూసైన్యముల నెదురుకొనఁజేసెను. అప్పుడా యుభయ సైన్యములకు ఘోరంబుగ యుద్ధము జరిగినది. వీరుఁడు దండధరునికన్న రూపుఁడై సాయంకాలమునకు యవనసేనను హుస్సేన్‌బాదుకోట దాపునకు గెంటుకొనిపోయెను.

హిందూసైన్యములో విజయనాదంబులు మేదురంబులై యుప్పొంగెను. వీరుం డట్లు తురకదళములం దరిమికొనిపోయి సాయంకాలమునంత సంతటితోఁ బరుగాలిం తనబలముల గ్రమ్మఱఁ గాశీపురి దాపునకుం దీసికొనిపోయి వ్యూహములోఁ [illegible]. ఆ రాత్రి హేమషాచక్రవర్తి తన సేనాధిపతుల రప్పించుచు మఱునాఁటి [illegible] ములోఁ [illegible] నియమించి మిగిలియున్న సైన్యములన్నియు [illegible] బడి పోరునట్లాజ్ఞాపించెను. క్రొత్తగా సేనాధిపత్యము వహించిన యరబ్బు [illegible]

ముసఁ దమసేన రెండు తెగలుగాఁ జేసికొని కాశీపురి కుత్తరదక్షిణభాగంబుల నాక్ర మింప నడిపింపఁ బొచ్చిరి. అత్తఱి గరని వీరుండు రౌద్రాకారములోఁ బదబలంబు నుత్తరముగా వచ్చు బలమున కెదురుగాఁ బోవ నియమించి తాను దక్షిణభాగం బనంగల వాహినులకడ్డమై చిత్రయుద్ధంబుఁ గావించి యాబలము నెల్లఁ దృటికాలములోఁ బీనుగు పెంటలు గావించెను.

ఇంతలో నుత్తరదెస కఱిగిన యవనసైన్యము హిందూబలంబుల మీఁద పారఁ దోలి మేరమీఱిన కదలివచ్చి నగరిలోఁ బ్రవేశించి వ్యూహంబులఁ బటాపంచలు గావింపఁ దొడఁగెను. అప్పుడు వీరుండు [illegible] పారం దాఁటిపోవుచున్న తనబలమున కుత్సా హముఁ గలిగించుచు రెండవపెడఁబరిగి వ్యూహముల భేదించు యవనసైన్యముల లెక్క గముల [illegible] గొట్టుకొనుచుండుచుఁ [illegible] వచ్చి తన వ్యూహంబుల యథాగతి గమనులు నిలువఁజేసెను.

ఆరాత్రి యవన సేనానాయకు లెల్ల నొక్కటఁ జేరి వీరుండు తురగ మెక్కి సంగరము చేయుచుండఁ బదమియంతయు నేకమైవచ్చినను వాని గెలువలేదు. వానిఁ గుఱ్ఱమునుండి నేలంబడ నుపాయము రయవలయు. ఇప్పని రోహిలాలు సేయ నోపుదురు. వారు తమ నుచ్చ్రెత్తాశ్వతోఁ బోరు సేయుదురు గదా. ఆ త్రొక్కు రణభూమి నెడనెడఁ గట్టించినచోఁ బాపంబులను దగిలికొని తురగంబు నేలంగూలఁ గందు. దానంజేసి యతండు పట్టికొన సాధ్యంబగు నిదియే యుపాయ మంతకన్న వేఱొక సాధనంబునఁ గార్యంబు కొనసాగదని యాలోచించి రోహిలాలకు మఱునాటి యుద్ధములో నట్టిపని నియమించిరి.

రోహిలా లారాత్రియే యుద్ధభూమిలో నందందు శంకులుపాతి వానిచుట్టు త్రాళ్ళంగట్టి కాచుకుండిరి. ఆ దినమున ఫకీరులు యవనసేనలోనికి వచ్చుటకు సమయము దొరికినదికాదు. కావున నా రహస్యము వీరికిం దెలిసినదికాదు. మూఁడవ నాఁడు ప్రాతఃకాలంబున యవన సేనానాయకులు తమసేనల నెల్ల నొక్కసారిగా నడిపించుచుఁ గాశీపురంబు నడిభాగముపైఁ బడఁదలఁచుకొనిరి. అంతలో వీరుండు బలములతో నెదిరించెను. ఇరుబలంబులకు ఘోరయుద్ధం బయ్యె జరిగినది. పురుషకారము దైవమును మీఱలేదుగదా! ఇంతలో వీరుం డతివేగంబున [illegible] నడిపించుచుఁ బరబలంబుల మర్దించుచుండ నొకచోట నా గుఱ్ఱము పాదమున కొకత్రాడు తగిలికొనినది. దానంజేసి యది నేలఁ గూలినంత నతం డాపినమునఁ బదిబారల దూర మునఁ బడియెను.

అప్పుడా ప్రాంతమందుఁ గాచియున్న [illegible] [illegible] మధ్యంబులు [illegible] గొలుసులతో [illegible] [illegible] [illegible]

హిందూబలంబు లప్పుడు నియంతలేని తురంగములభంగిఁ దురకలరాయిడి కోటి పట్లఁ బెదరి యరణ్యమార్గంబులంబట్టి పారిపోయెను. అంతలోఁ జీఁకటిపడుటయు యవనులు నాఁటిదివసంబునఁ గాశీపురంబునం బ్రవేశింపక మరునాఁ డుదయంబు దోపెట్టుదలంచి యంతటితో పల్లి సేనా నివేశమునకుఁ జనిరి. కాశీపురంబునందలి వీరుండు పట్టుపడుటయు బలంబులు పారిపోవుటయుం బరబలంబు మరునాఁడు వీడుచొరఁబడి యల్లరి సేయవలంచుటయుం దెలిసికొని పలుదెఱంగులఁ జింతించుచు దేవాలయంబులు మూయించి సొమ్ముల దాచికొని గృహంబులకుఁ దాళములువైచి యారాత్రిఁ బెక్కండ్రు గంగానదిందాటి యాసన్నగ్రామం బులకుంజనిరి. పండితభట్టు పుత్రుండు శత్రువులచేఁ బట్టుబడుట విని యతలుచు మరజిక్యతనిశ్చయుడై యూరకొనలేక కొందఱు వీరభటుల సహాయులఁగాఁ దీసికొని యవన సేనానివేశ ప్రాంతమునకుంజని యందందు సంచరించుచు వీరు నేమిజేసిరోయని యరయుచుండెను.

లవంగి ప్రతి దినము యుద్ధవిశేషములఁ దెలిసికొనుచున్నది. కావున వీరుండు బందీగృహమునఁ బెట్టబడుటవిని పరితపించుచుఁ గుందలతిలకతో నిట్లనియె. 'హేలతీ! అతండు మనము చెఱసాల నున్నప్పు డెట్టియుపచారములఁ గావించెనో జ్ఞాపకమున్నదా? దానికిఁ బ్రతిచేయ సమయమువచ్చినది. కారాగృహం బెచ్చట నున్నదో యరసి రాత్రి మెట్లయిన వాని బంధవిముక్తుం జేయవలయును. ద్వారపాలుర వంచించి దాటింపుము. అతం డెందుండునో చూచిరమ్ము. తరువాత కృత్యముల నాలోచింత' మని పలికిన నవ్వనిత యిట్లనియెను. 'సఖీ! నేనదియంతయు నింతకు ముందే చూచివచ్చితిని. మనమేడ క్రిందిగదిలోనే యతని నునిచిరి. ఆ గుమ్మములో నెవ్వరును లేరు తాళము వైచిరి. సింహద్వారమందే వీరభటులు కాపలియుండిరి. కోటచుట్టును సైన్యములున్నవి. ఇప్పుడు మన మా తాళము విరగొట్టి వానిందీసికొని రావలయును నీ సెలవుకొరకే యపేక్షించియుంటి' ననుటయు నద్యూటిలాలత కటకటంబడి "అయ్యో! అలస్యముఁ జేసెదరేల వడిగాఁబోయి తీసికొనిరండు పాప మా పుణ్యాత్ముం డా చీఁకటిగదిలో నెంత చింతించుచుండునో గదా" యని పలికి వారి నంపినది.

అయ్యంగజాన లిరువురును నిమునగదియలగొని నల్లన నచ్చటి కరిగి బీగము వఁగొట్టి తలుపు తెఱచి యల్లన నాగదిలోనికిఁ జనిరి. అందుఁ గన్నుల మూసికొని విశ్వేశ్వరు హృదయ సన్నిహితుం జేసికొని "స్వామీ! నేను మీ నిమిత్త మీ దురవస్థ పొందితిని. నా విషయమై యించుకయుఁ గనికరములేక యీ బందీ గృహంబునం బెట్టింతు? ఇంత కృతఘ్నుండవని యెఱుంగకపోయితినే! జనులందరు నన్నుఁ [illegible] సమ్మతింప నేనొక్కరుండనాడే వలదు [illegible] నిన్ను నీవు సహాయముఁ జేయకపోదురా? యను యంత్ర[illegible] బలిమిసముల సమ్మళంలాగఁ బ్రయత్నించితిని. నీ దయాపత్వము [illegible]

ఇంక మరియొకదారి జూచుకొనవచ్చును' నని యనేక ప్రకారముల విలపించుచు పలుకులు తీసినచప్పుడు విని తెప్పున గన్నులం దెరచిచూచెను. అప్పుడు లవంగి చెలికత్తియలు వచ్చుచుండుట దీపము వెలుంగునం దెలిసికొని యట్లె నిలువంబడెను. ఆ యువతులతనికి నమస్కరించుచు నార్యా! మేము లవంగి చెలికత్తెలము. ఆ చిన్నది మీ యూసు విని మిక్కిలి పరితపించుచు మమ్ము మీ సముఖమునం బంపినది. తదీయాంతఃపురంబునకుం బోదమురండు అని సవినయముగాం బ్రార్థించిన సంత సించుచు నవ్వి ప్రకుమాయుండు వారివెంట లవంగియున్న మేడకుం జనియెను.

అట్లాకాంత లియువురు నేకాంతముగా నతని నంతపురమునకుం దీసికొని పోయి యందుం దత్సమయోచితమైన యాహారమున సంతృప్తునిం గావించి యొక సుందరమందిరాంతమున సమరించియుంచిన తల్పంబునం గూర్చుండంబెట్టి తగు నుపచారములం గావించుచుండిరి.

అప్పుడు వీరుడు తన యునికికి విస్మయము జెందుచు "నాహా! భక్త పరవశుండగు పరమేశ్వరుని యనుగ్రహమునకు మేరలేదుగదా! ఇంతవనుక దయా విహీనుండని యా మహాత్ము నిందించితిని. అయ్యారే ఎట్లు సంఘటించెనోకదా! బాపురే! చీమకైన దూరశక్యముగాని యీ యవనాంతఃపుర మెక్కడ! బందీగృహం బున నుండిన నేనెక్కడ! భళి భళి! చోద్యముగానున్నదని యాశ్వరవిలాసముల వెతెలుంగలం దలంచుచు నాచేడియల కిట్లనియె. సుందరులారా! నాయందు మీ రాజ పుత్రిక కింతయక్కటిక మేలకలిగినది? నిష్కారణ వాత్సల్యోదారులగు సప్పుణ్యాత్ము రాలిం జూచ వేడుకయగుచున్నది. ఎందున్న" దని యడిగిన నాప్రోడలు "ఆర్యా! ఇదిగో సన్నిధిని మన మనంగున నిలువంబడినది. సిగ్గున మీ యెదుటను రాకున్నది. ఆమెరు మీరు చేసిన యుపకారములిది యొక సరియా అదిమొదలు సంతతము మీ మాటలనే చెప్పుచుండును. మిమ్మే పొగడుచుండును. మీ గోష్ఠియే చేయుచుండును. మిమ్ము జూడవలయునని యెంతో కోరికతో నున్నది. దైవ మీ కారణమున సమ కూర్చెనని సంతసించుచున్నది" అని పలుకుచు 'సఖి! ఇటురా దాగెదవేల? నీ తలంచిన కార్యముం జేసి కృతజ్ఞతం జూపించుకొను' మని పలికిరి అప్పుడు పుష్పమాలికను హస్తంబునం బూని యించుక తలవాల్చి యల్లన గదిలోనికివచ్చి తల్పముదాపున నిలువంబడినది. తదీయ రూపాతిశయమునకు వీరుండు ధైర్యము చలింప మోహ పరవశుండై యదియొక యింద్రజాలముగాం దలంచుచుండెను. అప్పుడు సుందరులిట్లని "ఆర్యా! మా రాజపుత్రిక యీ పుష్పమాలికం దమ కంఠమునవైచి కృతార్థురాలు గావలయునని యభిలాషం గలిగియున్నది వేడుకొనుచున్న దలంపుడు" అని పలికిన నతండు గద్గద స్వరముతో "నోహో! తరుణి మీ రాజకుమారి వెఱ్ఱిదానిగా నున్నది. ఈ సుఖాలికి నేనేమియుం జేయలేదు. ఇప్పుడు నాకామె చేసిన యుపకృతి యెయిదింటికిం బ్ర త్యుపకృతియైనం జేయలేను. నేనడిగినమాట చేయగలదా" అని పలికెను.

ఆ మాటవిని కుండలతిలక "ఆర్యా ! మీ యుపకృతకుఁ గృతజ్ఞురాలగుటయు సహజముగానే యున్నది. కావున నామెయభిలాషఁ దీర్చుకొనిన తరువాత మీ కేది ప్రియమో యది కావింపుఁడు అదియు మాకుఁ బ్రియమే" యని పలికి యక్కలికిని బట్టుకొని బలాత్కారంబునఁ దోతెచ్చి సుమనోదామం బతనిగళంబున వైపించినది. ఇంతలో సంగీత చంద్రిక వేరొకమాలిక తీసికొనివచ్చి యతనికందిచ్చుచు ఆర్యా ! మీ యభిలాష మాత్రమేల తీరకపోవలయును దీనికిఁబ్రతి మీరును చేయవలసినదే" యని పలికి యక్కలికికి మెడవంచి యతనిచేత నా మాలిక వైపించినది. అన్నన్నా ! వాని నియమ మెందుఁబోయెనో పాండిత్య మేదడాగెనో ; ధైర్యమెందు మడిసెనో ; తన వృత్తాంత మంతయును మఱచి యతఁడు బాలురచేతి లేడిపిల్లవలె నయ్యంగనల చెప్పినట్లు చేయుచు సంగమోత్సుకభగ్నహృదయుఁడై యితర మెఱుఁగక తన్మయత్వము నొందెను. అట్లు వారినుప్పరంగలిపి యా పరిచారిక లెద్దియో నెపంబు పెట్టికొని యవ్వలికింజనిరి. పిమ్మట వీరు దపార మోహావేశముతో దరీయపురుషార్థమునఁ గృతార్థుఁడయ్యెను.

అప్పుడామె వివశమై సౌమ్యనిల్లి యప్పల్లవపాణి యా బ్రాహ్మణకుమారుని యురంబున శిరంబిడుకొని గాఢనిద్రాపరవశయయ్యె. నప్పుడు నిద్రపోవక యా వీరుఁడు మోహంబువాసి యాత్మీయప్రమాదంబుఁ దెలిసికొని యిట్లని తలంచెను. కట్టా! నేనెట్టి పనిఁజేసితి. తురకపట్టి గట్టుపిల్లులింగముగ మట్టునని పౌరులనెల్లఁ గట్టిడిచేసి సేనలనుకట్టి వెట్టిపనంబుఁజూపి పట్టునకి తుట్టతుదకుఁ గులము జెఱఁగొట్టుకొంటిని సీ! నా వంటిపట్టిడి యెందైనం గలఁడా! అయ్యో! నా పౌరుషమునమ్మి పౌరులెల్లఁ బలవరి వైరము దెచ్చికొని యిప్పుడెట్టి యిడుమలంబడుచుండిరో. అట్టివారల మఱచి నేనిక్కడఁ బెండ్లికొడుకనై సుఖియింపఁబూనితిని. ఇస్సిరో! నేను పరమ ద్రోహినైతి. అన్నన్నా! నా వివేకమంతయు దృటిలో బటాపంచలై పోయినదే! అని యనేక ప్రకారములఁ బశ్చాత్తాపము నొందుచు గానిమ్ము. కర్మసూత్ర మెవ్వఁడు నతిక్రమింపలేఁడుగదా! దీనిమాట తరువాత విచారించుకొనియెద నిప్పు డంతఃపుర రహస్యములన్నియు నీ చిన్నది నాకు చెప్పినదిగదా ! దీనికి తెలియకుండ లేచి పాదుషాగారి మేడకుఁ బోయి యా యింతి చెప్పిన యాద్రావకవిశేషము నతని నాసా వివరమునందుంచినచో వివశుండగు. నప్పుడతని నెత్తికొని గుప్తమార్గంబున నరిగి బం బెట్టితినేని నాబంధనము సఫలమగునని నిశ్చయించి మెల్లన నప్పల్లవాధరబాహు తల్పంబుననిడి నడిగాపుండ జక్రవర్తి యొద్ద కరిగి మోహశక్తివిశేషమున మత్తుఁగలుగఁజేసి యతని నెత్తుకొని యధికసత్వమున సత్వరముగ గుప్తమార్గంబునంబడి హిడింబారినుం బోలె నవలీలఁ గాళీపురంబునకుం బోయెను. అవ్వంగియు మరునాఁ డరుణోదయంబున మేల్కాంచి నెజ్జన్యగన్నోహాసంగానక పరమాలంబునఁ బొందుచు నతని యందు కలగాంచెనేమో యనియు నదినమ్మనిమ్మనఁ గన్నులు మూసికొనెను.

ఇంతలో నా చెలికత్తెయ లప్పటికివచ్చి తొంగిచూచుచు నా వాల్గంటి యింటి యెనుంట బిరికించి లోనికింజని "యింత్రి! ఇదియేమి వింత. ప్రొద్దెక్కినది యెఱుంగవా? లెమ్ము లెమ్ము. మనోహరుండేమయ్యె" ననియడిగిన నత్తెవ కన్నులు నెరుపకయే "ఇంచుఁబోణులారా! ఇంచుక సేపు తాళుఁడు. నాకు మంచి స్వప్నసము వచ్చినది మఱల దానికొరకే నిరీక్షించుచుంటి" నని పలికిన నా జవ్వనులు నవ్వుచు నిట్లనిరి. "అయ్యో! పట్టపగలు వచ్చిన స్వప్నములు పూర్ణఫలము నీయఁజాలవు. మరల నాకల రాత్రి వచ్చునలే ఆ తెరం గెద్దియో మా కెఱింగింపు విని సంతసింతు" మనుటయు నప్పుటిబాలిక యరగసుమోద్భుతో వారిట్లనియె. సఖులారా! మదీయ మానసచోరుం డా వీరుం డా యువతీ మన్మథుండు విద్యాసాగరుం డా కుసుమ సమూహుం డా విప్రకుమారుండు మనవారలచే సంగరరంగంబునఁ బట్టువడి కారాగార మునఁ బెట్టఁబడెనట. అప్పుడు మీ యిరువురుంబోయి తాళము విడఁగొట్టి యచ్చ టను నిప్పటికిం దీసికొనివచ్చి యీ తల్పంబునం గూర్చుండఁ బెట్టిరఁట.

తరువాత నేను జక్కఁగా నలంకరించుకొని మించినవేడుకతోఁ గుసుమ దామముగైకొని యల్లనల్లన వానిదరికరిగి యామాలికహృదయమర్పించుపోలిక వాని మెడలో వైచితిని, పిమ్మట నీసంగీతచంద్రిక వచ్చి మఱియొక దండతెచ్చి వాని కందిచ్చి నది. అతండు చిరునవ్వుతో దాని నామెడలో వైచెను. పిమ్మట మీరరిగిరి అతండా పైఁగావించిన చర్యను అబ్బా! నేను వక్కాణింపలేను. మేనెల్లు గగుర్పొడుచుచున్నదో చూడుఁడు. అయ్యారే! అట్టిసుఖము నాకెప్పుడైనఁ బ్రత్యక్షముగా ననుభవించుట తటస్థించునా? అమ్మయ్యో! నారే! కలలోనైనను లభ్యము కాదనుట. ఛీఛీ! ఇది యేమీయింత నాకెర నిజముగా మందుచున్నదేమి? అదియేమి? మీరట్లూరకనవ్వె దరు. నాచెల్లిమాటలురావు? ఏమిచేయుదును. చపలచిత్తనగుటచే నిట్లు పరిహాస్పదు రాలనైతి" నని పలికి మఱల నాకల తెఱంగే తలంచుకొనఁ దొడంగినది. అప్పుడు చెలి కత్తెలు "పద్మనేత్రా? ఎట్టిచిత్రములు పలుకుచుంటివి. ఒకరాత్రినే మనోహరు మఱగి మాతోఁగపటములాడుచుంటివే? మఱినాలుగు రాత్రులుగడచిన మమ్ము మఱతువుగాఁబోలు వాలుఁగాలు ప్రత్యక్షముగాఁ జరిగిన చర్యలను గలఁగంటినని చెప్పుచుంటివా. మనో హరు నెందుదాచితివి. మంచిప్రోడవైతివిలే" యని పలికినవిని యవ్వనిత శయ్యనుండి నగసులేచి యబ్బురపాటుతో నిట్లనియె. "యేమంటిరి? అది నిక్కువమా? ఆఁ! నానోములు ఫలించినవియా యేమి! అగునగు జ్ఞాపకమువచ్చుచున్నది. మీరోడు సుడీ! నేను నిజముగా స్వప్నమేయని భ్రమయుచుంటిని. అయ్యారే! అటులయిన నాచెలువుడేడీ? ఆపైగదిలో నుండెనేమో చూడుఁడు. అయ్యో! నాచెల్లిమాటలన్నియు విన్నియెంగాఁబోలు. లకుచితనని పరిహసించునగదా" యని నుడువుటయు నాబోటు లిరువురు పడిపడిలేచి యందుగల గదులన్నియు వెదకిరి. ఎందునుం గనఁబడమి నాకోట యంతయు వెదకి మెుగసాలకరిగి తిరిగివచ్చి యప్పంచవాని కిట్లనిరి.

తరళాక్షి ! ఈకోటనడుమనున్న గృహములన్నియు వెదకితిమి నీమనో హరుఁ డెందును గనంబడలేదు. గుప్తమార్గవృత్తాంతమాయన కెఱిఁగించితివా యేమి? ఆ దారింబడి కాశీపురంబున కరిగెనేమో ! అది యట్లుండె. పాదుషాగారంతఃపురములో లేడు. వీధికింబోవలేదంట పరిచారకులు లేచువఱకే తల్పమున లేఁడనిచెప్పిరి. మన మేడకు వచ్చెనని సంశయమందుచున్నారు. ఇది యేమిచిత్ర" మని యడిగినవిని యదరిపడుచు నప్పుడఁతి యిట్లనియె. "యువతులారా ! ప్రమాదమే చేసితిని. ప్రియునితో సరసోక్తులాడుచుఁ బ్రసంగవశంబున శివరాత్రినాఁడు గుప్తమార్గమునవచ్చి విశ్వనాథుని దర్శించితినని చెప్పితిని. తరువాత నప్పురుషుండు మెత్తనిమాటలాడుచు నీకోటలోనున్న గృహముల దారులన్నియు నడిగి తెలిసికొనియెను. అదియునుంగాక మజనకుఁడు కలుసనింటి మందిరవృత్తాంతము వితర్కపూర్వకముగా నడిగిన మోసము తెలిసికొనలేక మాటలకే మురియుచు నంతయుం జెప్పితిని. అయ్యో ! చక్రవర్తి నెతుకొనపోవలేదుగదా" యని పలికినది. ఆ మాటలువిని యాబోటులు 'నీ తెలివితేట లేమైనవి మర్మములు చెప్పకొందురా. మాటలకే యుబ్బిపోయితివి కాఁబోలు భళీ భళీ ! చక్రవర్తి నెతుకొనిపోఁగలఁడా ! అతం డెంతబలవంతుఁడైనను రాజును మేల్కొనకుండఁ దీసికొనపోఁగలఁడా ! మిక్కిలి విపరీతముగానున్నదే" అని పలికిన నాకలికి కాదు కాదు. మఱియొక దారిఁగూడఁ జూపితిని. తప్పక యతండితని నెతుకొనిపోవుటయే నిశ్చయము. తెల్లమైనది. మత్తుగలిగించు ద్రావకకరండ మీబల్లమీఁదఁజూచి యిది యేమియని యడిగిన నతనికి దాని తెఱఁగెఱింగించితిని. ఇప్పుడది యిందుఁగనబడదు. దానిమూలమునఁ జక్రవర్తికి మత్తుఁగలుగించి యతనిఁగ్రహించిపోయెను. అతండు మిగులబలవంతుఁడుగదా యిప్పుడేమి చేయుదుము. సేనలన్నియు రాజదర్శనముఁ గోరుచుండెను నేఁటియుదయమునఁ గాశీపురము దోపెట్టఁ దలంచిరికాబోలు అన్నా ! ఎట్లుజరిగెనదో చూచితిరా అతండు దైవబలముగలవాఁడు. మనవారేమియుఁజేయలేరు. తరువాయి కృత్యము మీరే యోచింపుడు. ఈచిత్రముల దలంచుకొన నాకారక నవ్వు వచ్చుచున్నది. తురకలకు మంచి ప్రాయశ్చిత్తము జరిగిన' దని పలికిన నాజవరాండ్రిట్లనిరి.

"అమ్మా ! నీకుఁ గలుగుగాక యేమి! మగఁడను నంతమక్కువ కాఁబోలు. తండ్రిని అయ్యో ! జెఱఁగొనిపోయెనని యించుకయునీకుఁ జింతలేదేమి ? ఎంతకఠినాత్మురాలవు గదా !" యని యుల్లసమాడుచు మఱియునిట్లనిరి. "కాశీపురంబుఁ గొల్లపెట్టుటకు సెలవిమ్మని వీరభటులు సందేశము పంపుచున్నారు. ఈరహస్యము తెలిసిన నన్ని తెఱంగులఁ బ్రమాదమే కావున మఱుంగుపెట్టి చెప్పవలయును. ఇప్పుడు చక్రవర్తిగారు దేహమున స్వస్థతలేక పుత్రికయొక్క మేడయందు వసించిరి. ఆసంకటము హిందువు దేవతలఁ బ్రార్థించుటచేఁ గలిగినదని తలంచుచున్నారు. కావున దిరుగ మాయాగ్ర యాసనంతవఱకు సంగరము చేయవలయు. హిందువులకు వారిదైవములకు ముట్టనాడ.

చక్రవర్తిగారిప్పుడొరులకు నవసరమీరయట సర్దారిని సెలవిచ్చెనని రాజభటు
లతో మీకుచెప్పెదను తరువాత కృత్యముల విచారింతుమని యుపాయముచెప్పిన ... రి
... భటులమాన కాముద్దియ సంతసించి యట్లుచేయుటకు నియోగించెనది. పిమ్మట
నాకొమ్ములు మొగసాలకుఁబోయి సేనాపతి కాలెంగబంగించి రహస్యముగా పాదుషా
గారి వృత్తాంత మరయు తలంపుతోఁ గావుకుండిగిరి. అప్పుడు చక్రవర్తి నెతుకొని
పోయి తెల్లవారకముందు కాశీపురంబునం బ్రవేశించి యచ్చటి దుర్గమంబగు నొకగుహ
యందుఁ బ్రవేశపెట్టెను. పంచదేశోశం గుహాం గంగా అని నిత్యయాత్రలోఁ జెప్పబడిన
గుహాయదియేసుమీ! ఆ గుహామార్గము నిత్యము చూచువారలకే యగమ్యముగా
నుండును. అట్టిగుహాయందా యవనదేశాధీశ్వరుని బందెపెట్టి యాజగజ్జెట్టి చుట్టును
నెక్కుంబ్ర వీరభటుల గావలియుంచి భోజనాదికృత్యములు సగౌరవముగా జరుగునట్లు
నియోగించి పిమ్మటఁ జెల్లాచెదరైన తనబలంబుల మరలరప్పించి యుత్సాహంబు
గలుగఁజేసి యథాపూర్వకముగా వీటిగపనులం గావువెట్టెను. వీరునరాక విని పాఱి
పోయిన పౌరులందరు సంతోషముతో వెంటియు, బట్టణముఁ జేరిరి. పురుషకార్యము
దైవకార్యమును ద్రోయఁ గలదా!

ఢిల్లీ పాదుషాగారి కథ

అప్పుడు గుహయందుఁ జక్రవర్తి బాహ్యప్రోద్దున్నంత మంచుపట్టు వద
లుటచే మెలఁకువ వచ్చినదికాని యేమంతగాఁ బొసిపడిసాడు. వీరుని నియోగించుటచేఁ
బరిచారకు లాయనను రాజోపచారములు చేయదొడంగిరి. ఆ విపరీతము గ్రహింపలేక
యతండది స్వప్నమని యనుకొని వారియుపచారములం గైకొనుచు నాకిప్పుడు మిక్కిలి
యాఁకలిగానున్నది పొగము నాహారముఁ గూర్చుఁడని చెప్పెను. వారును మృష్టాన్న
ములునంది పైడిపాత్రలలో వడ్డించిరి. అతండు తృప్తిగా భుజించి యాకలిదీరినంతఁ
దెలివచ్చి నలుమూలలు చూచుచు వారికిట్లనియె. 'అయ్యో! నేనీ చీకటియింటిలో
నుంటినేమి? మీరెవ్వరు? మా సౌధమునుండి నేనిచ్చటికెట్లు వచ్చితిని? మావార
లేమైరి? ఏమి జరుగుచున్నదా?' యని యడిగిన వారేమియు మాటాడరైరికారు.
అప్పువాఁడీడునన్నులెట్టిజేయుచు 'అన్నా! మీకింతకావరమేల? నామాటలు వినంబడ
లేదాయేమి. ప్రత్యుత్తర మీయక నిర్లక్ష్యముగాఁజూచిన మిమ్ము దండింపఁజేయుదుఁ
జూడు' మని కోపముజేసిన నవ్వుచు వీరభటు లిట్లనిరి. 'రాజా! మీయీశ్వరమునందిం
టిని నీపరిచారకులముకాము స్వామిభక్తులము. పరమత్సాహంబున ... భక్తు
... మింపుడునన్నెట్ల నీవుకావరించి పీడింపఁ దొడంగితివి ... పోతు నదే ...
... లం పట్టించెను. ఇది నీవు రాజ్యమునెక్కడిది ! ... బట్టి ...
బడియుందువు. లేనిచోఁ బెడతెక్కలఁ గట్టించుచు ... భోజనము పెట్టెదము

హిందూదైవములు యవనదైవములవంటివారుకారు అతఁడువగలిగియుండు' నని పలి
కిరి. ఆమాటలు విని యాబేఁడు భయపడుచు నాత్మగతంబున నిట్లు వితర్కించెను.
అక్కటా! భూమండలమంతయుఁ బాలించు నధికారము గలిగి న్యాయాన్యాయముల విమ
ర్శించి ప్రజలపాలించి నేను నిరపరాధులైన హిందువులను వారిదేవాలయములను భగ్నము
చేయఁ బ్రయత్నించితిని. దీనికి మూలము నాయహంకారముగదా! నిర్భాగ్యురాలిట్టి యనవస
రము మాలి కోరికఁ గోరనేల ? కోరినంతనే మొదలంటి నేనింత ప్రయత్నము సేయ
నేల ? ఆడువాండ్ర పిచ్చలవిడిఁ దిరుగనిచ్చిన ముప్పురాకుండునా ? సీ! సీ! నాఁడాలుకే
చెడుగురాలు. మతాంతరదైవముల నారాధింపఁ బూనినదానినే దండింపవలసినది. తప్పు
చేసితిని. ఇప్పుడేమిచేయుదును ? నాయైశ్వర్య మంతయు నాశముచేసికొంటిని. ఇది
యేదేశమో తెలియదు. ఆహా ! విధిగతి యెంతవిచిత్రమైనది. అని పెక్కువిధంబుల
దలపోయుచు మరలనాకిట్లనియె.

యాతలారా ! నన్ను మీరిప్పుడేమిచేయుదురు ? మీయభిప్రాయమేమి ? ఇది
యేదేశము ? నాయందు దయయుంచి వక్కాణింపుండని యడిగిన వాండ్రు ఇది నర
కము నీవంటి పాపాత్ముల నిట్టి నరకములఁ బడవైచి భగవంతుఁడు కొంతకాలము
వేధించును. ఆయనకుఁ దిరుగ దయవచ్చినచో వెనుకటి యధికారము లిప్పించును.
లేనిచో ఫకీరునుచేసి విడుచును. భగవంతుని యభిప్రాయ మెవ్వరికిఁ దెలియఁగలదు.
నీవు ప్రతిదివసము మాదేవుని బ్రార్థించుచుండుము నీయిడుమలం బాపఁగలడు. ఆయన
సెలవుప్రకారము నీయొద్ద మేము వసియించి యుంటిమని చెప్పిరి. అదివిని యాచక్ర
వర్తి హృదయంబున విశ్వనాథు నారాధించుచుఁ దన్ను వెడలిపెట్టవలయునని యా
యాతలఁ బ్రార్థించుచు సాదరముగా వారియుపచారములఁ గైకొనుచు శోకసాగరంబున
నీదులాడుచు నెట్టకే నొకనెలఁ గడిపెను. వీరుఁడు చక్రవర్తిని దెచ్చిన దివసంబున
సాయంకాలము మసీదుఫకీరులు వచ్చి వీరునితోఁగలసి ముచ్చటించిరి. అప్పుడు
వీరుఁడు యవనసేనలలోని విశేషము లేమనియడిగిన మీదేవతలు నోరుగలవారౌదురు.
పాదుషాగారి శరీరములో సంకటము గలిగినదఁట అది మీదేవతల మహాత్మ్యమే యని
సంగరము మానవలసినదనియు హిందువులజోలికిఁ బోవలదనియు రాజపుత్రిక యాజ్ఞా
పించినదఁట. ఆకారణంబునంజేసి యవనులు యుద్ధవిముఖులై యున్నారు. చక్ర
వర్తిగారీవలను రాలేదట. ఎటులైన నీపరాక్రమము గొనియాడఁదగియున్నది. నీవు
బద్ధుండవై యెట్లు తప్పించుకొనివచ్చితివో తెలియక యవనసేనానాయకులు పెక్కు
రీతిఁ దలంచుచున్నారు. మాకును విస్మయముగానే యున్నది. నిన్న నీవు లేని
పుటచేత నీపట్టణమంతయుఁ జెల్లాచెదరై పోయినదని యావృత్తాంత మంతయుం జెప్పిరి.

అప్పుడు వీరుండు వారితో నొకతెలుంగున చెప్పి నమ్మించి సం[illegible]
గలుగఁ జేసెను. [illegible]
గంగయు వెనుక వీరునిం బట్టుకొనిరి. కాని యతండు పలువురతో సంప[illegible]

డుట కపకాశము చిక్కినదికాదు. వారిని గురుతుపట్టియు నతం డెఱుంగనివానివలె మాటాడక యవసరమీయక తప్పించుకొని పోవుచుండెను. అట్లు కొన్నిదినములు గడచినంత మరియొకనాడు కుందలతిలక పురుషవేషముతో వచ్చి యతండెక్కడికో పోవుచుండ గుఱ్ఱము కళ్లెంబు పట్టుకొని స్వామీ ! మాయాపున్నాగనివాసయుచేసి యొకండు చెరగొని తీసికొనిపోయెను. అదియును మీరు తీర్పవలయు. మీయందుగల దయాళురనియు నిందుసమ్మతగినవారనియు మిమ్మాశ్రయింప నాలుగుదివసములనుండి తిరుగుచుంటిమి మేముపడుబాధలు దైవమునకెరుక. మీరు నామొరవినక యుపేక్షిం చితిరేని మీకు జీవహత్య రాఁగలదు. అని నిర్బంధించి యడిగిన నతండు నవ్వుచు నిట్లనియె.

నీయాప్త నేమిటికిఁ జెరంబెట్టెను. అతఁడెవ్వఁడు. ఎందున్నవాఁడని యడిగిన నమ్మగువ స్వామీ ! యేమియు నేరములేకయే చెఱబెట్టెను మాకిది రహస్యముగాఁ జెప్పవలసియున్నది. అవసరమీయవలయునని యడిగిననతండు గుఱ్ఱముదిగి దరి నున్న గృహంబునకుంజని యారహస్య మేమనియడిగెను. అప్పువాజవ్వని నవ్వుచు ఆహా ! మమ్ము మరచిపోయితిరా. నేను లవంగి సఖురాలను. మాచామపట్టిని విరహాగ్ని పాలుచేసి యస్మరణయే మానివేసిరి. ఆ చిన్నది సంగతము మీచర్యలే తలంచుకొను చున్నది. తండ్రి చెఱమాట యించుకయుఁ దలపదు మీ రొకసారి వచ్చి చూడనిచో ననువులు బాయఁగలదు. మా చక్రవర్తి నేమి చేసితిరి ? ఎప్పటికేని విడుతురా ? ఈ రహస్య మెన్నినాళ్ళు కప్పిపుచ్చను. మా చెల్లెలేని మదిలోయును చెప్పవలయు. నిదిగో మీకేదియో శ్లోకము వ్రాసి నా రాజపుత్రిక యంపినది. చూచికొనుఁడని యొక యుత్తరమిచ్చినది. దానివిప్పి చదువుకొనఁగా—

శ్లో॥ పీతస్త్రతమధుయాపిషపా
భృంగ ! సర్వమచిరేణవిస్మృతం
హీయమానసుషమాం హిమాగమే
పద్మినీంయదిహనావలోకసే॥

భృంగమా ! రాత్రియెల్ల నాకడ వసించి మకరందమంతయుఁ గ్రోలితివి. ఇపుడది మఱచిపోయితివి. ఇతర పుష్పముల మాఱఁగి యొక మాటును నన్ను స్మరింపవుగదా ? యన పద్మిని చెప్పినట్లుగా వ్యాజ్యముగా వ్రాసినది. ఆ యర్థము గ్రహించి యతండు మఱల నీక్రింది శ్లోకము వ్రాసియిచ్చెను.

శ్లో॥ నిష్పీదతుశిషకే చరతుమా కదంబే చిరం
సముత్పతతు పంకజే కురవకే కరోతు స్థితిం
దినం నయంతు కుంజకే [illegible]
న్న విస్మరతి కేవలం [illegible]॥

రసాలమా ! ఈ భృంగము శిరీషకదంబపంకజకురవకకుందాది పుష్పముల సంచరించుగాక. నీప్రేమము మాత్ర మెప్పుడెకిని మఱువదు సుమీ! నీవు చింతింపవలదు. అని రసాలవ్యాజముగా వ్రాసి తరుణీ ! ఈ శ్లోకము మీసఖురాలికిమ్ము. రాజకార్యముల తొందరచే నుపేక్షించితిని. నేటి రాత్రియే తప్పక నేనచ్చటికి వచ్చెదననియు నచ్చట నేమచ్చటింపవచ్చునని చెప్పియప్పడతిని రహస్యముగాఁబంపి పిమ్మట నతం డాత్మగతంబునట్లు వితర్కించెను. అయ్యో ! ఇదియేమికర్మము ! పరమపవిత్రంబైన బ్రాహ్మణకులంబునంబుట్టి సకల విద్యలం జదివి పదుగురలో మిగుల బ్రఖ్యాతివడసిన నాకీ నీచజాతినాతి సాంగత్యంబు తటస్థించుచున్న దేమి? మొదట బ్రమాదవశంబున గలిగినను బశ్చాత్తాపమును జెంది మరల నిప్పుడప్పని కుద్యోగించు చున్నవాఁడ. అన్నన్నా ! ఎంత విచిత్రము ! ఇంద్రియములకన్నఁ జంచలమైనది మరియొకటిలేదు గదా. ఎంత బోధించినను వినక నామది యమ్ముదితమీఁదికిఁ బరుగిడు చున్నది. ఏమి చేయుదును. కులభ్రష్టత్వంబు నాకువిధి విధించెఁగాఁబోలు. కాకున్న నా చిన్నది తెలియకమున్న నన్నువరింపనేమిటికి? విద్యాగుణ రూపచాతుర్యాది విశేషంబుల ననన్య సామాన్యయైయొప్పు నాయొప్పులకుప్ప తనంతవచ్చి వరింప మదివలింపకుండుట కేను భీష్ముండనో శుకుండనో హనుమంతుడనో ! ఏనెక్కడ ! ఏకాంత సంచారిణియగు యవన రాజపుత్రి యెక్కడ ! ఇది దైవకృత్యంబుగా కెట్లుసంఘటిల్లెడిని పాపభీతి యొకమూలయు దాపభీతి యొకమూలయుఁ బాధించుచున్న యవి ఒకసారి పోయి యత్తన్వికిఁ జెప్పవలసినంత జెప్పి దాని చిత్తముఁ ద్రిప్పివేయుదును. నేనిప్పుడు పోకున్న నాపడతి ప్రాణములు విడువఁగలదు. తదీయానురాగ మట్టిదేయని తలచి యాతండానాఁడే కేలు నుపథమార్గంబున నారాజనందన మందిరమునకుం బోయెను. అంతకుమున్న ద్వారమున వేచియున్న కుంతలతిలక యతనిం జూచి సంతసించుచు వేగముగా లవంగి యొద్దకుఁదీసికొనిపోయి యామద్దియ కెఱింగించిన నుప్పొంగుచు నక్కురంగనయన వినయముతో ననేక సత్కారములు స్వయముగా నతనికిఁగావించుచు దల్పంబున సుఖాసీనుఁ జేసి యంతికమున నిలువంబడి వీచుచుండెను. అప్పుడు వారికిట్టి సంవాదము జరిగినది.

విప్ర — తరుణీ ! నీయుపచారములు నన్ను మోమాటము పెట్టుచున్నవి. మున్న విమర్శింపక మోసపోయితిని. అంతటితో విడచిపెట్టుము. విద్వాంసుడనయ్యు లోకనింద్యములగు కార్యములు చేయవచ్చునా ?

లవంగి — ఇది లోకనింద్యమను తలంపు గలిగినచో విడువఁదగినదే

విప్ర — ఏమిటికిఁగాదు ?

లవం — [illegible] ?

విప్ర — పరస్త్రీగమనము పాతకము.

లవంగి — పరస్త్రీగమనము పాతకమౌను.

వీరు—ఆపాతకము నన్నంటలేదా ?

లవంగి—ఎట్లు ?

వీరు—నీ వలన.

లవంగి—నేను పరస్త్రీనా ?

వీరు—కాక.

లవంగి—ఓహో ! ఇదియా మీ యభిప్రాయము. నేను వెలయాలి నను కొంటిరాయేమి ! బాగు ! బాగు ! భళి ! భళి ! లెస్సగా నున్నది. స్వైరిణీవృత్తి నా యందులేదు.

వీరు—నీ వనుకొనుచుంటివి కాఁబోలు.

లవంగి—మీరే యాలోచించి చెప్పుడు. మీరు విశ్వేశ్వర సాక్షి నాపాణి గ్రహణము చేయలేదా ? అప్పుడే త్రికరణముల చేతను మిమ్ము భర్తగాఁ దలంచితిని. దానంజేసియే మీకొఱ కిన్ని పాటులు పడుచుంటినిగాని మీపాటి విటపురుషుఁడు దొరకక కాదు.

వీరు—బ్రాహ్మణులు తురక నెలఁతుకలఁ బెండ్లియాడినట్లే పురాణములో నైనఁ జెప్పంబడియున్నదా ?

లవంగి—పంచముల దక్కఁ దక్కిన సర్వవర్ణముల వారిం బ్రాహ్మణులు పెండ్లియాడవచ్చునని ధర్మశాస్త్రములో నున్నది.

వీరు—సర్వశబ్దములో యవనులు చేరరు.

లవంగి—చేరకపోనేల. బలవంతముగనైనం జేరుదురని పలుకుచు సిగ్గు విడిచి దిగ్గనసగ్గురిత యతని గౌఁగలించుకొనఁబోవ. అప్పుడతం డాత్మగతంబున—

గీ. కులముపోయినఁ బోఁగాక వెలివడంగ
బుధులు నవ్విన దెలిసి నవ్వుదురుగాక
యశము చెడినను జెడుఁగాక యా పవిత్రత
విడుచుఁగాక నెలంత నేవిడువనేర.

చ. సకల కళారహస్యములఁ జక్కఁ నెఱింగిన ప్రౌఢ మేల్ నెలం
తుక సుగుణాలవాల సుమనోహరరూప వినూత్న యౌవన
ప్రకట కలాకలాపయగు భామిని కోరి లసంతవచ్చి కౌ
తుకమునఁ బైకొనంగ మఱి త్రోయఁగఁ జాలిన పినాకపాణికిన్.

అని తలంచుచు నవ్వి రించి కలవరంబునుందు నట్టుండి జనీలోకేతోఁ గ్రీడా సుఖపారవశ్యంబున గడిపి యుదయంబుకాకమున్న యవధానముగఁ గోపురంబున కరిగెను. అంతకుమున్న యతనికొరకు వేచియున్న కొందఱు పరివారములం జూచి యతం డిట్లనియె. యోధులారా చక్రవర్తి సుఖంబై యున్నవాఁడా ? ఉపచారములు చేయుచున్నారా ఏమనుచున్నాఁడు ? ఇప్పటికైన హిందువుల ప్రభువులు నోరు కల

వారని యొప్పుకొనునా ? పశ్చాత్తాపముఁ జెందుచున్నాఁడా ? ఏమరక సంతతముగాఁ
చుచుండిరిగద. అప్పటి విశేషములెట్టివి ? ఇప్పట కేమిటికి వచ్చినా రనియడిగిన
వాండ్రు నమస్కరించుచు నిట్లనిరి.

స్వామీ ! లోనుసంబెట్టిన సింగంబు చెప్పిన తెఱంగున వినక యేమి చేసె
డిని ? మొదటఁదన రాక గురించి పెక్కు తెఱంగులఁ దలపోసి మమ్మడిగెను.
మేమిది నరకమనియు నీవు దేవబ్రాహ్మణద్రోహముఁ గావించితివి గావున నిందు బడవైచితి
మనియు మేము స్వామికి భక్తులమనియుం జెప్పితిమి. అప్పటినుండి మాయెడ విన
యము జూపుచు మాయుపచారములఁ గైకొనుచుండెను. ప్రతిదినముఁ దన్నుఁ దన
దేశమునకుఁ బంపుమని మమ్ము బ్రార్థించుచుండును. ఇంకెన్నఁడును హిందూదేవతల
జోలికి రాఁడఁట. విశ్వనాథస్వామికిఁ గొన్ని గ్రామములు కానుకగా నిత్తునని చెప్పు
చున్నాఁడు. అగ్లొడంబడిక వ్రాసి యిచ్చెను. పెక్కేల మేమెట్లు చెప్పిన నట్లనడుచు
టకు సమ్మతించునఁట అని ఘణఘణమునను సలాములు చేయుచుఁ జెప్పుచుండును.
మేమును మఱికొన్ని దినములు పోనిమ్మని చెప్పితిమి. ఇప్పటికి నెలకా వచ్చినది. మీ
యాజ్ఞానుసారము చేయుచున్నాము. తరువాత దేవరయే ప్రమాణమని చెప్పిరి.

మరియొకనాఁడు రాత్రి మిగుల మంచి సమయమును విచారించి ముసు
పటి ద్రావకి విశేషమున నిద్రించుచున్న యతనికి మత్తుగలుగఁజేసి పూర్వము వలనే
యెత్తుకొని యాతెరు వితరులకులం జెప్పక యెక్కుఁడ యాగుప్త మార్గంబున లవంగి
యంతఃపురమునకుం జని యందొక తల్పంబునఁ జక్రవర్తిని బరుండబెట్టి కొంతసే
పానెలంతతో ముచ్చటించి తెల్లవారకమున్న యెప్పటియట్ల కాశీపురంబునకుఁ
జనియెను.

పాదుషా చక్రవర్తి మఱునాఁడుదయంబునలేచి కన్నులందెఱచి నలుదెసలం
బరికించుచు నోహో ! ఇది మునుపటి గుహ కానియట్లున్నది. స్వామిభక్తులకు విన్న
దానపత్రిక వ్రాసియిచ్చితిని గద.

నేఁడు బంధవిముక్తుండనైతి. ఇది మదీయాంతఃపురము కావచ్చు
ననితలంచుచు నెవ్వరెక్కడ యని పెద్దగాఁబిల్చెను. అధ్వనివిని యంతకుమున్న బోధిం
పఁబడియున్న చెలికత్తియ లిరువురు నిదిగో మేము వచ్చుచున్నామని పలుకుచు నా
గదిలోనికిం బోయిరి. వారింజూచి చక్రవర్తి యీ యిల్లెవరిది ? మీ రెవ్వనివారలు ?
నేనిక్కడి కెట్లు వచ్చితిని ? ఇంతకు బూర్వ మెందుంటినో మీరెఱుంగుదురా యని
యడిగిన నా చేడియలు చేతులజోడించి యిట్లనిరి. స్వామీ ! మీరు నెలక్రిందట మీ
యంతఃపురములో శయనించియుండి యొకనాఁడు రాత్రి పలవరించిరి. అప్పుడు
మిమ్ముఁ బరిచారకు లెంతలేపినను లేచితిరికారు. దానికిం జడియుచు రాజపుత్రిక
యప్పటినుండి తన మేడమీఁదికి దీసికొని రమ్మని చెప్పిన మేమిప్పటిదిఁ దీసికొనివచ్చి
యీ గదిలో నీ తల్పము మీఁదఁ బరుండబెట్టితిమి. అప్పటినుండి మీరూరక నిద్రపోవ

పొరలంగితిరి. ఎన్ని పిల్చినను ఊఁ అనుటయైన లేదు. ఊపిరి మాత్రము విడుచు చుంటిరి. పైయుపచారము లనేకములు గావించితిమి. ఏమియుఁ బ్రయోజనము లేక పోయినది. నాఁడుతుదనేఁటివఱకు నిట్లేయుంటిరి. ఇప్పుడే మీ కంఠధ్వని వినంబడిన సంతోషముఁ జెందివచ్చితిమి. మేము లవంగి సఖురాండ్రము. ఇదిగో రాజపుత్రిక యీ ప్రక్కను నిలువంబడియున్నది. ఇన్ని దినములు నిద్రాహారములు మాని మీ నిమిత్తమే చింతించుచున్నదని తత్సమయోచితముగా వక్కాణించిరి.

అప్పుడాచక్రవర్తి మిగుల విస్మయముఁ జెందుచు ఆ-ఏమి యీ చిత్రము! నా శరీర మిక్కడనే యున్నదని మీరు చెప్పుచున్నారే. జరిగిన దంతయు స్వప్నము గాబోలు. అయ్యో! అప్పుడు సైతము నేనదిస్వప్నమనుకొని కాదని నిశ్చయించు కొంటినే. మేలుమేలు. అట్టి విపరీత స్వప్నములెప్పుడును జూచియెఱుంగను. స్వప్న ములో స్వప్నములు వచ్చిన సత్యమనుకొనుచుంటిని. ఇప్పుడిది నాకు స్వప్నమేమో ఏది నిశ్చయించుటకు వీలులేకున్నది. ఏమిచేయుదును. ఎట్లు సత్యమును దెలిసి కొందునని పెక్కు తెఱంగుల ధ్యానించి మఱల వారి కిట్లనియె.

పాదుషా—యువతులారా! మీ మాటలచే నే నిక్కడనే యున్నట్లు స్పష్టమగుచున్నది గదా!

సఖురాండ్రు—దేవరా! సందియమేల ఇక్కడనే యుంటిరి.

పాదుషా—నే నిన్ని దినంబు లొక్కగుహలోఁగొందఱు పురుషులచే నాక చేయఁబడియుంటి నది స్వప్నమో నిజమో తెలియదు.

సఖు—దేవరా! అది స్వప్నమే నిజముకాదు.

పాదుషా—ఏమో! అదియే నిజమై యిదియే స్వప్నము కారాదా? ఎట్లు నిశ్చయింపనగును.

సఖు—అయ్యో! మీరట్లనుచున్నారేమి! ఇదిగో మీ లవంగి. చూడుఁడు. ఇది మీ యంతఃపురమే మీరు కన్నులు తెఱచియుండి యిది స్వప్నమని భ్రమపడు చున్నారుగదా.

పాదుషా—ఈ మాటలు సత్యములని నేనునమ్మను. వెనుక నీలాగుననే యనుకొని మోసబోయితిని. అప్పుడు కన్నులుమిట్టి చూచితిని తెఱవఁబడియున్నవి. ఒడలు గిల్లుకొంటిని నొప్పిగలిగినది. అట్టి చర్యలన్నియు స్వప్నములు కాలేదా? స్వప్నములో మీరందఱు నాకుఁగనంబడి యిట్లు చెప్పఁగూడదా?

సఖు....మఱేమి దృష్టాంతము చెప్పిన మీరు నమ్ముదురు?

పాదుషా—ఏమో నాకుంతెలియదు. నాకుఁ జిత్తవిభ్రాంతి కలుగుచున్నది. ఇదిగో చూడుఁడు మొన్న గుహలో నా నెత్తి కొకరాయి తగిలి నొప్పిపుట్టినది. అది యుం గనంబడుచున్నదే! అది స్వప్నమనిన నెట్లు నమ్ముదును.

సఖు — స్వామీ ! స్వప్నములో జరిగిన చర్యలు కొన్ని ప్రత్యక్షముగాఁ గనబడుచుండును.

పాదు — (ఇంచుకవిమర్శించి దుస్తులదెసఁజూచుచు) ఇదిగో నన్నుఁ బరిచారకుఁడీ యంగీ సందిచ్చుచుండ గ్రిందఁజారిపడిన ధూళియైనది. ఆమచ్చ సైతముఁ గనంబడుచున్నది. చూడుఁడు ఇవన్నియు స్వప్నములనిన నెట్లు నమ్ముదును.

సఖు — దేవరా! అవియన్నియు స్వప్నములే. వాకిటికివచ్చి చూడుఁడు ఎంత గాయుచున్నది.

పాదు — చాలుఁజాలు. ఈరెండ లన్నియుఁ బూటకములే. అదివఱకును జూచితిని.

సఖు — పోనిండు. మొగసాల, వీరభటుల, ప్రధానులు, సేనాధి పతులు, నాయోధనంబున కాజ్ఞయిమ్మని కోరుచు దేవరదర్శనం బభిలషించి యున్నవారు వారింజూచియైన నిది జాగ్రదవస్థయని తెలిసికొనరాదా?

పాదు — బుద్ధివచ్చినది. ఇంకనెన్నఁడు నక్కఱమాలిన పనుల జోలికిఁ బోవను. ఇప్పుడు హోమమాపించి సేనలతో మనయింటికిఁబోవలసినదే. స్వామిభక్తులకు నేనట్లు దానపట్ట వ్రాసియిచ్చితిని.

సఖు — అదిమాకును సమ్మతమే నిదర్శనమునకుఁ జెప్పితిమి.

పాదు — అయ్యో! మఱల విభ్రాంతిపడుచుంటిని. ఈప్రసంగ మంతయుఁ గలలోనిదే యని నాయభిప్రాయము ఇదియే స్వప్నములో స్వప్నమని చెప్పఁదగినది.

సఖు — కాదు. దేవరా! కాదు ఓలగంబున కరిగి విచారింపుఁడు యందున్న సభాభవనమున కరిగి కొలువుదీర్చి తనరహస్యవిశేషంబు లెవ్వరికిం జెప్పక యోధుల కాయోధనము వలదని నియమించి యా రాత్రియే ప్రయాణసన్నాహము గావించి సకలపరివారములతో ఢిల్లీ పురంబున కరిగెను. పిమ్మటఁ గాశీపట్టణప్రజలెల్లఁ గాశీరాజు న్నగాసనాధి పతిగాఁజేసి ఘనసభఁజేసిరి. ఆమహాసభలోఁ బండితగాయకులు మహావీరుండని బిరుదిచ్చి యతండు పాదుషాచక్రవర్తిని జెఱబెట్టుటచ్చికొనిన పత్రికఁజదివి పెక్కు తెఱంగుల సరనియమము స్తోత్రములు గావించిరి. మఱియు విశ్వేశ్వర మహాలింగమును బంచములుదక్క తదితరులెవ్వరు ముట్టినను దోషములేనట్లుగా నప్పటి యాలింగమునకు మహాదీక్షా తంత్రమునుజరిగించి యాగమముఁగావించిరి. నాఁటఁగోలె నమ్మహాలింగమున కన్నిజాతులవారును గర్భాలయములోనికిఁజని యభిషేకాద్యర్చ నలు గావించుచుందురు. ఇదియే దీనివృత్తాంతము. గోపా! వింటివికద. ఈకథ చక్కగానున్నదియా ? నీవునుబోయి యామహాలింగమున కభిషేకముఁగావించి కృతార్థుడవయ్యెదవులేయని పలికిన విని పరమానంద భరితహృదయుండై యా గోపనందనుం డట్లనియె.

స్వామీ! ఓకతూహలోమము నాపయిం బ్రసరింపుచుండ నేను గృతార్థుండఁగా వేమంట్లుడను. అదియట్లుండె నాలవంగి తండ్రిలో సరిగినదా? ఆమెను బండితరాయలు భార్యగా స్వీకరించెనా? బ్రాహ్మణులు సమ్మతించిరా? తరువాతి వృత్తాంతము కొంచెంత గానే చెప్పితిరి. దయతప్పినదానేమి? ప్రశ్నోత్తరంబైనను సగము కథఁజెప్పి యూర కొనుట యుచితమా? కాక మదీయ గ్రహణధారణ యెట్లున్నదోయని పరీక్షించుటకా? కటాక్షించి తదనంతరవృత్తాంత మెరింగింపుమని వేడుకొనినవిని యతిచంద్రుఁడు దరహాసచంద్రికలఁ దెసలఁ బ్రకాశింపజేయుచు నిట్లనియె. వత్సా! నీవిట్లు ప్రశ్నము చేయుదువని యనుకొనుచునే యుంటిని. అంతటితో విడుతువా! నీయభిలాష నేనెఱుం గనిదా! కానిమ్ము ఇప్పుడు ప్రొద్దుపోయినది. తరువాయికథ పెద్దదిగా నున్నది. ముందరియవసరంబున వక్కాణించెదనని యొప్పించి క్రమంబున నాపైమజిలీచేరి యందు భోజనాదికృత్యములు నిర్వర్తించు కొనిన పిమ్మట దయనాతకథ యిట్లని చెప్పందొడఁగెను.

ముప్పదియాఱవ మజిలీకథ

గోపా! వినుమట్లు విశ్వేశ్వర మహాలింగమునకు మహోత్సవఁ గావించి పండితరాయలకు మహాపీఠమందని బిరుదమిచ్చినతరువాతఁ పండితభట్టుపుత్రునకు వివాహముఁజేయ నెక్కుడుప్రయత్నముఁగావించెను గాని పండితరాయలు లవంగి యందు బద్ధాదరుండై యున్నకతంబున నప్పనికి సమ్మతించినవాఁడుకాఁడు. ఒకనాఁడతండు లవంగి శృంగార క్రీడావిశేషంబులందలంచుకొని విరహాతురుండై చింతించుచున్న సమయంబున లవంగి సఖురాలు వంచలికింత యచ్చోటికివచ్చి వెదకి కనుంగొని పండితరాయలను నమస్కరించినది. అప్పుడతండు ముప్పిరిగొను సంతస ముతోఁ వదనము గుబంచి యభినందించుచు మించుబోణీ! నీసఖురాలు సుఖియై యున్నదియా? నిన్నేమని చెప్పుమన్నది. విశేషములేమని యడిగిన నప్పడఁతి యిట్లనియె. ఆర్యా! మీరు రాజకార్యములు చక్కఁబెట్టుకొని వెంటనేవత్తునని చెప్పి యింతదాఁక రాకయుపేక్షించితిరిగదా. ఇఁక నాసఖురాలి సేమమేమని వక్కాణింతును. ప్రతిదినము మీరువత్తురని మీదారివంక చూచుచుండుటచేఁ గన్నులు కాయలుకాచినవి. ఇప్పుడేమి చెప్పుదును. వచ్చినపిమ్మట మీకే తెల్లమగుంగదా. అదియట్లున్నను మరియొక యుపద్రవము రానైయున్నది వినుండు. చక్రవర్తి యచ్చటినుండి వచ్చినది మొదలు లవంగియందిష్టములేక యుపేక్షగా నుండెను. పూర్వము సంతతము నానెలంతుకనే వరామరిక చేయుచుండువాఁడు. ఇప్పు డొకమారైనను పలుకరింపఁడు. మనగుప్తమార్గ ప్రచారమంతయు మహారాణులు తెల్విరో తెలియకున్నది. ఇప్పుడా మార్గము మమ్ములోచారింపని రహస్యముగాఁ గొందరుగూఢచారులఁ బంపినట్లు వినవచ్చినది అదియునుంగాక లవంగికి నెలవచ్చినది నాలుగుమాసములు గతించినవి. లోకాపవాద మెట్లుదాటునో తెలియదు. అంగములందుమాలిన్యము గలతలు పుట్టినవి. ఇంకి

నంతఃపుర రహస్యములు దాఁగవు. నీవువేగవచ్చి యచ్చిగురుఁబోఁడిని రక్షించుకొమ్ము. మంచికొపాయ ముపయింపు మని బోధించిన విని యతండు శిరఃకంపముఁ జేయుచు నిట్లనియె.

మచ్చెకంటీ! నేనువచ్చి మీనెచ్చెలియాపది యుడిగింతును. మీరు చింతింపకుఁడు. మద్భుజపంజరవర్తిని యగు నవ్వరవర్ణిని నవమానింపఁ జక్రవర్తితరమా? అతం డాయందగాన నాయందనుండు టెరుంగఁడుకాఁబోలు కానిమ్ము. నీవుముందు పోయి యాయిందువదన కీతెఱం గెఱింగింపుము. ఎల్లి నేఁఢిల్లీపురంబునకు వత్తునని యెన్నియో బోధించి యాకన్నియ నన్నగరమున కనిపెను. అమ్మఱునాఁడు పండితరాయలు తల్లిదండ్రు లెఱుంగకుండ ఢిల్లీపురంబున కరుగఁదలంచెను. ఆదివసమునఁ గాశీపట్టణంబున దశాశ్వమేథఘట్టంబున నొక విద్వత్సభ జరిగినది. అందుఁ బండితరాయలను బరీక్షకునిగాఁ గోరికొనిరి. దానంజేసి యతనికప్పనిఁదప్పించుకొని పోవుటకు వీలుపడినదికాదు. ఆసభ యవిచ్ఛిన్నముగాఁ బదిదినములు జరిగినది. పిమ్మట నాలుగుదినములు వేఱొక యంతరాయములు తటస్థించినవి. ఈరీతిఁబదియేనుదినములవఱకు నతనిపయనము సాగినదికాదు. పండితరాయలచిత్త మెల్లప్పుడు లవంగియందే వ్యాపించియున్నది గావున మఱియొకనాఁ డెవ్వరికిం జెప్పక యొక్కరుండు సామాన్యవేషముతోఁ గాశీపురి బయలువెడలి కతిపయ ప్రయాణంబుల ఢిల్లీపురంబునఁ కరిగి కుందలతిలక యెఱింగించిన యుద్యానవనమునకు గురుతుగాఁ జేరెను. అప్పటికి గొంచెము చీఁకటిపడినది. ఎవ్వరినడిగిన నేమివచ్చునోయని జడియుచు నతండాచీకటిలో నిటునటు తిరుగుచు నెవ్వరేని గనంబడిన వారితోఁ గొంతదూరము పోయి మఱలవెనుకకుపోవుచు నేమిచేయుటకుం దోచక హృదయంబున నెద్దియోవెతు గదుర వేదురుతసంబునఁ గ్రుమ్మరుచుండెను.

అట్లు జాముప్రొద్దుపోవువఱకుఁ దిరిగిదిరిగి కాళ్ళు నొప్పి పెట్టినంత నా ప్రాంతమందలి యొకగృహస్థు నరుఁగుపై గూర్చుండి లవంగి జాడ యెట్లుతెలియనగునని పరిపరిగతులఁ జింతించుచుండెను. అప్పుడాయింటిలో వృద్ధులగు భార్యాభర్తలు సంభాషించుకొను మాట లిట్లు విననయ్యెను.

భా — ప్రాణేశ్వరా! పెద్దబిడ్డ మిమ్మాదివసంబునఁ బిలిపించినదిగదా! ఏమిటికో చెప్పఁడు నేనప్పుడే యూరికిఁ బోవుటచే నాకుఁ దెలిసినదికాదు. పుత్రిక విహాహప్రయత్నమునకా యేమి?

భ — (నిట్టూర్పుతో) అయ్యో! కర్ణకఠోరమైన యాకథ నీకేమని వక్కాణింతును. వినినచో నీహృదయము భేదిల్లక మానదు. రాజులు కడు కఠిన హృదయులు కదా.

భా — ఏమి యేమి! లవంగి క్షేమముగానున్నదా?

భ — అంతా క్షేమమే (అని దగ్గుత్తికచేఁ గన్నులఁ నీరుగ్రమ్మ నొక్కింతతడ

వూరకొని) హా! పెంపుడు [illegible] పనుల నిట్లు బాధించుచున్నదే రాజపత్ని కెట్లుండునో కదా!

ఖా.—అయ్యో! [illegible] చెప్పవేమి? అప్పుడతి కాలధర్మము నొందినదా.

భ — అట్లైనను [illegible] యుండునుగదా.

ఖా —(గద్గదముతో) [illegible]

భ.—నీకు నే [illegible] చెప్పఁగలను. చెప్పఁగలను.

ఖా — ఇదివఱ [illegible] పర్యవసానము విని సంత[illegible]గలదు.

భ.—[illegible] చక్రవర్తి [illegible] బలవంతముగాఁ జంపించెను. దానికే నా హృదయము తల్లడిల్లు చున్నది.

ఖా — హా పుత్రీ! హా పుత్రీ! (అని గుండెలు బాదుకొనుచు మూర్ఛపోయినది.)

భ—(లేవనెత్తి) సాధ్వీ! ఊరడిల్లు మూరడిల్లుము. నీవు మిగుల వృద్ధురాలవు. శోకము సహింపవనియే చెప్పుటకు సంశయించితిని. వగపు నిరర్థము దాని యోగమంత యున్నది.

ఖా —(దీనస్వరముతో) చక్రవర్తి ప్రాణతుల్యయగునాజవరాలి నేమిఁటికి జంపించెను? అప్రేమయంతయు నెందుపోయినది. ఆమె కోరికఁ దీరనేరదాయ కాశీపురి కరిగి పెక్కుచిక్కులు పడివచ్చెను.

భ — అపయశమే యాపద్మనయన కీముప్పుఁ దెచ్చినది.

ఖా — ఎందువలన? నేమిజరిగినది? ఆ తెఱఁగు సవిస్తరముగాఁ జెప్పుడు.

భ — చక్రవర్తి కాశీపురమునుండి వచ్చినతరువాత మర్మజ్ఞు డెవరో యచ్చట జరిగిన రహస్యకృత్యము లన్నియు వ్రాసి యొక యుత్తరము పాదుషాగారి కందఁ జేసిరి.

ఖా — ఏమిరహస్యము లున్నయవి. అక్కడనేమి జరిగినది.

భ — వినుము. లవంగి కాశీపురంబున నెవనెవ్వనితో వలచి యక్కడఁ గొన్ని పనులం గావించినదఁట. ఆ పనులనెవ్వరో పేరులేని యుత్తరము వ్రాసి పాదుషాకుఁదెలియజేసిరి. పిమ్మట నతండు గూఢచారుల హసన్‌బాదుకోటలోనికంపెను

ఖా. — తరువాత.

భ. — గూఢచారు [illegible] వ్రాసిన [illegible] మార్గము [illegible] యచ్చటి యచ్చటి రహస్య [illegible] చక్రవర్తి [illegible] నిచ్చిరి.

భా — ఆపత్రిక యెవ్వరు వ్రాసినదో?

భి — లవంగి యావీరునికి స్వయముగా వ్రాసినది.

భా — ఏమని వ్రాసినదో అయ్యో! ఎంతమోసము!

భి — పెద్దచెల్లెలీ యుత్తరము నాకుఁ జూపినది. వినుము "ప్రాణేశ్వరా! నీసంస్పర్శసుఖమెంతయుఁ జవిచూపి యరిగితివి. భవదీయ విరహతాపం బెట్లు భరింపఁ గలదానను. నాకది కలలోని వార్తవలె నున్నది. తండ్రిని జెఱబెట్టినందుల కించుకయును విచారములేదు. పౌరుషము చేసితివి. దానికి నేనేమియు నలుగను. మఱల నొకసారి దర్శనమిమ్ము. నీయధరామృతము గ్రోలి ప్రాణంబుల నిలువ బెట్టి కొనియెదను. నేను నిన్నే త్రికరణములచే బతిగా వరించితిని. నీయుపేక్ష మదీయజీవితాంతమునకుఁ గారణమగును. ఇట్లు భవత్పాదసేవకురాలు, లవంగి" అని యున్నది. ఆ యుత్తరము చూచినంతఁ జక్రవర్తికిఁ గోపమురాదా?

భా — కోపమేమిటికి రావలయును. అందు లవంగి తప్పేమి యున్నది. గాంధర్వ వివాహవిధి నది యతని వరించినది. శకుంతల దుష్యంతునినెట్లు వరించినది. కణ్వమహర్షి ధర్మజ్ఞుఁడు కాఁడాయేమి ?

భి — తురకలకంత శాంతముండునా ? అదియునుం గాక తల్లిగిని మత్తు మందుజల్లి పెండ్లియాడి యది దేవతామహిమ యనియు స్వప్నమనియు మోసము చేసిన దట. ఆ వృత్తాంతమంతయు నాపెద్దచెల్లి చెప్పినది.

భా — అయ్యో ! ఆ వీరుఁడెవఁడు ? దాని సందేయుంచుకొనక యిచ్చటి కేమిటికిఁ బంపవలయును, తల్లి మీతో నేమి చెప్పినది.

భి — నేనాఁడు మొదలుకొని పోవుటకు మహాశోకసాగరములో మునిఁగి యున్నది. పాదుషా పుత్రికచేసిన చర్యలన్నియు భార్యకుంజెప్పి గర్భవతియగు నా నీచురాలిం జంపి యపకీర్తిఁ బాపుకొందుమని నుడివెనట.

భా — అయ్యో ! ఆ యర్భకురాలు గర్భవతి యయ్యెనా ! తరువాత.

భి — అవియేకదా మొదటిముప్పు. ఆ మాటవిని బీబీ మగనిఁ బెక్కుగతులఁ బ్రార్థించినది కాని యతనికి దయవచ్చినదికాదు.

భా — తురకల హృదయములు మృదువులుకావు. తరువాత ?

భి — పాదుషా యీ రహస్య మెవరికిఁ దెలియకుండఁ జేయవలయును. గూఢముగా నస్మాంతఃపురములో నుండగాఁ బుత్రికం జంపింతుమని భార్యతోఁ జెప్పెను. కావున నా పెద్దమహిషీ నన్నుఁ బిలిపించి యా వార్త లవంగికిం జెప్పి యెక్కడికేనిం బారిపోవునట్లు చేయుమన్నది. కన్నమోహ మట్లుండునుకదా!

భా — ఆ బీబీ సామాన్యురాలుకాదు. మంచి యుపాయము యోచించి నదె. అట్లుల జేయుటకుపోతిరి ?

భ—ఏమిచేయుటకు మనము స్వతంత్రులమా? నే సత్వరనా వచ్చి యా వార్త లవంగికిం జెప్పితిని. కాని యాబోటి నా మాట పాటించినదికాదు.

భా—ఏమిటికో బ్రతుకఁదలచుకొనలేదు కాఁబోలు?

భ—భర్తకు వార్తనంపినవఁట. అతనికాచ యేమియుం దెలియలేదని విచారించుచున్నది అట్టి సమయమున నేనుబోయి చెప్పితిని. నా మాటయే వినఁబడలేదు.

భా—అయ్యో! తెలియునట్లు చెప్పలేకపోయితివా?

భ—ఎంతచెప్పినను దెలియనిదే యేమిచేయుదును. దాని బుద్ధియంతయు వానియందే యున్నది. వలపు వివేకము నశింపఁజేయునుగదా.

భా—తరువాత నేమిజేసితిరి?

భ—దానిదగ్గరనున్న చిన్నదానితోఁ జెప్పివచ్చితిని.

భా—అది యేమన్నది?

భ—ఆబోఁటి నా మాటలువిని యురముపైఁ జేయిడికొని యట్టె నిలువంబడి యేదియో ధ్యానించెను.

భా—తరువాత?

భ—రహస్య ప్రభేదమువలన రాజువలన నేమిమోసమువచ్చునో యని నే నందుండ వెఱచి యింటికి వచ్చితిని.

భా—తరువాత నేమిజరిగినది?

భ—ఆ మూఁడవనాఁడు మఱల నచ్చటికిఁ బోయితిని. లవంగి కనంబడ లేదు. విమర్శింపఁ బూర్వదివసం బర్ధరాత్రంబున గూఢచారులు వచ్చి నిద్రించుచుండ లవంగిం జంపి కందకములో నఁడగఁ ద్రొక్కిరని యొరదాది చెప్పినది.

భా—హరిహరీ! హరిహరీ! ఎంతమాట వింటిని. (అని పెద్ద యెలుంగున నేడువఁ దొడంగినది.)

భ—అయ్యో మూర్ఖురాల వగుచుంటివేమి చెప్పినం దెలియదా. అది యునుం గాక యిది పరమ రహస్యము నేనుగాక యితరు లెఱుఁగరు. కాలగతినతిక్రమింప నెవ్వరికశక్యము. (అని యూరడించెను.)

భా—(కన్నీరు దుడిచికొని గద్గదస్వరముతో) నాథా! మన మా లవంగికిఁ దిలోదకము లీయవలయునుసుఁడీ.

భ—పెంచినందులకా?

భా—కాదు. కన్నందులకే.

భ—ఎట్లు?

భా—ఇంకొక రహస్యమున్నది. వినుఁడు. మీ యుపకారంబునంగదా పెద్దబ్బికి సంతానము నిలిచినది. ఆ శిశువు జనించినతోడనే మన [illegible] ందుటకు

నుంచిరి. మన పట్టియు నా బాలికయు రూపంబునఁ బ్రాయంబున నొక్క తెఱంగున నుండుట జ్ఞాపకమున్నదియా ?

ధ — జ్ఞాపకమున్నది. ఆ కథయంతయు నేనెఱుంగనని చెప్పుచుంటినా యేమి ? మన పట్టి కూపంబునంబడి సమయుటబట్టియే మన మిట్లనపత్యులమై యుండవలసి వచ్చినది. లేకున్న నదియు లవంగియంత యుండును. ఆ కథఁ జెప్పి కొని యిప్పుడు దుఃఖింపనేల ?

భా — వినుండు. అప్పుడు కూపంబునంబడి సమసినది మన పుత్రికకాదు. రాజపుత్రికయే. మనపుత్రికయని నేనట్లు చెప్పితిని.

ధ — ఏమిటీ! ఈ లవంగి మనపుత్రికయే! ఏమిటి కట్లుచెప్పితివి.

భా — అమ్మద్దియ స్వహస్తగా జూచితిమని రాజు కోపించునని యొకటి. ఎటులైన మనపుత్రిక సామ్రాజ్యవైభవము ననుభవింపం జాలునని యొకటి. ఈ రెండు కారణములచే నట్లు గావించితిని. ఇప్పటి బాలికల రూప మొక్కటిగా నుండుటచే నా భేదము నేనుగాక మఱియెవ్వరును గుర్తింపలేకపోయిరి.

ధ — ఓసి నిర్భాగ్యురాలా ? ఎట్టిపని చేసితివే. అన్నన్నా! సిరికాసించి వంశచ్ఛేదము చేయుదువా. అయ్యో ! ఈ పాటికి మనకు బ్రహ్మహత్యాపాతకము గలుగ వోయినదా ! స్త్రీ స్వభావము కపటమైనదికదా. అని పలుకుచు నతండు విచారింప దొడంగెను.

పండితరాయ లాసంవాదమంతయు విని పెద్దతడవు నిశ్చేతనుండై పడియుండి యెట్టకేలకుఁ దెప్పరిల్లి యల్లంత తల్లడిల్ల హా లవంగీ! హా కోమలాంగీ! హా సుగుణ తరంగిణీ! నా కతంబున నీవు బలవన్మరణము నొందింపఁబడితివి. అయ్యో! నే నెంత కఠినుండనో కదా! నీ వార్తవిని వెంటనేవచ్చి రక్షించుకొనలేక పోయితిని. ఆ పాదుషహ బానాఁడు నా కేల మూడవలయును. అన్నన్నా! నీ ప్రేమ, నీ యనురాగముఁ వలఁపు నీ చాతుర్యము, నీ యౌదార్యము, నీ సౌయగము, నీ మాధుర్యము, నీ మృదువు వేయిజన్మములకైన మఱపువచ్చునా ? నీ వైదుష్యము సరస్వతికైనం గలదా ? అక్కా! నాకొఱ కెన్నియిడుమలం బడితివి. ఎన్ని యుక్తులం బన్నితివి. అక్కటా! అన్నిగతులం గొనియాడందగియెడు నీదుజాతిగుఱించి నా చిత్త మెంచుచు నేవగించుచున్నది. వీరి మాటలచే నీ కట్టి కళంకముగూడ లేనట్లు తేలినది. నీ వంటి భార్య నా వంటి పాపాత్మునకుఁ దక్కునా! ఏమనుకొనుచుంటివి! నే నివ్వ డెక్కడ నుంటిని ? ఇది కలయా! నిక్కువమా! ఈ బ్రాహ్మణుని మాటలు బొంకులు కాకూడదా! అట్లైయగును సందియములేదు. అయ్యో! నాకుఁ బిచ్చియెత్తినది. కాదిది యున్మాదము. కాదు మరణ వికారము. అటులైన లెస్సయేకదా. పరలోకంబున నాకొక సతిని గలసికొందును. ఇసిరో! నా యసువు లెంతకృపణములైనవో యా సతీమణి మరణవార్త వినియును గదలకున్నవి. ఛీ! నాకీజన్మముతోఁ బనిలేదు. మృతి

నొందుటయొండె విరక్తి నొందుటయొండె గర్వమని పెక్కు తెలంగులఁ బలవరించుచు సతతంబు నిద్రవోవక యా రాత్రియే యా వీడువిడిచి యొక యరణ్యమార్గంబునంబడి పోవఁబొడంగెను. పండితరాయలు విరక్తుండై కొన్ని దినంబు లరణ్యసంచారము గావించెను. అప్పుడు కనంబడిన పక్షులను మృగములను గుఱించి యనేక శ్లోకముల రచించెను. వానినే పండితరాయ శతకములని చెప్పుచుందురు. ఆ శ్లోకములు తఱచు ప్రస్తావోచితముగా నుండును. వానిలోఁ గొన్నిటిం జదివెద నాకర్ణింపుము.

శ్లో॥ యేవర్ధితాః కరికపోలమదేన భృంగాః
ప్రోత్ఫుల్ల పంకజరజస్సురభీకృతాంగాః
తే సాంప్రతం ప్రతిదినం గమయంతి కాలం
నింబేషు చార్కకుసుమేషుచ దైవయోగాత్.

వికసించిన పద్మములయందును కరికపోలమదముల యందును సంతుష్టి నొందెడు తుమ్మెద లిప్పుడు దైవయోగంబున వేఁపచెట్ల యందును జిల్లేడుచెట్ల యందును సంచరించుచున్నవి. ఇది తన స్థితిననుసరించి చెప్పినది. మఱియు —

శ్లో॥ రాత్రిర్గమిష్యతి భవిష్యతి సుప్రభాతం భాస్వానుదేష్యతి
హసిష్యతి పంకజంచ ఇత్థం విచింతయతి కోశగతే
ద్విరేఫే హా హంతి నళినీం గజ ఉజ్జహార॥

రాత్రి దమ్మి మొగ్గ జిక్కుపడిన తుమ్మెద "తెల్లవారును, సూర్యకిరణము లచే నీ పద్మము వికసించును. నాకు బంధవిముక్తి కాఁగల" దని తలంచుచుండ నింతలో నొకయేనుగువచ్చి యా తామరసు ద్రెంపి నలిపినది. అయ్యో! యెంతకష్టము ఇదియుఁ దన్ను గుఱించి రచించినదే. మఱియు—

శ్లో॥ పురాసరసిమానసే వికచసారసాళిస్ఖల
త్పరాగసురభీకృతేపయసియస్య యాతంవయః
సపల్వలజలేధునామిళదనేక భేకాకులే
మరాళకులనాయకఃకథయ రేకథం వర్తతాం॥

పూర్వము మానస సరస్సునందు సంచరించు హంసము ఇప్పుడు కప్పలచే వ్యాప్తమగు నల్పసరస్సులోఁ దిరుగు చున్నది. అక్కటా తన యవస్థ యలతిఁగా నున్నదని దీనను సూచించెను. మఱియొకచోట నొకలేడింజూచి శ్లోకము.

శ్లో॥ యద్రిక్త్వం ముహురీక్షసే సధనినాం బ్రూషే నచాటున్మృషా
నైషాం గర్వవచః శృణోషి సపతాన్ ప్రత్యాశయా ధావసి
కాలే బాలతృణాని ఖాదసి సదా నిద్రాసి నిద్రాగమే
తన్మే బ్రూహి కురంగ కుత్ర భవతా కిన్నామ తప్తంతపః॥

ఓ కురంగమా! నీవు ధనమునందలి యాశచే ధనికుల మొగములు పలు

మాట చూతువుగదా. మఱియు వారిని లేనిపోని స్తోత్రములు చేయవు వారియొక్క
గర్వాలాపములు లాలింపవు. వారివెంటఁ దిరుగిడవు. ఆకలియైనప్పుడు లేతతృణములను
దిందువు. నిద్రవచ్చినప్పుడు నిద్రపోవుదువు. ఇట్టిసౌఖ్యము కలుగుటకు నీ వెట్టిం
నెట్టి తపముఁ గావించితివో నాకుఁజెప్పుము. నేనుసైత మట్టి ప్రయత్నము జేయు
దునుగదా. గోపా! యా పండిత శిఖామణి యిట్టి శ్లోకములు వేనవేలు రచియించెను.
దానికే పండితరాయ శతకమనిపేరు. మృదుమధురశైలితో నొప్పుచుండెడి యతని
కవిత్వము మిక్కిలి గొనియాడఁదగియున్నది. దద్విశేషముల జెప్పుటకిప్పు డవకాశము
చాలదు. తదనంతర వృత్తాంత మాలింపుము.

భల్లూకదత్తుని కథ

ఒకనాఁడతం డొకయరణ్య మార్గంబునం బడిపోవుచుండ నొక దండఁ
గొండ యొకటి కనంబడినది. వాఁడు మెండుగ నెండతగిలి యలసటఁజెంది యుండు
టచే నతం డా కొండకోనలోఁ జల్లగానుండునని తలంచి మార్గమువిడిచి యగిరిపడి
నదిభాగమున కరిగెను. అందుగల ఫలములచే నాఁకలియడంచుకొని సెలయేటిలో నీరు
ద్రావి విశ్రమింప నటునిటు తిరుగుచుండ నొకమూల గుహయొకటి కనంబడినది.
సంతసములో నా బిలములోనికిఁ గొంచెము దూరముపోయి యింటుక చీకటిగా
నున్నంత నందొకశిలపై శయనించి గుహాముఖమువంకఁ జూచుచునెద్దియో ధ్యానించు
చుండెను. అంతలో నొకభల్లూకము చేతులలోఁ దేనెపట్టు పట్టుకొని యాపట్టుంగల
యీఁగల నోటితోఁ బొలగించుచు గాసలతో నడచి యాగుహలోనికి వచ్చినది. పరాక్రమ
శాలియు నసహాయశూరుండునగు పండిత రాయలు దానిం జూచి జడియక యది తన
చెంతకు వచ్చినప్పుడు తన ప్రక్కనునిడికొనిన బడియతో మోదఁ దలంచుకొని నవ
రించుకొనియుండెను. ఆ భల్లూకము చీకటిలో నతనియునికి యెఱుంగక
యల్లన యగ్గుహలో నొకవంక గోడదాపునకుఁ బోయినది. అందుగల గూటిలో లే
జిగుళ్ళచే నమరింపఁబడిన సెజ్జపై నొక శిశువు నిద్రబోవుచుండెను. ఆ భల్లూకమాగూటి
యొద్దకుఁ బోయి యందుఁగం పాపని మట్టితో మట్టిన నాపట్టి కేరుచ నేడువఁ దొడం
గెను. పిమ్మట నా మృగమా శిశువునోట దాఁదెచ్చిన తేనెయట్టను తేనెపడునట్లుపిండెను.
ఆ మధు బిందువులను గ్రోలి యాశిశువాకలి యుడిగినంత సంతోషముతో నవ్వు
చుండెను.

అప్పు డాయెలుఁగుబంటి యాడింభకుని మెల్లఁగ నెత్తుకొని యిటునటు
కొంతసేపు త్రిప్పి ముద్దాడి తాదెచ్చిన చిగురుటాకులఁ బఱచి మరల నా గూటిలో
నా యర్భకుని బరుండబెట్టి యొక్కొట్టి యెక్కడికో పోయెను. ఆ వింత యంతయు
గన్నులారఁజూచి పండితరాయలు మిగుల విస్మయము నొందుచు నాహా! భగవంతుని
సృష్టి వైచిత్ర్యము దెలిసికొన శక్యమైనది కాదుగదా! మనుష్యులువలె మృగములును

శిశువులం [illegible] వానిలో వానరములు మిక్కిలి తెలివిగలవి. ఈ భల్లూక శిశువు మనుజశిశువుపోల రూపజేసినది. ఈ చిత్రము చూడవలయునని తలంచి మఱి కొంతసేపున కాపాటి యొద్దకుఁబోయి యబ్బురపాటుతో సందుంచి యాపాపని నెత్తుకొని యిట్లు తలంచెను. ఆహా! ఈ పట్టి మనుష్య శిశువు వీనికాళ్ళు మానవుల ప్రాయముస్నది. వీని రూపము లక్షణములు చూడఁ జక్రవర్తి కుమారుండువలె నున్నవాఁడు ఇట్టి పసికూన యిచ్చటికెట్లు వచ్చెనో కదా! యీ యెలుఁగుబంటి వీనిఁ బెంచుటమఱియు విచిత్రముగానున్న యది లేక భల్లూకమే వీనింగనినదా ఇట్టి చోద్యములెప్పుడు వినినని యెఱుంగమని యనేక ప్రకారముల దలంచుచు మఱియు మఱియు నా శిశువుం బరీక్షించుచు నేర్పించి మనుష్య శిశువగుట నిశ్చయించెను.

అయ్యారే! ఇట్టి ముద్దుబాలు నేమఱ్ఱియగనెవరో! యెవ్వఁడు కొమారుం డని మఱిసెనో! వారిప్పు డెట్టివిచారము జెందుచుందురో! పాపము పాపఁడే యెలుఁగు బారింబడియుండిన మోసముఁ జెందకుండునా? ఇది యెప్పుడో వీనిం గడతేర్పక మానదు. క్రూరమృగము మనుజశిశువున కిట్టియుపకారములు చేయుట దైవకారణము కాని మఱియొకటికాదు. ఏదియెట్లయినను నేను వీని నిప్పుడె యిచ్చటనుండి తీసికొని పోవుటయే యుచితము. భల్లూక మద్దము వచ్చినచో నా బడియతో మోదినమయించెద నని నిశ్చయించి యాబాలుని భుజముపై నిడుకొని రెండవచేత దండముదాల్చి నలు దెసలం బరికించి యెలుఁగుజాడ నరయుచు సతిజాగముగా నా కొండదిగి యొక దారింబడినడచుచు గ్రామంబున నయ్యరణ్యంబుదాటి నాఁటిసాయంకాలమున కొకపల్లెం జేరెను.

ఆ రాత్రి పాలుఁదెచ్చి తెచ్చి యాబాలునకుఁ బోసి ముద్దుపెట్టుకొనుచుఁ గట్టా! దైవము నాకిట్టి పుత్రునొసఁగి సంతోషింపజేసెంగదా! లవంగి గర్భవతియైనదనివింటిని. ఆ యింటబోణి జీవించియుండి పుత్రుంగనినచో నా శిశు వింత ప్రాయములో నుండునుగదా. అట్టి యదృష్టము నా కేలపట్టును. పరమనిర్భాగ్యుండ నని విచారించుచు నా బాలుని బక్కలో నిడుకొని యా రాత్రి నిద్రబోవక వేగించెను. క్రమ క్రమముగాఁ బండితనాయలు కాబాలునియం దనురాగమెక్కుడైనది. సంతతము వానినే ముద్దువెట్టుకొనుచు నవ్వించుచు లాలించుచు బలికించుచుఁ బ్రాణములకన్న నెక్కుడు ప్రీతిగాఁ జూచుచుండెను. పూర్వపుదవుల వెంబడి తిరిగెడునతం డాబాలుని సంరక్షణ నిమిత్త మప్పటినుండియు గ్రామముల ననుసరించి తిరుగుచుండెను.

ఒకనాఁడతం డాడింభకు నెత్తుకొని యొక గ్రామమునఁ జేరి యందుగల మసీదునకుం జనియెను. అందుఁ బెక్కండ్రు ఫకీరులు వసించి యుండిరి. వారి లో [illegible] ముసలి ఫకీరు [illegible] అయ్యా! [illegible] యాశ్రమము స్వీకరించియు నీ పిల్లవానిం దీసికొని వచ్చితివేల? [illegible] నీ కేమికావ

లయు ? నీ వృత్తాంత మెట్టిదని యడిగిన నతండు నిట్టూర్పు నిగుడించుచు నిట్లని
యెను. అయ్యా ! నా వృత్తాంతము కడునసహ్యమైనది. దానితో మీకేమిపని. ఈ
బాలుండడవిలో నిప్పుచుండ నొక కొండబిలములో దొరకెను వీఁడెవ్వఁడో తెలియదు.
ఎలుగుబంటి వీని మోసము చేయునేమోయని తీసికొని వచ్చితిని. దిక్కుమాలిన వీని
బాచి నెవ్వనికిఁ దయగలుగకుండెడిని. జడభరతునకు లేఁడిపిల్ల దొరికినట్లు వీఁడు
నాకు దొరకెను. ఏమి జనుసనో తెలియదు. వీని భల్లూకదత్తుఁడని పిలుచుచుంటి
నిదియే వీని వృత్తాంతమని చెప్పెను.

ఆ ముసలి ఫకీరు బాలుని చరిత్రము విని మిగుల విస్మయము నొందుచుఁ
గానిమ్ము. ఈ యర్భకుని వృత్తాంతము వింతయైనదే ! నీ చరిత్రము
వినవేడుక యగుచున్నది. నీవు ఫకీరువైకూడ హిందూమత విషయము చర్చించు
చుంటివి. భల్లూకదత్తుఁడను నామము సంస్కృత భాషలోనిది. జడభరతుని కథ
హిందూమతములోనిదే నీ వృత్తాంత మెట్టిదో వినవేడుక యగుచున్నది. నీ కాపురం
బెచ్చట ? తలిదండ్రు లెవ్వరని యడిగిన విని యతండల్లన నిట్లనియె.

నీవు మిగుల వృద్ధుండవు. నీలో నెద్దియో మహిమ యుండక పోదు.
నీతో నసత్యము లాడరాదు. వినుము. నాది కాశీపురము బ్రాహ్మణుఁడను మా తండ్రి
పేరు పండితభట్టు. మా తండ్రికి నేడ్వురు పుత్రులు పుట్టి చచ్చిరి. వారి వెనుకఁ గుల
ముద్ధరించుకొనుటకు నేనుద యించితిని. ఎవ్వరో మీవంటి ఫకీరు వచ్చి మా తల్లికి రక్ష
రేకిచ్చిన నేనుఁ జావక బ్రతికితిని. హిందూ మతవిద్య లన్నియుం జదివితిని యవన
విద్యలం దెలిసికొంటి. పాదుషాగారితోఁ గలహించి గెలుపుఁగొంటిని. ఆయన కూఁతుం
బెండ్లియాడితిని. అయింతి నా మూలమున గర్భవతియై తండ్రిచే బలాత్కారముగాఁ
జంపఁబడినది. ఆ యింతికై నేను బ్రాణములు విడువలేక ఫకీరునై తిరుగుచుంటి
నిదియే నాయకార్యమైన వృత్తాంతమని చెప్పెను. అప్పుడా వృద్ధుండు వానిం గౌఁగలించు
కొని అప్పా ! నీవా తెలిసికొంటిని. నేనే మీ తల్లికి మంత్రోపదేశముఁ జేసితిని.
అయ్యో ! తిరిగి నేనామెఁజూడలేకపోయితిని. పాపమా దంపతులు సంతతినిమిత్తమై
పెక్కుచిక్కులం బడిరి. బ్రతికినను నీవును దుఃఖ ప్రపదుండవేయైతివి కానిమ్ము. గత
మునకు వగవరాదు చక్రవర్తి గర్భవతియైన పుత్రికను జంపించినది నీవు చూచితి
వాఁ ఇతరులచే వింటివా ? నీ మొగముజూడ మంచిలక్షణములు గనంబడుచున్నవి.
నీకు శుభమయ్యెడు విచారింపకుమని యోదార్చెను.

అతని మాటలు విని పండితరాయలు వెఱఁగుపడుచు పెక్కు సలాములు
చేసి స్వామీ ! నేను మీ కాప్తుండనేకదా ! లవంగిని జంపించెనని వింటిని గాని చూడ
లేదు. బ్రతికియున్నదాయేమి ? అట్టి యదృష్టము నాకుఁ బట్టునా ! మీరెట్లు గ్రహిం
చితిరి ? ఎక్కడనున్నది. ఆ చిన్నది నా కన్నులం బడినచో బ్రహ్మానందసాగరం

బస మునుంగ కుందునా? దయతో నీ దీనుని మొర నాలించి రక్షించి [illegible] మెలంగింపు(దని యాతురముతో [illegible]డికొనియెను.

వాని పలుకులకు(చింతపడుచు నా పరాగ అయ్యో ! నేను [illegible] వార్త యెఱుంగను. నీ ముఖచిహ్నములం జూచి యత్యంత పాండురవర్ణము [illegible] గుసుమాదికములు ప్రోత్సహించినట్లప్రియన్న మనసే [illegible] చేయుచు సర్వవిద్యా పారంగతుండవు నీ వెవుండవు ! యని పలికి యంతటితో నా ప్రసంగము [illegible] చెను. పండితరాయలు ముసలి ఫకీరుతో ముచ్చటించుచు నా బాలునితో(గూడ(గొన్ని దినంబులందుండి యతని యనుమతిమసి యచ్చటనుండి బయలుదేరి యనేక దేశములు తిరుగుచు హరి ద్వారమునకు వచ్చెను. అప్పటి కాబాలుండు సంవత్సరము ప్రాయము గలవా(డయ్యెను. వానిముద్దు మాటలు నాటలు నవ్వులు వినోదములై పండితరాయ లకు(గాలక్షేపముగా నుండెను. ఒకనా(డతం డాబాలునితో నాడుకొనుచుండ(గా గుండలతిలక యచ్చటికి వచ్చి యబ్బురపాటుతో నబ్బాలుని నెత్తుకొని ముద్దాడ(దొడంగి నది. అప్పండితుం డాచిగురు(బో(డి(జూచి గుఱుతుపట్టి డగ్గుత్తికతో బో(డీ ! నన్ను గురుతుపట్టితివా ? నీ నఖురా లేమైనది ? నేనప్పుడే నీవు నెలతను నానాతిమిత్రను తిరుగుచుంటిని కా(బోలు. నీ మాటవిని వెంటనే రాకపోవుటచే సింతవచ్చినది. ఏమి చేయుదుమని కన్నీరుగార్చిన, నవ్వుముఖ(గుండలతిలక యిట్లనియె. అయ్యో ! నీవు విచా రింపకుము. మా సఖురాలు సేమముగా నున్నది. పుత్రుంగనినది. ఈ ముద్దు పట్టి మా ముద్దియ పట్టియని చెప్పిన విని కన్నులు నీటుల మతిక్రమింప నేనో [illegible] ! లవంగి సుఖముగాయున్నదా ? నిక్కమె, ఎక్కడనున్నది ? నీ విక్కడ కెట్లువచ్చితివి ? [illegible] సవిస్తరముగా(జెప్పుమని యడిగిన నయ్యువతి యిట్లని చెప్పందొ డంగినది.

కుందల తిలక కథ

నేను మీ యొద్ద సెలవు పుచ్చుకొని ఢిల్లీకి(బోయి యందు లవంగియున్న యుద్యానవనమునకుం జనితిని. లవంగియు సంగీత చంద్రికయు నాకు(గనంబడలేదు. అక్కడివారలం నడిగిన(దండ్రి లవంగి చేసిన దుర్నయము తెలిసికొని గర్భవతియని సంశయింపక చంపించెనని యొకరు నాతో రహస్యముగా(జెప్పిరి. [illegible] నేనపలుకు(దిరుగ మీ యూరు వచ్చి మిమ్ము [illegible]ంచితిని మీ జాడ [illegible] తల్లిదండ్రులు విచారించుచున్నారు. అప్పుడు [illegible] అంత మీ వృత్తాంత [illegible] తెలిసినదికాదు. [illegible]

[illegible]. కొన్ని మాసములుతిరిగినంత [illegible] గా[illegible]

[illegible]

[illegible] యచ్చటికెట్లు [illegible] చలించి [illegible]

చూచి చూచి దాని వెంటబడిపోతిని. అదియు నొక బ్రాహ్మణ గృహమున కరిగినది. ఆ వాకిట నిలువంబడి యొకరితో నీ చిన్నది యెవ్వతెయని యడిగితిని. ఆమె యొక కాటసారి కాశికిఁ బోవుచు నిన్న నీ యూరిలో బసచేసినది. ఆమెతో మరి యొక చిన్నది యున్నది వారి మగవారు ముందుపోయినారట. రెండవ చిన్నదానికి మగశిశువు గలిగి రెండు నెలల క్రిందట జారిపోయినాడట. అందులకే వారిద్దరు నా చిన్నదిసంతతము విచారించుచుండును. ఇంతకన్న నాకేమియు తెలియదని యచ్చటివారు చెప్పిరి. ఆ మాటవిని నేను నెమ్మది నెమ్మదిగా నా లోపలికిం బోయితిని. నన్నుజూచి లవంగి గోలు చేసినది. అప్పుడు నేనది లవంగి యని గురుతు పట్టితిని. వారిఁజూచి నేనును విచారించుచు నయ్యో ? మీరు వచ్చినారని వీర కితోఁ తిరుగుచుంటిని. యిచ్చటికెట్లు వచ్చితిరి. మీ వృత్తాంతమేమో చెప్పుమని యడిగిన సంగీత చంద్రిక యిట్లనియె.

సఖీ : నీ వుండగనే నిచటి సంగతులు పుట్టినవి ? మరిరెండు దిన ములకు గూఢచారులు హాసజాడ గోపలికి వచ్చి యథార్థము దెలిసికొనిరి. అందు లవంగి వీరునకు వ్రాసిన యుత్తరము వారి చేతికి చిక్కినది. దీనిచెటలోనాకు దొరికినది కాదు. అది వారలకు దొరికినది. విధిదుర్వారము దాటింప నెవ్వరితరము ? ఆ యుత్తరము చూచి యంతకుమున్న నిన్న సంగతులు నిశ్చయమని తలంచి చక్ర వర్తి మండిపడి మమ్ము నిద్రబోవుచుండఁ జంపిరమ్మని కింకరుల కాజ్ఞ యిచ్చెనంట. ఆ రహస్యము పెద్ద నిప్పి తెలిసికొని యొక బ్రాహ్మణుడు మాకా రాత్రిఁ దెలియజేసి నది. ప్రౌఢ గ్రంథిక పూర్వమే మాకా రహస్యము బ్రాహ్మణుండు చెప్పిపోయెను. మేము వినిపించి కొనినట్లుండె లవంగి పరుండెడు మంచముపై దబ్బుండున నసఁటి బొందనునిచి వస్త్రమాత్యాను లేపనాదులచే స్త్రీయాకారముగా నలంకరించి నన్నని వలువఁ గప్పి నిద్రబోవునట్లు నిలిపితిని. ఆ ప్రాంతమునందే నాయాకృతియు నొప్పు నట్లుచేసి లవంగి దూరముగా నుంచి నేను రహస్యము చూచు తలంపుతో దాపున దాగి యుంటిని.

అర్ధరాత్రసమయంబున ఖడ్గహస్తులై యుద్ధముతో రాజభటులు కొందఱువచ్చి లవంగి పరుండియుండు తల్పము సమీపించి మంచమున నున్న కృత్రిమ విగ్ర హములఁ దమయమనియులుగా దలచి ఖడ్గముల బొట్టి మోసికొనిపోయి కందకములో నూరద్రొక్కి తమలోన వారు పోయిరి. అప్పుడు నేను గుండెలు తటతటఁ గొట్టుకొనుచుండ లవంగి యిట్లుకొనియెను : మనమిం కిందుండరాదు. నిజము తెలిసినచో మాననాభియుఁ బ్రాణహాని గాఁగలదు. మందలతిలియు వచ్చినదిగాదు. రహస్యముగా నీపురి విడిచి వెళ్ళుగాఁ గాశీపురి వెడలి నీ మనోహరుం గలసికొనుటయే యుచితమనిచెప్పి మేము బయలుదేరి యెవ్వరికిం దెలియకుండ నరుగుచు యీ కాశీపురమునకు వచ్చితిమి. ఆపవలయిం దెట్టి

నాయొద్దని [illegible] గలుగుచుండగా ! అడవినుండి బయలుదేరి తోడువచ్చెడు
నప్పుడింతి యాం [illegible] గర్భిణితోఁ జీకటిలో నా చేయిపట్టుకొని వడి
వడి నడువఁదొడంగినది. కాలునొవ్వ [illegible] చూడము. తెల్లవాఱువఱకొక పల్లెం
జేరితిమి. [illegible] చిన్నదానికి నడువలేక చతికిలం
బడినది అప్పుడు [illegible] ద్రవ్యము తీసికొనిపోయితిమిఁ
కావున దాని భోజన [illegible] భోజనము పెట్టి యా యాసము
వారి సాయంకాలమునకుఁ [illegible] ఆ చిన్నది యా దినమునఁ
గదలలేక పోయినది

మఱునాఁ డుదయకాలమున నెట్టకే బయనము సాగించితిమి. అది గామత
లాగున నడువఁదొడగినది. చెట్టునీడలఁ గూర్చుండి యెట్టకేలకు నా నిర్బంధమునఁ
గదలుచు గ్రమ్మఱ నవ్వలి చెట్టునీడ నిలిచి నదీ! యీ రీతి నెంతదూరము నడువ
వలయును. అయ్యో! కాశీపుర మెంతదూరమున్నది? మును వేగముగా జేరితిమే
యని పలుకఁగా నేను శంకించుచు దాపునానే యున్నది. రేపు చేరుదుము. అడుగు
వేయుము కూర్చుండిన నడవిలోఁ బ్రొద్దుగుంకును. వెనుకనుండి యెవ్వరేని వత్తు
రేమో యని పెక్కు తెఱంగుల బ్రతిమాలఁగాఁ గదలి నాలుగడుగులు నడచి యిక
నన్నుఁ జంపినను నడువఁజాలను. నేఁడు బయనము రేపుపోవుదము. మృగములు
తినుఁగాక కదలలేనని యాడిగిలం బడినది. అప్పటి నా శ్రమ యేమిచెప్పుదును. రెండు
మూఁ డామడలు మాత్రము దుఃఖముగా నడిచినది. పిమ్మట దివసమున కొక క్రోశ
మైనను నడువలేక పోయినది. ఇంత యెక్కువైన యాసపాధనములా త్రోవం బోవ
నేరవు పెక్కులేల? అనుమానముతోఁ బదియామడ పోయితిమి. గర్భ మెదగిన
కొలది నడువలేకపోయినది. ఒక్కొక్కచోటఁ బదేసి దినములు వసించితిమి. ఆ
గమనశ్రమకన్న మరణమే శ్రేయమని తోఁచినది. ఒకనాఁ డొక యగ్రహారముఁ
జేరితిమి లవంగికి నెలలు నిండినవి. కావున నైనసరుగ బయనము చాలించి
యందొక యుత్తమ బ్రాహ్మణుని యాదినయముతో "అయ్యా! మేము బ్రాహ్మ
ణులము. మా మగనారు కాశీలో నున్నారు. ఈ చిన్నది నాకుఁ దోఁబుట్టువు. మగని
యొద్దనుండి దీసికొని పోవుచున్నాను ఇప్పుడు ప్రసవ సమయమైనది. మీ యింటఁ
బురుడు పోసికొనవలెను, మీ రేమియు సహాయము చేయనక్కరలేదు. బసమాత్ర
మియ్యవలయునని ప్రార్థించిన నమ్మించిన యా విప్రుండు మమ్ముఁ దన యింటికి
దీసికొనిపోయి యాదరించెను. మఱి నాలుగుదినములకే లవంగి ప్రసవమై మంచి
ముహూర్తమునఁ బుత్త్రుని గనినది. ఆ బాలుడు బాలసూర్యుండువోలె పుట్టి
నప్పుడే సూతికాగృహము బ్రకాశింపఁజేసెను. నేనును సంతోషముతోఁ బురుడు
పోసితిని. సుఖముగాఁ బది దినములు గడిపితిమి. రెండు నెలలుమాత్రము సుఖముగా
నుంటిమి. అప్పటి విప్రులు మా వారలు మమ్ముఁ జాల గౌరవముగా జూచు

చుండిరి. లవంగి తన మనోహరునకుఁ గుమారుని జూపు సోత్సుకముతో వెండియుఁ బయనము సాగించి వేగముగాఁ గాశికిఁ బోవలయునని చెప్పినదికాని నడుచునప్పుడు నాకుఁ బ్రాణము పైఁకి వచ్చునని యెంచి మఱి రెండు మాసములు జరుగువఱకుఁ బయనము సాగనిచ్చితినికాను. ప్రతి దినము వేఁగుచుంత నెన్ని దినములు గడుపుదును! మఱియొకనాఁ డా బ్రాహ్మణులచే ననిపించుకొని శిశువు నొకభుజముపై నిడుకొని లవంగిని రెండవచేతితోఁ బట్టుకొని యొక నిశావసానమున నా యగ్రహారము విడిచి నడువఁ దొడంగితిని. అదేఁటి మాటయన్నేనిం జెప్పినది కాని నడుచునప్పుడు మునుపటికంటె నాలస్యము చేయఁ దొడంగినది. ఆ దారినడవులేగాని గ్రామములేవియుఁ దఱచు గనంబడవు.

అట్లు నాలుగు దినములు నడిచితిమి. నాకు నూఱుగఱములు దూరములో నుండినది. పిల్లవాని నెత్తుకొని నేను ముందు నడుచుచుండ నొకనాఁడు మధ్యాహ్నమున నాకొక భల్లూకమెదురై గొబ్బురిలుచు నాపైఁ బడవచ్చినది. అప్పుడు జడియుచు నేను వెఱ్ఱికేకలువైచి యేమియుం దోఁపక యా ముద్దుపట్టిని జాటున నేలపైబెట్టి నేనొక మూలకు బోయితిని. అప్పుడా యెలుఁగుబంటి యా చంటిపిల్లవాని కడకు పోయి యెత్తుకొని నన్ను వెక్కిరించుచు నా ప్రక్కనున్న యరణ్యములోనికి పోయినది. అప్పుడు నేను వట్టిచేతులతో నిలిచి గోలున నేడ్చుచు నిలువంబడితిని. ఇంతలో లవంగివచ్చి నన్నుఁ గలసికొని జరిగినకథ విని పెద్దయెలుంగున నయ్యరణ్యము ప్రతిధ్వని యిచ్చునట్లేడువఁ దొడంగినది నేను నెద్దతర నోదార్చితిని. అబ్బా! నాఁటిసంగతిఁ దలచుకొనిన నిప్పుడుగూడ గుండెలు కొట్టుకొనుచున్నయవి చూడుము! లవంగి యేడ్చినధ్వని యిప్పటికి నా యడవిలో జెట్లవెంబడి బయలువెడలుచుండును. భల్లూకము నన్ను జంపినను జంపుగాక నా ముద్దుబాలుని దానిపాలు సేసి యూరకొనఁజాలను. నేనుగూడ నయ్యడవిలోనికి పోయెదనని లవంగి సాహసము చేయుచుండ బలాత్కారముగాఁ బట్టుకొని విరక్తి మాటలం జెప్పుచు నెట్టకే మఱలించి నడిపించుచు నాఁటిరేయి కొకపల్లెఁ జేరితిమి. అందు రెండు దినములుండి వెండియు బయలుదేఱి కొన్నిదినముల కీయూరు చేరితిమి. ఇందీ లవంగికి దేహములో నామయము జేసినది. అందులకై యిందు వసియించియుంటిమి. ఇప్పుడు కొంచెము నెమ్మదిగా నున్నది. ఇదియే మా వృత్తాంతము కుండలతిలకా! నీవేమేమి చేసితివి? ఎచ్చటెచ్చటఁ గ్రుమ్మరితివి? వీరందేమనియెదు? మా కథ యాయనకుం దెలిసినదా? ఇప్పుడు కాశీపురిలోనే యున్నవాఁడా యని యడిగిన నా వృత్తాంతమంతయుం జెప్పితిని. మీ జాడ తెలియక చింతించితిరి.

మేమందఱముఁ గలసి యందు మఱి నాలుగు దినములు వసించి మీ మాటలే చెప్పుకొనఁ దొడంగితిమి. మీరు తనకై యడలుచుందురని లవంగి మిక్కిలి చింతించుచున్నది. అచ్చట బయలుదేఱి మేము మీ జాడఁ జూచికొనుచుఁ బెక్కు

గ్రామములు తిరిగితిమి. ఒక యూరిలో మసీదులోనున్న ఫకీరు త్రికాల వృత్తాంత ములును ప్రశ్నలడిగిన జెప్పునని యా గ్రామస్థులు చెప్పఁగా నేను పోయి యా మహాత్ము నాశ్రయించి మిమ్ముగురించి యెందున్నారని యడిగితిని. ఆ వృద్ధు నన్ను జూచి నీ వడిగిన కార్యమునకు ముఖ్యురాలవు నీవా? నీ కన్న ముఖ్యులుండిరా ? యని యడిగిన నున్నారని చెప్పితిని. అట్టివారి యనుగవలయునని చెప్పఁగా లవంగి నతని యొద్దకుఁ దీసికొనిపోతిని. ఆ చిన్నదానిం జూచి యా సన్యాసి యీ కాంత యిట్లు చింతించుచున్న దేమిటికని ప్రస్తావముగా నడిగెను. కాశీపురి కరుగుచుండ దారిఁలో బ్రసవమగుటయు బుత్రునెత్తుకొని యడవిలో నడచుచుండగా నెలుఁగుబంటి యా శిశువు నెత్తుకొని పోవుటయు లోనగు వృత్తాంత మంతయుం జెప్పి యప్పాపని నిమిత్తము విచారించుచుండెనని చెప్పితిని. అప్పుడతండు విస్మయముతో జూచుచు నేమేమీ! ఆ బాలుండు మీ బాలుండా ! విచారింపనక్కరలేదు. ఒక పుణ్యాత్ముం డా బాలుని రక్షించినాఁడు. మొన్ననే యాతం డిచ్చటినుండి యెచ్చటికో పోయెను. ఆ భల్లూకము బారితప్పించి యా బాలునిఁ గైకొని పెంచుచుఁ బుత్రునికన్న నెక్కుడు ప్రేమతో జూచుచున్నాఁడు. మీరు విచారింప నవసరములేదు. నాతో నతం డీ కథఁ జెప్పెను. అతండు బాటసారిగావచ్చి కొన్ని దినము లిందుండెనని చెప్పెను.

ఆ మాటవిని లవంగి యుప్పొంగుచు స్వామీ ! యా పుణ్యాత్ముండెవ్వండు? ఎందుఁ బోయెను ? వాని పేరేమి ? చెప్పుమని యడిగిన నతం డిట్లనియె.

బోఁటీ! యా పురుషుండు బ్రాహ్మణుఁడు అతని నివాసము కాశీపురము. గొప్ప విద్వాంసుఁడు, సామాన్యుఁడుకాడు కాని దైవయోగమున నన్యకులకాంతం బత్నిగాఁ జేసికొనియెనఁట. దానివారలు తెలిసికొని గర్భవతియని సంకోచింపక చంపిరఁట. ఆ మాటవిని విరక్తుండై ఫకీరులలోఁగలసి తిరుగుచున్నవాఁడు. అతని పెరద మీకేల ? మీ బాలుని రక్షించెను అతండు తఱచుగాఁ దీర్థములకరుగుచుండును కావున వెదకి పట్టుకొనుఁడు. మీ కోమును జూడగల్గునని యా కథ యంతయుం జెప్పెను. ఆ మాటలువిని మే మొండొరుల మొగములు చూచుకొనుచు సంతోష పారా వారావీచికలం దేలియాడుచు మా రహస్య మాయనకుం జెప్పక కర్తవ్యాంశములు మేము మువ్వురము విచారించుకొంటిమి. పిమ్మట నేనాయనతో స్వామీ ! నేనుపోయి వెదకి యా బ్రాహ్మణునిం గలిసికొని యా బాలునిం దీసికొనివచ్చెద నంతదనుక వీరిద్దఱు మీ యొద్దనుందురు పరోపకారపారీణుల కెల్లవారును బంధువులేకదా. విశేషించి దిక్కుమాలినవారియం దెక్కుడు కనికరముఁ జూపుదురు. మీ రింకను కృపారసంబు వీరిపై ప్రసరింపజేయుచుండిన శుభములు చేకూరక మానవు సత్వరముగాఁ బోయి వత్తునని యా యవనఋషిని స్తోత్రములు చేయుచు నతం డొడంబడిన పిమ్మట నేను బయలుదేరి యనేక తీర్థంబులు తిరిగితిని. పెక్కుశైలములం జనితిని. బహుపట్ట

ణంబులు పరికించితిని. ఏమి చెప్పను నెచ్చటను మీ దర్శనమైనదికాదు. ఈ హరి ద్వారమునకు రెండుసారులు వచ్చితిని.

కేదార మాఱుసారులు పోయితిని. సన్యాసులను ఫకీరులను బైరాగులను వేనవేలను బరీక్షించితిని. ఎప్పటి కే కార్యము సఫలము కావలయునో యప్పుడుకాక యెన్ని ప్రయత్నములు చేసినను లాభములేదు. కొందరు ఫకీరులవలన మీ జాడలు తెలిసికొని యిక్కడికి వచ్చితిని. దైవానుగ్రహముచే నిందు మిమ్ముఁ బొడగంటి. ఈ బాలుండు నీ పుత్రుండు. ముసలి ఫకీరుచే నంతయుం దెలిసికొంటిని. మీకు శుభో దర్కము సూచనలయగుచున్నది. వేగమువచ్చి లవంగిని జూడుడు. మీ విరహమున నా తరుణీ రత్నమునకుఁ గలుగు పరితాపమింతింతయని చెప్ప నా తరముకాదు. ఇంక ముందరి కార్యమునకు దేవరయే ప్రమాణ మని యూరకొనినది.

ఆ మాటలువిని పండితరాయ లమృతప్రవాహంబున మునింగిన యట్లొకింత తడవు మాటాడనేరక హర్షపులకితగాత్రుండై సంతోష గద్గదస్వరముతో కుండల తిలకా! ఇట్టి సంతోషవార్త చెప్పిన నీకిచ్చుటకు నా యొద్ద నేమియునులేదు. జీవిత కాలమువఱకుఁ గృతజ్ఞుడనై యుండుటయే దీనికిఁ బ్రతిఫలము. మా నిమిత్తము మీ యిరువురు మొదటినుండియుఁ గష్టములఁ బడుచున్నవారు. దైవమును మీఱినవాఁ డెవ్వడునులేడు. ఆహా! విధి విచిత్రసంఘటనలఁ గావించుచుండును గదా! అయ్యారే! మనుష్యమాంసఖాదియైన భల్లూకము బాలునెత్తుకొనిపోయి తనపిల్లవలెఁ బెంచుట యెన్నడైన వింటిమా! కంటిమా! నేనాగుహకే పోవలయునా! ఓహో! భగవంతుని యద్భుత ప్రభావ మెవ్వఁడు దెలిసికొనఁగలడు! అని పెక్కుగతుల విస్మయముఁ జెందుచు లవంగిం జూచు నుత్సాహము డెందమ్మున ముమ్మరముగుచుండ నతం దప్పుడే పయనంబై యా బాలునెత్తుకొని కుండల తిలకవెంట నడుచుచుండఁ గతిపయ ప్రయాణంబుల ఫకీరులున్న గ్రామము జేరెను.

కుండలతిలక పండితరాయలను బుత్రికలతోఁగూడ నొకచోట గూర్చుండఁ బెట్టి లవంగిని బరిహాస మాడదలంచి ముందుగా మసీదునకుఁబోయి చూచినదికాని యందెవ్వరును గనంబడలేదు. ఇంతలో నెవ్వఁడో యొకం డచ్చటికివచ్చినంజూచి వానితో అయ్యా! ఇందొక ముసలిఫకీరును నాయనతో నిద్దరుముద్దియలు నుండవల యును. వారెందుబోయిరో యెఱుంగుదురా యని యడిగిన నతఁడెఱుంగుదును. నీ వెవ్వతెవు? లవంగి సఖురాలవా యేమి? అని యడిగిన వెఱగుపడుచు నాపడుచు నోహో! ఈతండు లవంగిపేరు చెప్పుచున్నాఁడే? గుట్టుబయలయ్యెనాయేమి? రాజ భటులు తెలిసికొని యా పొన్న కొమ్మం బరిమార్పలేదుగద. అయ్యో! ఏమని చెప్పు మను. ఏమిముప్పుమూసినదో యని యాలోచించుచుండ వెండియు నతం డిట్లనియె.

నీవు సంశయింపనక్కరలేదు. నీవృత్తాంత మంతయుఁ దెలిసినది. అవ్విప్ర కుమారుండు సమాచారముతో నీకు గనంబడియెనా? ఇచ్చటికిఁ దీసికొనివచ్చితివా? నేనా

[illegible] మౌత్తమ నన్నుం దుంచినాఁడు మీకు శుభము గలుగఁగలదు. [illegible] అప్పుడప్పుడఁతి అయ్యో! నీమాట యేల [illegible] ఆ బ్రాహ్మణ కుమారుఁడు కుమారు నెత్తుకొని [illegible] ఆయనతో నా వృత్తాంతము చెప్పవచ్చును. [illegible] సంతసించుచు నాపురుషుఁ డప్పుడే యక్కడికి పోయి పండిత [illegible] యనుతో సలాముచేయుచు మసీదునకుఁ దీసికొనిపోయి కుశల [illegible] తరువాత నల్లన నిట్లనియె.

ముసలి ఫకీరు కథ

అయ్యా! యీచిన్నది యిద్దఱిముద్దుగుమ్మలను మాసుపుగారి యొద్ద [illegible] యురగిసవెనుక మాసుపుగారు లవంగి యాకార విద్యాది విశేషములు దెలిసి కొని [illegible] నొకనాఁ డాయింతిం జూచి సాధ్వీమణీ! నీవు మిగుల గౌరవ కుటుంబములో జనించినట్లు కనఁబడుచుంటివి. పురుషసహాయములేక యిట్లొక్క వెంబడి సంచరించుచుంటివేల? నీవృత్తాంత మేదియో గోప్యముచేసితివి. నాచేతనైనంత యుపకారము గావింతును. నిక్కముఁ జెప్పుమని పలుమాఱు గ్రుచ్చి గ్రుచ్చి యడిగిరి. ఆయన మహానుభావుండని యెఱింగి లవంగియుఁ దనవృత్తాంత మంతయు నొకనాఁ డాయనకు జెప్పి స్వామీ! నేను శాస్త్రదూష్యమైనపని యేమియుం జేయలేదు. మా తండ్రికి [illegible] నాపైఁ గోపమువచ్చి యట్లుకావించెను. దైవోపహతకురాల నే నేమిచేయుదునని యేడువఁ దొడంగినది.

ఆమాటలువిని యతి [illegible] మాసుపుగారు [illegible] నీవు [illegible] నీకష్టము [illegible] నీమనోహరుఁడు నాకత్యంతాప్తుండు అతం డీభూలోకమేగాక మూఁడు లోకములు నేల సమర్థుడు, నీవని యెఱుంగనుకాని [illegible] నేనువానివలన వింటి నీవలన లేశము దోషములేదు. చక్రవర్తి తెలియక యట్లు నియమించెను. నీమగండు నీవు మృతినొందితివని విరక్తినొందెనుగాని నిన్నుఁ గలిసికొనిన పాదుషాను సంగరంబున నోడించి ఢిల్లీరాజ్యముఁ గైకొనఁగా : అయినను సాహసమునఁ గార్యము సాధింతును. నేనువచ్చువఱకు నీవిందుండుము. మాశిష్యులే నిన్ను రక్షించుచుందురని యెన్నియో చెప్పి యాయన నన్నుఁ దనవెంటఁ దీసికొని ఢిల్లీకిఁ బోయెను. ఆరాజధానిలో మేము మసీదులో బసచేసి పాదుషాగారి వృత్తాంతము మంచుఁగల ఫకీరుల నడిగితిమి. వారిట్లనిరి "ఇప్పుడు పాదుషా చక్రవర్తి దుఃఖ [illegible] మునిఁగియున్నాఁడు. ఎవ్వరికిని దర్శన మిచ్చుటలేదు. [illegible] తిన్నఁగా మంత్రుఁడు రాజ్యము ప్రధానుడే చేయుచున్నాడు [illegible] వ్వరికిం జెప్పుడు. ముందుఁ గొంతుఁనిం జంపించి పశ్చాత్తాపతప్తుడై యట్లు [illegible] యుక్త పతీతిగలదు. అదిరహస్య ప్రసక్తి కావున వెల్లడింపరాదు.

చక్రవర్తికి సంతోషముఁ గలుగఁజేసిన ఫకీరునకు మిక్కిలి గౌరవము జరుగునని యాతఁడు వజీరుచెప్పియున్నాఁడు. అది యెవ్వరితరము కాకున్నది. అతనికూఁతుం బ్రతికించిన జరుగునట్టి పని సిదియే కోటలోనివృత్తాంతమని చెప్పిరి. ఆమాటవిని మాగురువుగారు మిగుల సంతసించుచు సమ్ముఁబునాఁడు నాఁతోఁగూడ ఢిల్లీలోనికి జనుదెంచి రాజదర్శనముఁగావించెను. మమ్ముఁజూచి చక్రవర్తి సలాము మూత్రముచేసెను. అప్పుడు మాగురువు గారొక్కింత తడవూరకొని రాజా! నీవు దైవాంశసంభూతుండవయ్యు నన్యాయ కార్యములఁ జేయఁబూనినచో దుఃఖముల పాలుగాక మానుదురా? ఇఁక నీవు విచారింప నవసరములేదు. నీశోక ముడిగించుటకే నేనువచ్చితిని. నీ హృద్గత మెద్దియో చెప్పుము. నన్నే చెప్పుమంటివేనిఁ జెప్పఁగలను. చెప్పుటయేకాక నీకు సంతోషము గలుగఁజేయఁ గలనని పలికిన విని యతండు వెఱఁగుపడుచు మాదిక్కు మొగంబై స్వామీ! మీరు మహాత్ములుగదా! అది మీరే యెఱింగింపుఁడని పలికెను.

అప్పుడు మాగురువుగారు రాజా నీవు నిరపరాధినియైన కూతుంజంపించితి నని విచారించుచుంటివి. ఆమాట సత్యము. ఆ సతీమణియందించుకయు నపరాధము లేదు. సర్వోత్తముండైన పురుషుని బతిగా వరించినది. కాని స్వైరిణీవృత్తిఁ నాచరించ లేదు. కానిమ్ము ఆచిన్నది ధర్మాభిరక్షితయై బ్రతికియేయున్నది. నీవు విచారింపకుము. సెలవిచ్చితి వేనిఁ దీసికొనిరాగలనని పలికిన నతండు లేచి యతని పాదంబులఁబడి మహాత్మా! రక్షింపుము. రక్షింపుము. నీవు భగవంతుఁడవు. నాపుత్రికం దయ చేయుము. క్రుద్ధుండనై ప్రాణమువంటి పుత్రికం జంపించితి నత్రికూరుండఁ బాపాత్ముండనని యనేక ప్రకారముల వేడుకొనియెను. అప్పుడు మాగురువుగారు లవంగిం దీసికొని వచ్చుటకు నేనలతో నన్నుఁ బంపిరి. నేనువచ్చియా వృత్తాంత మంతయుం జెప్పి వారి సంచలం జెక్కించి దీసికొని పోయి కోటలో నప్పగించితిని. మఱల నన్ను మీరిచ్చటికి వచ్చినఁ దీసికొని రమ్మనియు నంతదనుక నిందువేచియుండమనియు నియమించిరి. దానంజేసి మీ రాక వేచియుంటి. మిమ్ముఁజూడఁగంటి. నిఁక మనము ఢిల్లీకిఁ బోవలసినదని పలికెను. ఆ కథ విని పండితరాయలు 'అయ్యా! లవంగి సుఖియైనందులకు నే నెంతయు సంతసించితిని. నేను మాత్ర మచ్చటికి రాను. చూడ వలయునని యున్న లవంగి నెప్పటికైనం జూచెదను. పాదుషా చక్రవర్తికి వెఱచి నేనిట్టి వేషము వైచికొనలేదు. లవంగి న [illegible] మిత్తము బరిమార్పఁబడినదని విరాగినైతి. నిఁక మా యొక్క సామర్థ్యమును జూతువుగాక యని యత్యాగ్రహముతోఁ బలుకు చున్న యతని యాకారము జూచి యాపురుషుండును గంధల తిలకయు భయపడుచు నేమియుం బలుకలేక పోయిరి. మఱి కొంతసేపటికి నలుకయుడిగి యప్పురుషుండు గంధలతిలకతోఁ బోటీ! నీవిక నేమిటికి నాతోఁ దిరిగెదవు. నీ [illegible] వాలం గలదు. సుఖంపుము మా దారి మాదని పలికిన నక్కలికి యుల్లసిల్లెను.

పండితరాయలకథ

ఆహా ! నేను మీ పాద సేవకురాలనై మీతోఁ [illegible]. మీ సన్నిధిని [illegible] తప్పు మన్నింపవేఁడుచున్న దానను అర్కాలికి పిలిచినంతనే యాత్మా పరాధమును తండ్రి యింటి కరిగినదని మీకుఁ గోపము వచ్చినది. ఎటులయినను స్త్రీ చాపల్యము పోవదుగదా ! నేను పోయి తీసికొని వచ్చిన [illegible] [illegible] [illegible] ప్రస్తావము [illegible]. అట్టి కాలము రాఁగలదు. [illegible] [illegible]. ఆ మాటలన్నియు నొక యుత్తరము వ్రాసి యా పుస్తకము [illegible] [illegible]. ఆ పత్రికా సందేశము తెలిసికొని లవంగి [illegible] పోయి "తల్లీ ! నీ [illegible] మనసుపైఁ గోపము వచ్చినదఁట. నీవు పుట్టింటికి వచ్చితివని [illegible] చక్రవర్తిపై గత్తిగట్ట సిద్ధపడుచున్న వాఁడని [illegible] వచ్చినది. అతం [illegible] నెంత పనియైనం జేయఁగలడు. అతని కోపమెట్లు శాంతించునో యెట్లు చేయవలయును. చక్రవర్తి యతని యొద్దకు పోయి యపరాధము చేసితిని. రక్షింపుమని ప్రార్థించినఁ గార్యము సమకూరును లేనిచోఁ దగనిచిక్కులు పడవలసి వచ్చును. అతని చక్కని మంత్రము [illegible] యుంటిని కావున నింత చెప్పుచున్నాఁడ. దరువాత నీవే యాలోచించు కొనుమని" చెప్పెను. పత్రికపైఁ జక్రవర్తి మునుపటికంటె నెక్కుడు ప్రేమ గలిగి యున్నవాఁడు కావున లవంగి తండ్రి యొద్ద కరిగి నాయనా ! నీ యల్లుడు [illegible] పూజ్యుఁడు పరాక్రమమున నింద్రునికన్న నెక్కువవాఁడు రూపమున మన్మథుని [illegible] స్కరించును. బుద్ధిని బృహస్పతి యనియే చెప్పఁదగిన సౌభాగ్యవంతుఁడు సత్యసంధుం డు [illegible] వంశసంజాతుండు అట్టివాఁడు నీ కల్లుఁ డగుటయే చాలును. [illegible] కలిగినది. నీవు ద్రోహము చేసినను బ్రతికను గనుక [illegible] [illegible] [illegible] వచ్చితినిగాని యాయన యంత మాత్రమున సంతసించునా ! సన్మానించుట [illegible] నీపైఁ గత్తిగట్టుటకు సిద్ధముగ నున్నారట. ఎటు ప్రమాదము వచ్చినను నాకే గదా [illegible] [illegible] పదినెలలు చాలవా? నీ వాయన యున్నచోటికిఁ బోయి [illegible] [illegible] తీసికొని రావలయు. ఇప్పు డిదియే కర్జము. అల్లుఁడలుగుటయు మామతీర్చుటయు లోకాచారమై యున్నదని యుక్తియుక్తముగాఁ జెప్పి యతని నొప్పించినది.

పిమ్మట పాదుషా చక్రవర్తి చతురంగ బలపరివృతుండై మంత్రి [illegible] [illegible] పరిజనము సేవింప ముసలి ఫకీరుతోడ రాఁ బండితరాయలున్న [illegible] [illegible] సంచలము దిగి పాదచారియై యతని [illegible] [illegible] మహాత్మా ! నేను మీ సామర్థ్యము తెలియక [illegible] [illegible] [illegible]. [illegible] నాకు [illegible] [illegible]. నా యింటికి విచ్చేయుము. [illegible]

అని యనేక ప్రకారములం బ్రార్థించిన మృదుహృదయుండగు పండితరాయ లేమియుం బలుక లేక యూరకొనియెను.

అప్పుడే చక్రవర్తి దౌహిత్రు నెత్తుకొని ముద్దాడుచు నందలముల నందల మెక్కించి యధికవైభవముతో ఢిల్లీ పురమునకుం దీసికొని యపూర్వ సత్కారములం గావించెను. పండితరాయలు లవంగిం గలసికొని పుత్రుసందిచ్చి యధికసంతోషముతో జరిగిన వృత్తాంత మంతయు జెప్పుచుం బదినయినములు నుదువుచు నాపెచేసిన పనుల నభినుతించుచుం గళంకలతిలకయు సంగీత చంద్రికయు జేసిన సహాయములం బొగడుచుం బదిదినము లొక్క గడియగాగున వెళ్ళించెను.

అప్పుడు కాశీపురవాస్తవ్యుండైన పండిత భట్టుగారి కుమారుడు పండిత రాయలు హేమవతీగారి కూతురు లవంగిం బెండ్లియాడి యామె వలన సంతానము నుగని కులము చెడఁగొట్టుకొనియెను. అను వార్త దేశమంతయు వ్యాపించినది. ముఖాముఖిగా నా సంగతిం గాశిలోనున్న పండితభట్టు విని భార్యతో గూడ మిక్కిలి పరితపించుచు నతనిం జూడ ఢిల్లీ రాజధానికి బయలుదేరివచ్చెను. అప్పుడందుగల పండితు లతని నాక్షేపించుచు నీ కొడుకు నీకెక్కడి కొమరుండు. మంచి పండితుం డనుకొని కొనియాడుచుంటిమి తురక పడంతుని బెండ్లియాడెను. అట్టివాని నీ వెట్లు చూడఁగోరె దవు నీయన్న భ్రాంతిం గొంటివి కాదా! వాడు నీ పుట్టి నవ్వుగాని వచ్చినది. ఆ యుద్ధములో నతండు జక్రవర్తి తోడను మాటాడినను. [illegible] బడి పోయెను. చదివిన చదువంతయు నీటిపాలు చేసెను. వీని నాశ్రయించి యిటతో నన్ను కొనుమని యెన్నియో నీతులు చెప్పి బోధించిరి. పండిత భట్టు [illegible] ద్రిప్ప కొనియెను. వాని యనుని భార్య మాత్రము గుండము స్నానము [illegible] వలయునని యతనికి నుత్తరము వ్రాసి పంపినది. ఆ యుత్తరము చదివికొని పండిత రాయలు మిక్కిలి పరితపించుచు నప్పుడే కాశీపురికిం బయలుదేరెను. అత నితో లవంగియు బయలు వెడలినది. పుత్రుని మాత్రము చక్రవర్తి యుంచుకొనిరి.

పండితరాయలు సకల పరివారములతోఁ జతురంగబలముతో నేగింపఁ గాశీ పురంబునకు నరిగి యచట నాడు కోటలో బసచేసి యాపీఠంబుగల మేటి పండితులకెల్ల నాహ్వాన పత్రికలు పంపెను. ఆ పత్రికలం జూచుకొని పండితులు పరిహసించుచు నీవు విద్యాంసుండవయ్యు నిట్టి భ్రష్టుండవైతివి. ఇట్టి నిన్నుం జూచుటకు మేము రాము. నీ దర్శనము నిషిద్ధము. నీవు సంభాషణార్హుండవు కాదని ప్రత్యుత్తరము వ్రాసిరి. పండితభట్టు భార్య పుత్రునిరాక విని నుగనికిం జెప్పకుండ నతని యొద్దకుఁ బోయినది. అతఁడు తల్లి యడుగులకు భార్యతో గూడ గొంతవూరము పరుగున వచ్చి పాదంబులకుఁ బొ నమస్కరించెను. ఆమె నిన్నుం గౌగలించి ముద్దిడి దీవించి కోడలిని మన్నించి నాయనా! నిన్నుం గన్నందులకు నాకు మరియొకటి మనోవ్యధయును లేదు. నీవు విద్యాగుణ సంపన్నుం డవై కులమునకు భ్రాంతి చెడునట్లుగా నీ యవ్వారము నాకుం గలయెతుకొన వీలు

లేకున్నది. నీవీ తురకపదవి నేమిటికిఁ? మొదట బెండ్లి యాడితివి. బ్రాహ్మణులలోఁ
గన్యలులేకపోయిరా ? అయ్యో ! యువతి దేవాలయములోఁ బ్రవేశింపరాని యెంత
సన్నాహముఁ గావించితివి. ఆ నియమ మంతయు నేమయ్యెను. అన్నన్నా ! మీ
తండ్రి కేమిగతిఁ జూపితివని యనేక ప్రకారములఁ బలవరించుచున్న తల్లిని పిల్లఁగ
సంతసపురమునఁ గనికొనిపోయి గద్దియం గూర్చుండబెట్టి యోదార్చుచు నిట్లనియె.

అమ్మా ! ఈ సంసార మతిగహనమైనది. జంతువు కర్మసూత్రమునఁ
గట్టుబడినవాఁడై, బెంబడిని పోవుచుండును. జనుండు స్వతంత్రుఁడు కాఁడు అని
శాస్త్రములు ఘోషించుచున్నవి గదా ! ఈ రమణి బ్రాహ్మణయువతి కాని యవనాని
కాదు. భారతాంతరమున నట్టి ప్రతీతిఁ బొందినది. అమెయందుగల నన్నతదుష్కృత
తపోబలపు మనసే ప్రధానము నా మనస్సునకు రాసి నిశ్చయించుకొన్నది. వినుము.

శ్లో॥ తదయం కరోతు మయమేధ శతాన్యమితాని విప్రహననాన్యథవా॥
పరమార్థవిన్న సుకృతైరపి దుష్కృతైరపి లిప్యతే స్తమిత కర్తృతయా॥

పరమార్థమును దెలిసినవాఁ డశ్వమేధము లనేకములు చేయుఁ గాక యనేక
విప్రహత్యలు చేయుఁగాక ఆ పుణ్యము నీ పాపమును గూడ నంటదు కర్తృత్వ మత
నికి లేకపోవుటయే దీనికి హేతువు. తల్లీ ! విచారింపకువే. ఇందు గురించి
మీరు చింతింపవలసిన పని లేదని పలుకు చుండఁగనే యచ్చోటికిఁ బండితభట్టు
వచ్చెను.

తండ్రిని జూచి కుమారుండు భార్యతో లేచి యతనికిసాష్టాంగ నమస్కార
ములుగావించి యుచితాసనాసీనుంగావించి యేమియుం బలుకక మౌనముగాఁ గూర్చుం
డెను. అప్పుడు తండ్రి వాని వైభవమంతయుం జూచి తలపంకించుచు నిట్లనియె "వత్సా!
నీవనార్యుండవై సంపదల గాసించి యుభయలోకములకుం జెడితివి నీకతంబున మేమునుం
జెడితిమి. నీ విద్యాలాభ మీరీతిం బరిణమించినది కదా యిప్పుడు కాశీ పండితులు
నీతో మాటాడినంతనే నాకు వెలియవేదుమని చెప్పిరి. కన్న కడుపు కావున నూరకొన
లేక రహస్యముగాఁ జూడవచ్చితిని. మా కిట్టి గతిఁ గల్పన చేసితివి నుంచి చ్చితుండ
వౌదు" వని కన్నీరుఁ గార్చుచున్న తండ్రి కతండు తన రీతి సమాధానముఁ జెప్పి
వెండియు నిట్లనియె. తండ్రీ ! వెఱ్ఱు లేమిటికి. దేశ ప్రాంతకాలంబున పీయూరి
పండితులనెల్ల మణికర్ణి కాఘట్టంబునకు రప్పింపుము నే నచ్చటికి వచ్చి నే నప
విత్రుండనో పవిత్రుండనో గంగా మహాదేవిని సాక్షిగాఁ గోరికొనియెదను. అపి
నన్నపవిత్రుంగా జెప్పెనేని మీరనిన ప్రాయశ్చిత్తమునకు బాధ్యుండను. అప నీదిరీ
దర్శనమని బలికిన సంతసించుచుఁ బండితభట్టు భార్యతోఁ గూడ నింటికిఁ బోయి మఱునాడు
నాటిలో నున్న పండితులకెల్ల నా తెఱంగెఱింగించి యచ్చోటికిఁ దోడ్కొని వచ్చెను.
అందఱితోఁ బండితరాయలు లవంగితోఁ గూడఁ జుట్టును నిలిచియుండఁ సేవకులు
సేవింప విశ్వేశ్వరుం దర్శనము చేసికొని యమ్మహోత్సవ మనేక ప్రకారములు గావిం

చుచు గంగాతీరమున మణికర్ణికాఘట్టమునకుం జని గంగకభిముఖముగా నిలువంబడి యంజలిపట్టి, కన్నులరమూసి యమ్మహాదేవి నిట్లు ధ్యానించెను.

శ్లో॥ సమృద్ధ సౌభాగ్యం సకలవసుధాయాః కిమపిత
న్మహైశ్వర్యంలీలా జనిత జగతః ఖండపరశోః
శ్రుతీనాం సర్వస్వం సుకృత మథమూర్తం సుమనసాం
సుధాసౌందర్యంతే సలిలమశివం నశ్శమయతు.

శ్లో॥ ప్రభాతే స్నాతీనాం నృపతి రమణీనాం కుచతటీ
గతో యావన్మాత ర్మిలతి తవతోయైర్మృగమదః
మృగాస్తావద్వైమానిక శతసహస్రైః పరివృతా
విశంతి స్వచ్ఛందం విమలవపుషో నందనవనమ్.

శ్లో॥ తవాలంబాదంబ స్ఫురదలఘు గర్వేణ సహసా
మయాసర్వేవజ్ఞా సరణి మథనీ తాన్సురగణా
ఇదానీ మౌదాస్యం భజసియది భాగీరథితదా
నిరాధారోహా రోదిమికథయ కేషామిహపురః

ఓ తల్లీ ! భూమండలమునకెల్ల సమృద్ధమగు సౌభాగ్యమై జగత్తుల నిర్మించిన శివునకు మహైశ్వర్యమై శ్రుతులయొక్క ధనమై వేల్పుల సుకృత స్వరూపమై సుధాధవళమైయొప్పు నీతోయము నీ పాపము నశింపఁజేయుఁగాత.

రాజస్త్రీలు కుచతటంబులఁ గస్తూరిరాచికొని నీ జలంబుల మునుంగనంత వారినేరాని కస్తూరీ మృగసంతతులఁగూడ విమానమెక్కించి స్వర్గనాగులఁ జేయు చుందువు. తల్లీ ! నీ మహిమ యేమని కొనియాడుదును.

అంబా ! నేను నీయాలంబనము జూచికొని దేహమున భూదేవతలఁగూడ నతిగర్వముతోఁ దిరస్కరించితి. ఇప్పుడు పరీక్ష సమయము వచ్చినది. ఇప్పుడు నీవు నా విషయమై యుదాసీన భావము వహించితివేని భాగీరథీ ! నిరాధారుఁడనై యెవ్వరి కడనుఁ బోయి మొరబెట్టికొందును. నీవు నన్నిప్పుడు రక్షింపక తప్పదు.

ఈ రీతి నరువది శ్లోకములు రచించెను. ఆ శ్లోకములకే గంగాలహరియని పేరు. పండితరాయలు భక్తివివశుఁడై యొక్కొక్క శ్లోకము రచించుచుండ గంగానది యుప్పొంగుచు నొక్కొక్క సోపాన మాక్రమింపఁజొచ్చినది. అరువది శ్లోకములు పూర్తియైన తోడనే యామెట్లన్నియుఁ గ్రమంబున ముంచికొనివచ్చి భాగీరథి దంపతులు నిలింపులు కుసుమ వర్షంబులు గురియింప నాత్మాయత్తముఁ జేసికొని యెప్పటియట్ల ప్రవహింపఁ దొడఁగినది. అందున్న వారెల్ల నావింతఁ గన్నులారఁ జూచి యాశ్చర్యసాగరనిమగ్నులై పండితరాయల ప్రభావముఁ బలు తెఱంగుల స్తుతి యింపఁజొచ్చిరి. అతని తలిదండ్రులు పెద్దతనపు చింతించుచు నతండు గారఁ

గల్గినను విస్మయించి విరక్తులై యద్వైత తత్వబోధామృతంబుఁ గ్రోలుచు దపోవనంబున నుండిరి. గంగానదిని మునింగి పండితరాయలు భార్యతోఁగూడ మనుష్యదేహమును విడిచి యథాపూర్వకముగా దివ్యదేహము ధరించి పరమానందము నొందిరి. గోపా ! ఇదియే వారి వృత్తాంతము. మనకుఁ బయనపు సమయమగుచున్నది. అనుటయు నప్పలికిన వాఁడు చేతులు జోడించి మహాత్మా ! మీ కటాక్షమున మంచికథవింటిఁ గృతార్థుండనైతి. చివర వారు యథాపూర్వకముగా దివ్యదేహములు ధరించిరని చెప్పితిరి. నాకొకసంశయము గలుగుచున్నది. వారు పూర్వమెవ్వరు ? అట్లుజనింప నేమిటికి ? ఆ వృత్తాంతముఁ జెప్పుడని వేఁడికొనిన నయ్యతి నవ్వుచు నిట్లనియె "ఓరీ! నీవు మంచిపోయి యిట్లంటి దీనికొక కారణము లేదని పలికెను. కాని యంతమాత్రమున వాఁడు విడువక యా సిద్ధుని యడుగులం బట్టుకొని వేఁడుకొనిన నతం డిప్పుడు చెప్పుటకు వీలులేదు. ముందు శివాలయము కనంబడినచోట జ్ఞాపకము చేయుము దాని పట్టి కారణమున్నదని చెప్పి వాని నొప్పించి పిమ్మట బయనంబై శిష్యునితోఁ గూడఁ దదుపరి మజిలీ చేరెను.

ముప్పదియేడవ మజిలీ.

ఖాతిమందసము కథ

ముప్పదియేడవ యవసథము సాధారణమైన గ్రామము. అందు వాడుక ప్రకారము గురుండు నియమచిత్తుండై జపమునకుఁ గూర్చున్న సమయమున శిష్యుఁడు వింతలంజూడ గ్రామములోనికిం బోయి నలుమూలలఁ దిరిగితిరిగి యేదియుం గనంబడమి విసిగికొనుచుఁ బ్రాంతారణ్యభాగమునకుంజని యరయనరయ నొకచో నొక వింత గనంబడుటయుఁ గడురయంబున నయ్యవారియొద్దకరిగెను. అయ్యతియు భోజనాదికృత్యములు నిర్వర్తించి వానిరాక నిరీక్షించియుంటంజేసి వానింగాంచి రమ్ము రమ్ము. నీ మొగమ్ముఁజూడ వేడుకపడుచున్నట్లున్నది ప్రొద్దుపోయినది. కుడిచిన పిమ్మట నడిగెదుగాని యని పలికిన విని స్వామీ! యాలస్యమైనచోఁ జెప్ప మఱచెదను. వినుండు. ఇదియు వెనుకటి మజిలీవంటిదే యిందేవింతయుఁ గనంబడలేదు. తిరుపిరిచి యడవికిం బోయితిని. అందొకయద్భుతమైన ఖాతిమందసము గనంబడినది అది తెల్లని పాలశిలతోఁ జేయబడినది. నూఱుగజముల పొడవును నఱువది గజముల యెత్తును నేబది గజముల వెడల్పునుగలిగి చతురస్రమై యొప్పుచున్న యాశిలాపేటికపై కెక్కుటకు సోపానము లెవ్వరో వింతగా నేర్పఱచిరి. పైకెక్కి చూచితిని మూఁత వేయఁబడి యున్నది. ఒకచోట రంధ్రము పడినది. కావున దానివెంబడిఁ జూచిన జాలాశకలములవలెఁ గనంబడెను. పెనవైనను దానిమూఁతఁ గదల్పఁజాలరు. పోలికంబట్టి యది మందసమని తెలియబడుచున్నది. ఆపెట్టె వాడెడువారెవ్వరో! ఎంతబలముగలవారో! ఎంతదేహము గలవారోగదా! దాని వృత్తాంత మడిగిన నచ్చటి వారు పెద్దకాలమునుండి యిట్లేయున్నది.

మాకేమియుం దెలియదని చెప్పిరి. మీకుఁగాకఁ యొరులకుఁజెప్ప శక్యముగాదని
యూహించి వడిగా వచ్చితిని. దీనివృత్తాంతము విన నెవ్వరికిఁ గోరికయుండదు?
వేగమ వాక్రుచ్చి నాకు సంతసము గలుగఁజేయుఁడని ప్రార్థించిన నాపారికాంక్ష తన
మణివిశేషముచేఁ దదుదంత మంతయు నాకలించుకొని వాఁడు భుజించినపిమ్మట సావ
కాశముగాఁ గూర్చుండి యాకథ యిట్లు చెప్పఁదొడంగెను.

మహామాయ కథ

దేవదుర్గమను పట్టణంబున బుధవర్మ యనురాజు కీర్తిమతియను భార్యతోఁ
గూడి ప్రజలంబాలించుచుండెను. అతండు ధర్మశీలుండు దయాళుండును సత్యసంధుఁ
డును బరాక్రమశాలియు నగుటచేఁ బ్రజలతనియందు బద్ధాదరులై తండ్రింబోలెఁ జూచు
కొనుచుండిరి. ఆనృపాలునకు సంతతి కలుగుట కించుక యాలసమగుటయుఁ బ్రజలెల్ల
తల్లడిల్లి తమతమ యభీష్టదేవతల నారాధించుచు వ్రతములం జేయుచు నియమములు
బూనుచు యాత్రలుగాంచుచు పెక్కు తెరంగుల బరితపించుచుండిరి, దైవ యోగంబున
నన్నరపతికిఁ గాలక్రమంబున వరుసగా నిరువురుపుత్రులును నొకపుత్రికయుం జనిం
చిరి. అప్పుడా యేకిమీఁదేకాక యాదేశప్రజలెల్లఁ బరమానంద సాగరంబున మునిం
గిరి. భూపతియుఁ దనయపత్యమునకు యథాకాలమున జాతకర్మాది విధ్యుక్తక్రియలం
నిర్వర్తించి పెద్దవానికి బలభద్రుండనియు రెండవవానికిఁ గృష్ణుండనియు నాఁడుపిల్లను
సుభద్రయనియు నామకరణములుచేసెను. ఆమువ్వురకు సంవత్సరము హెచ్చుతగ్గు
కలిగియున్నను నైదేండ్లు ప్రాయము వచ్చువరకు వారు ముగ్గురు నొక్కయీడు
గలవారివలెనే గనంబడుచుండిరి. బాల్యంబున వారి యంగంబులును జాడ్పులును మాట
లును జూచిన నెట్టివిరక్తులకైన ననురాగము గలుగకమానదు. సాముద్రికశాస్త్రలక్షితులై
సర్వావయవ సుందరులై యద్భుతతేజః పరిపూర్ణులగు నాబాలురపోలికలు సమముగా
నుండుటచే నిత్యముఁజూచువారికే గురుతుపట్టుట కష్టముగా నుండునది. ఆకారలక్షణ
తేజోవిశేషములఁ దుల్యులగు తనపిల్లలంజూచి బుధవర్మ మిగులసంతసించుచు వారి
కైదవయేఁడు ప్రవేశించినది మొదలు లోకవిషయంబుల నేమియుఁ బోధింపనీయక విద్యా
మందిర మొకటి కట్టించి యందు వారినిఁ బ్రవేశపెట్టి పలువుర సుపాధ్యాయుల నియ
మించి కేవలము విద్యాభ్యాసక్రియేకాని యితరవిషయము లేమియుఁ జెప్పవలదని
బోధించి విద్యనేర్పింపఁ దొడంగెను.

ఆ గురువులును తమకు నియమితమగు కాలంబున నియమింపబడిన విద్యల
నేరుపుచుండిరి. ఆ రాచబిడ్డలు నితర వ్యాసంగముల నెఱుంగక గురువులవలని సమస్త
విద్యలను సక్రమముగ గ్రహించిరి. పదియారేండ్ల ప్రాయము వచ్చువరకు వారు
శాస్త్రములయందును, ధనుర్వేదమునందును, చిత్రలేఖనమందును, గణితమునందును
ససమానమైన పాండిత్యము సంపాదించిరి. పుత్రుల విద్యాగ్రహణసామర్థ్య మట్లున్నఁగో

య... బుధవర్మ యొకనాడు విద్యామందిరమునకుంజని పండితులచేఁ పరీక్షింపజేసెను. పండితులు పరీక్షించి తదీయవిద్యాపరిశ్రమమున కచ్చెరవందుచు రాజుతో "దేవా! నీ పుత్రులను ...తికయు సకల విద్యలయం దారితీఱిన పాండిత్యము గలవారైరి. కాని లోక వాసనమాత్రమియుం దెలియకపోవుట యించుక కొఱంతగా నున్నది. తోటకార యను వలనను నామచిలుక తద్వస్తువును గుఱుతెఱుంగనట్లు వీరికి లోకానుభవ మేమి యును లేమి. అది తీఱుపవలయునని వక్కాణించిరి. బుధవర్మ బిడ్డల సంతతితో విద్యాపరిశ్రమము ...పింపి ప్రతిదినము సాయంకాలమున నశ్వశకటముమీఁద బట్టణ వీథులందుఁ దిరిగి యచ్చట విశేషముల గ్రహించునట్లు నియమించెను. ఆయాయా విశేషములం దెలుప సమర్థులను వ్యవహార వేదులఁ గూడఁ దోడనంపుచుండెను. అది ...లు రాజపుత్రులు ...లియలతోఁ గూడఁ బ్రతిదినము సాయంకాలము ...పురంబు ప్రతి రాజవీథులం దిరుగుచుండిరి. వారికిఁ గనంబడిన విషయమెల్ల వింత గానే ...చుచుండెను. వారు విపణిమార్గంబునఁ బోవునప్పుడు బహువిధ వ్యాపార ములఁ ...యు ప ర్తకులం ...చి వీరెవ్వరు? ఈ వస్తువులెల్ల నెల్లరకు నిచ్చుచున్నారే? మంచిపుణ్యాత్ములవలెఁ దోచుచున్నారని యడిగిన సహాయు లిట్లనిరి.

'అప్పలారా ! వీరు వర్తకులు నానాదేశములనుండి సరకులం దీసికొనివచ్చి యెక్కుడువెలకు నిక్కడ విక్రయించుచుందురు దాని వలన విశేషలాభము వచ్చును. ధనికులై వస్తువాహనముల సమృద్ధముగా సంపాదించి సుఖించుచుందురు. యిదియే వీరి వృత్తాంతమని చెప్పిరి.

ఆ మాటల విని వారు 'ఇసిరో! ఇదియా వీరి వ్యాపారము స్వలాభమునకై పాటుపడుట సద్వ్యాపారము కానేరదు. పరోపకారపారీణులనుకొంటిమే చాలుఁజాలు. మఱియొక విశేషము చూపుఁడని యచ్చటనుండి మఱికొంత దూరము నడచిరి. అచ్చటి వారి వృత్తములు చూచినను నట్లేయున్నవి. విపణి వీథియంతయుం దిరిగి యందలి జనుల వృత్తము లన్నియుఁ బరీక్షించి యడిగి యేకరీతిగా నుండుట విచా రించి వారు మెచ్చుకొనక "యీ వీథి మంచిదికాదు. ఇందుఁ బుణ్యాత్ము లెవ్వరును లేరు. మఱియొక వీథికిఁ దీసికొనిపొండని" సహాయులఁ గోరికొనిరి. రెండవవీథిని నడచునప్పు డొకచో విష్ణ్వాలయము కనంబడినది. అందలి గోపురమంటప ప్రాకారా దులు మనంబుల కచ్చెరువు గలుగఁజేయ రాజపుత్రులు బండ్లనిలిపించి సహాయులతో ...స్నతమైన యీ గృహవిశేషము లెవ్వరివి ? మిక్కిలి యెత్తుగ ...ముండవి ...నందు జనులెవ్వరు నున్నట్లు కనంబడరేమి ? లోపలి గృహము నైతము క్రొత్త ...గా నున్నవి. దీని వృత్తాంతము చెప్పుఁడని యడిగిన సహాయు లిట్లని ...

... ... మన సృష్టించిన భగవంతుని ... ...మని ...దురు. దానియుపరిని ధ్వజస్తంభము. ... వైపుది ...మును మన యావిశేషము లన్నియుం జెప్పిరి.

అప్పుడా రాజపుత్రులు పరమభక్తితో బండ్లుదిగి యాలయము లోనికిం బోయిరి. అందున్న వైఖానసులు రాజపుత్రుల నెదుర్కొని యుచిత సత్కారములతోఁ బ్రదక్షిణ నమస్కార ఘంటానాదములం జేయించి స్వామి లోనియాలయమునకుఁ దీసికొనిపోయి భగవద్దర్శనము చేయించిరి. శంఖచక్రగదాధరుండైన శ్రీవిష్ణుదేవుని విగ్రహముఁ జూచి రాజపుత్రులు నమస్కరించుచు అయ్యలారా! "మనల సృష్టించిన భగవంతుఁ డితఁడా? ఇందుండియే జగమ్ములన్నియు రక్షించుచుండునా?" యని యడిగిన వైఖానసు లిట్లనిరి. "అయ్యా! విష్ణుండు సర్వలోక వ్యాపకుండు. జగద్రక్షకుండు భక్తపరాధీనుండు. సర్వజన సేవ్యుండు. సర్వదేవోత్తముండు. ఇంతకన్న వేఱొక దైవము లేదని శ్రుతులు ఘోషించుచున్నవి. కావున మీరీస్వామి నారాధించుచుండుఁడు. కామితములు సిద్ధించు" నని తత్ప్రతిపాదకములైన శ్లోకములు చదివి వారి చిత్తములకు సంతోషముఁ గలుగఁజేసిరి. అంతలో సాయంకాల మగుటయు నాటిదినమున విహారము మాని వారు నివాసదేశమునకుం జనిరి. మఱునాఁడు వారు [illegible] విహరించుచున్న సమయంబున మఱియొక వీధి శివాలయము సమున్నత గోపురప్రాకారమంటపాదులచే నొప్పుచు వారికిఁ గనంబడెను. దానిం జూచి బలభద్రుఁడు "ఓహో! ఇదియేమి? మేము నిన్న వచ్చినవీధికే దీసికొని వచ్చితిరే! నిన్నటి యాలయము కనబడుచున్న" దని యడిగిన సహాయులు "అప్పలారా? ఇది నిన్నటి వీధికాదు. మఱియొకవీధి ఇది శివాలయము. ఇందు జగద్రక్షకుఁడైన మహేశ్వరుడున్నవాఁడు విష్ణునివలె నీ స్వామిని ప్రజలు సేవించుచుందు" రని చెప్పిరి.

ఆ మాటలు విని వారు వెరఁగుపడుచు శకటంబులదిగి లోనికిం బోయిరి. అందున్న శైవులా వార్తవిని యెదురుగ వచ్చి రాజపుత్రులచే బ్రదక్షిణ నమస్కారములు చేయించి గర్భాలయములోనికిఁ దీసికొనిపోయి 'అయ్యా! సర్వలోకేశ్వరుఁడైన మహేశ్వరుండిందున్నవాఁడు. ఈతఁడే మనల సృష్టించి రక్షించువాఁడు. ఈతనికే మహేశ్వరుఁడని పేరున్నది. ఇతర దైవముల కీనామము లేదు. ఇతండు భక్తపరాధీనుండు సులభలభ్యుండు సర్వదేవోత్తముఁడని శ్రుతులు ఘోషించుచున్నవి. కావున మీరీ మహానుభావు నర్చించిన కృతకృత్యు లగుదురని చెప్పిరి. ఆ మాటలు విని బలభద్రుండు తమ్ముని మొగముజూచి "అన్నా! ఇది యేమి! వీరి మాటలు [illegible] నున్నయవి. మనల సృష్టించినవాఁడు విష్ణుదేవుండని నిన్నవారు చెప్పిరిగదా! ఇప్పుడు వీరిట్లు చెప్పుచున్నారేమి? దీనిలో నేదినిశ్చయమో తెలిసికొనవలయు" [illegible] పలుకుచుండగా విని శైవులు అయ్యా! వినుండు. మీరు మిగుల [illegible] మేము శివుండే సర్వోత్కృష్టుఁడని పెక్కుదృష్టాంతములు జూపఁగలము [illegible] శివపరముగానే యున్నది. విష్ణుండు శివునికి భక్తుడు ఆ మాట చెప్పుచుండ [illegible] [illegible] సర్వోత్తము [illegible] నెనిమిది మహాపురాణములలోఁ బదునొకండు పురాణములు [illegible]

నవి. మనుజ వేదవ్యాసుండు కాశీలో నారాయణుండు తపమొందను వటుపఁగంతంబుజ సంభవించినది మేము చెప్పనక్కరలేదు. విచారించిన మీకే తెలియునని మిన్నయో దృష్టాంతములు చూపి వారి చిత్తములు శివునందు లగ్నమగునట్లు చేసిరి. అప్పుడా రాజపుత్రులు వారి మాటలు నమ్మి సరే మేము రేపు ప్రశ్నల నడిగెదము మా యుద్ధ సత్త్వము లేమిటిదో చెప్పవలసినదని యడిగెదము. మీరును వచ్చి సమాధానముఁ జెప్పుఁడని పలికి యాయాగమును వారి బంధులకు మిక్కిలి కొంత దూరము పోయిరి. అందు దుర్గాలయము కనంబడినది. దానిం జూచి యిదియేమని యడిగిన సహాయులు అయ్యా ! దీని మూలశక్తి దేవతలను త్రిమూర్తులను సైత మీమెయే సృష్టించినట్లు చెప్పుదురు. జనులు మనము చూచిన దేవతలవలె యీ శక్తిని గూడ నారాధింతు రని చెప్పిరి. అప్పుడు వారు మిక్కిలి వేడుకపడుచు నా దుర్గ గుడిలోనికిం జనిరి. అందున్న శాస్త్రియు నెదురువచ్చి తోడ్కొనిపోయి మగ్గాదర్శనముఁ జేయించి అయ్యా ! దీనిని మహాశక్తి ప్రపంచమంతయు శక్తి మయము. శక్తిలేక యేకార్యము చేయలేము గదా. సృష్టికి పూర్వమీమె యొక్కరితయే యుండినది. తరువాత బ్రహ్మ విష్ణు మహేశ్వరుల నీమెయే సృష్టించినది. సర్వదేవతలతోఁ ద్రిమూర్తులు వచ్చి ప్రతిదినము సాయంకాల మీశక్తి ముందరఁదాండవము సేయుచుందురు. ఈమె కన్ను విప్పిచూచిన లోకములన్నియు భస్మము కాఁగలవు. ఈమెకు మూఁడు కన్ను లున్నవి. పెక్కేల ? ఈ శక్తినే జనులెల్లరు నారాధింపవలయును. అని పెక్కు శ్లోకములు చదివి వారు మనసు సమాధానపడునట్లు చేసిరి.

ఆ మాటలన్నియు వినుటచే వారి హృదయములు వ్యాకులములైన నేదియు నిశ్చయింపనేరక యింటికి బోయిరి. ఆ రాత్రి బుధవర్మ పుత్రుల యొద్దకుఁబోయి వత్సలారా ! మీరు మన పట్టణ విశేషములన్నియు జూచి వచ్చితారా ? లోకవ్యవహారములు బోధపడుచున్నవియా ! యని యడిగిన వారు తండ్రికి నమస్కరించి యిట్లనిరి.

తం డ్రీ ! మేము మొదట నంగటికిం బోయితిమి అందు వ్యాపారము చేయువారు పరోపకార పారీణులని సంతసించితిమి కాని వారు స్వార్థపరులని విని వారి వృత్తి నిరసించితిమి. అది యట్లుండె తరువాత విష్ణ్వాలయమునకుం బోయితిమి. అందున్న వారా [illegible] జగత్కర్తయని చెప్పిన నమ్మి సేవించితిమి. మఱునాఁడు రెండవ వీధిలో శివాలయము కనంబడినది. అందలి వారలు శివుఁడే సర్వోత్తముఁడని పెక్కు శ్లోకములు చదివిరి. తరువాత దుర్గగుడికిఁ బోయితిమి ఆ శక్తి [illegible] వారు చెప్పిరి [illegible] నేదినిజము ? ఎవ్వరి నారాధింతుము ? పరస్పర [illegible] [illegible] గా దేవతలలోఁ గూడ నున్నవియా ? ఇందలి నిజము [illegible] [illegible] [illegible] [illegible] [illegible] చెప్పనిం పండింతుమని యడిగిన [illegible]

వత్సలారా ! ఈ తగవు చిరకాలము [illegible]

కాదు. మహర్షులు సైతము దైవమాయా మోహితులై నిశ్చయింపలేకపోయిరి. వేదము విడఁదీసి యష్టాదశపురాణములు చేసిన వ్యాస భట్టారకునికే సంశయము కలిగియుండ మనుష్యులకు శక్యమా ? ఎవరి కిష్టమైన దైవమును వారారాధించుచుందురు. ఇందొకటి నిజము. రెండవది యబద్ధమని యెవ్వరును జెప్పలేరు. మీకు నమ్మకము కలిగిన దైవము నారాధింపుఁడని పలికిన విని యా రాజకుమారులు తండ్రి నాక్షేపించుచు నిట్లనిరి. తండ్రీ ! యెవ్వరికిని శక్యముగాని పనియే మేము శక్యము చేయుదుము. దైవమాయ దెలియక మహర్షులు నిశ్చయింపలేకపోయిరిగాని మేము నిశ్చయింతుము చూడుము. పట్టుపట యున్నచో నెట్టిదుర్లభ్యమైన లభ్యము కాకమానదు. ఇప్పుడు మేమా మతబోధకుల నెల్లర రప్పించి వాదము కల్పించియందు నగ్గ తేల్చెదముచూడు" మని పలికిన విని సంతసించుచు నా రాజు "కానిండు దాని వలన నష్టమేమియున్న" దని యంగీకరించెను.

అమ్మఱునాఁడు రాజకుమారులు తమ పట్టణములో నున్న యా యా మతబోధకులనెల్ల రప్పించి యొకసభఁ జేసిరి. కొల్వుకూటంబంతయుఁ బండితులచే నిండింపబడియున్న సమయంబున రాజపుత్రులు విచిత్రవాక్యసంభవములచే నుపహసించుచు మొదట వైష్ణవులతో నిట్లు సంభాషించిరి.

రాజపుత్రులు—అయ్యా ! విష్ణుండు సర్వోత్తముండని చెప్పెడు వారెవరో నిలిచి ముందరకు రావలయును.

వైష్ణ—అయ్యా ! మేము మేము అని లేచి నిలువంబడిరి.

రాజ—మీ దేవుండు సర్వోత్తముం డెట్లయ్యెను. దృష్టాంతరము లేమి ?

వైష్ణ—వేదములు పురాణములు శాస్త్రములు విష్ణుండు జగత్కారణుండని ఘోషించుచున్నవి. నారాయణము వినుండు. అని చదువఁబోవఁగా,

రాజ—(వారించుచు) మాకు పురాణములు వేదములు శాస్త్రములు నవసరము లేదు. ప్రత్యక్షముగా జూపవలయును.

వైష్ణ—ప్రత్యక్షము కాలేదా ? నీ దేవుఁడెందున్నాఁడని తండ్రి దండింపఁగా ప్రహ్లాదునికి స్తంభమున నరసింహాకృతిని బ్రత్యక్షంబై కాపాడెను. ద్రౌపదిఁ గౌరవసభలో నవమానమునరాగా నాక్రందించినంతనే యక్షయమైన వలువలిచ్చెను. కరిని గాచెను. అనేక దృష్టాంతరము లున్నవి. శైవులు మిమ్ము మోసముచేసి తమమతము బోధించినారు గాఁబోలు

రాజ—మీరు చెప్పినవి కథలు మాకవసరము లేదు. ఇప్పుడు దేవుఁడు బ్రత్యక్షముగా నతం డెక్కడనున్నట్లు చెప్పఁగలరా ?

వైష్ణ—అయ్యో ! నరుఁడు గానేమి కాకాసురుని రక్షించినది యసత్యమా?

విభీషణుని రక్షించినది బూటకమా ? ప్రందరీకుని సాకినది మృషయా ? అనేక భక్తులను రక్షించిన మహానుభావుని నధికుఁడు కాదనినఁ గన్నులు పోపుండును ?

రాజ—ఓహో ! మీకు మా మాటలే యర్థముకాలేదు. వెనుకటి గాథలు వలదు. ఇప్పుడు మాకు నిదర్శనము చూపినచో మీ మతము స్వీకరింతము. లేనిచో దూరముగాఁ బొండు.

వైష్ణ—శైవులు మాత్రము శివుండు త్తముండైనట్లు ప్రత్యక్షము చూపఁ గలరామేమి ?

రాజ—ఆ మాట మీకేల మీ మతము గుఱించి మీరు మాటలాడుఁడు. మీ దైవము మీకుఁ బలుకునా ?

వైష్ణ—శ్రీరంగము, తిరుపతి, ద్వారక, కంచి లోనగునవి విష్ణు క్షేత్రములు, పై దివ్యక్షేత్రములయందు దట్టిమహిమ కనబండును గాని యిక్కడ గనఁబడదు.

రాజ—ఇచ్చట మీరేమియుఁ బ్రత్యక్షముఁ జూపలేరు కాదా ?

వైష్ణ—ఇచ్చట జూపలేము.

రాజ—దూరముగా గూర్చుండుడు. (అని మఱియు) శివుఁడు సర్వోత్తముఁడని చెప్పు పండితులు లేచి ముందుకు రావలయును.

శైవు—చిత్తము. చిత్తము. మేము మేము.

రాజు—అవియన్నియు నేమి ?

శైవు—గ్రంథములు. వీనిలో శివుఁడు సర్వోత్తముఁడని నిశ్చయింపఁ బడియున్నది.

వైష్ణ—(లేచి) గ్రంథములు పనికిరావు. ప్రత్యక్షముఁ జూపవలయునఁట. ఇవియే నమ్మినచో మా వద్దఁ పదిబండ్ల తాఁటియాకుల కట్టల గ్రంథము లున్నవి. ఏమి ప్రయోజనము.

రాజ—మీరు లేచెదరేల ? కూర్చుండుఁడు. మాకాదవద్దు మీ గ్రంథములతో మాకుఁ బనిలేదు. ప్రత్యక్షముఁ జూపవలయును.

శైవులు—అందులకు సందేహమేల ? వినుండు. పూర్వమొకప్పుడు కంచిలో నీ విషయమై వైష్ణవులకు శైవులకుఁ దగవు వచ్చినది. అప్పుడు వైష్ణవులు దొకండు శివభక్తుడై యెట్టిగాఁ గాలియున్న చెఱకు పెనముపై నాట్యముచేయుచు శివుండు సర్వోత్తముఁడని పాడుచు గొన్ని శ్లోకములు రచించెను. అవి వినినచో మీ సందియము తీరఁగలదు.

శ్లో॥ సదసపాపో షవనభీషణ కాలకూటం. అని చదువబో ...

రాజు—(వారించుచు) మీ యట్టి ఛాందసులతో మాకాతడయుఁ గష్టము గదా! ... గాథలు వలదని చెప్పుచుండ నా కథలు చెప్పెదరేల ? అవి యన్నియు

మేము వింటిమి. వానివలన నిశ్చయింప శక్యము కాకున్నది. మా యెదుట నిశ్చయము గలుగునట్లు భగవంతుడు వచ్చి చెప్పవలయును.

శైవులు — చిత్రము చిత్రము. శంకరాచార్య స్వాములవారు మధ్యార్జున ములో వాదము వచ్చినప్పుడు లింగముఖముగా శివుఁ డెక్కుడు దైవమని పలికించెను గదా ?

వైష్ణ — (లేచి) అబద్ధము అది యబద్ధము మీ యొద్దబొంకుచున్నారు. ఆ తగవు ద్వైతాద్వైతమతములఁ గుఱించి వచ్చినది. సత్య మద్వైతమని చెప్పినట్లు గ్రంథములో వ్రాయబడియున్నది.

రాజ — మీ యవివేకము వింతగా నున్నది. మే మెన్నిసారులు చెప్పినను వెనుకటి గొడవలే చెప్పెదరు. మీలో నొక్కరికైన సం ప్రత్యక్షమైన విషయమున్నదియా? సరియైన యుత్తరము చెప్పనచో దూరముగాఁ ద్రోయింతుము జుఁడీ ?

శైవు — చిత్రము చిత్రము. దివ్యక్షేత్రములలో నట్టిమహిమ గానంబడును గాని యిక్కడ నేమియుం గనంబడదు అదియే నిశ్చయము.

రాజ — మీకు దివ్యక్షేత్రము లేవి ?

శైవులు — కాశీ రామేశ్వర శ్రీశైల కాంచీ కేదారాదులు మహామహిమగల క్షేత్రములు. అచ్చటికిఁ బోయిన నెక్కుడిదర్శనము లు గనంబడును.

రాజ — సరియే. దూరముగాఁ గూర్చుండుఁడు. మాకు మీ మత మంగీకారము కాదు.

వైష్ణవులు — ఈ లాగున దయచేయుడు మనమందఱము నొకచోటనే కూర్చుందము. ఇక శాక్తేయులున్నారు.

శైవులు — వారుమాత్రముగా ప్రత్యక్షముఁ జూపగలరా యేమి ? విచారింపనక్కరలేదు. క్షణకాలములో వారును మనయొద్దకే వచ్చి కూర్చుండెదరు. అని కూర్చుండిరి.

రాజ — శాక్తేయ లెచ్చట ?

శా — (లేచి) ఇదిగో మేము. మేము.

శ్లో॥ తస్యాస్స్వేవానిరతమసాం, అని చదువుచుండ,

రాజ — (వారించుచు) అనవసర ప్రసంగము జేయవలదు. శ్లోకములు గ్రంథములు మాకుఁ బనికిరావు. శక్తి ప్రధానురాలైనట్లు ప్రత్యక్షముఁ జూపవలయును. వెనుకటి గాథల నమ్మము.

శా — నమ్మకున్న నెట్లు ? అందఱివలెనే శక్తినికూడఁ దీసివేయుదురా యేమి ? పూర్వము శంకరాచార్యులు శక్తిమతము నిరసించువఱకు నామె యతనిఁ జిక్కుచిక్కులను పెట్టినది.

రాజ— ఆ మాటలు మానివేయుఁడు ఆమె మీ కేమైనఁ బ్రత్యక్షమగు చున్నదియా ?

శా— కాకేమి పెక్కుసారులు కనంబడినది। నిరుడు విశూచి రోగములు వ్యాపించినప్పుడు డెందరికోఁ గానినది. ఆమె యప్పుడు రక్షింపనిచో నీపాటికి మన పట్టణము శూన్యమే యగును.

వైష్ణవులు శైవులు (లేచి) అయ్యా! వట్టిది అది క్షుద్రదేవత చాకలి చాంద్రకును మంగలిచాంద్రకును మహాశక్తి ప్రత్యక్షమగునా. కోడిపుంజులకై వాండ్రూరక నిటనాడుచుందురు. అది నిజముకాదు మీ యెదుటఁ బ్రత్యక్షముఁ జూపుఁడని యడుగుఁడు.

రాజ— సభ్యుల వారింగూర్చుండ నియమించి శాక్తేయులతో అయ్యా! చాకలిచాంద్రకును మహాశక్తి ప్రత్యక్షమైనదని మీరు చెప్పుచున్నారు. అది యెంత యుక్తముగా నున్నదియో యాలోచింపుఁడు. మీ వాదమె మీరుమరచితిరి. శక్తి జగత్కారణమనుదానిని దృఢపఱచవలయును. ఆ విషయము మాకు బ్రత్యక్షముగాఁ జూపవలయును. మీకు సమర్థతయున్నదా చెప్పుఁడు. లేకున్న దూరముగాఁ గూర్చుండుఁడు తెలిసినదా ?

శా— చిత్తము చిత్తము తెలిసినది. తత్ప్రభావము శక్తి క్షేత్రముల కరిగిన స్పష్టమగునుగాని యిక్కడంతగా దెల్లముకాదు.

రాజ— శక్తి క్షేత్రములేవి ?

శా— కాశీ కొల్హాపురము కాంచి శ్రీశైలము లోనగునవి.

రాజ— సంతోషించితిమికాని మీ మూఁడు మతములలోఁ గూడ ప్రధానత్వము నిశ్చయించుటకు వీలులేదు. ఇప్పటికి మీరు నిలయంబులకుఁ బోవచ్చును. అందలి నిక్కువము మేమరసి ముందు మీకుఁ దెలియఁజేయుదుము. పొండని యా రాజపుత్రు లంతటితో సభముగించిరి.

రాజపుత్రు లేమతమును ప్రధానముగా నిశ్చయింపలేదు. కావున నా మూఁడు మతములవారును సంతోషముతోఁ దమతమ నెలవులకుం బోయిరి. అమ్మఱు నాఁడు వివిక్త ప్రదేశమున వసియించి బలభద్రుఁడు తమ్మునితోఁ గృష్ణా! మీరి వాదముల వినవిన నెవ్వరికిని సత్యము దెలియదని తోచుచున్నది. ఎవరెవరి కథల ననుసరించి వీరు వారివారికి నభిమతమైన దేవతల నాశ్రయించుచున్నారు. ఈ విషయము మహర్షులు సైతము నిశ్చయింపలేక పోయిరట శైవవైష్ణవులను నేమియును లేనిది. తెలియక యేమోయనుకొనుచున్నారు గదా! అస్మద్దుర్గసంస్థాన మున్మార్గంబు ననుసరించి సాధించుకొని వచ్చితిమేని ప్రశస్తపంతులమగుదుము. ఇప్పుడు మీరుచెప్పిన దివ్యక్షేత్రములయందుఁ దన్మహత్త్వము విశదమగుచున్నదా. ప్రత్యక్షముఁ జూచి

ప్రధానత్వము నిశ్చయింతిమేని లోకోపకారము గనుండును మనల సృష్టించిన భగవంతు డొక్కఁడుగాని యిరువురుండను అమ్మహాత్ముఁడెవ్వడో తెలిసికొనుట యావశ్యము. కావున మనము తండ్రిగారికిఁ దెలియనీయక దేశాంతరమరుగుదము. ఒక సంవత్సరములో నన్నివిశేషములును దెలిసికొని రావచ్చును. నీవు శివక్షేత్రములకరుగుము నేను విష్ణుక్షేత్రములకరిగెదను. అంతట మనస్సునకు దృఢముగా నమ్మకమైన విషయము మనము గ్రహింపవలయు నొకరు చెప్పినదాని నమ్మవలదు. ఇందులకు నీ యిష్టమే" మని యడిగిన గృష్ణుండిట్లనియె.

"అన్నా! నీ యభిమతమే నా యిష్టము, నీ యూహ సమంజసముగా నున్నది ఈ రహస్యము మనచెల్లెలు సుభద్రతోఁ జెప్పిపోవలయు లేకున్న నా చిన్నది మనలఁ గానక పరితపించెడు ఇంతకు మున్నెన్నఁడును మనల విడిచియెఱుంగ" దని వచించిన విని యతండందుల కియ్యకొని యప్పుడే వారప్పడఁతియొద్దకుంజని తమయుద్యమ మెఱింగించి యల్లన నిట్లనిరి "చెల్లీ! మేమిప్పుడు లోకోపకారకముగ పనికై దేశాటనముఁ జేయఁబోవుచున్నారము. సంవత్సరములోపునే తిరిగివత్తుము. మేమరిగిన వెనుక మనతండ్రితో నీ వెఱింగింపుము. ఇది పరమరహస్యము మాకొఱకు నీవు చింతింతువని నీకుఁజెప్పి పోవుచున్నాము. నీవు విచారింపవల" దని చెప్పిన విని యత్తన్వి కన్నీరు గార్చుచు నిట్లనియె.

"అన్నలారా! పుట్టిననాఁటఁగోలె మిమ్ము విడిచి యుండలేదు. తల్లిదండ్రుల కన్న మీ యొద్దనే నాముద్దు చెల్లుచుండును. మీరు దేశాంతర మరుగ నొంటిగా నింటనుండఁజాలను నాకుఁగూడ నొకపని నియమింపుడు. నమ్మకముగాఁ జేసి జన్మము సార్థకము నొందించుకొనియెదను. పరదేశమున నాఁడుదాని వెంటఁబెట్టుకొనిపోవుట శ్రమకరంబని సంశయింపవలదు. నేనుగూడ పురుషవేషము వైచికొని తిరిగెదను. మీ రనుమతింపక తీఱదని పలికిన వారెట్టకే నంగీకరించి శక్తిమహిమ నరయ నత్తరుణికి వంతువైచి నాఁడే ప్రయాణసన్నాహములు గావించుకొని విలువగల రత్నములు బంగరు నాణెములు సంగ్రహించుకొని తండ్రికిఁ దెలియకుండఁ గుఱ్ఱములెక్కి కాశీ మార్గంబునంబడి యరిగిరి. వారు మువ్వురు కొంతదూరము కలిసియే యరిగిరి. కాని యాక్షేత్రములు నలుదెసలం గలుగుటచేఁ గ్రమ్మఱ నేకముగా బోవుటకు వీలుపడినది కాదు. మువ్వురు మూఁడు దెసలకుం బోయిరి.

బలభద్రుండు తొలుత వేంకటగిరికరిగి యందుఁ బాపనాశన గోవర్ధనాది తీర్థంబులఁ దీర్థంబాడి వేంకటేశ్వరుని సేవించి యందుఁగల యద్భుత విషయంబుల నెల్ల విమర్శించి యెందును దైవశక్తి యున్నట్లు కనంబడమిఁ దైర్థికుల నిందించుచు నచ్చటనుండి కాంచీపురంబున కరిగెను. అతఁడు కాంచిం గల పుణ్యతీర్థంబుల సేవించి వరదరాజస్వామి నర్చించి వైష్ణవులచేఁ దత్ప్రతిపాదములగు ప్రసంగములు గావించి తన మది కించుకయు నమ్మకము జనింపమి నందుండి శ్రీరంగమునకుఁ బోయెను.

[illegible] ప్రసిద్ధివహించిన యా దివ్యక్షేత్రమున నా రాజపత్నులు [illegible] నివసించి [illegible] సప్తశతంబగు కావేరిం దీర్థములాడుచు రంగనాయకుని సేవించుచు విష్ణువులతో [illegible] మహిమ నెరయుచుండెను. కాని యెవియు [illegible] నిచ్చుపు గలుగఁజేసినది కాదు. అతం [illegible] రీతిఁ బుడమి గల విష్ణుక్షేత్రం [illegible] లం తిరిగెను. ఎందును దనమదికి సమ్మతమైన మహిమ నేమియుంగానక విష్ణు భక్తులఁ [illegible] సించుచు దైర్థికుల నాపేపించుచుఁ గ్రమంబున ద్వారకకుఁ జనియె. అందుఁగల తీర్థవిశేషము లరయుచు మృతినొందిన వారియెమ్ములఁ శంఖచక్రగదా చిహ్నము లుండునని చెప్పినమాటల యథార్థముఁ దెలిసికొను తలంపుతోఁ [illegible] [illegible] యస్థులం బరీక్షించుచున్న సమయంబున నాదారిని కృష్ణుండు [illegible] మునెక్కి వచ్చుచుండెను.

వానింజూచి సంతసముతోఁ బిలిచిన నతండును బలభద్రుండని యెఱింగి గుఱ్ఱముదిగి దాపునకు వచ్చి యన్నం గౌఁగలించుకొనియెను. అతండును దమ్ముని గౌఁగలించుచుఁ గుశలప్రశ్న చేసి మనచెల్లె లెందున్నదో యెఱుఁగుదువా? ఎందుండి వచ్చుచున్నావు? విశేషము లేమైనం గనంబడినవియా? యని యడిగిన నతం దన్న కిట్లనియె. "అన్నా! నీ వీ స్మశాన భూమింగూర్చుండి యేదియో వెదకుచుంటివేల? నీ వెందెందుఁ దిరిగితివి? ఇక్కడి కెప్పుడు వచ్చితివి? గ్రామములోనికిం బోవుదము రమ్ము మన సుభద్రయు రాత్రికిప్పటికి రాఁగల" దని పలికిన నతఁడు "తమ్ముఁడు నేను బుడమిఁగల విష్ణుక్షేత్రములన్నియుం దిరిగితిని. ఎచ్చటను దైవశక్తి యేమియుం గనఁబడలేదు. [illegible] లా యుత్సవములుచూచి సంతోషించుచుందురు. ఇచ్చటఁ జచ్చినవారి యెమ్ములలో శంఖచక్రాది చిహ్నములు గనంబడునని కొందఱు చెప్పిరి. ఆ విషయము విమర్శింప నిచ్చటికి వచ్చితిని. ఇంతలో నీవు కనంబడితివి. చూడుమిదిగో యీ గీఁతలంజూచి శంఖచక్రములని లోకులు భ్రమయుచుందురు. ఇవి నీ కెట్లు కనంబడుచున్నవని యడిగిన నతండుచూచి యివి గీఁటులేకాని చిహ్నములు కావని నిశ్చయించి చెప్పెను.

పిమ్మట వారిరువురు పేటిలోనికింబోయి యొకచో నివసించిరి. కృష్ణుం డన్నతో "నేనును దేశముల్ల గ్రుమ్మరితిని. [illegible] క్షేత్రములన్నియు విమర్శించితినిగాని యెందు నే మాహాత్మ్యము గనంబడలేదు. కాశీపట్టణములో రెండునెలలు వసియించితిని. అందు మృతినొందు జనుల చెవులలోఁ దారకేశ్వరుఁడు తారకమంత్ర ముపదేశించు [illegible] జేసి కుడిచెవిపైకి వచ్చునని యు చెప్పిరి. ఆ విషయము విమర్శించితిని. [illegible] సన్నవచ్చుటి మాత్రము [illegible]. [illegible] [illegible] గనఁబడియెను. [illegible] నీ విషయము [illegible] [illegible] [illegible] భూమియందున్న [illegible] [illegible] [illegible] సందియము [illegible] అంతనన్న [illegible]

విశేష మదియు నాకుఁ గనంబడలేదు. తరువాత నేను హరి ద్వారమునకుఁ బోయితిని. అచ్చట మహాపండితులున్నారని చెప్పఁగాఁ దన్మాహాత్మ్యమును విమర్శించితిని. అదియును బూటకమే యైనది.

అచ్చటనుండి గంగోత్తర కరిగితిని. అందు మన చెల్లెలు సుభద్ర కనంబడినది. దానిని నేను గురుతుపట్టలేకపోయితిని. నన్నది గురుతుపట్టి నా యొద్దకు వచ్చినది. మేమిద్దరము చూచి వచ్చిన విశేషములం జెప్పుకొనుచు రెండు దినములందు వసించితిమి. అదియు శక్తి క్షేత్రములన్నియుం జూచి వచ్చినదట. ఏ దైవ శక్తియు గనంబడలేదని చెప్పినది. తరువాత మేమునీ జాడఁ దెలిసికొనుచు నింటికిఁ బోవలయునని నిశ్చయించి బయలుదేరితిమి. ద్వారవతి విష్ణు క్షేత్రమగుట నీ విందుండుదువేమో యని యరసిపోవ నీయూరు వచ్చితిని. సుభద్ర యీ ప్రాంతమందొక శక్తి క్షేత్రం బున్నదని యెవ్వరో చెప్పఁగా నది చూచి వత్తునని యరిగినది. రాత్రికి మనలం గలిసికొనఁగలదని యా వృత్తాంతమంతయుం జెప్పెను. ఆ చరిత్రమంతయుం విని బలభద్రుండు "తమ్ముఁడా ? మనము ఆకాశ కుసుమంబునకుంబోలె లేని వస్తువునకై వృథా శ్రమ పడితిమి. మన తండ్రి మనలం గానక యెంత చింతించు చుండునో కదా ! మన మిల్లువెడలి సంవత్సరము రావచ్చినది. ఏదియో గొప్ప ప్రయోజనము నిర్వాహకముఁ జేసికొనిపోయి యెక్కుడు పేరు పొందవలయునని తలంచితిమి. అంతయు దబ్బర, దైవమేలేఁడు. స్వభావము చేతనే యీ ప్రపంచము సృష్టి స్థితిలయములఁ బొందుచున్నదట ! దీప మారిపోవునట్లు మనుష్యుడు చచ్చుచుండును. పునర్జన్మములులేవు. సుకృత దుష్కృతముల మాటలేదు. సుఖమే స్వర్గము. దుఃఖమే నరకము. ఆనందమే ముక్తి. ఇంతకన్న వేరొక మోక్షము లేదు. అని యొక క్షేత్రంబునఁ దారసిల్లిన చార్వాక సిద్ధాంతి యొకఁడు చెప్పియున్నాఁడు. అప్పుడతని మాటలు పాటింపనైతిని గాని యిప్పుడవియే సత్యవములని తోఁచుచున్నవి. ఈ క్షేత్రములన్నియు దైవముల పేరు చెప్పి ధనము లాగుటకై మనుష్యులచేఁ గల్పింపబడినవి. కాకున్న నొక చోటనైన నించుకయు దృష్టాంతము గనంబడకుండునా ? మన పురాణ గాథలు వినినచో దైవము భక్తుల వెంట దిరుగుచున్నట్లు స్పష్టమగుచున్నది. అవి యన్నియు కల్పితములు. మన మీపాటికి నింటికింజని నాస్తికమతము నవలంబింతుము దాన సౌఖ్యము మెండుగా గలుగునని యుపన్యసించిన విని కృష్ణుండును దాని ననుమోదించెను. ఇంతలో సాయంకాల మగుటయు సుభద్ర వచ్చి వారితోఁ గలసికొనినది. ఆ రాత్రి యెల్లవారు తాము చూచిన వింతల నొండొరుల కెఱింగించుకొనుచుఁ బ్రొద్దు పుచ్చిరి.

అప్పుడు బలరాముడు రాత్రి యందు స్వదేశగమనకాలసమీపించి ప్రయాణము సన్నాహముఁ జేయుచుండ నామువంక బొద్దుపోక లేచి గుర్రము లెక్కి యావల ముఖముగా నడచుచుండిరి. అప్పుడదేఁ బొడచూపుచున్నది నక్షత్రముల బలుకుదున మార్గము

గనుటుఁ జూచికొని నడచుచుండిరి. ఆ రీతిఁ బెద్ద తడవు నడచినను దెల్లవాఱినది కాదు అప్పుడు బలభద్రుఁడు తమ్మునితోఁ గృష్ణా మనము ప్రొద్దు తెలియక పెందలకడలేచి ప్రయాణము చేసితిమి. ఎంత సేపటికిని దెల్లవారకున్నది. మబ్బు గ్రమ్మినది కాఁబోలు గగనమున నక్షత్రములుం గనంబడుటలేదు. దానంజేసి యంధకార మెక్కువ యగుచున్నది. గుఱ్ఱములు దారి తెలియక తొట్రుపడుచున్నయవి. సుభద్ర గుఱ్ఱము [illegible] నడిపింపు మనుము. ఈయంధకారము మనబోఁటులకు భీతిగొలుపుచున్నదని పలుకుచు గుఱ్ఱము మెల్లఁగా నడిపింపఁదొడంగెను. ఎంత సేపటికిఁ దెల్లవాఱినది కాదు. చీఁకటి క్రమక్రమముగా వృద్ధిఁబొందఁజొచ్చినది. మార్గము తప్పినది పొదలు వృక్షములు లతలు గమనమునకు నంతరాయముఁ గలుగఁజేయఁ దొడంగినవి. గుఱ్ఱములు ముందు త్రోవగానక యొకచో నిలువంబడినవి. అప్పుడు వారు వాహనముల దిగి చూడ భూమియంతయుఁ గంటకావృతమైయున్నయది. అడుగు పెట్టుటకుఁ జోటు దొరకినదికాదు. విస్మయ సాధ్వసంబుల చిత్తంబు తల్లడిల్లఁ దరముతో మెల్లన నడుగులిడి కంటకంబులఁ దప్పించుకొని యొకచోఁ గూర్చుండి మన్నును మిన్నును గానక దిగ్భ్రమఁ జెందుచు లోకబాంధవుని రాకకై యెదురు చూచుచుండిరి.

వారు గగనముదెస మొగములు పెట్టుకొని చూచుచుండ నెంతవేళకుఁ దెల్లవాఱుజాడఁ గనంబడినదికాదు. అప్పుడు సందియము గలిగి బలభద్రుడు తమ్ముఁడా! ఇది ప్రళయమువలెఁ గనంబడుచున్నది. మనము బయలు దేరిన వేళను బట్టిచూడ నేఁడెనిమిది జాములైనట్లున్నది. అక్కడఁ దెల్లవాఱుచుండఁగ బయలు వెడలితిమి. చీఁకటి క్రమముగా నధికమగుచున్నది. కాని తెల్లవారు జాడఁ గనంబడదు. అది యేమి యుపద్రవమో తెలియదు. మన మిప్పుడు నిద్రపోవుచున్నామేమో! స్వప్నములో నీరాగున వింతలు కనంబడును. నీ మదికిట్లు తోఁచుచున్నదేమో చెప్పుమని యడిగినఁ గృష్ణుండు విస్మయ మభినయించుచు నిట్లనియె "అన్నా! నీవన్నట్లిది యకాండ ప్రళయమువలె నున్నది. దీని స్వప్నమని యెట్లు చెప్పనగు. మనము ముఖద్వారము ద్వారవతినుండి గుఱ్ఱము లెక్కి బయలుదేరి వచ్చితిమి గదా! నిద్ర యెక్కడఁ బోయితిమి. నిద్రలేనిదే స్వప్నము వచ్చునా? ఇది యేదియో యింద్రజాలము కాని యదార్థము కాదు" అని పలికెను. అప్పుడు సుభద్ర విస్మయ మభినయించుచు 'అన్నలారా! ఇది యింద్రజాలమును స్వప్నమును గాదు. దీనిని దైవమాయ యని యూహింపుడు మనము దైవము లేదనియు వేదశాస్త్ర పురాణాదులు [illegible] పుణ్యతీర్థములు మనుష్య కల్పితములనియు నిందించుచు నాస్తిక మత [illegible] స్థాపించి బయలు వెడలితిమి. దానంజేసి భగవంతుఁడు తన మాయచే నిట్టి [illegible] మనల మహాంధకార కూపంబునఁ బడవైచినాఁడు. [illegible] [illegible] చితిమా? ఇంతసేపు తెల్లవారకుండునా! పెద్దరవమె నిట్లు మన

యాకలియే చెప్పుచున్నది. అమ్మహానుభావుని వెదుకుకొనుటయే యిప్పుడుకర్తవ్యము అంతకన్న వేఱొక సాధనములే"దని పలికినది. ఆ చిన్నదాని మాటలు విని వారును మనంబున సందియమందుచు నంతకుమున్ను నిందించిన వాక్యములన్నియుఁ బరీక్షార్థమే కాని యదార్థములు కావని లెంపలు వాయించుకొనుచుఁ బశ్చాత్తాప చిత్తములతో సమ్మహాత్ము నిట్లు స్తుతించిరి.

సీ. కాశి కేగంగఁ గానఁ । గాదాక రామేశ్వ
రమునకుఁ బోవ ద । ర్శన మొసంగఁ
కల కంచిలో జాడఁ । దెలుపక వేంకటా
చలమునఁ జూడ సా । క్షాత్కరింప
కమరాద్రిఁ గనఁగఁ బ్ర । త్యక్షంబుగాక సే
తేతంబునను నెమ । కినసు లేక
కేదారమాయావు । రాదితీర్థములంగా
లించి వెదకినఁగా । న్పించవైతి.

గీ. హరివొ హరుఁడవొ శక్తివో । యనుచు నిన్ను
నయ్యయ్యో ? తెలియనట్టి మ । హ్మంధకార
కూపమునఁ గూలఁ ద్రోయుదే కోపమునను
సకలజగదీశ సర్వేశ । శరణు శరణు.

అని ఫాలంబులం గేలుగీలించి వారు నుతింపుచున్న సమయంబున నచ్చట కృమని యొక్క మెఱుపు మెఱసినది. ఆ మెఱుపు వెలుతురున నా ప్రాంతమందొక మందిరమున్నట్లు కనంబడుటయు బలభద్రుండు లేచి తమ్ముడా ! దాపున ద్వారము కనంబడినది చూచితివా ! ఈ గృహ మెవ్వరిదో యరసివత్తెద. వెలుతురు వచ్చుదాక మనమందు విశ్రమింతమని పలికి తడవుకొనుచుఁ బదియడుగు లటు నడచెను. అప్పు డతండొక బిలములోఁ బడిపోయి హా ! కృష్ణా ! హా ! తమ్ముడా ! హా ! సుభద్రా ! హా ! చెల్లెలా ! నేనొక గోతిలోఁ బడిపోయి జారిపోవుచుంటి. మీ కంటికి నేనికఁ గనంబడనని యొక్క కేక పెట్టెను. ఆ ధ్వని విని వారదరిపడి హాహాకారముతోఁ బరుగిడి యతండు పడిన గర్తములోనే పడిరి. కాని యొరిం గలిసికొనలేక పోయిరి.

పా తా ళ బి ల ము క థ

బలభద్రుండట్లు పాతాళ వివరంబునంబడి మొకలు నొవ్వకుండ బట్టి నినుము రేణువులు రాలిపోవుచుండ నాటికాటి స్మృతి తప్పి పడి దినంబుల కొకసారి నిద్రరంబును బడయును. మూర్ఛపతన లాఘవ శ్రమవలన నంతక తెలిసి వచ్చిన నయ్యెడ కన్నుల విచ్చి చూచి యగ్గిరి కూటంబు హాటకతటఘటితంబై వృక్షముల వివిధరత్న

ప్రభాభగద్భాసితంబై ఫలితవికసిత లలిత తరులతామనోహరంబై మధుర జలనిర్ఝర పరిపూర్ణంబై యొప్పుటంజేసి విస్మయావేశ వివశహృదయుండై యొక్కింతతడవు ధ్యానించి యందలి మలయమారుత పోతంబులు మేనికి హాయి సేయ నించుక బడలిక దీరిన లేచి యచ్చోటి నలుమూలలు చూచుచు నాకలియుం దప్పియుఁ బెద్దతడవునుండి బాధించుచున్నవి గావున నచ్చటి ఫలంబులంది కోసికొని కడుపునిండఁ దిని నిర్ఝరజలంబులం గ్రోలి యందలి వింతలం జూచుచు నిట్లు ధ్యానించెను. అయ్యో! భగవంతుని మహిమ దెలిసికొనుట కడుదుర్ఘటముగదా. మేమెద్దియో పేరువడయుదమని తగని పనికిఁబూనుకొని పెద్దలమాట నిరసించితిమి వృద్ధాచారములేల యసత్యములగును? భగవంతుని పాషాణ ప్రాయునిగాఁ దలంచి నిందించుటచే నతండు నన్ను బంధువుల కెడఁ జేసి యిట్లు యధోలోకమునం బడవేసెను. పోనిమ్ము. మా తమ్ముడును, చెల్లెలును సుఖించినం జాలుఁగదా! అక్కటా! మఱచిపోయితినే! గాఢాంధకార బంధురంబైన కంటక ప్రదేశముల నుండి వారేయధోగతిం బొరసిరో! అధోగతిం బొరసినను నా పనియే మేలైనది. ఆహా! ఇచ్చట సూర్యుఁడు లేకున్నను నిట్టి వెలుతురెచ్చటినుండి వచ్చుచున్నదోగదా! తెలిసినది. రత్నప్రభలే పట్టపగలు చేయుచున్నవి.

అన్నన్నా! ఈ శైలంబు కైలాసంబో మేరుగిరియో కావలయుం గానిచో నిండుగల పాషాణంబు లన్నియు రత్నములు, భూమి యంతయు బంగారముగా నేమిటి కుండును? స్వర్గమనునది. యిదికాదుగద! ఈ వృక్షంబులు కల్పవృక్షంబుల వలెఁ దోఁచుచున్నవి. కాదు స్వర్గము మీదుగా నుండునందురు. అయ్యో! ఇది యంతయు నిక్కువమని నేను భ్రమపడుచుంటిని స్వప్నములో నీ వింత లన్నియును గనంబడుచున్న వికాఁబోలు. ఇది కలగాదని యిందాక మేమనుకొంటిమే. అట్లను కొనుటయు స్వప్నములోని వార్తలే కావచ్చును. ఏదియుంగాదు. దైవమాయ యని నిశ్చయించినమాట మఱచిపోయితినేల ఏది యెటులయిననేమి. ఈ గిరిశిఖర విశేషంబు లరసెదంగాక.

అని యనేక ప్రకారంబులఁ దలంచుచు బయలువెడలి యప్పర్వత శృంగ శృంగాటకంబునం బర్యటనంబుఁ గావింపఁజొచ్చెను. అట్లు తిరుగుచుండ నక్కొండ ప్రక్క మిక్కుటమగు వేగమున గొప్ప చప్పుడు లుప్పతిల్లం జెల్లుకొను వెల్లువంబోలె బాగ ఘోరంబై గాలివిసరఁజొచ్చినది. త్రిశూలధారులును విభూతి రుద్రాక్షమాలికాలంకృతులు గాలశకాంక శేఖరులు నగు పురుషులు కోటానకోటులు దాటియారుతవలె నా గాలిలోఁ గొట్టుకొని పోవుచుండిరి తుదమొదళ్ళు లేక యేకరీతిగా విసరుచుండెను ఆ బలవన్మారుత ప్రవాహములో నా పురుషులు కట్టెలయట్టుల గొట్టుకొని పోవుటఁ గాంచి బలభద్రుండు విస్మయ సాధ్వసంబులు చిత్తంబు తల పెట్ట నయ్యో! ఈ గాలి సోకినంత సర్వనాశనమైన నెగిరిపోవుదు. ఈ గిరిని సోకకుండ నొకదండగాఁ బోవ్వ నున్నది క్రమక్రమముగా దీనిమీఁదికి వచ్చునేమొ. వచ్చినచో నేనీగాలితో న్నేఁ తిమో

పింజమువలె నెగిరిపోవుదును. ఇంక బ్రతుకెక్కడిది. ఈ శైలమున సుఖముగా సుందమనుకొన్న నీ యుపద్రవము తటస్థించుచున్నది. అన్నా ! స్వర్గమునకుం బోయినను నిడుములు నన్ను విడువవు కాఁబోలు నని విచారించుచుండ నా గాలి కొంచెము దూరముగా మఱియొకచెప కదుగుచున్నట్లు కనంబడినది.

అతండప్పుడు కొంత సంతసించుచు మఱియొకమూలకు పోయి యచ్చటి విశేషములు చూచుచు నరుగుచుండ నొక్కచో రత్నసాను కవాటమండితంబైన ద్వారమున నలంకరింపఁబడిన గుహయొకటి కనంబడినది. ఆ ద్వారముఖస్థగితరత్నరుచిని చయములు కన్నులకు మిరుమిట్లు గొలుపఁ బలుతెఱంగుల వెలుఁగుచుండు నతం డతి సాహసముతో నా గుహలోఁ బ్రవేశించి నడుమఁ జొచ్చెను. పెక్కేల ? అందుగల వింతలు వైజయంతమున నైతము లేవని చెప్పవచ్చును. జనశూన్యంబైన యిక్కందరాంతర మిట్టి యలంకారముస భాసిల్లుటకుఁ గారణమేమియో యరసెదంగాక యని పోవఁబోవ నొకచోటఁ గళ్యాణమంటపము కనంబడినది. నవరత్న కల్పితములైన స్తంభములచే శోభిల్లు నా మంటప మధ్యభాగమునఁ బెండ్లిపీట వేయఁబడియున్నది. దాని ముందర వివాహ మంగళకృత్యములకుఁ గావలసిన సామగ్రియంతయు సవరింపబడి యున్నది. వధూవరులు ధరింపఁదగిన రత్నభూషాంబరము లద్భుత దీప్తిదీపము లగుచుండ నొక కనకపాత్రంబున సమరుపఁబడియున్నవి. శ్రద్ధ్యాంపవాచక కలశములు రసాలకిసాలాచ్ఛాదితములై యున్నవి. ఆ సామగ్రియంతయుఁ జూచి బలభద్రుండు ఓహో ! నాకుం గన్నులు కలిగినందులకు నేఁడుగా సాఫల్యమైనది. మనుష్యుల కెన్నడైన నిట్టి యద్భుత విషయంబులఁ జూడ తటస్థించునా ? ఇందుగల యొక రత్నమునకుఁ భూలోకమునంగల సంపదయంతయుఁ దులకాదు. నేను పూర్వజన్మమున సుకృతమేల చేసితిని. మా తమ్మునికిఁ జెల్లెలికి నిట్టి వింతలంజూచు భాగ్యము లభించినదికాదుగదా ! నేనుబడిన బిలములో వారును బడినచో నిచ్చటికి వత్తురు మేము కలిసియే యిట్టి వింతలం జూచినచోఁ జెప్పనేల ? ఈ మంటపము దేవతలు పెండ్లియాడు కళ్యాణమంటపము కాఁబోలు. ఇప్పు డెవ్వరికో పెండ్లి చేయుటకై సర్వ సన్నాహములు చేయఁబడి యున్నవి. అదియు నా కన్నులం బడినచోఁ గృతార్థుండ నయ్యెదను.

అని తలంచుచున్నంతలో నతనికి మంగళవాద్య ధ్వనులు వినంబడినవి "ఓహో ! పెండ్లివా రిచ్చటికే వచ్చుచున్నారు కాఁబోలు ! నన్నుఁజూచి శపింతురు గదా, ఏల శపింతురు ? నేనేమి తప్పుజేసితిని. పోనిమ్ము కానున్నది కాకమానదు. ఇది యంతయు నా ప్రయత్నముననే వచ్చినదా యేమి ? యని తలంచుచు వారిరాక నెదురుచూచుచుండెను. అప్పుడా దరీమందిరమునుండి కొందఱు పురుషులును స్త్రీలును దివ్యమాల్యాంబరాభరణాదులు ధరించి ముందర మంగళవాద్యములు మ్రోగుచుండ

పదియాఱేండ్ల ప్రాయముగల పెండ్లికూఁతుం బల్లకిలో నెక్కించుకొని యచ్చటికి వచ్చి యా మంటపముపై విడిసిరి.

విష్ణుమంగళ విగ్రహము గల యా పెండ్లికూఁతుంజూచి బలభద్రుఁడు మోహాగ్నిదాహసంతప్తుఁడయ్యె. ఆహా! ఇయ్యంగనాగం బెండ్లియాడిన వానిదిగదా జన్మము. వాఁడు పూర్వజన్మమున నెట్టితపంబులఁ గావించెనో? ఎట్టి దానధర్మముల నాచరించెనో! ఎట్టి పుణ్యకార్యంబులం జేసెనోకదా! కాకున్న నిట్టి చక్రవాకస్తని నిట్టి సుందరాంగితోఁ బెండ్లియాడఁగలుగునా! ఛీ! మనుష్యలోకముకన్నఁ బాడులోకమింకయుం లేదు. భూలోకమునం గల రమణీమణుల సోయగమంతయుం గలిసినను నీ కలికిమిన్న నఖాంచలమునకు సాటిగాదు. ఇసిరో! మేము చక్రవర్తులమనియు సార్వభౌములమనియు గర్వించు నృపతుల యైశ్వర్యమంతయు నీకాంతారత్నము కనిష్ఠికాంగుళీయకరత్నమున కెనగాదు. ఇట్టి జగన్మోహినిం బెండ్లియాడు పురుషుఁ డెంతవాఁడో? ఎట్టి సోయగముగలవాఁడో! యెట్టి యైశ్వర్యము గలవాఁడో! చూచి వినోదించెదంగాక! అదియే నా జన్మమునకుఁ జాలునని తలంచుచు నంతోషమూల నొదిగి యా వింతలం జూచుచుండెను.

అప్పుడు వారిలోఁ బురోహితుండు గురుపీఠంబునం గూర్చుండి ముహూర్తము సమీపించుచున్నది. పెండ్లికొడుకుం దీసికొనిరండు. సంకల్పము జరిగించవలయునని పలుకఁగా నచ్చటివారి చూపులెల్ల బలభద్రునిపై వ్యాపించినవి. పిమ్మట నతఁడే యతఁడే యను ధ్వని యొకటి బయలువెడలినది. అప్పుడు బలభద్రుడు బెదురుగదురఁ దెల తెలఁబోయి చూచుచుండెను. అంతలో నిరువురుకాంత లతని చెంతకువచ్చి చేతులుపట్టుకొని రమ్ము రమ్ము నీవు పెండ్లికొడుకవైతివి. మంగళస్నానము చేయింతుమని పలుకఁగా నతం డానందసాగర నిమగ్నహృదయుండై యేమియుం దెలియక యేమియుం బలుకనేరక వారు చెప్పినట్లు చేయుచుండెను.

ఆ యువతు లతని దీసికొనిపోయి పన్నీట స్నానము చేయించిరి. మఱి కొందరు సుందరులు తడియొత్తిరి. కొందఱు ధూపమువైచి తలయార్చిరి. ఇంకొకరు నూత్నవస్త్రమాల్యానులేపనాభరణాదుల నలంకరించిరి. పురోహితుండు ఫలయుక్తంబగు తాంబూలంబు జేతికిచ్చి తీసికొనిపోయి వివాహవేదికా పీఠంబునం గూర్చుండఁబెట్టి పెట్టిదముగఁ దూర్యనినాదములు మ్రోయుచుండ సంకల్పముఁజేయించి యథావిధిఁ బుణ్యాహవాచనపూర్వముగా వైవాహిక మంత్రంబులు పఠించుచు నయ్యంచముఁడిని వరుపజ్జను నుంపించి పాణిగ్రహణవిధి జరపించెను. పిమ్మట నతం డా కొమ్మ కంఠమ్మున మంగళసూత్రంబు ఘటియించెను. తరువాత వారిరువురు ముత్తెములతోఁ దలంబ్రాలు పోసికొనిరి. అట్టి సమయమునం నతని డెందమునం గల యానందం బెట్టిదని చెప్పుటకు జిలువఱేనికైన శక్యంబుగాదుగదా! పిమ్మట నా పౌరస్త్రీలు నతని బట్టిబట్టించి వారెల్ల మెల్ల మెల్లగా వచ్చినదారింబట్టి యాకంచనాంతరంబున

కరిగిరి. అప్పుడు బలభద్రుండు పెసఁ జెమ్మటలు గ్రమ్మ సిగ్గునం దలవాల్చి తన ప్రక్కనిలిచియున్న యజ్జవరాలి సోయగము పలుమాఱు చూచుచు మోము చెన్నుఁ జెక్కులఁ దళుక్కు నుదురుసొరుఁ గైవారము సేయుచుఁ బల్కరింపఁబోయి యశక్తిక వెలుంగురాక తలయూచుచు నాచిగురుఁబోఁడి చేయిపట్టుకొని యా మంటపము దిగి భాగముగా బదియడుగులు నడిచెను.

అందొక యుద్యానవనము నందనమువలె వారి కన్నులకు విందొనరించి నది. వింతలపై వింతలు గనంబడుచుండ నత్యంత సంతోష సాగరమున నీదులాడుచుఁ దన పూర్వ వృత్తాంతము మఱచి యత్తరుణీలలామ చిటికెనం బట్టికొని కొంతతడ వత్తోటలో విహరించెను. తరువాత నా నాతిని మాటలాడింపదలచి యొక లతామండప మునఁ గూర్చుండి యింతీ! నీ పేరేమి? ఎవ్వరి కూతురవు? ఈ లోక మెయ్యది? నీ వృత్తాంతము వ్రాకుచ్చి నాకు వేడుక నొనరింపుము. నీ మృదుమధుర సంభాషణము లాలింప మదీయ శ్రవణంబులు సంతసము జెందుచున్నవి. సాభిప్రాయముగాఁ బలికిన నచ్చిలుకలకొలికి కలికిచూపు లతనిపైఁ బరగించుటయేగాని యేమియుఁ బ్రత్యుత్తర మిచ్చినదికాదు. అప్పు డతండు సందియమందుచు నీ యోషామణికి నా భాష తెలిసినది గాదా? లేక సిగ్గునం బ్రత్యుత్తరమిచ్చినదికాదా! అహహా! నా చరిత్ర తలంచుకొనిన నబ్బురమిట్టిదని తలఁపశక్యముకాదు. నే నెవ్వండ నీ జవ్వని యెవ్వతె? ఈ గుహ యెక్కడ? క్రొత్తవాఁడనగు నన్నుఁ బరికింపక నాకీ కన్యకం బెండ్లిచేయుట యెట్టిది? నే నిచ్చటికి వత్తునని యంతకుమున్న వీ రెఱుంగుట యేమి? ఇది యంతయు నిక్కువమే! కాదు కాదు. కలయైయుండవచ్చును. అసంగా! ఇట్టి నెలంత నాచెంతఁ బత్నిగా నిలిపిన భగవంతుని యుపకృతి యెంతయని కొనియాడుదును. దీని హృదయముఁ దెలిసి విహరింపవలయును. అనుకూలముగానే యున్నట్లు తోఁచు చున్నది. చిటికెనవ్రేలి యుంగరముల మార్చిన సంగీకరించినదికాదా? మఱియు నే నెటకరిగిన నటకు నంటివచ్చుచుండుటయు ప్రీతికి సూచకమే. మాటాడకున్న నేమి? శృంగారలీలలు వెలయించి సిగ్గు మాయఁజేసెదఁ గాక యని తలంచుచు నల్లన నప్పల్లవ పాణి యధరపానకంబు గ్రోలంగను నుంకించు సమయంబున మున్ను గాంచిన గోను దయ్యము చప్పుడు వినంబడినది.

ఆ ధ్వని విని యతం డదరిపడి బెదరుతో నలుదెసలం బరికింప నొకపెద దాపుననే యుద్యానపాదపంబుల మొదలంట నూడనెగర జిమ్ముకొనుచు నా ఝంఝా మారుత ప్రవాహము వడివడిగా విసరుచుండెను. దానిం జూచి యతండు బెబ్బులిం గనిన సారంగము తెఱంగున నంతరంగమున జడియుచుఁ గర్తవ్యము దెలియక యా కలికి చేయింబట్టుకొని రెండవదెసకుఁ బరుగిడ దొడంగెను.

అంతలో నా ఝంఝామారుతం బాక్రమించి యుద్యానతరులతా వితతితోఁ గూడ నా దంపతుల దూదిపింజలవలె నెగరజిమ్మినది. బలభద్రుం డొకసుడి విసరునం

[illegible] యంత [illegible] జొప్పొకుంబోలె గిరగిరం దిరుగుచు [illegible] ప్రస్తరంబుభంగి గాలివిసరున నెగిరి [illegible]

[illegible] కన్నులుదెరచిచూచి యతండు విస్మయము [illegible] విరివివచ్చినదె! అయ్యారే! ఆ [illegible] సన్నుటి [illegible]యసుమాట మఱచి పలవరించు [illegible] సూర్యోదయమగుచున్నది. మా [illegible] నున్నాను. నిద్రబోవనిదే [illegible] బిలములోఁ బడినపిమ్మటగదా యా [illegible] అది కల [illegible]. [illegible]గాదు. మహామాయ [illegible]యున్నది. అని పలుగతులఁ దలంచుచుఁ దమ్ముడా! కృష్ణా! [illegible] నలుదెసల దిరుగఁజొచ్చెను.

అప్పటికి తరుప్రకిందఁ బరుండియున్న తమ్ముని౦జూచి చేరఁజని పేర [illegible] లేవనెత్తుటయు నతఁడు కన్నులు నులిమికొనుచు హా! ప్రేయసీ! హా! ప్రేయసీ! యని పలవరించుచు లేచి [illegible]. బలభద్రుఁడు వెఱగుపడుచుఁ దమ్ముడా! ప్రేయసి యెవతె? కన్నులువిప్పి చూడుము మన సుభద్ర యేదని యడిగిన నతండు అయ్యో! ఎంతమోసము! ఎంతమోసము! అటువంటి కలువకంటి నా వంటి [illegible] దక్కునా? ఆహాహా! యేమి చక్కదనమురా అన్నన్నా! యేమి శృంగారమురా అయ్యారే! ఏమి లావణ్యమురా! యని యూరక పలవరించిన బలభద్రుఁడు [illegible]గా లేపి తమ్ముఁడా! ఇటు చూడుము కన్నులం దెఱవుము. సుభద్రయేది? ప్రేయసీయని పలువరించుచున్నావు. అది యెవ్వతె, నీ వృత్తాంతము [illegible] తెరపి దెచ్చుకొని యన్న కిట్లనియె. అన్నా! నేను గల [illegible] నిట్లనుచున్నాను.

ఇటువంటి వింత లెన్నఁడును చూచియు వినియు నెఱుంగను. దైవమాయ [illegible] నీవు నిన్నటి రాత్రి పాతాళబిలములోఁబడి యార్త ధ్వనిలో [illegible] గదా! ఆ రోదన విని నేనును సుభద్రయు వెంటనే బయ [illegible] నీవు పడిన బిలములోనే పడితిమి. నీ వెందు పోయితివో మాకుఁ దెలి [illegible]. [illegible] బడినదని మాత్రము నాకుఁ దెలియును. పిమ్మట నేమనదో [illegible] నా కథ [illegible]. అటుపడి యా బిలములో [illegible] క్రిందికి [illegible] లేక యల్లెన్ని [illegible] కొంతిననో [illegible] ప్రదేశమునఁ బడి [illegible].

మేనిలో జవసత్వము లేమియుం దరుగలేదు. నిద్రలేచినట్లు లేచి యా పట్టణ మెయ్యదియో చూచెదంగాక యని పురాలి ముఖముగా నడువ దొడంగితిని. అది పగలో రాత్రియో చెప్పఁజాలను. సూర్యుండు కనంబడలేదు. వెలుఁగు పెద్దగా నున్నయది. ఆ పట్టణంబునంగల సౌధముల తీరీ రీతినున్నదని చెప్పుటకు నా తరము గాదు. అన్నియు హాటక రత్న ఘటితంబులే కాని పాషాణదారు నిర్మితములు గావు అది స్వర్గము కావచ్చును ఆ పురిలో వీథింబడి నడుచుచుండ మేడలలోని సంగీత నాదంబులు కర్ణపర్వము గావించినవి. మనసు పరవశమై పోయినది. అందుఁగల జనులు కడురూపవంతులు నన్నెవ్వరును బల్కరించలేదు. నేను పట్టణము నలు మూలలు దిరిగితిని. పోయిన వీథియుఁ బోవలసిన వీథియు నాకు గురుతు తెలియ లేదు. వేరొక మూలకుఁబోయి చూచినంత నా ప్రాంతమున నొక ప్రవాహము వాయు వేగముగాఁ బ్రవహించుచున్నయది. దానిలో శంఖచక్రగదా ధనుర్ధారులను దులసీమాలాలంకృతులునగు వైష్ణవులు కొట్టుకొని పోవుచుండిరి. ఆ ప్రవాహమున కును వారికిని దుదియు మొదలును గనంబడలేదు. ఆ ప్రవాహము పొంగుచున్నట్లు కనంబడినంత నేను భయపడుచు మఱియొక మూలకుం బారిపోయితిని.

ఒక వీథిలో నడుగుచుండ నొక సౌధములో మంగళఘోషములు వినంబడి నవి. శుభ కార్యము జరుగుచున్నదని తలంచి నేనా లోపలికిఁబోయి తొంగిచూచితిని. వివాహ వేదిక యందుఁ బీటలువైచి పెండ్లి చేయుటకు సర్వసిద్ధము గావించియుందున్న వారెల్ల బెండ్లికుమారుని రాకకై యెదురు చూచుచుండిరి. నన్నుఁజూచిన వారెల్ల సంభ్రమముతో నదిగో పెండ్లికొడుకు వచ్చినాఁడు కార్యము జరిగింపుఁడుజరిగింపుఁ డని కేకలు వైచిరి. అందులకు నేను వెఱఁగుపడి చూచుచుండ నన్నుఁదీసికొనిపోయి మంగళ స్నానములు చేయించి పీఁటలపై గూర్చుండఁ బెట్టిరి. వారికిని నాకుఁ బ్రశ్నో త్తరము లేమియు జరిగి యుండలేదు. అంతలో బంగారుబొమ్మ యనందగు పొన్ని కొమ్మను దీసికొని వచ్చి నా ప్రక్కం గూర్చుండఁ బెట్టి వివాహ విధి నిర్వర్తించిరి. నేనా చిన్నదానికి మంగళసూత్రము గట్టితిని. తలఁబ్రాలు పోసుకొంటిమి. దాని బ్రాయము పదియాఱేఁడు లుండును. రూపము వర్ణింప సహస్ర ముఖుఁడైనను జాలఁడు. అన్నా! నీతో నేమని చెప్పుదును.

ఉ. కన్నులు గల్వరేకులు మొ * గంబు గళానిధి మేని దాల్పదా
వన్నె పసిండి జక్కవల * పంపరడించు గుచద్వయంబహో
సన్ననిదోసు ముత్తెముల * బోలు రదాళి మదాళి కైశ్యము
న్నన్న ? గణింప శక్యమెత * దాకృతి నీయగ బద్మధాతకున్.

అప్పుడే మా యత్తవారు మారిపించి దెబ్బలు పట్టించిరి. పిమ్మట మంత్రి యేనుఁగుపై నెక్కించి యూరేగించిరి. ఆ వినోదము లన్నియుఁ గలలో వార్తలని నీకు సంక్షేపముగాఁ జెప్పుచుంటిని. ఆ పెండ్లి వేఁడుక మొగము నొకవాని

[illegible]పఁ బదివత్సరములు పట్టును. ఆహా! తలంచుకొనినఁ గంపము [illegible]పుట్టుచున్న[illegible] [illegible]ము. పసుఁగు మీదఁ గూర్చుండి యారోగింపు చుండుచున్న [illegible] నున్న వారంనలు నేమైరో తెలియదు. మేమిరువురము మాత్రమే యుంటిమి. అప్పుడా చిన్నదాని లజ్జయుడుగ మోమెత్తి పల్కరించితిని. సిగ్గుచే [illegible]. [illegible] మందహాస విలోకనాంకురములు నాపైఁ బ్రసరింపఁజేయుచు [illegible] సూచించినది. అప్పుడు నేను మోహవివశుండనై కౌఁగిలించుకొన యత్నింపు చున్నంతలో నా హేతు దంతావళ మా ప్రవాహము దాపునకుఁ బోయినది. దానికి మావటీఁడు లేఁడు. మేమేమి చేయుదుము. ఎంత యదలించినను దిగినది కాదు. ఆ ప్రవాహము సింగిపోతవున నుప్పొంగి మస్మృత్యముఁ జేసికొనినట. [illegible] మూలముం గొట్టుకొని పోయితిమి. అంచొక పెనుమీను [illegible] నన్ను [illegible] ఆ [illegible] వచ్చి యిచ్చటఁ బడితిని. వతస వ్యథచేఁ గన్నుల మూసికొనియుండ నింతలో నీవు వచ్చి పిలిచితివి. ఇదియే నా వృత్తాంతము. ఇది కలయో [illegible] నిక్కవమో నీవే యూహించి చెప్పుము. ఇదిగో యా మనపతి చిటికెన వ్రేలి యుంగరము నా వ్రేలనున్నది చూడుమని పలికి యూరకుండెను.

అతని చరిత్రమంతయు విని బలభద్రుఁడు [illegible] [illegible]పై వ్రేలిడుకొని యొక్క నిమిషము ధ్యానించి అయ్యారే! యిట్టి చిత్రముల కథల యందును విని యెఱుంగము. ఇది యేమి మాయయో తెలియదు. తమ్ముడా! నా కథయు నీ కథనే పోలియున్నది. చెప్పుకొనిన దుఃఖమే కాని [illegible] లేదు. దాని మాట యట్లుండనిమ్ము. మన చెల్లె లేమైనది? ఈ యడవిలో నెందైన మన కొఱకుఁ [illegible] చున్నదేమో వెదకుదము అని పలుకుచు వరసితోఁ గూడ నయ్యడవిలో సుభద్రా! యని పిలుచుచుఁ దిఱుగఁజొచ్చిరి.

ఇదిగో మహా పాపాత్ములాల [illegible] [illegible] నొందితిని. [illegible] రండు అని ధ్వని యొకటి వినంబడినతోడనే [illegible] వారా [illegible] నవ నరిగి యొక [illegible]లో నున్న సుభద్రం గని [illegible] కౌఁగలించుకొని ముద్దు చెల్లెలా! నిన్నుఁ [illegible] [illegible] నీ [illegible] తివి? నీవు [illegible] బాలాళ విలపుటతోఁ [illegible] గదా! [illegible] వచ్చి తివి! నీ కే[illegible] వింతలు గనంబడినవి [illegible] తిమి. వానినె[illegible] [illegible]వకాశముగాఁ [illegible] [illegible] మని యడిగిన [illegible] [illegible] [illegible] నీని [illegible] ధ్యా[illegible] యల్లన [illegible].

అన్నలారా! [illegible] [illegible] [illegible]
[illegible]
[illegible] సరోవరము [illegible] [illegible]

తదళములుం గలిగిన కాంచన సరోజములచే దీపించుచు నా తటాకమెంతేని ఒప్పి యున్నది. ఆ తటాకములోఁ బడలనాయాసము బాయ నేను స్నానముఁ జేసి మణిసోపానముల వెంబడి [illegible] పలుదెసలుం బరికించితిని. అంతయు బయలుగాఁ గనంబడినది. అంతలో నద్భుతమైన తేజ మొకటి కన్నులకు మిఱుమిట్లు గొల్పుచున్నది. అది తీక్ష్ణమైయున్నను మనోహరముగా నున్నది. ఆ తేజమునకు జన్మస్థానము యేదియో తెలిసికొన దలంచి తదభిముఖముగాఁ గొంతదూరము పోయితిని. అక్కడనొక యగ్నికుండ మున్నది. అందుండి యగ్నిజ్వాల [illegible] వెడలుచున్నది.

విస్ఫులింగములు [illegible]తో నాజ్వాల యాకసమునకు నతి వేగముగాఁ బోవుచుండెను. అందు [illegible] పిల్లలఁ జంకనిడుకొనిన స్త్రీలు వేలకొలఁది మిణుగురులవలె నెగిరిపోవుచుండిరి.

మఱియు నొక విచిత్ర[illegible] ఆ యగ్నికుండ మొకచోట నిలువక నలుమూలలు తిరుగుచున్నది. [illegible] పర్వతమైనను భస్మము కాకమానదు. అది నా వెనుక వచ్చునేమో యని [illegible] నేనందుండి మఱియొక దెసకుఁ బోయితిని. ఎట్టి సమయ మందైనను [illegible] గదా! ఆ జ్వాలయు నాకుదూర మగుచుండ సంతసించుచు నే [illegible] గనంబడునేమో యని సంచరింపఁ దొడంగితిని. [illegible] సౌధం బొకటి గన్నులపండువు గావించినది. [illegible] నా [illegible] దాని నేను [illegible] యని నిశ్చయముగా మేడపై కెక్కితిని.

అందు హంసతూలి [illegible] యొక సౌధ [illegible] పురుషుండు నిద్రించుచుండెను. అన్నన్నా! [illegible] సంత సరుంధతి [illegible] అహో! ఆ [illegible] నాసలు నా చెక్కులు [illegible] నా తేజముఁ [illegible] కించినది [illegible] మనోహరి [illegible] దానింటోఁ [illegible] చూచుచున్నంత స్వాంత [illegible] శృంగార రసం [illegible] అమ్మం [illegible] నా మేన సాత్త్విక వికారము [illegible] ఆ [illegible] మఱియు వికార ప్రకారం [illegible] లేచి శయ్యపైఁ [illegible] నాసు నన్ను జేసెను.

అప్పు [illegible] నాయన సెజ్జకడకుం బోయి నిలువం బడితిని. [illegible] శయ్యపై [illegible] లాగుకొని తొడలపై

నిడుకొని మోము ముద్దాడుచుఁ దన యుంగరము నా ప్రేరిడితి నా యుంగరము దన
వ్రేల నిడుకొని యెద్దియో సంభాషించు నభిప్రాయము సూచించు చున్నంతలో హా!
యెంత కష్టము! సోదరులారా! పైసఁ జెప్పవలెను గదా? అని పలుకుచు మూర్ఛ
పోయినది. అప్పుడు వారిరువురు నొండొరుల మొగములు చూచికొనుచు సుభద్రను
సేదదీర్చి చెల్లీ! నీవు పైసఁ జెప్పనక్కఱలేదు. మాకు బోధపడినది. మనము
మువ్వురము నొక్కటియే యెక్కితిమి. ఇది యథార్థము కాదు మహా మాయ.
దీని కొలఁదిఁ జింతింపవలసిన పనిలేదు. ఏ బద్ధి యానందముతో నున్న సమయ
మున యెదట నీవుఁ గనబడిన యగ్నిజ్వాల నన్ను మిథ్యాత్వముఁ జేసికొనినది. నీ
పందులోఁ బడ తటప్పిస్ఫురణంబున నెగిరి జాఱిపడ నన్ను మఱిచి. ఇదియేనా నీవు
చెప్పునది యని యడిగిన నప్పుడతి వెఱగుపడుచు అన్నలారా! దీని మీరెట్లు గ్రహిం
చితిరి? వింతగా నున్నదని యడిగిన వారు తమ వృత్తాంత మంతయుం జెప్పి యంతయు
నొక్క పోలికగా నుండుటచే గ్రహించితిమని పలికిరి.

అప్పుడు సుభద్ర తలయూచుచుఁ దెలిసినది తెలిసినది. ఇదియే భగవన్మాయ.
దీనిని దేవతలు సైతము తెలిసికొనఁ జాలరు. మనమెట్లు తెలిసికొందుము. ఇఁక బుద్ధి
గలిగి మన యింటికిం బోవుటయే యుచితము. ఆ సంచియములు దొరికినవియా? యని
పలికిన విని వారిరువురు అవును దైవమాయ వలన వెలితి సెనయుండి కాలమువంటిది.
దీనిని మనము తెలిసికొనలేము. ఇంటికిఁ బోవుటకు సమ్మతించిరి. అప్పుడు వారు
గుఱ్ఱము లెక్కి స్వదేశాభిముఖులై యరుగుచు సాయంకాలమున కొకపల్లెం జేరిరి.
తాము చూచిన విషయములు మహా మాయయని తలంచియు వారు మోహావేశమున
జేసి హృదయంబున దయితాకారంబుల ధ్యానింపుచు విశ్రాంతి పడుచుండిరి.
అందు బలభద్రుండు దాను జూచిన విషయములు పర్వత శిఖరము మహామందిరము
కళ్యాణ మంటపము క్రీడావనము దాను వెండ్లియాడిన చేడియను జిత్రపటంబున
వ్రాసి కృష్ణునికిఁ జూపుటయు నతండును తాను పెండ్లియాడిన చేడియను విచిత్ర
పటము హాటక సౌధము మత్తగజము ప్రయాణములో నగరవి పటంబున వ్రాసి
యన్నకుఁ జూపించెను. మఱియుం గావి సుభద్ర తన భర్తను పాణిగ్రహణమును అగ్ని
జ్వాలను వ్రాసి వారికిఁ జూపినది. ఒండొరులు వ్రాసిన చిత్రరూపుల నొండొరులు జూచి
విస్మయము జెందుచుండిరి. ఆ పటముల వారు నతరము హస్తములయం దుంచుకొని
యా విషయములనే తలంచుకొనుచు యున్నట్టు కిరవఁ గొన్ని పయనములు సాగిం
చిరి. అని యెఱింగించువఱకు సమయ మతిక్రమించుటయు మణిసిద్ధుండు తత్కథఁ
విస్మృతమాని తదనంతరోదంతము పై మజిలీ యం దిట్లని చెప్పదొడగెను.

ముప్పది యొనిమిదవ మజిలీ కథ.

గోపా: మను మట్లు వారు స్వదేశమునకు వచ్చిరి. గోపకుమారుల్కొ యరుగు

[illegible]

క. ఒకచేఁ గన్నెముగాని వే
రొకచేతం జిత్రపటము • లూనికనుచు నం
గకములు పులకింపఁగ వలఁ
చి కొనుచు నేసదువ తద్వి • శేషములెల్లన్.

అట్లు కొన్ని పయనములు సాగించి యొకనాఁటి సాయంకాలమునకు మధుమంత మను పట్టణమునకుం జని యందుఁ బాంధులు నివసింప నియమితంబగు సత్రమున బసఁజేసి భోజనాది కృత్యంబులు నిర్వర్తించి తమంచికోదిపైఁ గూర్చున్న వారింజూచి యందుఁ గొందఱు విద్యార్థులిట్లు సంభాషించుకొనిరి.

ప్రథముఁడు— మిత్రమా! వీరిం గంటివా? వీరి యాకార భేదములు గనుగొనుట కడుదుర్ఘటము సుమీ!

ద్వితీయుఁడు— వయస్యా! సత్యమే. వీరు సోదరులు కాఁబోలు.

ప్రథ— సందియమేల. కానిచో నిట్టి యేక రూపత్వ మెట్లు సిద్ధించెడిది.

ద్వితీ— నీ ప్రజ్ఞ చూతము. వీరి జ్యేష్ఠ కనిష్ఠభావము లేర్పరుంపుము.

ప్రథ— నాకుఁగాదు. వీరిం గన్న తల్లిదండ్రులకు సైతము తెలియదనియే నా యభిప్రాయము. వీరు కవలంపిల్లలు గావచ్చును.

ద్వితీ— ఆ రత్నమాల నురంబునఁ దాల్చినవాఁడు జ్యేష్ఠుడుగాఁగనఁ గనంబడుచున్నాఁడు చూడుము.

తృతీ— అది రత్నమాలయే?

ద్వితీ— సందియమేల?

తృతీ— ఎట్లు గ్రహించితివి?

ద్వితీ— అభిజ్ఞను బట్టి —

తృతీ— (నవ్వుచు) అటులయిన నతండు ధన్యుఁడేకదా?

ప్రథ— అవి రత్నములుగాక గాజుపూస లనుకొనుచుంటివా యేమి?

ద్వితీ— కాదు కాదు. వాని శ్లేషవచనములు నేను గ్రహించితిని. నీకుఁ దెలియలేదా?

ప్రథముఁడు— ఓహో! అదియా? తెలిసినది. అతఁడు ధన్యుఁడు కాఁడు. వీనియురముఁ జేరుటచే రత్నమాలయే ధన్యత్వము నొందెడును.

తృతీయుఁడు— ఆ మాటకు మేమును సమ్మతించితిమి కాని "ఆకార సదృశ ప్రజ్ఞః" అను నట్లు వీనుంగూడ నుండవలయుంగదా.

ప్రథముడు— "యత్రాకృతి స్తత్ర గుణావసంతి" అనునట్లు తగిన ప్రజ్ఞ యేల యుండకుండెడిది.

అని మాటాడికొనుచు నా విద్యార్థులు నిష్క్రమించిరి. వారి సంవాదము

బలభద్రుఁడు మాత్రము వినియెను. వారుక ప్రకారము వేకువజామునలేచి ప్రయాణ మగునప్పుడు బలభద్రుఁడు గనంబడమిఁ దల్లడించుచు సుభద్రయుఁ గృష్ణుండును నలుదెసలం బరికించి రాసర ముందరిగెనని నిశ్చయించి యావీడు విడిచి వడివడిం బోవుచు బలభద్రా! యని చీరుచుఁ గొంతదూర మరిగిరి. కాని యతని జాడ నేమియుం దెలిసినదికాదు. ఎదురుపడిన వారి నడుగుచు వడుచుచుండ నెవ్వఁడో యొకఁ డా దారి గన్నెపెక్కి పోవుచున్నాఁడని యొక బాటసారి చెప్పిన నా మాటనమ్మి సత్వరముగా గుఱ్ఱములఁ దోలికొనిపోయిరి. కాని యతండు గనంబడలేదు. అట్లరుగ నరుగ నా దారి చంద్రకాంతమను రాజధానికిఁ దీసికొనిపోయినది. వారావీటిలోఁ బ్రవేశించి బలభద్రు నరయుచుఁ బదిదినములు వసించిరి. ఒకనాఁ డావీటిలోఁ జాటింపు చంత విని కృష్ణుండు తాను బసఁజేసిన యింటియిల్లాలితో "అవ్వా రేపు దివాణములో సభజేయుదు రనుమాట వినఁబడుచున్నది. ఆ సభ యేగురించియో యెఱుంగుదువా" యని యడిగిన నా వృద్ధ యిట్లనియె.

అయ్యా! మా పట్టపురాజు కనకాంగదునకు లేక లేక సువర్ణలేఖ యను పుత్రిక గలిగినది. తదీయ రూపలావణ్యాది విశేషములు వర్ణింపఁ జతుర్ముఖునితరము గాదు. ఆ చిన్నది యిప్పుడు సమారూఢయౌవనయై మెఱుఁగుబట్టిన మరుశరంబోయన మెఱయుచున్నది. అమ్మగువకుఁ దగినవరు నెందునుంగానక స్వయంవరము చాటింపించెను. తన్నిమిత్తముగా రేపు సభఁజేయుచున్నాఁడు. ఆ యోలగమునకు వచ్చిన రాజకుమారులలోఁ దానిచ్చిన ప్రశ్నమునకు సదుత్తరమిచ్చినవానికిఁ దన రాజ్యముతోఁ బుత్రికఁ నిత్తునని ప్రకటించియున్నాఁడు. అదియే యీ చాటింపని యా యవ్వ చెప్పినది.

కృష్ణుండు మఱునాఁడు సుభద్రకుఁ జెప్పకుండ నా సభకుం బోయెను. మఱియు నానాదేశములనుండి కుల వయోగుణ రూప విద్యా విశేషంబుల స్తోత్రపాత్రులైన రాజపుత్రులు పెక్కండ్రుడువచ్చి యా సభ నలంకరించిరి. పిమ్మటఁ గనకాంగ దుఁడు మంత్రిసామంతహిత పురోహిత సహితముగా నా యాస్థానమునకువచ్చి నృపకుమార వారంబుగలయం గనుంగొని తదీయరూప వేషభాషా విశేషంబులకు సంతోషింపుచు నీ ప్రశ్నమును బత్రికాముఖముగా వారికెల్ల దెలియజేసెను.

ప్రశ్న — నిన్నెంద రెఱుంగుదురు ?

దీనికి నిదర్శన పూర్వకముగా సదుత్తరము వ్రాయవలయును. వ్రాసిన యుత్తరమువలన మాకుఁ దృప్తియయ్యెనేని మేమంగీకరింతుము. తాము వ్రాసిన విషయము దృఢపరచుకొనుటకుఁ బిమ్మట నాగరూపముగా సమాధానముఁ జెప్పవచ్చును అని యున్న పత్రికం జదువుకొని రాజకుమారులెల్ల దదభిప్రాయము గ్రహింపలేక బ్రాంతిగొనలేనినిగదా పెక్కండ్రెదెఱంగియుందురు వీరిలో నెక్కుడుమంది యెవ్వని నెఱుంగుదురో వానికే తనసూతుఁ నిచ్చు తాత్పర్యముతో నిట్టి ప్రశ్నమువేసెను.

అట్లెఱింగినందులకు నిదర్శనము మాత్రము చూపవలసి యున్నది. కానిమ్ము మా దేశములో నన్నెఱుంగనివారెవ్వరు ? అవసరమువచ్చినచోఁ దెలియనివారికెల్లఁజెప్పి సాక్ష్యము దీసికొనిరావచ్చును. తక్కువ వ్రాసికొననేల. ఎల్లరకన్నఁ బదుగురు నన్నె యెఱింగినట్లు వ్రాయవలయునని యెవ్వనికి వాఁడే యూహించి కోటియనియు నాలుగు కోటులనియుఁ బదికోటులనియు నిరువదికోటులనియు నేఁబదికోటులనియు నూఱుకోటులనియు నీరీతిఁ దమసంఖ్య పెంచవలయునని తన్నెఱింగిన జనులసంఖ్య దమ చిత్తమువచ్చినట్లెల్ల వ్రాసి యిచ్చిరి. అప్పుడు కృష్ణు డూహించి యీ రాజారక యిట్టి ప్రశ్న వేసియుండఁడు దీనికేదియో కారణ ముండవలయును. నన్నెఱింగిన వా రెవ్వరున్నారు. నన్ననఁగా నస్థిమయమగు దేహముకాదు. నామనస్సని యర్థము. నా మనస్సులో నేమియుండునో నాకుఁగాక యొరుల కెట్లుతెలియును. నామనంబునఁ గోటానకోటుల సంకల్పములు గలిగియున్నవి. అవి యన్నియుఁ గప్పిపుచ్చి కొన్ని మాత్ర మొరులకుం జెప్పుచున్నాను. కావున నన్ను నేనుకాక యొరు లెఱుంగుదురని నిశ్చయించి యీ [illegible] పత్రికలో నన్నెఱింగిన వారెవ్వరును లేరు. నన్ను నేనే యెఱుంగుదును అని వ్రాసెను.

కనకాంగదుఁ డా పత్రికలన్నియు బుచ్చికొని వారి వారి వ్రాతలం బరీక్షించి యొకసక్కెములాడుచుఁ గృష్ణుండు వ్రాసిన పత్రికం జూసి పరీక్షించి సంతసించుచు నెల్లరువిన నమ్మారాపత్రికం జదివి యిట్లనియె. రాజపుత్రులారా ! తన మది తనకేసాక్షి. తన్నుదానే యెఱుంగు నితరులు తన్నెఱుంగరు. ఇదియే సత్యము. మిగుల బుద్ధిమంతుడగు నీ రాకుమారుఁ డామాటయే వ్రాసెను. అదియే నా యభిప్రాయము. మీరందఱు వేషములచే నధికులేగాని విద్యాగంధము గలవారుగాఁ దోఁచఁబడరు. మీలో నొక్కరికేని నీ యూహ తోచినదా ? నేనీయుత్తరమే వ్రాసి ముద్రవేసి యుంచితిని జూడుఁడు. ఇట్లు చెప్పినవానికే నా పుత్రిక నిత్తునని నిశ్చయించుకొంటినని పలుకుచు నప్పుడా ముద్ర విదళించి తాను వ్రాసియుంచిన పత్రికంజూపి చదివి వినిపించెను. దానిలోఁ గృష్ణుండు వ్రాసినిమాటలే యుండెను.

అప్పు డందున్న రాజపుత్రులెల్లఁ గృష్ణుని బుద్ధిబలమును మిక్కిలి కొనియాడుచు నభిప్రాయములతో మాఱుమాటాడక గూఢముగాఁ దమతమ దేశములకు బోయిరి. తరువాత నా రాజు కృష్ణుని సోత్కర్షముగా సత్కరింపుచు నతనిమెడలోఁ బుష్పమాలికవైచి నీవే నా యల్లుండవు. ధరణీమణితోఁగూడ నా పుత్రికను గైకొనుమని పలికెను.

ఆ మాటలువిని యతం డనంగీకారము సూచించుచు దేవా ! మీరు నన్నిండఱిలో బుద్ధిమంతునిగాఁ గణించి గౌరవించితిరి. ఇదియే పదివేలు. నాకుఁ బరిణయముతోఁ బనిలేదు. ఇట్టి యభిప్రాయముతో మీ ప్రశ్నమున కుత్తరము వ్రాయలేదు. దైవవశంబునం జనుదెంచితినని పలుకఁగా నాతని మాటలు పాటింపక కానిమ్ము

...వృ త్తాంతముగాని ఇప్పుడు విడిచికొం పయపేయుదుననని యతని నంపలసు పై
...లను వృషభము లో బస కనపెను.

స్వప్న వృత్తాంతమంతయు సుభద్ర కెఱిగించి చెల్లీ! నాకు నీవు పెండ్లి
సేయుదురట. నా హృదయంబునంగల కలికంకని విడిచి మఱియొక వాల్గంటి నెట్లు
పెండ్లియాడుదును. నాకది సమ్మతముకాదు. మనవారు మనము పోవుదము రమ్ము.
మనయన్న యుండులేదని పలికిన నక్కాలికియు నొక్కింత విచారించి కానిమ్ము,
తొందరయేల. వలదన్న బలవంతముగఁ గట్టిపెట్టెదరా యేమి? మఱి రెండు దినములు
చూచి పోవుదమని సమాధానముఁ జెప్పినది. అవ్వార్త సఖులవలన నెఱింగిన సువర్ణ
లేఖ ఉద్యానవనాంతమునఁ దన ప్రాణసఖియగు సునందయను దానితో నేకాంతముగా
నిట్లనియె.

బోటీ! నా మాట మా తండ్రి కెఱింగించితివి కావుగదా? నీతో నెన్ని
సారులు చెప్పితిని. ఇప్పుడేమి చేయవలయునో చెప్పుము. ఎవ్వడో దారింబోవుచువచ్చి
మా తండ్రిగారిచ్చిన ప్రశ్నమున కుత్తరముఁ జెప్పెనఁట. దానంజేసి యమ్మహారాజు
వానికి నన్ను వివాహముఁ జేయుటకు నిశ్చయించెనఁట. హా! యెంతకష్టమని నిట్టూర్పు
నిగుడించుచుయు నా సునంద యిట్లనియె. యోషామణీ! నీ యభిప్రాయమేమియు
నుచితముగాలేదు. కలలో నెవ్వనినో వరించితిననియు నితరులం బెండ్లియాడనని
చెప్పెడిమాట పాటింపఁదగినదా? పదివేలమందికిఁ దోచని యుత్తరము చెప్పినవాడు
సామాన్యుఁడని యెట్లు తలంచెదవు. దారిం బోయెడువాడుగాక మనకు మేన త్తకొడుకు
లుండిరా యేమి? చాలు చాలు కలలోఁ గన్నవానికొఱకు విచారించెదవేల? వినినవారు
నవ్వుదురసుమీ! యని యోదార్చిన సత్తన్వి యిట్లనియె. పుష్పబోణీ! ప్రజలు
నవ్విన నవ్వుదురుగాక. నేనేమి చేయుదును. కలలోగన్నవానిని పులకసగాఁ బలికెదవు
అది కలయో నిక్కువమో నీకేమి తెలియును. ఇదిగో యిట్టి మనోహరుని విడిచి
యన్యు నెట్లు వరింతునో చెప్పుము అని తానొక చిత్రపటముఁ జూపినది.

అప్పుడు సునంద సుందరీ! దీని నీవు వ్రాసినప్పుడే చూచితి నిందున్న
వాఁడు మిగుల సుందరుఁడగును. ఏమిచేయుదుము. ఎండమావులలోని నీరు తియ్యగా
నుండును. దాహ మిమ్మునన నెట్లు సంపాదింతుము? నీ మనసు నట్లేయున్నచో
అసటయును నవ్వనిత బోటీ! మున్ను బాణాసురుని కూఁతురు ఉషాకన్యక కోరినఁ
జిత్రలేఖ యనిరుద్ధుం దీసికొనిరాలేదా? అదిస్వప్నగత వృత్తాంతముగాదా! అయినను
నా కిప్పుడు వివాహమున కేమితొందర వచ్చినది. ... నా మనోహరుండే ... అట్టివాని ... యున్నని
... ఏమన్నను ... రమ్మని చెప్పినది.

... సునంద సఖీ! ... ... యుండేని నేదియో ... తగిన

వాఁడైన జెప్పు నేమిటికని యొదార్చుచు నల్లన నా సాయంకాలమునఁ గృష్ణుండున్న నెలవునకు వచ్చి యతనిం జూచి విమర్శించి యతని చేతనున్న చిత్రఫలకము పెట్టెతో సంగ్రహించికొని మిగుల సంతోషముతో రాజపుత్రిక యొద్దకు వచ్చి యిట్లనియె. ముద్దియా ! నీవు సంకల్పసిద్ధురాలవు. అన్నన్నా ! యెంత చిత్రము ఎంతచోద్యము వొరోరీ ! కలలు నిక్కము లగుట నేఁడుగా నిశ్చయింప వలసివచ్చినది. ఈ చిత్ర పట మెవ్వరిదో చూచుకొనుము. నీభాగ్యాకృత సుకృతము ఫలించినది. విధి విచిత్ర సంఘటనములు గావించుచుండును గదా యని పలుకుచు నా చిత్ర ఫలకమును జూపించినం జూచి యా చిన్నది వెఱఁగుపడుచు నిట్లనియె.

సఖీ ; నీ మాట లేమియు నా కర్థము కాలేదు. ఏమిటి కట్టాశ్చర్యము నొందెదవు. దీని నెవ్వరు వ్రాసిరి. నిజము చెప్పుమని యడిగిన నప్పడఁతి తరుణీ ! వినుము నీవు కలలో సేవించినవాఁడే వచ్చి మీ తండ్రి యిచ్చిన ప్రశ్నమున కుత్తర మిచ్చెను. అతండు మనుష్యమాత్రుండు కాఁడు. కంతుఁడో వసంతుఁడో జయంతుఁడో కావలయును. నీ వనసట్లు తన్నికటం నీ యుంగర మున్నది అంతయు విమర్శించి వచ్చితివి. నీ వెట్లు పరితపించుచుంటివో యీ చిత్రపటము గరమునం దాల్చి యతండు నీ నిమిత్తము తలమండుచున్నవాఁడు అని యా కథయంతయుం జెప్పిన విని ముప్పిరిగొను సంతసముతో వినిచెవేమీ ! నా ప్రాణవల్లభుఁడే వచ్చెనా ? నా హృదయ తస్కరుని నిజముగా నీవు జూచితివా ? నీవు కలలో నాకిట్లు చెప్పుట కాదుకదా ! మనమిప్పు డేయవస్థలో నుంటిమి. నిజము చెప్పుమని వేడుకొనిన నా సునంద యిట్లనియె.

ఇది కలగాదు. యదార్థము శీఘ్రకాలములో నీ యభీష్టము తీరఁగలదు. మాకుఁ బారితోషికము రాగలదని పలికిన సక్కలికి అయ్యో ముహూర్త మెన్నినాళ్ళున్నది ? అబ్బా ! నీ మాట వినినది మొదలు మేన నెద్దియో తాపము నొందమిన దేమి ? నిమిష మీ బాధను దాళఁగలనా ? నీ పాదంబులకు మ్రొక్కెదను. వాని నొక్కసారి యీ రాత్రి నా యొద్దకుఁ దీసికొని రావలయుఁ గానిచో నన్నచ్చటికిఁ దీసికొని పొమ్ము ఇదియే నీవు చేయు సహాయము. నీవు కడుబుద్ధిమంతురాలవని యనంగ లీలాతరంగితయై ప్రార్థించిన నంగీకరించి యా సునంద యతనిం దీసికొని వచ్చెదనని సువర్ణలేఖ కథయుపాస్తమిచ్చి యప్పుడు కృష్ణుని బసకుంబోయి మాటలచేఁ బరిచయముఁ గలుగఁజేసుకొని యతండు రాత్రి నిద్రించుచుండ మత్తు మందుజల్లి యుచుపురి సఖురాండ్ర సహాయముగాఁ దీసికొని యతని జిన్నయందములపైఁ బరుండ బెట్టి మెల్లన సువర్ణలేఖ యంతఃపురమునకుఁ దీసికొనిపోయి తల్పంబునఁ బండుకొన బెట్టినది

అప్పుడు సువర్ణలేఖ సునందం గౌఁగలించుకొని కొనియాడుచు గృష్ణుని సాఫ్తినముగాఁ జూచి పను మలకింపఁ దల కపించుచు మోము మోమున జేర్చి

[illegible]చుచుఁ డిప్పుడును మోహంబున నుద్దవిడి గౌఁగిలింపఁబోయి బోఁటీ ! ఇది యేటి [illegible] ! పీని నుత్తు వదలించి మేల్కొనఁజేయుము. కాలయాపన సైపనని పలికిన నా సునంద [illegible] ముందుఁబల్లి యతనికిఁ దెలివి గలుగఁజేసినది. అప్పుడతండు కన్నులం దెఱచి నలుమూలల జూచి తన శయ్యయుఁ దనబెంకియుఁ గానని తెలిసి కొని రాచదీపికలచేఁ బట్టపగలుగా నొప్పుచున్న యా శుద్ధాంత మందిర విశేషములన్ని యుం జూచి యది స్వప్నముగా దలంచి అయ్యో నా కిట్టి కలలు వచ్చుచున్న వేమి ? పీని వలస దుఃఖమే కాని సుఖము లేశమైన లేదు. పోనిమ్ము మొన్నటి పౌన్నకొమ్మ [illegible] వచ్చి నా కన్నులం బడిన నీ కల సార్థకమగుంగదా ? యని తలంచుచుండ నా సువర్ణలేఖ సువర్ణలేఖంబోలె మెఱయుచు దివ్యమాల్యాంబరాభరణాదుల ధరించి [illegible]హాసంబగు వేషంబుతో మైపూతలనసలు దెసల నావరింపనల్లనవచ్చి యతనిం గౌఁగిలించుకొనినది.

అతం డాసుందరి గుబ్బతుపట్టి మోహనసాగరంబున మునుంగుచు నోహో [illegible] ! మోహినీ ! నీవా ప్రవాహవేగంబునఁ గొట్టికొని యెక్కడికిఁ బోయితివి ? నన్ను విరహాగ్ని పాల్పడఁజేసి యింత యుపేక్ష సేయ న్యాయమేనాయని యేమేమో యున్మత్తాలాపములు పలికిన విని యక్కలికియుఁ బ్రాణేశ్వరా ! పిమ్మట నేమి జరిగి నదో నే నిప్పుడు జెప్పఁజాలను. దైవ మెట్లు పంచిన నట్లు జేయువారము కదా ! మనకు స్వతంత్ర మెక్కడిది మరల మనము గలిసినందులకే సంతోషింపఁ దగిన దని ప్రత్యుత్తర మిచ్చినది. పిమ్మట నా రాజనందనుం డయ్యిందు వదన సంగీత పరిసంగమునఁ గొంత తడవు సంతసము గలుగఁ జేయుటయు మోహవివశుండై యగ్గ రితం బిగ్గరఁ గౌఁగిలించుకొని యధరామృతంబు గ్రోలెను.

అట్లు వారిరువురు మనమునం గల యభిలాషలు దీర స్మరపార వశ్యంబున సమ బాహ్యాభ్యంతర విశేషంబులఁ గ్రీడించి యలసి సొలసి గాఢ నిద్రావశం వదుం గుటయు నంతలోఁ దెల్లవాఱు సమయ మగుచున్నది. కావున సునంద యతని నెప్పటి యట్ల తీసికొని పోయి మునుపంటిలోఁ బరుండఁబెట్టి వచ్చినది. కృష్ణుండు వాడుక ప్రకారము సూర్యోదయము కాకమున్న లేచి రాత్రి చర్యలన్నియు స్వప్నలబ్ధములని నిశ్చయించి సంతోష విషాద విస్మయంబులు చిత్తంబు త్తల పెట్టఁదన యవయవములు పంపన కస్తూరికాది పరిమళ ద్రవ్యమిళితములై ఘుమ ఘుమాయ మానంబులైయుండ సత్యాసత్య వివేచనము సేయనేరక కలతఁ జెందుచు సుభద్రుం జేరి యిట్లనియె.

చెల్లీ ! వింతలపై వింతలు గనంబడుచున్నవి. మొన్నటి చిన్నది రాత్రి [illegible] వచ్చి ముచ్చటలు చూపినది సుమా ! నా మేని గంధము పరికింపుము. [illegible] గనివిని యెఱుంగము. నేను [illegible]

[illegible] సుమా ! మనమిక్కిం [illegible]

[illegible] రాజు పెండ్లి [illegible]. రహస్యమార్గం

బున నరుగవలయునని బోధించి యప్పుడతని నొప్పించెను. వారు నాఁటి రాత్రి యెవ్వరికి దెలియకుండ నొక యరణ్య మార్గంబునం బడి పానచారులై పోవుచుండిరి.

అస్వస్థుల చిత్తములు తరళములై యుండును గదా ? అట్లు దారి గాసి దాటింబడి పోవుచున్న సమయంబున సుభద్ర 'అన్నా ! మన చిత్తములు పూర్వము వలె మన స్వాధీనతలో లేవు సుమీ ? మన మెక్కడికిఁ బోవలయునో యెక్కడి నుండి వచ్చుచుంటిమో మనకు జ్ఞాపకము లేదు. ఏదియో మఱచిపోయిన వస్తువును వెదుకుచున్నట్లు తిరుగుచున్నాము. నీ కేమైన స్ఫురణ యున్నదా' యని యడిగిన నతండు 'చెల్లీ ! పాతాళ బిలములోఁ బడినది మొదలు మన మదుల కిట్టి వికారము గలిగినది. ఒక్కొక్కప్పు డంతయు జ్ఞాపకము వచ్చును. అప్పుడు నీతోఁ జెప్పవలయునని తలంచి పిమ్మట మఱచి పోవుదును. ఈ సారి యంతయుం జెప్పెదనులే' యని యుత్తరము జెప్పెను.

వారట్ల య్యరణ్యములో మఱునాఁడు సాయంకాలము వఱకు నడిచిరి. జనపదం బెందియుఁ గనంబడినది కాదు. చీఁకటి పడుచున్నదని కృష్ణుండు ముందుగా వడిగా నడచుచుండ సుభద్రయు నోపినంత వేగముగా వెనుక నడువఁ జొచ్చినది. ఒకచోట రెండు దారులు గనంబడినవి. అందు గృష్ణుఁడే దారిఁ బోయెనో తెలియక సుభద్ర నిలఁబడి యన్నా , యన్నా ! యని పిలిచినది కాని యతం డట్టి సమయమున రాత్రి జరిగిన క్రీడా విశేషములఁ దలంచుకొనుచు నడుచుచున్నవాఁడు గావున నాకోకస్వని కేక లేమియు వినబడినవి కావు. పెద్ద దూరము పోవు వఱకు సుభద్ర వచ్చుచున్నదో లేదో యను మాటయు విమర్శింపలేదు. అప్పుడు సుభద్ర కృష్ణుఁ డేదారిని బోయినది తెలిసికొనలేక యుక్కింత సేపు చింతించి దైవము తనకుఁ జూపిన మార్గంబునం బడి నడువసాగినది.

అంతలో లోకబాంధవుఁడు తదీయగమన వ్యథఁ జూచి సహింపని వాఁడుం బోలె పశ్చిమ సముద్రమున మునింగెను. తోడనే తదీయ హృదయ శోకాంధకార మునకు బంధుత్వము నెఱపుచుఁ జీఁకటులు కాటుక పూసినట్లు నలుదెసల నావరింపఁ జొచ్చినవి. అప్పు డప్పడఁతి పడుచు, మృగశూన్యంబగు నమ్మహారణ్యములో గుండె రాయి చేసికొని దారి గనంబడినంత సేపు నడిచినది. క్రమంబునఁ జీఁకటి యతిశయింపుచుండెను. అప్పు డయ్యంతఃపురాన వస్నును మిన్నునుం దెలియని నిలంబడి యయనింపఁ దగిన తావరయుచుండ నా దండ నొక రావిచెట్టు పృథుదళసాంద్రమై శాఖా సమూహంబుచే దెసల నావరించి మార్గమున వ్యాపించియున్నది. అది నివాస యోగ్యంబని యెంచి యా యంచుఁ జొచ్చి తదంతికధరణి దరిగి కరతలంబున నందలి జీర్ణపర్ణంబులఁ దొలగించుచు నొక నెలవరవు పరచుకొని యుస్సురని యట్టూర్చు చు గుడించుచు హస్తోపధానముగా శయనించె. అప్పు డాత్మ వృత్తాంత మంతయు నంతఃకరణగోచర మగుటయు నిటు తలంచెను

అయ్యో! నేను మహారాజు కడుపునఁ బుట్టి యుంటికద సుఖమందక యున్నంతలో దైవమాయఁ దెలిసికొందు నని యేమిటికి దేశాటనముఁ జేయవలయును? చేసితిమిపో దైవము లేఁడని నిందింపనేల? దానినే కదా దైవమాయా మోహితులపై యున్మత్తులక్రియలఁ దిరుగుచుంటిమి. జగంబంతయు భగవంతుని చేతిలో నున్నది. మహామాయను మించినవాఁ డెవ్వఁడును లేఁడు ఊపిరి విడుచుటకైన జనుఁడు స్వతంత్రుఁడుగాడు. ఆహా! ఇట్లని యెఱింగినను గ్రమ్మఱమోహం బావేశించుచుండును. ఏమి చేయుదుము. పరమేశ్వరుని శరణుఁ జొచ్చుటకంటె వేఱొక్క సాధనము లేదు. అన్నదమ్ముల విడదీసి యీ మహారణ్యములో నెవ్వఁడు ప్రవేశపెట్టెనో యాతఁడే యీ యాపద దాటింపవలయు నొరులకు శక్యమా? యని పరమేశ్వరుని ధ్యానించుచుఁ బరుండినది.

బ్రహ్మరాక్షసుని కథ

అయోముఖుండను బ్రహ్మరాక్షసుఁడు చిరకాలము నుండి యా రావిమ్రాను నాశ్రయించుకొని యుండెను. వానికి శివరాక్షసుడు విష్ణు రాక్షసుఁడు నను దూత లిరువురు గలరు. వారితోఁ గూడికొని యానక్తంచరుఁడా యరణ్యములో నున్న జంతువుల నెల్ల భక్షింపుచుండును. దానంజేసి యాయడవి పశుపక్షి మృగాది శూన్యమై యున్నది. ఆ దారిని మనుష్యు లెవ్వరును సంచరింపరు. ఆ యశ్వత్థమునకు మూడు యోజనముల దూరములో నెటు చూచినను జనపదం బేదియును లేదు. నాఁటి రాత్రి బ్రహ్మరాక్షసుని కంటె శివవిష్ణు రాక్షసులు ముందుగా వచ్చి యిట్లు సంభాషించుకొనిరి.

శివరాక్షసుఁడు — అన్నా! మనయజమానుఁ డింకను రాలేదేమి. ఆహార పదార్థములఁ దెచ్చి సిద్ధముగా నుంచితివా?

విష్ణురా — ఇదిగో యీ రాత్రి మందసము జంతుకళేబరములతో నిండించితిని. ఈ దినమున మనుష్య మాంసము గూడ దొరకినది. నేను లేచినవేళ మంచిదే.

శివరా — అట్లనెద వేమిటికి.

విష్ణురా — అన్నా! ప్రతిదినము వీనితో నేను బడెడు నిడుములకు మితి యున్నదా? రాత్రి వచ్చువఱకుఁ బలు విధములగు జంతువులం జంపి తెచ్చి యీ పెట్టె నిండింపవలయును. దానిలో మనుష్య మాంసము గూడ తప్పక యుండవలయు నటఁ. నే నెక్కడఁ దెత్తును. యీ యడవియంతయు పశుపక్షి మృగశూన్యముఁ జేసితిని. వీని వార్త విని మనుష్యులీ దారి నడచుట మానిరి. ఏమి చేసినను నాకుఁ బ్రహారణములే కదా! అన్నా! నా కొకటి చెప్పుము. వీఁడు బ్రహ్మరాక్షసుఁడు నేను విష్ణురాక్షసుఁడను నీవు శివరాక్షసుఁడవు గదా? బ్రహ్మవిష్ణు శివ విష్ణులే

యధికులు. వీనికి మనము పరిచారకత్వము జేయనేల ? వీరి కన్న మన మేమిటికిఁ దక్కువవారలమైతిమి ?

శివరా - త్రిమూర్తులలో బ్రహ్మ దక్కువవాఁడైనను రాక్షసులలో బ్రహ్మ రాక్షసుఁడే యధికుఁడని బేతాళుఁడు శాసనము నిర్మించి యున్నాడు.

విఘ్నరా - బేతాళున కట్టి చట్టము నిర్మించుట కేమి యవసరము వచ్చినది.

శివరా - అతండు సర్వభూత ప్రేతపిశాచ శాకినీ ఢాకినీ రాక్షసాది గణంబులకు సార్వభౌముండు. సేవ్యసేవక న్యాయములో వీరికి వీరికిఁ దగవులు వచ్చినవి. వానినెల్లఁ బరిష్కరింపుచుఁ గొన్ని శాసనములు నిర్మించెను.

విఘ్నరా - అయ్యో ! యెంత మోసము. మన జీవితకాల మెల్ల వీనికి సేవ చేయవలసిన దేనా ?

శివరా - విధాయకముగాఁ జేయవలసినదే.

విఘ్నరా - అక్కటా ! యీ యిక్కట్టు నా కెట్టు తప్పునో కదా ? వీఁడు కుడుచునప్పుడు వేరు వేరు పక్షి మృగాది మాంస ఖండములు పేరులు చెప్పుచుఁ గల్లులో ముంచి నోటికి కందించుచుండవలయును. నడుమ నడుమ మనుష్యమాంసము నంజుకొనఁ బెట్టవలయును. ఈ పెట్టెడు వానిపొట్టం బెట్టుకొనుటకాని యొకముక్కైన నాకు మిగల్పఁడు నా వృత్తికన్న నీ వృత్తియే లెస్సగా నున్నది.

శివరా - నా పని మాత్రము తక్కువదియా ! ప్రపంచములో నున్న భూత ప్రేత పిశాచాదుల వార్తలన్నియుం దెలిసికొని వచ్చి చెప్పుచుండవలయును. ఒక్క నిమిషమైనఁ గూర్చుండుటకు నవకాశ మున్నదియా ? సేవక వృత్తియే కష్టమైనది. ఏమి చేయుదుము ? బ్రహ్మ మనకిట్లు విధించెను.

విఘ్నరా - అదిగో అయోముఖుఁడు వచ్చుచున్నాఁడు. మాటాడకుము.

అని చెప్పుచుండఁగనే యయోముఖుఁడు వియద్గమనంబునఁ బ్రాంతపానప శాఖలు పెళ పెళ విఱుగ నతిరయంబున వచ్చి యచ్చెట్టుపై వ్రాలెను. అప్పుడు విఘ్న రాక్షసుఁడు రక్తమునఁ గాళులు గడిగి చర్మము నందడి యొత్తుచు మనుష్య కేశర చిత చామరంబుల వీచుచుఁ బెక్కుపచారములు సేయఁదొడంగెను. ఆ రాక్షసుఁడు వాతుక ప్రకారము పృథుశాఖాంతరమున నమరింపఁబడియున్న పాషాణ పేటికపైఁ గూర్చుండి పరిచారకులతో నేదియో సంభాషించుచున్న సమయంబున నా మందసము క్రిందనున్న కొమ్మలు నాలుగు పెళ పెళ విఱిగి గుభాలున నా పెట్టెతోఁ గూడ నేలం గూలినవి.

ఆ మందసము సుభద్రకు దాపుననే పడినది. ఆ ధ్వని విని సుభద్ర యదరిపడిలేచి కూర్చుండి యదేమియోయని విమర్శింపుచుండ నా మందసముపైఁగొండ వలెఁ గూర్చుండియున్న రాక్షసుఁడు గనంబడెను ? అప్పుడా చిన్నది ఏమియుం

గోచర మాస్పదియల్లే చూచ్చున్నది. పెదపెనున్న బ్రహ్మరాక్షసుం డాచిగురుం
బోసిం జూచి సంతృప్తి లెగరం చుచు నో హోహో ! నా పుణ్యమేమని జెప్పందగినది.
కుందేలు పంటయింటికే వచ్చి పడినదికదా ! నా పరివారకు లెక్కడును మనుష్యులే
దొరకరని చెప్పుదురు. ఎన్ని మాంసములైనను మనుష్య మాంసమున కెన యగునా ?
నేఁడు నా తపఃఫలము చేతఁ దగిన యాహారము దొరకినదని యుబ్బుచు నోరీ ! నీ
వెవ్వఁడవు ? ఈ కాననము కేమిటికి వచ్చితివి ? పాపము నీవు నాయునికి నెఱుంగవు
కాఁబోలునని పరిహాసముగాఁ బలికిన విని యక్కలికి యతండు బ్రహ్మరాక్షసుఁడని
తెలిసికొని [illegible] చావు నిక్కమమని నిశ్చయించి తెగువయై నిట్లనియె.

మహాత్మా ? నా దేహము నీ కాహారముగాఁ జేసి కృతార్థురాలనని యర్థి
నైనాఁ బలికి మరలఁ గృతార్థుండ నగుదునను తలంపుతో నీ యరణ్యములోఁ బ్రవే
శించి మూఁడుదినముల నుండి యీ వృక్షమును వెదకుచుంటిని. నేఁడు దీని క్రిందికి
వచ్చి కృతకృత్యుండనైతిని. నా దేహము భక్షించి నీ యభీష్టము దీర్చుకొమ్మని పలికి
నది. ఆ మాటలు విని యా బ్రహ్మరాక్షసుఁ వెఱఁగుపడుచు నో హో నీ మాటలు
వినఁగడు చోద్యముగా నున్నవి. లోకములో నే జంతువైనను మరణమునకు వెఱచు
చుండును. తన జీవితమునకు భార్యా పుత్రాదుల నర్పించుచుందురు. జీవితాశ యెట్టి
యాపదలయందును జీవుల విడువదు. నీ రూపముఁ జూతఁ గడువింతగా నున్నయది
కృతార్థురాల ననఁబోయి మార్చితివి. నీ వాఁడు దానవా ? మగవాఁడవా? నీ వృత్తాం
తము వినమాకుఁ గుతూహలమగుచున్నది. మఱి రెండు గడియలు నీ కాయుశ్శేష
మున్నది. నీ తెఱంగెఱింగింపుమని పలికిన నక్కలికి యులికిపడుచు జడిసినట్లు తెలి
యనీయక యల్లన నిట్లనియె.

దేవా ! నేనొక రాజకుమారైను స్వయం కృతాపరాధముగా నింటియొద్ద
నుండక యన్నలతో దైవమహిమఁ దెలిసికొను తాత్పర్యముతో దేశాటనముఁ జేయ
మొదలు పెట్టితిని. నాటంగోలెనన్నియు నిక్కట్టులే యన్నియు నాపదలే యిడుమ
లతో నా యొడలుకాయలు కాచినది. ఒకటి గడిచిన వేఱొకటి తటస్థించుచున్నది.అప్పుడు
మరణమేసుఖకరమని తోచినది. అందులకై యెన్నియో ప్రయత్నములు చేసితిని నా
ప్రయత్నములు కొనసాగినవి కావు. ఏదియో యంతరాయము వచ్చి బ్రతుకు
చుంటిని. అప్పుడు కొందఱు నా యుద్యమము దెలిసికొని నీ కిట్టి తాత్పర్యమేయుండి
నచో నీ యరణ్యములోనికిం బొమ్మని యిందు మీయున్న వృత్తాంతము జెప్పిరి. అప్పుడు
సంతసించుచు నిది యనివార్యము గదా ? యని యిచ్చటికి వచ్చితిని. నా పూర్వ
జన్మ పరిపాకంబున మిమ్ము బొడగంటిని. నా మేను వృథగాఁ గాక గృధ్రములపాలు
గాకుండ మీ యట్టి మహాత్ముల కుక్షిం బడుచున్నది. ఇదియే నాకుఁ బదివేలు. స్త్రీ
వేషముతో దేశాటనము చేయుట కష్టమని పురుష వేషముతోఁ బ్రచ్ఛన్నరుదును. సంసార
మసారమని యెఱింగియే మన పెద్దలు వైరాగ్యము విషయమై తద్దయు బుద్ధులు గర

పిరి పరోపకారముకన్న పుణ్యకారిము మఱియొకటి లేదు. నేనొరులకు నేమి చేయ గలను. వేగముగ నా మేను భక్షించి నన్ను స్వర్గమున కనుపుడు మీకును కాల పుణ్యము వచ్చునని పలికిన విని యా బ్రహ్మరాక్షసుస్స అల్లన నవ్వుచు నిట్లనియె.

పువ్వుఁబోఁడి : మేమెట్టి క్రూరాత్ముల మైనను మాకు మాత్రము కనికరము లేదను కుంటివా : నిన్నుఁజూడ నా కేమియో కాని యక్కటికము జనించుచున్నది. నీ యాయువు దృఢమైనది గదా ? నీవు నా నిమిత్త మీ యరణ్యమునకు వచ్చితివి కావున బూజ్యురాలవైతివి. నిన్ను భక్షించుటకు వీలు లేదు.

శ్లో॥ మహతామపియజ్ఞానాం కాలేనక్షీయతే ఫలం
ఫలస్యాభయదానస్య క్షయఏవనవిద్యతే ॥

అని యున్నది. కావున నీ కభయ మిచ్చితిమి. నీ కామిత మెద్దియో చెప్పుము. తీర్పవలసి యున్నదని పలికిన విని యవ్వనిత డెందము తట తట యొక్కింత తగ్గించుకొని క్రమ్మఱ నిట్లనియె. స్వామీ ! నాకీ దేహము మీఁద నాస లేదు. నాకు మరణమే శ్రేయము కనికరించి నన్ను భక్షింపుఁడు దీని వలన మీకుఁ బుణ్యముగాని పాపము లేదు. ఇదియే మీ కతిథి కృత్యమని యెంతయో నైపుణ్య ముగాఁ బలికిన నా రక్కసుఁడు సమ్మతింపక అమ్మో ! నీ వింత వెఱ్ఱిదానవేమి బ్రతికి యుండిన సౌఖ్యములఁ బొందవచ్చును. చచ్చిన నేమియున్నది. నెమ్మది నెమ్మదిగా విచారించుకొని కామితము దెలుపుము. ప్రీతితో నిచ్చుచున్నానని పలికి యా చెట్టుపైకిఁ బోయెను. పిమ్మట నయ్యువతి యాత్మగతంబున నిట్లు తలంచెను. ఆహా ! ఎందును స్తుతించిన సుబ్బనివారు లేరు. ఎదుటి మనసు కనిపెట్టి మాటాడిన నెట్టివారికి నక్కటికము గలుగక మానదు. మనుష్య రక్తమును బానకమువలెఁ గ్రోలు నీదా వునకు నా మాటలచే నక్కటికము గలిగినది. సమయస్ఫూర్తిగా నన్నిట్టి మాటలాడిం చినవాఁడు భగవంతుఁడు గాక మఱియెవ్వఁడు. దైవమాయ దెలియ నెవ్వరితరము. నా కింక నాయుశ్శేష మున్నది కాఁబోలు. కానిమ్ము. మఱికొంత సేపు వీని యొద్ద వైరాగ్యవృత్తి సూచించి పిమ్మట వర మడిగెదను. నాకు వీని వలనగు కార్యమేమి యున్నది. ఈయరణ్యము దాటించుటయే వరము అని తలంచునంతలో నా పాద ప్రాంతము నుండి తదీయ పరివారకు లిరువురు వారిలో వారు మాటలాడుకొనుచుఁ గ్రిందికి వచ్చి యచ్చిగురుఁబోఁడి కిట్లనిరి.

కాంతా : నీ వృత్తాంతమంతయు మా యేలిక మాకుఁ జెప్పెను. మేమాతని దూతలము. ఈతండు విష్ణు రాక్షసుఁడు, నేను శివరాక్షసుడ. నీ కాయన వరము నిచ్చెదను కోరికొమ్మని యడిగిన మరణమే వేడు చున్నదాన వఁట యిదియేమి కర్మము చెరకు ముక్కలవలె మనుష్య గాత్రముల విఱుచుకొని తినియెడు మా స్వామికి నీయం దక్కటికము గలుగుటయే మిక్కిలి చిత్రముగా నున్నది మనుష్య మాంసమునకై మమ్ము నిత్యము వేచుకొని తినుచున్నాఁడు. నీ పూర్వపుణ్యము మంచిది యెక్కుడు

శరీరములో లేచుటకు శక్తి కలిగినది. ఆ లోపల నతని చిటికెన వ్రేలియున్న యుంగరము గురుతుఁ జూచి తనదని తెలిసికొని విస్మయము నొందుచు "అమ్మకచెల్లా! వీఁడే నా హృదయచోరుండు వీని నెక్కడనో చూచినట్లున్నదని మూఁడు దినముల నుండియు నూహింపుచుంటిని అయ్యో! వీని కిట్టియవస్థ యేమిటికి రావలయు? అక్కటా! ఒక్క నిమిషము దాటిన వీఁడు జమునీటి కతిథియైపోవునుగదా? పాపమా రక్కసులు నన్ని పెట్టె కోరమనరక పోయిన వీఁడు జీవింపఁడు. దైవ సంఘటన యెంతవిచిత్రముగా నుండునో అయ్యారే! అని ముక్కుపైఁ వ్రేలిడికొని యాశ్చర్యమందుచు నతనితోఁ బరిచయము గలుగఁ జేసికొని యల్లన నిట్లనియె. అహా! నీ వెవ్వని కుమారుండవు? జన్మదేశ మెయ్యది? నీ యభిప్రాయమేమి? బ్రహ్మరాక్షసుని పాలఁబడు కారణమెట్లు చిక్కుపోతివి? నీ వృత్తాంతము వినఁ గుతూహలమగుచున్నది పద్మాంజనపురము కోసి నా వృషభసింహము అతఁడు తనకుఁ జేయున పకారము లన్నియుఁ జూచుచున్న వాఁడు కావునఁ గృతజ్ఞతసూచించు పలుకుల వినుతించుచు నల్లన నిట్లనియె.

సుగుణసాగరుని కథ

పయస్వినీ! నా జన్మభూమి కాశ్మీరదేశ రాజధానియగు విక్రమనగరము. మా తండ్రి పేరు విక్రమసేనుఁడు. నన్ను సుగుణసాగరుఁడని పిలుచుచుందురు. మృతకోటిన్యాయంబున నాయందే గుణము లేకున్నను నాతాపేరు వాడుకయైనది. క్రమముగ నేను వేదశాస్త్రపురాణాది విద్యలం జదివితిని. భాషల గ్రహించితిని. లిపులు నేర్చితిని. శస్త్రాస్త్రవిద్యలలో నసమానుండను పేరు పొందితిని. చిత్రరూపముల వ్రాయుటలో నన్ను నెవ్వరుఁ గొనియాడుచుందురు. చిన్నతనము నుండియు నా కేదియైన నొక క్రొత్తవిద్య సంపాదింపవలయుననియే కోరికయై యుండెను. ఇట్టింట [illegible] యౌవనదశ్వసనను పొందునంత మా తండ్రి నాకు వివాహము సేయవలయునని ప్రయత్నము చేయుచుండ నెఱింగి వలదని వారించితిని. అతం దండులను గారవ[illegible] మనసి మంత్రులచే నడిగించిన నీ పద్యము వ్రాసి పంపితిని.

సీ॥ కాంతావిద్యాలఁ • గరిగింప నగుఁ గాని
యతివంతోడ నుమా • టాడ నగునె
పులుల సింహముల నే • య్యేలుంగ నగుఁ గాని
వారిజాక్షులచెంతఁ • జేరనగునె
సంగ్రామాదిసమ • ధ్వతి కోర్వనగుఁ గాని
లేమలపల్కుల [illegible] • లింప నగునె
[illegible] • నొచించంగ నగుఁ గాని
కుసుమగంధులపొందుఁ • గోరనగునె

గీ. కటకటా! మూర్ఖమర్కట • కరతలస్థ
కల్పతరుసూనమాలికా • కల్పుఁడగుచు
సరసుఁడగు మర్త్యుఁ డంగనా • జనమహోగ్ర
ఘోరసంసార విషధిలోఁ • గూలవలనె.

తన్మూలకముగా మదీయాంతరంగము శృంగారరస తరంగితము కాదని నిశ్చయించి మా తండ్రి యొక్క యుద్యానవనములోఁ గ్రీడాసౌధ మొండు మనోహర వస్తుసంపూరితముగాఁ గట్టించి యందు నన్ను నివసింపఁజేసెను. మఱియు వారాంగనా నృత్యగానప్రసంగములచేతను శృంగారనాటక ప్రదర్శనములచేతను గావ్యనాటకాలంకార గ్రంథపఠనవిశేషములచేతను గాలక్షేపము జరుగునట్లు నిత్యము నియమించెను. అప్పటికి నామనసు తిరిగినదికాదు. అందులకుఁ గుఱించి మా తండ్రి నిత్యముఁ జింతింపుచుండెను. ఇట్లుండ నాకొక స్వప్నము వచ్చినది. అబ్బా! తలంచుకొనిన బాష్పంబులు గన్నుల నావరింపుచున్నవి చూడుము. ఆహా! యొక మనోహరాంగి నా పర్యంకము చాపునకువచ్చి నిలువంబడినది. అంతలోఁ గన్నులం దెఱచిచూచితిని.

సీ. ఘుగఘుగ వాసింప • బూసగు పుత్తడిబొమ్మ
మాటాడనేర్చిన • మణిశలాక
కలికిచేతలనొప్పు • కమ్మక్రొవ్విరిబంతి
తగుజీవకళల చి • త్తరువుప్రతిమ
గమనశృంగారంబు • గనుపట్టు లతకూన
కళదొలంగని తొల • కరి మెఱుంగు
కరచరణాంగసం • గతిఁగన్న శశిరేఖ
హావభావములఁ జె • న్నలరు సరసి

గీ. [illegible] • సలిపిగాచు
[illegible]
[illegible]
[illegible]

క. అమ్మదుటోర్చు [illegible]
[illegible] • [illegible]
[illegible]
[illegible] • [illegible] పోఁగనన్.

[illegible] [illegible] జెప్పి [illegible] [illegible] నా [illegible] [illegible] నాకు మెలకువ వచ్చినది. ఆ చిన్నది యేమయ్యనో

తెలియదు. అది మొదలు మదన్నిగ్రహంబు మదీయహృదయంబున నావేశించినది. అది స్వప్నమని విరక్తి జెందుచున్నను నేనప్పుడు మార్చుకొనిన యుంగరము నాఁడిచ్చినది నా వ్రేలనున్నది. దానంజేసి యసత్యముకాదని యా పైదలి చెయ్వులె తలంచుచుఁ జిలుక గూసిన నాటికి పలుకుచున్నదని యపరుష గానంబు వినిన దదీయ కంఠనాదంబని యులికిపడు నీ తెలంగిన మనోన్మాదమునఁ బ్రవర్తింపుచుఁ గర్తవ్యాంశ మెఱుంగక యుండినాఁడ నేనమానమున లేచి యెవ్వరికి జెప్పకుండ నందుండి యొక దారింబడి యెక్కడికో పోవఁబోవంగితిని. నా సంకల్ప మేమియో తెలియదు. అంతలో సాయంకాలమైనది. చిన్నగానని యంధుంబువోలె నక్కాంతారాంతరమున సంచరింపుచుండ నొకయంతసుండి కొండవలె భయంకరమైన రూపము గల యొక భూతము నా యెదురువచ్చి సింగంబు సారంగశాబకమును బట్టులీల నన్నొడిసి పట్టినది. అప్పుడే నా ప్రాణములు పోయినవని తలంచితిని. స్మృతి దప్పినది. తరువాత నన్నది మ్రింగినదో చంపినదో యేమిచేసినదో నాకుఁ దెలియదు. నీ వలన నాయాపద దాటినది గాఁబోలు. నీ వెట్లు విడిపించితివో దెలియదు. తరువాత వృత్తాంతమునకు నీవే ప్రమాణము. ఆ కారణముగా నాకిట్టి యుపకారము గావించిన మీ కులశీలనామంబులు విని యానందించుట నాకు ముఖ్యముగదా ! యని పలికి యూరకుండెను.

ఆ కథవిని సుభద్ర హృదయంబునఁ బుట్టిన సంతోషము పట్టజాలక యట్టె నిలువంబడి యొక్కింతసేపేమియుం దెలియక యాశ్చర్యమందుచు నంతలోఁ దెప్పిరిల్లి మోహముగప్పి యప్పుడేమియు మాటాడక తన స్వప్నంబునఁ గనంబడిన మనోహరుం డతండని నిశ్చయించి నిలువఁజాలక యతనిని మిత్రుండువోలె బిగ్గఁ గౌగిలించుకొనినది. అతండును సుహృదాశ్లేషసౌఖ్యంబు ప్రకటింపుచు సుభద్రను మన్నించెను. పిమ్మట సుభద్ర మొదటికథ యేమియుం జెప్పక తానాయరణ్యములోఁ బ్రవేశించుటయు బ్రహ్మరాక్షసుఁడు తన్నుఁ జంపబోవుటయు దానన్నమాటలు విని తనకు వరమిచ్చుటయు నా మందసము గోరి కొనుటయు లోనగు వృత్తాంతమంతయుం జెప్పినది.

సుగుణసాగరుం డావృత్తాంతమువిని మిక్కిలి యాశ్చర్యము నొందుచు మృత్యుముఖమునుండి తప్పించిన యతనియందుఁ గృతజ్ఞతగలిగి తన దేశమునకుఁ దీసికొనిపోయి యెక్కుడుగా గౌరవింపఁదలంచి సుభద్రతోఁగూడ స్వదేశాభిముఖుండై యరిగెను.

కృష్ణుని కథ

అది యట్లుండె. కృష్ణుండా నాఁడు సుభద్రను విడిచి ముందరిగి కొంత సేపటికి సుభద్రమాట జ్ఞాపకము వచ్చుటచే మిక్కిలి పరితపించుచుఁ గొంతదూరము వెనుకకువచ్చి యాయడవి ప్రతిధ్వని యిచ్చునట్లు ఱచి యఱచి ప్రతివచనంబుఁగానక

చింతాకులస్వాంతుండై యొక చెట్టు క్రిందఁ గూర్చుండెను. ఇంతలోఁ బ్రొద్దు గ్రుంకి
నది. యా కటికి చీఁకటిలో నెటుపోవుటకుం దోచక నేలం బండుకొనియెను. అప్పుడు
సుషుప్తదశవలె నాతనికిఁ దమవృత్తాంతమంతయు స్ఫురణకు వచ్చినది. ఆ రాత్రి
నిద్రఁబోవక తమ చరిత్రముం దలంచుకొనుచు దైవమహిమ కచ్చెరువందుచు నతండు
తెల్లవారినతోడనే తనయన్నను మధుమంతమున విడిచివచ్చితిమనియు నందేయున్నా
డను నిశ్చయముతో బయలుదేరి కతిపయప్రయాణంబుల నారాజధాని కరిగెను

అతం డాపట్టణపు వీధిలో నడచుచుండ రాజభటులు చూచి వంగివంగి
సలాములుచేయఁ దొడంగిరి. ఉద్యోగస్థు లోరగాఁ దొలంగు చుండిరి. సామంతులు
నమస్కారములు చేయుచుండిరి. మంత్రులు కుశల మడుగఁజొచ్చిరి. పౌరులు వెంట
వెంటఁ దిరుగఁజొచ్చిరి. అది యంతయుంజూచి యతండువింతపడుచు అయ్యో ! ఇది
యేమి చిత్రము ! వీరంతయు నన్నెఱింగినట్లు మాటాడెదరు. ఈ పరిచయ మెక్కడిదో
నాకుఁ దెలియదు. వీరి యభిప్రాయమేమియో నే నెఱుంగనని పలుతెఱంగులఁ
దలంచుచు నావీథింబడిపోవుచుండెను. ఇంతలో ముఖ్యామాత్యుండు వచ్చి నమస్కరించి
దేవా ! మీరు పరదేశులవలె వీధులం దిరుగుచున్నా రిదియేమి? మీరాకవిని పరమసంతో
షముతో మీ మామగారి యేనుగుఁపై నెక్కించి తీసికొనిరమ్మని నన్నుఁ బుత్తెంచిరి.
పోవుదమురండు మమ్ము మఱచితిరాయేమి ? యని పలికిన వెఱఁగుపడి యతండు మా
మామగారెవ్వరు ? మీమాటలేమియు నాకర్థము కాలేదని యుత్తరముఁజెప్పెను.

అప్పు డామంత్రి "ఇది మధుమంత మనుపట్టణము ఈపట్టణపు రాజుగారే
మీ మామగారు. ఆయన కూతురు రత్నమాలను మీరు వివాహమాడితిరి. నేనాయన
మంత్రిని. ఇదియే మీకును మాకునుగల బంధుత్వము. వేగము పోదమురండు మీ
మాయలకు మేము లోఁబడమని పలికిన విని యతండు బాగుబాగు మేలుమేలు. మీ
మాటలు కడు విపరీతములుగా నున్నయవి. నన్నెవ్వనిఁగానో భావించి మీరు మాట
లాడుచున్నారు. మిమ్ము నేనెఱుంగ నాకీవైభవములతోఁ బనిలేదు పో పొండని పలికినఁ
జిన్నవోయి యయ్యమాత్యశేఖరుండు మాఱుమాట బలుకక రాజుగారియొద్దకరిగి
యిట్లనియె. దేవా ! దేవరయల్లునింగాంచి తమ సందేశంబును విన్నవించిరమ్మని
ప్రార్థించితిని. ఆయన కేమిటికో కోపమువచ్చినది. మొగమెఱుంగని వానితో వలె
మాటిసట్లు మాటలాడెను. మనయింటికి రాఁట నేనెంతయో బ్రతిమాలితిని కార్యము
లేకపోయినది. దేవరయేవెళ్ళి పిలిచిన వచ్చునేమోయని పలికిన నాభూపతి యప్పుడే
యశ్వగజాందోళికాది వాహనములతో నరిగి యతండొక మఠములోనుండ దండముపెట్టి
యల్లున కిట్లనియె.

ఆర్యా ! మేమేమి తప్పుజేసితిమి ? మాయింటికిరాక యోగివలె నీమఠము
లెంబడిఁ దిరుగనేటికి. చాలుచాలు. రారమ్ము నరివారు నవ్వెదరని పలికిన నతం

పట్టుకొనుటయుఁ గృష్ణుండు ఔరా ! "యిది యెక్కడి బాంధవ్యము. మీరు భ్రాంతి పడుచున్నారు మీరెవ్వరు ? నేనెవ్వఁడను. బాపురే చోద్యముగా నున్నది. మీ యల్లుఁడ నేనుగాను వేఱయున్నాఁడు వెదకి తెప్పించుకొందిని" పలికిన నారాజు మాన్పడి, యోహో ! యీతని కేడి యీ యనుమానము గలిగినది. నాశత్రువు లెవ్వరో బోధించియుందురు. నాప్రతికూలుఁడైనవాఁ డుంగరము యీతండిట్లనుచున్నాఁడు. అగికిఁ జెసలుపట్టునా యని తలంచి ... సిటపియి. నాకు నీవల్లుఁడవు. నీకు నేను మామను. ... బంధుత్వము వదలుచున్నావు ... యేదియో లోసంకెట్టుకొని పైకి ... మాటలాడుచున్నావు. మా కులము పవిత్రమైనది. మెమట్టి వారముకాము ... రత్నమాల సుందరాంగి దొరికినది. రతులీలాదులఁ జరి శీలింపక ... కల్లనిప్పుటనేగదా ... కానిమ్ము ఎప్పటి కేది విధియో తప్పదుగదా యని పలికెను ఆ మాటలన్నియు విని యతండు వృశ్చిక దష్టుండన వానరముభంగిఁ బిరాకుపడుచు నేమియు నుత్తరముఁజెప్పక తటాలునలేచి యెక్కడికో పోవఁ బ్రయత్నముచేయుచున్న సమయంబున నతని రెండుచేతులు పట్టు కొని యా రాజు నీవు కోపించిపోయినను బోవనితుమా ? రారమ్ము మా యపరాధము సైరింపుమని పలుకుచు బలాత్కారముగా నతని నొకయాందోళికంబునం గూర్చుండఁ బెట్టి కోటలోనికిఁ దీసికొనిపోయెను.

వారు తనకుఁ గావించు నుపచారములుచూచి యతండు వెఱగుపడుచు "అయ్యో ! వీరు నన్నల్లునిఁగా భావించుచున్నారు. ఇట్టి మూఢులెందైనం గలరా ! ఇప్పుడు నేనేమి చేయుదును. వీరికి నేనల్లుఁడ నెప్పుడైతిని. నేనే మఱచిపోతినా ? కాదు. అది చంద్రకాంతమను పట్టణము ఇదియదికాదుగదా ? యెట్లగును అని యనేక ప్రకారములఁ దలపోయుచుండెను.

నాఁటి సాయంకాలమున నతని బలాత్కారముగా రత్నమాల యంతఃపుర మునకుఁ దీసికొనిపోయిరి. రత్నమాలయుఁ జక్కఁగా నలంకరించుకొని బతిరాక నిరీక్షించుచున్నది. కావున నప్పుడెదురుగో ... పాదంబులఁ గదుగఁబోయిన నతండు సమ్మతింపక తప్పించుకొనిపోయి యా గదిలో నొకపీకంబునఁ దలవాల్చుకొని కూర్చుండెను. అప్పుఁడా రత్నమాల దాపున నిలఁబడి క్రేగంటి ప్రసారము లతనిపై బరగించుచుఁ బైపెదెరఁగు చేతంబూని విసారించి చూచుచు నతండే తన భర్తయని నిశ్చయించి ప్రాణేశ్వరా ! నా యందు మీ క్వాగ్రహము వచ్చినవఁట నేనేమి తప్పు జేసితిని. మా తండ్రికి వేఱొక యల్లుఁడున్నట్లు సూచించినారఁట. అది నాకు హృదయ శూలమునాకపోవునా ? నేను త్రికరణములచేతను మిమ్మే భర్తగాను దైవం గాను నమ్మియుంటిని నాతోఁజెప్పకయే నాఁటి వేకువ కాలమున మీరరిగినది మొదలు నేను నిద్రాహారములు మాని మీ నిమిత్తమే చింతించుచుంటిని. నిజము విచారింపుఁడు. తప్పుచూపి దండింపుఁడు అంతియకాని యూరక కోపించిన నేనేమిసేయుదుమని

యెంతయో నైపుణ్యముగా మాటాడినది. ఆ మాటలువిని కృష్ణుం డొక్కింతతడవు విచారించి సాధ్వీ! నీవు నన్నెప్పుడు పెండ్లియాడితివి? నన్నింతకుమున్నెన్నడైనం జూచితివా? యీ కల్పనలు నాకుఁ బిచ్చియెత్తింపుచున్నవి. నీవు నన్నెఱింగిన గుర్తులేమైనం గలిగెనేని చెప్పుమనుటయు నా యువతి చిరచిరంజూచి యిట్లనియె

ఆర్యపుత్రా! పురుషుల నెన్నఁడును నమ్మరాదుగా? వినుండు. ప్రియ మా యూరి సత్రములోనున్న మదీయ చిత్రఫలకముఁ జూచినప్పుడు కావించిన కృత్యంబులు —

శా. చూచు న్వేమఱుఁ జేతిలి త్తడవుఁ జా • చుం దానిపై నున్న రా
కాచంద్రాస్యను నిమ్మట న్మఱిశిరః • కంపంబు గావించు సం
కోచం బందుచు వెండియున్ననుఁ గలం • గున్నిక్కమంచున్ రతిన్
జూచుం జేతుఁ గౌఁగిలింప నతఁడా • శ్చర్యంబు సందిల్లగాన్.

అని మా పరిచారికలువచ్చి చెప్పిరి. అట్టి మీ చర్యలేమైన జ్ఞాపకమున్నవియా? మఱియు వినుండు.

మ. కలలోఁగన్న వధూటియే యిదియ ని • క్కం బొక్క చిరూపవా
లలనారత్నము గాలిలో నెగిరి యీ • లావచ్చెనా? దీని క
వ్వల నారూపు పటంబులోన లిఖియిం • పం గారణం బేమి యా
కలయేనా యిది లేక నాకిటు తదా • కారంబు గన్పట్టెనా.

అని మఱియు నందున్న నన్నుద్దేశించి —

ఉ. ఓ పికవాణి! యోఘనప • యోధర? యోహరినీలవేణి! నీ
వీపగిదిం బటస్థితి వహించితి • వేమిటి కిందు సత్యమౌ
రూపముదాచి తెందునను • రూపమే నీకు ననున్ స్మరాగ్నిసం
తాపముపాలుసేయ వల • దా కృపపల్కు విదేమె కోమలీ.

చ. అమరులు దానవు ల్గలిసి • యంబునిధి న్మథియించి కన్న య
యమృతమునన్నఁ జాలరుచి • యౌఁజుమి నీయధరామృతం బో
రమణి! యొకింత గ్రోలితి భ • రంబగు మోహనముగల్గె మేటితా
పము గడు హెచ్చె బుద్ధిపరి • పాటి యదంగె గుణంబదేమియో.

అని యున్మత్తుక్రియఁ బలవరించిన మాటయు స్మరణకు రాకుండెనా యనుటయు నతండు ముక్కుపై వ్రేలిడికొని అయ్యారే! యిదియేమి యింద్రజాలము అని విస్మయ మభినయించుచుఁ దరువాత నేమి జరిగినదో చెప్పుమనియె. అప్పు నా చిన్నది మేల్కొనియున్నదాని నెవ్వరు లేవఁగలరు! అయినను జెప్పెదను వినుండు. పిమ్మట నా వార్త నేనువిని మీ చిత్రఫలకము దెప్పించుకొనిచూచి మున్ను గలలోఁ గన్నవాఁడేకదా యీతం డని నిశ్చయించి మా తండ్రికి నా యుద్యమ మెఱింగించి

తిని. తరువాత నతండు సుందరవదనయుతో వివాహము గావించెను? అదియు నటుండు యనినపుడా రూపవతి నతండు కానిమ్ము. ఇంతవఱకు నిజమున్నదాయేమి? నీ రహస్యములన్నియు నాకు తెలియుగా? అప్పుడు నా యిందువదన పోసెండు. మీకెట్లు తోచిన నట్లు భావించుఁడు. తరువాత నతండు సాధ్వీ! యిదియేనా మఱి యేమైనం గలదా? యని యడిగిన నప్పడఁతి యాతని వృత్తాంత మంతయుఁ జెప్పిన నమ్మకమగును. (స్త్రగ్ధరా వృత్తము) ప్రాంతరమున —

చ. మనమున నుంచుకొని • యందఱితో నవ్వుచు నుండి దాని యంతయుఁ గనుఁగొనకున్నఁ గాలయవి • యాజ్ఞను నీవశమయ్యెఁ దంబమో
ఘనతర నుచితం గ్రోలఁగను • దండనఁ జేయుచు నను మేనితా
మనమునఁ దలంచి పుష్పములు • పాదుకవించె సతుం బలా సఖీ.

అని యప్పడఁతి యనఁ నీ వష్టాయి చదువలేదా అనఁ దా యతండు చెవులు మూసికొని యిట్లనియె: నా కేమియు దోషములేదు. నీ వుచ్చులతో నే నెఱుంగను. బ్రహ్మలోక పర్యంతము విచారించి చూచితిని. నన్ను విడిచి నీ శీలము కాపాడుకొమ్మని పలికెను. అప్పు డా చిన్నది గోలుగోలున నేడ్చుచు రక్షింపుము, రక్షింపుమని యతని పాదములం బడినది. అతండు మెడను బట్టఁజుట్టుకొని సాధ్వీ! నీవు నాకుఁ దల్లివి కాని భార్యవుకావు మేయఁజెప్పినను వినను. మీరు తెలియక మోసపోవుచున్నారు. ఏ పాపమైన ధరింతు నిఁకా యి పరాంగనా సంగమ మరితంబు ధరింపనోపనని రూఢిగాఁజెప్పి యప్పడఁతి పాదంబులం బడియెను.

అప్పు డా సువర్ణమాల చెలికత్తెలువచ్చి యమ్మా నోదార్చుచు బోఁటీ! నీ వేటికి విచారించెదవు. ఈయనకు మతిపోయి యట్లను చున్నాఁడు. చికిత్స చేయింప వలయు నీ యందు దైవములేదా! విడిచివేయుము. నెమ్మదిగా విచారించిన నతనికే తెలియఁగలదని పలుకుచుఁ గృష్ణు నా యాస్థానమునకుఁ దీసికొనిపోయి యిట్లు డుమ్ము రుపకార పీడితుఁడై యున్నవాఁడు. చికిత్స చేయించవలయునని రాజుగారికిఁ జెప్పి యొప్పగించిరి. ఆ రాజు మంత్రులతో నాలోచించి వైద్యుల రప్పించి యతనిం బరీక్షింపుఁడని చెప్పిన నా భిషక్కులు పరీక్షించి కొందఱు పైత్యవికారమనియుఁ గొందఱు పిశాచలక్షణమనియుఁ గొందఱు బున్మత్త వికారములనియుఁ దలయొకరీతిం జెప్పిరి. అప్పు డా రాజు కృష్ణుని బద్ధుంజేసి యనేక యౌషధచికిత్సలఁ జేయించు చుండెను.

బలభద్రుని కథ

ఓ యంబుజాక్షీ! వినుము. యా వింధ్య పర్వతము నందు సాగరమను నాఁటి క్షత్రియకుమారుండొకఁడు వాస నివసించియున్న సమయమున నొక తాపసుఁడు నగరికేగి యచటఁ గొన్నిమాటలు బలభద్రునకుఁ జెప్పి యంతటివిద్యానిపుణుండై సోదరు విడిచి నా విద్యార్థుల వెంట

సరిగ రత్నమాలఁ గట్టించి మీరనుకొనిన సాంకేతిక మిదియే యని చెప్పి వా
రిం గోరికొనియెను. వారు నవ్వుచు దివాణము దాపుననున్న రాజుగారి సత్త్రి
మునకుం బోయిన సంతయుం దెలియునని చెప్పిరి. ఆ మాటలు విని యతఁడు
సత్త్రమున కరిగి యందొకచోఁ గాంచనపటంబున వ్రాయబడియున్న [illegible]
మును జూచి తాను గలలోఁ బెండ్లియాడిన చేడియ యదియేనని తెలిసికొని పరి
తుచుండై విలపింపం దొడంగెను.

అప్పు డందున్న కావలివార లతనిం బట్టుకొని రాజుగారి యొద్దకుఁ [illegible]
అమ్మఱునాఁడా రాజు విషయము విమర్శించి యతని చిత్తరువు తన పుత్రికయగు
రత్నమాలయొద్ద కనిపెను. ఆ చిన్నది యతని వరించినది. ఆ నృపతి వారికి వివా
హము గావించెను. బలభద్రుం డా రత్నమాలతోఁ గొన్ని దినములు యథేష్టకామోప
భోగసుఖంబు లనుభవించుచు నొకనాఁ డెద్దియో కారణమున సోదరులమాట జ్ఞాపకము
వచ్చుటయు నచ్చెల్వకుఁ జెప్పకుండ నన్నిశాసంబున శుద్ధాంతోదవసితంబు విడిచి
యేకాంతముగాఁ బురంబెల్ల విమర్శించి సోదరులం గానక విచారముతో నొక తెరువుపం
బడి నడువఁదొడంగెను. అట్లు పోవుచుఁ గనంబడిన వారినెల్ల వారిజాడ నడుగుచుఁ
బోయి పోయి యొకనాఁడు ప్రాతఃకాలమునకు జంద్రకాంత పురంబునకు వచ్చెను.
అందు మార్గాయాసంబు వాయ నొక తటాకంబున జలకమాడుచున్న సమయంబునఁ
గొందఱు స్త్రీ లిట్లు సంభాషించుకొనిరి.

రామలక్ష్మి — సోమిదేవమ్మత్తా! ప్రొద్దెక్కి వచ్చావేమి? బావగా
రూళ్ళోలేరా యేమిషి? మీ యొక్కమాటేస్తావూ?

సోమిదేవి — ఇష్ట్రా ఇష్ట్రా అయిపడి. నిలుపో వూళ్ళోనూ లేరు.

రామలక్ష్మి — (నవ్వుతూ) ఏ వూరువెళ్ళినారు. అస్తమానము వూరికే
వెళతారేమిషి. అగ్నిహోత్రా లున్నాయా?

సోమిదేవి — అగ్నిహోత్రాలు లేవు. మొన్ననే తీసివేసినాము. అప్పుడా
రము వెళ్ళినారు. ధర్మశాస్త్రాలన్నీ మా మీఁదనే వున్నాయి కాదటే? మీ యాయన
మల్లే మా ఆయన ఇంట్లో కూర్చోవానికి వల్లా?

రామ — అవును. మా ఆయనమల్లే మీ ఆయన యింట్లోగూర్చుంటే
నీవున్ను నామల్లేనే వుందువు. కంటెలు కాసులపేర్లు వడ్డాణములు ఎట్లువస్తవి.

సోమిదేవి — సరి సరి. ఇది ఆయన ఘరణ అనుకున్నావా యేమిషి?
యజ్ఞంలో నాకువచ్చిన వట్టుపెట్టి చేయించుకొన్నాను.

రామ — అదిమాత్రం ఆయన ఘరణకాదా యేమిషి? అప్పుడా
అప్పుడా [illegible] వెళ్ళినారు. ధర్మశాస్త్రాలు యేమివచ్చినాయి?

సోమిదేవి — (మెల్లగా) రాజుగారి కూఁతురుమాట విన్నావా?

రామ— వినలేదు. ఏమినది.

సోమిదేవి— పెళ్ళి కాకుండానే అయినది.

రామ— ఏమైనది.

సోమి— (చెవులో) కిడుపు.

రామ— ఏలాగైనది.

సోమి— అదియే తెలియదు కల్లో ఎవ్వరో పెళ్ళాడినదని వాడేవచ్చి తండ్రి యడిగిన ప్రశ్న కుత్తరమిచ్చెనట. పెళ్ళికాకుండా యొకరాత్రి వానితో భోగించినదట. వాడు చెప్పకుండా పారిపోయినాడట. ఎంత చోద్యంగా వున్నదో విన్నావషో.

రామ— భళాభళ ఇటాసు ఎక్కడింతలు వినుచున్నాము సోమిదా! ఆ మాట రాజుగారు నమ్మినారా?

సోమి— నమ్మబట్టే మా ఆయన్ని ధర్మశాస్త్రం చూచుకొని రమ్మని అప్పుడారం పంపినారు. లేకుంటే పంపడం యెందుకు?

రామ — మంచి వచ్చినా చెడ్డ వచ్చినా ఆడుదాని మూలముగానే అక్కా! రాజుగారి కెంత చిక్కు వచ్చిందో చూడావూ. ఆ కూతురుదాని పెండ్లి కోసరము దేశ దేశాలు వెదకి యెవ్వరిని నమ్మకింపక సఫలం చూపెట్టి చివరకిట్టి చిక్కుల్లో పడుచున్నాడు. సువర్ణలేఖ మంచిదే. అయినను చెడుమాట వచ్చిందా? ఆడుపుట్టుక పుట్టకూడదు.

సోమి — మనమంతా ఆడువాళ్ళము గావటో. అలాగంటా వేమిటి! యెప్పుడు జరిగితేనే కాని మాటరానుకో.

రామాబాయి — "వృద్ధనారీ పతివ్రతా" అనినట్లు మీ రిప్పుడంటూ నాకు పించవచ్చును. సువర్ణలేఖను గురించి మీరు అషా ఇషా అంటున్నారు గాని ఆ చిన్నది మహా పతివ్రత, సుగుణాలవాల, సత్యసంధురాలు. ఆమె చరిత్ర మీ రెరుంగరు.

సోమి — రామాబాయి నవనాగరికురాలు. మనము అష ఇష అంటున్నామని యాక్షేపించుచున్నది. దానికిమల్లే అంటు గింటు మనకు రావు. మన [illegible] [illegible] పనది.

సోమిదే — ఈ మధ్య మా పిల్ల పిల్లను జూచి యీలాగనే అంటుగింటు [illegible] అంటు మాట్లాడ మొదలు పెట్టినది. దాని మామగారు [illegible] [illegible] [illegible] చెప్పి నాలుగు చీవాట్లు పెట్టింతా[illegible] యిప్పుడు [illegible].

[illegible] కాలాగున అభాస్యమైనది. మా [illegible] [illegible].

[illegible]

సోమి — [illegible]మంత చదువుకోలేదు. మ [illegible] స్వప్నంగా వుంచవ

పోనిస్తు రాజుగారి కూఁతురు ఏకాంతమైతే మాకేమి ! ఊరకో పెద్ద మనుష్యులు స్నానానికి వస్తున్నారు.

రామా - ఆక్షేపించితివి గనుక నేవద్దని చెప్పితిని. లేకున్న మీ జోలి మా కేల ?

సోమి - సరి సరి. ఆక్షేపిస్తున్నారని సాక్ష్యమిస్తావా యేమిటి. చాలు చాలు మా వారికి తెలిస్తే చంపివేస్తారు రామలక్ష్మీ ! వేగము పోదాము రమ్ము. ఇటువంటి మాటలే కొంపలంటుకునేవి అని నిష్క్రమించిరి.

వారి మాట లన్నియు బలభద్రుని చెవిని బడినవి. పిమ్మట నతండచ్చోటు వాసి పురంబునఁ బ్రవేశించి రాజ మార్గంబున నరుగుచున్నంత సువర్ణలేఖ సఖురాలు సునంద యారాజనందనునిఁ గృష్ణుం గనుఁగొని చేయి పట్టుకొని రాజపుత్రా ! నన్నెఱుంగుదువా యని యడిగిన నతండు తల్లఁటాయి పరిశీలించి చూచి నాకేమియు జ్ఞాపకము లేదు. నా పరిచయ మెక్కడఁ గలిగినదో నీవే చెప్పుమని పలికెను. అప్పడా చిన్నది పోనిమ్ము నీ వెప్పుడైన నీయూరు వచ్చిన జ్ఞాపక మున్నదా ? రాజుగారిచ్చిన ప్రశ్నమున కుత్తరము జెప్పితివా లేదా ? నాఁటి రాత్రి విశేషము లేమైనం గంటివా లేదా నిజముఁ జెప్పుమన నతండు మీ రాజెవ్వఁడు ? ప్రశ్న మెట్టిది ? పుట్టిన తరువాత నీ పట్టణము రాలేదు. నాకేమియుం దెలియదు. నన్నుఁ బరిహసకొని మాటాడుచున్నావు ? నీ మాటలేమియు నా కర్థము కాలేదని యుత్తరముఁ జెప్పెను అప్పడతి వెఱఁగుపడుచు మఱియు మఱియు నిదానించి చూచి యతండగా నిశ్చయించి రాజపుత్రా ! నాఁటి రాత్రి నిన్నుఁ గపటముగా శుద్ధాంతమునకుఁ దీసికొని పోయితిని. అది స్వప్నమనుకొనుచున్నావేమో సుమీ ! కాదుకాదు. యదార్థమే నీకుఁ గుమారుఁడుదయింపఁ గలఁడు. నగరికిఁ బోవుదము రమ్ము. సామంతరాజులు మా రాజుపైఁ గల యీసున నేమి మోయని యాక్షేపించుచున్నారు. పరిహాసమునకైన నిది నేనెఱుఁగ నంటిమేని ప్రజలు నిజమే యనుకొందురు. స్త్రీ చాపల్యంబున నాఁ డట్టిపని గావించితిమి. నీవే పెండ్లి యాడుదువుగదా ? యని సాహసించితిమి. వలపు నిదానము గలుగనీయదుగదా యని యా కథయంతయుం జెప్పిన నతండు నవ్వుచు నిట్లనియె.

బోఁటీ ! నీ మాటలు బూటకములో యదార్థములో నాకుఁ దెలియవు. నన్ను నీ వెఱుంగక యేమేమో చెప్పుచున్నావు. నీ మాటలకేమియు నుత్తర మిత్తును. నీ దారి నీవు పొమ్మని చేయి విదలించుకొని యతండు మఱియొక వీధికిఁ బోయెను. అప్పు డమ్ముగుద దిగులుపడి సిగ్గుతో నంతిపురి కరిగి యవ్వార్త సువర్ణలేఖ కెఱింగించెను. అప్పు [illegible] వెండియుం [illegible] గొందలమంది సఖులెల్లఁ దల్లిదండ్రి కెఱింగించెను. అప్పు డప్పు [illegible] మంత్రులం [illegible] యతనిఁ దన యాస్థానమునకు రప్పించుకొని సముచిత సత్కారంబులఁ గావింపుచు వల్లన నిట్లనియె. రాజపుత్రా ! యనేక రాజ కుమారవర్గంబులో నెన్నికయిడి [illegible] నాతో [illegible]

కయే యరిగితి వేల ? స్వదేశంబునకుఁ బోయి వచ్చితివా యేమి ? అప్పుడే రాజ్య
ముతో గూడ నా పుత్రికి నీయధీన యయ్యెనని చెప్పి నీ మెడలోఁ బుష్పమాలిక వేసి
తిని గదా ! ఆ రాత్రియే నీవు నీ భార్యతోఁ గలిసికొంటివఁట. ఆ చిన్నది నీ కొఱకు
బరితపించుచున్నది. ముద్దరాలి కెన్ని సుద్దులు తెచ్చి పెట్టితివి ? అంతఃపురమునకు
బోయి యూరడించిరమ్మని పొమ్మని పలికిన నతండు నిట్టూర్పు నిగుడిం
పుచు నిట్లనియె. దేవా ! మీ మాటలు విన నాకు మతిపోయినట్లున్నది. విపణి వీథిలో
నిందాక యొక చిన్నది యిట్లే పలికినది. ఇంతకుఁ బూర్వ మెన్నఁడును నేను మీవీడు
వచ్చి యుండలేదు. మీ ప్రశ్న యేదియో నే నెఱుఁగను. ఇట్టి నన్నుం బట్టుకొని
ఏమేమో చేసితివని యడిగిన నేమని సమాధానము చెప్పుదును. పైన మీరే యూహిం
చుకొనుఁడని పలికెను. అప్పు డాన్నృపశిఖామణి యత్యంత కోపంబునఁ గన్ను లెఱ్ఱ
చేయుచు సునంద మొగముఁ జూచెను. ఆ బోటి భయపడుచు వెనుక తాను వ్రాసిన
చిత్రపటము దెచ్చి యెదురఁ బెట్టినది. దానికిని బలభద్రునకు నించుకయు భేదము కనం
బడలేదు. ఆ చిత్రపటము చేతంబూని యారాజు యిది యెవ్వని రూపో చూచితివా ? నీ
వెన్నఁడును మా పట్టణమే రాలేదని చెప్పుచుంటివే నిన్నుఁ జూడక యీ చేడియ దీని
నెట్లు వ్రాసినది. కల్లలాడినఁ బ్రయోజన మేమని పలికిన విని యతం డాలోచించుకొని
తానేమియు నెఱుంగ నని యుత్తర మిచ్చెను.

ఆ రేయి సునంద నృపతి యనుమతి వడసి యతని నంతఃపురమునకుఁ
దీసికొని పోయినది సువర్ణలేఖ యతనిం జూచి భర్తయే యనుకొని యెన్నియో గుఱు
తులు చెప్పినది. కాని యతండు తల వాల్చుకొని కూర్చుండి యామె చెప్పెడు మాట
లేమియు వినిపించుకొనక [illegible] వలె నూరకొనియెను. ఏమియుఁ బ్రత్యుత్తర
మీయలేదు. అంతలో నా తలోదరికిఁ బ్రసవ వేదన యావిర్భవించినది కావున నా
సందడిలో నతండు తప్పించుకొని యవ్వలికిం బోయెను.

ఆ రాత్రి యతండు సత్రంబునఁ బరుండియుండఁ గొందఱు బ్రాహ్మణులు
భుజింపుచు నిట్లు సంభాషించుకొనిరి.

సోమ - సుధీనిధిగారు ; మీరీ యూరేమిటికి విచ్చేసితిరి ?

సుధీ - రాజుగారి కూఁతురు వివాహము కాక పూర్వమే యంతర్వత్ని
యైనదట. తత్సంతతికి బుత్రత్వ సిద్ధి యున్నదా ? అను విషయము ధర్మశాస్త్రము
జూచి చెప్పుటకు నన్ను రప్పించినారు.

సోమ - ఏమని చెప్పితిరి ?

సుధీ - ఇంతకుఁ బూర్వమేకా నేను వచ్చితిని. ఇంకను సభకుఁ బోవలేదు

సోమ - ధర్మశాస్త్రములో నామె నిర్దోషురాలనియే తేలినదా ?

సుధీ - సందేహమేలా ? పూరు వంశతిలకమగు భరతుఁడే దీనికిఁ బ్రమా
ణము. దీనినే గాంధర్వ వివాహమని పేరు.

సోమ - శకుంతల దుష్యంతుని గాంధర్వ వివాహంబున వరించి భరతుం గనినది. కావున నది నిర్దుష్టమైనది. ఇక్కడ పతి యెవ్వడు ?

సుధీ - ఎవ్వఁడో యున్నాడన కాదు ?

సోమ - ఎవ్వఁడును లేకున్న గర్భమెట్లగును ? వ్రాసిన వాఁడు నేనెఱుఁగనని చెప్పుచున్నాఁడు.

సుధీ - ఘట్టిదిక్కే వచ్చినదే నాకు వ్రాసిన చీటిలో రాజకుమారుని కెవ్వరికో పెండ్లి చేయ నిశ్చయించుకొన్నారనియు ముహూర్తము దప్పగా నాఁడుటనే నీ లోపున వధూవరులు కలిసికొనిరనియు సంతలో నతండు చెప్పకయే వెళ్ళిపోయె ననియు నా చిన్నది గర్భవతి యయ్యెఁ గావున ధర్మశాస్త్రము చూడవలయునని వ్రాసిరి.

సోమ - ఆ మాటలెంత సందర్భముగా నున్నవియో యాలోచింపుఁడు ? ఆ రాజకుమారుఁ డా చిన్నదానితో గలిసికొని పలునాఁడు పారిపోవుటకు గారణమేమి యున్నది. ఆ నాతిని భూత మపకొనియెనా యేమి ?

విబుధమౌళి - ఎవ్వఁడో యొక రాజకుమారుఁడు రాజు ప్రశ్నమునకు సదుత్తరమిచ్చి కొన్ని దినంబులుండి పెండ్లి చేయఁ దలంచుచుండ నెవ్వరికి దెలియకుండ వెళ్ళిన మాట సత్యమగును.

సోమ - ఆ మాటకు సామంతరాజు లందఱు నొప్పుకొనుచున్నారు. అది కాదు. ఈ గర్భమున కతండే కారణమైనట్లు నిశ్చయము తేలవలయును.

విబుధ - సువర్ణలేఖ మహాసాధ్వి యని వాడుకయున్నదే.

సోమ - అయ్యా ! స్త్రీల చేష్టితముల నెప్పుడును నమ్మఁగూడదనుకోండి.

శ్లో॥ అనృతం, సాహసం, మాయా, మాత్సర్యం, చాతిలుబ్ధతా
నిర్గుణత్వ, మశౌచత్వం, స్త్రీణాందోషాః స్వభావజాః ॥

అని యుండఁగా వారి మాటల నేల నిశ్చయింపవలయును.

విబుధ - అట్లనరాదు. ఒక రాత్రి సునంద యందలముపైఁ బ్రచ్ఛన్నముగా నతని నంతఃపురమునకుఁ దీసికొని పోవుచుండఁగా నా భార్య యేమిటిదో [illegible]బోయి చూచినదఁట. ఆ సంగతి నిశ్చయమే కావచ్చును.

సోమ - (సోల్లాసముగా) ఆ మాట నిశ్చయమే యెవ్వఁడో తీసికొని పోయిన నా యింటికి గర్భమెట్లగును ? పెండ్లి చేయ నిశ్చయించు కొనినవాఁడు కాదని మా వాదము. మా వాదానికి దృష్టాంత మతండేమియు నే నెఱుఁగనని చెప్పుటయే.

విబుధ - అతం డీయూరెప్పుడు రాలేదని చెప్పుచున్నాఁడు. ఆ మాట నిజమా అబద్ధమా ?

సోమ - ఆ సంగతి విమర్శింప మాకవసరము లేదు.

విబుధ — ఇంత యేల ! నిందాక యా కలికి నొప్పులు పడుచున్నదని చెప్పుకొనుచున్నారు. పుట్టినపట్టి పోలికంజట్టి నిశ్చయింప వచ్చునుగదా.

సూరి కేసరి — కుమారుఁ డుదయించినది. మీ రెఱుంగరు కాఁబోలు ! రెండు గడియలైనది. అప్పుడే కోటలో ఫిరంగి వైచిరి.

విబుధ — ఆ ధ్వని యదియేనా ? అయ్యో ! మంచి సమయము మిగిలి పోవుచున్నది. వేగముగా భోజనము చేయుడు. కోటలోనికిం బోవుదము. పుత్రోత్సవము పంచి పెట్టుదురు గదా.

సోమ — అగు నిదియే సమయము. ఈ యపకీర్తి మాపుకొనుటకై రాజు ద్రవ్యమెక్కుడు గానే ఖర్చు పెట్టును. పోవుఁదము రండు అని మాటాడుకొనుచు భోజనము చేసి నిష్క్రమించిరి.

బలభద్రుం డామాటలన్నియు విని ఔరా ! ఇది కడు చిత్రముగానున్నది. ఆ చిన్నది యుత్తమురాలు వలెఁ గనంబడుచున్నది. ఎవ్వఁడో నన్నుఁబోలినవాఁడే చర్యలఁ గావించి యుండవలయును లేకున్న నింత విపరీత ముండునా? అతండు నా తమ్ముఁడు కృష్ణుండు కాఁడుగదా ? రాజు తానిచ్చిన ప్రశ్నమున కెవ్వఁడో యుత్తరము వ్రాసినట్లు చెప్పుచున్నాఁడు. ఆ వ్రాఁత జూచినఁ దేటపడునని తలపోయుచు నా రాత్రి నిద్రఁబోయెను.

కనకాంగదుండును రాత్రి పండుకొని మఱునాఁ డుదయమున నా ప్రశ్నమున కిచ్చిన యుత్తరము వ్రాలు చూడవలయునని తలంచి యుదయమున లేచి సభఁ జేసి యా సభకు బలభద్రుని రప్పించి మంత్రి సామంతహిత పురోహితాదులు చూచు చుండ నా పత్రికం దెప్పించి యిది నీవు వ్రాసినది కాదా ? యని యడిగెను. అతం డాపత్రికం జూచి మేను పుల్లుమన అయ్యో ! యిది మా తమ్ముఁడు కృష్ణుండు వ్రాసినది. నా పేరు కృష్ణుఁడు కాదు, బలభద్రుఁ డందురు. దీనం దెల్లమైనది కదా ! ఎంతమోసము. నన్నూరక నిర్బంధించితిరి. అతం డీ యూరెప్పుడు వచ్చెను. అతని నిమిత్తమే నేను దిరుగుచుంటినని గద్గదకంఠముతోఁ బలికి యా పత్రికను ముద్దుపెట్టు కొనియెను, ఆ మాటలు విని సభాసదులెల్ల వ్రాసిన బొమ్మలవలెఁ జేష్టలుడిగి యూరక చూచుచుండిరి. ఆ రాజు విస్మయం బభినయించుచు ఏమీ ! మీ తమ్ముఁ డొకం డుండెనా ? అన్నన్నా ! మీయిరువురకు యించుకయున్న భేదములేదుగదా ? దుర్మార్గులు నీవేమియు నెఱుంగనని పలికినది మొదలూరక నిందింపుచున్నారు. నేను నాపుత్రికపాతివ్రత్య మెఱింగినవాఁడ గావున నింత విమర్శించితి. కానిచో నెంత ప్రమాదము రాఁగలదు అని పెక్కుగతుల వాక్రుచ్చుచు మీతమ్ముఁ డెందున్నవాఁడని యడిగెను. అతండును వారికి సంక్షేపముగాఁ దమవృత్తాంతమంతయుఁ జెప్పి వానిని వెదకి తీసికొనివత్తునని శపథముజేసెను. అతని [illegible] సభ్యులెల్ల [illegible] స్తోత్రములు చేసిరి. సువర్ణలేఖయుఁబుట్టిన పట్టి కృష్ణుని బోలియుండుటఁ

బలభద్రుండు మిక్కిలి సంతోషించెను. బలభద్రుండు కొన్నిదినములుమాత్ర మందుండి కృష్ణునిఁ దీసికొనివత్తునని చెప్పి యప్పడమితేని యనుమతివడసి యటఁ గదలి భార్యంజూచి మఱియుం బోవలయునని తలంచి వెండియు మధుమంతమను నగరమునకుం బోయెను. బలభద్రుండు వీటిలోఁ బ్రవేశించినతోడనే చూచి రాజభటులు సంతసించుచు ఔరా ! యెంతమోసము జేసితివి ? నీకంతఋన మాకుఁ జెఱసాల నుండవలసివచ్చెనుగదా ? తస్కరునికన్న నధికుఁడవని తోఁచుచున్నది. ఎందటిని గనుమూసి పాఱిపోయితివి ? అని పలుకుచు నతని చేతులకు నిగళములఁ దగిలించిరి.

అయ్యో ! ఇదియేమికర్మము. నేనేమినేరముఁ జేసితిని నా యిష్టము వచ్చినట్లు పోయితివి. అది తప్పుగా గణించితిరా ? రాజుగారి యల్లుడననియు నిదా నింపవలదా ? యని యెన్నియో ప్రతికూలవాక్యములు జెప్పెను. కాని వానిమాట లేమియు వినుపించుకొనక రాజభటులతనిఁ గారాగృహంబునకుఁ దీసికొనిపోయి యందుంచిరి. అప్పడు చికిత్సచేయుచున్న వైద్యులువచ్చి వానింజూచి "యెక్కడికిఁ బాఱిపోయితివి నీయున్మత్తవికారంబు లింకనుం దగ్గలేదా ? ఇప్పుడైన నీవు రాజుగారి కల్లుఁడవని యొప్పుకొనియెదవా ?" యని యడిగిన నతం డిట్లనియె. నాకు మా గ్రామము జూడవలయునని యభిలాష జనించినఁ బోయితిని. ఇది తప్పుగా గణించితిరా? నా భార్యను జూడవలయునని తలంపుగలిగి యిప్పుడు వచ్చితిని. నా యున్మత్త వికారము మీరేమి గ్రహించితిరి ? నేను రాజుగారికి నల్లుఁడను గానని మీతో జెప్పితినా యేమి? అల్లుఁడనఁయే కాఁబోలు, నన్నిట్టి మర్యాదచేయుచున్నారు. మా మామగారితోఁ జెప్పి మిమ్మేమి చేయించెదనో చూడుఁడని బెదరించెను.

అతని మాటలువిని వైద్యులు పిచ్చి కుదిరినదని నిశ్చయించుచుఁ దమకుఁ బారితోషికము వచ్చునని సంతసించుచు నతని నిగళంబులు విప్పించి సగౌరవముగాఁ గొల్వుకూటంబునకుఁ దీసికొనిపోయి దేవా ! మీ యల్లుని నిరామయుం జేసితిమి. ఈతని బుద్ధి చక్కఁబడినది. పరీక్షించుకొనుఁడని నుడివిన సంతసింపుచు నా రాజిట్లనియె. అన్నా ! యిప్పుడు నీ మనస్సు కుదురుగా నున్నదియా ? నీవు నాకేమి యగుదువు ? నీ పూర్వవృత్తాంతము స్మరణకు వచ్చినదియా ? యని యడిగిన నతండు విస్మయమునొందుచు నన్నిట్లడుగు చున్నారేమి ? నేను మీ యల్లుండను గానా ? మీ పుత్రికి రత్నమాలను నేను బెండ్లియాడలేదా ? క్రొత్తవానిగాఁ జూచుచుంటి రేమిటికి ? నేను మీ యల్లుండననియైనను జూడక వీరు నన్ను లేనిపోని తప్పుదు గణించి చెఱసాలం బెట్టిరి. దీనికై వీరిం దండింపవలయునని చెప్పెను ఆ మాటవిని యా రాజు సంతోషపారావారవీచికలఁ దేలియాడుచుఁ నా వైద్యులం గౌఁగిలించుకొని యార్యులారా ! మీరు చేసిన యుపకార మెన్నఁటికిని మఱువఁజాలను. నా యల్లుని నిరామయుం జేసితిరి. చూచితిరా ! వీనికిఁ బూర్వస్మృతి నేమియు

[illegible] చెప్పుకొనుచు వారికిఁ దగిన పారితోషికము లిప్పించి యతని [illegible] రత్నమాల యంతఃపురమున కనిపెను.

తనభర్త యున్మత్తవికారములంబాసి నిరామయుండై యున్నవాఁడను [illegible] యా రత్నమాల యత్యంత ప్రహర్షంబుఁ జెందుచు నతని కెదురుచని పాదంబులఁగడిగి తడియొత్తి రత్నపీఠంబునం గూర్చుండఁబెట్టి పూసురటిచే వీచుచు నార్యపుత్రా! ఇప్పటికైనను మీ చిత్తవికారము దీఱినదా? నాయందక్కటికము గలిగినదా? మీ వికారము వాయనిచో నే నేమైపోవుదునోకదా? యని వెక్కి వెక్కి యేడువఁదొడంగినది. అప్పుడతం డయ్యంగనను జేరఁదిగిచి యక్కునం జేర్చికొనుచు [illegible] గన్నీరు దుడుచుచు ముద్దాడి బోఁటీ! విచారింపకుము. మా సోదరులమాట జ్ఞాపకము వచ్చుటచే నీతోఁ జెప్పకయే యఱిగితిని. అది నాతప్పగును. ఉన్మత్తవికార మనుచుంటివి. ఆ మాట నాకర్థమైనదికాదు. అదియే మనవ్వఁడు నవ్వేడియ వితర్కించి తన వికారం బెఱుఁగఁడు కావున నట్లనుగు చున్నాడని నిశ్చయించి "పోనిండు ఇప్పుడామాట స్మరింపనేల? తలంచినంతనే నా గుండె ఝల్లుమనుచున్న" దని పలికినది. అప్పుడతం డది యేదియో చెప్పక తీఱదని నిర్బంధించిన నయ్యింతిబోఁడి వెనుక గృష్ణుఁడు కావించిన కృత్యములన్నియు వక్కాణించి ప్రాణేశ్వరా! నేనప్పుడు మీపాదంబులఁబడినను గుఱుతుఁబట్టక నీవు నాకుఁ దల్లివని పలికితివి. అప్పుడు నేనేమి చేయతగినదో చెప్పుఁడు. భగవంతు మీఁదనే భారమువైచి యారాధింపుచుంటినని యా కథ యంతయుం జెప్పినది. అతండప్పుడు ముక్కుపై వ్రేలిడుకొనుచు "అన్నన్నా! యేమి యాశ్చర్యము నేనిట్టి మీయూరు రానిదే వచ్చి యేమేమో యంటినని చెప్పుచున్నావే. ఇ తకన్న వింతయేమున్న" దనుటయు నా కలకంఠి మీకా మాట జ్ఞాపకమే యుండినచో నన్నప్పుడట్లేల యందురు. అదియొక యవస్థగదా! అప్పటివర్యలేమియు నిప్పుడు జ్ఞాపకముండవు. దానినేకదా యున్మత్త వికారమని చికిత్స చేయించితిమని పలికినది.

అప్పుడుడతండు అయ్యో! నా వృత్తాంతముఁ జెప్పినను మీరు నాకుఁ బిచ్చియెత్తినదని పలుకుచున్నారు వినుము. నేను నీతోఁ జెప్పక యల్లనాఁడు [illegible] బయలుదేరి పురమెల్ల వెదకి మా [illegible] తెరువునంబడి పది దినములు నడిచితిని మఱి యొకనాఁడు చంద్రకాంతము పట్టణముఁ జేరితిని. అందు [illegible] రాజుగారి యల్లుఁడనని యెల్లరు మన్నింప దొడగిరి. తరువాత రాజుగారు [illegible] తన యల్లుఁడనని కూఁతు సంతఃపురమునకుఁ బంపిరి. ఆ [illegible] యేమేమో సంభాషించినది. [illegible] నేమియు [illegible]
[illegible]
[illegible] యా తెఱంగు

వారి కెదిరింగించి యా బందీ దప్పించుకొని నిన్నుఁ జూడవలయునని నన్ను వచ్చుటచే వచ్చితిని. నన్ను రాజభటులు పట్టుకొని బందిగృహంబునం బెట్టిరి.

నా వృత్తాంతము వైద్యులతో మొఱపెట్టుకొనగాఁ దివ్యపదిప్సితమును నన్నిపటికి దీసికొని వచ్చినారు. ఇదియే నా వృత్తాంతము. పిమ్మట నాలోచింపు కొనుమని తన కథసంతయుం జెప్పిన విని యా విదూషిమతల్లి యుల్లము పుల్లమున నల్లన యొకింత తడవు విచారించి యిట్లనియె. ప్రాణేశ్వరా ! నిక్కము దెలిసినది. మీ తమ్ముఁడు మిమ్ముఁబోలియే యున్నవాఁడు కాఁబోలు. అతం డిక్కడికి వచ్చినం జూచి మీరనుకొని యిన్ని చిక్కులం బెట్టినారు. అతండు చెఱసాలనుండి తప్పించుకొని పారిపోయెను గాఁబోలు ! ఆ వెంటనే మీరు వచ్చుటచే మిమ్మే యతఁడనుకొని బద్ధుంజేసిరి. ఆహా ! మీ తమ్ముఁ డెంత నిస్పృహుఁడోకదా ? అయ్యో ! తనయెడ్డ పలికిన మాటలం దలఁచికొన సిగ్గగుచున్నది. మీరు క్రీడాంతరమునఁ జేసిన చేష్టల నెల్ల నుగ్గడించితిని. అన్నన్నా ! యెంత ప్రమాదము దాటినది ? అయ్యారే ! మా తోడికోడలు సైతము మిమ్ముఁజూచి మోసపోయినదిగదా ? కట్టా ! మీరిట్టి లేక రూపముతో నుండుటబట్టికదా ! యీ చిక్కులు మాకు వచ్చినవని పలుకుచు నారాత్రి యతనితోఁ గూడుకొని ప్రీతిగా వెళ్ళించినది.

మఱునాఁ డుదయకాలంబున నయ్యంబుజాక్షి తండ్రిని రప్పించికొని జనకా ! మీయల్లునివృత్తాంతము వింటిరా ? కడువిచిత్రమైనదిగదా ! వీరిద్ద ఱన్న దమ్ములొక్కటియే పోలికగలిగి ప్రజలను మోసము చేయుచున్నారు. ఈయన తమ్ముఁడు కృష్ణుం డనువాఁడు చంద్రకాంత నగరంబునఁ గనకాంగదుఁ డిచ్చిన ప్రశ్నమున కుత్తరముఁజెప్పి యాయనకూతురు సువర్ణలేఖం బెండ్లియాడుటకు నిశ్చయించుకొని యారాత్రియే యామెతోఁ గలిసికొని చెప్పకయే యెక్కడికో పోయెనట. అప్పద్మేందుముఖి గర్భిణియైనది. దానంజేసి సామంతరాజులందఱు తప్పుగా గణించి వెలివేసిరఁట. అంతలో మీయల్లుఁడు మనతోఁజెప్పక మార్గవశమున నక్కడి కరిగిరఁట. వీరింజూచి తమ యల్లుఁడనుకొని యారాజు మన్నించుచుఁ దనకూఁతు నంతఃపురమునకు బంపిరఁట. ఆ చిన్నది నావలెనే పరితపించుచు నెన్నియో మాటలాడినదఁట. ఏమియు విసిపించుకొనక నేను మీయల్లుడగానని పలుకుచు దప్పించుకొనివచ్చిరఁట. తరువాత నాఁడు వ్రాసిన ప్రశ్నోత్తరముల [illegible] [illegible] గుఱుతుపట్టి మీయల్లుడు బాలసందియము దీర్చెనఁట మనము [illegible] మోసపోయితిమి వీరితమ్ముడు కృష్ణుం డిచ్చటికివచ్చిన మీయల్లుడే యనుకొని [illegible] చిక్కులం బెట్టితిమి. వీరు మంచిగుణసంపత్తిగలవారు గనుక సరిపోయినది. [illegible] నెంత [illegible] [illegible] [illegible] [illegible] చేయుచు రాజభటులు పట్టుకొని [illegible] [illegible]. [illegible] [illegible]గా సంతసము

[illegible]డినది. ఇంతటిచోద్యము లెప్పుడైనను జరిగినవియా ? యని యా వృత్తాంత [illegible] చెప్పినది.

ఆ రాజువిని మిక్కిలి వెఱగుపడుచు వారిగుణసంపత్తినిగుఱించి వేనోళ్ళఁ [illegible]యుండఁబోదంగెను. ఆవార్తయంతయుఁ బట్టణములో వ్యాపించినది. జనులెల్ల సమ్మతంబుగాఁ జెప్పుకొనదొడఁగిరి. రోగము కుదిర్చితిమని పారితోషికములందిన వైద్యులఁ గుఱించి పరిహసింపఁబోదఁగిరి. రాజకుమారులను మహాత్ప్రాయులని వినుతింపఁదొడంగిరి.

బలభద్రుండు కొన్నిదినములుమాత్ర ముండుండి సోదరులవెదకు తలంపుతో [illegible] యనుమతివడసి పీరవేషము వైచుకోని కర కలితహస్తుండై యుత్తమాశ్వ[illegible]క్కి యవ్వీడువెడలి పురవనపక్కణారణ్య భూములదాఁటుచుఁ బోయిపోయి [illegible]నాఁడు సాయంకాలమునకు విక్రమనగరము సమీపించెను. అప్పుడా పట్టణము చక్కఁగా నలంకరింపఁబడియున్నది. వీధులన్నియుఁ బందిళ్ళు వేయఁబడినవి. ముత్తెంబుల తోరణంబులుగట్టిరి. రాజమార్గములన్నియుఁ బన్నీటితోడ దడుపఁబడుచున్నవి. బలభద్రుఁడు కడు వీరావేశముతో గుఱ్ఱముతో నరుగుచుండ రాజభటు లడ్డమువచ్చి "అయ్యా ! యిప్పుడు మహారాజుగారి కుమారుని వివాహమగుచున్నది. పురమంతయు నలంకరించిరి. గుఱ్ఱముతో వీధుల నడుచుటకు వీలులేదు. గుఱ్ఱముదిగి పాదచారులై యేగవలయు"నని చెప్పిరి.

వారి మాటల లెక్కఁగొనక బలభద్రుండు నిలుపక వారిం దాటి గుఱ్ఱమును దోలికొని వడిగా వీధిలోఁ బ్రవేశించెను. అతని రౌద్రాకారముఁ జూచి పోటుబంటఁగ పడఁజొచ్చిరి. దారిలో రాజభటు లతనిఁజూచి రాజ బంధుఁడని నిశ్చయించి వారింపలేక పోయిరి. మఱి కొంత దూరము చనినంత నొకచోటఁ బదుగురు గుంపుఁగూడి కలహ పడుచుండిరి. బలభద్రుం డాదాపునకు బోయి యాకోలహల మేమని యచ్చటి వారల నడిగెను. వారు "అయ్యా ! ఏ దేశమునుండియో తస్కరుఁ డొకఁడు చెఱసాలనుండి తప్పించుకొని పారిపోయి వచ్చెను. వాని వెదకుచు వచ్చి రక్షకపురుషు లీయూర వానిం బట్టుకొనిరి. వాఁడు వారికి లోఁబడక త్రోసివేయుటయు వాండ్రు తమ రాజశాసన మిచ్చుటి యధికారులకుఁ జూపి కొందరు రాజభటుల సహాయముగాఁ దీసికొని వానిం బట్టుకొనుచున్నారు. వాఁడు వీరందఱిని దిరస్కరించి పట్టువడ కున్నాఁడు. ఇదియే యీ కోలహల" మని చెప్పిరి.

ఆ మాట విని బలభద్రుండు "అతండు కృష్ణుం" డని నిర్ణయించి గుఱ్ఱము [illegible]గాఁ దోలి వారినెల్ల నిలువుండని వారించుచు నేమిటికి వీని [illegible] [illegible]న్నారని యడిగెను. వీఁడు దొంగ చెరసాల నుండి తప్పించుకొని వచ్చెను. [illegible] రమ్మన్న మా వెంట [illegible] [illegible]మని [illegible] ఏ [illegible] ? [illegible] యడిగిన

వాండ్రు "మాది మధురానగరము. వీఁడేమి తప్పుజేసెనో మాకుఁ దెలియదు. మేము జైలుసాల గాచియుండ మమ్ము మభ్యపెట్టి పారిపోయి వచ్చె" నని యా వృత్తాంతము చెప్పిరి. అప్పుడు కృష్ణుండు మిక్కిలి సంతోషించుచు వినయముతో నీ వేమి నేరము చేసి తివని యడుగఁగా నతండు బలభద్రుని గుఱుతుపట్టక "అయ్యా! నే నేమియు నేరము చేయలేదు. నిరపరాధుని బట్టుకొని యీ పట్టణములో బాధింపుచున్నారు. ఇంత యన్యాయ మెందైనం గలదా?" యని యా కథ యంతయుం జెప్పెను.

అప్పుడు బలభద్రుఁడు నెలుఁగెత్తి తమ్ముఁడా! నీ విట్లు చిక్కులఁ బడు చున్నావా? అయ్యో! నీ కొఱకు నేను బలుదేశములు తిరుగుచున్నాను. నేను నీ యన్నను బలభద్రుఁడనని పలుకుచు గుఱ్ఱము దిగి యతనిం గౌఁగలించుకొనియెను. అతండును పరమానందముతో నన్నను గౌఁగలించుకొనియెను. మాతృసహోదరప్రీతి సూచింపుచు నియ్యరు మాటాడికొనుచున్న సమయంబున రాజభటులు చటులముగా నలు గడల బాగు బాగు. మీ నిమిత్తము మేము మెంతసేపు వేచియుండుము. రమ్ము రమ్ము అని కృష్ణుని చేయిపట్టుకొని లాగుచుండఁగ బలభద్రుండు తలుగుచుఁ గరవాలము నీసి కొని యొక్క వ్రేటున వారి శిరములు ఖండించెను. అది చూచి యున్నవారెల్లఁ జల్లి ల్లుచు జాఱిపోయి యా దారుణము చమూపతి కెఱింగించిరి. అతండు పలువురు భటు లతోఁ గూడుకొని వారిఁ బట్టికొనుటకై యరుదెంచెను. ఆ లోపున రాజకుమారు లిరు వుర యుద్ధసన్నద్ధులై కరంబునఁ గరవాలంబులు ధరించి భయంకరాకారములతో నలు దెసలు దిరుగుచుండిరి. సేనా నాయకుఁడు వీరిం బట్టుకొనుటకుఁ బ్రయత్నముఁ జేయుచు నాయుధములఁ ద్రిప్పుకొనుచు వచ్చినంజూచి రాజపుత్రు లిద్దఱు త్రుటిలో వారినెల్లం గడతేర్చి వారి యాయుధంబుల లాగికొనిరి. ఆ ఘోరకృత్యముఁ జూచి పౌరులెల్లఁ దల్లడమందుచు వారికి భయపడి తలుపులు వైచికొని దాగికొనుచుండిరి.

అప్పట్టణాధిపతియైన విక్రమసేనుఁ డా వార్త విని వెఱఁగుపడుచు సేనం నెల్ల నంపి వారిం బట్టుకొని తీసికొని రండని నియమించెను. భేరీభాంకారాది నినాదము లతో సబ్బలములు మూఁగికొని పోరొనరించుటయు నయ్యిరువురు తురగారూఢులై కర వాలంబులఁ ద్రిప్పుచు విచిత్రగమనంబుల నరిగి యరిబలంబులనెల్ల చీకాకు నొందించి ముహూర్త కాలములోఁ బీనుఁగు పెంటలు గావించిరి. కాందిశీకులైన తమ వీరుల పరా జయము విని విక్రమసేనుండు మిక్కిలి చింతింపుచుఁ దనకుమారుఁడు సుగుణ నింగ వనిం జేరి "వత్సా! నీవు పెండ్లి కుమారుండవై యుంటివి. ఆ వీరు లెవ్వరో తెలి యదు. మన బలంబులనెల్ల నపమృదంబుఁ జేయుచున్నారు. మన రాజ్యంబు గైకొండు రేమో యని భయము గలుగుచున్నది. నేను వృద్ధుండ. యుద్ధము సేయనోప. ఇప్పుడు వారితో సంధి చేయుట యుచితమని తోఁచుచున్నది. నీ యభిప్రాయమే" మనవుడు సుగుణుం డిట్లనియె "తండ్రీ! మన పరాక్రమమింత యల్పమా! ఇప్పుడు మన మోపినఁ బ్రజలు నవ్వరా? నే నరిగి వారిం బట్టుకొని వచ్చెదఁ బంపుమని

[illegible] పసుపుబట్టలతోనే గుఱ్ఱమెక్కి కరవాలాది సాధనంబులు ధరించి చతురంగ బలంబులు సేవింప సంగరమున కరిగెను.

కృష్ణార్జునులకుం బోలె సుగుణసాగరునకును బలభద్రునకును నద్భుతంబైన ద్వంద్వ యుద్ధము జరిగినది. వారిరువురల నేయు నేర్పు, కాచుకొను పాటవము, పొడుచు ప్రతిభ, తప్పించుకొను నైపుణ్యము, లంఘించు లాఘవము, గతిచాతుర్యముఁ గాంచి చూపఱులు మిక్కిలి యగ్గించిరి.

వారలట్లు ఘోరంబుగఁ బోరుచుండ సుగుణసాగరుని గుఱ్ఱము ముందరి కాలునకుఁ గత్తివేటు దగిలి యది నేలం గూలినది. దానంజేసి యతండు సంగర భూమిఁ బడుటయు బలభద్రుండు నతని నరసి పెండ్లికొడుకు గావున జంపనిష్ట పడక పట్టుకొని పెడకేలు గట్టి కృష్ణుని వశముఁ జేసి యున్న సైన్యమునెల్లఁ బరాజయము నొందించెను. హతశేషుల వలన సుగుణసాగరుఁడు పట్టుబడెనను వార్త విని యతని భార్య పెండ్లి కూఁతురు మిగులరోషముఁ దెచ్చుకొని గంధమాల్యాలంకారములు దీసి కాసెకోకలు బిగియించి కరవాలాది సాధనంబులు ధరియించి మిన్నంటిన సంభ్రమముతో నశ్వారూఢయై రణభూమి కరుదెంచి విచిత్ర గతులతో దన గుఱ్ఱమును నడిపింపఁ జొచ్చినది.

తద్గతివిశేషంబు లరసి బలభద్రుండు విస్మయము నొందుచుఁ గృష్ణునితోఁ దమ్ముఁడా! రాచ బిడ్డల పౌరుష మెట్టిదో చూచితివా! ఈ చిన్నది వీని భార్య కాఁబోలు! పాపము వివాహానంతరమునఁనే సాంపరాయకము తటస్థించినది! ఈ చేడియ బవరంబుల గడితేరినట్లు తోఁచుచున్నది. కాచికొని యుండుమని పలుకుచు నా యువతితోఁ గలియబడి పోరుగావింపఁ జొచ్చెను.

విచిత్ర ప్రహరణంబుల నా యిద్దఱు పెద్ద తడవు దురము గావించిరి. కాని యెవ్వరికిని నోటును, గెల్పును గలిగినది కాదు. అప్పుడిరువురల మెచ్చికొనుచుఁ బోరు చాలించి నిలువంబడిరి. అప్పుడు బలభద్రుండు సాధ్వీమణీ! నీవెవ్వని కూఁతురవు? నీ పేరేమి? నీవీ విద్య యెవ్వని యొద్ద నేర్చుకొంటివి? మా గురువే నీకి విద్య నేర్పినట్లు తోఁచుచున్నది. కానిచో మఱియ ప్రహరణంబులకు నాగ నొరులకు శక్యమా? యని పలికిన నక్కలికి యిట్లనియె. సౌమ్యా! నీవు కృష్ణా యని పిలుచుచున్నావు. అతండు నీ తమ్ముఁడా యేమి? అట్లయిన నీ పేరు బలభద్రుఁడు కావలయును. ఆ మాట సత్యమేయైనచో నా వృత్తాంతము జెప్పెదనని పలికినఁ గంఠ [illegible] తుపట్టి మా ముద్దు చెల్లెలు సుభద్ర యేమి? అవును సందియము లేదు. [illegible] నైపుణ్యము మఱియొకరికి రాదని వక్కాణించెను.

అప్పు డా చిన్నది గుఱ్ఱము దిగనుఱికి యాయుధములఁ బాఱవైచి అన్నా! [illegible] నా భాగ్యమేమని చెప్పఁదగినది. మీ [illegible] దెలియలేదని

పరితపించుచున్న దాననని పలుకుచుండఁగనే బలభద్రుఁడు గుఱ్ఱము దిగి యమ్మానవ నక్కునం జేర్చుకొని గారవింపుచు నిట్లనియె.

చెల్లీ ! కృష్ణుండు నీ వృత్తాంతము కొంతఁ జెప్పెను. అతని విడిచిపోయి నీ వెందెందుఁ దిఱిగితివి ? ఏమి చేసితివి ? ఇప్పటి కెట్లు వచ్చితి ? నీ వృత్తాంతముఁ జెప్పుమని యడిగిన నత్తన్వి తాను బ్రహ్మరాక్షసుని చేతిలోఁ బడుటయు నతని యనుగ్రహము వచ్చుటయు, మందసము గోరి కొనుటయు నందు సుగుణసాగరుని రక్షించుటయు లోనగు వృత్తాంత మంతయుం జెప్పి మఱియు నిట్లనియె. అన్నా ! సుగుణ సాగరుడు నన్నుఁ బురుషుండనుకొని నేను తనకుఁ గావించిన యుపకృతికిఁ గృతజ్ఞతఁ జూపుచు నన్ను సగౌరవముగాఁ దన వీటికి దీసికొని వచ్చెను. మేమీయూరను చేరువఱకుఁ బ్రజలందఱు దల్లడిల్లు చుండిరి. బ్రహ్మరాక్షసుఁడు రాజపుత్రు నెత్తుకొని పోయెనను వార్త విని యతని తల్లిదండ్రులు సామంత రాజులు మొదలగు వారెల్ల నిద్రాహారములు మాని పరితపించుచుండిరి. అట్టి సమయమున మేము పట్టణములోఁ బ్రవేశించిన తోడనే రాచపట్టిని గుఱుతు పట్టి ప్రజలెల్ల మూగికొని యెక్కుడుగా నానందింపుచు ముందువోయి రాజుగారి కెఱింగించిరి. అప్పుడు నా వలన నతండు బ్రతికెనని విని యప్పటిఁ బ్రజలు నన్ను దైవముగాఁ జూచుచుఁ బూజింపుచుండిరి. తల్లిదండ్రుల మాటఁ జెప్పనేల ? అట్టి వైభవముతోఁ గొన్ని దినములు గడిపి గట్టుపట్ట కాలరి యొకనాఁడు నా వృత్తాంతమంతయు నీ రాజకుమారుని కెఱింగించి నా యభిప్రాయము వెల్లడించితిని. అతండు మితిలేని సంతసముతో నన్ను మన్నించుచుఁ దండ్రి కెఱింగింపుచు వివాహసన్నాహము గావింప నియోగించెను. దానం జేసి పట్టణమంతయు నలంకరించిరి. ఉత్సవములకు మితిలేదు. నేఁటికి వివాహము జరిగి నాలుగు దినములైనది హృదయమున మీ కొఱకుఁ బరితపించుచునే యుంటిని. ఇంతలో దైవయోగంబున మీరే యిప్పటికి వచ్చితిరి. దైవమాయ యిట్టిదని తెలియ బ్రహ్మాదులకు శక్యము గాదు. మనకుఁ దెలియునా ? చిన్నతనమున నెఱుంగక చుట్టి పనికిఁ బూనుకొంటిమి. దానం జేసియే యమ్మహాత్ముఁడు మన కిన్ని చిత్రములు చూపెనని యా కథ యంతయుం జెప్పినది. తరువాత బలభద్రుండు వారు గాంచిన చిత్రములు వారు పొందిన మోహము లోనగు చర్యలన్నియు జెప్పెను. అప్పుడు సుగుణసాగరుని బంధవిముక్తునిఁ జేసి బలభద్ర కృష్ణులు మన్నించుచుఁ దమ వృత్తాంత మంతయుం జెప్పిరి. వారి కథ విని యతండును వెఱఁగు పడియెను.

ఆ వార్త ముఖాముఖిగాఁ బట్టణమంతయు వ్యాపించినది. వారి బలపరాక్రమములు పౌరులెల్లరు నాశ్చర్యముగాఁ జెప్పుకొన దొడంగిరి. సుభద్ర తనయన్నలు చేసిన పరాభవము మన్నింపుఁడని సుగుణసాగరునిఁ బ్రార్థించినది. వారు తన స్వాలను

లని విని యతండు మిక్కిలి సంతోషించుచుఁ దదీయ శౌర్య సాహసాది గుణంబులఁ బలు తెఱంగుల నగ్గించెను.

పిమ్మట వారి నగరికిం దీసికొనిపోయి సుగుణసాగరుండు తండ్రితో నా వృత్తాంత మంతయుం జెప్పెను. విక్రమ సేనుండు మొదట సుభద్ర వలననే తన కులము నిలిచినదనియు నిప్పుడు సైత మాపేరింప మూలమున బలము నిలిచినదనియు బలుకుచు నా యింతిని వారిని నెక్కుడుగా శ్లాఘించెను. మునుపటి కంటె నెక్కుడు వైభవముగా నా వివాహ శేషము జరిగించిరి. బలభద్ర కృష్ణుల భార్యల నియవుర నప్పటికి రప్పించిరి. వారి వృత్తాంతమంతయు విని యచ్చటి ప్రజలు మిక్కిలి యబ్బురముఁ జెందుచుఁ గీర్తనలుగను బద్యములుగను బాటలుగను వారి చరిత్రము రచించి గానముఁ జేయుచుండిరి. మిగుల వైభవముతోఁ గొన్ని దినములచ్చటఁ గడిపి వారు తమతల్లి దండ్రులు తమ కొఱకు విచారింపుచుందురని తలంచి చిత్రసేను ననుజ్ఞఁగొని సుగుణసాగరుఁడు తోడరాఁ జతురంగ బలపరివృతులై కతిపయ ప్రయాణంబుల దేవ దుర్గపురంబునకుం జేరిరి. అందు బుధవర్మ పుత్రుల జాడఁ దెలియక చింతాకులస్వాంతుండై భార్యతోఁ గూడికొని సదాశివయోగి యను మహాయతీశ్వరుని చెంతఁ దత్త్వోపదేశములఁ బొంది వైరాగ్య ప్రవృత్తితోఁ గాలక్షేపముఁ జేయు చుండెను. అట్టి సమయంబునఁ దనబిడ్డలు ఘన వైభవముతో వచ్చిరను వార్త విని బ్రహ్మానందముఁ జెందుచు వారి నెదుర్కొనుటయు భార్యలతోఁ గొడుకులును భర్తతోఁ గూతురును నతని పాదంబులఁబడి నమస్కరించిరి వారినెల్ల గ్రుచ్చి యెత్తి వేఱు వేఱ వారి వారి వృత్తాంతము లడిగి తెలిసికొని సంతోష విస్మయంబులు మనంబునం బెనఁగొనఁ దత్సుగుణ సంపత్తి నభినందించెను. మఱియు వారెల్ల దాము గ్రామము విడిచినది మొదలు నాఁటి తుదివఱకు జరిగిన కథయంతయుఁ బూసఁగ్రుచ్చినట్లు తల్లి దండ్రులకే కాక చూడ వచ్చిన పౌరులకెల్ల వక్కాణించుచు దైవమాయ నెవ్వరు నతిక్రమింపలేరని సిద్ధాంత పరచిరి.

పిమ్మట బుధవర్మ కుమారుల చరిత్ర విని తన గురువగు సదాశివ యోగిని రప్పించి పుత్రుల నతని పాదంబుల బడవైచి మహాత్మా వీరు నా పుత్రులు. హరిహర శక్తి దేవతాతారతమ్యముఁ దెలియఁగోరి నాకు దెలియకుండఁ దీర్థయాత్రలు సేవింప బోయిరి. అందుఁ దమ దేవమహిమయుఁ గనంబడమి దైవంబుల నిందించిరి. ఆ రాత్రి మహాంధకారములో బడి చింతింపుచు నొక బిలములోఁ బడిపోయిరఁట. అందు ముప్పురను మూఁడు వింతలు గనఁబడినవని యా యుదంతమంతయు జెప్పి యోగీంద్రా! యిట్టి వింత లెందును గనివిని యెఱుంగము. అది యట్లుండ నిమ్ము. ప్రవాహములో శంఖచక్రాది సాధనధరులైన వైష్ణవులు వేనవేలు కొట్టుకొని పోవుచున్న లోకనికి జ్వాలలలోఁ త్రిశూల ధారులైన మహేశ్వరులు కొట్టుకొనిపోవుచున్న లోకనికి మనోజ్ఞ జ్వాలలలో మహా శక్తులు ముప్పురు నిద్ధలఁ జంపనిరెకొని యెగిరిపోవు చున్నట్లు

నాకూఁతునకుఁ గనంబడిరఁట. అందలి సాంకేతిక మేమియో తెలియఁజేయవలయునని వేఁడుకొనియెను. అప్పు డయ్యోగి యించుక ధ్యానించి రాజా ! నీ సంతానము హరి యధికుండా ? శివుఁ డధికుఁడా ? శక్తి యధికురాలా ? యను సందేహము గలిగి యా ముగ్వురిలో జగత్కారణమైన వేల్పేదియో ? యని తీర్థయాత్ర సేవించిరి గదా ? అందు దమ కేదియు సప్రమాణము గనంబడినది కాదు. పిమ్మట నిందించిరి. వారి చిత్తములు యదార్థ వేత్తృత్వమందు నిశ్చయాయత్తములై యున్నవి. వారియందు భగవదనుగ్రహము గలిగినది. కావున సద్గురూత్తముండు యదార్థమును జూపించెను. పరమాత్మతత్త్వ మొక్కటియే నిత్యమైనది. అది సగుణ మనియు నిర్గుణ మనియు రెండు విధములు. హరిహరాది రూపకల్పనలు సగుణోపాసకులు సేయుచుందురు. తర్కింప నవియు యదార్థములు కావు. మనుష్యు లెట్లు కాలానుసరణముగాఁ బోవుచుందురో వారును బోవుదురని సూచించుటకై వాతాగ్ని ప్రవాహాదులు గనపఱచెను. కాల ప్రవాహంబునంబడి యెల్లరు గొట్టుకొని పోవుచు సుఖ దుఃఖముల నందుచుందురు అని తెలియుటకై నీ పుత్రులు తన్మాయామయమైన సుఖదుఃఖముల నందిరి. ప్రపంచమును స్వప్నప్రాయమని దీనం దెలియక మానరు. నీవు నతిపుణ్యాత్ముండవు ; నీ పుత్రులు కడు పవిత్రులు కృతకృత్యులైరని యా సంకేతము లన్నియుఁ దెలియఁ జేసెను. ఆ నృపవర్యు పుత్రులతోఁ గూడ నా వృత్తాంతమును విని పరమానందమును బొంది వారిఁ గూడఁ దత్త్వోపదేశముఁ జేయుమని కోరికొనియెను. అప్పు డయ్యోగి వారికెల్ల నద్వైతతత్త్వ మహత్త్వము నుపదేశించి కృతకృత్యుల గావించెను.

గోపా ! నీవు చూచిన పాషాణ పేటిక సుభద్రం గరుణించి యిచ్చిన బ్రహ్మరాక్షసుని భోజన పాత్రము. అల్లనాఁడు శివవిష్ణు రాక్షసులు విసరిపాఱవైచిన నిచ్చట వచ్చిపడినది. నీ వెట్లయిన నన్ను విడువవని యా కథ యంతటితో ముగింపక సాంతముగా వక్కాణించితిని. ఇదియే దీని వృత్తాంతము అని యమ్మణిసిద్ధుండు శిష్యునితోఁ గూడఁ దదనంతరావసథమునకుం జనియెను.

ముప్పది తొమ్మిదవ మజిలీకథ.

ముప్పది తొమ్మిదవ మజిలీయందు గోపాలుండు వింతలం జూడ నరణ్యాంబునకుం జని తిరుగుచు నొకచో రెండు బారల దంతమొకటి గనబడుటయు విస్మయముతో దాని వెండిదంతము వోలె భుజమున నిడికొని తన యయ్యవారి యొద్దకువచ్చి నమస్కరించుచు నా రదనం బతని కురంగట నిడి స్వామీ! ఇది దారువుగాదు, పాషాణము గాదు, లోహము గాదు. దీని స్వరూపముఁ జూడఁ బంటివోలెఁ గనంబడుచున్నది. ఇట్టి పండ్లు ధరించిన జంతువు కళేబరమెంత యుండవలయును ? అది యే జంతువయి యుండును. దీని వృత్తాంతము విన వేఁడుక నాకు గాదు. మీకును సంతోషమే యైయుండక పోదు. మీ మాణిక్యముచే దీనియుదంత మరసి వక్కాణింపుఁడని

[illegible]యు నమ్మఁజేసిద్ధుంచు తద్రాజ్యమునకుఁ దానును [illegible]గుపడుచు భోజ[illegible] నౌరిచోఁ గూర్చుండి మణిప్రభావమునఁ దట్పూర్వోత్తరముఁ దెలిసి [illegible] పుష్పించు సత్కథ యిట్లు చెప్పందొడంగెను.

కీర్తికేతుని కథ

[illegible] ధాన్యరంబున సకల సంపదలకు [illegible]రంబై యుజ్జయి[illegible] యున్నది. అప్పురమునకు [illegible] యయ్యుండె [illegible] బ్రజలం [illegible] ఐశ్వర్య పారావారా[illegible] సర్వ[illegible] గీర్తికేతుండను [illegible]. ఆ కీర్తికేతుం డపకీర్తి కేతుండై యుక్కు గుణంబున [illegible] విపరీతమతి ప్రచారంబునఁ [illegible]చారంబుల నాక్షేపించుచు సింహాసన [illegible] కొన్ని వాసరముల కొకనాఁడు మంత్రులరావించి యమాత్యులారా! మనదేశమంత వైశాల్యము గలది. అందాదాయమెంత ? వ్యయమెంత. ఇప్పుడు బొక్కసముల రొక్కమెంత యున్నది ? చేయవలసిన పనులేమి ? సవిస్తరముగాఁ దక్క[illegible]ఁడని యడిగిన నా సచివు లొండొరు లాలోచించుకొని యల్లన నిట్లనిరి.

దేవా ! మనదేశ పటమిదిగో చూడుఁడు. కడు [illegible]న్నది. దీనిలో సగ మగ్రహారములకుఁ గాను, దేవాలయములకుఁ గాను, సత్రములకుఁ గాను విభజింపఁబడి యున్నది. మిగిలిన భూమి యాదాయము కడు స్వల్పము. వ్యయమునకు మితము లేదు. అమ్మహారాజు గడియకే కోటులకొలఁది పంచి పెట్టుచుండు. ఆ దాత కీయరాని వస్తువు లేదు. అడిగిన వాఁడే పాత్రుఁడు. దాపున నున్న వస్తువు దేయకు [illegible].

శ్లో॥ సిరిస్త తె సహస్రంతు నియుతంతు ప్రజల్పితె
హసితె లక్షమాప్నోతి తుష్టె కోటిరోన్నపె.

అపథ్యాసుఁడు చూచిన [illegible], మాటలాడినఁ బదివేలు, నవ్విన లక్షయు, సంతోషపడినఁ గోటియు నిచ్చువాఁడు. ఇప్పుడు నిలువ యేమియులేదు. [illegible] మునపై చందెత్తునపు డొక బ్రాహ్మణుఁడు యాగార్థము [illegible] యాచించినంత భాండా గారములనున్న ధనమంతయుఁ ద్రవ్వించి యిచ్చి [illegible]. మన దేశమునం గాల [illegible] దాయసట్ నిల్పఁబడిన సత్రములు [illegible]న్నవి. వానికెల్లఁ [illegible] పంపుచుండవలయును. [illegible] ప్రతిదినము [illegible] డిగారు [illegible] పదివేల [illegible] గలదని యా యుదంత మెరింగించిరి. అతండు

విస్మయ మభినయించుచు నోహోహో ! మా తండ్రి యెంత యుక్తముగా రాజ్యము నాపించెను. మీ మాటలు వినఁ జాల సంతోషము గలిగినది. దీనికంతయు మీబుద్ధి బలమే సహాయ భూతమై యొప్పినది కాఁబోలు. దేశమే చిన్నదఁట దానిలో సగముగ్ర హారములఁట. మిగిలిన సగము సత్రముల కంట. ఉన్న వారు మన్ను తినవలయు. నంట చక్రవర్తి యని పేరంట మేలు మేలు, బాగు బాగు, సాధు సాధు. మాపితృ వ్యుఁడు మంచి యుక్తముగా రాజ్యముఁ జేసెను. మమ్ముల మంచి నిర్వాహకముఁ జేసెను. నిత్యము దలంచు కొనవలసినదే. చొక్కినములనే పైన రొక్కము మిగులు నేమో యని చావఁబోవు సప్పుడయ్యుం గడతేర్చి పోయెంగదా ? ఇకఁ గొదవయేమి? ఛీ ! ఛీ ! యింత యవివేక మెందైన గలదా ? యాగకుల స్తోత్ర పాఠములకుబ్బి సంసారము భ్రష్టముఁ జేసికొందురా ? బ్రహ్మవని పొగడినంతనే బ్రహ్మయయ్యెనా యేమి ? ప్రభుత్వము ధనమూలమై యున్నది. గ్రీష్మకాలంబున నల్పసరస్సువలె ధనహీనుని ప్రయత్నము లన్నియు నశించును. ధనము లేనివాఁడేమి చేయఁగలఁడు ? ఆదాయ మెఱిగి వ్యయము జేయవలయును. నీతి వాక్య మాయన చదివియుండలేదు కాఁబోలు. మీకైన బుద్ధిలేదా ? ఇసిరో యీ ధనహీన రాజ్యము నే నెట్లుపాలింతును. మా యధికార మర్త్యుల పొట్టలు విచ్చబెట్టుటరా ? యని క్రమముగా నభివృద్ధినొందు కినుకం గనుఁగనఁ గెంపుగదురఁ బలికిన విని బెదరుచు మంత్రు లిట్లనిరి.

దేవా ! మే మేమి చేయుదుము. మీ జనకుఁడు తానిచ్చుచుండ వలదనిన వానింబట్టి శిక్షించుచుండును. లుబ్ధజనులఁ దన రాజ్యములో నుండవలదని యాజ్ఞాపించెను. దానం జేసి యాయన ముందర నే మాటయుఁ జెప్పుటకు శక్యము గాదు. అది యునుం గాక ఆ పుణ్యాత్ముఁడు మన దేశములో ధనమున్నఁడు స్వీకరింపలేదు. కోరినంతనే యాకాశము కాంచన వర్షము గురియుచుండును. ఆ దాత యెంత పంచి పెట్టినను గొదవలేక కావలసినంత విత్తము ప్రోగుపడినది. అతనికిఁ దైవ బలము గలిగి యున్నదని స్తుతించుటయుఁ బంట్లు పటపట గొఱుకుచు గీర్తికేతుం డిట్లనియె.

కాలిమలారా ! మీ స్తుతివచనములు విరమింపుఁడు. నేను మా తండ్రివలె యాచకుల ముఖస్తుతి వచనముల కానందించను. అదృశ్యమైన యా మహిమయునిత్య మైహిక సుఖముఁ జెడఁగొట్టుకొనుట నా దలంపుకాదు. ఏ వ్యక్తియుఁ గల్పించుకొనిన దాన ధర్మములని బ్రాహ్మణులు ప్రజల బాధింపుచుందురు. అగ్రహారముల కనియు, సత్రముల కనియు, దేవాలయముల కనియుఁ బేరులు చెప్పి ధనము [illegible] చుందురు. [illegible] వాండ్రిచిన్న పంచకులు లేరు. మా తండ్రి వట్టి [illegible] వాండ్ర మాటల నమ్మి రాజ్యమంతయు శూన్యము గావించెను. ఇప్పుడు దానిని [illegible] [illegible] వలయును గదా. [illegible] సత్రములన్నియు గట్టి పెట్టించిసొమ్ము [illegible] [illegible] [illegible] [illegible] [illegible] గొడవలేదు. ఈ గ్రహారముల నన్నటిఁ [illegible] [illegible] [illegible]

రాజ్యములో యాచించినవారి నపరాధులవలెఁ దండింపవలయును. అట్లయిన యాచకులు లేకపోవుదురు. మా తండ్రి కోటులకొలఁది ధనమిచ్చియు మా రాజ్యము యాచక జన శూన్యముగాఁ జేయలేకపోయెను గదా ! మీరు నా యానతి ననుసరించి నేటి నుండియుఁ గ్రొత్త శాసనముల దేశములోఁ బ్రకటింప వలయును. నా యాజ్ఞ మన్నింపని వాని నధికారము నుండి తొలగింతునని పలికి యా నృపుం డంతఃపురమున కరిగెను.

సాధుమతులగు మంత్రులు తమ కిష్టము లేకున్నను రాజశాసన మా మఱునాఁడే పట్టణములోఁ జాటింపఁజేసిరి. ఆ వార్త దాసీముఖమున విని కీర్తికేతుని పట్టమహిషి చారుమతి మిక్కిలి పరితపించుచు నా రాత్రి సోపాలంభముగా మగని కిట్లనియె. ప్రాణేశ్వరా ! మీ తండ్రి సాహస వితరణాది గుణంబుల శిబికర్ణదధీచాదుల సిగ్గుపరచుచుఁ ద్రిలోక విఖ్యాతమగు కీర్తిసంపాదించి నాకలోక మలంకరించిరి. అమ్మహాత్ముని పేరు దలంచినంతనే మూర్ఖునకైన మేను పులకింపక మానదు. అయ్యయ్యో ! అపహాస్యుఁడవై చిన సత్రములన్నియుఁ గట్టిపెట్టించి దేవాలయముల మూయించి యగ్రహారములకుఁ బన్నులు గట్టించిరట. యెంత పాపము ! ఎంత మోసము ! దేవతాతిథిపూజలు సాగని రాజ్యము రాజ్యమా ! కటకటా ! మీ బుద్ధి యింత విపరీతమైనదేమి ! రాజ్యము మీ రొక్కరే చేసితిరా ? ఇంతకుఁ బూర్వ మెందరైరి. ఇఁక ముం దెందరు గానై యున్నారు ? అట్టి యుత్తమునికి జనించిన మీ యందిట్టి నికృష్ట గుణంబులు సంక్రమించుటకుఁ గారణ మరయ వలసియున్నది వినుండు.

శ్లో॥ అభ్రచ్ఛాయా విషయసంపదా గిరినదీవేగోపమ యౌవనం
మానుష్యం జలబిందులోలచపలం ఫేనోపమం జీవితం
ధర్మం యో న కరోతి నిశ్చలమతి స్స్వర్గార్గళోద్ఘాటనం
పశ్చాత్తాపహతో జరాపరిగత శ్శోకాగ్నినా దహ్యతే॥

సిరులు మెఱుపులవంటివి. యౌవనము ప్రవాహవేగమైనది. జీవితము [illegible] నాశము నొందునది అని తెలిసికొని నాకద్వార కవాటములఁ బాటించు ధర్మము చేయఁడో వాఁడు జరాపీడితుఁడయి పిమ్మట దుఃఖించునని పురాణములు ఘోషించుచున్నవి. ఈ సంసారము దీర్ఘస్వప్నమువంటిది. దీని నమ్మి మీ రిట్టి మహా యశమును గళంకపఱచెద రేమిటికి ? నా ప్రార్థనను మన్నించి ధర్మకార్యముల యథాపూర్వముగా జరుగునట్లు నియమింపుడని వేఁడుకొనిన నతం డిట్లనియె.

ఇంతీ ! నీ వేదాంతము నాస్వాంతమున కెక్కదు. [illegible] ధనము [illegible] వ్యయముఁ జేయుచుండెను [illegible] మా తండ్రికి [illegible] ధనము సంపాదింపవలెను. [illegible]

బోధింపవలదని చెప్పిన విని యప్పు డతి చింతించుచు వెండియు నిట్లనియె. నాథా ! మనకు ధనము లేదని విచారింపవలదు. పెరటిలోఁ గల్పవృక్షమున్నమాట మీ రెఱింగినచో నిట్లనరుగదా ! కోరినంత నాపాదపము వలసిన ద్రవ్యమిచ్చెడిని. మీకుమాయని తరముదాక న్యామాయఁ దనయుల్లపీరదు. మనసువచ్చినట్లు వ్యయముఁ జేసికొనవచ్చును. దేవతాతిథిపూజల మానిపింపనేల ? యని యడిగిన నాయఁడును "ఓహో ! నీ యూహ మిదియా ? తెలిసినది. నీకన్నుల కదియొకటి నెఱసునాగునఁ బడయుచున్నది కాఁబోలు. పాప మాతెఱఁగంటి యేఁడు మూఁడుతరములదాఁక న్రామాఁడు మనయింటనుండునట్లు వరమిచ్చెనుగాని కానిచో నామహాసుభాఁడు దానిసైత మేదిచ్చగానికో యియ్యఁకపోవునా ? ఆవృక్షశాఖలవిఱిచి పంచుమనియా నీయభిప్రాయము ? బాగు బాగు ! అదియర్థుల కడుపునింపుటకు బ్రార్థింపఁదగినది కాదు. రాజ్యాంగవిషయమై పెద్దగా దానిఁ బ్రార్థింపవలసియున్నది. పోపొమ్ము ! రాజకార్యవిషయము నాఁడువాండ్ర కేమిటి" కని మందలించిన విని యమ్మించుబోఁడి ముక్కుపై వ్రేలిడుకొని వెఱఁగందుచు నిట్లనియె.

ఆహాహా ! నీవా మహాసుభావుని కెట్లు పుట్టితివో కదా ? నిన్ననవలసిన పనిలేదు. నీయట్టి యల్పబుద్ధి నట్టివానికిం బుట్టించిన విరించిన దిట్టవలయును. నీ బానిసత్వము గ్రహింపక బుద్ధిగలపవచ్చిన నన్ను నేను నిందించుకొనుచుంటినని యేమోపలికి యందు నిలువక యక్కలికి లోపలికిం బోయినది. కిరీటికేతుండును దదీయవాక్యంబు లాలించి భుజగమునంబు చందంబున రోజుచుఁ గంతగతంబగు సహంకారముతో నామమాటలు లేమినుఁ బ్రత్యుత్తరమీయక తన నివాసమున కరిగెను.

విజయభాస్కరుని కథ

గీ॥ ధర్మముల యిక్కఁ బాయనో • ధర్మరాశి
సుగుణముల ప్రోగ శౌర్యతే • జోనిధాన
ముదకళాపూర్తి విజయభా • స్కరుఁ డనంగఁ
దనరువాఁడు మదీయనం • దనుఁడు ఘనుఁడు.

పదియాఱేఁడుల ప్రాయముగల యద్బాలుఁడు పాతాళమునుండి యింటికివచ్చి మనోహరుని దుర్వ్యాపారమునకై యొద్దియో ధ్యానించుచున్న బాహుమతిం గాంచి "అమ్మా ! నేను బతిదినము బడినుండివచ్చునప్పుడు ముచ్చటగాఁ జూచుచుఁ జేతులుం జాచి యెత్తుకొని ముద్దుపెట్టుకొనుదానవు. నేఁడు నాకేసుఁజూడక చింతించుచుంటివేల ! కారణ మేమి" యని పలుకు పుత్రుని నగిసఁ గదిసి గౌఁగిలించుకొని యా సతీతిలకము "నాయనా ! నీకేమి చెప్పుదును. మీ తాత మిగుల మిష్టాత్ముఁడు. అతని కడుపున నట్టి పుత్రుండు విపరీతబుద్ధి యైనాడని విచారింపుచుంటి.

శ్లో॥ ఉపదేశోహి మూర్ఖాణాం ప్రకోపాయ నశాంతయే
పయఃపానం భుజంగానాం కేవలం విషవర్ధనం.

"పాములకుఁ బాలుపోసిన విషమైనట్లు మూర్ఖులకు మంచిమాటలు చెప్పినను కోపమునకుఁ గారణమగుఁ గాని శాంతిగలుగదు" అని యావృత్తాంత మంతయు విన్పించిన ధర్మశీలుండగు నబ్బాలుండు "తల్లీ! నీవూరడిల్లుము నేనించుక పెద్దవాఁడనైన గనుక మా తాతరీతి నధికవిఖ్యాతి సంపాదించి సంతోషము గలుగఁ జేసెద" నని యూరడిల్లఁ బలికిన యాడింభకుని మాటల కాబోఁటి పరమానందమునొందెను. మఱియు గిరికేతుండు ధాన్యములగు భాండాగారముల గల్పవృక్షమును బ్రకాశింప నిస్తులనవమణివసుపూరితములుగాఁ జేసికొని యందుఁ గాపైన బీదసాదలకు బొక్కసములకు ముద్రలువైపించి యధిక పైసున్యవృత్తితో రాజ్యంబు సేయుచు —

సీ. అతివైభవాఢ్య దే • వాగారములను గ
 వ్విలముల కునికిప • ట్టులుగఁ జేసె
సతతభూసురసంఘ • సంకీర్ణసత్త్రిమం
 దిరముల నెల్ల • నద్రియలకిచ్చె
నవనీసురులు స్వేచ్ఛ • ననుభవించెడు నగ్ర
 హారంబులకుఁ గట్టె • నధికకరము
నవరాధులను బోలె • నర్థుల బంధించి
 చెఱసాలఁ బెట్టించి • పరిభవించె

గీ. స్వతంత్రక్రియాచార • సరణిమాన్పె
 వేదశాస్త్రాదివిద్యావి • వేశముడిపె
 దానధర్మము లను మాట • దప్పుఁ జేసెఁ
 గిరికేతుఁ డపఖ్యాతి • కేతుఁ డగుచు.

ధీరమతి యగు చారుమతి ప్రజల దైన్యోక్తుల విననోపక పరితపించుచు రహస్యముగా బొక్కసములనుండి రొక్కము సంగ్రహించి పాఠశాల నరుగునప్పుడు కుమారున కిచ్చి నిరుపేదలకుఁ బంచిపెట్ట నియమించుచుండును. వితరణశీలుం డగు నబ్బాలుండును ప్రతిదినము గోటమాటున నిలిచి దీనులకా ధన మిచ్చుచుండును. దానం జేసి యారాజకుమారుండు బడికిఁ బోవుసమయ మరసి వేనవేలు దరిద్రులా ప్రదేశమున మూఁగికొని యుందురు. విజయభాస్కరుఁడు తల్లితో నిప్పుడు చెప్పరయు బోసిళ్ళకొలఁదిధనముఁ దెచ్చి యర్థులకు విరజిమ్ముచుండుటఁ జూచి మిత్రమాచ్ఛనిఖ్యాతి యుతుఁడే నిజుపఁ గలఁడని చూపఱులు గొనియాడుచుందురు. చోరులకుఁ బోర్లంబుసంబోలె కితవునకు జూదమున భాతిఁ జారునకుఁ గామ తంత్రంబునఁ బంచమున నబ్బాలక శిఖామణికి ప్రగమ్మక్రమముగా వితరణగుణంబున

వ్యసన మధికముగా వొచ్చినది. ఐదికిఁ బోవుటయుఁ జదువుటయు మాని యతండు రెండుపూటలయందు ధనము దొంగిలించివచ్చి రహస్యముగా నర్థిసాత్కృతముజేయఁ బొతంగెను.

ఇట్లవిచ్ఛిన్నముగాఁ గొన్ని దినములు జరిగినంత నొక్కనాఁడు కీర్తికేతుఁడు బొక్కసములఁ బరీక్షించి రొక్కము తక్కువయగుటఁ దెలిసి కాపలివారలం బట్టుకొని నిర్బంధించుటయు వాండ్రు వెఱచి దేవా! మీకుమారుఁడు మాతృబోధచే మీనిముద్రలఁ బాటవంబున భేదించి విత్తము సంగ్రహించుకొని వీధివీధులం దిరుగుచు నర్థులకుఁ బంచిపెట్టుచున్నవాఁడు. అచిన్నవాని నీపట్టణమెల్ల నెఱుంగునని యా యుదంతమంతయుం జెప్పిరి. అప్పు డతండు మండిపడి యేమేమీ! విజయభాస్కరుఁడే యీధనము హరించినవాఁడు. అన్నన్నా! ఇంటిదొంగ నెవ్వఁడు బట్టుకొనగలఁడు? తల్లి చెడుబోధయేకదా దీనికిమూలము కానిమ్ము తత్కృత్యమునకుఁ దగినఫలము గుడిపించెదనని తలంచుచు నాకులపాంసునిఁ బట్టియుండని పలికి వారి వెంట విజయభాస్కరుఁడు దానమిచ్చుసమయమున నాప్రదేశమున కరిగెను. అందు——

సీ. భూధరాత్మజ! నేని • రాధారుఁడను దివ్య
 సుత! నేను జాల దీ • నుఁడ మహాత్మ!
బహ్వపత్యుఁడ నేఁ గృ • పాపరీతస్వాంత!
 యధికవిద్వాంసుఁడ • నసఘ! నేను
నాకిమ్ము నాకిమ్ము • నాకిమ్మటంచు గుం
 పులు గుంపులుగఁ దన్ను • మూగికొనుచు
నర్థులు బొదపేయ * నలుక యించుక లేక
 మొగమునఁ జిఱునవ్వు • ముద్దుఁగులుక

గీ. చిన్ని చేతులతోడ ముం • దున్న గంప
లోని బంగారునాణెము • ల్మానికములు
చెలఁగి ధాన్యంబుహోలె దో • సిళ్ళ కొలఁది
దాన మొనరించునట్టి సం • దనునిఁ గనియె.

అట్లు వితరణాహేమతోఁ బంచిపెట్టుచున్న పట్టిం గాంచి యానృపతి యపరిమితయహంకారముఁ బెంపుచు నందనునితోఁగూడ నందున్నవారినెల్ల బట్టుండని కింకరుల కాజ్ఞ యొసంగుటయు నవ్విధంబెఱింగి కురంగంబు తెఱంగున నృపకుమారుం డెరిగి యా గుంపునుండి తప్పించుకొని పాఱిపోయెను. కీర్తికేతుండును కింకరులచే బట్టుబడిన యర్థులయొద్దనున్న ధనంబంతయు లాగికొని రాసిగాఁ బోయించి గుండెలు బాదుకొనుచు అయ్యయ్యో! ఇంతసొమ్ము ప్రతిదినము ప్రజలపాలు సేయుచున్న వీఁడు నాకు శత్రుఁడుగాక పుత్రుండా? ఇంతవఱకున్న తండ్రిచేఁ [illegible]

రాపురము నిలుపుకొంటినని సంతసించుచుండుగాని [illegible]నీచుపుత్రుల గ్రహింపనైతిని. [illegible] నీవుపతి[illegible] చేయుచున్నది. కటా ! నీ పాపులని మన్నించినచో ముప్పు రాకుండునా ? [illegible] [illegible] కలంచి రోషావేశముతో నాయకులనెల్ల బద్ధులంగావించి [illegible] [illegible] [illegible] మంత్రులతో నేడియో చెప్ప[illegible] [illegible] [illegible] [illegible] కింకరులువచ్చి స్వామీ ! నమస్కారము, మేము [illegible] [illegible] ఇంతవనుము యువ రాజుగారు వచ్చి [illegible] [illegible] [illegible]పద్యమును జదివిరి.

క. [illegible] ! [illegible] నీను న
[illegible] దాన[illegible]ందిన యర్థ లిప్పు డ
[illegible] [illegible] [illegible] [illegible] కా
[illegible] [illegible] [illegible] కృపణాత్ములగొల్వ నేటికిన్.

అని పద్యమును సత్తరువరము జీవ్వన నాశసంబునకెగసి యంతర్ధాన [illegible]నది. ప్రతిక్రియారహితమగు నక్కార్యంబునకు వగచుచు మేము దేవరకు విన్నవింపఁ జనుదెంచితిమి. ఆ పాదపస్థానంబున జీబువేరైనలేదు. అగాధమైన గర్తమాత్ర మున్నదని చెప్పుచుండగనె యాతేఁడు నఱకఁబడిన మోడువలె నేలంబడి మూర్ఛిల్లి కొంతతడవునకు లేచి పెద్దయెలుంగున హా ! వంశనాశన ! హా ! పితృశాత్రవ ! హా ! క్రూరాత్మా ! యెంతపని చేసితివిరా ! అయ్యో ! కల్పవృక్షము వలన నెన్నియో ప్రయోజనములు దీర్చుకొనవలయునని యుబ్బరూట లూరుచుంటిని. తొందరయేల యని యుపేక్ష జేసితినిగదా ! యేదియు లేకపోయినది. ఏమి చేయుదును. సాధన మేమని యనేక ప్రకారముల విలపించుచు మంత్రులచే బోధింపఁబడియు దెలివిగానక పెద్దతడవు శోకసముద్రములో మునిఁగియుండెను.

పిమ్మట నానరేసుండు రౌద్రావేశముతోఁ గటంబు లదర బొమలు ముడివడఁ గన్నులెఱ్ఱఁజేయుచు బటురవంబున భటులతో మీరిప్పుడేపోయి నా కప్రతికారంబు నపకారంబును గావించిన భార్యాపుత్రుల [illegible]యపుర మహారణ్యమునకుఁ దీసికొనిపోయి వధించిరండు పొండు. తదీయరక్తంబు గన్నులం జూచువఱకు నేను భుజింపను. దీని కించుక వ్యతిరేకము జరిగించితిరేని మిమ్ము సకుటుంబముగాఁ నాశనము జేయింతునని భయంకరముగాఁ బలికి శోకగృహంబునకుం బోయి తలుపులువైచికొని పండుకొని యెను. ఆ సభలో మంత్రులుగాని హితులుగాని పురోహితులుగాని యాతని మాటకడ్డు చెప్పలేకపోయిరి. భయంకరులగు రాజకింకరులప్పుడే యంతఃపురమున కరిగి [illegible] తునితో నేడి[illegible] ముచ్చటింపుచున్న కాయమతింజూచి నమస్కరింపుచు అమ్మా ! [illegible] [illegible]యుదుము ? దారుణమగువార్త మీకిప్పుడు చెప్పవలసివచ్చినది. మీరు కుమారునిచేత [illegible]వారికి వ్యతిరేకము పనులు చేయించిరఁట. అందులకుగాను మిమ్ము [illegible] [illegible] అని చెప్పి కన్నీరు విడచుచు మాటాడలేక యూరకుండిరి.

ఆమాటలు విని యాబోటి నేలంబడి మూర్ఛఁబోయినది. కుమారుండు సేదఁదేర్చి అమ్మా! వీరిమాటలువిని నీవిట్లు మోహమందెదవేల? నేను నేఁటి యుదయమునఁ శాతకాలలోఁ జదివిన శ్లోకమును వినిన నీకు వైరాగ్యము గలుగక మానదు. వినుము.

శ్లో॥ రోగశోకపరీతాపబంధనవ్యసనానిచ
ఆత్మాపరాధవృక్షాణాం ఫలాన్యేతాని దేహినాం॥

శోకము, మోహము బంధనములలో నగు వ్యసనములు తాను గావించిన యపరాధములను వృక్షముల ఫలములని తెలిసికొనుము వాని ననుభవింపకతీరదు.

తానుజేసిన కర్మయే తన్ను శిక్షించును. తన కర్మయే తన్ను రక్షించును. ఒరులెన్నడును గర్తలుగారు. లోకప్రవృత్తి యెఱింగియు నిట్లు చింతించుట యవివేకము కాదా? మఱియు వినుము.

శ్లో॥ నిపతతు శిఖరా ద్రద్రేర్మజ్జతు జలధౌ హుతాశనం
విశతుఃకిరతు భుజంగమైర్వ్యా నాకాలెకస్యచి న్నాశః॥

క. గిరి యెక్కి పడిన ధర సా
గరమున మునిఁగినను బావకముఁ జొచ్చిన ధీ
పిరఫణులతోడ నాడిన
మరణకాలమున రాదు మహి నెవ్వనికిన్.

అని యుపదేశించిన కుమారుని వివేకవచనమునకు మిక్కిలి వెఱగు పడుచుఁ జారుమతి ధీరమతియై మాఱుమాట పలుకక శోకముపసంహరించుకొని పెండ్లికిఁ బోవునట్లు సంతోషింపుచుఁ గుమారునితోఁ గూడఁ గింకరనిర్దిష్టమగు స్యందన మెక్కినది. రాజభటు లర్ధరాత్రంబున నౌరులెఱుంగకుండ వారిం గాంతారమునకుం దీసికొనిపోయి దుఃఖముతో రాజశాసనముఁ బూర్తిగా జదివి వినిపించిరి. అప్పుడు చారుమతి ధైర్యమాపఁజాలక మోహ మందుచు "అయ్యో! నాముద్దులపట్టి మరణము నేను జూడజాలను. నన్ను ముందు వధింపుఁడు" అని కుమారు నక్కునం జేర్చుకొని కన్నీటిచేఁ శిరంబు దడుపుచు శిరము మూర్కొని ముద్దాడి తండ్రి! యిది కడపటి ముద్దుంగదా? యిఁక నిన్నుఁజూచు భాగ్యములేదు.

అక్కటా! నీ సుగుణంబులు మీతండ్రికెంత విపరీతములుగాఁ దోచినవి? మనము పూర్వజన్మమునం దెట్టిపాతకము గావించితిమోకదా? ఆహా! మీతాతయే యుండిన నీ సుగుణంబుల కెంత మెచ్చుకొనునో? యెంత గారాబముగాఁ జూచునో? యని యనేక ప్రకారముల విలపించుచుండ వారించుచుఁ గుమారుండు మందహాస శోభితవదనారవిందుఁడై అమ్మా! వినశ్వరంబగు నీ కళేబరంబున నాస్థ విడువుము. "కానున్నది కాకమానదు" అను నిశ్చయమే మనంబునఁ గలిగియున్న విచారమేల యుండెడిది' పోనిమ్మని పలికి కృతము నేఁజేర్చుకొనుఁడని కింకరుల కానతిచ్చెను.

అప్పుడు చారుమతి ముందుఁ దన్ను జంపుఁడని మెడ యొగ్గినది. వీరభటులు పిడుకత్తుల నొఱలనుండి పైకిదీసి ఘాతపించుట కుద్యమించు సమయమున సంవర్త సమయ బలాహకంబుభంగి నా ప్రాంతమున బెబ్బులి యొకటి గాండ్రుమని యఱచినది. ఆ ధ్వని విని వెవరుచు చూతలు నలుదెసలు చూచుచుండ నా శార్దూలం బాభీల గమనంబున నరుదెంచి భయంకరములగు నఖదంష్ట్రాగ్రంబుల నంత్రంబుల విదళించుచు రాజప్రణిధుల శమనలోకాతిథులం గావించినది.

ఇంతకన్న నద్భుత మేదియైనఁ గలదా! రాజకుమారుఁడు వారిని రక్షించుటకొఱకు బడియతో నా పులిం జావమోదెను. కాని యది యా దెబ్బల లక్ష్యము సేయక యబ్బాలుని జోలికింబోవక వారిం గడతేర్చి పాఱిపోయినది. అప్పుడా రాజపుత్రుఁడు తల్లితో అమ్మా! ఈచిత్రముఁ జూచితివా? మనలఁ జంప గమకింపం గృతాంతుడు వీరినే పరిమార్చెను. ఇంతకుముందు నేను చెప్పిన విషయమం దిప్పుడైన నీకు విశ్వాసము గలిగినదా! మన కాయుశ్శేష ముండఁగ వీరేమి సేయగలరు? అని పలుకుటయు నా సతీతిలకము విస్మయ మభినయించుచుఁ బుత్రుని పరమార్థజ్ఞానమునకు మిక్కిలి సంతసింపఁ జొచ్చినది. అంతలోఁ దెల్లవారినది. అప్పుడా రాజకుమారుఁ డక్కింకరు కరవాల మొకటి కేల నమర్చుకొని క్షుద్రమృగబాధ నొరయకుండ నరయుచు నల్లన దల్లితోఁగూడ నయ్యడవిలో నొకమార్గమునంబడి నడువసాగెను. మిట్టమధ్యాహ్నమువఱకు నరిగినను గ్రామమేదియుఁ గనంబడినది కాదు. క్షుత్పిపాసలచేఁ బీడింపంబడి యడుగులు తడబడ నడుచుచున్న తల్లికష్టి చూచి యల్లపిల్లుడు నా బాలుండొక నిర్ఝరపరిసరంబున నిలిచి మధురంబులగు ఫలంబుల గోసికొనివచ్చి తల్లికిచ్చి తానును భుజించి యందలి జలంబులం గ్రోలి యాఁకలి [illegible]. అప్పుడు చారుమతి కుమారునితో వత్సా! నడచుట నాకు జాల కష్టముగా నున్నయది. పాదములు పొక్కెక్కినవి. నేటి రాత్రివఱకు నిక్కడనే యుందము.

[illegible] మృగము భక్షించును. దాన వెతలన్నియుఁ బాయఁగలవు. నీవు సుఖముగా నడిచి యీ యడవి దాటిపోయి యెందైన బ్రతుకుము. గుణము గలవానికి క్షేమము దొరకక మానదు. కలయందైనను నొకరికి బాధఁగలుగఁ జేయకుము. భూతదయగలవాఁడే పరమాత్ముఁడు. మీతాత చరిత్రముఁ జదివికొని యొకపిసంత పరోపకారము గావింపుచుండుమని పలికిన నా విజయభాస్కరుం డిట్లనియె. అమ్మా! నీవిట్లు దైన్యోక్తుల నాడకుము. నా హృదయము భేదిల్లుచున్నది. చావునంత నీకేమి కొఱంతయున్నది? నేఁడు కాకున్న నీవు పోవుదము తొందర [illegible] లేకున్నఁ గొన్నిదినము లీ యడవిలోనే వసింతము. మనకొక [illegible] గలదా? యని తల్లి [illegible] తొత్తుకొనెను. తల్లి! [illegible] ఉపచారములఁ జేయుట! అయ్యో! [illegible]ంత కన్నె యుగక

యంతఃపురములలో సతిసుకుమారముగాఁ బెంపఁబడిన నీవీ యడవి ఱాతినేలల నడచు
చుండినను మనసు రాయిచేసికొని చూచుచుంటినే! అక్కటా! నీ యుపచారములు
నాకెట్లు సుఖకరంబులుగా నుండును? అని కన్నీరు గార్చుచున్న తల్లి నోదార్చుచు
రాజనందనుం డెండ చల్లబడిన తరువాతఁ దల్లి చేయి పట్టుకొని మెల్లన నడపించుచు
గొంతపయనము సాగించెను. ఇంతలో ఖరకిరణుం డపరగిరి శిఖర మలంకరించెను.
క్రమంబునఁ జీకటులు కాటుకపూసినట్లు దెసల నావరింపఁ జొచ్చినవి. అప్పుడు
రాజకుమారుఁ డొక పొదరిల్లు బాగుచేసి యందుఁ దల్లితోఁగూడ వసించెను. కాల
ప్రొద్దుపోవుటకుఁ జారుమతి కుమారునకు విక్రమార్కుని కథలం జెప్పుచు నాఁటి
పగలెల్ల మిక్కిలి యలసటఁ జెందినది కావున నిలువలేక నిద్రఁబోయినది. రాజ
పుత్రుండు నిద్రఁబోవక వాలు చేతం గీలించుకొని నలుదెసలం బరికించుచు మృగబాధఁ
బొరయకుండఁ గాపాడుచుండెను.

పాతాళగృహము కథ

అట్టిసమయమునఁ గొందఱు మనుష్యులాదారిని వచ్చుచున్నట్లు అలికి
డైనది. విజయభాస్కరుఁడు కదలక యణఁగి వారిజాడ నరయుచుండెను. అంతలోఁ
బదుగురు మనుష్యులు పదిరెండేఁడుల ప్రాయముగల యొక బాలిక నెత్తుకొని ధనము
మూటలు శిరమున ధరియించి వారున్న పొదదాపుననే నిలిచి యిదియే యిదియే యని
పలుకుచు నందు మూటలు దింపిరి. ఒకఁడు తలుపు తెరవ వచ్చునా? యని
యడిగిన మఱియొకఁడు తీయకేమి? పెరవారిం డెవ్వరున్నా? రని యుత్తరముఁ
జెప్పెను. అప్పుడొక చెట్టుమొదట నమరించియున్న తలుపులాగి తెఱచెను. పిమ్మట
నా మూటలన్నియు నెత్తుకొని యా చిన్నదానితో వారెల్ల నాద్వారముగుండ లోపలకుఁ
బోయిరి. ఆ వింత కన్నులారఁ జూచి విజయభాస్కరుఁడు వీండ్రు దొంగలవలెఁ గనం
బడుచున్నారు. ఎవ్వనియింట్లో దోఁచి ధనముఁ దీసికొనివచ్చిరి.

ఇది వీరి రహస్యగృహము గావచ్చును. పాపము గృహస్థుఁ డెంత
చింతించుచుండునోకదా? అదియునుంగాక వాఁడు తలుపు నెమకుచు నగ్గి [illegible]
గొట్టినప్పుడా వెలుతురున నాచె బాలికమొగము గనంబడినది. ఒకని భుజముపైఁ
బండుకొని నిద్రపోవుచున్నది. ఆ చిన్నది యెవ్వతెయో? కానిమ్ము. వీని సంగతి
దెలిసికొని పైకార్య మాలోచించెదనని తలంచుచు మెల్లనలేచి యాపొదరు దాపునకుఁ
బోయి యా ద్వారమునుండి లోనికిఁ దొంగిచూచెను. అందు సోపానములు గనం
బడినవి. లోనికిఁబోవఁ ప్రయత్నముఁ జేయుచుండ నింతలో [illegible] పైకి
వచ్చుచున్నట్లు మాటలు వినంబడినవి. అప్పుడు రాజపుత్రుఁడు యథాపూర్వ [illegible]
[illegible]
[illegible]

మనశ్శక్తివంటి దేవత యెచ్చటను లేదుసుమీ ? ఆయన దండముపెట్టి పోయితిమేని గన్నముపాలఁబడము. అన్నన్నా ! ఎన్నిదినములనుండి ప్రయత్నము సేయుచున్నామురా ? యిప్పటికి సాగినదిగదా ? రాజుగారికోటలోదూరి దొంగిలించుట సామాన్యమా ? యా బాలిక నీ కెట్లు దొరికినదిరా ? యనుటయు వాఁడు లోహజంఘా ! ఇది మనశ్శక్తిగాదు. శక్తిమహిమరా ! రాజుగారి మంచముదాపున బంగారుడోలికలో నీ బాలిక నిద్రపోవుచున్నది. మొన్న దండము పెట్టుకున్నమాట జ్ఞాపకమువచ్చి దీనిం బలి యియ్యవచ్చునుగదా అని తలంచి పిల్లను భుజముపై వైచికొని తప్పించుకొని వచ్చితిని. త్రామకేశనిమాట వింటివా ? ఆపిల్లను దనకొడుకునకుఁ బెండ్లి చేసికొనునఁట ? యిమ్మని యడుగుచున్నాఁడు. అమ్మవారికిఁ గోపమురాదా ?" యనుటయు నతం డిట్లనియె.

బాలుఁ డాలు యెంతమాట! దన్నులు పోవవా ? అమ్మవారి మహిమ వాని కేమి తెలియును ? అయ్యో ! యున్నకొలది యుపాయాలు పుట్టుచుండును గదా ? ఇప్పుడే బలియిచ్చి వచ్చిన బాగుండునే. మన మచ్చటికిఁ బోయి ధనముఁ దీసికొని వచ్చువరకు మంగల సర్వరాత్రము కాగలదు. అనుటయు వాఁడు భయములేదు. మన దీర్ఘకర్ణుఁడు విని యప్పుడే మందలించెను. ఈ రాత్రి వచ్చిన తప్పదు. ఏతదీయ రక్తముచే నమ్మవారినిఁ దృప్తి పరచెదము గాక ! మనచే పెంపును గలుగకుండ జేయుభార మామెదేకదా ? యని మాటలాడుకొనుచు మంత్రతంత్రముల నాతలుపు వైచి యుత్తరాభిముఖులై యరిగిరి. రాజకుమారుండు వారి మాటలన్నియు విని తదనంతరము కొంత కొంత బోధఁజేసికొని యయ్యో ! వీండ్రు దొంగలవలె తెల్లమగుచున్నది గదా ? ఏరాజు కోటలోనో ప్రవేశించి ధనము దోచికొని వచ్చిరి. అది యట్లుండె. రాజపుత్రికను నెత్తుకొని వచ్చి యమ్మవారికి బలియియ్య నిశ్చయించిరి. ఆ మాట వినినది మొదలు నా హృదయము కొట్టుకొనుచున్నది. ఆ దొంగలచే నీ బాలికం గాపాడెదనని తలంచి తల్లి ని లేపక యానీశావ సానలంబున జనకపొటియై యా తలుపు తెరచికొని యందుగల సోపానముల మార్గమున లోపలకుదిగెను. ఆ లోపల విశాలమగు భవనములు పెక్కు కలిగియున్నవి. అందందు బంగారపు వంటి రత్నములు రాసులుగాఁ బోయఁబడి యున్నవి. రత్నప్రభలే యక్కడ నలసినంత వెలుతురు గలుగఁ జేయుచున్నవి. మొదటి భవనములు నిర్జనములై యున్నవి. లోపలి భవనములలోఁ బోవల భం[illegible] పుత్రాడులున్న ట్లద్దియో ధ్వని వినంబడినది. అందు రాజపుత్రుఁడు నలుమూలలు దిరుగుచు నమ్మవారి యాలయము పసిఁడికుంభలం బట్టి గుబురుపట్టి దాపులోని దరిగెను.

అందొక శక్తి విగ్రహము కరాళవదనము, దీర్ఘదంష్ట్రలు, [illegible] [illegible] చూచువారికి వెఱపుఁగలుగఁ జేయుచున్నది. [illegible] రత్న [illegible] [illegible] ముఖమండపములోఁ [illegible] [illegible] బంగారు[illegible] [illegible] [illegible] గట్టఁబడి యా బాలిక నేల [illegible] పరుండఁబెట్టఁబడి

యున్నది. ఆ చిన్నదాని చక్కఁదనముఁ జూచి యతండు మిక్కిలి యచ్చెరువు
జెందుచు నౌరా ! యీ యమ్మవారు చోరులు దయమాలి చక్కని బాలికనిట్టి తమకు
బలి యిచ్చుట కుద్యోగింప వలదని వారింపక నోరు దెఱచుకొని పెద్దపులివలె
గ్రుడ్లతోఁ జూచుచున్నదే ! కృపావిహీనయగు నీకు గౌరవ మెవ్వరిఁ గావలసి [illegible]
ఈ రక్తం బరిమార్చినచో పింఛ్రి ప్రహారకృత్యములు చేయకుందువుగదా ? ముల్లో
కములఁ బాలించు మహాశక్తికి తుచ్ఛగుణ మేమిటికిఁ బుట్టవలయును ? అయ్యయ్యో
ములు దిని పొట్ట నిండించుకొనరాదా ? యని కోపము జెందుచుఁ గరవాలము [illegible]
పించుచు నయ్యమ్మవారి కంఠము ద్రుంప సత్వరముగాఁ బైకెత్తెను.

వత్సా ! వలదు వలదు. దేవతాద్రోహముఁ జేయకుము. నీసాహసము మెచ్చ
గలుగ జేసినది. ఇంతటినుండి బలు లంగీకరింపను. రక్షింపుము రక్షింపుము. కందమూల
ఫలాదులే భక్షించుచుండెదను. అను మాట యొకటి వినఁబడినది. రాజపుత్రుం డామాట
విని కరవాలము నేలఁ బాఱవైచి చేతులు జోడింపుచు "దేవీ ! నీవు త్రిలోక పూజ్యు
రాలవు. నే నపరాధము గావించితిని. నన్ను రక్షించుటకు నే నెంతవాఁడను ? ఇంతటి
నుండి బలు లంగీకరింపనని నాకు వరమిమ్ము. దయమాలి మృగము భాతి మాంసము
భక్షించుటకు నీ పొట్టకిఁ దగునా ? యని పలికి యట్టి వరమిచ్చితి ననుమాట విని
సంతోషించుచు వెండియు ఖడ్గము ధరించి తన్నగంబున గొలుసు త్రెంచి యా బాలిక
సంకెళ్ళు విప్పి చేయి పట్టుకొని మెల్లఁగా బాలా ! బైటికిఁ బోవుదము రమ్ము. బాగు
జేసితివేని చోరులు వచ్చి పట్టుకొనెద రని పలికిన విని యక్కలికి యంతకుమున్న
మేల్కాంచి తన కథయంతయు స్వప్నోపగమం బని తలంచి నలుమూలలు చూచు
చున్నది. కావున నా రాజపుత్రుని మాటలు విని తటాలున లేచి యతని వెంట నడువఁ
జొచ్చినది. ఆపద నొందిన వారెవ్వరించుక యూత యిచ్చినను వారి ననుసరించుట
సహజము కదా ! ఆ రాజనందనుఁ డయ్యిందువదన చేయి చేతితోఁ బట్టుకొని
రెండవచేత వాలుదాల్చి యా భవనము గడచి మెట్లెక్కి వెనుకటి పుడమి కరుదెంచెను.

అప్పటికిఁ దెల్లవారినది. ఈ లోపలఁ జారుమతి లేచి ప్రక్కలో గుమా
రుని గానక పరితపించుచు నలుదెసలం బరికింపుచు మృగములు భక్షించెనేమో ! యట
యరలుచు విజయ భాస్కరా ! యని పెద్ద యెలుంగునఁ బిలువఁదొడంగినది. అంతని
వెఱవకుము. ఇదిగో వచ్చుచున్నవాఁడనని ప్రతివచన మిచ్చి యతం డక్కుఱుఁబోఁడితోఁ
గూడ మాతృపాదములకు నెరగి నమస్కరించెను. అప్పు డామె పుత్రుం గౌఁగి
లించుకొని "తండ్రీ ! ఎందు బోయితివి. ఈ బాలిక యెవ్వతె ? అయ్యో !
నిన్నుఁ గానక [illegible] వంతించుకొంటిని గదా ? అబ్బా ! నా హృదయము మిట్టి
కొట్టుకొనుచున్నది ! [illegible] బాబా ! [illegible] కోపము శ్రమపడలకై నావలదు[illegible]"
యని పలికిన [illegible]. అమ్మా ! నీవు మొదటి మాట మఱచిపోయి
యూరక పరితపించుచుంటివేమి ? నీవు నిదురపోయిన తరువాత భక్షపాశిన్నై నేను నిదు

రింపక మృగములు రాకుండఁ గాచికొని కూర్చుంటిని. అంతలోఁ గొందఱు దొంగలు సొమ్ము దోచుకొని యీ రహస్య మందిరమునఁ బ్రవేశించి యందా ధనమంతయు దాచికొని మిగిలిన ధనము తెచ్చుటకై వాండ్రు పోయిరి. అప్పుడు నేను చిన్నదాని మాట వారి మాటల వలనఁ దెలిసికొని యున్న లేపఁగనే లోపలకుం బోయితిని. ఆ లోపలి యింటి వైభవ మేమి చెప్పుదును. పాతాళలోకము వలెనున్నది. అందొక యమ్మ వారి గుడి యెదుట మంటపములో నున్నది. మంటపస్తంభమునకుఁ గట్టిపెట్టబడిన యజ్ఞ పశువుం బోలె యీ బాల స్తంభమునకు గట్టఁబడి యున్నది. తరువాత దీనిఁదీసికొనివచ్చితి నని యా వృత్తాంతమంతయుఁ జెప్పెను.

చారుమతి సుమతి సాహసవితరణయౌదార్యాదాక్ష్యాది గుణంబులకు మనంబున సంతసించుచు నా కోమలితో " బాలా! నీ పేరేమి? తల్లిదండ్రు లెవ్వరు? జన్మభూమి యేది? యీ దొంగలచే నెట్లు పట్టుబడితివి? నీ రూప లక్షణంబులు మాత రాజపుత్రిక వలెఁ గనంబడుచున్నావు. నీ వృత్తాంతముఁ జెప్పుము. నీ తలిదండ్రుల యొద్దకుఁ దీసికొనిపోయి నిన్నప్పగింతుము. వెఱవకు మని పలికిన విని యక్కాంతిక యిట్లనియె.

అమ్మా! నా పేరు కలభాషిణియండ్రు. నేను మహారాష్ట్ర దేశాధిపతి యగు చంద్రగుప్త మహారాజు కూఁతురను. మా తల్లి పేరు సౌగంధిక. మా రాజధాని చంద్రప్రస్థము. నేను రాత్రి యంతఃపురములో రత్నడోలికలోఁ బరుండి నిద్ర బోయితిని. ఇచ్చటి కెట్లువచ్చితినో నాకుఁ దెలియదు. మీ మాటలచే దొంగలు తీసికొని వచ్చిరని తోఁచుచున్నది. మీ రెవ్వరు? నన్నుఁ గాపాడిన యీ పుణ్యాత్ముఁడు నీకేమి కావలయునని యడిగిన పలుకులకుఁ జారుమతి 'మే మొక మార్గస్థులము. వీఁడు నా కుమారుఁ' డని యుత్తరము చెప్పినది. అప్పుడా చిన్నది ప్రాయమునఁ జిన్నది యైనను బుద్ధిచే నధికురాలగుటఁ వారియెడఁ గృతజ్ఞతఁ జూపుచు మధుర వాక్యములచే వారిని బ్రీతి గలుగఁజేసినది. అందులచే దానికి గలభాషిణియని యభిఖ్య వచ్చినది. వారిరువుర వెంటఁబెట్టుకొని రాజపుత్రుఁడు దొంగలు పోయిన దారి విడచి పశ్చిమాభి ముఖముగా నడుచుచు గమనాయాసము వాయ నడుమ వృక్షచ్ఛాయల విశ్రమించుచు నాకలియైన మధుర ఫలంబులఁ గోసి తెచ్చి భుజించుచు రాత్రులయందు దుర్గప్రవేశముల వసించి ఖడ్గపాణియై మృగబాధ రాకుండఁ గాపాడుచు నీ రీతి గొన్ని పయనంబులు సాగించి కొన్ని దినంబుల కాయరణ్యము దాటెను. వారు మొదట గనంబడిన పల్లెలోని వారలఁ జంద్రప్రస్థమునకు మార్గ మడిగి తెలిసికొని కతిపయ ప్రయాణముల నాపట్టణము చేరిరి.

నాఁడు పెద్ద దూరము నడిచివచ్చుటచే వారు మిగుల నాయాసముఁజెందుచు నప్పటికిఁ గొంచెము చీఁకటిపడుటచేఁ బైన నడువలేక యా ప్రాంతమునందున్న యొక్క బ్రాహ్మణ గృహంబునకుం జని యడిగి వారియరుగుపైఁ బరుండిరి. వెంటనే

దారుపతియుఁ గలభాషిణియు నిదురించిరి. విజయ భాస్కరుఁడు ఖడ్గపాణియై నిద్రఁ బోవక యందొక చెంతఁ గూర్చుండియుండెను. అప్పు డాయింటి బ్రాహ్మణుఁడును బ్రాహ్మణియు నిట్లు వాదించుకొనిరి.

నిగమశర్మ కథ

బ్రాహ్మణి — నాథా ! మనకు డెబ్బదియేండ్లు నిండవచ్చినవి. ఇంటి నిండ సంతానము గని పాడువైచితిమి. ఒక్కరికిని పెండ్లికాలేదు. ఇల్లుమాడఁ గడు నివృప్పరముగా నున్నది. దినదినము గండమగుచున్నది. మీరు వీధిలోనికింబోయి యేమియు సంపాదనఁ జేసికొని రాలేరు గదా ! ఆడుదాని వలె నా కెదురుగా నింటిలోఁ గూర్చుండి కబురులు చెప్పెదరు. ఈ కాపుర మెట్లు జరుగును ?

బ్రాహ్మణుఁడు — నీవు కొడుకుల నేలయు ననక నన్నే సర్వదా కొఱికి కొని తినుచుందువు. ఒక్కనికైనఁ జదువు సంధ్య లంటినవియా ? ఆఁబోతులవలెఁ గుడిచి యూరువెంబడి దిరుగుచుందురు. నే నేమి చేయుదును ? ఒంటితెక్క మీఁద నీ కాపుర మెన్నాళ్ళీడ్చుకొని లాగఁగలను. తినుటకు గడుపునిండ నన్న ముండినం గదా పెండ్లి మాట యాలోచించుకొనుట ! నీ మూలముగనే కొడుకు లందఱు పరమ నిర్భాగ్యులై పోయిరి.

బ్రాహ్మణి — మీరెప్పుడు వాండ్రనే తిట్టుచుందురు. ఇంతకన్న మఱేమియుం జేతఁగాదు. తెల్లవారినంత దద్దినము. పిల్లలకుఁ బిరిటి దినములు. చేతఁ గాసైనను లేదు. అబ్బా ! యీ సంసార సాగరమెట్లు తరించుదాననో తెలియదు.

బ్రాహ్మణుఁడు — నన్నేమి చేయుమనెదవు ? నా శక్తికొలఁదిఁ దిరిగి ముష్టి యెత్తుకొని వచ్చుచునే యుంటిని. పలువుర నొక్కఁడు పోషించఁగలఁడా ? ఎక్కడికిఁ బోయినను పెద్దమ్మ యెదురు వచ్చుచున్నది.

బ్రాహ్మణి — ఈ నడుమ వెంకటసోమయాజులు యజ్ఞము చేయుదునని చెప్పి దేశాటనముఁ జేసి యెంత ద్రవ్యము సంపాదించికొని వచ్చెను? మగవానికిఁ జెప్ప వలయునా ?

బ్రాహ్మణుఁడు — అవును. అప్పటికి వితరణగుణ సాగరుండగు విక్రమార్క మహారాజున్నాఁడు కావున నతని దబ్బరలు సాగినవి. అప్పుణ్యాత్ముండు స్వర్గస్థుఁడయ్యెను. ఇప్పుడాలాగున నిచ్చువాఁ డెవ్వఁడునులేఁడు.

బ్రాహ్మణి — ఆయనకుఁ బుత్రులు లేరాయేమి ?

బ్రాహ్మ — ఒక పరమ నిర్భాగ్యుఁడున్నాఁడు. తెలియక కొందఱీనడుమ వాని యొద్ద కరిగి యెద్దియో యాచించిరఁట. అప్పుడు చోరులవలె వారిం పట్టుకొని చెఱసాలలోఁ బెట్టించెనఁట. నేనుఁ బోయిన నట్లేయగును.

బ్రాహ్మణి — అంత మహానుభావుండా?

బ్రాహ్మణుడు — అది యొకటియేనా? మఱియొకటి వినుము వాని భార్యయుఁ బుత్రుండును మంచి గుణములు గలవారు. అర్థుల పరితాపము వినలేక యా యిల్లాలు పుత్రునిచేత రహస్యముగా ధనము పంచిపెట్టించినది. ఆగుట్టు తెలిసికొని యా పాపాత్ముఁడు వారియువురను జంపించెనఁట.

బ్రాహ్మణి — శివశివా! యెంత కఠినాత్ముఁడో కదా! తఱచు మంచి వాండ్రకుఁ జెడ్డబిడ్డలు పుట్టుచుందురు.

బ్రా — నా కెట్టివాండ్రు పుట్టిరో చూచితివా? ఆ లాగుననే—

బ్రాహ్మణి — (నవ్వుచు) అవును. మీ పాటి విద్యా గుణములు మీ పిల్లలయందు లేవు. మీరే చెప్పుకొనవలయును.

అని యా దంపతులు మాటలాడుకొనుచు గొంతసేపటికి నిద్రఁబోయిరి. ఆ మాటలన్నియు విని విజయభాస్కరుఁడు వారి దారిద్రమును గుఱించి మిక్కిలి పరితపించుచు "అయ్యో! ఆ చోరుల యింట్లలోనుంచి కొంత ధనమైనం దీసికొనివచ్చి తిని గానేమి? దాని వలన వీరుద్ధృప్తిఁ బొందుదురుగదా? ఇప్పుడు వీరికి నే నేమి చేయగలను? వీరి దారిద్ర్య మెట్లుపోవు?" నని ధ్యానించుచు నెట్టకే నా రాత్రి గడపెను.

మఱునాఁడు ప్రాతఃకాలమునఁ దల్లితో వారి సంవాదమంతయుం జెప్పి వీరి దారిద్ర మెట్లుపోవునని యాలోచించుచున్న సమయంబున వీధిలో నెత్తియో చాటింపు వినంబడినది. అది యేమి యని రాజపుత్రుఁ డాయింటి బ్రాహ్మణు నడిగిన నాపాఱుం డిట్లనియె.

మా పట్టణపు రాజుగారి కోటలోఁ గొన్ని దినముల క్రిందట దొంగలు ప్రవేశించి యెక్కుడు రొక్కముఁ దస్కరించుటయే కాక పదిరెండేఁడుల ప్రాయము గల యమ్మహారాజు కూఁతురు కలభాషిణిని దీసికొని పోయిరి. ఆ చిన్నదానిం దీసికొనివచ్చిన వానికిఁ బుత్రికతోఁ గూడ రాజ్యము నర్పింతునని మా రాజు చంద్రగుప్తుడు చాటింపించుచున్నాఁడు. ఇదియే దీని వృత్తాంతమని పలికిన విని యా నృప కుమారుఁడు సంతోషించుచుఁ దల్లి యనుమతి వడసి యా బ్రాహ్మణుని చెవిలో నేదియోచెప్పెను.

అప్పు డాపాఱుం డపార ప్రమోదకూపారంబున మునుంగుచు "కుమారా! నీ యౌదార్య మార్యజనస్తోత్రపాత్రంబై యున్న యది నీ పేరు స్మరించుకొని చిరకాలము మేము సుఖింతుము. మదీయ దారిద్ర్యాంధకారమునకు నీవు లోకబాంధవుండ వైతి" వని పెక్కు తెరంగుల వినుతింపుచుఁ బెదకుమారునిం బిలిచి వానిచేఁ జేయఁ దగిన కృత్య మంతయు బోధించెను. నిగమశర్మ యను పేరంబరఁగు నా విప్ర కుమారుండు తండ్రి మాటలన్నియు విని యున్న గంతులు వైచుచు నప్పుడే మంచి

దుస్తులు ధరించి రాజపుత్రిక నొక యందలముపైఁ గూర్చుండ బెట్టుకొని విజయ భాస్కర దత్తంబగు ఖడ్గంబు చేతం బూని యా యందలము ప్రక్కనడచుచు గంభీర స్వరంబునఁ దస్కరులఁ బరమార్చి రాజపుత్రికం దెచ్చితినని పలుకుచు జూచువారి కచ్చెరువు గలుగఁ జేయుచుఁ సత్వరముగాఁ జంద్రగుప్తుని యాస్థానమున కరిగెను.

ఆ రాజు చారులవలన నెవ్వఁడో బ్రాహ్మణ కుమారుండు తనపుత్రికను దీసికొనివచ్చుచున్నాఁ డను వార్త విని యపరిమితానందము జెందుచుఁ గొంతదూర మెదురు వచ్చి యందలములోనున్న కొమార్తెం జూచి కౌఁగిలించుకొని వియోగ దుఃఖ మభినయించుచుఁ బెద్ద తడవు మన్నించి ముద్దుపెట్టుకొని తరువాతఁ దల్లిం జూచుటకై యా యింతి నంతఃపురమున కనిపెను.

పిమ్మటఁ జంద్రగుప్తుడు నిగమశర్మను మిక్కిలి గౌరవింపుచు విప్రకుమారా నీ పేరేమి ? కాపురం బెచ్చట ? నీవీ బాలిక నెక్కడ గనుగొంటివి ? దొంగలేమైరి ? చౌర్యవస్తువు లేమైనవి ? వారినెట్లు పరిభవించితివి ? చేసిన పనులన్నియు సవిస్తరముగాఁ జెప్పి నా కానందము గలుగజేయుమని యడిగిన నవ్విప్రకుమారుం డిట్లనియె.

దేవా ! నేనుత్తర దేశము నుండి వచ్చుచుండ నొక యరణ్యములోఁ గొందఱు దొంగలు నాకెదురు పడిరి. వారిలో నొకఁడు భర్తృదారిక నెత్తుకొనియుండె తక్కిన వాండ్ర నెత్తిపైఁద ధనము మూటలున్నవి. వారింజూచి నే నట్టహాసము జేయుచు మీరెవ్వ రెందుఁబోవుచున్నారు ? నిలువుండని యదలించితిని. నా పలుకులకు వాండ్రు బెదరి యమ్మూటలపడవైచి తలయొక దారింబాఱిపోయిరి అప్పుడునే నీబాలిక నెత్తుకొని మనవీటికిఁ దీసుకొని వచ్చితిని. నా పేరు నిగమశర్మ యండ్రు నా కాపుర మీ పురమే యని యెఱింగించెను.

వాని మాటలు విని యారాజు సంశయాకులిత హృదయుఁడై వానిముఖము నిరూపించి జూచి పదుగురు వెలుచి పారిపోవుదురా ? దీనిలో నేదియో వ్యత్యాసమున్నదని యాలోచించి ఆర్యా ! నీకీ ఖడ్గమెక్కడిది? యింతవయసున్న నీవు సాముఁ జేసియుంటివా ? నీవు కదురు త్రిప్పగలవా ?" యని యడిగిన నతండు "నేను సాము చేయలేను గాని కదురు త్రిప్పగలను. తఱుచు జన్నిదములు వడుకుటచే నలవాటు పడినది ఆ దొంగలలో నొకఁడు బెదరి యీ కరవాలము నేలం బాఱవైచిపోయె. నేను స్వీకరించితి" నని చెప్పిన నవ్వుచు రాజు అయ్యో ! కదురనఁగా నేదికాదు. బాకు అని చెప్పి యా ఖడ్గము పుచ్చుకొని చూచి నందు 'విక్రమాదిత్య' అని విలాసమున్నది. ఇది చోరుల యొద్దనుండు ఖడ్గము కాదు. రక్షక పురుషులు ధరియించునది. విక్రమార్కుని విలాసము దీనిపై నున్నది. దీని గుఱించి విమర్శింప వలసి యున్నది. ముందు నీకుఁ దెలియ జేయుదుము.

ప్రస్తుత మింటికి దయసేయుఁడని పలికి కొంత పారితోషిక మిచ్చి యశ్వ

శకటముపై సబహుమానముగా నింటికి నంపెను. రాజ మార్గంబున నరుగునప్పు డతనిం జూచి పౌరులు గుంపులుగా మూగి—

సీ. పార్వణపిండము • లర్పించునప్పుడె వా
పనగలాసున బెట్టె • భాగ్యమబ్బ
ఘనతీర్థముల నీతు • కాసులు గనియించు
చెనటిపాపుని బెట్టె • సిరిలభించె
తిరుగుచు పిల్లల • తిరిపె [illegible] మేయ
వాని కెంతటి వైభ • పండుగగ్గ
ధరణీ సుపర్వ సం • తర్పణంబుల నీళ్ళు
మోయు వానికి నట్టి • ముసుగు దొడవె

గీ. నాకు విన్నను గాక మె • స్మనె యింతలను
సత్రమునఁ గానుపించె భో • జనము వీఁక
సట్టివానికి భూరాజ్య • మబ్బె నహహ
యనుచుఁ బౌరులు వెఱగంది • రతనిఁ జూచి.

ప్రజలు పలుకులు విని, నిగమశర్మ సిగ్గుపడకయుఁ దలవంచుకొని యా బండిలోఁ గూర్చుండి యింటికిఁ జనియెను. తల్లిదండ్రులు లేచి యెదురు వచ్చి నాయనా! మా కేమి తెచ్చితివి? రాజపుత్రికను నీకుఁ బెండ్లి యెప్పుడు జేయుదురు? పట్టాభిషిక్తుండ వెప్పుడయ్యెదవు? నీవు భార్యతోఁ బీటలపైఁ గూర్చుండఁ [illegible]వలెనని కోరికగా నున్నయది. ఎప్పుడు తీరునోకదా! నగరిలో విశేషము లేమి యడిగిన నిగమశర్మ తల్లిదండ్రుల లోపలకుం దీసికొని పోయి రాజుగారిచ్చిన ధనమును జూపుచు నిట్లనియె. నాతో రాజుగారు గౌరవముగానే మాటాడిరి. గాని పిల్ల [illegible] సందేహము పడినట్లు తోఁచినది. నా మాటలు తప్పైనట్లైనను [illegible] గాంచెదనని చెప్పి [illegible]ధన మిచ్చి పంపెను. పిల్ల నిచ్చువాఁడైనచో [illegible] సేయకుండ నింటికి రానిచ్చునా? మనగుట్టు దెలిసినచో ప్రమా[illegible]. రాజు పిమ్మటం బడక మానఁడు. వీండ్రను జూచెనేని యనుమానము [illegible] రాజ్యలోభంబున జేసి వీరికి నాశ జనింపక మానదు.

కావున మనము వీండ్రను గనత్ప్రేమ[illegible] మనం పరించును. దీని [illegible] యుపాయ మాలోచింపుఁడని [illegible] చెవులు [illegible] యెంతమాట పలికితివి [illegible] చేసినవారి [illegible] ఎట్లు చేయఁగలము? [illegible] మనతో [illegible] అప్పుడు [illegible] ఏ సమయమున [illegible] బవ్వఁడుకుంగును? [illegible] యుండునా? [illegible] తెలియును? [illegible]

దగినయుపాయ మాలోచింపఁ దగినదే. ఈమాట తీసివేయఁగూడదు. వీరుండిన నెప్పటికైనఁ దెలియక మానదు. మన పెరటిలోనున్న నూఁతిలో వీరిం బడద్రోసితిమేని బ్రహ్మయుఁ దెలియదు రాజ్యలోభంబున నెంతెంతవా రెంతెంత పనులఁజేసిరో పురాణములలో మనము వినుచుంటలేదా ? యని యుపాయముఁ జెప్పినది.

ఆమాట వినిపించుకొనక యాబ్రాహ్మణుఁ డెక్కడికో పోయెను. తరువాత నాఁటి సాయంకాలమున నాబ్రాహ్మణి విజయభాస్కరుం జూచి నాయనా ! మా పిల్ల లెవ్వరు నింటిలోలేరు. అవ్వలి దొడ్డిలోనున్న నూఁతిలోఁ జేదపడిపోయినది. తీసిపెట్టెదవా ? యని యడిగిన నా రాజపుత్రుండు అవ్వా ! దీనికి నన్నింత బ్రతిమాలవలయునా ? దారిచూపుము తీసిపెట్టెదనని చెప్పెను. అప్పు డా బ్రాహ్మణి విజయభాస్కరుని వెక్కలి యగాధమగు పెరటిలోని నూఁతియొద్దకుఁ దీసికొని పోయినది. రాజకుమారుం డందు దొంగిచూచుచు అవ్వా ! చేద గనఁబడలేదు. నీళ్ళు లోఁతుగానున్నవి. గాలము గావలయునని పలుకుచుఁ జూచుచున్న సమయంబున నంతకు మున్న యందు పొంచియున్న నిగమశర్మ వచ్చి యారాజపుత్రుని రెండు పాదములు పట్టుకొని యెత్తి నూఁతిలోఁ బడద్రోసెను.

అప్పుడా బ్రాహ్మణి చారుమతి యొద్దకరిగి "అమ్మా ! మీపిల్లవాఁడు చేఁద తీయబోయి కాలుజారి నూఁతిలోఁ బడియెను. నాకేమియుం దోచకున్నది. తీయుదువు గాని రమ్మని" పలికిన నాయిల్లాలు తల్లడిల్లుచు గుండెలు బాదుకొనుచు నెక్క-డెక్కడనని యడలుచు నానూఁతియొద్ద కరిగి తొంగిచూచుచుండ నిగమశర్మ చాటున నుండి వచ్చి యాసాధ్వీరత్నమును గూడ పాదములుపట్టుకొని నూఁతిలోఁ బడవేసెను. దుర్జనులకుఁ జేయరాని కృత్యములుండవు. రాజపుత్రుఁడు మొదట నూఁతిలోఁ బడి మునుంగక యందు ప్రేలాడుచున్న మట్టిపెక్క పట్టుకొని నూఁతిగోడం జేరి నిలువఁ బడియుండెను. ఇంతలోఁ జారుమతి నూఁతిలోఁ బడినది. అతం డా సంగతి గ్రహించి తల్లి యని నిశ్చయించి మునుఁగనీయక చేతులతోఁ దన్నెమి పట్టుకొని లేవనెత్తి అమ్మా ! నీవు వెఱవకుము. మనకుఁ బ్రాణభయములేదు. ఆ బ్రాహ్మణుల కపటము దెలిసికొన లేకపోయితిమి. మనము రాజుతో నిక్కముఁ జెప్పుదుమని మనల నీరీతి జేసిరి. కానిమ్ము భగవంతుఁడే మనల రక్షించును అని యోదార్చుచు మునుపు చదివిన శ్లోకమునే పఠింపఁజదివెను.

క. గిరియెక్కి పడిన ధర సా
గరమున మునిఁగినను బావ • కముఁ జొచ్చిన పే
కరపులతోఁ దాఁకిన
మరణ మకాలమున రాదు • మహినెవ్వనికిన్.

[illegible] నూఁతిలోఁ [illegible] పిల్లయు [illegible] పెరటి తలుపుపైని [illegible] పోయి యున్న మన నెట్టు తెలియఁజేయుటకు లేదు.

కలభాషిణితోఁ గూడ రాజ్యలక్ష్మి మనయధీనము కాగలదని సంతోషించుచు రాజ్య లాభానంతరమునఁ జేయఁదగిన కృత్యములం నాలోచించుకొనుచుండిరి.

అప్పుడఁ బ్రాహ్మణస్త్రీయు నిగమశర్మ నంపినపిమ్మట నంతఃపురమున కరిగి పుత్రికం జూచి "అమ్మా! తస్కరులు నిన్నెక్కడికిఁ గొనిపోయిరి ? ఎవ్వరు విడిపించిరి ? నీయింటికి వచ్చిన బ్రాహ్మణకుమారుఁడు దొంగలంబారిఁబోలి నిన్ను విడిపించితినని చెప్పుచున్నాఁడు యథార్థమేనా ? యని యడిగిన నాబాలిక యిట్లనియె. జననీ! పదియాఱేండ్ల ప్రాయముగలిగిన యొక చిన్నవాఁడు తల్లితో నడవిమార్గం బునఁబోవుచు దారిలో నన్ను విడిపించి యా నగరమునకుఁ దీసికొని వచ్చెను. [illegible] తిరి. ఉదయమున వారు నాకుఁ గనంబడలేదు. ఈయింటి బ్రాహ్మణకుమారుఁడు పొలములోనను దొరకెనని నన్నిక్కడికిఁ దీసికొనివచ్చెను ఇదియే యథార్థమని చెప్పెనది. వారేకులమువారో యెఱుంగుదువా ? యని యడిగిన నా చిన్నది "వారు నాకుఁ గులశీలనామంబులు చెప్పలేదు. మార్గస్థులమని చెప్పిరి. పోలికలనుబట్టి గొప్పవారివలెఁ గనంబడుదురు. ఆచిన్నవాని సౌందర్యము జూచి తిలకింపలయు"నని యామాట లన్నియు జెప్పినది. అప్పుడు మిగుల బుద్ధిమంతుఁడగు నారాజు సందేహము జెందుచు "పుత్రీ! నీవు చెప్పిన వారి నీ బ్రాహ్మణులు ద్రోహము చేసియుందురని తోచుచున్నది. నిగమశర్మ మాటలన్నియు బూటకములని నేనప్పుడే కనిపెట్టితిని. దానిమ్ము రేపు ప్రొద్దున్నపోయి వారియిల్లు పరీక్షించి వచ్చెద" నని పలికి యారేయి గడపి మఱునాఁ డుదయంబున మంత్రిసామంత పరివార సహితముగాఁ బ్రాహ్మణుని యింటికరిగెను. రాజు సపరివారముగాఁ దమయింటికి వచ్చుచున్నాఁడను వార్త యిరుగుపొరుగు వారు చెప్పిన విని యాబ్రాహ్మణి తన కుమారునకుఁ బుత్రికనిచ్చు తలంపుతో వచ్చుచున్నాఁడని నిశ్చయించి మఱియును మాకు రాజ్యము వచ్చినతరువాత మీకెక్కుడుపకారము గావింతునని చెప్పి కొండటి నడిగి రత్నభూషాంబరము లెరవు దెచ్చుకొని కుమారుండు తాను నలంకరించుకొనిరి. అట్టిసమయమున నిగమశర్మ "అమ్మా! నేనిప్పుడు రాజుగారి కెదురుపోవలయునా ?" యని యడిగిన నామె "సరి సరి మన మాయనకు బూజ్యులము. మన మెదురుపోవ నవసరములేదు. అదియుగాక కొంచెము బిగించుకొనియుండక పోయినచో నన్నుఁ జేలికచేయుదురు. ఎవ్వరికోసరము వచ్చెడిని ? మనము లోపలకు వచ్చువఱకుఁ గదలవలదు. ఆయన భార్యవచ్చి నన్నుఁ బిలిచినందాక నీవు బయిటికిఁ బోవలదు. నిన్నుఁ బట్టియె నాకును గౌరవము రాఁగలదు" అని పెక్కు తెఱంగులఁ బలుకుచు వారు లోపలనే కూర్చుండిరి.

అంతలోఁ బ్రాహ్మణస్త్రీ [illegible] [illegible] "[illegible] లోపలనవచ్చి పిలిచినంగాని [illegible]" అని [illegible]

రాజుగారితోఁ జెప్పుమని చెప్పినది. వాఁడుపోయి యామాటఁ జెప్పెను. రాజు నవ్వుచుఁ గానిమ్ము పండ్లియైన తరువాత బెట్టు చేయవచ్చును. ఇప్పటికి రమ్మని చెప్పుము. రాకున్న శిక్షింతుననుటయు నామాటలు విని నిగమశర్మ వడివడి లేచి రాజుయొద్దకు వచ్చెను. అతని యలంకారము వేషముఁజూచి మున్నెఱింగినవారెల్ల ఫకఫకనవ్వసాగిరి. అప్పుడు రాజు విప్రకుమారా! మీయింటికి నొక యాఁడుది చిన్నవాఁడు వచ్చిరఁట. వారెక్కడనున్నారని యడిగినఁ దడఁబడుచు నాకుఁ దెలియదు. మాయమ్మ నడుగుఁడని యుత్తరముఁ జెప్పెను.

అప్పు డామెను పిలిపించి యడిగిన మాయింటి కెవ్వరును రాలేదనియు వారెవ్వరో మే మెఱుఁగమని చెప్పినది. ఆ మాటలలోఁ బొట్రుపాటుఁ గ్రహించి యా భూభర్త మీ యిల్లెట్టిదో చూడవలయునని పరివారముతోఁ గూడ లోపలఁ బ్రవేశించి యిల్లు నలుమూలలు వెదకి పెరటిలోని కరిగి పరికించి యా నూతియొద్దకుఁ బోయి తొంగిచూచెను. అందులో నిద్దరు మనుష్యుల మొగములు నీటిపైఁ దామరపద్మముల వలెఁ గనంబడినవి. వానిం జూచి యతఁడు విస్మయసంభ్రమములతో రజ్జునిశ్రేణికలం దెప్పించి పరిచారకుల దింపి వారిఁ బైకెక్కింపించెను. వారు స్మృతితో నుండుటకు రాజు సంతసించుచు, గట్టు గ్రొత్తబట్టల నిప్పించి శీతము వాయ నుపచారములు సేయించెను. అప్పు డా బ్రాహ్మణిఁ బిలిచి రాజు "వీరెవ్వరు మీనూతిలో నెట్టుపడి"రని యడిగిన నామె విస్మయం బభినయించుచు "అయ్యో! వీరెవ్వరో నేనెఱుంగను. మానూతిలోని కెట్లు వచ్చిరోకదా?" యని యుత్తరము చెప్పినది. ఈలోపల నిగమశర్మ వారు తన గుట్టు బయలుపెట్టుదురని యొంటి ప్రాణముతోఁ దెల్లబోయి చూచుచుండెను.

పిమ్మట రాజు విజయభాస్కరునిఁ బిలిచి "కుమారా! మీరెవ్వరు? ఇప్పటి కెప్పుడు వచ్చితిరి? మిమ్మునూతిలో నెవ్వరు పడఁద్రోసిరి. నిజముఁజెప్పు" మని యడిగిన భయగద్గదస్వరముతో నా రాజపుత్రుఁడు ఆ బ్రాహ్మణుల బెదరుఁజూచి జాలిపొడమ "దేవా! నేను మార్గస్థుండను. మమ్మెవ్వరు దీనిలోఁ బడద్రోయలేదు. కాలు జారి నేను బడితిని. నానిమిత్త మీమె పడినది. ఇదియేనిజ" మని చెప్పెను. ఆ మాటవిని రాజు "మహారణ్యములోఁ గలభాషిణియను బాలికను దొంగలబారిదప్పించిన వాఁడవు నీవు కావా?" యని యడిగిన నావృత్తాంతమేమియు నేనెఱుంగను, కలభాషిణి యెవ్వతియో నాకుఁ దెలియదని యతఁడు ప్రత్యుత్తరముఁజెప్పెను. ఎన్నిసారులడిగినను [illegible] విజయభాస్కరుఁ డామాటలే చెప్పెను. కాని యదార్థముఁ జెప్పఁ [illegible]. అప్పుడా రాజేమి చేయుటకుం దోచక [illegible]. [illegible] పరివారముతోఁగూడ యథాగతముగా [illegible]. అప్పుడు విజయభాస్కరుఁడు తల్లితో "అమ్మా! [illegible] మనుష్యులంతముఁ [illegible]తోఁ జెప్పినది [illegible]. [illegible] చెప్పెను. [illegible] చెప్పినచో నిగమశర్మకుఁ బిల్ల నియ్యకపోవుటయే కాక వీరినెల్ల

దండించును. మనము వీరి కుపకారము చేయఁదలచుకొంటిమిగదా ? అట్టి వారి కపకార మెట్లుచేయుదును ? మనకు ద్రోహముచేసిన పాపమువారినంటుచుండ దైవమును బ్రార్థింపు చున్నాఁడ నది వారి దోషముగాదు. దారిద్ర్యదోషము. మన మిక్కఁటంతరాడు. మరియొక యూరికిఁ బోవుదము రమ్ము. రాజుగారు వీరి కెద్దియేని యుపకారము చేయఁగల'రని పలికి యెవ్వరికిఁ దెలియకుండఁ దల్లితోఁగూడ నాఁటి వేకువజామున మఱియొక యూరికిం బోయెను.

మఱియొకనాఁడు నిగమశర్మ రాజునొద్ద కరిగి దేవా ! దేవర ప్రకటించిన ప్రకారము జరిగింపవలయును. నేను మీపుత్రికం దీసికొనివచ్చి యర్పించితిని. ప్రభువులే దబ్బర లాడినచోఁ బ్రజ లేమిచేయుదురు ? రని యడిగిన నాతఁడు 'మాకలభాషిణి తన్ను విడిపించిన వాఁడవు నీవు కావని చెప్పుచున్నది. నీ మాటలు వినినను ససందర్భముగానేయున్నవి. నిన్నొక్కనిఁజూచి పదుగురు పారిపోయిరని చెప్పుచుంటివి. ఇది లోకవిరుద్ధము కాదా ? నిజము దెలువుటకు నేమి చెప్పుటకు వీలు లేదనుటయు నతండిట్లనియె. దేవా ! మీకొమార్తె నేను బ్రాహ్మణపుత్రుండననియు ననుకూలుండ ననియు నన్నుఁ బెండ్లియాడుట కిష్టములేక యిట్లు బొంకుచున్నది. పోనిండు. ఆమె చెప్పిన చిన్నవాడు వీరడిగిన నప్పగింతునా ? మాయింట నున్నవృ నాచిన్నవానిఁజూచి వరించి యట్లనుచున్నది నిజము దెలిసికొని న్యాయము చేయుఁ డని కోరికానెయెను. అతని మాటలు విని రాజు 'ఓహో ! నా కొమరిత యసత్యము లాడునదికాదు. న్యాయమే విచారించి కావించెద'నని పలికి యతనినంపి తానంతః పురమున కరిగి కలభాషిణి కిట్లనియె.

అమ్మా ! నీవు చెప్పిన చిన్నవాఁడును దల్లియు నాబ్రాహ్మణుని పెరటి నూతిలోఁ బడియున్నారు. నేనటులు దైవవశమున నానూతియొద్దకరిగి చూచి వారిం బయటికిఁ దీయించి మాటాడితిని. నీ ప్రశంస యేమియుఁ దనకుఁ దెలియదని చెప్పిరి. పోలికలు చూచిన నీ వన్నట్లేయున్నారు. ఆ పాఱులే వారి దానిలోఁ బడఁద్రోసిరని తలంచి యడిగితిని. అదియేమియుం జెప్పక తమంతటఁదామే కాలుజారి పడితిమని నుడివిరి. అప్పుడు నేనేమిచేయుదును ? ఈ బ్రాహ్మణబ్రువుఁడు నన్నూరక నిందింపు చున్నాఁడు. నిజముఁ జెప్పుమని యడిగిన నప్పఁడతి యిట్లనియె.

తండ్రీ ! నేను నీతో దబ్బఱ లాడుదునా ? ఆ చిన్నవాఁడు చాల మంచి వాఁడు ? తల్లియు నట్టిదే. వారితో నేను నాలుగు దినములు పయనము చేసితిని. వారికిఁ గల భూతదయ మఱియొకరికి లేదు. నన్నెంతయో దయతోఁ జూచి యూరు దీసికొని వచ్చిరి మేము వండుకొనిన యింటిపాఱుని దారిద్ర్యమునకు మిక్కిలి వగచుచు వారి కెద్దియేని నుపకారముఁ జేయవలయునని మొన్న ప్రొద్దున్న దల్లితోఁ జెప్పుచుండ నేను వింటిని. ఆ పిమ్మటనే వారు నాకుఁ బ్రొద్దున్న గనంబడలేదని యీ వృత్తాంతమంతయుం జెప్పినది. చంద్రగుప్తుండును సంశయడోలాయిత హృదయుండై

వారి చర్యల నరసికొనిరండని గూఢచారులను నియమించెను. నిగమశర్మయు నేను దగని వాఁడనని కొమారైచే బొంకింపుచు మన రాజు ధర్మముఁ దప్పి ప్రవర్తించు చున్నాఁ డని పట్టణమంతయు జాటింపుచుండఁ బౌరులు వాని మాటలు సత్యములని నమ్మి రాజును నిందింపఁ దొడంగిరి.

అది యట్లుండె నరణ్యములో నాఁటి రాత్రి ముచ్చులట్లు గమ్యస్థానమున కరిగి తిరిగి వచ్చి శక్తి నుడిపుంగిట నబ్బాలికం గానక నలుమూలలు వెదకి యెచటను వచ్చిన గుఱుతులు గనంబడమిఁ బొట్టబొడుచుచు నోహో? మోసము వచ్చినది. ఎవ్వడో మన మర్మము దెలిసికొని వచ్చి యచ్చిగురుఁబోఁడిం దీసికొని పోయెను ధనమేమియు ముట్టలేదు. వాఁడబ్బాలికకు దగ్గర చుట్టము కావలయును. వానిం బట్టికొని పరాభవింప నిచో మనగుట్టు బయలు పడకపోదు. చంద్రప్రస్థ నగరమున కరిగిన నంతయుఁ దెల్ల మగునని యాలోచించుకొని [illegible] విశేషము వెదకొని యా రాజధానికిం [illegible] కూర్చుండి మనరాజుయాడి దప్పెంగదా? పాపము నిగమశర్మ రాజు [illegible] తప్పించి తీసికొనివచ్చెను. తాను ప్రకటించిన [illegible] నిక్కము [illegible] దీయవలసినదే ? అట్టివాఁడు మొదట నట్లు చాటింప నేల ? [illegible] చుండిరి. ఆ పాటచ్చరులా మాటలు విని [illegible] నిగమశర్మ యింటికిం జని యతనితోఁ బరిచయముఁ జేసి యార్యా ! నీవు తస్కరులచేఁ బట్టుపడిన రాచపట్టిం బట్టితెచ్చి రాజుగారి కిచ్చితివఁటే అరంతయు నీ కామిత మేమిటిఁ దీర్పలేదు. నీవుపేక్షించితివేల ? ఆ విషయము తగవు పెట్టవలసినదే యని యడిగిన నా భూసురకుమారుండు నేను విడిచితినా ? అతండే పిలిచి యిచ్చునని చూచుచున్నాను మఱి కొన్ని దినములు విమర్శించి పిమ్మటఁ దగవు పెట్టెదను. న్యాయమునకుఁ గాలము గాదుగదా ? నే నప్పుడు పేక్షించితినేని నప్పంకజాక్షి ఆ పాటికా పాటచ్చరులకుఁ బరిహారికగా నుండకపోవునా? అని చెప్పిన విని వాండ్రు క్రమ్మఱ నిట్లనిరి.

అయ్యా ! ఆ దొంగల నివాస దేశమెచ్చట ? నీకెందు గనంబడిరి. ఆ బాలిక నెచ్చటినుండి తీసికొనివచ్చితివని యడిగిన నతండు 'అబ్బో ? దానికి బెద్దగాథ యున్నది. ఇప్పుడు చెప్పుటకు దీరుబడిలేదు. నాకుఁ బనియున్న'దని పలికియక్కడి నుండి లేచిపోయెను. వీఁడే మనగుట్టు దెలిసికొని వచ్చినవాఁడు. నపటుంబ ముగా వీనిం బట్టికొని తీసికొనిపోయి మన యమ్మవారికి బలియిత్తమని నిశ్చయించుకొని వాండ్రొకనాఁటి రాత్రి నా బ్రాహ్మణ కుటుంబము వారి నందఱిని తెక్కలు విరిచికట్టి యెరు లెఱుంగకుండఁ దెల్లవారక పూర్వము తమ యునికి పట్టునకుఁ దీసికొనిపోయిరి.

పెక్కండ్రు రాజభటులచేఁ గాపాడఁబడుచున్న కోటలోఁ బ్రవేశించి దోఁచి కొని పోయిన యా గజదొంగలకు నా బాపనయ్యలఁ దీసికొని పోవుట యేమి లెక్క ? అందప్పువారి ముఖమంటపమున వారినెల్లఁ బరుండబెట్టి నిగమశర్మతో నోరీ ? నీవు

మా గుట్టుఁ దెలిసికొని మా యింటనున్న చిన్నదాని నెత్తుకొని పోయితివి. మా శక్తి యాహారము వెదఁగొట్టిన పాతక మూరకపోవునా ? మిమ్ము నందఱ నిప్పుడు మా తల్లి కి బలియిచ్చుచున్నారము. మీ యిష్టదైవమును బ్రార్థించుకొనుడని పలికిన విని గడ గడ వడఁకుచు నిగమశర్మ యిట్లనియె.

బాబులారా ! నే నేమియు నెఱుంగను. ఎవ్వఁడో యొక చిన్నవాఁడా చిన్నదానిని మా యింటికిఁ దీసికొని వచ్చి రాజుగారి కప్పగించుమని చెప్పెను. ధన మందలి యాసచే నేనే తీసికొని వచ్చితినని చెప్పితిని. అందు వలన బ్రయోజనము లేకపోయినది ఆ చిన్నది తండ్రితో యదార్థముఁ జెప్పుటచే నతం దనుమానముఁజెంది నా మాటలు నమ్మలేదు. ఇంతయు నిక్కువము ; నిరపరాధుల మమ్మేల చంపెదరు? రక్షింపుఁడు, రక్షింపుఁడని వేఁడుకొనిన నమ్మతింపక యాచన్యులు కత్తులు వారి కుత్తుకలపై బ్రేయఁ గమకింపు సమయంబున వలదు, వలదు. వీరిఁ జంపకుఁడు. నే నింతటి నుండి మాంసోపహారముల నంగీకరింపను. కందమూలఫలాదులే భుజింపుచుందు. నా యెదుట జీవహింస చేయరాదని యా శక్తి వారితోఁ బలికినది

ఆ మాట విని చోరులు కత్తులు నేలఁ బాఱవైచి బాపనయ్యలారా ! బ్రతికి పోయితిరి. మా తల్లికి మీ యందు దయవచ్చినది. మిమ్మిచ్చటనుండి కదలనీయము. పసవులం బోలెఁ గట్టి మేపుచుందుమని చెప్పి యట్లు చేయుచుండిరి. సజ్జనులఁ బాధించిన పాతక మూరకపోవునా ? యని యెఱింగించి యప్పటికి వేళ యతిక్రమించుటయు నమ్మణిసిద్ధుండు తదనంతరోదంతంబు దదనంతర మజిలీయందిట్లు చెప్పఁ దొడంగెను.

నలువదియవ మజిలీ

గోపా ! విను మట్లు విజయభాస్కరుండు దల్లితోఁ గూడఁ బింద్రప్రస్థ నగరము విడిచి యడవి తెరువునంబడి నడిచి నడిచి కొన్ని పయనంబులకుఁ జిత్రకూటంబను నగ్రహారముఁ జేరెను. అయ్యగ్రహారంబు సకల విద్యావిలాసభాసురులగు భూసురులచే నలంకరింపఁబడి యున్నది. దూర మార్గగమన శ్రమచే దప్పిగొట్టూర్పులు నిగుడింపుచు నా రాజనందనుఁ డందొక ధరణీ బృందారకుని మందిరము దాపున నిలువంబడి వాకిటికి వచ్చిన యాయింటి యజమానురాలిం జూచి అమ్మా ! మేము పరదేశులము. ఈమె మా తల్లి. దూరము నడుచుటచేఁ గడు దప్పినది. ఈ పూఁట మీ యింట మా కాతిథ్యమిత్తురే ? యనుటయు నా యిల్లాలు "రండు రండు. మీ వంటి వారూరక మా యింటికి వత్తురా ? మేము కృతార్థుల మయ్యెదము గదా ?" యని పొగడుచు నర్ఘ్యపాద్యాదులం దెచ్చి యిచ్చి యర్చించుచుఁ దమయరుఁగు పయిం గూర్చుండఁబెట్టి త్వరితముగ వంటఁజేసి భోజనమునకు లెండని నియమించి స్నానార్థము యరుగుచున్న విజయభాస్కరునివెంటఁ గటారముఁ జూపుటకై తన పుత్రుగుణసాగరుఁ దనుపని పంపినది.

అంతలోఁ జారుమతి మెల్లన లోనికిం జని యామెచే వేయఁబడిన పీటపయిం గూర్చుండి "సాధ్వీ! నీకు బిడ్డ లెందరు? పతి యెక్కడి కేగెను? భాగ్యమే పాటి? వృత్తియేమి? ఈ యూరు పేరేమని యడిగిన నామె యిట్లనియె. అమ్మా! నాకు నెనమండ్రు మగ పిల్లలు. నా భర్త గ్రామాంతరం బరిగిరి. ఇప్పుడే రావలయును. "బ్రాహ్మణస్య ధనం భిక్షం" అనినట్లు మాకు భిక్షమే వృత్తి మా భాగ్యము నీకుఁ గనంబడుచుండలేదా? ఈ యగ్రహారములలో మేమే పేదవారము.

పూర్వ మొకప్పుడు విక్రమార్క మహారాజు దేశాటనముఁ జేయుచు నిచ్చటికి వచ్చి యొక విప్రునింటఁ గుడిచి వారి యుపచారములకు సంతసించుచు నీ యగ్రహారము కొని వారికిచ్చెను. దీని పేరు చిత్రకూటమండ్రు. అప్పుణ్యాత్ముఁడు దానమిచ్చినవారి యిల్లు వేయు మొదలైనది. వారందఱు భాగ్యవంతులే. మే మొక్కరమే యీ యూర బేదవారమని యా కథయంతయు జెప్పినది. అంతలో రాజపుత్రుఁడు గుణసాగరునితోఁ గూడ స్నానముఁ జేసి యింటికి వచ్చెను. ఆ యిల్లాలు వారికి సంతృప్తిగా భోజనము పెట్టినది. కుడిచిన తరువాత రాజపుత్రుఁడు తల్లితో రహస్యముగా "అమ్మా! వీరి వృత్తాంతము నీవు వింటివా? ఈ యగ్రహారము మా తాత యిచ్చినదేయఁట. పాప మీ యూరిలో వీరే భాగ్యహీనులఁట. ఈ యిల్లాలి కెనమండ్రు పుత్రులు. తలయొక పనిమీఁదను బోయిరి. అందఱు చదువుకొనిరఁట. నాతో స్నానమునకు వచ్చిన గుణసాగరుఁ డొక్కఁడే విద్యరాని వాఁడట. అన్నదమ్ములందఱు వానిం గొట్టుచుందురఁట. మనతో వత్తునని చెప్పుచున్నాఁడు. వారి పరిదేవనము వినలేక పోయితిని. చాల జాలి వేసినది. ఏమి చేయుదును? మా తాతకు రాజ్యమున్నది. కావున భోజనముఁ జేసిన విశ్వాసమున నీయగ్రహారమిచ్చెను. నాకంతకంటెనెక్కుడు విశ్వాసమున్నది. నిర్ధనుండ నైతిని గదా? యని విచారించిన విని తల్లి దుఃఖింపుచు "తండ్రీ దైవము మనల నిట్లు చేసెను. కానిమ్ము. ఎల్లకాల మిట్లే యుందుమా! ధన మబ్బినప్పుడు జ్ఞాపక ముంచుకొని వీని కుపకారము చేయుదువుగానిలే" యని యోదార్చినది. చారుమతి కాలిలోని పొక్కులు చూచి యా యిల్లాలు వారి నా పూట కదల నిచ్చినది కాదు. రాజపుత్రుఁడు సాయంకాలము వఱకుఁ దల్లియడుగు లొత్తుచు గమన శ్రమవాయ నుపచారములు చేయుచుండెను.

ఆ రాత్రి కాయింటి యజమానుఁడు దేవభట్టు వచ్చి వాకిట జారుమతిని బుత్రునిగాంచి లోని కరిగి వీరెవ్వరని భార్య నడిగెను. ఆమె వారి యాగమన ప్రకార మెఱింగించినఁ నలుగుచు నోహో! ఈ యూర నిందఱు భాగ్యవంతులుండ మనము గనంబడితిమా? యని యడిగిన భార్య పోనిండు. అంతకన్న దారిద్ర్యము రాదుగదా వారు గడమంచివారు. రేపు పోవుదురని చెప్పి మగని సమాధాన పరచినది ఆ రాత్రి భోజనానంతరమున విజయభాస్కరుఁడు దల్లియు వాకిటి యరగుపయి బండుకొనిరి. ఆ యిల్లాలు భర్తతో మీరు మధ్యాహ్నమునకు వచ్చితిరి గాదేమి? యెక్కడనుంటిరని

యడిగిన దేపఫట్టు కొండవీడిలోనే యుంటిని. నేనిప్పటికి రావలయునని పయనమగు చుండఁ గొందఱు రాజభటులు నవరత్న ఖచితమగు హేమవిగ్రహ మొకటి దీసికొని వచ్చి తిరిగిపురమునకు మూఁగించిరి. ఆపింతఁ జూచుచు నందాగితినని చెప్పిన నవ్విగ్రహ వృత్తాంత మెట్టిదో చెప్పుమని యడిగిన భాస్కరుదేవభట్టిట్లని చెప్పఁ దొడంగెను.

చంద్రావలోకుని కథ

ఇప్పుడి నిసతి దూరములో రత్నకూటమను నగరము కలదు. ఆ పురము చంద్రావలోకుండను నృపాలుండు పాలించుచుండెను. రూపమునను విలాస నివేశమునను ధర్మమున కాలవాలమునను విద్యల యుత్పత్తి నికేతనమునను విద్వాంసులా పూర్ణులను మన్నించుచుండును. అతనికి నమ్మండ్రు భార్యలు గలరు. కాని యొక్కరితయు నతని మది తెక్కిన చక్కఁదనము గలదికాదు. ఆ చింత యొక్కటియే యతనిం బాధించుచున్నది.

ఒకనాఁడమ్మహారాజు వాయువపుదళములు సేవింప వేటకై యరణ్యమున కరిగి యందు నాఖేటనపాటవంబు దేటపడ సింహశరభ శార్దూలాది మృగగణంబుల వాఁడితూపుల నేపుమాపి యొక్కచోఁ దనహయరత్నమును దీవ్రపాష్ణిప్రహారంబునఁ బ్రేరేపించుటయు నశ్వరుపంబు మిఱ్ఱువల్లంబుల లెక్కఁగొనక పవనాధి జవంబున ముహూర్త మాత్రకాలంబున నదియోజనముల దూరము తీసికొని పోయి మఱియొక యరణ్యములోఁ బ్రవేశపెట్టినది.

అప్పుడా నృపతి యింద్రియ ప్రపంచమును మఱచి యొట్టులో యా గుఱ్ఱముపై నిలిచియుండెను. అతురగ మాఁగిన కొంతసేపటికిఁ గన్నులు దెఱచి చూచినంత నమ్మహీకాంతున కాప్రాంతమందొక సరోవరము కన్నుల పండువు గావించినది. అత్తటాకమును జూచి సంతసించుచు గుఱ్ఱము దిగి కడిగి జలము ద్రాగించి చేరువ భూరుహంబునకుఁ గట్టివైచి మార్గాయాసంబునాయ. దా నా తటాకంబునఁ దీరంబునందలి జలంబులు గ్రోలి తటనికటస్థవిటపిచ్ఛాయ విశ్రమించి రమ్యంబులగు తత్ప్రదేశ విశేషంబు లరయుచున్నంత ముందర.

సీ. వికసితవకుళమా • లిక మేఖలగఁ దాల్చి
నవరసాలములఁ గ • ర్ణములఁ బూని
కరవీర పల్లవుల్ • గంకణంబులు సేసి
రమణీయకుసుమహా • రములు పైచి
దానిమ్మ పూవులు • తాటంకములు గాఁగఁ
బున్నాగములు నాగ • పుంగఫలించి
సిందూరమంజరు • ల్మంజీరములు సేసి
విరకాజవిరులఁజే • న్వేణిఁ దురిమి

గీ. వల్కలపటంబు కటి నింపు • గుల్కమిగులఁ
బ్రథితసౌందర్యలలితలా • వణ్యకలిత
ఘనతపోవ్రతహితమౌని • కన్యయొకతె
గానఁబడె వేని కొకయశో • కంబుచెంత.

సఖి సహాయమై పుష్పదామంబులఁ గూర్పుచున్న యమ్మించు బోడింగాంచి పంచశరవిద్ధహృదయుండై యా నృపాలుండు "అయ్యారే! యీ జవ్వనియెవ్వతయో? నా చిత్తము తల పెట్టుచున్నది దివసంబున నస్తమించిన చంద్రకాంతిరూపుఁ గైకొని తపం బొనరింప నిచ్చటికి వచ్చినదా ? ఆహా ! యీ మోహనాంగి నాతో మాటాడినఁ గృతార్థుండ నగుదుఁ గదా ? పోయి పల్కరింతెద" నని తలంచుచు నల్లన నప్పల్లవపాణిచెంత కరిగెను. అక్కలికియు నృపతిలకునిం జూచి తదీయ సౌందర్యాతిశయము నకు విస్మయముఁ జెందుచు "ఔరా ? యీ మహారణ్యమున వచ్చెంచిన యీ మనోహరుండు సిద్ధుఁడో : సాధ్యుఁడో : కావలయును. వీని చక్కఁదనముఁ జూచుటచే మదీయ నేత్రములు కృతార్థములైన" వని తలంచుచు దిగ్గునలేచి సిగ్గుచే నించుక తల వంచి యోర చూపులం జూచుచుఁ దొలఁగి చనఁబోయిన నప్పుడమిఱేఁ డిట్లనియె.

యువతీ ! భవదీయ దర్శనమే ఫలముగా నెంచి యరుదెంచిన యీ యతిథిని స్వాగతమడుగక దూరముగాఁ బోయెదవేల ? ఈ యాశ్రమ మెవ్వరిది ? నీవే నెవ్వారి వంశము పవిత్రము చేయఁబడినది. శ్రోత్రానందస్యందములగు భవదీయనామాక్షరముల నుచ్చరింపుము. కుసుమసుకుమార మగు నీ శరీరము నేసు గోర యిట్టి వ్రతములచేఁ గ్లేశపఱచు చుంటివి ? ఈ విజనారణ్యమున నొక్కరిత వేమిటికి వసించితివి? నీ వృత్తాంతముఁ జెప్పుమని యడిగిన నప్పడఁతి లజ్జావశంబున నేమియు మాటాడినది కాదు.

అప్పుడు తత్సఖురాలు తదీయ మృదుమధుర వచన రచనల కెంతయు సంతసించుచు నార్యా : యీ చిన్నది మేనకయను నచ్చర మోఁటుపు దీసిపో కిందీ వదిలిపోయిందు. ఆ దేవకాంత యీ బాలికంగని యీ యడవిఁ బడవైచి దివి కరిగినది. దేవ్రతుండను సిద్ధుం డాశిశువుం జూచి జాలిపడి తన యాశ్రమమునకుం దీసికొనిపోయి పుత్రికా నిర్విశేషముగాఁ బెంచి పెద్దదానిం జేసెను. ఇప్పటికి స్నానార్థము యరుదెంచినది. ఆ సిద్ధుని యాశ్రయ మిచ్చటి కనతి దూరములో నున్నదని యమ్మహీపతి వృత్తాంతమంతయుం జెప్పినది. అప్పొలఁతి చరిత్రము విని నరపతి యుల్లము గొబ్బునఁ దురగమెక్కి యా సిద్ధుని యాశ్రమంబున కరిగి తచ్చరణ సరసిజమ్ములకు మ్రొక్కుచు నతండడుగఁ దన వృత్తాంతమంతయు నెఱింగించుటయు నాలించి సిద్ధుం డిట్లనియె.

రాజా : సంసారమునఁ బ్రాణులకుఁ మృత్యువు పలనం గలిగిన భయం బెఱుంగుదువు గదా ? నిష్కారణముగా నీ మృగముల నేమిటికి హింసించెదవు ?

క్షత్రియునకు శస్త్రధారణము దీనరక్షణమునకుఁగా బ్రహ్మ విధించెను. క్రూరులఁ జెఱఁ ద్రోసి ప్రజల న్యాయముగాఁ బాలింపుము. చలలక్ష్మ్యాది లక్షణంబుల నెఱుంగ సాధుజనుఁ బ్రోవుము. రాజ్య సుఖం బనుభవింపుము. ధనం బర్థులకుఁ బంచి పెట్టుము. యశము దిక్కుల వెదఁజల్లుము. కృతాంత క్రీడితమగు హింసాకర్మము నెప్పుడు నుద్యోగింపకుము. మృగయా వ్యసనంబునఁ బాండురా జెట్టి యిడుమలఁ గుడిచెనో యెఱుంగవా ? యని బోధించిన విని సంతసించుచు మహీపతి యిట్లనియె.

మహాత్మా ! నే నిప్పుడు మీచే [illegible]గా [illegible]ంపఁబడితిని. అనుగ్రహించితిరి. ఇఁక నెన్నఁడును మృగయా వినోదము సేయను. సత్య[illegible]లు నిర్భయముగాఁ [illegible] మీ యాసతి వనమున [illegible] నని పలికిన సంతసించుచు నా సిద్ధుండు రాజా ! నీవు ప్రాణుల కభయదాన మిచ్చితివి కావున నీ యందు నా కక్కటికము గలిగినది. నీ కెద్దియేని యభీష్ట మున్నయెడల జెప్పుము తీర్పఁ గలవాఁడ నని యడిగిన నయ్యుర్వీశుం డిట్లనియె. మహాత్మా ! మీకు సంతోషమేని యీ యిందీవరప్రభను నాకు వివాహము గావింపుడు. ఇదియే మదీయ వాంఛితం బింతకన్న వేఱొక్క కోరిక నాకు లేదని పలికిన నా సిద్ధుండనుమోదించి స్నానముఁ జేసి యరుదెంచిన యమ్మించుఁబోడి నప్పుడే యతని యధీనం గావించెను. చంద్రావలోకుండు గాంధర్వ వివాహంబున నిందీవరప్రభను స్వీకరించి స్వదేశగమనోత్సుకుఁడై యాసిద్ధు ననుమతివడసి యప్పడఁతిని దత్తడిపై నెక్కించుకొని యుత్తరాభిముఖుండై యరుగుచుండ నింతలోఁ బద్మినీకాంతుం డపరగిరి శిఖరము నలంకరించెను.

అతండా రాత్రి వసింపఁ దగిన తావరయుచుండ నొక చెంత సమృద్ధ శాఖాపత్ర విచిత్రంబగు నశ్వత్థ పాదపంబు నయనోత్సవంబు గావించినది. తదగ్ర భాగమున శీతలజల పూర్ణంబగు నొక దిగుడు బావి విరాజిల్లుచున్నది. తత్ప్రదేశంబు నివాసయోగ్యంబని తలంచి యజ్జనవల్లభుం డప్పల్లవపాణితోఁ గూడ వాజివరమును దిగి చేరువ భూరుహమునకుం గట్టి యయ్యశ్వరపట్టి కేలు పట్టుకొని యవ్వాపికా తలంబునకుఁ దీసికొనిపోయి శీతలవాత పోతములు గమనాయాసము బాయఁజేయ హాయిగ గొంతసేపందు విశ్రమించెను.

అంతలో శర్వరీ కాంతుఁడు పూర్వదిగ్వధూకబరికాకుసుమ పల్లవింబోలె నుదయించుటయుఁ గ్రమంబునఁ జంద్రికా రాలింగితములై దిక్కులు మిక్కిలి ప్రకాశింపఁ దొడంగినవి. అట్టి సమయంబున నన్నరపతి కుసుమశయ్యఁ గల్పించుకొని యం దయ్యిందీవర ప్రభాపరిష్వంగంబు గావించుకొని నూతన సంగమోత్కర్ష సంతోషంబునం దేలుచు తదీయ లావణ్యామృత నిష్యందములఁ గ్రోలుచు [illegible], [illegible] ముద్దుపెట్టుకొనుచు మోము మోమునం జేర్చి [illegible] [illegible] సవరించి [illegible] [illegible] యా రాత్రి నంతయు నొక క్షణముగా వెళ్ళించెను. [illegible]

కృత్యంబులు నిర్వర్తించికొని యమ్మించుబోడితోఁగూడ గుఱ్ఱమునెక్కి యరుగఁబోవ నెంచు సమయంబున నయ్యశ్వత్థపాదపాగ్రంబునుండి.

సీ. మెఱపుతీగెలఁబోలు • కఱకువెండ్రుకలతోఁ
గజ్జలశ్యామలాం • గంబుతోడ
నంత్రమాలాకృతో • ద్యత్కిరీటముతోడ
దంష్ట్రాకరాళవ • క్త్రంబుతోడ
నురుకేశరచితయ • జ్ఞోపవీతములతో
గరదీప్తనరమస్త • కంబుతోడ
ఘనపావకార్చులఁ • గ్రక్కునాలుకతోడ
దూషంబులగుమిట్టు • గ్రుడ్లతోడ

గీ. దళితకపాలాంతర రక్తంబు • ద్రావికొనుచు
నట్టహాసంబుతోడ నా • ట్యంబు సేయు
దాశ లదరువంగఁ • జనుదెంచె నధికకోప
దక్షుఁ డగునట్టి యొక బ్రహ్మ • రాక్షసుండు.

అట్లు వచ్చి యానృపాలు నీక్షించి యోరీ ! పాపాత్మా ! నేను భేతాళుని ప్రధాన కింకరుండ జ్వాలాముఖుండను బ్రహ్మరాక్షసుండ నీ యశ్వత్థంబు మదీయ నివాస దేశము. దీనిచెంతరా దేవతలు సైతము వెఱచుచుందురు. అట్టి నా యునికి పట్టునకు వచ్చుటయేకాక చేడియతోఁగూడి రమించితివి. ఇంతకన్న నపరాధ మేమి యున్నది ? రాత్రి నీవు గావించిన యవినయంబునకు ఫలం బనుభవింతువుగాక కామోపహతచేతస్కుండవగు నీ హృదయంబు భేదించి రక్తంబు ద్రావెదఁ జూడుమా యని యదలించుటయు నప్పుడా విప్రుం డతం డవధ్యుండని యెఱింగి గజ గజ వడం కుచుఁ జేతులు జోడించి సవినయముగా నిట్లనియె. మహాత్మా ! నేనెఱుఁగక చేసిన యపరాధము మన్నింపఁ బ్రార్థించుచున్నవాఁడను. నీ యాశ్రయమున కతిథిగాఁ జనుదెంచి తిని. నిన్నే శరణుచొచ్చితిని. రక్షింపక తీరదు. శరణాగతరక్షణంబు సకలధర్మ శ్రేష్ఠంబని పెద్దలు వక్కాణించుచుందురు. మీ రెఱుంగనిదేది ? వినుండు,

శ్లో॥ చతుస్సాగరపర్యంతాం యోదద్యాద్వసుధామిమాం,
యశ్చాభయంచ భూతేభ్య స్తయోరభయదోఽధికః ;

చతుస్సముద్రముద్రితమగు భూమియంతయు దానమిచ్చినవానికంటె నభయదాన మిచ్చినవాఁడే యధికుఁడని శాస్త్రములు ఘోషించుచున్నవి. మఱియు నీవు గోరితివేని నాసమున నుపకారము నీకుఁ జేసికొనివచ్చి యర్పింతును. నన్ననుగ్ర హింపుమ యని యనేక ప్రకారములఁ బ్రార్థించిన నాలించి యా బ్రహ్మరాక్షసుఁ డించుక శాంతుండై యిట్లనియె.

రాజా! నీ వినయంబున మాకించుక యనుగ్రహము గలిగినది. పదియాఱేఁడులు ప్రాయముగలిగి వివేకవంతుండై యొప్పు బ్రాహ్మణకుమారుం దీసికొనిరమ్ము. వాని చేతులు దల్లియుఁ గాళ్ళు దండ్రియుం బట్టుకొనియుండఁ దదీయగాత్రంబు ఖండించి నీవు నాకు నర్పింపవలయు నిప్పని నేఁటి కిరువదవనాఁడు కావలయునిందింత దప్పితివేని నిన్నుఁ బుత్రమిత్రకళత్రాదులతో నాశనము నొందించెదను సుమీ! పొమ్ము వేగము రమ్మని యానతిచ్చి యా బ్రహ్మరాక్షసుఁ డంతర్ధానము నొందె.

అప్పుడా రాజు "అయ్యో! ఈ వేఁటకు నేనేమిటికి రావలయును? వచ్చితిఁబో యీ చిన్నదానిం జూడనేల? చూచినంతనే కోరనేల? కోరియు నింటికిఁ దోకుండ నింతలోఁ దొందరపడనేల? పాండునృపాలుండువోలె శాపగ్రస్తుండనైతిని గదా? ఇంతలో నితండు నడిగినట్టి బ్రాహ్మణ కుమారుండు నాకెట్లు లభించెడిని? ఇది నామరణమునకే వచ్చినది. కానిమ్ము. ఏమిచేయుదు" నని యనేక ప్రకారములఁ బశ్చాత్తాపముఁ జెందుచు నయ్యిందువదనతోఁ గూడ గుఱ్ఱమునెక్కి సత్వరముగాఁ దనపురంబున కరిగెను. మంత్రులును బౌరులు సామంతులు నూతన వధూయుక్తుఁడై యరుదెంచిన చంద్రావలోకునింగాంచి పరమానందమును బొందుచు ననేక మహోత్సవములు గావించిరి. అవి యా రాజున కేమియు సంతోషము గలుగఁజేసినవి కావు. మఱునాఁ డాఱేఁడు మంత్రులతోఁ దన వృత్తాంతమంతయుం జెప్పి దుఃఖించుటయు నందు సుమతియను ప్రధాని రాజు నోదార్చుచు —

హేమవిగ్రహము కథ

"దేవా! విత్తంబునకు సాధ్యముగానిది లేదు. ప్రపంచమంతయు ద్రవ్యముతో వశమగును. తగిన ద్రవ్యము వ్యయపెట్టితిమేని యట్టి బ్రాహ్మణపుత్రులు నూర్గురఁ దీసికొని రాఁగలనని పలుకుచు నతని యనుమతి వడసి యప్పుడే స్వర్ణకారుల రప్పించి యిరువది బారువల బంగారముతో నొకవిగ్రహముఁ జేయించి యందు ననర్ఘములగు నవరత్నములు స్థాపింపఁజేసెను. ఆ విగ్రహము గన్నులకు మిఱుమిట్లు గొల్పుచున్నది. దాని కుడిహస్తమందొక దానపట్టము వ్రాసియుంచిరి. తన కుమారుని బ్రహ్మరాక్షసునికి బలియిచ్చువారికి నూఱు గ్రామములతోగూడ నీ హేమవిగ్రహము నిచ్చుచున్నాము. అని యా దానపట్టములో వ్రాయఁబడియున్నది. మంత్రి యా కాంచన విగ్రహమును నగ్రహారములలో నూరేగింప నియమించెను. ఆ మాటలే డిండిమముతోఁ జాటించుచు నా విగ్రహము నట్లూరేగించుచున్నారు. నిన్న నే నొక యగ్రహారములో నీ చరిత్ర యంతయు సవిస్తరముగా వక్కాణింప విని వచ్చితిని. ఆ యగ్రహారములో నెవ్వరు సమ్మతింపరైరి. మన యూరికి రమ్మని నేను జెప్పివచ్చితిని. రేపు ప్రొద్దుటి కిచ్చటికి వత్తురు. నీవునుం జూతువుగదా? తరువాత నేమి యూహలు పుట్టునో యని యా వార్త యంతయుం జెప్పిన నప్పుడతి యిట్లనియె.

అయ్యో ! ధనమునకై పుత్రులఁ జంపువా రుందురా ? ఆ ప్రధాని మంచి యూహయే చేసెను. కాని యందుల కెవ్వరు ననుమోదింపరనుకుందును. ఏమో ! లోకములో నెంతవారైన నుందురుగదా ? యనుటయు దేవభట్టు ఏమే ! నేనొక్క మాటఁ జెప్పెదను. కోపము సేయవుగదా ! నాకిప్పు డరువదియేండ్లు వచ్చినవి. సుఖము మాట యెఱుఁగను, పాపము నీవును నాతో దరిద్రపు కాపురము సేయుచు సుఖపడి యెఱుంగవు. పుణ్యాత్ములనఁగా ధనవంతులే సుమీ ? నూఱుగ్రామము లనఁగా దెలియునా ? అతని రాజ్యములో నాలుగవవంతు అట్టి యైశ్వర్యము పూర్వ పుణ్యపరిపాలకంబునను గాక లభించునా ? ఏమనియెదవు ? నిజము చెప్పుమని భావగర్భితముగాఁ బలికిన నా యిల్లాలు గ్రహింపక "అవును అట్టి భాగ్యము పట్టుట దుర్లటమే" యని ప్రత్యుత్తరముఁ జెప్పినది. సాధ్వీ ! లోకములో బుత్రులనగా నెవ్వరో యెరుఁగుదువా ? పూర్వభవమున శత్రువులే యిట్లు పుట్టుచుందురు. అందులో మన గుణసారుని వంటివాఁడు పరమ శత్రుండు. రామ ! రామ ! యొక్క ముక్కయైన రాదుగదా ? నలుగురిలో వీఁడు నా కొడుకని చెప్పుకొనిన సిగ్గగుచున్నది

కుపుత్రిత్వంబుకంటె నపుత్రిత్వమే శ్రేష్ఠమని పెద్దలు చెప్పుదురు. దెలిసినదా ! యేమనియెద ? వని యడిగినప్పటికిని గ్రహింపక యామె నేనేమనియెదను? చదువుకొనవలసినదె. వాని కర్మము ! మన మేమిచేయుదుము ? పోనిండని యుత్తరముఁ జెప్పినది అప్పుడతండు "అయ్యో ! నా మాట దీని కర్థమైనదికాదు. ఇంతకన్న నేమి చెప్పుదును ? ఇఁక దాపనేల ? తెలియువఱకుఁ జెప్పవలసినదే. యేమనునో ! సమ్మతించునా ! ఏమో ధనముగదా ! యని తలంచుచు "అదికాదు. నా మాట నీకుఁ దెలియలేదుకాఁబోలు. మన పశువును పీఠికిత్తమా ? యని యున్నది. ఏమనియెదు" వనుటయు "మీ మాటలే నాకుఁ దెలియవు. వారికిఁ బశువేల ? మనుష్యుఁడు కావలయునని మీరు చెప్పలేదా ?" యని యామె పలికినది. దేవభట్టు పక పక నవ్వుచు ఓసీ! మూర్ఖురాలా! ఇంత తెలిసికొనలేక పోయితివేమి ? పశువనఁగా బశువు గాదు. విద్యలేనివాఁడే పశువు. అందువలనఁ బశువంటే మన గుణసారుఁడు. వాని నియ్యగూడదా ? యని నా యభిప్రాయమనుటయు నామె యురముపైఁ గర మిడికొని "అయ్యో! అయ్యో! యెంతమాట పలికితిరి. మీకు నోరెట్లాడెను! ధన మేమి చేసుకొనియెదరు ? అది యెవ్వరికొఱకు ? చాలుఁ జాలు. ఎవ్వరును వినలేదుగదా" అని వెరఁగుపడఁ జొచ్చినది.

తలిదండ్రుల సంవాదమంతయు విని గుణసారుండు ఘోరముగా నేడ్చుచు నా రాత్రియెల్ల నిద్రబోవక తెల్లవారకమున్న లేచి విజయభాస్కరుని దూరముగాఁ దీసికొనిపోయి నమస్కరించుచుఁ జెప్పుటకు మాటరాక వెక్కి వెక్కి యేడువఁ దొడంగెను. వాని దైన్యముఁ జూచి రాజపుత్రుండు చింతించుచు మిత్రమా ! గుణసారా ! నీ వేటికిట్లు చింతించెదవు ? నీకు వచ్చిన యాపదయేమి ? నాతోఁ జెప్పుము ప్రాణ

మైన నిచ్చి నిన్నుఁ గాపాడెదనని యభయహస్త మిచ్చుటయు నతండు దగ్గత్తిక యతంచుకొని యిట్లనియె.

వయస్యా ! నా యందు మావారి కెవ్వరికిని నిష్టములేదని నిన్న నీతోఁ జెప్పితినిగదా ! యిప్పుడీ క్రొత్తమాట వినుము. ఎవ్వఁడో రాజు వేటకుఁ బోయి యడవిలో నొక బ్రహ్మరాక్షసుని రావిచెట్టుక్రింద భార్యతోఁ గ్రీడించెనఁట. కోపించి యా బ్రహ్మరాక్షసుఁ డా రాజుం జంపఁబోయి యతండు వేడుకొన బ్రాహ్మణ కుమారుని దీసికొని బలియిచ్చినచో రక్షించెదనని చెప్పిన నొప్పుకొని యప్పురమి జ్రేడింటికివచ్చి బంగరుబొమ్మఁ జేయించి యూహూరఁ ద్రిప్పుచున్నాఁడఁట. నూరు గ్రామములతో నది యిచ్చునని మా తండ్రి నన్ను బలియియ్యఁ దలఁచికొని రాత్రి మా తల్లితోఁ బ్రస్తావించెను. ఆమె సమ్మతించినదికాదు. ఎట్లైన మగవాని మాట సాగును" అని యా కథ యంతయు సవిస్తరముగాఁ జెప్పి 'యనఘా ! నిన్నుఁ జూచినది మొదలు నాకు నీతో మైత్రిసేయవలయునని యభిలాషఁ గలుగుచున్నది. నాకుఁ దల్లిదండ్రులు లేరు. నీవే తల్లియుఁ దండ్రియు. నీ వెంట నేనును వత్తును. నన్నుఁ దీసికొనిపొమ్ము. పోదము లెమ్ము తెల్లవాఱినచో నన్ను బలవంతమున నాపుదురు.' అని పలుకుచు బ్రతిమాలిన విని రాజపుత్రుం డిట్లనియె.

గుణసారా ! నీవు విచారింపకుము. నీ కభయహస్త మిచ్చియుంటినికాదా ? ఇప్పుడు పారిపోవనేల ? నీ నిమిత్తము నేనా బ్రహ్మరాక్షసుని కుపాహారముగాఁ బోయెద. నీవు సోదరులతోఁగూడ భాగ్యవంతుఁడవై సుఖింపుము. అదియే నాకుఁ బదివేలు. అని పలికిన విని యతండు వెఱఁగందుచు 'అయ్యో ! నీవు మాత్రము నా వంటి వాఁడవుకావా ? మీ తల్లి వినినఁ గోపింపదా ? నీ మాట యేమియు నాకు నచ్చలే" దని పలికిన భాస్కరుం డిట్లనియె. మిత్రమా ! ఆడితప్పిన దానికంటెఁ బాతక మెందైనఁ గలదా ? శరీర మెప్పుడైన నాశనము నొందునదే వ్యర్థముగాఁ గాక గృధ్రములపాలు సేయుటకంటె మీ వంటి దీనుల కుపకారముగా విడుచుట యాధిక్యము గాదా ?

"ప్రతిక్షణ వినాశియై యధ్రువంబగు నీ శరీరముచేత ధ్రువంబగు ధర్మం బెవ్వఁడు సంపాదించుకొనఁడో వాఁడే మూర్ఖుడు" అని యార్యులు చెప్పుచున్నారు. ఇప్పుడు నీ కభయమిచ్చి యెట్లు మానుకొందును ? మా తల్లి కెఱిఁగింపవలదు. ఆ రాజు పరమ మూఢుఁడు తాను బ్రతికి యేమిచేయగలడు ? ఎన్నాళ్ళు జీవించును. ప్రజల దురాశపాలుఁ జేసి ఘోరకృత్యములు జేయించునా ? కొంచమైన భూతదయ యుండవలదా ? ఛీ ! యట్టివాని రాజుగాఁ జేసిన పరమేష్ఠిం దిట్టవలయునని యా రాజును నిందించుచు నా మాట మీ తండ్రితో రహస్యముగాఁ జెప్పిరమ్మని నియోగించెను.

అంతట నల్లవాఱుటయు నాసువర్ణవిగ్రహ మాయగ్రహారమునకుఁ

దీసికొనివచ్చి డిండిమముతో నూరేగింపుచుండిరి. దేవభట్టు తన వాకిటఁ బెద్దతడవు నిలిపి యావిగ్రహమును దనభార్యకుఁ జూపెను. దానిం జూచిన సన్న్యాసులకుఁగూడ నాస గలుగకమానదు. ఆమె చూచియుఁ గుమారు నియ్యెడ నిష్టములేక లోపలకుఁబోయి తలుపు వైచికొనియెను అప్పుడు దేవభట్టు భార్యను బ్రతిమాలుకొనుచుండగా గుణసారుఁడు తండ్రితో రహస్యముగా విజయభాస్కరుం డాడినమాటలన్నియుఁ జెప్పి యిట్లనియె. తండ్రీ ! నాకుపకారముఁ జేయుతలంపుతో నతం డీపని కంగీకరించెను. దీనవచ్చు లాభములో సగపాలు నాకియ్యవలయును. పిమ్మట నా సోదరులు కలహముఁ జేయుదురు ఇప్పుడే చెప్పుచున్నాదనని పలికిన విని సంతోషించుచు దేవభట్టిట్లనియె. గుణసారా ! నిజముగా నతం డీపని కొప్పుకొనెనా ? పరిహాసమున కనెనేమో ? నా యెదుటఁ జెప్పింపు మనుటయు నతండు విజయభాస్కరుం దీసుకొని వచ్చిన వానితో దేవభట్టు 'చిన్నవాఁడా ! మా గుణసారునితో నేమో పలికితి వఁట. ఆ మాట యదార్థమే ?' యనుటయు రాజపుత్రుఁడు 'సందేహమేలా ? యదార్థమే. ఏ పని మీరు కావించుకొనుఁడు. మా తల్లికిఁ దెలియనీయకుఁ' డని యుత్తరము సెప్పెను. బాలకా ! నీకట్టి వైరాగ్యము గలుగుటకుఁ గారణ మే మనవుఁడు నా భాస్కరుఁడు బ్రాహ్మణుఁడా ! నీ కా ప్రశ్నలతోఁ బనిలేదు. నే నాడి తప్పెడువాఁడనుగాను. మీ ప్రయత్నము చూచుకొనుఁడని చెప్పిన సంతసించుచు దేవభట్టు భార్యతో రహస్యముగా విజయభాస్కరుని మాటలన్నియుంజెప్పి ఇఁక నీవు విచారింపనక్కరలేదు. పాపము వాఁడు మనవానికన్న వెఱ్ఱివాఁడు ! ప్రోఢయైనచో నిట్టిపనికనుమోదించునా ? దీనిలో వానికేమి లాభమో తెలియదు. తన తల్లికైన నేమియు నిమ్మని చెప్పలేదు. మన గుణసారుఁ డేమోయనుకొంటిని. మంచినేర్పరి యయ్యెంగదా ! వాని చెవిలో నేదియో యూది సమాధాన పఱపించెను. మనమీ రహస్యమెవ్వరికిం జెప్పవలదు. మన వారినే యిత్తుమని యిక్కడఁ జెప్పుదము. అక్కడ వీఁడే మావాఁడని వారికిఁ జూపవచ్చును. ఇందులకైన నొప్పుకొనియెదవా ? యని చెప్పిన నామె నాలుక కఱచుకొనుచు నిట్లనియె.

అయ్యో ! మనమిట్లు చింతింతుమో, వానికొఱకు వానితల్లి యట్లు చింతింపదా ? పుత్రశోక మండజికి సమానమేకదా ? అదియు నాకు సమ్మతము లేదని పలికిన విని యతండు నోరు మొత్తుకొనుచు నీవంటి మూఢురా లెందైనం గలదా ? పోనీ, నీ కుమారుని సమ్మతించితివికావు. మేమెవ్వరినైనం దెచ్చుకొనినను నీయడ్డమే రావలయునా ! నీ వొడంబడవేని యీరా జన్నిదములు దెంపి నీమెడకుఁ జుట్టి సన్న్యాసము పుచ్చుగొని పోవుచున్నాను. చెప్పుమిదిగో త్రెంపుచున్నాను. చూడు మని యజ్ఞోపవీతములు సవరించుటయు నామె యేమియు మాటాడక మీ కర్మము నాకేమియుం దెలియదు. మీ యిష్టము వచ్చినట్లు చేసుకొనుఁడని లోపలికిఁ బోయినది.

అదియే సమాధాన వచనముగా నిశ్చయించి యా దేవభట్టు విగ్రహముతో

వచ్చిన రాజభటులతో నాకుమారు బ్రహ్మరాక్షసుని కుపహారముగా నిచ్చుచున్నవాఁడ. విగ్రహముతోఁగూడ నా గ్రామములు నాయధీనము సేయుఁడని కోరుటయు వాండ్రు 'అయ్యా ! మీరు పుత్త్రునితోఁగూడ నీ రాత్రికి మా రాజధానికి రండు. మాన్యపాలుం డంతయు సక్రమ సమర్పించు'నని చెప్పి యా విప్రునిచే నొడంబడిక పత్రికల వ్రాయించి పుచ్చుకొని యా విగ్రహముతోఁగూడ హేమకూటమునకుఁబోయి యా వృత్తాంతము రాజున కెఱింగించిరి.

అతండు ప్రహర్ష సాగరంబున మునుంగుచు వారిరాక కెదురుచూచు చుండెను. దేవభట్టు భార్య చారుమతిని గమనశ్రమ వాయువరకుఁ గొన్నిదినములు మాయింట నుండవలయునని ప్రార్థించినది. విజయభాస్కరుఁ డట్లు చేయుటయే యుచితమని తల్లికి బోధించెను. ఆమెయు మిక్కిలి దప్పియుండుటంజేసి యందుల కంగీకరించినది. నాఁడు దేవభట్టు భార్యాపుత్త్రులతో హేమకూటనగరంబునకుఁ బయన మగుచుండ రాజపుత్త్రుఁడు దల్లితో 'అమ్మా ! నాకిందేమియుఁ గాలక్షేపము గనం బడలేదు. వీరితోఁగూడ రాజధాని కరిగి వింతలంజూచి వచ్చెద నీవు భద్రముగానుండు మని పలికిన జారుమతి "నీవు దుడుకువాఁడవు. పట్టణములకు బోఁదగదు. అదియునుం గాక నేనొంటిగ నుండజాల"నని యడ్డు చెప్పినది. అప్పుడా రాజపుత్త్రుండు తల్లి గడ్డము పట్టుకొని అమ్మా ! నాకుఁ బట్టణముఁ జూడవలయునని చాల వేఁడుకగా నున్నది ఒక్కసారిచూచి వెంటనేవత్తును. నా మిత్త్రుఁడు గుణసాగరుఁడుగూడ వచ్చు చున్నాఁడు. ఇందేమియుం దోచదు. పోనిమ్మని బ్రతిమాలిన నారాజపత్ని యెట్టకే నుమోదించి దేవభట్టు భార్య కప్పగించుచు అమ్మా ! వీఁడు కడుదుడుకువాఁడు. సాహసము మెండు. ఎఱుక యధికము. వైరాగ్యము పెద్దది కనికరించి వీని వెంటబెట్టు కొని రమ్మని పలికిన విని యామెహృదయము ఝల్లుమన నేమియుం బలుకక యూరకున్నది. అప్పుడు రాజపుత్త్రుఁడే వారిపయనమునకు వేగిరపెట్టఁ దొడంగెను. ప్రయాణసమయమందు రాజపుత్త్రుఁడు తల్లితో "అమ్మా ! నీవు నావిషయమేమియుఁ జింతింపకుము వెనుకటి పద్యమే జ్ఞాపక ముంచుకొనుము.

క. గిరియెక్కిపడిన ధరసా
గరమున మునిఁగినను బావకముఁజొచ్చిన భీ
కరఫణులతోడ నాడిన
మరణ మకాలమునరాదు మహినెవ్వనికిన్.

అని యుపదేశించియు రాజపుత్త్రుఁడు వారితోఁగూడ హేమకూటమునే చనినాఁడు. అంత దేవభట్టు రాజపుత్త్రుని వెంటఁ బెట్టుకొని చంద్రాపలోకుని యాస్థా నమునకుఁ దన్నెఱింగించి వీఁడు నాపుత్త్రుఁడు. వీని నుపహారముగానిమ్మని తీసికొని వచ్చితి నని చెప్పినంత——

చ. వనజదళాంబకులందెగడు • వాలుకనుంగవ పేరురంబు చ
క్కని నునుచెక్కు లందమగు • కంఠము సన్నని కౌను సింహసం
హననము దీర్ఘబాహువుల • మానుషతేజము గల్గు రాజసం
దనుఁ గని మేదినీపతి మ • నంబున విస్మయ మందెనెంతయున్.

ఆహా ! యీబాలునిఁ జక్రవర్తికడుపున బుట్టింపక పేదవాఁడగు విప్రకుమారునిగాఁ జేసిన విధి నిందాపాత్రుఁడుగాడా ! ధన మెట్టి నీచపు పనులనైన జేయించును. ఇట్టి సుందరాకారుని ద్రవ్యాశచేతనేకదా బలియిచ్చుటకిట్టు వీరు తీసికొని వచ్చిరి ! కానిమ్ము. ఆవితర్కమతో నాకేమిపని ? యని తలంచుచు శుభసమయంబున నా కుమారునికిఁ దలయంటి గంధమాల్యానులేపనాదులచేతను గనకమణిభూషణాంబరంబులచేతనలంకరించి సపితృకముగా భద్రదంతావళమెక్కించి పటహభేరీమృదంగాది వాద్యములతో వారాంగనానృత్యగాన వినోదములతో నూరేగించుచు సామంతమంత్రి హితపురోహితసహితుండై యాభూపతి యమ్మహారణ్యమున కరిగి పరివారమునెల్ల నా రావిమ్రాఁకున కిల్లంత దూరములో నిలిపి తానును బ్రాహ్మణదంపతులు పుత్రుఁడు పురోహితుఁడు మాత్ర మారాక్షసనివాసమున కరిగి యాయశ్వత్థము మొదట వేది గల్పించి సమంత్రకముగా నందగ్ని వేల్చుటయు నధ్యయనము జపించుచు నట్టహాసముతో జ్వాలాముఖుం డందు వచ్చి నిలువఁబడెను.

అప్పుడా రాజు చేతులుజోడించుచు మహాత్మా ! మీతో నుడివినవడువున మితిదాటకుండ నుపహారము దీసికొనివచ్చితి నంగీకరించి నన్నుఁ గృతార్థుంగావింపుఁ డని వేడికొనియెను. జ్వాలాముఖుఁ బాబాలక శిఖామణిం గాంచి సంతసించుచు శిరఃకంపమున నంగీకార సూచనఁ గావించుటయు నన్నరేంద్రుండు కరవాలంబు ఝళిపించుచు నారాజపుత్రు ధాత్రీతలంబున నర్థముగాఁ బండుకొమ్మని నియమించి కాళులు దేవభట్టు పట్టుకొనియుండ నతనిభార్యను జేతులు బట్టుకొమ్మని యాజ్ఞాపించెను. అట్టిసమయమున విజయభాస్కరుండు గన్నుల నానందబాష్పములు గ్రమ్మ మందహాసశోభితవదనారవిందుఁడై యాహా ! యిప్పుడు నేనీ యోదాసమున దేహమిచ్చుచు సుకృతము సంపాదించుకొనుచుంటిని ఉపక్రియాసహితం బగు స్వర్గంబులు మోక్షంబును నాకక్కరలేదు. పరోపకారార్థమై యెండియు నాకిట్టిదేహము కావలయును. జన్మజన్మలకు నిట్లే మొదలకుప కారము సేయుచుండెదఁగాక యని సంకల్పించుకొనుచుండెను.

అప్పుడా రాజు కరవాలమెత్తి కుత్తుకపై వేయగమకించు సమయంబున జ్వాలాముఖుండు వారిముఖవిలాసంబుల నిరీక్షించి వలదు వలదు. ఏమియుం జేయకుము. ఈకుమారుండు మీ కుమారుండగునో కాదోయను సందియము గలుగుచున్నది. పుత్రుఁడేమైనను హింసింపఁదగునని పాలింపఁదగుదురా ? మీ హృదయములు సంతోషభరితములై యున్నట్లు కనంబడుచున్నవి. ఇందలి నిక్కువమరసి చెప్పుమని పలికెను.

అప్పు డారాజు దంపతులంతోఁ బ్రభువు [illegible] వింటిరా ? [illegible] మీకుమారుఁడు కాఁడని సందేహపడుచున్నారు. [illegible] సందేహములు ? [illegible] గ్రహించి [illegible] ని [illegible] పుత్రుండవు ? [illegible] ఇట్టిమరణ సమయమున సత్యము [illegible] సుమీ ! యని యడిగిన నా రాజపుత్రుండు [illegible] నేను కీర్తి కేతుండను [illegible] అయన [illegible] వీరికి నేను [illegible] బుద్ధి పూర్వకముగనే [illegible] బ్రసన్న ముఖుండై [illegible] ! నీవు విక్రమార్కుని మనుమఁడా ? యోహో ! నేఁ డెంత సుదినము ? ప్రభువు భేతాళుఁడు మీ తాతకుఁ గింకరుఁడే. తత్కాలమున నీకు నేను దాసుండనైతిని. నీ వర్ధ్రత యడుగ నాకు బుద్ధిపుట్టినది సయము. లేకున్నఁ బ్రమాదము వచ్చెంగదా ! ఈ మాట వినిన భేతాళుండు నన్నెంత మందలించును ! వీండ్రు నిన్నెట్లు వెదకికొని తీసికొనివచ్చిరి ? నాతో నసత్యమాడిన యీ రాజును వీండ్రను హతము గావించెదఁ జూడుమా యని నాలుక నల్లార్చుటయు నా రాజపుత్రుండిట్లనియె.

స్వామీ ! యీకపట [illegible] ఈ దంపతులను [illegible] నమ్మఁ జేసిన విశ్వాసమున నిట్లు చేయుమని నేనే బోధించితిని. వీరి యపరాధమేమియు లేదు. మాకుఁ బరమాప్తుండైన భేతాళునికి మీరు ప్రణిధులు. ఇట్టి మీ విషయము దేహము విడుచుట నాకుఁ బరమసంతోషము గదా. నా దేహ మాహారముగాఁ [illegible] దని ప్రార్థించినఁ జెవులు మూసికొని శివశివా ! అట్టిమాటలు నా యొద్దఁ బలుకవలదు. నీవు సాహస వితరణాది గుణంబుల మీ తాతను మించితివి. భూతదయాపరుఁడవు. నీ గుణంబులకు మెచ్చువచ్చినది. నీకు వరమిచ్చెదను. నీ యభీష్ట మెద్దియో చెప్పుమని యడిగిన రాజకుమారుం డిట్లనియె.

స్వామీ ! నా కేమియుఁ గావలసినది లేదు. భూతదయకు మించినధర్మము నెక్కుడు వ్రతములేదు. వీరింతదనుక జీవహింస చేయుచుండిరి [illegible] నా చేయఁ బ్రార్థించుచున్నవాఁడ [illegible] స్మృతి గలిగి పుత్రా ! నీవు [illegible] నైతపంబుఁ గావించి [illegible]

నకు నోకింపుము. శాపవిముక్తుండనై పవిత్రుండ నగుదునని పలుకు చున్నట్లు చేసి హరినెల్ల వీడ్కొని జ్వాలాముఖుం డంతర్ధానమై పోయెను

అప్పుడు చంద్రావలోకుఁడు రాజపుత్త్రుం గౌఁగిలించుకొనుచు వత్సా ! నీవు విక్రమార్కుని మనుమఁడవా ? అయ్యో ! ఈ బ్రాహ్మణుఁడు తన కుమారుండని మోసముఁ జేసెనే ? నీ రూపము జూడ నా కప్పుడే సందేహము గలిగినది. మమ్ము నెల్లఁ గృతార్థులం గావించితివి. నీ కతంబున నేను బ్రహ్మహత్యా పాతకముఁ బెంద నైతి నని స్తోత్రముఁ జేయుచు నప్పటినుండి పరివారమును గలిసికొని యా వృత్తాంత మంతయుం జెప్పుచు వెండియు విజయభాస్కరు నా మత్తగజముపై నెక్కించి యథా తథముగా మేళతాళములతో నూరేగింపుచుఁ బట్టణములోనికిం దీసికొని పోయి పెద్ద యుత్సవముఁ గావించెను.

ఆ రాజప్పుడు తన్నుఁ బుత్త్రీకృతుఁగాఁ దలంచి విజయభాస్కరుని యను మతి ప్రకారము దేవభట్టున కప్పుడే యా విగ్రహముతోఁ గూడ నూఱు గ్రామములు దాన మిచ్చి సగౌరవముగా వారి వారి యగ్రహారముల కనిపెను. రాజపుత్త్రునకుఁ దన యర్ధ రాజ్యమిత్తునని చెప్పెను. కాని యతం డనుమోదింపక తల్లిం జూచు వేడుకతో వారితోఁ గూడ నృపతి యనుమతి వడసి యా యగ్రహారమునకుం బోయెను.

అక్కడఁ గుమారుండరిగిన వెనుక నిరుగు పొరుగువారు చారుమతి యొద్దకు వచ్చి "అమ్మా ! నీ వెంత వెఱ్ఱిదానవోకదా ! దేవభట్టు నీ కుమారు బ్రహ్మరాక్ష సునికి బలియిచ్చుటకై తీసికొని పోయెనని చెప్పుకొనుచున్నారు. ప్రొద్దున వచ్చిన హేమ విగ్రహమును జూచి యతని కాశ జనించినది. తనకుఁ బదుగురు పుత్త్రులుండ నీ పుత్త్రుం దీసికొని పోనేల ? నీ వెట్లంగీకరించితి వమ్మా ! ఇప్పుడైనఁ దగవు పెట్టి నచోఁ దీసికొని రావచ్చును. వీనిఁ దనకుమారుఁడని చెప్పి నూఱు గ్రామములు లాగ వలయునని తలంచుచున్నాఁడు. నీవే మఱ్ఱిమేమియు నెఱుంగవు కాఁబోలు నని యా వృత్తాంత మంతయుం జెప్పిన నేలంబడి మూర్ఛిల్లి యొడలెఱుంగక యొక్కింత తడ వునకుఁ దెప్పిరిల్లి యిట్లు తలంచినది.

అయ్యో ! కుమారా ! నన్నింత మోసముఁ జేసిపోయితివిగా ? గడ్డము పట్టుకొని బ్రతిమాలిన నేమోయనుకొంటిని. ఎప్పుడు నేమియు గోరనివాఁడవు కోరితి వని యంగీకరించితిని. చివరఁ [illegible] నిప్పుడైనఁ దెలిసికొనలేక పోయితినిగా ! అన్నన్నా ! బ్రాహ్మణుఁడా ! ద్రవ్యాశచేతఁగదా యిట్టి పనికిఁ బూనుకొంటివి [illegible] యిల్లాలినఁ జెప్పినది కాదే. గుణసాగరుఁ డెంతవాఁడయ్యెను ! నాతోఁ జెప్పి [illegible] [illegible]ంత చింతయుండక పోవునే. అయ్యో ! హృదయములోఁ దరంగముల వలె వేదన - పుట్టుచున్నవి. ఎట్లు సహింపఁగలను. నా కన్నబిడ్డ నా కెవ్వరు ? [illegible] కించుచు [illegible] సంతసముఁ గలుగునది. [illegible] వాడి కోరలు సోకిన నెట్లు సైఁతురా ? [illegible] యనేక ప్రకారముల [illegible]

పుచు నంతలో నతండు చదివిన పద్యమును జ్ఞాపకముఁ జేసికొనుచుఁ బలు తెరంగులఁ జింతా సముద్రములో మునింగి కొట్టుకొనుచు దేవభట్టు రాక కెదురు చూచుచుండెను.

అంతలో విజయభాస్కరుఁడు వచ్చి తల్లికి నమస్కరించి అమ్మా ! అట్లు దుఃఖించుచుంటి వేమిటికని యడిగెను. ఆమె పుత్రునిం జూచి వీఁడు మా ముద్దుల తండ్రియే అయ్యో ! యెట్లు వచ్చితివి ? దేవభట్టుపై నిచ్చటివారలు వేసిన నిందలు వట్టివి కాఁబోలు, బ్రహ్మరాక్షసుని కాహారముగా నిన్నుఁ దీసికొని పోయెనని వింటి. అబ్బా ! నా దుఃఖమేమని చెప్పుదును ? పోనిమ్ము కన్నులం బడితివి యింతియచాలు నని పలుకుచు నతని శిరము మూర్కొని చెక్కులు ముద్దుఁ బెట్టుకొనుచుఁ బెద్దతడవు గారవించినది. అప్పు డతండు నవ్వుచుఁ దనపోయి వచ్చిన వృత్తాంత మంతయుం జెప్పిన విని యామె నెరఁగు పడుచుఁ బుత్రా నా పనియేమి చేసి పోయితివని యడిగినది. అమ్మా ! నీకుఁ బలుమారు చెప్పనక్కఱలేదు. మరణము విధి విధించెనా యెక్కడున్నను దప్పదు లేనిచో నెక్కడికిఁ బోయినను భయము లేదు. ఇదియే నిశ్చయము ఇదియే దేవరహస్యము. అందరి పనియుం జేయువాడు దైవము. నాకేమియు భయము లేదని యెఱింగియే యటుపోయితిని.

మన వృత్తాంత మెల్లరకుఁ దెలిసినది. ఇఁక మనమిందుండరాదు. ఎఱుఁగని దేశమునకుఁ బోయి కాలము గడుపుకొనియెద మని పలికిన విని తల్లియు నను మోదించినది. దేవభట్టు రాక పూర్వమే వారా యగ్రహారము విడిచి మఱియొక దేశమునకు బయనము సాగించిరి. నడుచు నప్పుడును చారుమతి వత్సా ! యెట్టియిడుములైనఁ గుడుప వచ్చునుగాని నడుచుట కష్టము గదా ? నడక యనిన నాకు వెఱపు గలుగుచున్నది. యెక్కడనైన నొక్కచో వసియించి యుదరపోషణ చేసికొనఁ గాలమా యెంతకాలమిట్లు తిరుగుచుందుము ? మనకు గమ్యస్థాన మేది ? యని యడిగినఁ గుమారుండు నగచుఁ దల్లీ ! సుగుణ సంపన్నుఁడగు రాజు నరసి యతని యొద్ద గొల్వుఁ జేసెదను. దానం గాలక్షేపము గాఁగలదు. నీవు చింతింపకు మని యోదార్చెను.

అయ్యో ! సేవకవృత్తి గడు దుర్ఘటమైనది గదా ! ప్రభువులమది నరసి యెట్లు వర్తింతువు ? అన్నా ! పెక్కండ్రు బరిచారకుల యసూయాదిగములఁ గైకొని నీ విప్పు డొక్కని యాజ్ఞకులోనై పనులఁ గావింతువా ? యని చారుమతి విచారింపఁ దొడంగినది.

అట్లు వారు కొన్ని పయనంబులు సాగించి యొకనాడు భోగావతియను పట్టణంబునకుం జని యందొక విప్రునింటఁ బసఁ జేసిరి. ఆ యింటి బ్రాహ్మణుని వలన యశస్కరుండను పేరంబరఁగు నా పట్టణపు రాజు వృత్తాంతము విని యతండు సేవనీయుండని నిశ్చయించి తల్లి యనుమతి వడసి మఱునాఁ డుదయ కాలంబున నా రాజకుమారుఁడు తత్సమ యోచితమగు వేషముతో యశస్కరుని యాస్థానమునకుంజని యెను. ఆ రాజు రాజపుత్రుని యాకార విశేషములం జూచి వెరఁగుపడుచు 'అనఘా !

నీ వెవ్వని కుమారుండవు? నీ నివాసదేశ మేది? యేమి పనికై యిక్కడకు వచ్చితివి? నీ వృత్తాంతము చెప్పు' మని యడిగిన నతం డిట్లనియె. దేవా! నేను క్షత్రియజాతి వాఁడను. ఒక కారణంబునఁ దండ్రి కెడమై తల్లితో వచ్చితిని. నా పేరు విజయ భాస్కరుఁడందురు. జీవనాధారము దొరకక తిరుగుచున్న వారము. నీచపు పనులకు నా బుద్ధి చొరదు. నీవు సింధుచితుండవని నిన్ను సేవింపవచ్చితిని. నాకు నెలకు నూరుమాడలు వేతన మిత్తువేని నీ యొద్ద నుండెదను.

మీరు చెప్పిన పనుల సమ్మతముగాఁ జేసి దయాపాత్రుండ నగుదునని చెప్పిన యా రాజు వాని మాటలు విని సంతసించుచు నప్పుడే వాని కట్టి యధికార పత్రిక నిచ్చి చేయఁదగిన పనుల తీర్పు నియమింతునని చెప్పి యప్పటికిం బంపెను.

రాజపుత్రుఁ డింటికిం బోయి "అమ్మా! యీ రాజు కడు మంచి వాఁడు. గుణసంపన్నుండు నా కోరిన వేతన మిచ్చుటకు సమ్మతించెను. దీనం గాలక్షేపము చేయఁగలము. ఓపిన కొలఁది నతని సంతసపరుతు" మని చెప్పి తల్లికి సంతోషము గలుగఁజేసెను. అతండు మఱునాడు సభకుం బోయి నేఁ జేయఁదగిన పని నిరూపింపు డని యడిగిన నారాజు ఆలోచించి యేదియుం జెప్పుటకు సమాధానము లేక యూరక యా స్థానమునం గూర్చుండుమని నియమించెను. ప్రతిదినము రాజపుత్రుండు సభకు వచ్చి పని యేమని యడుగుచుండ నేమియుం జెప్పక తన యెదుట గూర్చుండఁ బెట్టు కొనుచుఁ గొన్ని దినములు గడిపెను.

మంజువాణి కథ

ఆ రాజు వాని ముఖలక్షణములఁ బరీక్షించుచు సత్యవచనుండని నిశ్చయించి వాని రాత్రులయం దంతఃపురముగాచున్నట్లు నియమించెను. రాజపుత్రుండు రాజు చెప్పిన చొప్పున ఖడ్గపాణియై రాత్రియెల్ల నిద్రఁబోవక యంతఃపురము గాచుచుండెను. అతని యనుమతి లేక చీమయైన లోపలికిఁ బోవుటకు వీలులేదు. రాజుగారి మూఁడవ భార్య మంజువాణి యను చిన్నది సుముఖుండను మంత్రిని వరించియున్నది. రాజు నొక్కొక్క భార్యయొద్దను మూఁడుదినముల కొకసారి పోవుచుండును. గావున నతండు రాని రాత్రుల సుముఖుండు రహస్యముగా మంజువాణి యంతఃపురమునకు వచ్చుచుండెను. అయ్యంతఃపుర మా రాజపుత్రుండు గాచుచుండుటచే నతని ప్రకార మహా నిపుణుఁ బోవుటకు మంత్రికి వీలుపడినదికాదు. రాత్రియెప్పుడువోయి చూచినను రాజపుత్రుఁడు ఖడ్గపాణియై యిటునటు తిరుగుచుండును. దానంజేసి సుముఖుండు దీనముఖుండై యేమియుం దోపక యెప్పుడైన నిద్రఁబోవునేమో యని యా యంతఃపురమున వేచి యుండెను. ఇంచుకయు నవకాశము దొరికినది కాదు.

మఱియొకనాఁడు సుముఖుండు పెద్దయుం ప్రొద్దు చింతించి దాసీ వేషము వైచికొని మొదటి యామమునందే పోయి అన్నా! నేను మంజువాణికి మిత్రురాలను,

ఆమె పుట్టినింటికి కరిగి వచ్చితిని. ఆమెతోఁ గొన్ని వార్తలం జెప్పవలసియున్నది. నన్ను లోపలికిఁ బోనీయుఁడని వేఁడికొని యందులకు దృష్టాంతముగాఁ గొన్ని పత్రికలం జూపించుటయు రాజపుత్రుండు నమ్మి వాని లోపలికిం బోనిచ్చెను. అప్పుడా సుముఖుం డపరిమిత సంతోషముతో లోపలికింబోయి విరహ వేదనముచే బాధపడు చున్న మంజువాణిం గాంచి మేనం బులకలుప్పొంగ దానుబడిన యిడుమ లన్నియుం జెప్పుచు నామెతో నా రాత్రి గడిపెను. అంతలో వెకువజా మగుటయు మంత్రి యథా ప్రకార వేషముతో నరుగఁబోయెను. రాజపుత్రుండు చేయిపట్టుకొని సూర్యోదయమగు వఱకు నీవు పోవుటకు వీలులేదు. నిన్నుఁ బోనీయను. నిలుమని యదలించిన భయపడి యతండు వెనుకకుఁ బోయి యామాట మంజువాణి కెఱింగించెను. అప్పుడు మంజువాణి యాలోచించి మేలిముసుఁగు వైచికొని ద్వారముదాపునకుం బోయి రాజ పుత్రుంగాంచి విస్మయము జెందుచు సౌమ్యా! యిది నాసఖురాలు అవసరమైన పనికిం బంపుచుంటిని. వెల్ల నాలసిన గార్యము మిగిలిపోవును. నేను రాజపత్నిని, మంజువాణి యనుదాన. నామాట నీవించుక పాటింపవలదేయని సానునయముగాఁ బలికిన విని యతండు మఱుమాటాడక యతనిం బోనిచ్చెను.

తరువాత నాయువతీమణి రాజకుమారుని సౌందర్యాతిశయమును జూచి మోహించి అయ్యారే! వీని రూపమద్భుతముగానున్నది. ఇట్టి సౌందర్యవంతుని సేవకునిఁగా జేసిన పరమేష్ఠి నిందాపాత్రుఁడుగాడా? వీఁడు నన్ను మన్నించినఁ బంచశరుఁబంచరుగాఁ జేసికొననా? పెరటిలోనున్న మాణిక్యంబును దెలిసికొనలేక గాజుపూసకై విదేశముల కరుగుచుంటినే? వీనిం జూచిన నెట్టిపూఁబోఁడియు విరాళిం గుందక మానదుగదా! ఇట్టి సొగసుకాని నంతఃపురమునఁ గాపు పెట్టిన యీరాజు కంటె నవివేకి యెందైనంగలడా? పాలకుండకు మార్జాలమును గాపుపెట్టినట్లున్నదని యనేక ప్రకారముల దలంచుచుఁ బంచశరశరవిద్ధహృదయయై యోరచూపుల నతనిం జూచుచు నిట్లనియె.

చిన్నవాఁడా! నీవెవ్వని కుమారుండవు? పేరేమి? నీకు వివాహమైనదా? నీభార్య నీయందనురాగము దగియున్నదా? లేదా? చెప్పుము అని యడిగిన నతండు తలవాల్చుకొని యిట్లనియె. అమ్మా! నేనొక పేదకుటుంబము వాఁడను. నాపేరు విజయభాస్కరుఁడందురు. నేనే సేవకుఁడనైయుండఁ బెండ్లియాడి భార్యనెట్లు పోషింతును? నాకుఁ బెండ్లికాలేదని యుత్తరముఁ జెప్పెను. అప్పు డప్పుబోఁడి పకపక మేనుబ్బ నవ్వుచు అయ్యో! నన్నమ్మా యని పిలుచుటకు నేనంత పెద్దదాననుకాను. రాజుగారికి మూడవ భార్యను. నీకుఁ బెండ్లికాలేదని వినిన నామది విచారముగలుగు చున్నదిగదా! నీయౌవనమిట్లు రిత్తసేయుట న్యాయమా? నీమాట లాశ్చర్యముగా నున్నవి. సేవకుఁడవగుటచేఁ బెండ్లి మానితివా? కాలుఁ జాలు దబ్బఱలాడుచుంటివి. నేను నీ భార్యను జూతుమని యట్లనలేదు గదా! అవును. నీ కనురూపయగు మగువ

లేకపోవుటచే మానితివి. సత్యమేయని యేమేమో పలుకుటయు నతం డమ్మా ! నాకు
నీమాటలకేమియు నర్థముకాలేదు. నేను గలయందైన నసత్యమాడను. పెండ్లిం జేసికొన
లేదు. తెల్లవాఱుచున్నది. లోపలికి దయచేయుమని పలికెను. అంతలోఁ దెల్లవాఱినది.
కావున నందుండుటకు వీలులేక మంజువాణి లోపలికిఁ బోయినది.

అతనిరూపమే తలంచికొనుచు విరహాతురయై క్షణ మొక యుగముగాఁగన
గడపినది. మఱునాఁడు రాత్రి దిరుగా వచ్చి చిన్నవాఁడా ! నీతో నిన్ననొకమాటఁ
జెప్ప మఱచితిని. నామాట పాటింతువా ? మఱియొకటి వినుము. నీవు రాత్రియెల్ల
మేల్కొని యుందువు నీకు నిద్రరాదాయేమి ? నిన్నుఁజూచి నాకు జాలి పొడము
చున్నది. నీవొకసారి పండుకొనుము. నీకాపు నేఁగాచెదను. అవును. మన్మథుఁడు
రాత్రుల నిద్రఁ బోవఁడఁట. నీవు నట్టివాఁడవే కావున నిద్రఁ బోకుంటివి. తెలిసినదని
పలికిన నతండు అమ్మా ! నాకట్టిపోలికల నేమిటికి దెచ్చెదవు. నాతోఁ జెప్పవలసిన
మాట యేదియో చెప్పిపొమ్మనుటయు నత్త్రివని యిట్లనియె.

సౌమ్యా ! మఱేమియు లేదు. యౌవనము ధ్రువమైనదికాదు గదా ? ఇట్టి
ప్రాయమంతయు రిత్తచేయుచున్నవాఁడ వని విచారముగానున్నది. ఇఁక సుఖమెన్నఁ
డనుభవింతువు ? నీకుఁ జక్కని కాంతంగూర్చెద ననుమోదింతువే ? యనిన నతండు
అమ్మా ! నాకట్టి యభిలాషలేదు. పెండ్లియాడనని జెప్పలేదా ? ఆమాటకై తిరుగానింత
శ్రమపడి రానేల ? యౌవనమునఁ జేయఁదగిన కృత్యంబులు వేనవేలున్నయవి. అవి
యన్నియుం దీర్చుకొన్నఁ జాలదా ? పెండ్లి యేటి ? కని పలికెను.

అప్పు డా మంజువాణి భాస్కరా ? నీవేమియు నెఱుఁగనివాఁడవు. కావున
నిట్లనుచున్నాఁడవు మహర్షులు సైతము వివాహమాడి యానందమనుభవించిరి. నీవు
కోరిన నేయింతి యంగీకరింపదు ? ఆహా ! నిన్నుఁ జేపట్టిన జవరాలిదిగదా భాగ్యము !
అయ్యారే ! నీయిట్టి సొగసుకాఁడు మగఁడుగా నుండిన యింతికి సామ్రాజ్యమేల ?
యని యూరక పొగడుచుండిన వారించుచు నతండిట్లనియె. అమ్మా ! మేదోమాంస
రుధిరాస్థిమయంబై హేయంబైన యీకాయంబు నింత గొప్పగా వర్ణించెదవేల ?
నీమాటలేమియు నామది కింపుగాలేవు నీవు రాజపత్నివి. కావున నేమనుటకుం గాదు.
నాకు వివాహమునందభిలాష లేదు. నీవు వెళ్ళిపొమ్మని పలికెను.

అప్పు డామంజువాణి లోపలికిఁ బోయి మదనమంజరిక యను సఖురాలిం
జేరి తన హృదయాభిలాషయెఱింగింపుచు నిట్లనియె వాల్గంటీ ప్రాణమువంటిదానవు
కావునఁ జెప్పుచుంటిని. మన వాకిటఁ గాపున్న చిన్నవానిం జూచితివా ? కాముఁడు
సోముఁడు వాని గోఁటికిసాటివాఁడుగదా ! బ్రహ్మ వానికిఁ ద్రిలోకమోహజనకమగు
సౌందర్య మొసఁగి తగిన రసికత్వ మొసంగఁ డయ్యెను. ఏమి చేయుదును ? సిగ్గు
విడిచి యభిలాష వెల్లడించినను వాని హృదయము గఱగినదికాదు. శృంగార
మెఱుఁగునో యెఱుఁగదో తెలియదు ! వాని కిదియే కలిగినచో బంగారమునకు సౌరభ

మన్నిసట్లుండును గదా ! వానిం గూర్చునుపాయ మరయుము. నీవు మిగుల బుద్ధి మంతురాలవని చెప్పినవిని యా మదనమంజరిక యిట్లనియె. సఖీ ! నీవింత వేల తనముగా మాటలాడుచున్నావేమి ? మాటలకు వశముకానివారు క్రియలకు లోఁబడుదురు. వానితో నీ వన్ని పలికితివిగాని తటాలునఁ గౌఁగిలించితివేని యంగీక రింపకుండుటకు నతండు శుకుఁడా ? భీష్ముఁడా ? హనుమంతుఁడా ? పిమ్మట మదనుండే వాని కన్నియు నుపదేశించును. రేపైన నట్లుచేయుమని యుపదేశించినది.

అమ్మఱునాఁ డచ్చేడియ చక్కఁగా నలంకరించుకొని హంసగమనంబున నల్లన నతనియొద్దకు వచ్చి మేనఁ జెమ్మటలు గ్రమ్మఁగంపముతో నతని నంటఁబోయి యంతలో సిగ్గున నిలువంబడి చిన్నవాఁడా ? నేనొక్కమాటఁ జెప్పుచున్నాను వినుము. నీవు మిగుల దయాళుండవని యెల్లవారు చెప్పుచున్నారు. నేను మదనగ్రహ పీడితనై యున్నదాన. భవదీయ పాదమూలంబు శరణంబుఁ జొచ్చితిని. పరిష్వంగ మొసంగి కాపాడుము. లేకున్న బ్రాణంబులు విడుచుచున్నదాన నని పలుకుచుఁ దన మాటలకేమియు నుత్తరమీయక యధోముఖుండై యెద్దియో ధ్యానించుచున్న యా చిన్నవాని గౌఁగిలించుకొనినది.

అప్పు డతండు బలవంతముగాఁ గౌఁగిలి విడిపించుకొని రౌద్రావేశముతోఁ గత్తిఁ దీసి ద్రోహురాలా ? యేమి చేసితివి ? నా యభిప్రాయము గైకొనక వేగి రింతువా ? స్త్రీలకు శీలము లేకున్న దండింపఁదగినది. అందు రాజభార్యవై నీచ కృత్యముల కుద్యోగింపుచుంటివి. నిన్ను శిక్షింతును. చూడుమని వ్రేయఁబోవుటయు నయ్యువతి 'చంపుము చంపుము. నీకృపాళుత్వము వెల్లడియగునులే' యని పలికి మోడి యొగ్గినది. అప్పు డారాజపుత్రుండు చేతులువాఁక కత్తి నేలఁబాఱవైచి 'సీ ! యీరాజు నన్నుఁ దగనిలాపునఁ గాపుపెట్టెను. ఇందుండరాదని' పలుకుచు నందువెడలి యవ్వలికిఁ బోఁదొడంగెను. అట్టి సమయమున మంజువాణి లేచి యాకత్తిదీసికొని యహంకారముతో నతనిపై విసరినది. తాను పలికిన సమ్మతింపనప్పుడు స్త్రీలకుఁ గలుగు కోపమునకు మితిలేదుగదా ? తానొకటి దలఁప దైవమొకటి దలంచును. అంతకుఁ బూర్వమే మంత్రి స్త్రీవేషము వైచుకొని రాజకుమారుఁడు నిద్రఁబోవు నేమో సమయ మరసి లోపలికిఁ బోవలయునని యందొకచో డాఁగియుండెను. విసరినకత్తి రాజకుమారునికిఁ దగులక యందు డాగియున్న మంత్రికిం దగిలి కంఠ ముత్తరించినది. ఆహా ! ఎంతచోద్యము ! అప్పటియు యేమియు రాజకుమారుం డెఱుంగఁడు కోటదాఁటి యయ్యర్ధరాత్రంబునఁ దిన్నఁగాఁ దన యింటికిఁ బోయెను.

మంజువాణి దాసీముఖమున నావృత్తాంతమంతయు దెలిసికొని భయభ్రాంత స్వాంతయై పరితపించుచు నా యాపద దాఁటింపుమని మదనమంజరికను బ్రార్థించినది. అప్పు డాదాసి చేయఁదగిన కృత్యమంతయు నూహించి యామంత్రిశవమును మూటఁ గట్టి తీసికొనిపోయి కందకములోఁ బాఱవైచినది. అంతలోఁ దెల్లవారుసమయ

మగటయు మదనమంజరిక బోధించిన ప్రకారము మంజువాణి కేకలు వైచుచు నొడలు గీఱుకొని తలవిరియఁబోసికొని యేడువఁ దొడంగినది. ఆ సద్దు విని నృపాలుం డదరిపడి రెండవభార్య యంతఃపురమునుండి యక్కడికి వచ్చి మంజువాణి యాకార వికారమునుం జూచి భయపడుచుఁ బిఱుకులు చదఁబడ నేమి యేమని తొందరగా నడిగెను.

అప్పుడు మంజువాణి కొంతసే పేమియుం జెప్పక శోకమభినయించుచు నెట్టకేలకుఁ గన్నీరు దుడిచికొని మహారాజా! పడుచు రాండ్ర నంతఃపురములలోఁ గాపు పెట్టిన నీకంటె నవివేకి యెందైన నంగలఁడా? ఆ క్రూరాత్ముఁ డేమిచేసెనో చూచితిరా? అయ్యో! చెప్పుటకు నోరాడకున్నది. మీరు రానిసమయము కనిపెట్టి దొంగవలె వచ్చి ముచ్చటలాఁడ మొదలుపెట్టెను. నీ కిందేమి పనియున్నదని యడిగిన నిన్ను వలచి వచ్చితినని చెప్పెను. ఆ మాటవిని నేను భయపడి మెల్లన లేచి లోపలికిఁ బోవఁ దలంచు నంతలోఁ జేయిపట్టుకొని యేమేమో చేయఁ దొడంగెను. నేను కేకలు వైచితిని. నా సఖురాలీ మదనమంజరిక వచ్చి విడిపించినది. అంతలో వాఁడు పారి పోయెను. మంత్రి కాతెఱంగెఱింగింపుమని నా రెండవదాది నంపితిని. అదిపోయి మంత్రిని లేపి యావార్తఁ జెప్పిన నతండు వానిం దఱిమికొని పోయెనని చెప్పినది. ఇంతవట్టునిశ్చయము తరువాత నేమిచేయవలయునో మీరే ప్రమాణమని యూర కున్నది.

అప్పు డారాజు క్రోధావేశ హృదయుండై మదనమంజరిక నడిగిననదియు నట్లే చెప్పినది. ఔరా! యౌవనమద మెట్టివానిని దుర్గుణుం జేయక మానదు. ఆ చిన్నవాఁ డుత్తముఁడని నమ్మి నేనే మోసపోయితిని. దాననే కదా పెద్దలు శుద్ధాంతముల వృద్ధులం గంచుకులఁగా నియమించి కాపు పెట్టుదురు. కానిమ్ము. ఇప్పు డేమి యనుకొనినను బ్రయోజనము లేదని తలంచుచున్న సమయములో నొక దాది వచ్చి సుముఖు నెవ్వరో చంపి కందకములోఁ బాఱవైచిరని చెప్పినది.

ఆ మాట విని రాజు విస్మయావేశ చిత్తముతోడ నప్పు సత్వరముగాఁ బోయి చూచినంత మంత్రి కందకములో నీడఁ దేలియుండుటఁ బరీక్షింపఁగంఠము నఱకఁబడియున్నది. ఆ దృశ్యము చిన్నవాఁడే చేసినట్లు నిశ్చయించి తానొక్కరుండె యా రాజపుత్రుఁడున్న మందిరమున కరిగెను. అట్టి సమయమున నతండు తల్లితో "అమ్మా! మన మిందుండరాదు. మనదేశమునకుఁ బోవుదము రమ్మని చెప్పుచుండ నాయనా! అట్లనుచున్నావేమి? ఈ రాజు కడు ధర్మాత్ముండని చెప్పుచుందువే? ఇతని కొల్వుమాను కొనునంత యవసర మేమి వచ్చినదని యడిగిన నా మాట కేమియు నుత్తరముఁ జెప్పక అది నా ప్రారబ్ధమని పలికెను. ఆ మాటలా రాజు చెవుల బడినవి. వాని నపరాధిగా నెంచి యా రాజు చయ్యన లోనికిం బోయెను. రాజ పుత్రుఁడు రాజుంజూచి యక్కజమందుచు లేచి నిలువంబడి నమస్కరించెను.

అప్పుడా రాజు నిన్న మేమంతఃపురములోఁ గావు పెట్టితిమి గదా ? మా సెలవు లేనిదే నీవేమిటి కిట్లు వచ్చితివో చెప్పుమని యడిగిన నతండది నాదియే తప్పు. అందులకు నన్ను శిక్షింపుఁడని యుత్తరముఁ జెప్పెను. పిమ్మట రాజు 'కానిమ్ము. నీవు చేసిన తప్పిది యొక్కటియే కాదు. బాలగంవు, విచారించెదను. సభకు రమ్మని" పలికిన నతండించుకయుఁ గలఁతనొందక చిత్తము, ఇదె వచ్చుచున్నానని యతని వెంట నడువఁజొచ్చెను. రాజు వానికి మంత్రి శరీరమును జూపి వీనినిట్లెవ్వరు చంపిరో యెఱుంగుదువా ? యనుటయు నది ప్రథమమునఁ గాక యిదియుఁ దెలియునా ? యని యుత్తరముఁ జెప్పెను.

తరువాత సభకుఁ దీసికొనిపోయి మంజువాణి సఖురాలు మదనమంజరికను రప్పించి నిన్నరాత్రి యంతఃపురమేమి చేసెనో చెప్పుమని యడిగిన నా చెలిపె సభ్యులెల్లరు విన నిట్లు చెప్పినది. అయ్యా ! ఈ చిన్నవాఁడు మా యమ్మగారి మేడలోపలికి వచ్చెను. నేను గదియుంగిటఁ గూర్చుండి. నన్ను జూచి మంజువాణి యెందున్నదని యడిగెను. నీ కామె పనియేమి యున్నది ? లోపల నున్నారని చెప్పితిని. అవసరముగా మాటలాడవలయునిటు రప్పింపు మనుటయు నిజమనుకొని నేను దీసికొని వచ్చితిని. ఆమెం జూచి యాతండు నాకు దాహమగుచున్నది. యిచ్చెదవా ? యని యడిగెను. ఆమె నన్నిమ్మని సన్నఁజేసినది. అది యొరులిచ్చునది కాదు. నీ యధరామృత మిచ్చినం గాని నా దప్పిదీఱదనిపలికెను. ఛీ ! నీచా ! అట్టిమాటలు ప్రేలెదవేం ? పో పొమ్మని యామె పలికి లోపలికిఁ బోవుచున్నంత వెనుక సరిగి యామె చేయి పట్టుకొని లాగెను. నేను బోయి వెనుకకు లాగితిని ఆమెయుండిట్టినది. అప్పుడు కోపము వచ్చి కత్తి దీసికొని మమ్ము నఱకఁ బోయెను. మేము కేకలు వైచినంతఁ బాఱిపోయెను – అప్పుడు నా చెల్లెలిచే మంత్రి కా వార్తం దెలియఁ జేసితిని.

అతండు పోయిన నాక తిచే సటికి యతని యంగము కంచకములోఁ బాపు చెనఁట ఇదియే జరిగిన కృత్యమనిచెప్పినది. అప్పుడు రాజు వానింజూచి పుణ్యాత్మా ? యిది చెప్పిన మాటలు వింటివిగదా ! దీని కేమి యుత్తర మిచ్చెదవని యడిగిన నా రాజపుత్రుండు వెరగందుచు ఆహా ! స్త్రీ లెట్టిపనులకైన సాహసము గలవారు గదా ? ఇప్పుడు నేను యదార్థముఁ జెప్పినను రాజు నమ్మఁడు నమ్మినంత నీ కాంతం జంపును. భార్యాభర్తలకు వియోగముఁ జేసినవాఁడ నగుదును. నేను బ్రతికి యుండిన నేమి ప్రయోజనము ? అని తలంచుచు నేమియుం బలుకక యూరకుండెను. రాజు మఱల దీని మాటలకుఁ సమాధానము జెప్పవేమి ? యీ యపరాధముఁ జేసిన ట్లొప్పుకొనియెదవా ? యని యడిగినఁ జిత్తము. ఒప్పుకొంటినని యుత్తరముఁ జెప్పెను. బ్రహ్మరసం బిది? మంత్రి నీవే చంపితివి కాదా ? యనుటయుఁ గాకపోయిన నేనే యని యుత్తరమిచ్చెను.

అప్పుడు రాజు మిగులఁ గోపించుచుఁ "ద్రోహి ! నీవు ఇది పూసిన శిక్ష

వని యెఱుంగక నీ మాటల నమ్మి శుద్ధాంతమునఁ గాపు పెట్టిన నట్టివని జేసితివి!
ద్రోహాత్మా! రాజపత్ని నీకుఁ దల్లి గాదా? అయ్యో! కడుదయాళుండనని పలికితివే!
నా యంతవాని నీ మంత్రినెట్లు చంపఁ జేతులాడెనురా? యని యనేక ప్రకారముల
నిందింపుచు శాస్త్రవేత్తల రప్పించి వాని వృత్తాంతమంతయుఁ జెప్పి వీనికేమి శిక్ష విధిం
పవలయు? నని యడిగిన వారు గాత్రము తున్కతున్కలుగా గోసి యుప్పుపాతర
వేయవలయునని చెప్పిరి. ఆ మాటలు విని రాజు తిరుగనించుక విమర్శించి తదాకార
చేష్టలఁ బరీక్షించి అన్నా! వీని ముఖమున నించుకయు వికారము గనంబడదు అప
రాధముఁ జేయని వాడుంబోలె గన్పట్టుచున్నాఁడు. ఉరిశిక్ష విధించిన వెఱచినట్లు కనం
బడఁడు. దీనిలోఁ నేదియో మర్మమున్నదేమో కదా! పోనీ నే నెఱుంగననియుం జెప్ప
కున్నాఁడేమి! నిరపరాధుని శిక్షింతునేని నరకము పాలగుదునని తలంచుచుఁ జిన్న
వాఁడా! నీవు చేసిన తప్పునకు విద్వాంసులు చెప్పిన శిక్ష శాస్త్రచోదితమై యున్నది.
అట్టి దాని ననుభవింతువా? యనుటయు నతం డించుకయు విచారింపక పూర్వముద్యోగ
మిచ్చినప్పటివోలె సంతోషముతో మందహాసముఁ గావించెను. ధైర్యమునకు సభాసదు
లెల్లరు నాశ్చర్యపడఁ జొచ్చిరి.

అప్పు డారాజు హృదయంబునఁ బలుతెఱంగులఁ దలంచుచు నురిశిక్షకు
సమ్మతింపక ద్వీపాంతర వాసశిక్ష విధించి తన యంతఃపురమున కరిగెను. రాజభటు
లారాజపుత్రుని నిగళంబులం గట్టివైచి వీధులన్నియు నూరేగింపుచుఁ దల్లియొద్దకుఁ
దీసికొని పోయిరి. అంతకు మున్నె తద్వృత్తాంతము విని విచారింపుచుఁ జారుమతి
కుమారుం జూచి నాయనా! నీ కిట్టియపకీర్తి యెట్లు వచ్చినది? కలయందైనఁ బర
కాంత వార్త స్మరింపని నీవు రాజపత్నిం బట్ట గమకింతువా? అయ్యో! పరుల నిమి
త్తము ప్రాణమును తృణముగా నెంచి విడుచువాఁడవు. మంత్రినెట్లు చంపుదువు?
తండ్రీ! నీ వజాతశత్రుఁడవే! యట్టి నీయం దీయపవాద మెవ్వరు మోపిరి? నీయం
దెవ్వరు వైరముఁ బూనిరి? తప్పుజేసిన వాఁడుంబోలె నీ వేమిటి కూరకుంటి? వని
యనేక ప్రకారముల విలపింప రాజపుత్రుండు నవ్వుచు నిట్లనియె. అమ్మా! నేను
బలుమారు బోధింపుచుంట నేమిటికి మఱచెదవు? ప్రారబ్ధంబు భోగింపక తీఱునా?
యొరుల నిందించెద వేమిటికి?

శ్లో॥ యత్కర్మబీజముప్తం యేనపు రానిశ్చితం స తద్భుక్తై
పూర్వ కృతస్యహి శక్తో విధినాపి నకర్తుమన్యథా భావః
శ్లో॥ తస్మాద్వ్యక్తయథాయద్వృపితవ్యంయిమ్మద్దై వయోగేన
తత్రతథాతత్ప్రాప్తోవివశోనీయతే తస్య భ్రాంతిః

పూర్వజన్మంబున నాటిన సుకృతదుష్కృతరూపములగు కర్మములు బీజము
వృక్షమై ఫలియించును. దాని ఫలమునే జనుండు గ్రహింపుచుండును. అట్టి పూర్వ
కృతకర్మమును మార్చుటకు బ్రహ్మదేవునకైనను శక్యము గాదు. ఎక్కడ నెవ్వని కెంత

యనుభవింపవలసి యుండునో వారినప్పటికిఁ దీసికొని పోయి దైవము దానినిఁ గుడి
పించును. అట్టి దాని విషయమై భ్రాంతిపడ నేమిటికి ? నేను బోయి వచ్చెద నాజ్ఞ
యిమ్ము నా కొఱకుఁ జింతింపకుము. దేహ ప్రధానంబున నైన నొరుల కుపకారముఁ
గావింపుము. నీ వెఱుంగని దానవు కావు. స్వార్థపరత్వ మెవ్వరికిని గూడదని
యెన్నియో బోధించి యామె నూరడించెను.

పిమ్మట రాజభటులు అతనిం దీసికొనిపోయిరి. నిగళబద్ధుండైన యా రాజ
కుమారునిం జూచి యూపిరిలోఁ గన్నీరు గార్పనివారలులేరు. నిత్య మతనియొద్దసత్కా
రముల నందు పరిచారకులు వాని వృత్తాంతము విని గోలున నేడ్చుచు వెంటఁబడిపోవఁ
జొచ్చిరి. రాజభటులు వారినెల్ల వారించుచుఁ గ్రమముగాఁ బురనదీపట్టణారణ్యభూముల
దాటించి సముద్రమార్గమున ద్వీపాంతరమునకుఁ దీసికొనిపోయిరి.

యశస్కరుని కథ

రాజు రాజపుత్రుని కట్టి శిక్షవిధించి యశస్కరుండు ఆముదిన్న పసపు
వలెఁ గొట్టుకొనుచు నేమియు దోచక యెట్టిదో విచారము చిత్తమున వేధింప నాఁటి
రాత్రి నిద్రఁబోవక ప్రజలు తన్నేమనుకొనుచున్నారోయని యూహించి మాఱువేషము
వైచికొని వీధులవెంబడిఁ దిరుగఁజొచ్చెను. అప్పుడొక యింటిలో భార్యాభర్తల కిట్టి
సంవాదము జరిగినది.

భార్య — ప్రాణేశ్వరా! యిందాక శిక్ష పడిన చిన్నవానిం జూచితిరా ?
పాప మెంత చక్కగా నుండెనో ? ద్వీపాంతరమునకుఁ దీసికొని పోయి వానిం జంపు
దురా యేమి ?

భర్త — వానిం జూచిన నీకు జాలిపుట్టినదా ? వాఁడు చేసిన క్రూర
కృత్యమున కాశిక్ష చాలదనియే నా యభిప్రాయము. ద్వీపాంతరమునఁ గొన్ని దిన
ములుంచి పిమ్మట జంపుదురు.

భార్య — వాఁ డాయపరాధము చేసెననియా మీ యభిప్రాయము ?
వట్టిది. వట్టిది రాజు గ్రహింపలేకపోయెను.

భర్త — అబద్ధమని నీ వెట్లు చెప్పఁగలవు ?

భార్య — నిజము బయలు పడకుండునా? (మెల్లగా) ప్రధానికిని మంజు
వాణికిని సంబంధ మున్నదను కింవదంతి మీరు విని యుండరా ?

భర్త — అది నే నెఱుఁగ. అదియా ? తరువాత ?

భార్య — అతని రాక గ్రహించి ఆ చిన్నవాఁడు నిన్నరాత్రి మంత్రిని
ఖండించియుండును. అది మఱియొక రీతి వీనిమీఁదఁ ద్రోసివేసిరి. కాకున్న నింటి
యొద్దనున్న మంత్రిచావనేల ? యంతఃపురములో నపరాధము జరుగఁగా నప్పటివారిని

లేక యెక్కడనో యున్న మంత్రితోఁ జెప్పుమనుటయు నా మాట విని యతం డర్ధము పోయెననుటయు నెంత యుచితము గా నున్నదియో విచారింపుఁడు.

భర్త — అవును. ఇది యసందర్భముగానే యున్నది. కాని యా చిన్నవాఁ డాయపరాధము దాను జేసిన ట్లొప్పుకొనెనట. అది కాదనుట యెట్లు ?

భార్య — ఆ చిన్నవాఁడు కడు గుణవంతుఁడు అందులకుఁ గారణ మేదియో యున్నది. నాకు మఱియొక యూహగూడఁ దోచుచున్నది. వీఁడు కడుఁ జక్కనివాఁడు. రాజుభార్య వీనిం జూచి మోహించి యుండును. వీఁడు సమ్మతింప నప్పు డీదారిఁ ద్రొక్కియుండును.

భర్త — అబ్బా ! యెన్ని సాహసముల నేరుచుంటివి ? నీకు ధర్మాధికార మిచ్చినచోఁ దీరువులు చక్కగా దిద్దుదువు గదా !

భార్య — సందేహమేలా ? యీ యపరాధముల విమర్శింప నా కధికార మిప్పింపుఁడు. నిజము త్రుటిలో పట్టుకొని చెప్పింతెదను.

భర్త — రేపు రాజుతోఁ జెప్పెద నుండుము. నీవు వేతనమేమి కావల యును ?

అని పరిహాసముగా మాటలాడికొనిరి. వానిలోఁ గొన్ని మాటలు రాజునకు వినంబడలేదు. చివరి మాటలు మాత్రము స్పష్టముగా వినంబడినవి. ఆయిల్లు గురుతుఁ జూచుకొని మఱియొక వీధికిం బోయెను. అందుఁ జారుమతి యున్న యింటిపంచను నిలువంబడినంత నామె యిట్లు విచారించుచున్నది

సీ. పరుల ద్రోవఁగ నిజ • ప్రాణముల్విడుచువాఁ
    డెటు చంపు మంత్రిని • హేతుకముగఁ ?
దరుణులందఱ గన్న • తల్లుల గతిఁజూచు
    పట్టి భూపతిపత్నిఁ • బట్టుటెట్లు ?
కలనైన నన్నృతంబు • బొంకనీయని ధర్మ
    శీలుఁ డుగ్రక్రియ • ల్సేయుటెట్లు ?
దీనుల దైన్యముల్ • దిలకింప విలపించు
    కరుణాలుఁ డెట్టు ల • క్రమముఁ జేయు ?

గీ. నయ్యయో ! తెలియలేక రా • జతని చిత్త
    వృత్తి యపరాధి యనుచు భా • వించి యకట
    శిరము నఱకింపఁ జూచె హా ! • చిన్నతండ్రి !
    కర్మసూత్రంబు నిన్నిట్టు • గట్టెనయ్యొ.

ఆ దీనాలాపము లాలించి యా రాజు డోలాయిత హృదయుండై యింటికిఁ జని మఱునాఁడు ప్రొద్దున కాలంబునఁ జారుమతి వసియించి యున్న యింటి యజ

మానుని సకుటుంబముగా సభకు రప్పించి యా చిన్నవాని గుణములు మీ యెఱింగి నంత యదార్థము వక్కాణింపుడని యడిగిన నయ్యజమానుం డిట్లనియె.

మహారాజా! ఆ చిన్నవాఁడును దల్లియు వచ్చి సంవత్సరము క్రిందట మా యింటిలోఁ బ్రవేశించినారు అప్పటినుండియు వారి మే మెఱుంగుదుము. వారి చర్యలుచూడ రాజకుటుంబములోనివారివలెఁ గనంబడుచున్నారు ఆ చిన్నవాని సుగుణంబులు లెక్కింప సహస్రముఖుండైన శేషునికిసైతము శక్యముకాదని నా యభిప్రాయము. అట్టి ధర్మశీలున కిట్టివాడుక యేమిటికి వచ్చెనో తెలియదు. మీ రిచ్చు జీతములో షోడశాంశమైన వాఁడు తనకుఁగా నుపయోగించుకోలేదు. సంతతము సర్వులకుఁ బంచిపెట్టువాఁడు. మీకిచ్చునది పదిదినములకైన జాలునదికాదు ముందరి నెలజీత మిప్పుడే నిరూపించి యుంచువాఁడు. తాను భోజనముఁ జేయుచున్నను అన్నమని యఱచిన నిమిషమాటైనను లేని పోపినంతఁబెట్టి యాఁకలిదీర్చువాఁడు. వాని తల్లి యొకనాఁడు రాత్రి నాలుగుసారు లన్నమువండి యర్థులకుం బెట్టినది. అయ్యా! ఆ దయాళుత్వము నేను జెప్పఁజాలను. చీమను ద్రొక్కినను బ్రహ్మహత్యఁ జేసినంత పశ్చాత్తాపమును జెందును. పరస్త్రీల నెన్నఁడును గన్నెత్తి చూడలేవని నేను బ్రమాణము చేయఁగలను. మీ యొద్ద దాచనేల? నా కూతుండ్రును కోడండ్రును బలుమాఱు వాని నంధుడనియు మూఢుఁడనియు బరిహాసమాడిరని రహస్యముగా నా భార్య నాకుఁ జెప్పినది అట్టి ధర్మాత్ముఁడు పుడమిలోలేఁడు. సేవకవృత్తిలో నుండబట్టి వాని పేరు ప్రసిద్ధికి వచ్చినదికాదు. వానికి రాజ్యమేయున్న బలి శిబి విక్రమార్కాది ధర్మాత్ములు వీని పాదాంగుష్ఠమునకు బోలుదురే. ఆహా ఆ మహాత్ముఁ డిట్టి యపవాదము వహించుట కేదియో కారణముండకపోదు. వానికిఁగల భూతదయ యింతని చెప్పఁజాలను. అందలి సత్యాసత్యంబులు విమర్శింప మీరే యర్హులు. ఇదియే మేమెఱింగిన వృత్తాంతమని యా బ్రాహ్మణుఁడు వక్కాణించెను.

ఆ మాటలే యతని భార్యయుఁ గొడుకులు గోడండ్రు కూతుండ్రును జెప్పిరి. అప్పుడు రాజు మిక్కిలి దుఃఖింపుచు రాత్రి భర్తతో వాదించిన కాంతారత్నమును రప్పించి నమస్కరింపుచుఁ దల్లీ! నీవు నిన్నరాత్రి నీ భర్తతో నన్న మాటలు నేను విన్నాఁడను. నేను దప్పు శిక్షఁ జేసితినని పలికితివి. నాకును నను మానముగానే యున్నది నీ కిప్పుడు ధర్మాధికార మిచ్చితిని. అందలి నిజానిజంబులఁ దెలిసికొని యపరాధుల దండించి నన్నీ యాపదనుండి దప్పింపుము. నిజము దేలితివేని యా చిన్నవానిని గ్రమ్మఱ నిచ్చటికి రప్పింతునని చెప్పిన విని యాపె యిట్లనియె.

దేవా! మీరు సకలధర్మ స్వరూపులు. మీకంటె నే నెక్కుడుగా ధర్మ వివేచనము సేయఁగలనా? యేకాంతముగా నింటిలో నాడికొనిన మాటలు సభకెక్కునా? అయినను మీరు నన్నుఁ బెద్దఁజేసి యింతగా మన్నించుచున్నారు. కావున నా యోపి

నంత విమర్శించి నిజముఁ దేల్చెదనని యొడంబడి యట్టి యధికార పత్రికంగైకొని యప్పుడే యంతఃపురమున కరిగి మంజువాణియున్న గదులన్నియు విమర్శింపగా సుముఖుఁడు వ్రాసిన యుత్తరములు కొన్ని దొరికినవి. తరువాత నా యువతి మంజువాణిని వితర్కపూర్వకముగా నా చిన్నవాఁడు గావించిన కృత్యముల నడిగి శంకించుచు నా మాటలలోఁ బరస్పర విరోధములు నిరూపించి యామె చెప్పినదంతయుఁ దప్పని యామెచేతనే యొప్పించినది. తరువాత మదనమంజరికను దాని చెల్లెలిని వితర్కించి సాక్ష్యము పుచ్చుకొన్నది. అంటొకరిమాట కొకరిమాట సరిపడినదికాదు. నిజమంతయుఁ దెలిసికొని రాజునొద్దకుఁబోయి యా యిల్లాలు దేవా! నిక్కము దొరకినది. నేఁ జెప్పిన మాటయే సత్యము. నన్ను మన్నింతురేని యదార్థముఁ జెప్పింతునని పలుకుటయు నా రాజు తొందరపడుచు దల్లీ! వేగముగఁ జెప్పి నా మనస్సంశయము పోఁగొట్టుమని ప్రార్థించెను. అప్పుడు మదనమంజరికను రప్పించి ఓసీ! నీవు రాజు నెదుట నిక్కము వక్కాణింపుము. నాకుఁ దెలిసినది. నీవు చెప్పకున్న నేను జెప్పెదను పిమ్మట నిన్ను దండింపఁజేసెదను. ఇప్పుడే చెప్పెదవే నిన్ను విడిపించెదనని బెదరించిన లఘుహృదయ యగు నాదాది భయపడి జరిగిన యదార్థమంతయు రాజు నెదుట నూస గ్రుచ్చినట్లు వక్కాణించినది.

ఆ కథ యంతయు విని యా రాజు కరవాలఖండితమగు కదళీ పాదపంబు చందంబున నేలంబడి పెద్దతడ వొడలెఱుంగక యెట్టకే చేష్టగలిగి గుండెలు బాదుకొనుచు హా! గుణనిధీ! హా! దయాళూ! హా! ధర్మశీలా! నీవంటి సద్గుణరత్నము నావంటి నీచమతి చెంత నేమిటికి గౌరవముఁ జెందెదిని? అయ్యో! నిన్నూరక శిక్షించిన నా పాతకమున కంతము న్నదియా? ఆహా! నీ సౌశీల్యముఁ గొనియాడ శేషునకైన శక్యమా? నిన్నుఁ గ్రూరాత్మా! యని నిందించిన నా నాలుక వేయిముక్కలైనది కాదేమి? యుచితా విధింతు నన్నను మొగంబునఁ జిఱునవ్వు వెలయించితివి. నీ విరక్తి యెవ్వరికిఁ గలదు? నీ విషయపరాఙ్ముఖత మహర్షులకు సైతము గలదా? ఆ ద్రోహురా లంత కపటముఁ బన్నిన నీవుచేసి నట్లొప్పుకొంటివి కాని కాదనవైతివి. అయ్యారే! నీ ఘాతదయకు మేర యున్నదా? శిబిదధీచివితరణాదిగుణంబు లబ్జభవుండుఁడు పొగడెనేమో యనుకొంటిని. నీ గుణంబులు దలంచుకొని నీ తల్లి విలపించుచున్నది. నీ యట్టి పరమధర్మ స్వరూపుని శిక్షించితిని. నేను పాపాత్ముఁడ. మహాద్రోహుఁడ, క్రూరుఁడ, పాపుఁడ. నాకీ నరకము చాలదు. నేనిప్పుడు బలవంతముగా మృతినొందెదను. నా దేహము కాకి గృధ్రములు సైతము ముట్టవు. రాజపురుషుల వెంటఁ బెండ్లికి బోవునట్లు పోయితివిగదా. సీ! యా యధమురాలి నిప్పుడేమి చేయుటకుం దోచకున్నది. అప్పుడు నిజమంత చెప్పితివేని నీయెదుట నుప్పుపాతర వేయక పోదునా? మహాత్మా! నిన్నుప్పుపాతర వేయింతునని పలికిన పలుకులు దలంచుకొనిన నా గుండె పగిలిపోవుచున్నది తండ్రీ! యేమిచేయుదును. తల్లీ నీవు నాకుఁ గావించిన

యుపకారమునకు మెచ్చుచున్నవాఁడనని యనేక ప్రకారముల నతనిం దలంచుకొని యున్మత్తుని క్రియఁ బలవింపఁ జొచ్చెను.

అందున్న సామంతరాజులెల్ల నతని నోదార్చుచు విజయభాస్కరుని తక్షణము తీసికొనిరమ్మని మఱికొందఱు రాజభటులను బంపి యా వార్త రాజున కెఱింగించిరి. అప్పు డా రాజు రౌద్రావేశముతో మంజుభాషిణిం జంపించి యుప్పుపాఁతరవేయించి చారుమతియొద్ద కరిగి నమస్కరింపుచుఁ దల్లీ! నే నీ కుమారుని నిష్కారణము శిక్షించిన పాపాత్ముండ. నా యపరాధములసైచి నీవు నా యింటికి వచ్చి రక్షింపుము. నా రాజ్యమంతయు నీ పుత్రున కిచ్చివేసితిని, అతనిం దోడ్కొనరా దూతలం బుచ్చితిని. శీఘ్రముగా రాఁగలండు. నీయిచ్చవచ్చినట్లు ధన మర్థులకుఁ బంచిపెట్టుము. నే నీపాదసేవకుండనై యుండెద నని యెంతయో ప్రతిమాలెను.

చారుమతి కుమారుండు వచ్చువఱకుఁ గోటలోని కరుగుటకు సమ్మతించినది కాదు. యశస్కరుఁడు భాస్కరునిరాక నరయుచున్నంత నతనిం దీసికొని పోయిన దూతలు వచ్చి నమస్కరింపుచు రాజున కిట్లనిరి. దేవా! మేము మా చిన్న రాజునిఁ బ్రవహణ మెక్కించి ద్వీపాంతరమునకుఁ దీసికొని పోవుచుండఁగా సముద్రములో నొకచోట లోహధ్వజము బయలు వెడలినది. దానింజూచి నావికులు తొందరపడుచు నందున్న వారితో నిప్పుడు గాలివాన రాఁగలదు. ఈకలము లోహధ్వజమునకుఁ దగిలి మునిఁగి పోవును. మీలో నొక్కఁడు బలిగా సముద్రములోఁ బడెనేని నీ యుత్పాతము తగ్గిపోవును లేకున్న నందఱము మృతినొందుదుము. బలవంతముగాఁ ద్రోయఁగూడదు. ఇందుఁ బరోపకారపారీణు లెవ్వరైన నుండిరేని బయలు పడవలయును అని యందంద చాటింపఁ దొడఁగిరి.

ఆ మాటలు విని నేను బడియెదనని పలికినవాఁ డొక్కఁడును లేఁడు — ఎవ్వనికి వాఁడే మిగులవలయుననియు మఱియొకఁడు పడి యందఱిని రక్షింపవలయు నని నీతులు చెప్పుచుండిరి. ఆ వార్త ముఖాముఖిగా మన భాస్కరుఁడు విని యుబ్బుచు లేచి మీరందఱు సంతోషముగా నుండుఁడు. నేనిందుఁబడి మిమ్మురక్షించెద నింతకన్న నాకుఁ గావలసినది లేదు. అస్థిరమువిడిచి స్థిరము సంపాదించెదను. నా శరీరము జన్మజన్మమునకు నిట్లే పరోపకారముగా వినియోగపడునుగాక యని పలుకుచుఁ జేతులు జోడించి మందహాస శోభితవదనారవిందుండై సముద్రములో దుమికి మునిఁగి పోయెను.

అంతలో నా గాలివాన తేలిపోయినది. కావలసిన కార్యము గంధర్వులే తీర్చినారు గదా యని మేము సంతోషింపుచుఁ దిరిగి యింటికి వచ్చినారము. ఇదియే వారి వృత్తాంతము సుమీ. ఆ మాటలు విని యశస్కరుఁడు, గోరుచుట్టుపై రోఁకలిపోటు వలె పరితపించుచు మీకు మేము పంపిన దూతలు గనంబడలేదా? యని యడిగిన నట్టివారు గనంబడలేదని వారుత్తరముఁ జెప్పిరి. యశస్కరుఁడు భాస్కరునిఁ గుఱించి

యున్మత్తుని క్రియ శోకింపుచుండఁ బ్రధానులు వారింపుచు వైరాగ్యోపదేశముఁ గావించిరి. ఆ రాజు మంత్రి వాక్యముల నెట్టకేఁ దెప్పరిల్లి యవ్వార్త భాస్కరుని తల్లికిం జెప్పవలదని యెల్లరకుం బోధించుచు మితిలేని ద్రవ్యము మాతయొద్దకు బంపెను గాని యా సాధ్వీరత్నము వాని నేమియుఁ గైకొనక కుమారుని రాక యభిలషించి కాలము గడుపుచుండెను.

రాజు విరక్తుండై భాస్కరుని గుణములం దలచుకొని పరితపించుచుండ నొక నాఁ డిరువురు దూత లెద్దియో పత్రికం దీసికొనివచ్చి యిచ్చిరి. యశస్కరుఁ డది విప్పి చదువుకొన నిట్లున్నది. మహారాజా! నాకు లేక లేక యొక పుత్రిక గలిగినది. దానిం బండ్రెండేండ్ల ప్రాయంబునఁ జోరులెత్తుకొనిపోయి యమ్మవారికి బలియిచ్చుచుండ నొక రాజకుమారుఁడు రక్షించి మా వీటికిఁ దీసికొనివచ్చి యొక బ్రాహ్మణుని యింట దిగవిడిచి యవ్వలికిఁ బోయెను. ఆ బ్రాహ్మణ పుత్రుఁడు తాన బాలికను దొంగలవలన విడిపించితినని చెప్పుచుఁ దనకుఁ బెండ్లిచేయుమని కోరెను. నే నతని మాటలలోఁ బరస్పర భేదముల నరసి చేసిన ప్రతిజ్ఞకు భంగమైనను నిజము దెలిసికొనుటకై కొన్నిదినములు గాలహరణముఁ జేసితిని. ఇంతలో నా దొంగ లతని సకుటుంబముగా నెక్కడికో తీసికొనిపోయిరి. తండ్రియొక్కఁడు మిగిలియుండి విచారించుచు నొక్కనాఁడు వచ్చి యదార్థము నాతోఁ జెప్పెను. అప్పుడు నేను సంతోషించుచు నా చిన్నదానిని గుఱుతులుచెప్పి తీసికొనిరండని తగినదూతలను నానా దేశములకుఁ బంపితిని.

వారి జాడ యేమియుం దెలియలేదు. మఱియు విమర్శింప నా చిన్నదాని మీ యాస్థానములోఁ గొల్వుచేయుచున్నాఁడని తెలిసినది. వానిఁగాని పెండ్లియాడనని నా కూఁతురు కిలభాషిణి శపథముఁ జేసికొనియున్నది. వానిపేరు భాస్కరుఁ డని వింటిమి. అతండు సుగుణంబుల పుంజమని చరిత్రవలనం దెలియుచున్నది. అతండు నా యల్లుఁడు కావున నీ పత్రికం జూచిన తత్క్షణము తల్లితోఁ గూడ వాని భద్ర దంతావళ మెక్కించి యిక్కడికిఁ బంపవలయును. ఇదియే మాకుఁ జేయవలసిన యుపకారములు. ఇట్లు విధేయుఁడు. అని యున్న పత్రికం జదువుకొని యశస్కరుండు శోకోపహతస్వాంతుండై అయ్యో! అట్టి సుగుణవంతునిఁ బరాసుం గావించితింగదా! యిప్పు డీ యుత్తరమున కేమని ప్రత్యుత్తర మిత్తును? ఆ వార్త విన్నచో నా కిలభాషిణి పతివ్రతయైనచో నితరుం బెండ్లియాడదు. దుఃఖాక్రాంతస్వాంతయై యత్యయంబు నొందెడిని పురుషహత్యయు స్త్రీహత్యయు బ్రహ్మహత్యయు నన్ను బాధించెడిని. యింక నే బ్రతుకనేల? చచ్చినను నరకమున బాధపడవలసి వచ్చును. సర్వపాతకమిట్టుపోయున నియనేక ప్రకారములఁ దలంచుచు నా కేమియుఁ బ్రత్యుత్తర మీయక రాజ్యము మంత్రుల యధీనముఁజేసి జటావల్కలముల ధరించి యా రాజు తీర్థాటనము గావింపఁ జొచ్చెను.

ఆ మాతలు భాస్కరునివార్త యందలి విశేషములను విని విచారింపుచుఁ బోయి తమ చేని కెఱింగించిరి. అని యెఱింగించునంతకు వేళ యతిక్రమించుటయుఁ దదనంతరోదంతము తరువాతి మజిలీయం దిట్లని చెప్పఁదొడంగెను.

నలువది యొకటవ మజిలీ

హేమప్రభ కథ

అచ్చట భాస్కరుఁడు పరోపకారమునకై సముద్రమునఁ బడి కొంతసేపునకుఁ గన్నులు దెఱచి చూచినంత మణిమయ స్తంభసుందరమగు నొక దివ్య మందిరములో శాకములతట్టలోఁ బడినట్లు తెలిసికొని యట్టె లేచి నలుమూలలు చూచుచు నయ్యారే! యిదియేమి చోద్యము? నేను సముద్రములోఁ బడి మునిఁగితినిగదా? యీ మందిర మెక్కడిది? యిది యింద్రజాలమా? లేక స్వప్నమా? యిందలి విశేషము లరయ స్వర్గమువలెఁ దోచుచున్నది. నేను మృతినొంది స్వర్గమున కరిగితినా? యిది నా పూర్వదేహమువలెనున్నదిగదా! ఆ తెలిసినది నేనీదేహముతోనే పుణ్యలోకమున కరిగితిని గాఁబోలు అగునిందలి విశేషము లరసెదంగాక! యని తలంచుచుఁ గొంత దూరము తిరిగి అదిగో! యెవ్వతెయో భయంకరాకారముతో నిటువచ్చుచున్నది దీనిం జూచిన భయము గలుగుచున్నదిగదా! ముక్కును మొగమును వికృతముగా నున్నవి. నోరు గుహవలెఁ దెఱవఁబడి యున్నది. నాలుక జ్వాలవలె ప్రేలాడు చున్నది పురాణములో రాక్షసస్త్రీ లిట్లుందురు. స్వర్గములో రాక్షసి యుండ నేమిటికి కదా? దీనియెదుటఁ బడితినేని నన్నుఁ గబళముగాఁగొని నోటిలో వైచికొనును. డాఁగియుండెదనని తలఁచి యొకమూల నడఁగియుండెను. అంతలో నారక్కసి నిప్పులుగ్రక్కుచువచ్చి యంతఃకపీఠంబునం గూర్చుండి అధోముఖీ! యెక్కడ నున్నావు? ఆహారము సిద్ధపఱచితివా? యని యడిగినది. అప్పుడొక మూలనుండి యధోముఖివచ్చి దేవీ! యంతయు సిద్ధపఱచితిని. కాని అని యర్థోక్తిగాఁ బలికి యూరకున్నంత నావ్యాఘ్రముఖి సగముమాటాడి యూరకుంటివేమి? మనుష్య మాంసము వచ్చినదా? లోహధ్వజమును విడుచుట మఱచితివా యేమి? యని యడిగినది.

దేవీ! లోహధ్వజము నాఁడు కట్టినదే విడిచితిని. ఏమికారణముచేతనో కాని మనుష్యశరీరము వచ్చి శాకములతట్టలోఁ బడియుండలేదు నావీపళ తెప్పునను పలుమార్లు [illegible] వచ్చిన శవము శాకనసాలములో నున్నది. ఒకానొకప్పుడిట్లే [illegible] మనుష్యులు వచ్చిపడియుందురు. దానికిఁ దప్పినచో [illegible] [illegible] నాకు మరణించిన నరమాంస తప్పునా? [illegible] జేసితిని

తోచుచున్నది. వేయి సంవత్సరములనుండి జరుగుచున్న పని నేఁడేలతప్పును ? నిజము చెప్పు మనుటయు నేనేమియు నెఱుగనని ప్రమాణముఁ జేసినది.

అప్పుడా రక్కసి తొందరపడుచు ఓసీ ! శూలనఖ యెక్కడనున్నది ? ఇటు రమ్మనుమనుటయు నది దానిం దీసికొనివచ్చి యెదుర నిలఁబెట్టినది. శూలనఖా ! నీవరిగి నా మనుమరాలి నిటు తీసికొని రమ్మని చెప్పిన నదిపోయివచ్చి అమ్మా ! ఆమె ఇప్పుడు సఖులతోఁగూడి యుద్యానవనములోఁ గ్రీడించుచున్నది. నామాట వినిపించు కొన్నదిగాదు. గట్టిగాఁ బిలిచినంత సఖులచే మొత్తించినది. దెబ్బలుపడి వచ్చితినని చెప్పినది.

అప్పుడా రక్కసి అబ్బా ! వృద్ధులమాటలు పిల్లవాండ్రు వినిపించు కొనరుగదా ! దీనికి నాయందుఁ బెంచిన విశ్వాస మించుకయును లేదు. నామాటకు దేవేంద్రుఁడు సైతము వెఱచుచుండును. నా యాహారవిషయమై యించుకయు విమర్శింపదు. సంతతము సఖులతోఁ గ్రీడింపుచుండును. అయోముఖీ ! నీవైనం బోయి నాజాతకముండు పుస్తకము దాఁపుపెట్టెలోనున్నది. యిప్పుడది యడిగి తీసికొని వత్తువే ? అని చెప్పినది.

అదియుం బోయి వచ్చి అమ్మా ! ఇప్పుడు మన హేమప్రభ పెండ్లియాట లాడుచున్నది. మాటాడినవినదు. పుస్తకమా దాఁచినది. నీవు కోపింపుము. తరువాతఁ దీసికొనివత్తును. నీయుద్ధఁ జనుపువే వచ్చునదికాదు. లేకున్న నీయాజ్ఞను త్రిలోకాధిపతియైన జేతులుగట్టుకొని యెదుర నిలువఁబడరా ? యని చెప్పినది. అదియు దా మాటకు సమాధానపడి కుపింప మొదలుపెట్టినది. అట్టి సమయమున నయోముఖి అమ్మా ! హేమప్రభకు మంచి ప్రాయము వచ్చినది. వివాహము గావించితివి కావేమి ? ఇప్పు డిరువురు సఖురాండ్రు వధూవరుల వేషముఁ దాల్చి వివాహముగావింపుచుఁ వ్యక్త్యాలాపముల ముచ్చటగాఁ నటించఁగినది. ఇదియే మంచి సమయము. ఆమెకుఁ దల్లివైన సంరక్షివైన నీకెరుఁగదా ? యని యడిగిన జ్వాలాముఖి యిట్లనియె.

ఏకార్యములోను నాతో నది యేకీభవించదు. అది సంతతము రాక్షసజాతిని నిందించుచు మనుష్యులనైన దేవతలనైనఁ బెండ్లియాడెదనని చెప్పుచున్నది. మన యాహారములైన మనుష్యులును శత్రువులైన దేవతలును దనకిహారని నేనెంత చెప్పినను సమ్మతింపదు. ఏమి చేయుదును? లేకున్న నీపాటికి నవ్వనికో యెవర గొప్పరాక్షసునకిచ్చి గట్టిపెట్టక పోవుదునా ? దాని ఖర్మమట్లున్నది. పోనిమ్ము. పెంచిన మోహమున సంతతముఁ బరితపించుచున్నదాన. రాక్షసులందరుగాఁ సుందరులు. చిన్న మనుష్యులు చిన్నచిన్నలు చిన్నముఖములు చిన్నహస్తలు చిన్నసోయలు గలిగిన మనుష్యులేమి యందముగా నుందురో తెలియదు అని పలుకుటయు నయోముఖి అమ్మా ! నీ మనుమరాలు మనుష్యులనేపోలినదేమి ? రాక్షసుల యందమువచ్చినది కాదేమని

యడిగిన నది యిట్లనియె. నా కూఁతురిని పొమ్మనఁగలనే వచ్చినది. అది విద్యాధరుని వరించి యాచిన్నదానిం గన్నది. అందుమూలముననే దేవతల పోలిక వచ్చినది. దాని యదృష్టము వట్టియున్నది. నాకు నేను ప్రతికూలముండఁగా నితర జాతివానికిఁ బెండ్లిసేయనని చెప్పినను వినక లేచినది.

అప్పుడు పరిచారికలు నన్నెత్తుకొని తమ సదనగృహంబునకుఁ దీసికొనిపోయి తల్పంబునం బరుండఁబెట్టిరి. అప్పుడది యా సూర్యముఖితో నోసీ! నీవిప్పుడు పోయి హేమప్రభ నడిగి నా జాతకమును దీసికొని రమ్ము. సమయమరసి యడిగిన నది యియ్యకమానదు. రహస్యమునకు నాటలు యాడింపుమని చెప్పిన నదిపోయి యా చిన్న దానిం బ్రతిపాలించి యా పుస్తకమును సంగ్రహించుకొని వచ్చినది. వ్యాఘ్రముఖి పండుకొని అయోముఖితో నోసీ! నా కీ జాతకమును మయుఁడు వ్రాసి యిచ్చెను. దీని ప్రకారము ఫలము గనంబడుచున్నది. సప్తగ్రహముల దశలు నాకిరువదిమాఱులు తిరిగినవి. దీని నొక్కసారి చక్కఁగాఁ జదివి వినిపింపుమని కోరిన నది తనకు జదువురాదని చెప్పినది.

అప్పు డది యాపుస్తకము విప్పిచూచి అయ్యో? నేను వెఱ్ఱిదాననై పోయితినిగదా? అక్షరములు గనంబడుటలేదు. కన్నులకు పొరలు గ్రమ్మినవి కాబోలు నిది యెవ్వరు చదువఁగలరని యడిగిన నయోముఖి అమ్మా! మన హేమప్రభకుఁ గాక యీభాష యెవ్వరికిఁ దెలియ దని చెప్పినది. దాని నెట్లయిన నొకసారి యిక్కడికిఁ దీసికొని రమ్మని చెప్పిన నదిపోయి హేమప్రభ సఖురాలిఁ గాంతిమంజరి యను దాని దీసికొని వచ్చి అమ్మా! యిదిగో దీనిం జదువుటకై హేమప్రభ కాంతిమంజరిం బంపినది. అ పుస్తకము దీని చేతికిమ్మని చెప్పినది. కాంతిమంజరి యాపుస్తకమును గైకొని తత్ఫలంబులన్నియు వరుసగాఁ జదివినది. కోట్లకొలది యది గావించిన జీవహింసలన్నియు నప్పుడు తెల్లమైనవి. మఱియు లోహధ్వజమువలన వచ్చిన మానవుఁడు తనకు గనంబడినప్పుడు మారకము జరుగునని వ్రాయంబడియున్నది. ఆ మాటలువిని యది యదలుచు అయ్యో! నే నీ యనుమానముచేతనే జాతకమును దెమ్మంటిని. నాకు మారకము వచ్చినది కాఁబోలు. సాధనమేమి అయోముఖీ? నన్నెట్లుకాపాడెదవు కాంతిమంజరీ! ఇఁక జాలు నీవుపోయి మా హేమప్రభ నిటు రమ్మను. అని యూరక దుఃఖింపుచుంత వారింపుచు నయోముఖి యిట్లనియె అమ్మా! లోహధ్వజమువలన వచ్చిన మానవుఁడు గనంబడినప్పుడుగదా నీవు విచారింపవలసినది? ఇప్పు డట్టివాఁడు రానిదే చింతించెదవేటికి? అది మరియొకప్పుడుగాని యిప్పుడు కాదని యోదార్చినది.

గూఢస్థానమున నివసించి యా సంవాద మంతయును విని విజయభాస్కరుండు ఔరా! ఇది నేను స్వర్గమనుకొంటిని. కాదు మయుండు సముద్రమధ్యమున నీ గృహంబు నిర్మించి దీని కిచ్చినట్లు తెల్లమైనది. అబ్బా! యీరంత అనేక కోటిజీవముల

హింసించి యిప్పుడు తనకు మారకము వచ్చినదని విని యెంత విలపించుచున్నదో ! యెవరి ప్రాణములుం దన ప్రాణములవంటివని యేల తలంపరాదో ! యీనీచం బరి మార్చిన లోకోపకారమగును. అట్టి సాధనమేమియుఁ గనంబడకున్నదే ? కానిమ్ము. ఇది యిప్పుడు నిద్రఁబోవుచున్నది. పరిచారికలు దూరముగా నెక్కడికో పోయిరి. యీ మందిరము నలుమూలలు దిరిగి చూచెదంగాక యని యందు వెదకి మఱియొక గది దగ్గిర కఱిగినంత వంటశాల గనంబడినది. అందు ననేక నరకళేబరరుధిరాప్లుతమైన ఖడ్గ మొండు గనంబడినది.

ఆ రాజపుత్రుండా కరవాలము హస్తంబునఁ బూని సాహసముగా నారక్కసి పరుండియున్న మంచముకడకుంబోయి యోసీ ! పాపాత్మురాల ! దయావిహీనవై కోట్లకొలఁది ప్రాణంబుల నీకత్తిచేఁ బొరిగొంటివి. యిప్పుడీ కత్తియే నీపాలిటికి మృత్యువైనది. లెమ్ము, లెమ్ము కాచికొనుమని పలుకుచు నదిలేచి పరికించునంతలో దాని యుత్తమాంగమును గదళీకాండంబు చందంబున ఖండించి శరీరముతో వేఱుచేసెను. పిమ్మటఁ జప్పుడు కాకుండ నాగది తలుపునకు గొళ్లెమువెట్టి యందలి విశేషములరయుచుఁ బోవఁబోవ నొకచో బార్వతీమందిరము గన్నులపండువుగావించినది. రత్నసోపానశోభితంబై మణిశిలాచిత్రిత మందిరంబై రత్నచిత్రితోచ్ఛ్రయ ధ్వజంబై యొప్పు నక్కాత్యాయనీ మందిరముఁ జూచుచు విస్మయముజెందుచు నతం డద్దేవికి మ్రొక్కి వినుతించుచున్నంతలో నాప్రాంతమందెద్దియో రొదయగుటయు నతండెవ్వరో వచ్చుచున్నారని తలంచి యందొకమూల నడంగియుండెను.

అప్పు డమ్మవారి ప్రక్కనున్న కవాటముదెఱచికొని యిందీవరంబులంబోలు వాలుగన్నులును పద్మమువంటి మొగంబును మృణాళనాళంబులబోలు బాహువులు మృదుశరీరమును బుష్పములవంటినవ్వును గలిగియొప్పు రీతివెలసిన సరోజినియో యన స్త్రీసహస్రంబులు సేవింప నొక చక్కనిచిన్నది యక్కడికివచ్చి కాత్యాయని కెదురుగా సఖులతోఁగూడఁ గూర్చుండి తంత్రీనాదములతోఁ గంఠనాదముల మేళగించి యమ్మవారిం గీర్తించుచుఁ గొంతసేపు హాయిగాఁ బాడినది.

తరువాతఁ గాంతిమంజరి లేచి కాత్యాయనీమహాదేవీ ! చిరకాలమునుండి నా సఖురాలు నీపాదసేవఁ జేయుచున్నది. దానికిఁ దగిన మగనిం గూర్పితివికాదుగద ? నీయనుగ్రహ మెప్పటికివచ్చునో తెలియదని ప్రార్థించినది ఆ మాటలువిని హేమప్రభ "సఖీ ! మాజరకరాక్షసి బ్రతికియుండఁగా నాకు వివాహముకాదు. నీవేమిచేసి వెఱ్ఱిపడియెదవు ? పిమ్మటఁగాని అమ్మవారికి దయరాదు." అని పలికినది. అప్పుడు కాంతిమంజరి "సఖీ ! నీతోఁ జెప్పమఱచితిని. ఇందాక మీయవ్వనాడేఁ దన జాతక ఫలములఁ జదివించుకొని మారకము వచ్చినదని విచారింపుచు నిన్నుఁ దీసికొని రమ్మన్నది. పాపము. పోయి చూతము వత్తువా !" యనుటయు నదిమోదించి యా హేమప్రభ యా దెసకుఁబోయెను.

తదీయ రూప విభ్రమవిలాసంబు లరసి రాజకుమారుండు మోహపర వశుండై అయ్యారే! యీచిన్నదానిరూపము జగన్మోహనముగా నున్నయది. నిష్కామునకును నాచిత్తమునే వికారమునొందింపుచున్నది. ఓహో! సౌందర్యమునం దెట్టిశక్తియున్నది. యేమోయనుకొంటిని. ఇది యంగీకరించెనేని బెండ్లియాడి గార్హస్థ్యము నడుపుదునుకదా! యని యూహింపుచు నీ! నాకిట్టిబుద్ధియేమిటికిఁ బుట్ట వలయును? అవ్వేలంది యనుమోదింపనిచో నాబుద్ధివ్యభిచరించినట్లౌనుగదా? ప్రమాద మూహించితినని పశ్చాత్తాపముఁ జెందుచు వారేమిచేయుచున్నారోయని వెనుక వెనుకఁ బోయి చూచుచుండెను. హేమప్రభ సఖులతో జ్వాలాముఖియొద్దకరిగి చచ్చియున్న యారక్కసిం జూచి వెఱచుచు శోకగద్గదకంఠియై అమ్మయ్యో! మా యవ్వనెవ్వరో కుత్తుక నుత్తరించెను ఇఁక నాకు దిక్కేయ్యది? యెట్లు బ్రతుకుదాన? నేమి సేయుదు? నని పెద్దయెలుంగున నురస్తాడనము గావింపుచు నేడువఁ దొడంగెనది. సఖులాంత్రందఱు గన్నీరు విడువఁజొచ్చిరి.

కాంతిమతి: అయ్యో పాపము నాతో నిన్నుఁ జూపించుమని యడిగినది తనకు మరణ మాసన్న మైనదని యెఱుంగును సుమీ! దీని నిట్లు ఖండించిన వారె వ్వరో యరయ వలయు. మనల నేమిచేయునో! నీవు ధైర్యముగా నుండి ముందరి కార్యమాలోచించుమని యోదార్చుచు హేమప్రభకు శోకోపశమనముఁ గావింప జొచ్చి నది. హేమప్రభ కాంతిమంజరితో 'సఖీ! నీ వన్నట్లు దీనిం జంపినవా రెవ్వరో యరయ వలయు. నిష్కారణ మిట్లేల నీల్గెడిని? నఱకఁ బడిన కంఠము గనంబడు చున్నదిగదా? మన మందిరము నలుమూలలు వెదకి యుద్యాన వనముఁ జూచి రండని సఖుల కందఱకు నియమింపుము. నే నిందే యుండెదనని చెప్పినఁ గాంతిమతి సఖులఁ వెంటబెట్టుకొని యా మందిరము లన్నియు వెదక మొదలు పెట్టినది ఆ మాటలు విని నంతనే భాస్కరుఁ దమ్మవారి చాటునకుఁ బోయి దాఁగియుండెను. ఆ కాంతలా నిశాంతమంతయు వెదకి వచ్చిన తరువాత భాస్కరుండా దారులన్నియుఁ గుఱుతుఁ జూచుకొని మెల్లగా నమ్మవారి ప్రక్కనున్న గుమ్మము దెఱచికొని యుద్యానవనము లోనికిం బోయెను.

శీతల జల పూరితములై కనకమణి సోపాన విరాజితములగు వాపీకూప తటాకముల చేతను సుందరకుసుమ కిసలయ ఫలవిసర మనోహరంబులగు వివిధతరు లతావితానముల చేతను శోభిల్లుచున్న యయ్యుద్యానవనముఁ జూచి యారాజ కుమారుండు మారవిలాసములు మానసమున మొలకెత్తుచుండ విస్మయముఁ జెందుచు నందందు విహరింపుచున్న సమయంబున హేమప్రభ సఖులతో స్నానముఁ జేయనొక తటాకమునకు వచ్చి యా ప్రాంతమం దా రాజపుత్త్రుంగాంచి హర్షవిస్మయ వ్యాకుల చిత్తయై కాంతిమంజరి కిట్లనియె.

సఖీ! యా పాదపము దాపునఁ బూవులఁ గోయుచున్న పురుష సింహుఁ

డెవ్వఁడో పరికించితివా ? వసంతుఁడు రూపముగైకొని యిందు విహరింపవచ్చెనని తోచు చున్నది. కానిచో నివ్వనాంతరమునకుఁ బురుషేతరు లెట్లువత్తురు ? నీ వరిగి వాని వృత్తాంత మరసి రమ్మని పంపిన నది వోయి యా రాజకుమారునకు నమస్కరింపుచు నార్యా ! నీకు స్వాగతమౌఁగాక నీవు కంతుఁడవా ? వసంతుఁడవా ? జయంతుఁడవా ? నీ వృత్తాంతముఁ జెప్పుము. నీ వీ రహస్యగృహంబున కెట్లు వచ్చితివి ? పేరేమి ? యెవ్వని కుమారుండవు ? అని యడిగిన నతండు సంతసించుచు —

బోటి ! నీ మాటలచే మాకుఁ బ్రమోదము గలిగినది. నేను నీ వనినవారిలో నొక్కండనుగాను. విక్రమార్క చక్రవర్తి ప్రసిద్ధి మీరు వినియే యుందురు. ఆయన మనుమఁడను. నా పేరు విజయభాస్కరుఁ డందురు. సముద్రంబున నౌకాయానంబున నరుగునప్పుడు లోహధ్వజము బయలు వెడలుటయు నయ్యుత్పాతంబు ప్రజలనంటకుండ నేను సముద్రములో నురికితిని. దానంజేసి యిక్కడకు రాఁదటస్థించినది. ఇదియే నా వృత్తాంతము. అనుటయు నది యా వృద్ధ రాక్షసిని సంహరించినవాఁడవు నీవేకావా ? యని యడిగిన నేనేయని యొప్పుకొనియెను.

నిష్కారణము నామె నేమిటికి వధియించితివని యడిగిన నతండు లోక కంటకురాలగుటఁ బరిమార్చితినని చెప్పెను. అప్పుడది పోయి హేమప్రభ కాప్రవృత్తాంత మంతయుఁ జెప్పి ఆహా ! విక్రమార్కుని కీర్తి విద్యాధరులు సంతతము గానము సేయు చుందురు. అతండు మంచి ధర్మాత్ముఁడు సాహసవితరణాది గుణంబుల దేవగణంబు లకు సైత మచ్చెరువు గలుగఁ జేసెను. ఈతఁ డతని మనుమఁడు. అట్టివాఁడు రూపం బున నసామాన్యుఁడు గదా ? బ్రహ్మ వీని నీనిమిత్తమే తీసికొని వచ్చెనని తలంచెదను. ముసలి దాని చావుచూడ దీనికే కారణము. అని పలుకుచు స్ఫురణమభినయించి.

సఖీ ! యీతండు నీభర్త యగుట నిక్కువమే. జ్ఞాపకమువచ్చినది. మీయవ్వ జాతకములో నట్లున్నది ఎవ్వాఁడు నీకు మారకుఁడో యాతండే నీమనుమరాలికి మనో హరుఁడని వ్రాయబడి యున్నది. చదువునప్పుడా మాట దాటించి చదివితిని. అని చెప్పిన విని హేమప్రభ సఖ్యురు నీ కట్టి నమ్మకము కలిగి యుండిన నీ కార్యము సంఘటింపుమని పలికినది.

అప్పుడు కాంతిమంజరి హేమప్రభను వెంటఁ బెట్టుకొని యా చిన్నవాని యొద్దకరిగి సఖీ ! యితండు విక్రమార్కుని మనుమఁడు విజయభాస్కరుం డనువాఁడు గుణంబుల నలనికన్న నధికుండు. వీని చరిత్ర మంతయు వింటిని. ఇప్పుడు మన యింటి కతిథిగా వచ్చెఁ గావున సత్కరింపుమని పలుకుచు నార్యా ! ఈ చిన్నది మా కందఱకు హృదయ స్థానమైయున్నది. దీని పేరు హేమప్రభ యందురు. ఇది విద్యా ధర చక్రవర్తి యగు విశ్వావసునకు మనుమరాలు. దేవవ్రతుని కూఁతురు. దీని మాతృ సంప్రదాయము రాక్షసజాతిలోఁ జేరినను దీని గుణంబులిట్టివిగావు నీవు పూజ

నీయుఁడవు గావున మా గృహంబునకు విచ్చేయవలయునని చెప్పిన నతండు నవ్వుచు నిది మీ గృహము కాదా? ఇంతకు ముందే వచ్చితిమని యుత్తర మిచ్చెను.

అప్పు డొక పుష్పమాలిక హేమప్రభ నతని కంఠమునందు వేయించినది. అతని చేత మఱియొక దండ నయ్యంగజయాన మెడలో వేయించినది. అంతలో సఖురాం డ్రందఱు నచ్చటికి వచ్చి పూవులం జల్లుచు వధూవరుల నాశీర్వదించిరి మాలో వివాహ పద్ధతు లివియేయని యాతనికిం దెలియఁజేసిరి. ఆ సమయంబు నజ లోర్మిశిఖరశీకర నికరంబులును, తరులతా ప్రవాళ కుసుమంబులును గాలిచే వారి సమీప మునఁ బడి జలవనాదిదేవతలు వధూవరులపై నభినందించుచు జల్లు నేసలువలె విల సిల్లెను. పిమ్మట వారిని భోగసంపదలకు సంకేత స్థానమువలె నొప్పుచున్న యొక కేళీగృహంబునకుఁ దీసికొని పోయి పుష్పశయ్యం గూర్చుండఁబెట్టి మంగళగీతములం బాడుచు నిరువురకు మనోహరోత్సుకత్వము గలుగఁ జేసిరి. కొంత తడవు సఖులెల్ల విచ్చలవిడి శృంగార చేష్టలఁ గావించిరి. పిమ్మటఁ గాంతిమంజరి బాస్కరునితో రాజ పుత్రా! యిది నీ భార్యయైనది. యిటు పిమ్మట నీ యిష్టము వచ్చినట్లు చేసికొనుము. మే మందరముఁ బోవుచున్నార మని పలుకుచు దలుపు బిగించి సఖులతోఁ గూడ యవ్వలికిఁ బోయిరి. తదనంతర మా రాజపుత్రుఁ డయ్యోహారత్నమునకు సంతోషము గలుగ జేయుచుఁ గొన్ని దినములు గడపి యొకనాఁ డతండు కాంతా! నే నెంతకాల మిట్లు పరోపకార విముఖుండనై యుండుందును; పామచందువోలె నిధువనక్రీడయే జన్మకు సార్థకమని యూహింపవలయునా? భూలోకమునకుం బోవు తెఱవుఁ జూపెద నని ప్రతిదిన మూరింపుచుంటివి. నా వృత్తాంత మంతయు వినియుంటివి గదా? నా తల్లి నా కొఱ కెంత చింతించుచుండునో! అమెం జూచిరావలదా? యని యడిగిన నా యువ్వని నవ్వుచు నిట్లనియె.

ప్రాణేశ్వరా! నీవు నా కిందుఁ గావించినది పరోపకారముగాదా దీనవెక్కుడు పుణ్యము గలుగఁబోదు. వినుము. నీ తల్లిం జాతక మొప్పుటచే నీ యుల్లము తల్లడిల్లు చున్నది. నా తల్లియు నట్టిదని యేల తలంపవైతివి? నిష్కారణము దాని నేమిటికి వధించితివి? అది నీ కేమి యపకారముఁ జేసినది? ఆ పాతక మనుభవించుటకే మరి కొంతకాలము నీకీ బంధనము విధించితి నని యుత్తరముఁ జెప్పినది. అను మూ. నీ తల్లి నా కొక్కనికే యపకారముఁ జేయలేదు. జగంబునకే శత్రుతాలు అబ్బా! ఆ రంతగాంచిన జీవహింసలకు మేరయున్నదా? ఆ వృత్తాంతము వినియే లోకకంటక రాలని పరిమార్చితిని. ఇట్టి బంధనములు పెక్కులను భరించవచ్చును. నా సాహస మిలలేదు; కాని నాకుఁ దెరువు వెలింగింపుమని యతండు ప్రార్థించి పిట్టెను.

ఒకటియొక నాఁ డచ్చేడియ మోహనరత్న మప్పుడు కంఠమ నది యంతఃపుర స్తంభ మొకనికి యొక సరస్సు చెంతకుఁ దీసికొనిపోయి రాజపుత్రా! నీవు దీనియందు నీ తటాకంబున మునింగితివని నీ యిష్ట మిచ్చునంతటికిఁ బోవుదువు.

వెండియు నిచ్చటికి రాఁ దలంపుగలిగినప్పు డీ కంకణమును జేత నిడికొని తలంచు
కొని యే తటాకంబున మునింగిన నిచ్చటికి వత్తువు. ఇదియే సాంకేతికము. ఈ సం
బము నేమఱ వద్దు సుమీ ? మీ తల్లిం జూచి వారములోపున రాకున్నఁ బెండ్లి దాని
దీన బంధుండవు నీ వెఱుంగనిది లేదని యతనిచే నొప్పించుకొని మోము ముద్దు
గొనుచు భూలోక గమనంబున కనుజ్ఞ యిచ్చినది.

అతండు కొన్ని రత్నములు మూట గట్టుకొని యా కాసారమున మునింగి
శోభావతీ పురంబున కరుగునట్లు తలంచుకొని లేచి చూచినంత నప్పట్టణము కన్నులఁ
పండువు గావించినది. అప్పుడు హేమప్రభా ప్రభావంబు వేతెఱంగుల గొనియాడుచు
నల్లన నప్పుర భేదనము లోనికిం జని యశస్కరుని గుఱించి వితర్కింపఁ దన్నుఁ
గుఱించి పశ్చాత్తాపముం జెందుచు విరక్తుండై తీర్థాటనము సేయ నరిగినట్లు తెలిసినది.
పిమ్మటఁ దన బసలోనికిం బోయి తల్లిం జేరిన నామెయుఁ బుత్రశోక వ్యాకులచిత్తయై
యుండెనిం బోయినట్లు వినఁబడినది. అప్పుడా రాజపుత్రుఁడు మిక్కిలి విచారింపుచు
వారి జాడ నరయు తలంపుతో ననేక జనపదంబులు తిరిగి తిరిగి యొకనాఁడు సాయం
కాలమునకుఁ గలభాషిణి యున్న చంద్రప్రస్థ పురంబునకుం బోయి యొక దేవాలయం
ములోఁ బండుకొని ధ్యానింపుచుండెను.

కలభాషిణి కథ

అంతలో నొకస్త్రీ వచ్చి యతని పేరు బట్టుచు మదనకేతనా ! లెమ్ము
లెమ్ము. రాజపుత్రికను గోట దాటించి వచ్చితిని మేము పయనమై శ్రీశైలమునకుం
బోవుచుంటిమి. నీవు మమ్ము ముందరి మజిలీలోఁ గలిసికొనుము. కార్యసంఘటనముఁ
జేయుటకు నేనుపూట నా కిత్తునన్న పారితోషికముఁ దీసికొని రావలయుం జూచి.
పోవుచున్నదాన. నిలువ వీలులేదు. కలభాషిణి నొక్కరితను నిలువం బెట్టి వచ్చితినని
పలుకుచు నా యువతి యరిగినది. భాస్కరుఁడా మాట లన్నియు విని వెఱగందుచు
నోహో ; ఇది యెవ్వతెయో ? నన్ను జూచి మదనకేతనా , యని పిలుచుచు నేమో
ముచ్చటించినది. పాపము వీరికెద్దియో సాంకేతిక మున్నది కాఁబోలు. రాజపుత్రిక
గోట దాటించి వచ్చితినని చెప్పినది. ఇది జారకృత్యము కావచ్చును. [illegible]
వింతలైన నున్నవి కదా ; యని యూహింపుచు నక్కడనే పండుకొని [illegible]

అప్పుడు మఱియొక తరుణి యా ప్రాంతమందుఁ దిరుగుచు [illegible]
వయస్యా ; యా నీరంధ్రమూట విని యా యర్ధరాత్రమున [illegible]
వచ్చి మోసపోయితిమి. పొదరసలైన లేవు. ఈ గదిలో నేపా[illegible]
[illegible] నిరఁగలదు. పోవ్వదము రమ్ము ఇఁకరాదు. ప్రొద్దుపోవుచున్నది. [illegible]
రాజపుత్రికకు వివాహ మహోత్సవ మెల్లుండి జరుగునట్లు [illegible]
పుచున్నారే. నీవు దాని మాట యెట్లునమ్మితి వనుచుయు, [illegible]

సంతయుఁ జెప్పలేదు [illegible] ఈ రాజపుత్రిక కలభాషిణి [illegible] మిక్కిలి చెప్పుటకు నాకుఁ గాదుగదా సృష్టించిన [illegible] తరముగాదు. ఆ తరళా [illegible] మునకుఁ [illegible] [illegible] [illegible] యుగవ్ర [illegible] టకు [illegible] [illegible] [illegible] [illegible] [illegible] గలదు. దాని [illegible] [illegible] అది [illegible] [illegible] [illegible] సంఘటనము చేయుదు నని సంవత్సరము నుండి [illegible] కలభాషిణి [illegible] వృత్తాంతము [illegible] వినియే యుండిన [illegible] [illegible] చిన్న [illegible] [illegible] సమస్తం సముద్ర ములోఁ [illegible] తెలియ వచ్చినది. [illegible] [illegible] [illegible] [illegible] సంబంధము [illegible] పెండ్లి [illegible] [illegible] [illegible] లేదట. ఇప్పుడే పెండ్లి [illegible] ముగాఁజేయ [illegible] [illegible] సంగతి యెఱింగి కలభాషిణి పూవుఁబోఁడితో [illegible] శ్రీ [illegible] [illegible] [illegible] అపయన మీరాత్రియే చేయుమ మఱియు [illegible] [illegible] వచ్చి చెప్పెదననియు నన్నందు [illegible] మనయుఁ జెప్పినది ఇదియే వృత్తాంతము. ఎట్లు [illegible] రాతమానదు. కొంచెము సేపు తాళుము నేను దానికిఁ గానుక యిత్తునని చెప్పితిని. మిత్రమా! తొందర పడుమని బ్రతి మాలిన నతం డిట్లనియె.

మదనకేతనా! నీ మాటలువిని [illegible] రోఁకలి తలకుం జుట్టుమని నట్లున్నది. దీనిలో నీకు వచ్చులాభ మేమియో తెలియకున్నది. రాజపుత్రిక చరిత్రము విన శీలవంతురాలువలెఁ దోచుచున్నది. సావిత్రియుఁబోలె రెండవవానిఁ బెండ్లి యాడ నని చెప్పి యొప్పుకొనక శ్రీశైలమునకుఁ బాఱిపోవుచున్నది కాబోలు! అట్టి దాని నీకు గూర్తునని చెప్పిన పూవుఁబోఁడిమాట యెట్లునమ్మితివి? చాలుఁజాలు చక్రవర్తి పుత్రునినైన్న నీ వెర్కుడునాటవనియా యేమి యాచిన్నది పెండ్లిమానుకొని నిన్ను స్వీకరించుట? ఆ రింత లంచముతిని చెప్పినమాట విశ్వసింపుచున్నాఁడవా! యని మందలించిన నతండిట్లనియె.

మిత్రుడా! నా మాట వినుము. కలభాషిణి యొంటిగాఁ బ్రయాణము సాగింపుచుండునుకదా! దారిలోఁ గలిసికొని పరిచయము గలుగఁజేసికొని తియ్య మాటలచే బ్రేమగలుగఁజేసెదను. ఈ మధ్య నేను కొక్కోకము [illegible] యంతయుఁ జూచితినిలే; దానిలో మంచి చమత్కారములైన సంగతులున్నవి. అదియునుంగాక నా యందముఁ జూచిన నే స్త్రీ వరింపకుండును? [illegible] [illegible] [illegible] దలంపకుము. స్త్రీల చేష్టితముల నీ వెఱుంగవు. ఇప్పుడున్న [illegible] [illegible] కొంచెము సేపునకుండదని తలంపుము. ఆయంధలికైనను [illegible] [illegible] [illegible] [illegible] ప్రసక్తి గలిగినేని మనస్సు చలించక మానదు. [illegible] [illegible] [illegible] [illegible] ఇవంతయు [illegible] [illegible] [illegible] [illegible] పూవుఁబోఁడితోఁ జెప్పియుంచితిని. నేఁ యత్నికమించినది. [illegible]

దేమో తెలియదు. ఇప్పటికైన నా మాట నమ్మెదవా ? యనుటయు నతండు నవ్వుచుఁ గాముకుల స్వభావ మిట్లేయుండును. నా మాటలు నీ మది కెక్కెనా? నీ యిష్టము వచ్చినట్లు కానిమ్ము. నాకు నిద్రవచ్చుచున్నది. నేను పోయివత్తునని పలికి యతం డరిగెను.

మదనకేతనుండును మఱికొంత సేపుండి యింటికి పోయెను. రాజపుత్రుఁడా సంవాద మంతయు విని కలభాషిణి యనఁ దాను దొంగలవలన విడిపించిన చిన్నదిగా నిశ్చయించి అయ్యారే! యా బాలికను బ్రాహ్మణ పుత్రునకుం బెండ్లి చేయునట్లు నిరూపించితినే! అది యేటికిఁ దప్పినది. నా వృత్తాంత మెట్లు తెలిసినది. మఱియొకనిం బెండ్లియాడక యోగినియై పాఱిపోవనేల? చిత్రముగా నున్నది. యా విటుని వలపు విన యేమిచేయునో చూచెదంగాక యని పూవుఁబోఁడి యెఱింగించిన గ్రామముల పేరు జ్ఞాపకముంచుకొని యా మార్గమునం బెంబడిఁ బయనము సాగించుచు నాలుగు దినములకు వారి గలిసికొనియెను.

పూవుఁబోఁడి మదనకేతునితో మాటాడుచుండ నారేయని గ్రహించి యతండు వెనువెంట దూరముగా నరుగుచుండెను. రాజపుత్రుండు తపంబున కుపక్రమించు పార్వతియుంబోలె జటావల్కలంబులఁ దాల్చి కనకమణిభూషాంబరముల నూడ్చియున్న యా చిన్నదానిం జూచి నాలుగైదు సంవత్సరములైనది. అప్పటికే యొప్పులకుప్ప సమ్యక్కాంత యౌవన మనుచున్నది. ఇప్పుడు సమారూఢయౌవనయై యున్నది. ఆహా! యీ మోహనాంగి జటావల్కలములఁ దాల్చినను మనోహరము గానే యున్నదిగదా! స్వభావసుందరులకు వికృతియుఁ గ్రొత్తయందమును దెచ్చునని చెప్పినమాట యదార్థమగును. ఈ బాలిక శీలమును బరీక్షించుట యావశ్యకమై యున్నదని తలంచుచు మఱికొన్ని పయనములు సాగించెను.

మదనకేతనుఁడు నవసర మరసి వారితోఁ బోవుచుండెను. ఒకనాఁడు కలభాషిణి పూవుఁబోఁడీ! యా చిన్నవాఁ డెవ్వఁడు? తఱచు నీవు మాటాడుచుంటివి. నీ వెఱింగిన వాఁడాయేమి? మన వెనువెంటఁ దిరుగుచున్నవాఁ డేల? యని యడుగ నది యువతీ! యితండు బ్రాహ్మణకుమారుఁడు శ్రీశైలమునకుఁ బోవుచున్నాఁడు. దారిలోనే పరిచయమైనది. మంచివాడు మనకు సహాయముగా నుండునని మాటాడు చుంటినని యుత్తరముఁ జెప్పినది. అతండును నక్కవినయములు చూపుచుఁ గ్రమంగ కొంత పరిచయము గలుగఁజేసికొని మాటిమాటికి పలుకరించుచుఁ [illegible] పుచుఁ దోవ నడచుచుండెను.

ఒకనాఁడు రాత్రి శ్రీశైల ప్రాంతమందొక [illegible] వసించియున్నప్పుడు మదనకేతనుండు పూవుఁబోఁడి నెత్తిపై [illegible] బాధతోఁ [illegible] తెచ్చి ప్రత్యేకముగా [illegible] చెప్పఁదొడంగెను [illegible] కొంటిని మనము. యౌవనము [illegible] పూర్ణయౌవనముతో

నుంటివి, రూపముఁ జూడఁ ద్రిలోక మోహజనకమై యున్నది. ఇట్టి ప్రాయమునఁ దగిన వరుని వరించి యైహిక సుఖంబు లనుభవింపక యుత్కృష్ట వ్రతంబులం బూని జోగురాలవై తిరుగుచుంటివేమి ? స్వర్గమునమాత్ర మేమియున్నదనుకొంటివి. అక్కడికిఁ బోయినను శృంగారచేష్టలే. యౌవన విలాసములే. ఇంతకన్న మఱే మియునులేదు. ఇక్కడ వృద్ధులై వ్రతములంబూని పిమ్మట స్వర్గమునకుం బోయి క్రొత్తదేహములం దాల్చి యందు వెండియుఁ గ్రీడింపుచుందురు. ఇక్కడఁ జేయు పనియే యక్కడను జేయుచుందురు. నీ విక్కడ విడిచి యక్కడిదానిం గోరనేల ? నేను నవరస రసికుండ. నన్ను బరిగ్రహింపుము. స్వర్గసౌఖ్యంబులన్నియు నీ కిందు జరగఁజేసెదనని చెప్పుచుండఁగ నయ్యెందువదన వానికేమియుఁ బ్రత్యుత్తర మీయక పూవుఁబోఁడీ ! పూవుఁబోఁడి ! యని పిలిచినది. అది యా ప్రాంతమందు యుండి మాటాడినదికాదు.

అప్పుడతండు ఓహో ! నా మాట కేమియు నుత్తరమిచ్చితివి కావేమి ? పూఁబోఁడి యేమిటికి ? నిన్నుద్యానవనములోఁ జూచినది మొదలు నా మదనవేదన యేమని చెప్పుదును ? నేటికి సమయము దొరికినది. నా మాట కంగీకరించిన సరే లేకున్న బలాత్కారముగానైన నా యభీష్టముఁ దీర్చుకొనక మాననని పలుకుటయు నక్కుటిలకుంతల చటులముగాఁ జూచుచు ఛీ! నీచా ? నా చిత్తమరయ మారక ప్రల్లదములఁ బేలెదవేల ! నా మనోహరుఁడు భాస్కరుండు పరలోకగతుండైన నౌచుల వరింతునా ? పాపాత్మా ! యిట్టియూహతో నా వెనువెంటఁ దిరుగుచుంటివా ? పోపొమ్ము. నీ మాటలు నా చెవి కెక్కవని పలికినది.

అప్పుడు వాఁడు కానిమ్ము నీకడ్డుపడువారెవ్వరో చూతునుగాక మంచి మాటలచే బోటులు వశమగుదురా ? యని పలుకుచుఁ దదీయ ఆటాకలాపముచేతఁ బట్టుకొని మోము చుంబింపం బోయిన నయ్యువతీమణి విదళించుకొనుచు అయ్యో ! పూవుఁబోఁడీ యీ దుర్మార్గుఁడు నన్ను బాధింపుచున్నాఁడు. రమ్మురమ్మని పెద్దకేక పెట్టినది. ఆమాట వినియునది వచ్చినదికాదు. అప్పుడు భాస్కరుఁడా ప్రాంతపొదవెను మాటుననుండి యంతయు వినుచున్నవాఁడు కావున ఖడ్గము కేల నంకించుచు వెఱవకుము వెఱవకుము నేనిదే వచ్చుచున్నవాఁడనని పలుకుచు నొక్కగంతున నచ్చటికి వచ్చి నిలిచెను. అతనింజూచి యా బ్రాహ్మణబ్రువుఁడు పారిపోయెను.

అంతలోఁ బూవుబోఁడివచ్చి అమ్మా ! యేమియేమి ? యట్లఱలుచున్నావని పలికిన నయ్యువతి నయ్యో ! నీ వెందుఁ బోయితివి ? మనతో వచ్చుచున్న నీచుఁ డేమి చేసెనో చూచితివా ? యీపుణ్యాత్ముఁడు రక్షించెను. దుర్జనుల సహవాసము కూడదని పెద్దలు చెప్పియుండలేదా ? యని యతని చర్యలఁ జెప్పి భాస్కరుని వినుతించినది.

పూఁబోఁడియు సమయోచితములగు పలుకులచే నాచెలువకు ధైర్యముగలుగఁ జేసినది. రాజపుత్రుండు తదీయ సతీత్వధర్మమునకును వివేకమునకును మిక్కిలి సంతసించెను. మఱియు నిప్పుడు తన్నెఱింగించినను గపటమే యనుకొనునని తలంచి మాఱుమాటాడక శ్రీశైలమున కరుగుచుఁ గొన్నిపయనములు వారి ననుసరించియే సాఁగించెను. ఒకచోఁ గాళులు పొక్కులెక్కి వెతఁజెందుచు నడువలేక నడుచుచున్న యొక వృద్ధురాలిం జూచి యతండు జాలిపడి యామెకుఁ జేయూతయిచ్చి మెల్లగాఁ నడిపించుచుఁ దీసికొనిపోయెను. దానంజేసి తుదముట్ట వారితోఁబోవుటకు వీలుపడినది కాదు.

విజయభాస్కరుండు శ్రీశైలము నకరిగి మహాశివరాత్రినాఁడు పాతాళగంగా ప్రవాహంబునఁ దీర్థంబులాడి మల్లికార్జున లింగమునభిషేకాద్యర్చనలఁ గావించి తాఁ దెచ్చిన రత్నములన్నియు నందుఁ గోటితీర్థప్రాంతమునందలి మంటపంబులోఁ గూర్చుండి సన్ధ్యానిష్ఠఁజేయుచున్న పరివ్రాజకబృందమునకుఁ బంచిపెట్టి వారియొద్దఁ గూర్చుండి సాయంకాలము వఱకుఁ దదీయసంభాషణామృతముఁ గ్రోలి శ్రోత్రానందముఁగావించుకొనియెను. ఆ కూటములో ధర్మములన్నిటిలో నేధర్మము త్తమమని యొకండు ప్రశ్న వేయఁ బరోపకారము భీతరక్షణము పరమోత్తమధర్మములని యందఱు నేకగ్రీవముగా బలికిరి. ఆధర్మమును గురించియే పెద్దలనేకులు విస్తరింపుచు ననేక పురాణేతిహాసంబుల నుపన్యసింపుచుండిరి. అట్టి సమయంబునఁ గోటితీర్థమున గుభాలుమను చప్పుడొకటి వినంబడినది. తోడనే ఆహా! యెవ్వరో దీనిలోఁబడినారు, పడినారను ధ్వని నలుమూలల వ్యాపించినది. ఆ రొద విని యావిరక్తులందఱు తటాలున లేచి యా బావి యొద్దకుఁ బోయి దుర్భర హృదయంబు వోలెఁ దయామయంబైయున్న యా నూతిలోనికి దొంగిచూడఁ దొడంగిరి. అప్పుడా రాజపుత్రుండు వడివడి జనుదెంచి (మరణ మకాలమున రాదు మహినెవ్వకిన్) అను మునుపటి పద్యమును జదువుచు యోగులెల్ల వెఱగంది చూచుచుండ గభాలున నయ్యంధకారకూపంబున నుఱికి యందు మునిగియున్న దేహం బట్టుకొని నీటి పైకిఁ దేల్చెను.

అంతలో మఱి కొందఱు పుణ్యాత్ములు త్రాళ్ళువైచుకొని దిగి వారిద్దరిని పైకిఁదీసిరి. అప్పుడందుఁ బడినది యొక యోగురాలుగా దెలిసికొని తద్వీరక్రియ కందఱు వెఱఁగుపడఁ జొచ్చిరి. అప్పుడా యోగురాలు కన్నులం దెఱచి హా పుత్రా! హా భాస్కరా? హా గుణనిధీ! హా దయాకరా! నీవనిన ట్లకాలమున మరణము రాదుగదా? అయ్యో! తండ్రీ! నీవు పరలోకగతుండవైతివని వినియు నీ కృపణప్రాణములు నన్ను వీడకున్నవి. నేను బ్రతికి యేమిచేయుదును? నాకు దిక్కెవ్వరు? సార్థకమేమి యని యూరక విలపింపఁజొచ్చినది.

ఆ పరివేదనము విని యందొక విరక్తుండు ముందఱికి వచ్చి అమ్మా! నీవు భాస్కరుని తల్లివని తెలిసికొంటిని. అప్పుణ్యాత్మునిఁ జంపించిన ద్రోహిని నేనే

సుమీ ! తత్పాపపరిహారమునకే రాజ్యము విడిచి విరక్తుండనై తీర్థాలు తిరుగుచుంటిని. ఏమి చేసినను నా హృదయపరితాపము చల్లారకున్నది. భవదీయ దయామృతము నాపైనించుక ప్రసరింపఁజేసితివేని చల్లాఱునేమో ! నా రాజ్యమంతయు నీకిచ్చివేసితిని. నీ యిష్టము వచ్చినట్లు దానిఁ బంచి పెట్టుకొనుము. నన్నే నీ కుమారునిఁగా భావించుకొను మని యనేక ప్రకారముల బ్రార్థించి యాతని శోకము నివృత్తిగావించెను. అప్పుడు భాస్కరుఁడు వారిరువురం గుఱుతుపట్టి సంతోషశోక విస్మయరసావేశ హృదయుండై పరమేశ్వరుని ఘటనావైచిత్ర్యమునుఁ బెక్కుగతులఁ గొనియాడుచుఁ అమ్మా ! విచారింపకుము. నేను నీపుత్రుండ భాస్కరుండ నన్నిట్లు దైవమే సంఘటించెనని పెద్దయెలుంగున నుచ్చరింపుచుండ నాయిల్లాలు దిగ్గునలేచి యేమేమీ ! నీవు నాముద్దులపట్టివి భాస్కరుండవే ! ఆహా ! యెట్టిమాట వినంబడినది. ఇది కల నామగదా. తండ్రీ ! నీవు సముద్రములో మునింగితివని వింటినే ? యది యసత్యమా యేమి ? యని యనేకప్రకారములఁ బలవరింపుచు నతనిం గుచ్చియెత్తి యక్కునం జేర్చుకొని శిరము మూర్కొని లాలింపుచు నానందసాగరమున మునిఁగినది. పిమ్మట యశస్కరుఁడు భాస్కరుని చేయిపట్టుకొని పుణ్యాత్మా ! యీ పాపమతి యెవ్వఁడో యెఱుంగుదువా ? వినుము

మ. కరుణాబంధురు ధైర్యమందిరు శుభాకారున్ సదాధారునిన్
బరమోదారుఁ బరాంగనావిముఖు నాపద్బాంధవు న్నిన్ను ని
ష్ఠురము ల్పెక్కువచించి దోషమతి వంచుంజంపఁగా బుద్ధిము
ష్కృయుఁడ స్మాదృశుఁడ ద్రోహుఁ డన్ ఖలుఁడనేగద్దుండనో భాస్కరా.

అని మఱియు మహాత్మా ! నీవు పరోపకారమునకై సముద్రంబునం బడి మునిఁగిపోయితివని మాదూతలు చెప్పిరి. అది యసత్యమాయేమి ? నీ వెట్లు బ్రతికి వచ్చితివి ? నీ వృత్తాంతముఁ జెప్పుమని యడిగిన భాస్కరుం డా రాజసత్తముని సర్వవృత్తమున కచ్చెరువందుచు దేవా ! సముద్రములో మునింగినను గిరినుండి పడినను వహ్నిఁ జొచ్చినను అకాలమున మృతిరాదుగదా ? అట్టి నిశ్చయజ్ఞానము గలిగియుండి నటో విచారమేలఁగలిగెదిని ఆపదలు సుఖములకును సుఖమాపదలకును నొక్కొక్కసారి కారణమగుచుండును. నా వృత్తాంతము చాలయున్నది. సావకాశముగాఁ దెలిపెదను. మిమ్మిందఱ గనుంగొంటి నింతియ పదివేలు. నాకతంబున నీవు రాజ్యవిరక్తుండవైతివని మిక్కిలి పరితపించుచుంటి. నే సుఖినైతి నింకఁ బోయి రాజ్యము జేసికొమ్మని పలికిన నానృపతిలకుం డిట్లనియె.

మహాత్మా ! నీ సుగుణంబులఁ గొనియాడ నాదిశేషుండు చాలఁడనిన నే నెంతవాఁడ ? ఇట్టి నిన్నూరక దండించిన నేను రాజ్యార్హుండ నెట్లగుదును ? నా రాజ్యము నీయదియేకాని నాదికాదు. నీవే యేలికొనుము. మఱియు నీవొక రాజపుత్రిని ఘోరులనుండి రక్షించితివఁట. ఆ చిన్నది నిన్నేకాని పెండ్లియాడనని శపథముఁ

జేసికొనియున్నదఁట. ఆ వార్త తరువాత నాకుఁ దెలియవచ్చినది. ఆ సతీతిలకముం బెండ్లియాడి రాజ్యము నీవు పాలించుకొనుము. ఇదియే నా ప్రార్థన యని యెంతయో ప్రతిమాలికొనియెను. కాని యతం డంగీకరింపలేదు.

అప్పుడు చారుమతి భాస్కరా! నీచే దొంగలవలన రక్షింపఁబడిన చిన్నది కలభాషిణి నిజము దెలిసికొని నిన్నేకాని పెండ్లియాడనని శపథము జేసికొనియున్నదఁట. ఇంతలో నీవు సముద్రములో మునిఁగితివని యారాజు మఱియొకనికిఁ బెండ్లి జేయఁ బ్రయత్నింపఁ సమ్మతింపక నారావల్కములఁ దాల్చి శ్రీశైలమునకుఁ బాఱిపోయివచ్చినది. దారిలో నన్నుఁ గలిసికొని తనవృత్తాంత మెఱిగిస నాకుఁ జెప్పినది. నా వృత్తాంతము సైతము దానికిఁ జెప్పితిని. ఒండొరులయవస్థ కిరువురము దుఃఖింపుచు నిచ్చటికిఁ జేరితిమి. నాఁటినుండియు నన్నువిడువక నాతోఁ దిరుగుచున్నది. నేఁటిసాయంకాలమున నెవ్వఁడో చిన్నవాఁడు యోగులకు రత్నములు బంచిపెట్టుచున్నాఁడని యెల్లరు జెప్పుకొనగావిని నీ వెనుకటిమాట జ్ఞాపకమువచ్చుటచే శోకమాపఁజాలక యాబాలికకు జెప్పకయేవచ్చి యాతీర్థములోఁబడితిని. ఆ చిన్నది కడుసత్తమురాలు పతివ్రత. నీవు దానిం బెండ్లియాడి సుఖింపుమని పలుకుచుండగనే కలభాషిణి యచ్చటికివచ్చి యామెం గౌఁగిలించుకొనుచు "అత్తా! ఆశ్చర్యములు వినంబడినవి యథార్థమేయగునా? నీవు నాతోఁజెప్పక యెట్లువచ్చితివి? నీకుమారుఁడు నిన్నుద్ధరించెనఁట. భాస్కరుఁడే? మదీయ హృదయజల భాస్కరుం డతండేనా?" యని యడిగినఁ జారుమతి గారవింపుచు నెదమసందిటం బట్టికొని కుడిసందిటఁ గుమారుం జేర్చుకొని యల్లన నిట్లనియె.

వత్సా! కలభాషిణి యిదియే సుమీ! నీనిమిత్త మెట్టివేషము ధరించెనో చూచితివా! ఏని నీవు పరిణయమాడవలయునని నను చుఁ గలభాషిణీ! వీఁడే నీభర్త. నీయదృష్టమే వీని నిట్లు కాపాడినది. నీవు ధన్యురాలవు. వీఁడు నిన్ను బెండ్లియాడఁ గలఁడని పలికినది. అప్పుడు కలభాషిణి లజ్జావదనయై బొటనవ్రేలు నేల వ్రాయుచుఁ బ్రహర్షసాగరమున మునింగి యభీష్టదేవతలఁ బ్రార్థింపుచుండెను. అమ్మా! యాచిన్నది తండ్రిమాట మన్నింపక స్వతంత్రించి యిల్లువిడిచి యొక్కరితవచ్చి దేశాటనముఁ జేయుచున్నదిగదా? ఇది సతీధర్మమేమో చెప్పుము. స్త్రీస్వభావ మెవ్వఁడు గ్రహింపఁగలఁడు? ఈయువతి యే యూహతో నిల్లువెడలినదో నీవు చెప్పగలవా? పరులు శంకింపకుందురా పరీక్షించి కాని పరిణయమాడుట కంగీకరింపనని రాజపుత్త్రుఁడు పలికిన విని యాకలికి యులికిపడుచు నిట్లనియె.

అత్తా! యీమెచిత్తంబన్యాయత్తంబు కాదని పావకుస్పృశించెదను. త్రికరణంబులచేత భాస్కరుఁడే పతియని తలంచియుంటి. ఇందులకు భాస్కరుఁడే సాక్షి. పరీక్షించియే చేసికొనవచ్చునని యించుక వెఱపు గదురఁబలికిన విని చారుమతి.

"వత్సా! యీరాచపట్టి దృఢవ్రతయనియే చెప్పఁగలను. పదిదినములనుండి నేను జూచుచుంటిని. సంతతము నీగుణములే యడుగుచుండును. నీరూపమే ప్రశంసించుచుండును. నీయౌదార్యమే కొనియాడుచుండును. అట్టియభిప్రాయము లేదేని యిన్ని యుడుమలు గుడువనేల? తండ్రి చెప్పిన వడువునం బెండ్లియాడి సుఖింపరాదా?" యని యెన్నియో చెప్పిన నవ్వుచు నతండు దారిలోఁ బరీక్షించిన విషయమంతయు రహస్యముగాఁ దల్లి కెఱింగించి పెండ్లియాడుట కంగీకరించెను.

పిమ్మట యశస్కరుండు మిగుల సంతోషింపుచుఁ బెండ్లిపెద్దయై యాక్షేత్రంబున మల్లికార్జునమహాదేవుండు సాక్షిగా వారికి వివాహముగావించెను. అతండు వివాహసమయమున వర్ణత్రయ ముచ్చరించునప్పుడు భాస్కరుఁడు విక్రమార్కుని మనుమఁడని విని యింతింతనరాని సంతసముఁ జెందుచు నెల్లరకుఁ దత్ప్రసిద్ధి వెల్లయగు నట్లు వాని సుగుణములన్నియు బలుమారు గైవారము గావించెను. భాస్కరుండా లోపలనే తల్లికిఁ బ్రభావతివృత్తాంత మెఱింగించె నట్టి సమయమున బూఁబోణి యా రహస్యమాలించియున్నది కావున నారాజపుత్త్రి కరమునున్న రత్నకంకణమెట్లో సంగ్రహించి తన వెనువెంటఁ దిరుగుచున్న మదనకేతునకిచ్చి యా రహస్యమంతయుఁ జెప్పి పో పొమ్ము. కలభాషిణికన్నఁ జక్కని చిన్నదానిం గూర్చితిగదా! నీ ఋణము దీర్చుకొంటి నేనును బోయి వత్తునని చెప్పి తా నెచ్చటికో పోయినది.

పిమ్మట యశస్కరుఁడు వారి దమ వీటికి రమ్మనియు రాజ్యమేలుకొమ్మనియు బ్రతిమాలికొనుటయు రాజపుత్త్రుండు దేవా! నాకు మీరాజ్యమందించుకయు నభిలాషలేదు. దైవానుగ్రహము గలిగిన మా తాతపీఠమే నే నధిష్ఠించెదను. అదియునుంగాక యిక్కలభాషిణి తన గ్రామమునకు రమ్మని వేఁడుకొనుచున్నది. తండ్రి రాజ్యమునకాయుపతియే కర్త్రియగుచున్నది. నా నిమిత్తమామె తత్కాలిని యైహికసుఖముల నేవగించి బోసరాలై తిరిగినది మీ రెఱింగినదేకదా? తొలుత మే మాపురమున కరిగి పిమ్మట మీ పట్టణమునకు వచ్చి విందుఁగారగింతుము. అట్లు చేయుట కాజ్ఞయిమ్మని సవినయపూర్వకముగాఁ బ్రార్థించి తదనుజ్ఞవడసి కతిపయ ప్రయాణముల భార్యయుఁ దల్లియు సేవింప జం[illegible]స్థపట్టణమున కరిగెను.

అందుఁ గలభాషిణినిగురించి ప్రజలు తండ్రియు నెట్లు చెప్పుకొనుచున్నారో యని తొలుతఁ దస్మెఱింగింపక రాజపుత్రుఁడు వారితో గూడ నౌకాసత్రమునఁ బసఁజేసెను. ఆ సత్రమున పలుదేశములనుండి వచ్చి పోవు వారికి నివసించుటకుఁ భుజించుటకును దగిన సదుపాయములు గలిగియున్నవి. అందు [illegible] వివాహములు, [illegible] సంతర్పణములు, [illegible] సమారాధనములు, [illegible] ఉత్సవములు, [illegible] నృత్యగాన ప్రసక్తియు మహోత్సవములు [illegible] జరుగుచుండును. అందాకర్ణించినఁ బలు దేశముల నారలు [illegible]చుండును. పట్టణములోని

రహస్యము లన్నియు సందుఁ దెల్లముగాక మానవు వీఁటిలో నేదియైన వింతపని ర్యాత్రి జరిగినదో లేదో తెల్లవాఱక మున్నె యా స్థలమలో వ్యాపించి యుండును.

ఆ రాజపుత్రుఁడా స్థలములో విచిత్ర చారిత్రము లాకర్ణింపుచు వింతలం జూచుచు నలుమూలలు దిరుగుచుండ నొక దండ గూర్చుండి యాత్మీయకథానుగుణమైన మాటల బాటసారులు కొందఱిట్లు సంభాషించుకొనిరి.

విదేశీయుఁడు — బ్రాహ్మణుఁడా ! మీ దేశగ్రామము ?

బ్రాహ్మణుఁడు — మాది యుజ్జయిని.

విదే — ఉజ్జయిని యన సాహసవిక్రమార్కుని పట్టణము గాదా ?

బ్రాహ్మ — అవును.

విదేశీ — అమ్మహారాజు కుశలియై యున్నవాఁడా ?

బ్రాహ్మ — అతం డుండిన మాకీకర్మ మేమి ? స్వర్గస్థుఁడయ్యెను.

విదే — శివశివా ! యెంతమాట వింటిమి. ఆహా ! అమ్మహారాజు వితరణాది సుగుణంబుల ననంతుఁడైనఁ గొనియాడఁ గలఁడా? మా దేశనతని వాడుక యెక్కుడుగా వ్యాపించి యున్నది.

బ్రా — మీ దే దేశము ?

విదే — దక్షిణాది. అనంతశయనము.

బ్రా — మీ దేశ మెుక్కటియేనా ? చతురంబోధిపరీతం బగు ధరాతలం బంతయు నతని వాడుక వ్యాపించియున్నది గదా ?

విదే — ఆయనకు సంతానమున్నదియా ?

బ్రా — పాలసముద్రములో హాలాహలము పుట్టినట్లతనికిఁ గీర్తికేతుండను కుమారుం డుదయించె. వాని నపకీర్తికేతుండనియే చెప్పఁదగినది. ఆ పాపాత్ముఁడే మమ్మిట్లు బాధింపుచున్నాఁడు.

తండ్రి యనంతరము సింహాసన మెక్కి తండ్రి చేసిన దానధర్మము లన్నియు మానిపించి తండ్రి నాక్షేపించుచు సత్పురుషులు వారిచ్చిన యగ్రహారములు లన్నిలం గట్టెను. దేవక్షేత్రముల లాగికొనియెను. స్తోత్రముఁ జేసినవా యాచించుట యపరాధమని యస్థలఁ జెఱసాలఁ బెట్టించెను. ఇంతకన్నఁ బాపమేమి యున్నది ?

విదే — ఓహో ! అతం డంత పుణ్యాత్ముఁడా ? తపస్విత ?

బ్రా — సతీసుత రత్నములు తన చిత్తమునకు వ్యతిరేకముగా దానధర్మములు చేసిరని వారి నిష్కరణ మరణమునకుఁ బంపి చంపించె. ఇంతకన్నఁ బ్రమాదం బెందైనం గలదా ?

విదేశీ — హరహరా! యెంత దారుణము? ఎంత దారుణము? తరువాత?

బ్రా— తరువాత వానికిఁ దగిన ప్రాయశ్చిత్త మైనది లేంది. దైవము లేఁదా యేమి ?

విదేశీ — ఎట్టెట్టు వక్కాణింపుము.

బ్రా— వినుండు. పిమ్మట నతఁడు దుష్కర్మఫలము యగు [illegible] పెండ్లియాడి యందాత్మసదృశుండగు పుత్రు నొక్కని గనియెను.

విదేశీ— తరువాత ?

బ్రా— ఈ పట్టణరాజు తన పుత్రిక కలభాషిణిని నితనికి [illegible] ప్రాయమునఁ గుమారుండు చిన్నవాఁడైనను రాజ్యలోభంబునం జేసి సమ్మతించి సత్పుత్రికసుగా నిప్పటికిఁ దరలివచ్చెను.

విదేశీ— ఆ రాజునకు పురుష సంతానము లేదా యేమి ?

బ్రా— లేదు లేదు. ఆ చిన్నది యొక్కరితియే.

విదేశీ— తరువాత ?

బ్రా— ఆ కలభాషిణి యేమికారణముననో [illegible] బూర్వమే యెక్కడికో వెళ్ళిపోయినదఁట.

విదేశీ— కారణమేమి ?

బ్రా— అందులకుఁ గారణమా! స్త్రీల చర్యలు మీరెరుంగనివా యేమి ? మనవాఁడే యొక బ్రాహ్మణ కుమారుని దాసీముఖముగా సంబంధము గలుపుకొని లేవనెత్తికొని పోయెను. స్త్రీలకు పరపురుష సంగమకన్న నానందము మఱియొకటి లేదుగదా ?

మఱియొకఁడు — [illegible] దోషములేలఁ గట్టికొనియెదవు ? కలభాషిణి మహాపతివ్రత. [illegible] మొదట నిశ్చయించిన పతి మృతుం డయ్యెనని విని విచారింపుచుఁ దండ్రి పునర్వివాహముఁ జేయుటకు నిశ్చయింపఁగా సంచరింపక విరక్తితో వెళ్ళినది. ఇదియే నిజము.

ఒకఁడు — చాలు చాలు. నీ వేమి యెరుంగుదువు ? వాని పేరు [illegible] కేతసుఁడు. వాఁడు నాతోఁ జెప్పియే యరిగెను. వానికొఱకు వాని వారలు విచారింపుచున్నారు చూచిరమ్ము.

విదేశీ— పోనిండు యెట్లయిన నేమి. తరువాత నేమిజరిగినది ?

బ్రా— కుమారి [illegible] చింతింపుచుండ [illegible] కేతుండు దనకైన మయశపుత్రొక్కనిమిచ్చు కొన్నని [illegible].

విదే— [illegible]
[illegible]

బ్రా — చంద్రగుప్తుఁడు మొదట నల్లుని జూచినప్పుడే వరహీనమని సమ్మతింపలేదట. పిమ్మట నట్టు జరిగినదా ? వరహీన కారణము నిరూపించి యందలి నష్టమీయనని చంద్రగుప్తుఁడు ప్రత్యుత్తర మొసంగెను తన్మూలమున నిరువురకు విరోధము జనించినది.

విదే — తరువాత తరువాత ?

బ్రా — తరువాత నా విరోధము ప్రబలుటచేఁ జతురంగబలములతో నిరువురకు గొప్ప యుద్ధము జరిగినది.

విదే — (నవ్వుచు) పెండ్లికూతురు పారిపోయినను వీరి కలహము లడఁగ లేదా ? తుదకెవ్వరు గెల్చిరి ?

బ్రా — చంద్రగుప్తుడు గిరికేతుని సంగరరంగమున నోడించి సపుత్రకముగ బంధీగృహంబునం బెట్టించి యతని రాజ్యము లాగికొనియెను.

విదే — సాధు సాధు. సాధుజనుల బాధించిన పాప మూరక పోవునా ? పిమ్మట ?

బ్రా — పిమ్మట నేమి యున్నది. ఆ రాజ్యమునకు జంద్రగుప్తుడే ప్రభువయ్యెను. కావున మా యగ్రహారములకు నిర్ణయించిన పన్నులు దీసివేయుమని ప్రార్థించుటకై వచ్చితి నిదియే వృత్తాంతము.

విదే — అన్నన్నా : విక్రమార్కుని రాజ్యమున కెన్నిపాట్లు వచ్చినవి. అతని పుణ్యమైనను గాచినది కాదే ? కుపుత్రునిచేఁ గులమిట్లే చెడిపోయెను. అని మాటలాడికొనిరి.

ఆ సంవాదమంతయు భాస్కరుఁడు విని విస్మయ చింతాసంతాపములు స్వాంత ముత్తలపెట్ట అయ్యో ! మా తండ్రిని తమ్ముని జెఱబెట్టినఁ జంద్రగుప్తుఁడు నాకు శత్రుఁడుగాక మిత్రుఁడా ? అడవియందుంగాక [illegible] దతనియొద్ద కల్లుఁ[illegible] పోయి బాంధవ్యం[illegible]జూపిన సమమోదించునా ? [illegible] మజియు [illegible] చలించిపో యుండును. నాకంతయేల వచ్చినది ? అతండే నా యొద్దకువచ్చి [illegible] మాలుకొనునట్లు చేయనుచితము. నాకు జంద్రావలోకుంరను [illegible] యుద్ధమున ద్రోచ్చుదు. కానున్నను మదీయ [illegible] నీ రాజు [illegible] లేనా ? అని తలంచుచు స్మరణమభినయించుకొని ఆహా నా ప్రియురాలు [illegible] మాట మఱచిపోయితినిగదా ! అంత [illegible] పిపీ [illegible] రక్షించి బాలు. అన్నా ! అన్నాశీక [illegible] వంటిపే వదనమిచ్చి [illegible] మఱచిపోయితిని. నేను కృతఘ్నుండను. అప్పటి [illegible] తెలిసినది. కంకణ ప్రభావమునఁ [illegible]దా.

అంత మఱపు వచ్చినదేమి ! (చేతులు [illegible]) [illegible] మెమ్రిపోయినది. యెప్పుడు పోయినదో [illegible] లేదని ? పాపము మా తల్లియనఁ

గలభాషిణియైనఁ దీసిరేమో వారికి దాని వృత్తాంతముఁ జెప్పియుంటినికాదా. అని తలంచి సత్వరముగా దసగదిలోని కరిగి భార్యను దల్లిని నాచేతి కంకణము దీసిరా యని యడిగిన వారేమియు నెఱుఁగమని యుత్తరముఁ జెప్పిరి.

అప్పు డతం డేమియుం గోచర యున్న తతతో హేమప్రభను గుఱించి పలుతెఱంగులఁ జింతించుచు స్వతము విగిచి సాయంకాలముదనుక నూరెల్ల గ్రుమ్మరుచు సంచరించుచుం డటుపు నందు నాఁడు పండుకొన్న పాడుదేవాలయము గనంబడినది. చీఁకటిగా నున్నను యుపది యుతంగా బోలె యావరణలోనికింబోయి నలు మూలలు విమర్శించుచున్నంత నా ప్రాంతమందు స్త్రీ పురుషుల సంవాద మిట్లు వినబడినది

స్త్రీ — ప్రాణప్రియుఁడా! నా మనోహరుఁ డేడీ? నన్ని చీకటిలో నీ పాడుగుడికిం దీసికొని వచ్చితి వేమిటికి?

పురు — కొమ్మా! నీ మనోహరుండు పరలోకగతుం డయ్యెనని వింటి. ఆ మాట నీకు నుడువఁజాలక యిక్కడికిఁ దీసికొనివచ్చితిని.

స్త్రీ — ఏమంటివి? మదీయ హృదయభాస్కరుండు భాస్కరుం డస్తమించెనా? హా! మనోహరా! హా! సుగుణాకర! హా! దయాసాగర! వెంటనే వత్తునని చెప్పిపోయితివే? ఇంత యక్కటికము లేకపోవలయునా? అయ్యో! నీ యనురాగ మెట్లు మఱచిపోదును. నీవుపోయిన లోకమెద్దియో చెప్పుము. సత్వరముగ వచ్చి కలసికొందును అని విచారింపఁ జొచ్చినది.

పురు — నారీమణీ! ఊరక వగచెదవేల? వగపున చచ్చినవారు వత్తురా? ఊరడిల్లు మూరడిల్లుము.

స్త్రీ — ఏమిచూచుకొని యూరడిల్లెదను? నాకు గతి యెద్ది? కర్తవ్య మేమి?

పురు — నేనుండ నీకుఁ గొఱంతయేల? నన్నుఁ జూచుకొనియే ధైర్యము వహించి యుండుము. నీకుఁ గతి నేనే.

స్త్రీ — నీ వలన నాకుఁ బ్రయోజనమేమి?

పురు — నీకేమి కావలయునో యదియెల్ల నేను సవరించగలను. నాకంటె నతం డధికుండనుకొంటివా యేమి?

స్త్రీ — (కనులెఱ్ఱఁజేసి) పాపాత్మా! ఏమి సవరింతువు?

పురు — నీకేది యభీష్టమో యదియే.

స్త్రీ — దుఃఖార్తురాల నగుట నింతవఱకు సైరించితిని. ప్రల్లదము లాడకుము.

పురు — దుఃఖోపశమనములగు పలుకుల కులికెదవేల ? నన్నుఁ గెంగ్లి యాఁడువని పలికినఁ గోపపడెదవా యేమి ?

స్త్రీ — (పెదమోముతో) సీ! మూర్ఖ! నా చిత్తవృత్తి నెఱుంగక మాటాడు చుంటివి ?

పురు — నీవు కామాకులచిత్తవైతివని యెఱిఁగియు నట్లనుచుంటి తదుపశమన వాక్యములఁ దప్పని యెంచెదవేల ?

స్త్రీ — చాలు చాలు. దాపునకు రాకుము. దూరముగా బొమ్ము.

పురు — (మోహావేశముతో) బోఁటీ! నన్నేమిటికి వేపెదవు? మదనుండు పసనిడిన యసిదమున నా యెడద నఱుకుచున్నాఁడు. నీ యధరామృత మిచ్చి నన్ను బ్రతికింపుము (అని కౌఁగిలింపఁబోవుచున్నాఁడు.)

స్త్రీ — హా! దురాత్మా! నన్నట్లు కపటమునఁ దీసికొని వచ్చి వంచింతువే? హా! వెల్పులారా! హా! భాస్కరా! హా! సుధాకరా! హా! పుణ్యాత్ములారా! నన్నొకఁడు నీచుఁడు బాధింపుచున్న వాఁడు. రక్షింపరే యని పెద్దయెలుంగున మొఱ పెట్టినది.

వారి సంవాద మాలింపుచున్న భాస్కరుఁ డప్పుడు అబలా! వెఱవకుము. నే నిదిగో వచ్చుచున్నవాఁడనని పలుకుచు వడిగా నచ్చటికిఁ బోయెను. ఆ ధ్వని విని యా పురుషుఁడు పాఱిపోయెను. కనకమణి భూషా విశేషరుచి నిచయంబుల మిరుమిట్లు గొలుపుచు నా చీకటిలో మెఱయుచున్న యా చిన్నదానిని జూచి భాస్కరుండు వెరగుపడుచుఁ బడఁతీ నీ వెవ్వతెవు ? ఈ చీకటిలో నిచ్చట కెట్లు వచ్చితివి? నీ వృత్తాంతము చెప్పుమని యడిగిన నమ్మగువ తత్కంఠ ధ్వని గురుతుపట్టి భాస్కరుఁడను సందియముతో నార్యా! నా వృత్తాంతము చాలా గలదు. సావకాశముగా జెప్పెద. నీవుమదీయ శోకాంధకారము వాయఁజేయ నరుదెంచిన భాస్కరుఁడవని తలంచెద. ముందుగా నీ వృత్తాంతమించుక చెప్పి శ్రోత్రానందముఁ గావింపుమని సానునయముగాఁ బ్రార్థించుటయు నా రాజపుత్రుం డిట్లనియె.

యువతీ! నీ మాట వ్యర్థమేలయగును నా పేరు భాస్కరుండే యందురు. నేనొక రాజపుత్రుండ. హేమప్రభయను విద్యాధరిం బరిణయంబై యాయింతి యిచ్చిన కంకణము పాఱవేసికొని తత్సమాగమ మసంభావ్యమగుటచే నున్మాదముఁ జెంది యీ చీఁకటిలో నిచ్చటికి వచ్చితిని. నా రత్న కంకణ మెందుఁ బడినదో తెలియదు. అది నీ కెందు దొరకెనేని నా కిమ్ము. అని విచారింపఁ దొడంగెను.

అప్పుడా చిన్నది హా! మనోహరా! హా! పురుషప్రవరా! యని పలుకుచు నతని కంఠము బిగ్గఁ గౌఁగిలించుకొన్నది. అత్తఱి రాజపుత్రుఁడు కోపించుచు, సీ! యీయాఁడు జాతికి వివేకమింతయు నుండదుగదా! కామాసక్తునిగా దలఁచి యీ చిన్నది నన్నుఁ గౌఁగిలించుకొన్నది నా చిత్తశుద్ధి యెఱుంగదు. బుద్ధిఁజెప్పవలయును.

తలంచుచుఁ 'గోపన్నా! పరపురుషుల నిట్లంటవచ్చునా? దురితముగాదా? నీవు పుత్రము రాలవని తలఁచి వచ్చితివి కాదే?' యనుటయు నవ్వుచు నా జవ్వని యిట్లనియె.

ప్రాణేశ్వరా! నన్నన్యగా దలంచుచుంటివా? కాను కాను. నీ దాసురాలను హేమప్రభను; [illegible] మిమ్ము గలిసితినని పలుకఁగా, ఏమేమీ! నీవు హేమప్రభవే? ఎట్లు వచ్చితివి! అహో! యేమి చిత్రము! ఏమి చిత్రము! నాకీ చీఁకటిలో నిచ్చటికి వచ్చుటకు బుద్ధి పుట్టించినవాఁడు పరమేశ్వరుఁడు కాఁడా? అయ్యారే! యెంత చోద్యము అని [illegible] గాఢముగాఁ గౌఁగిలించుకొన్న. నీ విచ్చటికి వచ్చిన విధం బభివర్ణింపు మనుటయు నా కలకంఠి యిట్లనియె. నాథా! మీ రరిగిన పిదపఁ బది దినములలో గడిపితిని పిమ్మట క్షణమొక యుగముగాఁ దోఁచినది. మీ మాటలఁ దలంచుకొనుచు మీ క్రీడలే యెంచుకొనుచు మీ చర్యలే చెప్పుకొనుచు మఱికొన్ని దినములు గడిపితిని. మీరు వత్తునన్న గడువు దాటిన [illegible] నిరీక్షింపుచుంటిని. అట్లుండఁగా నొక బ్రాహ్మణ కుమారుఁ డొకఁడు మా యుద్యానవనములో నా చెలికత్తెలకుఁ గనంబడెను. వారలు వాని జూచి యెవ్వఁడవు? ఏమిటికి వచ్చితివని వాం డ్రడిగిరి. నేను విజయభాస్కరుని మిత్రుఁడను. అతండు తన భార్య హేమప్రభను దీసికొని రమ్మని నన్నుఁ బంపెను. అందులకై వచ్చితినని చెప్పెనట. ఆ మాట విని యా బోటులు సంతోషముతో వచ్చి నాకా తెఱంగెఱింగించిరి. ఇంతింతనరాని సంతోషముతో నేను వానిని రప్పించి భోజన భాజనాది సత్కారము లపూర్వములుగాఁ జేసి సంతోషవిష్టుండై యున్నతఱి దాపున నిలువంబడి సఖులచే నీ వృత్తాంతం బడిగితిని.

మీరీ పట్టణములో నున్నారనియు, నన్ను దీసికొనుటకై తన్ను బంపిరనియు, నెన్నియో గురుతులు చెప్పి నా రత్న కంకణముఁ జూపెను. నేను యదార్థమని నమ్మి రెండుదినములతని నందాపి మిక్కిలి గౌరవింపుచు నేటి సాయంకాలము మీ దర్శన మగునని సంతోషముతోఁ జక్కఁగా నలంకరించుకొని యా మాయావితోఁ గూడ నా తటాకములో మునింగితిని. ఆ క్రూరుఁ డ్పనికిఁ జేరవలయునని నాతో జెప్పుటచే నిట్లు తలంచితిని. వచ్చినది మొదలు కాని చర్యలు వేరుగా నున్నవి నా ప్రాణవల్లభుం డేడి? యెందున్నాఁడు? చూపుమన నేనూరక తొందర సేయఁగ జీఁకటి పడువఱకు నిదిగో యిదిగో యని జరపి చివరకు స్వర్గస్థుం డయ్యెనని చెప్పుటయే కాక తన్ను బెండ్లి యాడుమని యడిగెను. తరువాయి మాటలు మీరు వింటిరిగదా. ఇంతలో దైవము మిమ్ముఁ దెచ్చెను ఇదియే నా వృత్తాంతము. వాఁడెవ్వఁడు? ఆ కంకణము వానికెట్లు వచ్చినదని యడిగిన నా రాజపుత్రుండు స్మృతి నభినయించుచు నిట్లనియె.

తెలిసినది తెలిసినది వాఁడీ యూరువాఁడే కలభాషిణినిఁబరించి తద్దాసీ మూలమున నా ప్రోయాలితోఁ శ్రీశైల ప్రయాణము గావించెను. దారిలోఁ గలభాషిణి నిల్లె బలాత్కారముగా బట్టికొని పోవఁగా నప్పుడు నేనే యడ్డు పడితిని పిమ్మట నీ కథ మా తల్లితోఁ జెప్పుచుండగా వినెను కాఁబోలు. నా కంకణ మెట్లు సంగ్రహించెనో,

ఆ మాట నేటి వఱకు నాకు జ్ఞాపకము రాలేదు. ఔరా ! దైవ మెట్టి సంఘటనలు గావింపుచుండెనో చూడుము. అని వెరఁగుపడుచు దాను సముద్ర మందిరము విడిచి నది మొదలు నాఁటివరకు జరిగిన కథ యంతయు హేమప్రభకుఁ దెలియజేసి కలభాషిణియుఁ దల్లియు నున్న సత్రమందిరమునకుఁ దీసికొనిపోయి వారికిం జూపెను.

కలభాషిణియు హేమప్రభయుఁ జూచుకొని యొండొరుల రూప రేఖా విలాసములకు విస్మయ మొందఁజొచ్చిరి. చారుమతి హేమప్రభను గాంచి మిగుల నానందించుచు నెక్కుడుగా గారవించినది. నాఁటిరేయి తమ తమ మాటలం జెప్పుకొనుచుఁ బరమానందముతో వారు సుఖముగా వెళ్ళించిరి. అమ్మరునాడు విజయభాస్కరుండు హేమప్రభతో యువతీ ! ఈ చంద్రగుప్తుండు మా తండ్రిని జెఱఁబెట్టెను. అతనితోఁ బోరు గావింపవలసియున్నది. ఇట్టి సమయమున మీరిందుండరాదు. సముద్ర మందిరమునకు బోయి యుండుడు. సంగరంబున విజయంబు గైకొని మిమ్ము వెండియుం బిలిపించెదనని పలికిన విని యిక్కలికి యిట్లనియె.

నాథా ! మీరతి ప్రయాసపడి జవరముఁ జేయనేల ? మీ దాయ చంద్రగుప్తుని బంధించి మీ పాదమూలమున నక్లేశముంబునం జేర్చునట్లు నేను నియమించెద వినుండు. మా మందిరములో గిరిమస్తక యనుసార్థక నామముగల రక్కసియున్నది. దానిని జూచిన దేవతలు సైతము వెఱచుచుందురు. అది మేము చెప్పినట్లు చేయుచుండును. దాని యునికి చేతంగదా మా యవ్వకు వేల్పులు దాసులైరి. అద్దానినిప్పుడు రప్పించెదను. అది నీ పంచినట్లు చేసి విజయము గావించెడిని. మనము తలపువ్వు వాడకుండ నిందే యుండవచ్చునని చెప్పి యతం డొడంబడిన పిమ్మట దానిం దీసికొనిరా నా విద్యాధరి సముద్ర మందిరమునకుం బోయెను.

ఆ లోపల భాస్కరుండు "కీర్తికేతుండు తనకుఁ దండ్రి యనియు నతని నపుత్రకముగాఁ దీసికొని వచ్చిఁ తప్పుచేసితివని పలుకుచు నా చెంత విడువలయు ననియు నొక రాయబారము నంపెను. చంద్రగుప్తుడా మాట విని యదసక్కేమ్ములాడుచు నిట్టి రాయబారము మఱియొక మారు పంపితివేని యపరాధముగా నెంచి శిక్షింతుము. ఇది మొదటి తప్పుగానెంచి మన్నించితిమని తిరుగ [illegible] నంపెను. అంతలో హేమప్రభ గిరిమస్తకం దీసికొని వచ్చి యతని యెదుటం [illegible]. దాని కరచరణాద్యవయవములు సామాన్యముగా నున్నవి. శిరమొకటియే గిరియంత [illegible]యున్నది. అది యా శిరముతో ప్రవేసినంత పర్వతములైనను నుగ్గయిపోవును. దాని పదనిగిలము పెనుగుహవలె నొప్పుచుండును. అట్టి రక్కసిం జూచి భాస్కరుండు విస్మయ సాధ్వసంబులు మనంబున నావిర్భవింప దానికిఁ జేయవలసిన కృత్యమిట్లు బోధించెను.

గిరిమస్తకా ! నీ యాకృతిఁ జూచినంత నెంతవారికిని స్వాంతమున భీతి కలుగక మానదు. నీవు ప్రజల జోలికిం బోక యెదుర్కొనిన వీరభటులనైనఁ జంపక పరిభవించుచుఁ జంద్రగుప్తుని బంధించి నా యొద్దకుఁ దీసికొని రావలయు నిదియే

నీ కృత్యమనుటయు నది వట్టిదని పలికి సంవర్త వారి వాహ గర్జాసన్నిభముగా నట్టహాసముఁ జేయుటయు నా ధ్వని విని ప్రజలెల్లరు మూర్ఛ మునిఁగి పెద్ద తడవునకుఁ దెప్పిరిల్లిరి. అప్పు డతం డయ్యో ! నీ విట్లు లోకోపకరముగ నుపకరము. వెఱపుగలుగచున్నది. నీ కంఠ ధ్వని ప్రళయ సమయ స్తనితమునకు మాఁదుమడుంగు లెక్కుడుగా నున్నది. కావున నోరు మెదల్పక నీ పనిఁగావించుకొని రమ్ము. పొమ్మని పలికిన నా రక్కసి యెక్కుడు జనంబున నరిగి తన్నుఁ జూచి ప్రజలెల్లఁజెల్లాచెదరై పాఱిపోవఁ జంద్రగుప్తుని కోట నవలీలం దాటి రాజమందిరములో నున్న యా నరేంద్రుంబట్టికొని పిడికిటం బెట్టి యడ్డమువచ్చిన వారి గొట్టుచుఁ బిమ్మట జెఱసాలనున్న కిరీటకేతుని నిగళంబులు విడఁగొట్టి నెత్తిపై వేఱొక దెసం బెట్టుకొని విజయభాస్కరుని పాదమూలమునం జేర్చినది.

అప్పుడు భాస్కరుండు చంద్రగుప్తుం జూచి రాజా ! నిన్న నేమేమో వీర ములు పలికితివఁట. ఇప్పుడేమనియెదవు ? మా తండ్రిని విడుతువే ? యనుటయు నా రాజు తలవంచుకొని యూరకొనియెను. పిమ్మటఁ గలభాషిణి వచ్చి తండ్రికి నమస్కరింపుచు జనకా ! యీయన మీ యల్లుఁడు సుమా ! తొలుత నన్ను దొంగల వలనఁ గాపాడిన మహాత్ముండితండే. దైవకృపచే నేని రాజపుత్రునే భర్తగాఁ బడసితినని యా వృత్తాంత మంతయుం జెప్పిన విని యా నృపతి యపరిమితానందముఁ జెందుచు నతనిం గౌఁగిలించుకొని మహాత్మా ! నిన్నెఱుంగక యవమాన పఱచిన తప్పుఁగావుము. నా కారీతినే సందేశముఁ బంపినచో నింత యేటికి వచ్చును ? ఇంతకు మత్పురాకృత సుకృతము ఫలించినది. నిన్నల్లునిగాఁ బడసితినని పెక్కు తెఱంగుల వినుతించెను. తరువాతఁ గిరీటకేతుండును విజయభాస్కరుని వాని తల్లిం జూచి యెఱింగి మిగుల నానందముఁ జెందుచుఁ దాసువారికి గావించిన యవమతికి సిగ్గుజెంది యేమియుం బలుకక స్తిమితుఁడై యున్న, విజయభాస్కరుండు తండ్రికినమస్కరింపుచు ప్రక్కనున్న తమ్ముని గౌఁగిచ్చిమెత్తి ఆ యిల్లు విడిచినది మొదలుకొని తుదవఱకు జరిగిన కథ యంతయు వారికెఱింగించెను. కిరీటకేతుండును దనకుఁబాస నిందింపఁ గొనుచుఁ బుత్రు చేయి పట్టుకొని తండ్రీ ! నీవే మా తండ్రి కీర్తిం నిలిపితివి. నేను మహాత్ముండ రాజ మ్మున కష్టపడితిని. ఇఁక నీవే యేలికొనుమని పలుకుచు దనపాదంబులంబడియున్న జాచుమతి లేవనెత్తి గౌరవించుచుననునయ వాక్యముంబే నాయింతి సంతాపము బాయ జేసెను. పిమ్మటఁ జంద్రగుప్తుఁడు మిగుల వైభవముతోఁ గలభాషిణికి భాస్కరునికిం బెండియుఁ బాణిగ్రహణ మహోత్సవము జరిగించెను. ఆ యుత్సవమునకుఁ జంద్రాపలోకుఁడు యశస్కరుఁడు చతురంగ బలపరివృతులైవచ్చి పరిచారకులవలె బస్సు చున పరిచారములు సేయఁదొడంగిరి.

ఆ యుత్సవ దినములలో నొకనాఁడు నిశిసమయంబున రాజపుత్రుఁ డిట్లనియె విప్ర మహాత్మా ! వల్లనాఁడు మా యింటబసఁజేసి మా చిన్నచిన్నఁ బోఁగొట్టుదలంచి

యాచిన్నదాని మాకప్పగించితివి. మావాండ్రు నీ మహిమం దెలిసికొనలేక నిన్నుఁ దల్లితో నూఁతిలోఁ బడ ద్రోసిరి. ఆ పాతకమునకు ఫలం బనుభవించుచున్నారు. ఇప్పుడే ప్రిపోయిరో తెలియదు నీవు విక్రమార్కుని మనుమఁడవని తరువాత వింటిమి. మా ప్రారబ్ధమిట్లున్నది. దిక్కుమాలినవాఁడనై తిరుగుచున్నాఁడనని విచారింపఁగా విని పరితపించుచు విజయభాస్కరుండు "బ్రతికియున్నచో మీవాండ్రఁదీసికొనివచ్చి యప్పగింతు. నీవు దుఃఖింపవలద"ని యోదార్చెను. ఆ యుత్సవానంతరము సుజయునికిఁ బోవుటకుఁ గీర్తికేతుఁడు తొందరపెట్టెను. గిరిమస్తక మస్తకముపై కొండపై నెక్కినట్లు చతురంగబలములు సామంతులు బంధువులునెక్కుటయు నది పెల్లగా నడువఁజొచ్చినది విజయభాస్కరుఁడట్లు దిగ్విజయముఁజేసి సకల బంధురాజ సహితుండై యుదపురి భార్యలతో సుజయునికిఁ బయనము సాగించుచు దారిలో నొక చోట విడిసి గిరిమస్తక సయ్యదవినంతయు వెలికివేయుమని యాజ్ఞాపించెను. ఆ రక్కసియు ముహూర్తకాలములో సయ్యరణ్యమంతయు నరికి ప్రోగులుపెట్టినది. పిమ్మట స్కంధంబులఁ బరీక్షఁ జేయించి యెక్కి చెట్టుమొదట సోపానములు గనంబడుటయు నా రాజపుత్రుఁడు కతిపయపరివార సహితుండై యాపాతాళమందిరమున కరిగెను. అందు శక్తిగుడిముంగిట బశువులవలెఁ గట్టబడియున్న నిగమశర్మయుఁ దల్లియు సోదరులుం గనంబడిరి.

రాజపుత్రుండు సామంతరాజులకుఁ దిగ్గృహ వృత్తాంతమంతయుం జెప్పి నిగమశర్మను సోదరులతోఁగూడ బంధవిముక్తులంగావించి తన్మైత్రితోఁగూర్చెను. పిమ్మట నా చోరులనెల్లఁ బట్టికొని బద్ధులంజేసి యందుగల ధనరాసులన్నియు గోనెలనెక్కించి గిరిమస్తకమస్తకముమీఁదఁబడవేసి పెండియుం బయనము గావించెను. రాజకుమారుఁడు గావించిన కృత్యములన్నియు వారెల్ల సద్వృత్తముగాఁ జెప్పుకొనుచుండిరి. అట్టి మహా వైభవముతో సుజయునికింబోయి శుభముహూర్తంబున నారాజపుత్రుండు పట్టాభిషిక్తుండై యశశ్చంద్రుఁడు చంద్రాపలోకుఁడు లోనగు రాజులఁ బెద్దకాలము దనయొద్ద నుంచుకొని తగు సత్కారములు గావించుచు వారి వారి నెలవుల కనిపెను. గిరిమస్తకయను రక్కసి కామరూపిణి కావున దాను దలంచినప్పుడువచ్చి కార్యములు నెరవేర్చి వెళ్ళుచుండవలయునని కోరికొని యప్పుడా సముద్రగృహమున కనిపెను. నాటం గోలె విక్రమార్కునికి భేతాళుండువోలె నారక్కసి విజయభాస్కరుండు తలంచినప్పుడువచ్చి కార్యములుసేసి యరుగుచుండునది. కలభాషిణియు హేమప్రభయుఁ దన కెప్పుడు సంతసము గలుఁగఁజేయఁ జాతుమతి నీతిబోధ సేయుచుండ విక్రమార్కునికన్న నెక్కుడు ధర్మముగా విజయభాస్కరుండు రాజ్యముఁ బాలింపుచుండెను.

ఓహో ! యప్పుడా గిరిమస్తక దంత మెప్పుడో రాపిడిచే నూతి [illegible] ముతలఁ బడిపోయినది. అటయే నీటిప్రవాహ మొరసినది. పూర్వమిది బాల పెద్దదిగా నుండునది. పోయిపోయి మన్నై యిప్పుడింత మాత్రము మిగిలినది. ఇదియే దీ.

వృత్తాంతము. కథా ప్రారంభముల [illegible] యను పలుకుచు [illegible] గనలి [illegible] కలిగెను.

[illegible]

సీ. [illegible]
[illegible]
[illegible]
[illegible]

[illegible] ! [illegible] ? [illegible] ? [illegible] రథమా ? [illegible] సూర్యకిరణములు [illegible] జూచి [illegible] అప్పటికి [illegible] యప్పలికిఁ బ్రాకినది. [illegible] మంచము శిరంబున నిడుకొని [illegible] టోవుచున్నట్లు కనంబడినది. దర్వ్యాంతము పక్కాణించి నాకానందముఁ గలుగఁ జేయుఁడని ప్రార్థించిన నాసిద్ధుండు దద్దయుఁ బ్రీతుండై మక్షిపభావమునఁ [illegible] దంతముఁ దెల్లముగా నాకలించుకొని తల యూచుచు నిట్లు చెప్పం దొడంగెను.

పు ష్ప హా సు ని క థ

గోపా ! వినుము గంగాతీరంబునఁ సింధు [illegible]రంబను నగరంబున ధనంజయుఁడను రాజు రాజ్యంబు సేయుచుండెను. ధర్మశీలుఁడగు నానృపాలునకుఁ గాలక్రమంబున సుందరకుం డను నందనుండును లలితయను తనూజయుం [illegible]. అమ్మహారాజొకనాఁడు పేరోలగంబున్న సమయంబునఁ బ్రతిహారి వచ్చి నమస్కరింపుచు దేవా ! గుహుండను పల్లెవాఁడు పదియేఁడులు ప్రాయముగల [illegible] నెత్తుకొని వచ్చి ద్వారంబున దేవదర్శనంబునకై వేచియున్నవాఁడు. [illegible] సెలవే ? యని యడిగిన నన్నరపతి శిరఃకంపమున నంగీకారమును సూచించిన [illegible] ద్వారపాలుం డరిగి వానిం దీసికొని వచ్చెను. గుహుండు రాజు నెదుటఁ [illegible] కుమారునిం దింపి నమస్కరించి పుత్రునిచేతఁగూడ దండము పెట్టించెను. [illegible] రేకులం దెగడు సోగకన్నులును నిండుచందురుం బురుడించు ముద్దుమొగం[illegible] [illegible] చెక్కులు వెడఁదయురము దీర్ఘబాహువులు సువర్ణచ్ఛాయయుం [illegible] [illegible] పుష్పగుచ్ఛ[illegible]దమతుమ్మెదలవలె ముంగురులు మోమునఁ [illegible] [illegible] [illegible]గింపవచ్చిన కంతుఁడో జయంతుఁడో యనంగ [illegible] [illegible] చిన్నవానిం గాంచి యానృపతి [illegible]

అయ్యారే ! యిట్టిపాపని మాయట్టి చక్రవర్తుల కులంబునం బుట్టింపక నికృష్ట కులంబునం బుట్టించిన పరమేష్ఠి దిట్టనం దప్పేమి ? ఇసిరో ! విధాత యెప్పుడు నసదృశకార్యంబులే చేయుచుండునని తలంచుచు నోరీ ! వీఁడు నీకొడుకే ? అని యడిగిన వాఁడు స్వామీ ! దేవరదాసుఁడు వీఁడు నాకొడుకే యని యుత్తరముఁ జెప్పెను.

అప్పు డప్పాపని దాపునకు రప్పించుకొని రాజు వాని బుగ్గల పల్లవ లేఖనిం బొడుచుచు నోరీ ! బాలకా ! నీపేరేమని యడిగిన వాఁడు నగుచుఁ బుష్పహాసుఁడని యుత్తరముఁ జెప్పిన విని యతం డోహో ! మంచి పేరే పెట్టిరి. వీని నవ్వే వీని పేరు చెప్పుచున్నదిగదా! అని మెచ్చుచు నోరీ ! గుహుండా ! నీవేమిపనికై వచ్చితి వని యడిగిన గుహుండు మెల్లనఁ దన తలపాగలో మడిచి యుంచిన రత్నకంకణ మొకటి పైకిఁదీసి చేసి ముందర నిడి యిట్లనియె.

క. గాలమిడ గండ నేఁడొక
మేలగు మీనంబు దొరకె నేమది గోయం
గ్రాలుచున్నది తదుదర
గోళంబున వలయమిది యతులంతరుచులన్.

స్వామీ ! యిది మాబోఁటివారు ధరింప నర్హములు కావని దేవరకుఁ గానుకగాఁ దీసికొనివచ్చితినని చెప్పెను. అప్పుడా యేలిక యాకంకణముఁ గైకొని త్రిప్పిచూచి యందలి విలాసమరసి పరికించి హా ! గంధర్వదత్తా ! హా ! సహోదరీరత్నమా ! నిన్నుఁ జూచి యెన్నిదినములైనదే. అయ్యో ! నీ సౌందర్యమంతయు నీటిపాలైనది కాఁబోలు. అక్కటా ! నీకాపుర మెంతలో మాయమైపోయినది. అయ్యారే ! నీ రాజ్యము గంధర్వనగర ప్రాయమైనదే యని శోకించుచుండ నర్మసఖుండు దేవముఖుండను బ్రాహ్మణుఁడు దేవా ! యిదియేమి ? యకారణముగా సోదరిం దలంచికొని విచారింపుచున్నారు. వగపు నిరర్థకమని యెఱుఁగరా ? యని యోదార్చిన రాజిట్లనియె.

వయస్యా ! ఇది మన గంధర్వదత్తకంకణము. ఈపల్లెవానికిఁ మత్స్యగర్భంబున దొరికినదఁట చూచితివా ? దీనిం బట్టిచూడ మనవారు గంగానదింబడి సమసిరని తలంచెద. నాఁటిరాత్రి వారు పుట్టిపైఁ బండుకొనిరని చెప్పినమాట విశ్వసింపఁదగియుండలేదు. అందేమి కాపట్యమున్నదో తెలియదు. [illegible] యల్పకాలములో విధి వలపట్టి మారుఁడు ప్రాణంబుల గావుపెట్టెను. మన లలిత [illegible] నప్పుడు తనకుఁ గోడలుగలిగినదని యని బ్రహ్మానందము నొందినది. [illegible] లలిత నిమ్మని [illegible] బంపి యతండు గన్నీరు దుడిచికొనుచు గుహున కిట్లనియె

నిషాదపతీ ! నీ వీవస్తువు దాచుకొనక తెచ్చి నాకిచ్చినందులకు [illegible]

సంతసించితిమి. నీకెద్దియేని యభీష్టముండిన వక్కాణింపుము గ్రస్సంకోచపడవలదు. నాగుహుండు సామీ! కోరికతోడనే మీ దర్శనమునకు వచ్చితినికాని మంచిసమయమైనదికాదు. నా యిచ్చిన వస్తువు దేవరకు విచారమేకాని, సంతోషము గలుఁగఁ జేసినదికాదు. మఱియొకప్పుడు దర్శనము కావింతు నిప్పటికి సెలవియ్యుండని వేఁడిన నవ్వుగమిజేఁ డిట్లనియె. ఓహో! యట్లనవలదు. నీ విచ్చిన కంకణము నాకు హృదయస్థానమైనది. అట్టి సంతోషము మరియొక చేదియుం గలుగఁజేయనేరదు. నీకామితము తెలుపుము సంశయింపకుమని పలికిన గుహుండు, సామీ! నాకీ కుఱ్ఱ వాఁడు లేకలేక కలిగెను. మిక్కిలి గారాబముగాఁ బెనుచుకొనుచున్నాను. వీఁడేది కోరినను దెచ్చి యిచ్చుచుంటి. నిప్పుడు నా కలవికాని కోరికలు కోరుచున్నాఁడు, ఎట్లు తీర్తును? వినుండు. తనకిప్పుడు గొప్పగొప్పచదువులు సెప్పింపుమని నిర్బంధించుచున్నాఁడు. అవి యేమియో నాకుఁ దెలియవు. చిన్నబడి గురువులు దనకుఁ బనికిరారట. దేవరవారి పాఠశాలలోఁ జదువుకొనునట. వీనికిఁ జదువు చెప్పింప దేవరం బ్రార్థింపుచున్నానని కోరిన నవ్వుచు నాభూపతి యోరీ! పల్లె పిల్లవాని కెట్టి కోరికలున్నవి! కానిమ్ము. వీని రూపమునకుఁ దగిన విద్య కావలసినదే; ఆవశ్యమట్లే చెప్పించెద. పాఠశాల కనుపుచుండుమని చెప్పి తన పుత్రునితో సమముగా వాఁడు కోరిన విద్య లన్నియుఁ జెప్పుఁడని యుపాధ్యాయుల పేర పత్రిక వ్రాసియిచ్చి యారాజు సభ చాలించి యంతఃపురమున కరిగెను.

గుహుండు పుత్రునితో నింటికిం జని మంచిముహూర్తము దెలిసికొని పుష్పహాసునిఁ బాఠశాల కనిపెను. అది మొదలు బాలకుండు ప్రతిదినము విడువక బడికిఁబోయి క్రమంబునఁ గావ్యనాటకాది గ్రంథముల తర్కవ్యాకరణాదిశాస్త్రములం జదివి సంగీతకళావైదుష్యము సంపాదించి యశ్వగజాందోళికారోహణక్రియావైదగ్ధ్యము గలిగి శస్త్రాస్త్ర విద్యాపరిశ్రమ యందెక్కుడుగాఁ బనిచేయుచుఁ బదులలో నన్నిటిలో నఖండపాండిత్యము సంపాదించి యసమాన ప్రజ్ఞాధురంధరుండయ్యెను. పుష్పహాసుని విద్యాగ్రహణ సామర్థ్యమునకు మనీషా కౌశల్యమునకు నుపాధ్యాయులు మిక్కిలి యక్కజపడఁజొచ్చిరి. రాజనందనుఁడగు సుందరకుఁడు పుష్పహాసునితో నన్ని విద్యలుం బాఠము జెప్పుకొనియెనుగాని యొక్కదానియందైన నించుకయుఁ బ్రవేశము గలిగినదికాదు.

ఇట్లుండ నొకనాఁడు ధనంజయనృపాలుం డేమిటికో రాజమార్గంబున నరుగుచుఁ దురంగమ మెక్కి యతివిచిత్రవేగ గమనంబున వచ్చుచున్న పుష్పహాసుం జూచి వెఱఁగుపడుచు నీ యశ్వికుండెవ్వఁడని పరిచారకు నడుగుటయు వాఁడు 'దేవరా! వీఁడు గంగయొడ్డుననున్న గుహుండను పల్లెవాని కొడుకు. వీని పేరు పుష్పహాసుఁడు. దేవరయే వీనికి విద్యఁజెప్పించుచున్నారు. మఱచితిరా?' యని చెప్పిన నప్పుడమిఱేఁడు స్మరణమభినయించుచు నోహో! వీఁడా? యెంత వాఁడయ్యెను! వీని కశ్వారోహణ

పందు మంచి నేర్పుకుదిరినది. ఇంతవఱకు వీఁడు మన బాతశాలలోఁ జదువు చున్నాఁడా ? మన చిరంజీవితో సహాధ్యాయిగా నున్నవాఁడు గాఁబోలు చిరంజీవి యిట్లు గుఱ్ఱమెక్కఁగలఁడా యని యడిగినఁ గింకరుఁడు దేవా ! యువరాజుగారు గుఱ్ఱ మెక్కఁగా మేము చూడలేదు. పుష్పహాసుఁడు తఱచుగఁ గనంబడుచుండును. వీని కింకఁ జాలవిద్యలలోఁ బ్రవీణత గలదని చెప్పుకొనియెదరని పలికిన విని రాజు సరే నీవు పోయి పుష్పహాసుని సుందరకుని వెంటనే సభకుఁ దీసికొనిరమ్మని యుపాధ్యాయు లతోఁ జెప్పుము పొమ్మని పలికి నగరికరిగెను.

రాజశాసనమువిని నాఁటిమధ్యాహ్న మపాధ్యాయులు శిష్యులు నిరువుర వెంటఁబెట్టికొని యోలగంబున కరిగిరి. ఆ దివసమునఁ బుత్రు విద్యాపరిశ్రమముఁ బరీక్షింపఁ దలంచి పెక్కండ్రఁ బండితుల రప్పించి మంత్రిసామంతహితపురోహిత వితతి సేవింప నిండు కొలువుండి యా భూపాలుండు పాఠశాలనుండి వచ్చిన కుమారుం గారవింపుచుఁ బుష్పహాసు నాదరింపుచు వారి నమస్కారంబులం గైకొని దీవించి యుచితాసనములఁ గూర్చుండఁజేసి తొలుతఁ గుమారునితో నిట్లనియె.

రాజు — వత్సా! నేను రాజకార్యవ్యగ్రతచే నీవిద్యాభ్యాసంగమును గుఱించి యించుకయు విమర్శింపనైతి. ఏయేవిద్యలం జదివితివి ? ఏయేవిద్యలందుఁ బ్రావీణ్యము గుదిరినది ? విశేషించి శస్త్రాస్త్రవిద్యలయందు గజాశ్వారోహణలయం దెక్కుడు పరిశ్రమము జేసితివా ?

పుత్రుఁడు — తండ్రీ ! నీయొద్ద సబద్ధము చెప్పనేల ఈ యుపాధ్యాయులు పల్లెపనియం దెక్కుడు పక్షపాతము గలిగి నాకుఁ దిన్నఁగావిద్యలం గఱపినారుకారు. దానంజేసి మీతోనేమని వక్కాణింతును.

ఉపాధ్యాయుఁడు — (భయముతో) ఏమి రాజపుత్రా ! అసత్యములాడు చున్నావు? నీయెడ మే మేమికపటముఁజేసితిమి? నీకంటె వాఁడెక్కుడువాఁడా? రాజా ! మేమిరువురకు సమముగానే చెప్పితిమి.

రాజు — సరే పోనిండు. వీని కేయేవిద్యలం గఱపితిరి ?

ఉపా — అన్నియుం జెప్పితిమి.

రాజు — పుష్పహాసా ! పెద్దవాఁడవైతివే. ఈ యుపాధ్యాయులు నీకు కోరిన విద్యలన్నియుం జెప్పిరా ?

పుష్ప — (లేచి నిలువంబడి) దేవర యనుగ్రహము గలిగియున్న గొలంత యేల గల్గెడిని ? దయతో గురువులన్నియుం జెప్పిరి. చదివితిమి.

రాజు — సుందరకుఁడు నీతో సమముగాఁ జదివెనా ?

పుష్ప — చదివిరి.

రాజు — గురువులు నీ యెడఁ బక్షపాతముఁ జేసిరని చెప్పుచున్నాడే మో?

పుష్ప— పట్టితి. దేవా! అది స్వకపోలకల్పన. నేనాయన కన్న నధికుండనా?

రాజు— మీ యిద్దఱ విద్యాపరిశ్రమము చూతము. శాస్త్రములలోఁ గొంచెము ప్రసంగముఁ జేయుఁడు.

పుష్ప— చిత్తము. ఏ శాస్త్రమునలోఁ బ్రసంగింతము.

రాజు— చిరంజీవి! నీ యభిప్రాయ మేమి? తర్కము యుక్తి యుక్తముగా నుండును. దానిలో నీవు ముందుగఁ బూర్వపక్షముఁ జేయుము.

పుత్తు— సీ! పాడుతర్కము దానిపేరు చెప్పిన నా కసహ్యము.

రాజు— పోనీ, వ్యాకరణమునఁ బ్రసంగింపఁ గలవా?

పుత్తు— సందేహ మేల?

రాజు— ఏదీ. చక్కఁగా ననువదించి పూర్వపక్షము చేయుము.

పుత్తు— సరే. పుష్పహాసా! నా యెదుటికిరా. "అత్తునకు సంధి బహుళము" అని చెప్పియున్నారుగదా? మేనత్త మేనయత్త యనినట్లే చింతాకు, చింతియాకు అని యేల చెప్పఁగూడదో చెప్పుము.

(అందఱు పకపక నవ్వుచున్నారు).

పుష్ప— మిత్రమా! బాలురు చదుకొనెడు తెలుఁగు వ్యాకరణము నడిగెద వేల? పాణినీయ వ్యాకరణమం దడుగుము. ఇది పరిహాసముకాదు.

సుందరకుఁడు— ఇది మాత్రము వ్యాకరణము కాదా యేమి? నా యిష్టమైనదానిలో నడిగెద, వానికి నీ యాజ్ఞ యేల? తెలిసినఁ జెప్పుము. లేకున్న రాదనుము.

పుష్ప— దీనిలో నేమియున్నది? బహుళ మనుటచేతనే చింతాకు, అను చోట వైకల్పికము లేదని తేలుచున్నది.

సుంద— బహుళ మనఁగా నేమి?

పుష్ప— ఒక్కొకచోటఁ గలిసి యొక్కొకచోటఁ గలియనప్పుడు బహుళ మని ప్రయోగింపబడును.

సుంద— అది కాదు. నీకు దాని యర్థమే తెలిసినది కాదు. రెండు విధములుగా వచ్చునదే బహుళము.

పుష్ప— (తెల్లపోయి సభవంకఁ జూచుచున్నాడు.)

రాజు— చాలు చాలు. నీ ప్రసంగము వినసొంపుగానే యున్నది. నీ వక్తృత్వము తెల్లమగుచున్నది. పరిహాసము మానుము.

పుత్తు— తండ్రీ! నేడు నా మది వేడుకగా లేదు. అందుచేతనే యిట్లు పరిహాసముగా మాటాడుచున్నాను.

రాజు— పోనీ. విద్యలమాట యటుండనిమ్ము. పుష్పహాసుం డెక్కినట్లు గుఱ్ఱ మెక్కి నడిపింపఁ గలవా ?

పుత్రు— అయ్యో। గుఱ్ఱమే యెక్కలేనా ? నాతో సమముగా నీ పల్లెవాఁ డెక్కగలడా ?

రాజు— ఎవఁడురా ! అక్కడ మన పెద్ద గుఱ్ఱమునకు జీనుగట్టి తీసుకొనిరా ?

పుత్రు— అబ్బ ! యీ కాలిలో నొప్పిలేకున్న నా ప్రజ్ఞఁజూపుదును గదా. బాబా ! యిప్పుడు వద్దు. మఱియొకప్పుడు చూతురుగాక. అప్పుడు సభ్యులు కిరుపుబ్బులాగునఁ దలలువంచుకొని నవ్వుచు రాజు చూచునేమో యని వెఱచుచుండిరి. పుష్పహాసుండును నాపుకొనలేక పక్కున నవ్వెను.

రాజపుత్రు— (కోపముతో) ఏమి నీ కండకావరము. ఏఁటిలో నీటికాకివలె మునుఁగుచుఁ జేపలంబట్టి బ్రతికెడు బెస్తవానికిఁ జదువుఁ జెప్పింపఁబట్టి గదా పోతరించి యట్లు నవ్వుట.

పుష్ప— (ఇంచుక యలుకతో) జాతము దైవాయత్తమైనది. దానిగుఱించి పలుమా రాక్షేపించినం బ్రయోజన మేమి ? పురుషకారమును గురించి మాటలాడ వలయు.

రాజు— (వారించుచు నుపాధ్యాయులం జూచి) దేశికోత్తములారా ! ఇంత కాలమునకు మా వానికి నేరిపిన విద్యయిదియా ?

ఉపా— దేవా ! మే మేమి చేయుదుము ? యువరాజుగారికి జదువు మనినఁ గోపము. ఊరకున్నఁ బరాకు. మందలించిన నభిమానము. గ్రహణశక్తి తక్కువ, యశ్రద్ధ పెద్దది. దబ్బరకు మేరలేదు చదువెట్లు వచ్చునో చెప్పుఁడు.

రాజు — చాలు చాలు మంచివిద్యనేర్పితిరి. అందఱుం బోవచ్చునని పలికి లజ్జావిషాదమేదురహృదయుండై లేచి నృపతి యరుగుచుండ సుందరకుండు బాబా ! యీ పుష్పహాసుఁడు మన రాజ్యము లాగికొని తానే యేలుకొనియెదనని యందరితోఁ జెప్పుచున్నాఁడట వింటిరా ? యని చెప్పిన, సీ ! సిగ్గులేక ప్రేలెదవు. నీవంటి పరమ నిర్భాగ్యుఁడు క్షత్రియ వంశంబునం బుట్టిన తరువాత నెవ్వరేమి చేసినం జేయఁ గలరు. పోపొమ్మని పలికి లోపలికి పోయెను. పుష్పహాసుం డింటికిం బోయి యా సభావిశేషము లన్నియుం దండ్రి కెఱింగించెను. రాజపుత్రుఁడు వానియందు బద్ధ మత్సరుండై యున్నవాఁడని యెఱింగి గుహుఁడు నాఁటంగోలెఁ బాఠశాలకుఁ బోవల దని కుమారునికిం జెప్పెను.

మఱి యొకనాఁడు దైవవశంబున రెండవ కంఠాభరణముగూడ మునుపటివలె గుహునకు మత్స్యగర్భంబునం దొరికినది. దానిం గొడుకున కిచ్చి నాయనా ! దీనిం

దీసికొనిపోయి ప్రియుం తఁ జూపుచు పద్మాక్షపదాస చక్రాంగా స్వయంభుస కిచ్చిరమ్ము పొమ్మని పంచినఁ బుష్పహాసుండు తొంటి నాఁటి సాయంకాలమునఁ జక్కఁగా నలంకరించుకొని యా కుంతలపురం బాసి కోటలోనికి బోయెను. అప్పుడు బుల్బులకుం జిలి క్రంపై యుండుటఁ దన్నరుసందుటఁ గొంత ముఫ్ఫలిలిం జని మసస్సుల్లాసాన సరయుచుండ లలిత సఖురాలు తిలక యను కలికి యచ్చటి కేమిటికో వచ్చినం జూచి బోఁటి! నేఁడు రాజనస్థానం బెవ్వరును లేరేమి? ఒడయం డెందున్నాఁడని సది నరపతి వేఁటకై యడవికిం జనియె. దానం జేసి యోలగంబు శూన్యంబై యున్నదని చెప్పి నీ వెవ్వం డవు? ఏమిపనికై వచ్చితి? వని యడిగినఁ బుష్పహాసుండు తన కులశీలనామంబు లెఱింగించి దానికి వెనుక మేమొక కడియం బిచ్చితిమి. రెండవదియు దొరకుటచే సదియుం దెచ్చితి. దాని నిచ్చుటకై పరివృఢు నడిగితినని చెప్పెను.

ఆ మాట విని యా బోఁటి యోహో! అదియా? తెలిసినది. నిలు నిలు మది మా రాజపుత్రితి ధరించియున్నది. రెండవదానికొరకు వేడుకపడుచున్నది. అమెతోఁ జెప్పివచ్చెదనని పోయి యంతలో మఱలవచ్చి ఓయీ! భర్తృదారిక నిన్నా కడియ మంతఃపురమునకుఁ దీసికొని రమ్మన్నది. వత్తువే యనుటయు నతండు సంశయించుచు నిప్పుడు రాను. నేఁడు వచ్చినతరువాత మఱలఁ దీసికొనివచ్చెద. పోయివత్తునని రెండడుగు లిడినఁ దిలక యడ్డము నిలిచి పోవలదు. పోవలదు వెఱవకుము. మతెవ్వరు నందులేరు. ఇమ్మందనంబు దాల్పి సమ్మగువ మిగుల వేడుక పడుచున్నది. పదపద మని త్రోసినది.

లలితకథ

అతం డడుగులు తడఁబడ నప్పడతివెంట మెల్లఁగాఁ గక్ష్యాంతరమ్ములు గడచి రాజపుత్రిక వసించియున్న శుద్ధాంతమున కరిగెను. నాఁడు దైవికముగాఁ బెలిక త్తియ లందఱు తల యొకచ పనిమీఁదం బోయిరి. లలిత యొక్కరితియే చంద్ర కాంత శిలావేదికపయిం గూర్చుచుండి వీణాగాన పరిశ్రమ చేయుచున్నది. అప్పుడు తిలక వానిని ద్వారదేశమున నిలువంబెట్టి లోపలికిఁబోయి లలితా! ఆ చిన్నవాఁడు వచ్చి యున్నవాఁడు; కడియము పుచ్చుకొననా? వానినిఁ దీసికొని రానా? యని యడిగిన నప్పడఁతి వాఁడేల? కంకణమే తెమ్మనిచెప్పినది. తిలక యా వయసువాని చెలువ మా లలనకుఁ జూపింపఁ దలచి పొలంతీ! యా మెరవరి కడియము నా చేయిఁ దడ. తానే నీచేతఁ గూర్చుననుచున్నాఁ డేమనియెద? వసఁ దద్వసులోభంబుఁ జేసి వానిమ్ము. పల్లె వాఁడునుగదా! రమ్మనుమ మని పలికినది. అప్పడఁతి పుష్పపుష్పహాసు నా మాటలు చింతకుం దిసికొనిపోయినది. అప్పిట్టోకి పెటి యమ్మలాటుతో నా పన్నె వానిం జూచి: అమ్మ నేఁజెల్ల! వీఁడెక్కడి పల్లెవాఁడే వీని రూపము త్రిభువనాసేచకంబై యున్నదిగదా! యని విస్మయ సాగరంబున మునుఁగుచు నాత్మగతంబున—

ఉ. చెక్కులనిగ్గునెన్నుదురు • చెల్వు గనుంగవతీరు మోము మి
న్నక్కడదనంబు జానుగుల • నౌరు భుజంబుల సోయగంబుమై
చక్కఁ బొకప్పు పేమరము • సుందరమెన్న వశంబె? బ్రహ్మకై
మ్మక్కు: యముంధటిలలన • యైన వరింపదె? వీని జూచినన్.

అయ్యారే! వీనిం గాంచనగర్భుఁడు సత్కులసంజాతుం గావించినట్లఁ గాంచనంబునకుఁ బరిమళం బిచ్చినట్లుండునుగదా? యని వెరఁగందుచుఁ దిలకా! నీవు చెప్పిన యతం డీతండే? యని యడిగినది సఖి! వీని ప్రఖ్యాతి నీవెఱుఁగవు నాఁబోలు మన సుందరకునితోఁ జదువుకొని సకలవిద్యలయం దసమానుండని మొన్న రాజసభలో బిరుదము వహించినాఁడు. మీ యన్నగారే యోడిపోయిరి. ఈతండు గౌరవనీయుఁ డని పలికిన నక్కలికి స్మృతి నభినయించుచు నగు నగు. వింటి నా ప్రఖ్యాతుం డీతండేనా? యా గద్దియపైఁ గూర్చుండుమనుము. అని మదనశరంబుల కగ్గంబైవడెందముతో వానియందమూరక చూచుచుండెను. పుష్పహాసుండును లోకాతిశయ సౌందర్యంబునఁ బొలుపొందు నయ్యిందువదనంగాంచి పంచశర విద్ధహృదయుండై మోహాతిరేకంబున నొడలెఱుంగక యుట్టిచూచుచుఁ దనచూపులఁ దదీయ విలోకనశృంఖలంబులకుం దగిలికొనఁ జేసెను.

ఇద్దఱు పెద్దతడ విట్లొండొరులఁ గనుంగొనుచుఁ జిత్తరువుల కరణిఁ గిపల కుండుటయుం జూచి తిలక పలకరించుచు ననఘా! నీవీ గద్దియం గూర్చుండుము. నీ కీ శుద్ధాంత నిశాంత చిత్రప్రతిమ లంత వింత గలుఁగజేయుచున్నవియా యేమి? విస్మయముతోఁ జూచుచుంటివని పలికిన నతండు దనచూపుని మఱలించుకొని యా పీఠంబునం గూర్చుండి, లలనా! యగునగు నే నింతకుముం దింత వింత ప్రతిమలఁ జూచి యెఱుంగ. వీనిసోయగ మప్రతిమానముగదా! యని పలికెను.

అప్పుడు తిలక నాతీ! కంకణము వానిచేతనుండగనే యబ్బురపడి చూచుచు వేల? చేతికి రాదా? పిమ్మట సంతతముచూచి ముచ్చటపడవచ్చునులే యని మందలించిన నచ్చంచలాక్షి తెలిసికొని యేదీ? యిటులెమ్ము దానిం దాల్చు నుత్సుకత్వ మంత తొందరపెట్టుచున్నదని పలికినది. అప్పుడా కడియమును పుష్పహాసుఁడు తిలక కిచ్చెను. తిలక లలిత కిచ్చినది. లలిత దానిం బుచ్చుకొని ముం[illegible] కడియము[illegible] పజనికి రెండిటికిని భేదము గానక సంతసించుచుఁ దిలకా! నేఁడుగదా! [illegible] తీరినదిఁ జోడులేక యిది ముచ్చటఁ జేసినది కాదుసుమీ! యని పలికిన నప్పు[illegible] అను నేదను జోడుగూడినం గాని శోభించదని యుత్తరము చెప్పినది. లలిత దా[illegible] దాల్చ నోపియుఁ జేతగానియట్లభినయించుచుఁ దిలకను చనవుతోఁ [illegible] అదియు నీకుఁ గానిది నా కెలవడు[illegible]? యని యుత్తరము [illegible]ప్పెను.

సకలకళానిపుణుండగు పుష్పహాసుఁడా [illegible]
గ్రహించి అయ్యో! యిప్పుడు నేను మిక్కిలి ప్ర[illegible]

ఉండఁగా నీ యింటిలోనికి రాఁగూడదు. తుంట విద్యావినోదుండి పెద్దదిగదా. ఆ రాజు నాను సటల విద్యలం గణపింపను. మదీయ విద్యాభివృద్ధి కిలంటి కారణము. అట్లనేని విషయము ప్రకాశము చేసితివేని విశ్వాసఘాతుక వారిలో నగుదువు. కార్యమువిండిన కంత మేలు [illegible] లక్ష్మణము మొలకొంచుచు వచ్చు శృంగార [illegible] శృంఖలములు పాదంబులఁ గనుల సీమను పట్టి నాటుటయంతఁ టింక వాని [illegible]

పుష్పహాసా ! మా నాటి పూటలో ... నిరుపమము లాల్ప మిచ్చి యత్న కత్వము నందుచున్నది. అది యపూర్వము మా చేతఁ గాదన్నది. నీవు కడమ నేమి చూపఁగలవా ? యనుచున్న నా పలుకుల విని మగవారు వతలను స్వీకరింపుమారంభము అపారముగాఁ గావమున్నదని తెలిసి ! మీ కంటె నే నెక్కువ నేర్పరినా ? అయినను జూచునది యంటు నవ్వుచున్నను నా కింతటను చెప్పి యని యిచ్చినది. దాని నతఁడు నీల ప్రతిపు సులభముగానే తిరిగినది. అతండు దాని పుచ్చుకొని యింక నేమి చేయవలయునని యడిగినఁ దింక "యెన్నిసారులు చెప్పవలయును ? కడుముగ్ధవ వాయేమి ?" అని సరోషముగాఁ బలుకుచు లలితా ! చే యిట్లు దాపుము. కంకణముఁ గట్టి పోఁగలఁడని చెప్పిన నప్పఁడతి మోహించుచు వంచి తిర్యగ్విలోకనంబులఁ జూచుచుఁ బ్రహర్ష పులకితమగు చేయి చాచినది.

ఆతండును చేయి పట్టుకొని కంకణము రెండు మూడు సారులు త్రిప్పి త్రిప్పి చేతికిఁ దగిలించెను. అదియే పాణిగ్రహణ విధియుఁ గంకణధారణ మహోత్సవముగా సంకల్పితవుఁడు పెండ్లి పెద్దయై చూపులనుబేలములను బ్రహ్మముడులు సంఘటించెను. అట్లా నాతి చేతఁ గంకణము దగిలించి యక్కుమారుండు దరికి యింక నేను బోయివత్తు ననుజ్ఞ యింతని యడిగిన నప్పడతియు తిలకా ! మీరు కేమి పారితోషికము కావలయునో యడుగుము. ఇత్తును గాక యని చెప్పినఁ బారితోషికం బడిగి యిత్తురా ? మీ యనుగ్రహమే కావలయునింతకంటె నొండొల్లనని పలుకుచు నతం డయ్యంతఃపురము నుండి బయలువడరి యెవరులు చూతురేమో యను సందియముతో నొదుగుచు సల్లసనా మేడ దిగి యాస్థానము దాపునకు వచ్చెను.

అక్కడ రాజపుత్రుం డెదురుపడి వచ్చుచున్న పుష్పహాసునితో నిట్లనియె. నోరీ ! పాటచ్చర ! యాలోపలి కేమిటికిఁ బోయితివి ? నిన్నిందెక్కడ రప్పించిరి ? నాఁడు మా తండ్రియెదుట నేనేమో ప్రేలితివే. ఇప్పుడు దొరకితివి. అంతఃపురకాంతలుండు చోటికిఁ బోయిన యపరాధము సామాన్యమను కొంటివా ? నిలునిలుము యని లించిన నతం డించుక కొంకుచు నిట్లనియె. మిత్రమా ! నా యందు నీ కింత కోపమేమిటికిఁ గలుగవలయును ? మనమిద్దరము చెలికాండ్రము కామా ? మా తండ్రికి నేనిటలో నంతవ కంకణము దొరకినది. దాని మీ తండ్రిగారు కియ్యదలఁచుకొని వచ్చిన [illegible] యట్లు పోయితి. దీనికింత వడుపవలనా [illegible] లో మీ తండ్రిగారు రెండుచున్నారని పెల్లగా నడిగిన వాఁడు చాలు చాలు. [illegible] మంచి

గౌరవము వచ్చినది. ఆ కింకరుఁడేది ? వీథినుండి యడుగక లోపలకు పోవుదురా ? యని నతండా కింకరుని మంతఃపురమునకుఁ గొంచెదాది తీసికొని పోయినదని చెప్పెను.

అప్పుడు నిప్పుఁద్రొక్కిన కోఁతివలె నెగసిపడుచు, నోరిమొద్దా ! పెద్ద వారలు లేనప్పుడు వచ్చి యంతఃపురమునకు వస్తువులు పంపెదవా ? నిన్నిప్పుడు గట్టింతుఁ జూడుమని పలుకుచు రక్షక పురుషు లెవ్వరిక్కడ రండోయని యఱచెను. అప్పుడు క్రోధోద్దీపితమానసుఁడై పుష్పహాసుడు అల్పబుద్ధులు సామంబున జిక్కఁ బడరుఁ "దండమేకార్యమని" తలంచుచు పిడికిట వాని నొక్కపోటు పొడచి యవ్వలికి దాటిపోయెను. ఆ దెబ్బతిని రాజనందనుఁడు నేల బడి మూర్ఛనొందెను. ఇంతలో రాజపురుషులు కొందఱచ్చటికి వచ్చి వానిలేవనెత్తి సేదదీర్చి భర్తృదారకా ! నిన్నెవ్వఁ డిట్లు పడవైచెను. ఒక్కండవ వీ మూలమూలకు రానేల ? మాటాడవేమి ? ఆయాసము తీరలేదా ? యని యడిగిన నతండు తెరపి దెచ్చుకొని కన్ను లెఱ్ఱజేయుచు ఛీ ఛీ ! యింత పనికిమాలిన కావలివార లెందైన గలరా ? రాజులేఁడని నేడు కోటలోని కొక్కఁడైన రాక యింత కడ శయనించిరి కాఁబోలు కానిండు. మీ పని ముందుఁ బట్టింతు. ఇట్టి బహిరంగ స్థలంబున బట్టబగలు వచ్చి యొకరు చెవులు పిడుగుపడినట్లు పిడికిటఁ బొడిచి పాఱిపోయిన నొక్కరైన నడ్డగించరైతిరే. ప్రాణములు పోయిన తరువాత వచ్చి యేమి చేయుదురు ? అబ్బా ! నాకీ నొప్పి యెన్ని దినములకుఁ దీరును. యస ఈపము గుండెలలో బాధించుచున్నదే ? అయ్యో ? యేమి చేయుదునని విచారించుచున్న, రాజపురుషు లిట్లనిరి.

అయ్యా ! యిది సంధ్యాకాల మగుటచే భోజనంబునకై కావలివార లింటికి పోయిరి. అంతియ కాని మఱియొకటి కాదు. మిమ్మిట్లు గొట్టిన మూర్ఖుని బేర్కొనుఁడు. ఇప్పుడేపోయి వానిం బట్టి తెచ్చి శిక్షింతుము. కాలసర్పమును గాలఁదన్ని బ్రతుకఁ దలంచినవాఁ డుండునే యని పలికిన నతండు "ఏమందు నా మొండికట్టె పల్లకీకారి [illegible] కాలాంతరమునకుం [illegible] కానని నన్నిట్లు చేసి పాఱిపోయెను. వాఁడు సామర్థ్యము గలిగియుండిన నా స్వామిద్రోహం బట్టుకొని చెఱసాలఁ [illegible] తెలియుఁడు. మిమ్ముఁ గొట్టినట్టి పల్లె వాఁడీపీట నెవ్వఁడున్నాఁడు. చెప్పు [illegible] తనపాటు [illegible] దేవుఁడును లేఁడని గరువము గలిగి యెగసిపాటుతో మా గృహము లెక్క [illegible] గుట్టుపుకాసువాఁడు పుష్పహాసుని మీ రెఱుఁగరా ? యని పలికిన [illegible] పకపక నవ్వి అమ్మకచెల్లా ! వాఁడా ? [illegible] కాఁడా ? వానిం బట్టుకొను [illegible] సింగరం గొట్టఁగలఁడు. అందఱ కెక్కుడు [illegible] మని చెప్పిరి. అంతలో రాజపుత్రుఁ [illegible] ప్రభాతమైన సంతఃపుర మునకుఁ గొనిపోఁబడెను. శత్రుహృదయ మంటించుట కిదియే సమయమని బాధ యెక్కుడుగా నున్నను నా రాజపుత్రుఁ దప్పుడే చచ్చి వాఁడుంబోలె మూల్గఁ దొడంగెను. అపుడు

శుద్ధాంతకాంత లెల్లడల్లడమందుచు నా స్ఫూర్తి [illegible] వైద్యుల రప్పించి పలు విధములగు చికిత్సలు చేయించిరి. పుష్పహాసుఁ [illegible] పట్టాభిషేకము [illegible] వచ్చునట్టి గ్రుద్ది పోటుపోయి వచ్చునను వార్త పట్టణమంతయు వ్యాపించినది. [illegible] నుండి తక్షణము రావలయునని స్వహస్తమున వార్త నంపిరి.

[illegible] రాజపుత్రిక పుష్పహాసుని [illegible] తన ప్రమాదము దెలిసికొని తిలకతో సఖీ! [illegible] యని [illegible] నన్నంత తెలివి [illegible] [illegible] సంభవించునని తలంచిన [illegible] [illegible] తలంచుకొని ప్రకటించితిని. [illegible] [illegible] పల దని చెప్పితివేమి? మన [illegible] [illegible] గ్రహించితివా? యని యడిగిన నప్పుడతి యిట్లనియె.

మన మేమి వింతలు గనపరచితిమి? వాఁడు [illegible] వచ్చి మన కిచ్చెను. మనము నే కొంటిమి. దీనం దప్పేమి? అతండు స్వయముగా నీ చేతం బెట్టిన విశేష మొకటి జరిగినది. కళాదకులస్తు లట్లు పెట్టుట [illegible] యున్నది గదా! ఇదియు నట్లే జరిగిన దని తలంచరాదా? [illegible] పశ్చాత్తాప పడుచుంటి వేమని మంద లించిన నా చంచలాక్షి వెండియు నిట్లనియె.

అగునగు నంతకన్న క్రొత్తవింత లేమియు వ్యక్తిపరచలేదు. కాని [illegible] సోయగము తలంచుకొన మనమున నేదియో వికారము గలుగుచున్నది. వాని యందుఁ గల కోరిక యెనది గాని కానిచో నెవ్వరేమనుకున్నను వానినే పెండ్లి యాడితీరుదు. కానిమ్ము. మన రహస్య మెవ్వరికిఁ దెలియ నీయకుమీ యని పలుకుచుండఁగనే పరి చారిక యొకతె వచ్చి అమ్మా! అన్నయ్యగారి నెవ్వఁడో గుండెలమీఁద గ్రుద్దినాఁ డఁట. అంతఃపురములో మరణబాధ పడుచున్నారు. అమ్మగారు మిమ్ముఁ దీసికొని రమ్మన్నారని నిట్టూర్పులు నిగుడింపుచు జెప్పిన గొబ్బున లేచి యేమేమీ! మాయన్న బాధపడుచున్నాఁడా? వాని గ్రుద్దినవాఁ డెవ్వఁడని మఱల నడిగిన నది ఆయనతోఁ జదువు కొన్నవాఁడట యెవ్వఁడో పుష్పహాసుఁడంట, వాఁడు గ్రుద్దెనని చెప్పుకొను చున్నారు. సత్వరము రమ్మని పలికిన విని తిలక మొగము చూచుచు సఖీ! యిది యేమి వార్త? దీన మనకేమైన ముప్పు రాదు గదా? యని పలుకుచు లలిత తిల కతోఁ గూడ నన్నయున్న సౌధంబున కరిగినది.

అందుఁ గాంత లందఱు పుష్పహాసుండు స్వామి ద్రోహుఁడు. వదుష్ట చెప్పించెనను విశ్వాసమైన లేక ప్రభు పుత్రుఁడని మన్నింపక యిట్లు చేయునా? [illegible] యూరక చెప్పుకొనుచున్నారు. ఆ మాటలు విని లలిత వెఱచుచు నన్నదగ్గఱకుఁ బోయి అన్నా! సుందరక! నీకు దెబ్బ తగిలినదా? యని యడిగెను. వాఁడు నన్నలెత్తి చూచి ఆ సల్లెహలాంకోరు నీ యొద్దకు రెండవ కంకణము పంపెనట! నిజమేనా? యని యడిగిన నప్పుడఁతి తెల్లబోవుచు మాటలు దడబడ బంపెఁ బంపె నని చెప్పినది

అది వాని యొద్దనుండి తెచ్చి నీకిచ్చిన వారెవ్వరని యడిగిన నేమియుం దోచక యాలో
చింపుచున్నంత తిలక అయ్యా ! అది నేను దీసికొనిపోయి యిచ్చితిని. ఆమె మరచి
పోయినదని సవరించినది. కానిండు మీ రందఱు స్వతంత్రులు. పయివాఁడను సంది
యము లేక పెద్దలు లేరని వెరవక యొరు లిచ్చిన వస్తువు లంతఃపురమునకుఁ దీసికొని
వత్తురేమి ? రాజును రానీయుఁడు అని వెకరించుచు నతండు బాధ నభినయించుచు నా
రాత్రి యెట్టకే గడపెను. ప్రణమంతయు నా రాత్రి పుష్పహాసుని మాటఁ జెప్పుకొను
చుండ విని యా రాత్రి గృహస్థుఁడు కొడుకుం జేరి నాయనా ! యిదియేమి కర్మము ?
నీవు రాజపుత్రుని గ్రుద్దితివఁట రేపు నీ పని యగునని ప్రజలు పందెములు వేసుకొను
చున్నారు. ఏమి చేసితివి ? నిజము చెప్పుమన నతండు జరిగిన వృత్తాంత మంతయు
నామూలాగ్రముగాఁ జెప్పెను.

అప్పుడు వాఁడు నాలుకఁ గఱచుకొనుచు అయ్యో ! అయ్యో ! యెంతపని
చేసితివిరా ! పడుచువాఁడవు అంతఃపురమునకుఁ బోవచ్చునా ! అన్నన్నా ! రాజు
విన్న గుమారునిఁ గొట్టిన దానికన్న దప్పుగా గణించునుగదరా ! బలవద్విరోధము
వచ్చినదే. యేమి చేయుదుము ? మనల రక్షించువా రెవ్వరని యూరక విచారించినఁ
బుష్పహాసుం డిట్లనియె.

తండ్రీ ! యిందు నా తప్పు రవ్వంతైన లేదు. నే నంతఃపురమునకు రాన
నిన నది బలాత్కారముఁ జేసి తీసికొనిపోయినది. నన్నుఁ బోవలదని యడ్డుపెట్టిన
వాని గ్రుద్దితిని. రాజు విమర్శింపక నన్నూరక శిక్షించునా ? అంత యధర్మశీలుండా?
పోనిమ్ము. పేగురం బరిమార్చినను వారికి నేను లోఁబడనని బీరములు పలికిన మంద
లించుచు గుహుం డిట్లనియె.

అప్పా ! యీ వార్త విన్న రాజునకుఁ గోపము రాక మానదు. నిన్ను
దండింపక విడువఁడు కావునం నీ విం దుండరాదు. యవన ద్వీపంబున కవ్వల నమ
రావతియను పట్టణము గలదు. మనయోడ లక్కడికిఁ బోవుచుండును. అది తీర
స్థలము. అచ్చట నాకు మిత్రులున్నారు. వారికిఁ బత్రికలు వ్రాసి యిచ్చెదను. నీ
వక్కడికిఁ బోయి కొన్నదినంబులుండి రాజు కోపము చల్లారిన తరువాత రమ్ము.
ఇదియే యుపాయమని చెప్పి వాఁడెట్టకేఁ బట్టి నొడంబడఁజేసి యా రాత్రి పయనముఁ
జేసి వాని నంపెను. ధనంజయ నృపాలుం డమ్మఱునాఁడు. వేఁటనుండి వచ్చి సామం
తుని వలన నా వృత్తాంత మంతయు నాలించి పుత్రునోదార్చుచు నప్పుడే పుష్పహాసు
నిం బట్టుకొని బెక్కలుగట్టి తీసికొని రండని కింకరుల కాజ్ఞాపించెను. పదుగురు వీర
భటులు పోయి గృహమునియిల్లు ముట్టడించి వెదకి పుష్పహాసు నెందును గానక గృహుం
బట్టుకొని తేనికట్టెదుటికిం దీసికొని పోయి యా వృత్తాంతము చెప్పిన రాజువానితో—

ఓరీ ! వెస్తవాడా ! నీ కొడుకు పోతరించి యేమిచేసెనో చూచితివా !
బిడ్డలం గఱపించినందుల కిదియా ఫలము ? కానిమ్ము. వాని నెక్కడ దాచితివో

చెప్పుము. చెప్పకున్న నీ సంగతం బంతయు నాశనము నొందింతుఁ జూడుమనుటయు
గడగడ వడంకుచుఁ జేతులు జోడించి వాఁడిట్లనియె.

స్వామీ! నేను దేవరయెదుట వాస్తవము మనవి చేయుచున్నాను. వాఁడు
నాకుఁ గడుపునఁ బుట్టిన కొడుకుగాఁడు. వినుండు. నే నొకనాఁడు రాత్రి గంగలోఁ
బెద్ద వలఁబన్ని మఱునాఁ డుదయ కాలంబున నా జాలంబు లాగి యందుఁ జిక్కిన
యాదఃప్రకరంబులఁ దీరసికతా తలంబున దులుపుచుండ నా వలనుండి యీ బాలుండు
నేలంబడియెను. అప్పటి కాశిశువునకు నాలుగేండ్ల ప్రాయముగలిగియున్నది. అక్కజ
మగు తేజముతోఁ బ్రకాశింపుచున్న యా పాపనిఁ జూచి విస్మయము జెందుచు బిడ్డలు
లేని వాఁడనగుట గంగాదేవియే దయఁజేసినదని సంతసించి వాని నింటికిం దీసికొని
పోయి పెంచుకొంటిని. ఈ రహస్య మెవ్వరికిని దెలుపక వాఁడు నాకడుపునఁ బుట్టిన
వాఁడే యని చెప్పుచుండును. మా కులమువారెల్ల వాఁడు గంగాదత్తుడని యెఱుంగు
దురు. దేవర విచారింపవచ్చును. మఱియు వెనుకటిరీతిగా రెండవ కటకము నాకు
దొరికినది, దానిం దేవరకిచ్చిరమ్మని నిన్నఁ బంపితిని. వాఁడు కొల్వుకూటమునకు
వచ్చి యది విని క్రమముగా నుండుటకు శంకించుచు నలుమూలలు సూచుచుండ భర్తృ
దారిక దాసి యొకతెవచ్చి యా వలయ వృత్తాంతము విని దానిఁ గైకొని యంతఃపుర
మున కరిగినట.

అంతలో యువరాజుగారువచ్చి నీవిం దేటికి వచ్చితివిరా ద్రోహిఁడా ?
యని తొంటిపలుకుల నగ్గడింపుచు నదలించిన వాఁడు వచ్చినపని చెప్పినంత నింతిం
తనరాని కోపముతో నిలు నిలు పోవలదని యంకిలిపెట్టిరఁట. వాఁ డంతటితో నిలువక
త్రోసికొని వచ్చెనఁట. ఇదియే యదార్థమని యింటికి వచ్చి వాఁడు నాతోఁ
జెప్పెను.

అప్పుడు నేను వాని దిట్టినతిట్లును కొట్టినకొట్లును దేవరతో నేమి మనవి
చేసికొందును ? వితర్కించిన దేవరకే విశదముకాక మానదు. వాఁడు నాయదపులకు
నిలువలేక నిన్నరాత్రి నాతోఁ జెప్పకయే యెక్కడికో పాఱిపోయెను. ఇంతియ
నిక్కువము, నేను దేవర పాదసేవకుండ రక్షింపుఁడని పాదంబులంబడి వేడుకొని
యెను. అప్పు డా రాజు వితర్కపూర్వకముగా ఏమేమీ! వాఁడు నీ కౌరసుఁడు కాఁడా?
రెండవ కడియముగూడ నీటిలో దొరికినదా? ఆ! ఆ! ఆ! యని యేదియో ధ్యానించుచు
నంతకుమున్ను గలిగిన కోపమంతయు నీరైపోవ బుత్త్రిని మొగంబుఁ జూచి వీని
మాటలు వింటివా? యదార్థములేనా? యని యడిగిన రాజపుత్త్రుం డిట్లనియె. తండ్రీ!
వీని మాటలన్నియు వట్టి బూటకములు. తనకుఁ బుట్టలేదనిన వీని కనికరింతురని
యట్లు చెప్పుచున్నాడు. కడియము నెపంబున వాఁ డంతఃపురము దాపునకుం బోయి
యాగడముఁ జేసెను అట్టివానిం బోవలదనుట తప్పా? వాఁడు నన్నుఁ ద్రోసికొని
పోయెనేమి? నా గుండెలోని దెబ్బ పరీక్షింపుఁడు. ఈలోపల వానిని విడిచిపెట్టితిరేని

నేను దలయెత్తి తిరుగఁగలనా? క్షత్రియ వంశమున జనించి చేఁపలుపట్టికొని బ్రతికెడు బెస్తవానిచే దెబ్బలు తిని ప్రతిచేయక జీవించుటకంటె నిల్లుటయే శ్రేయమని యేమేమో చెప్పి తండ్రికి రోషము పురికొలిపెను. అప్పుడా రాజు కానిమ్ము. వాఁడు దొరికిన తరువాత విమర్శించెద. ఇప్పుడేల? యని వానిం బట్టుకొనుటకు నలుమూలలకు దూతలం బంచి యప్పుడే తా నంతఃపురమున కరిగెను.

ఆ సంభాషణ విశేషము లన్నియు విని తిలక లలితయొద్ద కరిగి, తరుణీ! ఆ పురుషుండు పల్లెవాఁడు కాఁడఁట. వింటివా! వానికి గంగలో సిద్ధకాలములో దొరికెనఁట. వాఁడు పారిపోయెనఁట. పాపము వాని కిట్టుముప్పు తెచ్చిపెట్టినవారము మనమే కదా. నాఁడు రానని పోవుచుండఁగా బ్రతిమాలికొని తీసికొనివచ్చితిని. వానియందేమి నేరము లేదు. మీ యన్న యడ్డగింపఁగాఁ ద్రోసికొని పోయెనట. దానికే గొండంతఁ జేసి మీ యన్న తండ్రితోఁ జెప్పెను. మీ తండ్రియు వానిం బట్టికొనిరమ్మని దూతలం బంపినారు. ఇవియే సభావిశేషములని చెప్పగా నా యొప్పుల కుప్ప యెట్టెట్టూ? వాఁడు పల్లెవానికి గంగలో దొరకెనా? బాగు బాగు, ఈమాటు నచ్చినది. వాఁ డెప్పుడో యుత్తమవంశ సంజాతుఁడు కానిచో నన్ని లక్షణములుండవు. వాఁ డెక్కడికిఁ బారిపోయెనో రహస్యముగాఁ దెలిసికొనిరమ్ము. మనము నచటికిఁ బోవుదమని సాభిలాషముగాఁ బలికిన నాఁగే పోవచ్చును. సయిజన్మములఁ దీసి నటువంటి భర్తను సంపాదించుకొనఁ గలవా? యని తిలక యుత్తరముఁ జెప్పినది. అంతలో మరియెవ్వరో యచ్చటికి వచ్చుటచే నా ప్రసంగము మానివేసిరి.

నాఁటి రాత్రి యంతయుఁ దిలక పుష్పహాసుని మందిర ప్రాంతమందుఁ దిరుగుచు నతని చరిత్ర యంతయు విమర్శించి మఱునాఁ డుదయ కాలంబున లలిత యంతఃపురమునకు వచ్చినది. అప్పుడు లలిత తల్పంబునం గూర్చుండి చెక్కిటఁ జేయిజేర్చి యెద్దియో ధ్యానించుచు నల్లగలువరేకులపై మకరందము చిమ్మునట్లు కాటుక కన్నుల నశ్రుజలమ్ము గ్రమ్మ వెక్కి వెక్కి యేడ్చుచుండుట తిలకించి తిలక పలుకరించి సఖీ! యిదియేమి? అకారణముగాఁ గుందుచుంటివని యడిగిన నప్పుడఁతి తలయెత్తి నఖరశిఖరంబున నశ్రువులు వెదఁజిమ్ముచు నల్లన నిట్లనియె.

సఖీ! పుష్పహాసుఁడు రాత్రి కలలోవచ్చి నా శయ్యపై గూరుచుండి నన్నక్కున జేర్చుకొని చెక్కిలు ముద్దాడుచు మోవిపుడుకుచుఁ బ్రాణేశ్వరీ! నేను విదేశముపాలై పోవుచున్నాను. నా డెందము నీయందే తగులుకొని రాకున్నది. మరుఁడు విరిబాణపోటుల నా యెడద నాటనేయుచున్నాఁడు. ఏమిచేయుదును? భవదీయ సల్లాపంబులఁ దలంచుకొనుచు విదేశమున బ్రాణధారణంబుఁ జేసికొనియెద. ననుగ్రహ మ్ముంచుమీ యని పలుకుచుఁ దద్దియుం బ్రీతిమొగంబున విన్నఁదనంబు దోప శయ్య నొయ్యన డిగ్గి యవ్వలికిం బోయెను బోఁటీ? వానిమాటలం దలంచుకొని మదిపగిలిపోవుచున్నది. ఆ సుందరు నిట్టి చిక్కులం బెట్టిన వారము మనమే కదా!

అయ్యో! నిష్కారణము నౌకరి కపకారముఁజేసి జీవింప నేమున్నది; సఖీ; మనల నీ పాతకమెట్లు పోయునని యెన్నియో చెప్పి యూరక వగచుచుయు న్నప్పుడు నా జవ్వని యిట్లనియె.

నెలఁతుకా! దల కిట్లుకలంగెద వేల? చాలు చాలు! నీ వింత జాలి పని యెట్లుం గన్నతినే యెవ్వరైన వినిన నవ్వుదురు సుమీ. నా తెచ్చినవార్తనీకిల సంతసించియే యున్నది. నీవు మాపురుషసింహునంత లోకసామాన్యుఁడని చెప్పవలసినదే. నేను రాత్రి వాసియుంటి కురంగటి వారల వానిగుణములనడిగి తెలిసికొంటి నాహా! తదీయౌదార్య గాంభీర్యచాతుర్యాదిగుణంబు లేతన్మాత్రములు కావఁట. సత్యసంధుండన వానినే చెప్పవలయునఁట. వానికిఁగల దాతృత్వము కర్ణునకు లేదని చెప్పిరి. ఆ గోపాలుని పల్లె వానికి బాలములో దొరికెనని యావీధివారందఱికిం దెలియును. మఱియు నేనందుఁ దిరుగుచుండ నొక కోడెకాఁడు వచ్చి నా మొగ మెగాదిగఁ జూచి నీపేరు తిలక కాదా? యని యడిగిన, నేను దిలకనే. నన్ను నీ వెట్లెఱిఁగితివని యడిగితిని. అప్పుడు వాఁడు నీ మాటలం బట్టి, గురుతుఁబట్టితిని. నా స్నేహితుఁడు పుష్పహాసుఁడు విదేశమున కరుగుచు నిన్నుఁ దెలిసికొని రహస్యముగా నీ పత్రిక నీకిమ్మని చెప్పి యది నాకిచ్చెను. నేను నీ జాడ నరయుచుండ దైవికముగా నీ విక్కడఁ గనంబడితివి. ఇదిగో యుత్తరము పుచ్చుకొమ్మని పలికి యతండది నాకిచ్చి యవ్వలికిం బోయెను. అని చెప్పువఱకు నాయొప్పులకుప్ప చెప్పుచుఁ గనుఱెప్పలు విప్పుచు నేదేది! అది నీవిచ్చుటకే తెచ్చితి గా? తెమ్ము తెమ్మని తొందరపడ నత్తెఱవ యయ్యుత్తర మత్తరుణి కిచ్చినది. అదివిప్పి యప్పడఁతి యిట్లు చదివినది

మ. తరుణీ! దూరము పోవుచుంటిని, భవ • త్సన్మానభావప్రవృ
త్తిరసావేశముతో విదేశమునఁ ద్వ • ద్వృత్తోపకారక్రియా
స్మరణంబొప్పఁగఁ బ్రాణధారణవిధి • స్వల్పం బ్రయత్నించెదన్
మఱువన్ శక్యమె? తావకోహిత స • న్మానంబు [illegible].

అను పద్యమును మఱిమఱి చదువుకొని యమ్మదవతి ధృతి నాపలేక యా లేఖ తిలకకిచ్చి యుంపబడవైచి, కన్నీటిబొట్లు విగుడింపుచు అయ్యో! వానికి మన మేమి సన్మానములు చేసితిమి? మనమాటలే తలంచుకొనుచుఁ బ్రాణధారణముఁ జేయునఁట. పాప మట్టి యిక్కట్టు తెచ్చిపెట్టితిమి. ఇప్పుడు కర్తవ్య మేమి? యని యడిగిన నాతిలక [illegible] తిలకలోనున్న పెక విశేషములు సూచక నాపె [illegible] మన మతండు [illegible] ప్రకారమంతయు నింప [illegible] పాదవాం [illegible] ప్రాసినది. పెండ్లిపాయముగాఁ [illegible] నిప్పించి నియ్యగుము నియఁడు మనల నచ్చటికి రప్పించు [illegible] వాయుము.

అక్కడఁ గదలి రేవానగరంబున కరిగి యందాఱు దినంబు లుండునంట. ఈ వ్రాతంబట్టిచూడ నతని చాతుర్య మంతయు స్పష్టమగుచున్నది సుమీ యని పలికిన విని లలిత యించుక సిగ్గుతో దీనికి నీవేమనియెదవని యడిగిన నది నీకిష్టమైన సమంజసమే యని యుత్తరముఁ జెప్పినది ఇష్టమైనను జరుగుట యెట్లనప్పుడు. బుద్ధిమంతుల కలవి గాని పనులుండునా? యని మరలఁ బలికినది. మఱియెప్పు డన నప్పుడే యని సాంకేతికముఁ జెప్పినది. ఇట్లు వారిరువురు సంభాషించుకొని యొరు లెఱుఁగకుండ నాఁడు ప్రయాణ సన్నాహముఁ గావించుకొనిరి. రాజ కన్యలకుఁ బ్రియము వచ్చులోపల గుఱ్ఱములెక్కి తిరుగుట నేర్పుదురు గదా, నాఁటి గతియ యొకయుగములాగున వారికిఁ బ్రొద్దు జరిగినది.

లోక బాంధవుం డపరగిరిశిఖర మలంకరించుటయుఁ గ్రమంబునఁ జీఁకటులు కాటుకబూసినట్లు జగం బాక్రమింప నల్లనల్లన లోకులు గాలకృత్యంబులు నిర్వర్తించుకొని శయనమందిరంబునఁ బ్రవేశింప నంతంతఁ దమకృతమోహాతిరేకంబున నొరు లెఱుంగక పడియున్న కాళరాత్రియుం బోలె నారాత్రి నిద్రామోహంబున స్మారకము దప్పి పడియున్న జంతువితతి కలదగుట నిశ్శబ్దంబై భయంకర తమోమయంబై యొప్పుచుండ నారాజపుత్రిక గంటల గణించి యర్ధరాత్రి యయ్యెనని నిశ్చయించి మంచిమంచి రత్న భూషాంబరంబులు సంగ్రహించుకొని తిలకచే నమరింపఁబడి యుంచిన శృంఖలానిశ్రేణిక నధిరోహించి యాకోటగోడ నవలీలఁ దాటి యవ్వలఁ బడినది.

అంతకుమున్న వాజివముతో నచ్చేరువ నిలచియున్న తిలక యక్కలికిం బట్టికొని తనవాజి నెక్కించుటయు సమ్మించుఁబోఁడి "జాగేల వేగము ముందెక్కు మని" చెప్పి తాను వెనుకనెక్కి కళ్లెము చేతంబూని పత్రికలో వ్రాసిన మార్గము ననుసరించి గుఱ్ఱమును వడి వడిఁ దోలఁ దొడంగినది. తిలకకు గుఱ్ఱమునెక్కు నలవాటు లేకపోవుటచే వడిగాఁ దోలవలదని లలితను బ్రతిమాల దొడంగినది. కాని వెనుక దమవారు వత్తురను వెఱపుచేఁ దిలక నొకచేతం బట్టుకొనుచు భయపడకుము. కళ్లెము బిగపట్టుమని పలుకుచుఁ దోలుచుండ అమ్మయ్యో, నే నిలువఁజాల. నాకన్నులు తిరుగుచున్నవి. వమనము వచ్చుచున్నది. నిలునిలుమని మొఱలిడ నాయువిద యొక చోటఁ దత్తడి నిలిపి వెరపుడిపి తిలకను వెనుకదెసఁ గూర్చుండఁ బెట్టికొని మరల నాతట్టున వడిగాఁ దోలఁదొడంగినది. తిలక కొంతసే పుగ్గబట్టుకొని అమ్మయ్యో ! ఇంక నే నిలువఁజాల నారలు వివశ మగుచున్నది. నిలుపు నిలుపు. మని ప్రలాపించుకొనుచు నంతలో మూర్ఛవోయినది. ఆ సంగతి గ్రహింపక యాతురపడుచున్నది గావున లలిత తురగమును వేగముగాఁ దోలినది.

అంతలోఁ జేతులు పట్టుసడలి తిలక జారి గుఱ్ఱమునుండి నేలంబడినది. [illegible] దూరము పోయిన తరువాత నానాతి యా సంగతి తెలిసికొని యవలంబు [illegible]

నిలిపి తిలకా ! తిలకా ! యని పిలువఁ దొడంగినది. ప్రతివచనంబు గానక మ్రాన్పడుచు వెనుకకు మఱలించి నడుపుచు తిలకా ! యని పిలుచుచుఁ గొంతదూరము పోయెను. అయ్యో ! యెక్కుడు దూరము వెనుకకు వచ్చితి నాకోసమనే పనియుండునని వెండియు నాలాగే పోవలయునని పైకి నడిపించెను. ఈరీతి వెనుకనుండి ముందరకు ముందర నుండి వెనుకకుఁ దెల్లవారు వఱకుఁ పదిసారులు తిరిగినది. కాని తిలకజాడ గనంబడిన దికాదు. అంతలో సూర్యోదయ మైనది ఆప్రదేశమంతయు మహారణ్యమైయున్నది. వచ్చినదారి యేదియో పోవలసినదారి యేదియో తెలియక లలిత సాధ్వసకలితమతియై విధిలేక యీ నార రీతి నడిపించుచు వృక్ష లతా గుల్మాంతరములఁ దిలకం దిలకింపు చుండెను. క్రమంబున ఖరకరుని వేడి కిరణంబులు సోకి వేడి యనింప శ్రమ జలబిందు సందోహం బు వదనంబునను మకరంద బిందు సందీప్తమగు నరవిందంబుఁ బోలం [illegible] చేయునటతో నడచుచుండ నొకదండ శాఖామంతలచ్ఛన్న దిక్తటం బగు పటపటపి యొకటి గనంబడినది ఆ పుష్పిత గుల్మముదిగి యమ్మగువ నలుదెసలు దిలకింపుచుఁ దన మనంబున నిట్లు తలంచెను.

హా ! పాడువిధి ? నన్నిప్పుడు నట్టడవిలోఁ దీసికొనివచ్చి పాఱవైచెనుగదే? అయ్యో ! కులకాంతా విరుద్ధంబని తలంపక యెందమాపుల జలంబులు గ్రోల నాసఁ గొనునట్లు హాని యుత్తరమునకు లేని యర్థములుదీసి లోకనిందకుఁ పాత్రమై యిట్లు యిల్లు వెడలివచ్చితినిగదా ! అన్నన్నా ! అ కోటగోడ యెట్లు దాటితినో తలంచుకొన నాకే విస్మయమగుచున్నది సీ ! అడుదాతి పాడుదాతిగదా ! కష్టపడి కన్న తల్లిదండ్రుల మక్కువ లెక్కింప కల్లరుల వల్లభునెడ పక్షపాతమునఁ జూపుదురు. ఆ ! యేమి నిజముగా నేనిల్లు వెడలి వచ్చితినా ? లేదు. లేదు. ఇదిస్వప్నము. అక్కటా ! ఇది కలగాదు నిజమే. హా ! తిలకా ! నీ యనురాగ మెట్లు మఱచిపోవుదును. నీమాట వినక ఘోటకమును వేగముగాఁ దోలఁబట్టి గదా నిన్నుఁ గోలుపోయితిని నాకు నీవెట్లు కనంబడుదువు. ఇప్పుడేమి చేయుదును ? ఎక్కడికిఁ బోవుదును ? రక్షింపువా రెవ్వరు ? ప్రాణ సఖిం బోఁగొట్టికొంటి. పుష్పహాసుఁడు గనంబడుననుమాట యట్లుండె. అన్నిటికిఁ జెడిపోయితినని పలుదెఱంగుల చింతించుచు నాకలిబాధింప గర్భము [illegible] గని తిలక వచ్చునేమోయని నలుదెసలుం బరికింపుచుండెను.

గోవిందుడను బ్రహ్మచారికథ

ఆ ప్రాంతమందుఁ బ్రామణపురంబను కాపుటూరుగలదు. అందుఁ [illegible] దూర [illegible] బౌరోహిత్యముఁ జేయుచు గోవిందుడను బ్రహ్మచారి [illegible] గాపురముఁ జేయుచుండెను. వానికిఁ దల్లి మ్రాణము [illegible] నిద్దా [illegible] సిచుపయిపింప్ల వచ్చినా [illegible] [illegible] [illegible] మనసునదుచు నొకనాడు తల్లి [illegible] అయ్యో ! [illegible]

కిరువదియేండ్లు వచ్చినవి. పెండ్లి కాలేదు భార్యతోఁ బీటలపై గూర్చుండు భాగ్యమెట్టి పుణ్యము జేసికొన లభించునో ? అయ్యో ! యూరేగు మనసైన దీరినదికాదే. పేరులు సెప్పుమని పేరంటాండ్రు నిర్బంధింపఁ జిఱునగవుతోఁ బెండ్లి కూఁతురు చెప్పినంగాని చెప్పనవి వారి నూరించు సంతోష మెట్టి పుణ్యమున సంప్రాప్తించునో ! ఆహా ! శోభన దినంబునఁ బేరంటాండ్రు నవ్వుచుండ శయ్యపై గూరుచుండి భార్యచే గంధము పూయించుకొనువానిదే జన్మ. సీ! నా జన్మము కాల్పనా, ఇఁక నాకీ పుట్టుగునఁ బెండ్లి కాదు. ఈ పౌరోహిత్యమున సంపాదించిన బియ్యము, కాయగూరలుఁ నంగ వస్త్రములు నేమిచేయుదును ? నా రవికెలు, చీరలు కట్టుకొని యానందించువారెవ్వరు ? అని విచారించిన విని వానితల్లి నాయనా నీకెన్ని యేండ్లున్నవని పెండ్లికిఁ దొందర పడియెదవు ? నిన్నకాక మొన్న దిగాఁదవు. కళ్యాణమువచ్చిన పెండ్లి యాగునా ? యని యోదార్చిన వాఁడిట్లనియె.

చాలు చాలు. మంచిదానవే. నాకంటెఁ జిన్నవారలు రెడ్డికొడుకులు, వాండ్ర భార్య లెంతయున్నారో చూచితివా ? పెక్కులేల ? రెడ్డికాపు పాలికాపు జానెడులేఁడు. వానికిసైతము పెండ్లియై భార్య కాపురమునకు వచ్చినది నేనామాత్రము నోఁచనైతినని నిత్యము విచారింపుచుండును. ఆ బ్రహ్మచారి నాఁడు జామ్ముపొద్దెక్కిన తరువాత నాకులు కోసికొనిపోవుటకై యా మఱ్ఱిచెట్టు దాపునకువచ్చి ముందరను,

సీ. ముకురద్యుతికపోల • మకరికాలతలతోఁ
 గమ్మకస్తురిచిత్ర • కమ్మచెదర
వక్త్రగంధానుధా • విన్మిళిందముతోఁ
 గప్పుపెన్నెరికొప్పు • గంపమొందఁ
గర్ణకారకుసుమ రిం • ఖన్మరందములతో
 నిడుపాలునినటోయి • నీరుచిలుక
గళచసర్గళఘర్మ • విలపరంపరలతో
 నరుత మునుపునడల్ • బోరసియాడఁ

గీ. ఓసవశోరుహాసు లే • గోనుఘన ని
తంబమలరం నడుగులు • దడబడంగ
నిలిచి నలుదెసలీక్షించు • లలితఁగాంచెఁ
బరమ సంతోషకలితుఁడై • బ్రహ్మచారి.

కనుంగొని మనంబునఁ బలుతెఱంగుల సంశయించుచు సమ్మోహముఁ బొడిసి నమీపించి యచ్చెరపాటుతో "బోటీ ! నీ వెవ్వతెవు ? నీ పేరేమి ? యిందుండి వచ్చుచుంటివి ? మా గ్రామ మీ ప్రాంతమందే యున్నది. నేను బ్రాహ్మణుడను, బ్రహ్మచారిని, నాకుఁ బెల్లికాని దిక్కెవ్వరునులేరు. మా యిల్లు ప్రాంతమందే యున్నది. భోజనసదుపాయము గావింతు" మని పలికిన విని యక్కలికి యాకలిగొనియుండుఁట

జేసి వేఱొకతెరువుఁ గానక మంచిది మీ యింటికివత్తు పదమని పలికిన, వాఁడు మూపు లెగరవైచుచు నా చిన్నదానిం దనయింటికిం దీసికొనిపోయెను.

"అమ్మా! యీ చిన్నది మహాలక్ష్మివలె మనయింటికి వచ్చినది. ఆఁకటికిఁ దాళలేదు పెందలకడ వంటఁజేసి పెట్టుమని" చెప్పిన వాని తల్లియుఁ ద్రుటిలో వంటఁజేసి యాయనకు భోజనము పెట్టినది. పిమ్మట గోవిందుఁడు రహస్యముగాఁ దల్లితో 'అమ్మా! యీ చిన్నదానికి దిక్కెవ్వరు లేనట్లున్నారు. నా పుణ్యము నేఁటికిఁ బండినదేమో. పిళ్ళారయ్యవారికిఁ దప్పక టెంకాయలు కొట్టవలయును సుమీ, మంచి మాటలు చెప్పి నన్నుఁ బెండ్లియాడునట్లు బోధింపుము. ఇదిగో పెండ్లియాడినచో మన మొక్కవస్తువు పెట్టనక్కఱలేదు. అన్నియు దానిమీఁద నున్నవి. ఇంతకన్న మంచి సంబంధము మనకు దొరకదు' అని బోధించెను.

ఆమెయు నా చిన్నదానితో 'బాలా! నీ పేరేమి? మా పిల్లవాఁడు నిన్నుఁ జాల మెచ్చుకొనుచున్నవాఁడు. ఇదివఱ కెందఱో పిల్లల నిత్తుమని వచ్చిన సమ్మతింపలేదు. వాని తెలివితేట లెటువంటి వనుకుంటివి. పీఁటపైఁ గూర్చుండి పెండ్లి చేయించుచుండ నౌరయను నోరెత్తఁగలరా? మాకు మూఁడు గ్రామము లున్నవి. బియ్యము, కూరలు బట్టలు సంవత్సరమునకుఁ జాలినన్ని దొరకును. నీవు వీనిం బెండ్లియాడితివేని చాల సుఖపడుదువు. పొంగిన పాలమీఁద నీరుపోయనక్కఱలేదు. నీ యిష్టమువచ్చినట్లు మెలంగవచ్చునని యెన్నియో బోధించిన నామె మాటలు విని నంతఁ జింతాకుల స్వాంతమగు నా యింతికే నవ్వువచ్చినది.

వటపాదపారణ్యము దాపుననున్న పల్లె యదియని యటకు మనోహరుండు వచ్చునని తలంచి లలిత యెక్కడికిఁ బోవుటకుం దోచక కొన్ని దినంబులు వారి యింటనే యున్నది. ఆ బ్రహ్మచారి మఱియొకనాఁడు చేడియ నుద్దేశించి—

సీ. అవునవే మాటాడ • వదియేమి నీకునే
నను కూలవరుఁడఁగా • ననియ ? లేక
కాపురంబిదిచక్క • గా లేదనియ ? కాక
ధనధాన్యములు చాల • వనియ ? చెప్పు
దేదెరో ? ననుఁ బెండ్లియాడిన ఘనపురో
హితురాల వగుదువే • ప్రతిదినంబు
నాబ్దికంబులవచ్చు • నట్టి బియ్యము పిండి,
కాయగూరలును గో • కలును రూక

గీ. లలిత! నీయిచ్చవచ్చిన • యట్లుచేసి
కొమ్మ యింటిమీఁద నిలుదిద్దు • కొమ్మ కొమ్మ
యరయ నీ చేతికడ్డు ర • వ్వంతలేదు
కోరఁగనేరదు మంచి కా • పురము నీకు.

అని ప్రతిమాలిన సమ్మానవతీవతంసంబు తదీయ గ్రామోక్తులకు మందహాసము గావించినది. అదియే యంగీకార సూచకమని యెఱింగి నా బ్రహ్మచారి తల్లితోఁ జెప్పి పంచాంగము విప్పిచూచి పెదవి విరచుచు, అమ్మా! యిది శూన్య మాసము. ముందు మాసములో మూఢమి వచ్చినది. ఆపైమాస మధికమాసమైనది. ఇఁక మూఁడు మాసములదనుక శుభముహూర్తములు లేవు. ఇదియు నా కర్మమే కాఁబోలునని వగచిన వారించుచుఁ దల్లి 'నాయనా! మంచి ముహూర్తముకానిదే పెండ్లి యాడఁగూడదు. ఇంతకాల మాగి యిప్పుడా తొందర? మూఁడుమాసము లనఁగ నెంత? కన్నులు మూసికొనిన రాఁగలవు. పిల్ల మనయింటనే యుండునుగదా' యని పలికి యోదార్చినది. మఱియు నా వాల్గంటి వారింట నుంట యెఱింగి —

సీ. పంచాంగమున్నదా • బాపఁడా? యీవేళ
వర్జమెప్పుడంచు • వచ్చునొకఁడు
రమ్మని వేగము తద్ది • నమ్మఁట ననుఁగాపు
పంపించెనని పిల్వ • వచ్చునొకఁడు
నాకు శోభనపు ల • గ్నము మంచి దుంచఁగా
వలెనంచు నడుగంగ • వచ్చునొకఁడు
ఏదిమాతము చెప్ప • యే! మీగృహం బని
పల్కి లోపలఁజూచి • వచ్చునొకఁడు

గీ. దుడుకుతనమున నందున్న • పడుచురెడ్డి
కొడుకులెల్లరు నిత్యంబు కులుకుగప్పి
గుబ్బలాడిపోయల్ గనుం • గొనెడువేడ్కఁ
గపట మూహించి వటుఁ • దల్కఁ గసరుచుండ.

ఆ యలజడి యంతయుంజూచి యా చిగురుఁబోఁడి యందుండుట కష్టమని నిశ్చయించి యొకనాఁడు బ్రహ్మచారిం జేరి యోయీ! బ్రాహ్మణుఁడా! మొన్న మఱ్ఱి చెట్టుక్రింద నా గుఱ్ఱమును విడిచివచ్చితిని. అది యా ప్రాంతమందే మేయుచుండును. తీసికొనివచ్చి యీ వాకిటఁ గట్టివేయుము. వెలగఁదానిని విడువనేటికని చెప్పిన బ్రహ్మాండము ధారవోసినంత సంతోషించుచు నతఁడు దల్లి యొద్దకరిగి అమ్మా! ఆ చిన్నది నాతో మాటాడినది సుమీ! అప్పుడే పనులకు నియోగింపుచున్నది చూచితివా? గుఱ్ఱమును దీసికొని రమ్మన్నదని చెప్పిన నామె నాయనా! క్రొత్తగనుక రెండు దినములు సిగ్గుగా నూరకున్నది. మాటాడ కేమిచేయును? పెండ్లాము మాటలువిని నన్ను మాత్రము వేరుపెట్టకుమీ యని పలికినది.

తరువాత నావడు గప్పుడేపోయి యా యరణ్యమంతయుఁ దిరిగి యా గుఱ్ఱమును దీసికొనివచ్చి వాకిటఁగట్టిపెట్టెను. అప్పు డా చిన్నది తన చేతనున్న రత్నకంకణముదీసి వానికిచ్చి యో విప్రుఁడా! పాపము నీయొద్ద సొమ్ములేనట్లున్నది.

ఈ ప్రాంతమందలి గ్రామమున కరిగి యీవలయమును విక్రయించి సొమ్ము దెమ్ము.
దాన యథేచ్ఛముగా వాఁడుకొనవచ్చునని చెప్పినఁ బరమానందమును బొందుచు
వాఁడు నాఁడు వేకువజామునలేచి దాపుననున్న యొకపేఁటి కరిగి యందాకడియ
మంగడికిఁ దీసికొనిపోయి యమ్మకముఁ జూపుటయు గొప్ప వెలగల కడియము
తక్కువ వెలఁ జెప్పుటఁ జూచి రాజభటులు వానిం బట్టుకొని నీకీ కడియ మెక్కడిదని
యడిగిరి. అతఁడు నా భార్యదేయని చెప్పిన నమ్మక నీవు దొంగవలె నున్నావని
వానిం బంధించి సింధువారనగరమునకుఁ దీసికొనిపోయిరి. తిలకి పన్నిన వ్యూహము
వలన దొంగలు కోటగోడకు గొలుసువైచికొని లోపలదూరి రాజపుత్రిక నెత్తికొని
పోయినట్లూహింపబడుచున్నది. కావున మిక్కిలి దుఃఖింపుచు నట్టి దొంగలం బట్టు
కొనుటకై నలుదిక్కులకు రాజభటులఁ బెక్కండ్రఁ బంపియుండెను.

రాజభటులు గోవిందునిఁ గడియముతో నారాజునెదుటఁ బెట్టిన తోడనే
కడియము గుఱుతుపట్టి నృపతి యపరిమిత దుఃఖముతో లలితం దలంచుకొనుచు
గోవిందుం జూచి యోరీ! యీ కడియము నీ కెట్లువచ్చినదని యడిగిన నా వడుగు నా
భార్యదేయని చెప్పెను. బ్రహ్మచారివి నీకుఁ బెండ్లా మెట్లున్న దనవుడు ఇంకను
పెండ్లిఁ జేసికొనలేదు. పిల్లనింటికిఁ దెచ్చికొని యుంటినని యేమేమో వెఱ్ఱిమాటలం
జెప్పెను. అప్పుడు వానియిల్లు పరీక్షించుటకై కొందఱ దూతల నాపల్లెకుం బంపెను.
వాండ్రు పరీక్షించి వచ్చి దేవా! వీని యింటిలోఁ దల్లి తప్ప నెవ్వరును లేరు. పది
దినముల క్రిందట నొకచిన్నదానిం దీసికొనివచ్చి యింటిలోఁ బెట్టెనఁట. యిప్పు
డేమయ్యెనో మాకుఁ దెలియదని గ్రామస్థులు చెప్పిరి. తల్లి నడిగిన నది నా కొడుకు
లేని సమయముఁ జూచి గుఱ్ఱమెక్కి యెక్కడికో పాఱిపోయెనని చెప్పినది అదియే
యప్పటి విశేషములని వానియెదుటఁ జెప్పుటయు నా బ్రహ్మచారి అయ్యో! నా
భార్య పాఱిపోయినదా? యెంత మోసము! నేనెట్లు బ్రతుకుదును! అని
యేడువఁ దొడంగెను.

వాని చర్యలన్నియుం బరీక్షించి యున్మత్తుండనుకొని యంతలో వస్తువు
దొరకుటచే దొంగయే యనుకొని యేమిశిక్ష విధింపవలయునో యని యాలోచించుచున్న
సమయంబున రాజభటులు గొన్ని వస్తువులతో మఱికొందఱ దొంగలం దీసికొనివచ్చి
రాజునెదుటఁ బెట్టిరి. ఆ వస్తువులన్నియు లలితవగుట రాజు వాండ్రనెల్ల గట్టిగా
విమర్శించి యా చిన్నదాని మీ రెట్లు తీసికొనిపోయిరి? ఇపుడెందున్నది? నిజము
చెప్పుడు లేకున్న మిమ్మునందఱ గట్టిగా శిక్షింతునని భయంకరముగాఁ బలికిన నా
పాటచ్చరులు భయకంపితాంగులై యా నృపతి కిట్లనిరి.

దేవరా! మీతో నిజము చెప్పుచున్నాము. వినుండు. మేము తూరుపు
సముద్రప్రాంతమందలి యరణ్యములోఁ దిరుగుచుండఁ బదియారేండ్ల ప్రాయముగల
యొక చిన్నది గుఱ్ఱమెక్కి వడిగా నెక్కడికో పోవుచున్నది. మేమడ్డయిపోయి కళ్లెలు

విసరి గుఱ్ఱమునాపి దిగుదిగుమని పలికితిమి. మా మాటల కాఁబోఁటి జడియుచు నన్నులారా! నామేన నున్న వస్తువు లన్నియు మీ కిచ్చివేయుదును. నన్నేమియుం జేయక కట్టుబట్టతో విడిచివేయుఁడని ప్రార్థించిన మొదట నంగీకరించితిమి.

ఆ చిన్నది గుఱ్ఱముదిగి వస్తువులన్నియుఁ దీసి మా ముందర రాశిగాఁబోసి మజిలి గుఱ్ఱమెక్కఁబోవు సమయంబు నద్దుపెట్టి నిన్ను బోనీయము మాలో నొకనిఁ బెండ్లియాడుమని చెప్పితిమి. ఆ చిన్నది మాకంటెఁ జాలగడుసుది. అప్పుడు మమ్ముఁదలం జూచి నన్ను బెండ్లియాడువాఁ డెవ్వఁడని యడిగిన నేను నేనని తగవులాడఁదొడంగితిమి. అప్పుడప్పడఁతి అదికాదు, నేనీ గుఱ్ఱమెక్కి యొక్క దండము విసరెదను. అది వేగముగాఁ బరుఁగిడి ముందెవ్వఁడు నాకుఁ దెచ్చి యిచ్చునో వాఁడే నాభర్తయని చెప్పిన నందఱము సమ్మతించితిమి. అప్పుడు బారెడు దండము నొకదానిఁగొని గుఱ్ఱమెక్కి అదిగో కాచికొనుఁడు వైచుచున్నానని గట్టిగా విసరినది. అది నూఱు బారల దూరమునఁ బడినది. దాని నిమిత్తము మేమందఱము పరుగిడితిమి. ఆసందున నా సుందరి గుఱ్ఱమెక్కి పాఱినది. మే మంతవడిగాఁ బరుఁగిడిపోయినను మాకు దొరికినదికాదు. వస్తువులు మాత్రము తెచ్చికొంటిమి. ఈ భటులు మమ్ముఁ బట్టికొని కొట్టిన దెబ్బలకు మితిలేదు. బాబూ! యదార్థము చెప్పితిమి రక్షింపుఁడని వేడుకొనిరి. అప్పుడా రాజు కనికరింపక బ్రహ్మచారితోఁగూడ నా ముచ్చులకు ద్వీపాంతరవాసశిక్ష విధించి యీ యరణ్యము లన్నియు వెదకిరమ్మని రాజభటులం బంపి కూఁతురు జాడ నరయుచుండెను.

అని యెఱింగించి మణిసిద్ధుండు వేళమిగులుటయుఁ గథఁజెప్పటఁ జాలించి తదనంతరోదంతం బు పైమజిలీయం దిట్లు చెప్పఁ దొడంగెను.

నలువది మూఁడవ మజిలీ

పోలిశెట్టి కథ

గోపా! వినుమట్లు లలిత సఖురాలు తిలక గుఱ్ఱమునుండి పడపింబడి యది యిసుకనేల యగుటఁ గొంచెము దెబ్బతగిలినను బెద్దతడవు వొడలెరుంగక వివశయై యెట్టకే మై దెలిసి కనులు దెరచి చూచినంతఁ దెల్లవాఱుచున్నది. అప్పుడు లేచి నలుదెసలుం బరికింపుచు, అయ్యో! లలిత నన్ను విడిచి యేగినదా? నా జాడఁ దెలియక యెందు విచారించుచున్నదో కదా! దారిం దప్పితిమేమో, నాపడినది యెఱుంగక యేగెనని తలంచెదను. కానిమ్ము. అది మగనితోఁ గలిసికొనిన నాకదియే పదివేలుఁ అని తలంచుచు నందొక దారిఁబడి నడువసాగినది. పోవంబోవ మధ్యాహ్నమున కొకపల్లె గనంబడినది. అందొక గృహస్థునింట భుజించి తన కులశీలనామంబులు దెలుపక యందలి జనులవలన దూరపు సముద్రపు తీరంబుననున్న రేవా నగరముఁగరు

దారి యడిగి తెలిసికొని కొన్నిదినముల కతిప్రయత్నముతో నాపట్టణముఁ జేరినది. అది రేవుపట్టణము. ద్వీపాంతరముల కరుగువా రందే యోడలెక్కి పోవుచుందురు. పుష్పహాసుండు రేవానగరమున నిరువది దినంబులుండి యక్కడనోడయెక్కి యమరావతీపురి కరుగుదును. అని యుత్తరములో వ్రాసియున్నవాఁడు కావునఁ దిలక వారిజాడఁ దెలిసికొనుటకై యందుఁ బ్రవేశించినది.

ఆ బోఁటి వీటిదాపున కరుగువరకు సూర్యాస్తమయ మగుచున్నది. పట్టణములో జనసంబాధ మెక్కుడుగానుండును. ఈరేయి నిందు నివశించి రేపు పోయెదంగాకయని నిశ్చయించి తిలక యాయూరి బయటనున్న గ్రామదేవత యాలయమున కెదుట రావిమ్రాను మొదట గుదురగు వేదికపై వసియించి గమనశ్రమ వాపికొనుచు శయనించినది. నాఁడు దూరము నడిచివచ్చుటచే మొదటఁ గొంచెముసేపు గాఢముగా నిద్రపట్టినది కాని కడుపులో నాకఁలి యగుచుండుటచే నంతలో మెలకువ వచ్చినది. పిమ్మట నిద్రపట్టినదికాదు.

అది కృష్ణపక్షమగుట హృదయాంధకారమునకుఁ దోడుపడి బాహ్యతమః పుంజంబు లక్కాంజనయనకు భయము గలుగఁజేయఁ దొడంగినవి. అందు మనుష్య సంచారమేమియు లేకపోవుటచే క్రూరమృగ మేదియైనవచ్చి బాధించునేమో యని యదలుచు నప్పడఁతి గదివలె దొలువఁబడియున్న రావిమొదలులో దూరి కనులు మూయక తన యవస్థగురించి చింతించుచుండెను.

అట్టి సమయంబున నాముఖమంటపములోని కొక పురుషుఁడు వచ్చి యగ్గిపుల్ల వెలిగించి నలుమూలలు పరిశీలించి చూచెను. ఆ వెలుఁగున దిలక వానింజూచినది. చెవులను రవ్వల పోగులును మెడను బంగారుమొలత్రాడునుఁ జేతికి మురుగులును నుంగరములుం గలిగియున్నవి. శరీరచ్ఛాయ నల్లనిదైనను మెఱుఁగుఁ గలిగి యుండుటచే సొంపుగ చూడఁదగియేయున్నది. అన్నిటికి విపరీతమైన పొడువు. వానిం జూచిన సెట్టివారికి నవ్వురాకమానదు. అట్టియాకారముగల యాపురుషునిం జూచి యాచిన్నది వెరఁగుపడుచు నోహో ; యీతని వేషముఁ జూచిన భాగ్యవంతుఁడువలెఁ గనంబడుచున్నాఁడు. ఇంత ప్రొద్దుపోయిన తరువాత నీచీఁకటిలో నొక్కరుఁ డిక్కడికి రానేల ? యని యాలోచించుచున్న సమయంబున మఱియొకఁడువచ్చి పిల్లగాజుయా సెట్టిగారూ ; అని పిలచెను.

ఆ మాటవిని యాసెట్టి ముందరికి వచ్చి యేమిరా ; నరసిగా ; యింత యాలస్యము చేసితివి. అప్పి కనబడినదా ? యేమన్నది ? [illegible] [illegible] యడిగెను.

నరసిగాడు —— బాబూ ; నేనారింటికరిగి అప్పిని పిలవఁగా నా ఘమ్ముఁ [illegible] అప్పిపని నీకేల ? నీవెవ్వఁడవని కేకవేసెను.

సెట్టి— ఓరీవెధవా ! దొడ్డిగుమ్మముదగ్గరకు వెళ్ళి పిలువమంటే పెరటి గుమ్మముదగ్గరకు వెళ్ళినావంటరా ! తరువాత.

సరసి— అప్పుడు పారిపోయి నేను వచ్చుచుండగా దొడ్డిగుమ్మమునకు అప్పివచ్చి నాతో శెట్టిగారిని మరిడమ్మ గుడిదగ్గి యుండమని చెప్పుము. నేను తీసుకొని వచ్చుచున్నానని చెప్పినది.

సెట్టి— (మేనుప్పొంగి) ఆమాట చెప్పినదికదా ! సరే ! ఆమనిషిని నీవు చూచినావురా ?

సరసి— అయ్యెరనావిడేనాఅండి ? చాలా చిక్కియున్నది బాబూ !

సెట్టి— అవును అబ్బా ! చిక్కియున్నను దానియందము చెప్పనలవి కాదురా !

సరసి— ఆవిడ ఆ భేమ్మడి పెండ్లామేనా అండి ?

సెట్టి— అయని పెండ్లామైతే యిన్ని చిక్కులు పడనేల ? మన యింటికే రప్పించుకొందును. కాదు వారింటికి వచ్చింది బంధుగురాలంట దానికొరకు రెండునెలల నుండి ప్రయత్నముచేయుచున్నాను. ఇందు నిమిత్తమై అయన భార్యకు వేయి రూపాయలు వెలంగల రవ్వలజోడు పంపినాను. ఇంకొ చాలదనుచున్నది.

సరసి— ఆమెను మొదట మీరెట్లు చూచినారు బాబూ ?

సెట్టి— శివరాత్రినాడు రాత్రి కోటీశ్వరుని యాలయములో దేవుల దర్శనము చేయుచుండగా జూచితిని. నాటినుండి యూరలు తీసి నేటికి వశపరచు కొనుచున్నాను. అలుకు దగుచున్నది. వచ్చుచున్నారేమో చూడు.

సరసి— (చూచివచ్చి) బాబూ ! వస్తున్నారు.

సెట్టి— నీవు కొంచెము చాటుగానుండుము.

సరసి— చిత్తము బాబూ ! (అని గుడివెనుకకు బోవుచున్నాడు)

అప్పి— (ప్రవేశించి మెల్లగా) శెట్టిగారూ !

సెట్టి— ఏమేవు. ఇక్కడ. ఇక్కడ. ఈలాగునరా తీసికొనివచ్చితి [illegible]

అప్పి— అబ్బా ! మీ నిమిత్తమెన్ని పాట్లు బడితినండి. [illegible] బహుమతి ?

సెట్టి— రాసీ యింతలో తొందర పడియెదవేల ?

అప్పి— ఎప్పటిదప్పుడే. ఇప్పుడు నాకు పనియున్నది.

సెట్టి— (నాలుగు రూపాయలు చేతిలోపెట్టి) ప్రస్తుతమింతే [illegible] రేపు మాయింటికి రా.

అప్పి— చాలు. చాలు. సిబారీ చలిస్తను. [illegible]

అని పిడి బారవై చుచున్నది)

సెట్టి— ఏమంటావు ?

అప్పి— పదికాసు లిమ్మంటాను.

సెట్టి— సరే రేపిస్తాను. అందాక యిదివుంచు. అప్పీ ! అప్పు[illegible] చెప్పించినావు ?

అప్పి— నిన్న మధ్యాహ్నము రామాభాయిగారు తల నొప్పి [illegible] పట్టువేసికొని మూల్గుచుండగా నేను మరితమ్మ పూనిపని శివాడితిని.

సెట్టి — ఏమని శివాడితివి ?

అప్పి— ఆదివారమునా దర్థరాత్రి పేరంటాలుచేత నా గుడికి [illegible], పానకము, వడపప్పు, పక్కలాకులు, సాంబ్రాణి పంపించుము. లేనిచో [illegible] [illegible] శివాడితిని.

సెట్టి— తరువాత.

అప్పి— తరువాత ఆమె అట్లు దండముపెట్టి మీదుఁగట్టి నేడి రాత్రి గుడికి [illegible] అయ్యమ్మ [illegible] బతిమాలికొన్నది.

సెట్టి— తరువాత.

అప్పి— ఆకాంత యంతయుఁ [illegible]. కావున మాట తీసివేయలేక చొప్పుచున్నది

సెట్టి— ఈ సంగతి రామాభాయి మగఁడెఱుగునా ?

అప్పి— ఎఱుగఁడు. అమ్మో ! యెఱిఁగిన నామెను ఇట్లు కదలనిచ్చునా? ఆమెయందే ప్రాణము

సెట్టి— అంతేగాని [illegible] నామెతో చెప్పలేదా !

అప్పి— కొంత చెప్పితి. అక్కడ సెట్టిగారుంటారు ఆయనతో [illegible] మాట్లాడవలయునని, అదియునుంగాక యిక్కడికి వచ్చినతారువాత నీవు [illegible] ? చెప్పవలయునా ? నిన్ను జూచిన ... అని నగను పలికి నవ్వినది.

సెట్టి— సరిలే మాటకు చెప్పితివి, ప్రొద్దుపోయినది తీసికొనిరా. [illegible] సరిపివచ్చితివి ?

అప్పి— ఇదిగో మాయింటికి వెళ్ళినట్టునని చెప్పి [illegible] మీఁద కూర్చుండఁబెట్టి వచ్చినాను. పోవలయును. నీవు [illegible] వల్కరింపకేం.

సెట్టి— నే నెక్కడుందును ?

అప్పి— [illegible] స్తంభంచాటున [illegible]. నేను [illegible] [illegible] సన్మానించినది.

సెట్టి—(సమంతటోషం) సరేసరే ! [illegible] [illegible] !

నరసి—(వచ్చి) యెక్కడ ! బాబూ ! యెక్కడ ?

సెట్టి— కడుపుమీఁదరా ! బాబో ! గుండెలలో కెక్కినదిరా !

నరసి— అయ్యో ! అయ్యో ! కడుపుమీఁదనే ! ఏదీ అగ్గిపెట్టి (అని పుచ్చుకొని పుల్లరాచి వెలిగించి) అమ్మయ్యో ! మండ్రగబ్బంతో.

సెట్టి— మండ్రగబ్బే ! చచ్చిపోతానురో.

నరసి— భయములేదు. నల్లదిలెండి. వచ్చినవేళ మంచిదికాదు. బాబూ ! ఇంటిఁ బోదామా ?

సెట్టి— అయ్యో ! యేలా రానురా ! ఆ చిన్నది వస్తున్నది. యేలాగో బిగపట్టుకొని వుంటాను. కాని నీ వింటికిఁబోయి నా పెట్టిలో తేలుచెక్క యున్నది. తీసికొనిరా.

చిత్తముబాబూ ! (అని తాళముచెవి తీసికొనివాఁడు నిష్క్రమించుచున్నాఁడు. అంతలో అప్పివచ్చి మెల్లగా,

అప్పి— శెట్టిగారూ ! ఆమె వస్తున్నది. జాగ్రత్త.

సెట్టి— అప్పేవు ! నాపని అయినది. మండ్రగబ్బ పొత్తికడుపు క్రింది కుట్టినది. గుండెలో బరువెక్కువైనది. దానియందుఁగల మక్కువచే నట్లుంటిని కాని ప్రాణాలు పోవుచున్నది. ప్రాణం వలసినంత బాధపెట్టుచున్నది. అయ్యబాబో ! (అని యరచుచుండెను)

అప్పి— (స్వ)పోనీ యీదినమునకు దాటినదికదా ! ఈ బొజ్జకసరయ్యను జూచి యాచిన్నది మాట్లాడునా ? అదియునుగాక ఆమె మంచిగుణవంతురాలు. కానిమ్ము. రేపు నాబహుమతి లాగికొనిమరీ పనిచేసాను. (ప్ర) ఆలాగునా ? అయ్యో ! మంచి విఘ్నమే వచ్చిందే ? పోనీయండి యీవేళ వూరికే చూడండి ఎల్లుండి మళ్ళా తీసికొనివస్తాను.

సెట్టి— అందుకోపరసు యింటికిఁ బోవుచున్నాను. ఆ చిన్నదాన్ని [illegible] బాధ కనంబడుచుంటలేదు.

అప్పి— ఏమి [illegible]. (అని మందహాసముగా) అమ్మగారూ [illegible] రంతే. ఇదే అమ్మ[illegible].

మహీశ— అప్పీ ! [illegible] ప్రత్యక్షమైనవ్వ (అని దానితో నడి తిరిగివచ్చి [illegible] ప్రవేశించి) [illegible] యున్న [illegible] యేమి ?

అప్పి— తలుపులుమూసి గొర్పరిగించి [illegible] పోవను. రాత్రి యిక్కడ [illegible] నై [illegible] పెట్టుదును. [illegible]

మహీశ— (దీపము వెలిగించి [illegible] దెచ్చి యుపహారముల నైవేద్యము పెట్టి చేతులు జోడించి)

అమ్మా ! భవానీ ! నీవు త్రిలోకవంద్యురాలవు నా యిచ్చిన సమర్పణ రములఁగైకొని మా యజమానురాలి తలనొప్పి పోఁగొట్టి యనుగ్రహింపుము. ఆమెకు సంతానము గలుగఁజేయుము. దేవీ ! భక్తజన వాత్సల్యమేపార మదీయచిత్తం బెప్పుడు పాతివ్రత్యగుణవిశిష్టంబై యుండునట్లనుగ్రహింపఁ బ్రార్థించుచున్నాను. నన్ను నా వల్లభునితో నెప్పుడుఁగూర్తువో ! నిన్నే నమ్మియున్నాను. ఇదియే నీకుఁ బదివేల నమస్కారములు.

సెట్టి — (స్వ) అయ్యయ్యో ! నాపాలిట కీపాడుతేలెక్కడవచ్చినదో. కార్యము సిద్ధపడినప్పు డనుభవించుటకు యోగము లేకపోయినదిగదా. ఆహా ! ఆ మోహనాంగి మోమెంత వింతగానున్నదో యొక్కసారి ముద్దుఁగొనిన జన్మము సఫలముగాదా? కానిమ్ము. ఎల్లుండి రాత్రి యెప్పుడు కన్నులబడునో.

మహిళ — అప్పీ ! ఈ లాగునరా ! అక్కడ నెవ్వరితో మాట్లాడు చున్నావు ? ఈ పాత్రలం గైకొనుము. వేగమింటికి బోవుదము. అర్ధరాత్రమైనది.

అప్పి — చిత్తము. ఎవ్వరును లేరు. నాలో నేనే యేదియో పాడుకొను చున్నాను. (అని పాత్రలం గైకొని ముందులాంతరు బుచ్చుకొని చూపుచు మహిళతో గూడ నిష్క్రమించినది).

అంతలో నరిసిగాఁడు తేలుమందుఁ దీసికొని వచ్చి బాబూ ! యెందున్నా రని పిలిచెను.

సెట్టి — యిదిగో యిక్కడున్నాను. మందు తెచ్చితివా ? అబ్బా నా ప్రాణములు పోవుచున్నవిరా ! యింతదనుక యీ చిన్నది యున్నది కావున బాధ కనుపించినదికాదు. ఇటురా ! నా భార్య లేవలేదుగద ?

నరసి — నేను పెట్టి తడుము చుండఁగా ఎవరు వారన యదరిపడి యమ్మగారు లేచిందండి.

సెట్టి — అది యెందుకని యడిగిందా యేమిటి ?

నరసి — అడిగినాది తేలు చెక్కకై వచ్చితిని. బాబుగారికి తేలుకుట్టిం దని పొరపాటు చేత చెప్పినాను బాబూ !

సెట్టి — ఓరీ వెధవా ! యెంత తెలివి తక్కువ వాఁడవురా ! అమ్మవారి గుడి దగ్గర ఉన్నానని కూడ చెప్పినావా యేమి ?

నరసి — (తొందరపడి) ఆ మాటయుం జెప్పితిని బాబూ !

సెట్టి — అయ్యో ! యిక్కడికది రావదము లేదుగద !

నరసి — తేలో పామో ! అని భయపడి అమ్మగారు బండి కట్టించుకొని వచ్చుచున్నారు బాబూ !

సెట్టి — యెంతదూరములో నున్నదిరా ? వెధవకాన !

సెట్టి — బాబూ దగ్గిరకే వచ్చినారు.

సెట్టి — కొంప మునిగినదే. నీ వెదురుపోయి యిక్కడ లేరనిచెప్పుము. (అని యంచొక చిన్నగదిలో దూరి తలుపులు వైచికొను చున్నాఁడు. సరిసిగాడు గది వెనుకకు పోవుచున్నాఁడు.)

అంతట సెట్టి భార్యవచ్చి బండిదిగి కరదీపిక యెత్తి నలుమూలలు చూచుచు దాసీ! యిక్కడ నెవ్వరు లేరేమి? ఇంటికి పోయినారేమో కదా యనుటయుఁ నా దాసి యమ్మగారు! యింటికి వస్తే మనకు గనంబడరా? మఱియొక చోట నున్నా రేమో! యనుటయు సెట్టిభార్య ఓసీ! యీ దీపము దీసికొని నలుమూలలు చూచిరా. (అని పంపినది) మెఁటదీపముతో నాలుగు దెసలు పరీక్షించి యెవ్వరిం గానక దాసిచెట్టు మొదట వేదికపై దొంగ స్త్రీవలె పోవుచున్న తిలకం జూచి యెవ్వరు నీవని గద్దినా లేపినది. అది కన్నులు నలిపికొనుచు లేచి నా పని మీకేమి? మేము బాట సారులమని యుత్తరము చెప్పినది. ఇక్కడ మా సెట్టిగా రుండవలయు నేమెరో నీ వెఱుంగుదువా? యని యడిగిన సతీతిలక యా గదిలో నున్నాఁడని ప్రేలితోఁజూపి నది. అప్పుడది యా గది తలుపులు తెరచి మోకాళ్ల నక్కియున్న సెట్టింజూచి భయపడి అమ్మయ్యో! యింటెవ్వరో యున్నారని కేకవైచి యూపలఁబడినది. యెవ్వతే? యెవ్వరే! సెట్టిగారేమో చూచితివా? యని సెట్టి భార్య యడిగిన అమ్మా! మన సెట్టిగా రట్లేల నక్కియుందురు? దొంగవానివలె నున్నాడని చెప్పినది.

సెట్టిభార్య దీపమెత్తి లోపలికిఁబోయి భిత్తి నంటుకొని శవములాగున నిలు వంబడియున్న మగనింగని అయ్యో! నీ కిదియేమి ప్రారబ్ధము వచ్చినది? కానిపనులు కిట్లు వచ్చితివి కాబోలు నిదియా తెలిసినది. తేలనిన నేమోయను కొన్నాను. కానిచో నీ యర్ధరాత్రమున నీ యమ్మవారి గుడికి రావేల? నీ కెన్నియేండ్లు వచ్చినను బాడు చేష్టలు మానితివికావు. పదపద అని పెడబట్టుకొని బైటకి గెంటివేసినది. ఆ సెట్టి మాఱు మాటాడక యాగెంటుతో మండపమున కవ్వలఁబడియెను. పిమ్మట నా కొమ్మ సరిసిగా! సరిసిగా! యెక్కడ నున్నావు వెధవా! నీ విందులకు సహకారివై మాయ మాటలు చెప్పుచున్నావా? యింటికిరా. నీ సంగతి! యని పలుకుచు సెట్టిభార్య సెట్టి బండియెక్కిన తరువాత దాను గూడనెక్కి దాసి వెనుక నడుచుచుండ నింటికి బోయి నది.

ఆ విశేషము లన్నియుం జూచినది కావునఁ దిలక మిక్కిలి విస్మయముఁ జెందుచు నా సతీతిలకము మొగము దీపము వెలుఁగున గనంబడినది. పోలిక చూడ రాచ బిడ్డవలె, దోచుచున్నది. ఆమె స్తుతివచనంబులు విన యోగ్యురాలు కాని కులట కాదు. ఆమె నీ కోమటి శెట్టి మోహించి ద్రవ్యము కఱచుపెట్టుచున్నాఁడు. బ్రాహ్మ ణుఁడు పెండ్లాము దవ్వలఁబోడు వీని వలన లంచము గైకొని కైతవము పన్ని

నిక్కడికి బంపినది గాని మఱచియుండుట కాదు. సెట్టి భార్య పీనిని భాగముగాఁ గొట్టినది. లోభగుణమున సెట్టి యింతయైన సున్నదని తలంచుకొనుచు నా రాత్రి వేగించినది.

మఱునాఁ డుదయంబునఁ గాలకృత్యంబులు నిర్వర్తించికొని తిలక యా పట్టణములోఁ బ్రసిద్ధి గాంచిన మార్గంబునఁ బడి పోవఁ దొడంగినది. అది మిక్కిలి గొప్ప పట్టణము గనుక ... గసంబడలేదు. దైవికముగా బ్రాహ్మణులున్న వీథి గనంబడుటయు నందెవ్వరేని భోజనము పెట్టుదురేమో యని యిల్లిల్లు ... భోజనముఁ జేసి కూర్చుండి యున్న బ్రాహ్మణు ... తిలకం జూచి అమ్మా! నీ దేయూరు? పలు మాఱు తిరుగుచున్నావని యడిగిన అయ్యా? మాది చాల దూరదేశము. ద్వీపాంతరమందున్న యమరావతీ పురంబున కరుగుచున్న దాన. మేము శూద్రులము. ఆఁకలి యగుచున్నది పట్టెడన్న మెవ్వరైన పెడుదురేమో యని తిరుగుచున్న దానని చెప్పిన నవ్విప్రుం డిట్లనియె.

అమ్మా! అడిగినం గాని యమ్మయైనఁ బెట్టదను సామెత వినలేదా? ఊరక తిరిగినఁ బిలిచి నీ కన్న మెవ్వరు పెట్టుదురు? పాపమెప్పుడు నోరుల వడిగినదానవు కాపు దాఁబోలు, రమ్మ మా యింటఁ గుడువుమని పలుకుచు అప్పీ! యిటురా. యని యొకదాసిం బిలిచి యీ యమ్మకిఁ దొడ్డిదారిం దీసికొని పోయి యన్నము పెట్టింపుము అమ్మగారితోఁ జెప్పుము పొమ్మనవుడు నా దాసి తిలకం దొడ్డిదారిని లోపలికిఁ దీసికొనిపోయి యొకచో విస్తరివేసినది. అంతలో మఱియొక కాంతపళ్ళెముతో నన్నము తీసికొని వచ్చి వడ్డించినది. తిలక భుజించుచు నామె చక్కఁదనముఁ జూచి యాశ్చర్యమందుచు రాత్రి యమ్మవారి గుడికి వచ్చిన చిన్నది యామె కాదుగద. అప్పి యను నది యీ దాసి గాఁబోలు. ఆ కోమటిసెట్టి యామెం జూచి వలచుట యబ్బురమా! యని యనేక ప్రకారములఁ దలంచుచు భుజించునది.

నాపడిన ఘమ్మట నలసటగా నుండుటచే నా చావడిలోనే పరుండి యచ్చటి వారితో నేడి సో ముచ్చటింపుచుండెను. అంతలో నా లోపల నుండి మఱియొక స్త్రీ వచ్చి అప్పీ మఱల నేఁడు తలనొప్పి వచ్చుచున్నదేమే? అయ్యో! క్రమముగా బలియుచున్నదే. నిలువలేనని నేలఁ జతికిల బడినది అప్పుడు అప్పి తలవిరియఁ బోసికొని యిటునటు త్రిప్పుచు శివ మాడఁ దొడంగినది.

నేను మఱిదమ్మను; నాకు నిన్నఁ బంపిన యుపహారములలోఁ బెరుగు లేకపోయినది. దానం జేసి, నీకి నొప్పి మఱలఁ గలిగించితిని. మూఁల మంగళవారము రాత్రి పెరుగుతోఁ బంపితివేని నీ నొప్పి పోవునని యా శివలోఁ బలుకుచుండుటయు నా స్త్రీ తల్లీ! నీ వెట్లుకోరెదవో అట్లు జేసెద రాత్రి నీ గుడి కుపహారము మఱలఁ బంపెదను నా నొప్పి మాన్పఁ జేయుము. నీ మహిమఁ దెలియుటయు నంతలో నా దాసి శివమాడుటఁ జాలించి కొంతసేపు తలంచూచుచుఁ దిరుగ మాట్లాడఁ దొడంగినది.

రామాభాయియు అహా ! నా తలనొప్పి యెంతలో పోయినదో ! శక్తిసంపన్న మిక్కిలి కొనియాడఁ దగినది గదా ? యని స్తోత్రములు సేయుచు దాపువనున్న చిన్నదానితో మహిళామణీ ! నీవు నా నిమిత్తము రేపు కూడ శ్రమపడవలయుం జుమీ యని చెప్పిన నామె యంగీకారము సూచించుచుఁ దల యూచినది.

ఆ సంగతి యంతయు జూచి తిలక మిక్కిలి యాశ్చర్యపడుచు నాహా ! స్త్రీ లిట్టి కార్యములకైన వెఱవరు గదా. ఒరుల ననసేల ? నేను మాత్రము విచిత్రములు వన్నలేదా ? యని తలంచుచుఁ గానిమ్ము. ఈ మహిళామణి యెవ్వతెయో వీరింట నేమిటికి వసించినదో తెలిసికొనవలయు. ఈమె గుణము మంచిదివలెఁ గనం బడుచున్నది. రామాభాయి యామెను మోసము చేయఁదలంచుచున్నది. ఈ సంగతి యా యజమానుం డెఱుఁగఁడు. ఆయన చాల మంచివాఁడు ఈ రహస్యమాయ నతోఁ జెప్పి వెల్లడిచేయుదునా ! యని తలంచి పోనిమ్ము. ఈ గొడవ నా కేల ? రే పాగుడి దగ్గరకుఁబోయి యేమి జరగునో చూచెదంగాక యని నిశ్చయించి యప్పుడు వారితోఁ జెప్పి యనిపించుకొని యెక్కడికోపోయి యమ్మవునాఁడు రాత్రి యథా ప్రకారము పోయి రావిచెట్టు మొదటనున్న వేదికపైఁ బండుకొనియెను.

ఆ రాత్రి గొంత ప్రొద్దుపోయిన తరువాతఁ గోమటిసెట్టి నరిసినాసి వెంటఁ బెట్టుకొని మెల్లగా నా గుడి దగ్గరకు వచ్చి ఓరీ ! ఆలస్యము జేసితివేని నాభార్య యను మానముపడి మఱల నిచ్చటికి రాఁగలదు. నీవు సాయంకాలముపోయి అప్పితోఁ బెండలకర దీసికొనిరమ్మని చెప్పితివిగదా ! యింకను రాలేదు. నీవు పోయి యాకాడ గనంగొనిరమ్ము. ఈవేళ వాఁడు తాగికొని వచ్చితినిలే. తేలు నన్నేమియుజేయ లేదనిచెప్పి వానిం బంపి యొకమూల మంటప స్తంభము దాపున గూర్చుండెను. ఆవీఁట వీరుఁడను సాలెవాఁడు కుమారునికి జబ్బుచేసినంత నమ్మవారి కుపహార మిత్తునని మ్రొక్కికొని యా దివసంబున భార్యచే నయ్యుపహారమునుఁ బట్టించుకొని దాను వెనుక దండమును చేతఁబూని నడుచుచు నయ్యమ్మవారి గుడిదగ్గిరకు వచ్చెను.

అందుదాను దూరముగా నిలువఁబడి భార్యను మంటపములోనుండి నైవేద్యము పెట్టిరమ్మని నియోగించెను. ఆ యువతియు నమ్మవారి ద్వారమున నిలువంబడి దీపము వెలిగించి పండ్ల నైవేద్యము పెట్టి మ్రొక్కి తిరిగి వెళ్ళఁబోవు సమయంబునఁ గోమటిసెట్టి యదియే మహిళామణి యనుకొని తమి నిలుపలేక యడ్డమువచ్చి చిగురుబోడీ ! నిలునిలు మెక్కడికిఁ బోయెదవు ? నీ నిమిత్తము రెండు నెలలనుండి వేచియున్నాను నామనోరథము తీర్పుము. నీకుఁ గావలసినంత ధన మిచ్చెదనని పలుకుచుఁ జేయిపట్టుకొని లాఁగఁబోవఁదొడంగెను. అప్పు డప్పడఁతి అమ్మయ్యో ! నన్నెవఁడో పట్టుకొనుచున్నాఁడని యరచినది. ఆ ధ్వని విని వీరుఁడు సత్వరంబునం జనుదెంచి యెవఁడవురా నీవు ? అని యదల్పుచు నాసెట్టి పొట్టమీఁద నొక్కతన్ను తన్నెను. ఆ దెబ్బ యాయువుపట్టునఁ దగిలి కోమటి గిలగిలఁ గొట్టు

కొనుచు నిమిషములోఁ బ్రాణములు వదలెను. అప్పుడు మీరలు దీపము వెలిగించి యాసెట్టి చచ్చుట దెలిసికొని యోహో ! మోసము వచ్చినది. నాతప్పువలన వీఁడు మృతుండయ్యెను ఎవ్వరైనం జూచిన నాకు మాట వచ్చునని తలంచి తనదగ్గరనున్న తాళముచెవులతోఁ బ్రయత్నముమీఁద నాగుడి తలుపులు తెరచి భార్య సాయముపట్టి వాని నాగుడిలోనికి దొరలించి మరలఁ దలుపులు బిగించి యెవ్వరికిం దెలియకుండ రహస్యముగా నింటికిం జనియెను.

ఆ సంగతి యింతవఱకు చెలరేగకుండినది తెలియకయున్నది. అంతలో మహాళాయమాస యప్పుడు తొలినాటి సాయంకాలమున నాయాలయము దాపునకు వచ్చినది. అప్పుడు గుడియందు గానక తలుపులు తీయఁబడుండెను. మహాళయమున దీపము వెలిగించి పూర్వమువలెనే యుపహారము లమ్మవారికి నైవేద్యముఁ జేసి మఱల నింటికిం బోవలయునని తలంచుచు అప్పుడు పిలచినది అప్పి సెట్టిజాడ నరయుటకై నూరడముగాఁ బోయినది. కావునఁ బలికినదికాదు. అప్పుడు దానిజాడఁ గనుచు ద్వారదేశమునఁ గూర్చున్న సమయంబున సెట్టిభార్య మగని నింటిలోఁగానక యనుమానముపడి బండియెక్కి వెనుకటి రీతిగానే యక్కడికి వచ్చినది. మహిళ బండిలో వచ్చినవారెవ్వరో యని యాలోచించుచున్న సమయంబున సెట్టిభార్య బండి దిగి దాసి దీపముపట్టుకొని ముందునడువ నమ్మవారి గుమ్మము దగ్గరకుఁ బోయి యందున్న మహిళంగాంచి నీ వెవ్వతెవు ? ఒంటరిగా నిచ్చటికేమిటికి వచ్చితివో చెప్పుమని యడిగిన నామె యేమియు మాటాడినదికాదు. అప్పుడు సెట్టిభార్య మునుపు వోలె తనభర్తయం దెచ్చటనో దాగియున్నాఁడని తలంచుచు రామీ ! యాగదిఁజూడు మని చెప్పినది. అప్పుడు వెనుకటిగది తెరచిచూచి యందుఁగానక యది అమ్మా ! యిందులేరు. ఆ లోపల నున్నారేమోయని పలికి గుడితలుపులు తోసినది వీరుఁడు గుడితలుపులు మాత్రము జేరవేసెనుగాని మఱలఁ దాళము వేయలేదు. కావున నా తలుపులు వచ్చినవి. అప్పుడు రామి లోపలికిఁ బోయి యందొకమూలఁ బడియున్న సెట్టింగాంచి అమ్మాగారూ ! సెట్టిగా రిందున్నారు. రండి. అని పలికిన నాపలికి యలుకతో రామీ ! యిటురా ! అందుండనీ యని పలికి యదివచ్చిన తరువాతఁ జూచితివా ? వీరాండ నాకొంప ముంచుచున్నది. దీనిం దగిలికొని సెట్టి ప్రతిదినము రాత్రులయం దిచ్చటికి వచ్చుచున్నాఁడు. మొన్నరాత్రి మనతో బాటసారులమని చెప్పినది. కానిమ్ము. వీరియువురను దలవరుల కప్పగించి దండింపఁజేయుదముగాక యని పలుకుచునామెను బలాత్కారముగా నాగుడిలోనికిఁ ద్రోసి రండా ! నీవుకూడ నిందుండుము. రేపు ప్రొద్దుట మీయిరువుర పనిఁ బట్టింతునని యనుకుచుఁ దలుపులు [illegible] గొళ్ళెముఁబెట్టి కూర్చున్నది.

అంతలోఁ దెల్లవారినది. సెట్టిభార్య అప్పటికింకం దెరువకయున్న తలుపులం దెరపించి యిందొక రంకులాడి నా మగనితోఁ గ్రీడింపుచున్నది. రెండు

మూఁడు తేపలు పట్టుకొని క్షమించి విడిచిపెట్టితిని. ప్రతిదినము రాత్రుల నింటి సాంకేతికము జేసికొని వచ్చుచుండ నెన్ని నాళ్ళూరకుండును ? ఇయ్యవరం బట్టుకొని లోపలఁబెట్టి గొళ్లెముపెట్టితిని చూడుఁడు. వీనికిఁ దగిన శాస్తి చేయు డనవుడు విని కొనినది. అప్పుడు నాంచారగుడితలుపులు తెరచి యాప్రాంతమున నలుబడి పిస్సులు స్వాధనశోక వివశయై పరమేశ్వరుని ధ్యానించుచున్న మహిళామణిం గాంచి వైదేహి రమ్మా. రమ్మా. నీవిట్లు రిచ్చయొక్కినది. తల వాల్చికొనిన బ్రహ్మణసములేమని పలికిన నులికిపడుచు నక్కలికి వాకిటకు వచ్చినది.

అప్పునాగడిలో సించక చీకటిగా నుండుటచే సెట్టి చచ్చిపడియున్న వాఁడని తెలిసికొనలేక వచు డియున్నాఁడనుకొని సెట్టి గౌరవమంతయుఁ బూర్వము జీఁగియున్న వారె కావున తలవరులు సగౌరవముగా సెట్టిగారూ ! రండి రండి. తెల్లవారినది మీవంటివా రిట్టివనులకుఁ బూనుకొందురా? యని పలికిరి. కాని సెట్టి లేవలేదు. అప్పుడు సెట్టిభార్య రామి : మాపాటికి రమ్మనుము! ప్రజల మొగము చూచుటకు సిగ్గుపడుచున్నాఁడు కాబోలు ! సిగ్గుండిన నీలాటిపను లేమిటికిఁజేయును ? ఎక్కడనో మంచి తొత్తునే సంపాదించెనులే. రండా ! నీవిదివఱకెంతటికొంపలు దీసితివి! అని మహిళామణిం బాడుచుచుఁ బరుషములాడఁ దొడంగినది. అంతలోఁ దిలక యాచర్యలన్నియుఁ జూచుచున్నది. కావున మహిళ నిర్దోషురాలని తెలిసికొని జాలిపడి యచ్చటికి వచ్చినది.

ఆ లోపల రామి లోపలికిఁబోయి సెట్టినిలేపి, లేవకుండుటచే బిగ్గరగాఁ బిలిచియుఁ బ్రతివచనంబుఁ బడయక విసిగి వాకిటకు వచ్చి అమ్మా ! సెట్టిగారు చాల భయపడినారు ఎంతపిలిచినను మాట్లాడుటలేదు. మీరేపోయి పిలువవలయునని చెప్పిన నప్పుడఁతి భయమేమి ? తప్పున్నదిగదా యింతమేత పాఱవేసినచో నందలు వచ్చు లగుదురు. ఇఁక నెన్నఁడు నిట్టిపని చేయఁడని యిట్టు చేసితిని. అని పలుకుచు లోపలికిఁబోయి చేయిపట్టుకొని లెండి లెండి. అయ్యో ! చీఁకటిలోఁ గింపబడుచున్నా రేమి ? అవును. ఇంటిదగ్గర మూఁడు పబుఁఘలు విడిచిన నొత్తుచున్నదని పలికెదరు. ఇక్కడిదియే సుఖముగానున్నది వాఁకిటి లోపలి వచ్చినదానేమి ? పరిహాసమున కిట్లు చేసితిని. మగవారలుగదా ! మీ కేమితప్పు ? తలవరులు మిమ్మేమియుం జేయరు. రండి అని యూరక ప్రతిమాలఁ దొడంగినది.

అంతలోఁ గొంత వెలుఁగు వచ్చినది కావున ముఖమై లక్షణము స్పష్టముగాఁ గనంబడినది. నిదానించి చూచి అమ్మయ్యో ! సెట్టి కన్నులిట్లు తెల్లవడ్డ వనిన వేమి ? ప్రాణములున్నవియా ? యని యదలుచు నూపిరి పరీక్షించి గాలిం గానక నుంతలు బాదుకొనుచు అయ్యో ! అయ్యో ! మా సెట్టిని నీరంకులాడి చంపివైచెనో యని యఱచుచుఁ బెద్దధ్వనితో నేడువఁ దొడంగినది. అప్పుడు తలవరులు లోపలికిం బోయి పరీక్షించి సెట్టి చచ్చెనని నిశ్చయించి యాపీనుఁగును వాకిటికిఁ దీసికొనివచ్చి

పమునం బెట్టెను. అంతలో నా రాత్రి వెలసి రాజభటులు గ్రామాధికారులు లోనగు వారందఱు నచ్చటికి వచ్చి పరీక్షించి యాతని నర్లెవ్వరు చంపిరని యడిగిన సెట్టిభార్య చెప్పిన మాటలంబట్టి మహిళామణియే గదితో వానిం జంపినదని తలవడం జొచ్చిరి. ఆర్యభట్టు గారింటిలోనున్న యాఁడుది మరిడమ్మ గుడిలో నున్న రాత్రి సెట్టితో నుండఁగా జూచి సెట్టిభార్య తలుపులు వేయగా సెట్టిం జంపినది అను వార్త పట్టణ మంతయు వ్యాపించినది. అప్పటికిని సంగతి నిశ్చయమేదియు తెలిసినదికాదు.

మఱునాఁ డింటికిఁబోయి రామాబాయితో నచ్చట జరుగుచున్న సంగతు లన్నియుం జెప్పినది. తనకేమి మూడునోయని రామాబాయి భయంపడుచు నప్పితో నా రహస్యమేమియు వెల్లడిచేయఁగూడదని గట్టిగా మహిళామణి యెంచున్నదని యడిగిన రాత్రిగదిలోఁ బరుండినది. ప్రొద్దున్న నాకుఁ గనంబడలేదు. ఆమాటయే యిప్పుడప్పి నడుగుచున్నాను. పొరుగింటి కెక్కడకేనిఁ బోయినదేమోనని రామాబాయి యుత్తరముఁ జెప్పినది. అప్పు డార్యభట్టు ఓసీ ! దాని నింటిలోఁ బ్రతిదినమురాత్రులు జూచుచున్నావా ? యని యడిగిన నాపెకొద పండుకొనునప్పుడును మఱల నుదయంబున జూచుచుందును. నీలోపల జూచుటకు నాకేమిపనియని చెప్పినది.

అప్పుడా బ్రాహ్మణుఁడు నిట్టూర్పు నిగుడింపుచు అది ప్రతిదినము నేమి చేయుచున్నదో చూచితివా ? రాత్రులయందు మరిడమ్మ గుడిలో పోలిసెట్టిని గలిసి కొనుచున్నదఁట. మనమాదర్శమేమియు నెఱుంగము. అది యెదు గుణవంతురాలని కొనుచున్నను నిన్నరాత్రి వానిసంగతి తెలిసికొనుమువచ్చినదో గుడిలోఁ జంపినదఁట. రాజభటులు దానిం బట్టికొని విచారించుచున్నారు దానిమూలమున మనకుఁగూడ నపకీర్తి వచ్చినదని యున్నదంతయుఁ జెప్పెను.

అంతలోఁ బిలక యప్పటికిఁ బరుగిడికొనివచ్చి యార్యభట్టుం బిలిచి అయ్యా ! మీరు నమస్కారము చేయుచున్న మహిళామణి సెట్టిం జంపినదని రాజభటులు నిర్బంధించి చదురనరుఁ దీసికొనిపోవుచున్నారు. పాపమా మనిషి యలుగదు. ఏమన్నను మాటాడక మౌనముద్ర వహించి తప్పుఁ జేసినదానివలె గనంబడుచున్నది. పిలవఁబోయి యామెను గాపాడుఁడని వేడికొన్నది.

అప్పుడా విప్రుఁడు బాలబాలు దాని యుత్తరోత్తరమంతయుం జెప్పినది. మాయింటనున్నదని చెప్పినదో మాకుఁగూడ మాటరాఁగలదు. ఓసియమ్మ ! దాని నొంటిగ మాతోడ మాయన్న యప్పగించెనుగదా యని పుత్రికా సర్వశేషముగాఁ బంపినంతి. నీకిప్పుడు తెలిసిన సంగతించుచున్నాయని పలుకగాఁ దిలకి అయ్యా ! తమరిట్లు సెలవిచ్చిన [illegible] సుదియు నిరుపమసుందరాలు యనార్థమంతయు నేను మీకు [illegible] [illegible] రక్షింపుఁడని వేడికొనిన మనసు కరగి యార్యభట్టు నదాయనఁబోవుటకుఁ బ్రయత్నించగా భార్య వలదనవలదు. అది విడిచుకొని మనమేఁడఁ బడఁగలము. మనము

అక్కయా ! చెల్లెయా ! యేమో అన్నగారప్పగించినారుగదాయని నాలుగు దినము లన్నము పెట్టితిమి. ఆగొడవలన్నియు మనకేలనని వారించినది.

అప్పు డార్యభట్టు అమ్మీ ! నీవెవ్వతెవు ? దానితో నీకి చుట్టరికమెక్కడఁ గలిసినది ? దానిపై నీకింత ప్రేమయేల గలుగవలయునని యడిగిన దిలక అయ్యగారూ ! ఆమె యెవ్వతియో నే నెఱుంగను. కాని విర్దోషురాలని నిశ్చయముగాఁ జెప్పఁగలను. మొన్నను భుజించునప్పుడు మీయింటనే చూచితినని చెప్పుచుండగనే రాజ భటుఁ డొకండువచ్చి యార్యభట్టుగా రిల్లిదియేనా యని యడిగెను. ఆమాట విని యతండు భయపడుచు అయ్యో ! మాకొంపయు మునింగినది. రాజదూతవచ్చి నాపే రడుగుచున్నాఁడు. ఏమిచేయుదును? ఎక్కడ దాగుదును తలంచుచుండ నాకింతియుండు లోపలికివచ్చి బాపఁడా ! ఆర్యభట్టువు నీవేనా ? నిన్ను జదురునకుఁ దీసికొనిరమ్మని మాదండనాయకుఁ డాజ్ఞాపించెను. రమ్మనుటయుఁ దిలక అయ్యా ! తమకేమి భయము ? పదుండు నేనుఁగూడ వత్తునని చెప్పినది. అప్పుడు వారందరుఁ గలసి బావడి దగ్గిరకుఁ బోయిరి. అతడు మహిళామణి యాబావడిలో నొకమూల దలవాల్చు కొని నిలువంబడియున్నది. చమూపతి ఆర్యభట్టుం జూచి యిట్లనియె.

చమూపతి— అరే ! బాపనాడా ! నీకి యీఆడదీ యేమీ కావాలా ?

ఆర్య— మహాప్రభో ! నాకేమిన్ని కాదు.

చమూ — కాకపోతే మీకి యింటిలో యెందుకు వుంటాలీది ఖాంచోతు.

ఆర్య — ఖాంచోతు మా యింట్లో యెప్పుడూ వుండలేదండి.

చమూ — అరే ఖాంచోతుకాదు. ఆయది మీకి యింట్లో యెందురు వుంటాలిపోయ్.

ఆర్య — అదాండి. మా అన్నగారు పరిదుప్ప సూరిపించుచుండఁగా బోగాగావేసిన గడ్డిలో వచ్చి యిది కూర్చున్నదట. అప్పు డా యన యింటికిఁ దీసి కొని వచ్చి కొన్ని సంవత్సరములు తన గద్దల నుంచుకొని చచ్చిపోవుచున్న సమయం బున నా కప్పగించి దీని యావజ్జీవము పోషింపుమని చెప్పెను. అందు మూలమున దీనిని మా యింటిలో నుంచుకొన్నామండి.

చమూ — అరే ఖాంచోతు. దీనిని మీ అన్నగారికి వుంచుకున్న మనిషా నాకి ఆలా సెప్పవేమి.

ఆర్య — వుంచుకోవడం అనగా తప్పుమాట కాదండి పెంచుకున్నారన్న మాట.

చమూ — ఇది ఇప్పుడు పెద్ద సెల్లెకి పొట్లమీద నుంచి మాట్లాడదేమి ? అరే ఖాంచోతు యిది సిగ్గు సిన్ని వుంది గోలిసెల్లె సెల్లె మూర్ఖయా నీసిందివోయ్

ఆర్య — ఇది యింటిదగ్గర దేవుడు మాట్లాడేది కాదు.

తిలక — అయ్యో ! నా నోరునవని యున్నది. ఆమె లోపలియు

నేరము చేయలేదు. సెట్టి నిధి చంపలేదు. అంతయు నాకుఁ దెలియును, దైవసాక్షి మున నిజము సెప్పెదను.

చమూ — అరే ఖాంచోత్ దీనికి యెవ్వరు జే.

అర్యా — అది యెవ్వరో నే నెఱుగనండి.

చమూ — నీకీ నిజము యెట్లు సెప్పఁగలవు?

తిలక — నేను గన్నులార జూచితిని. అని తాను రావిచెట్టు మొదటఁ గూర్చుండినది. మొదలు నాఁటి తుదవఱకు జరిగిన కథ యంతయుం జెప్పినది.

అప్పుడా చమూపతి యార్యభట్టుగారి యిల్లు పరీక్ష చేయుటకై నిరుపురి రాజభటులం బంపెను. వారాయిల్లు శోధించి యందు సెట్టి వ్రాసిన యుత్తరమును సెట్టి పంపిన రవ్వలజతయుం బట్టుకొని యప్పిని రామాభాయిని వెంటబెట్టుకొని చమూపతి యొద్దకేగి యా వృత్తాంతమంతయు జెప్పిరి. చమూపతి యా యుత్తరమిట్లు చదువుచున్నాఁడు.

నీవు కోరిన ప్రకారము రవ్వలజత యిందుతోఁ బంపించితిని. నా మనోరథము తీరుతువేని పిమ్మట నా యౌదార్యము చూతువు గాక! నాకిదియొక లెక్కా! క్షణమొక యుగము లాగున్నది. ఆలస్యము చేసితివేని ప్రాణములు నిలువవు. సాంకేతిక మేర్పరచి వెంటనే ప్రత్యుత్తరము వ్రాయఁగోరెదను.

ఇట్లు నీదాసుఁడు రత్నాల పోలిసెట్టి.

అని చదివి చమూపతి గడ్డముఁ దువ్వకొనుచు అరే ఖాంచోత్ దీనికి కోమటికి యెవ్వరికి వ్రాసినది తెలియదేమి. తల పంకించుచు రామాభాయిం జూచి దీనికి యెవ్వఁడు అని యడిగిన నార్యభట్టు అది నా భార్యయని యుత్తరము సెప్పెను.

చమూ — అరే ఖాంచోత్ దానికి అడిగితే నీకి సెప్పదావేమి ఊరుకో. నీకి యీ చీటి కోమటి వ్రాసినాదా?

రామా — లేదండి మహాప్రభో. లేదండి.

చమూ — దీనికి మీ యింటి కేలాగు వచ్చినది.

రామా — ఈ మహిళామణి మా యింటిలో నుండఁగా వారము నాఁడు కాఁబోలును దానికి వ్రాసినాఁడు నాకేమియు దెలియదండి.

చమూ — నీకి దీనికి గుడికి పంపినావని యీ యాఁడది సెప్పతోంది నిజమేనా?

రామా — వట్టిదండి. నా కేమియుం దెలియదు. దీనికి [illegible] చెప్పుచున్నది. ఇది అది పకదేనండి. అప్పుడప్పుడు మా యింటికి వచ్చుచుండు నేమిటికో యనుకొంటిని యారామాభాయి యంతఃపురముండచ్చట జరిగిన సంగతులన్నియు రహస్యముగా నప్పనిలంపి తెలిసికొన్నది గావున సందర్భానుసారముగా [illegible] యా

నేరము తన మీదఁ దప్పించుకొని తిలకుమీఁదఁ బడునట్లు తాను జెప్పుటయే గాక నౌకరుల చేతఁగూడ సాక్ష్యమిప్పించినది. రామ భాయి వంటి ప్రౌఢ యా వీటిలో లేదు. అప్పుడా చమూపతి తిలకఁ గూడ నేరములో నున్నదని నిశ్చయించి యపరాధినిగా నెంచి చెఱసాలం బెట్టుమని యాజ్ఞాపించెను.

అంతలో నొకమూల కోలాహల ధ్వని యొకటి వినఁబడినది. అందఱు దృష్టి ప్రసారము లాదెసకు వ్యాపింపఁజేసిరి. అప్పు డీపురభటులు వచ్చి సలాము లు చేయుచు సామీ ! హసాదు పుష్పహాసుఁడను పల్లెవాఁడు చక్రవర్తి కొడుకునుఁ గొట్టి పాఱిపోయి వచ్చి ద్వీపాంతరమున కరుగుచుండ నోడలోఁ బట్టుకొని మీ యొద్దకుఁ దీసికొని వచ్చుచుండ నా దేవాలయము దాపున మమ్మదలించి తన్ని త్రాళ్ళు తెంపుకొని యా దేవాలయములో దూరి తలుపులు వైచికొనెను. ఆ కోవెల ప్రహరి కోటవలె నున్నది. తలుపులు తీయక దానిలోఁ బ్రవేశించుటకు సామాన్యముగ శక్యముగాదు. దేవర దయచేసి వానిం బట్టికొనవలయునని చెప్పిరి.

ఆ మాటలు విని ఆ దండ నాయకుఁడు అగునగు వాని పేరు పుస్తకములో వ్రాసికొంటిమి వానిం బట్టుకొనిన మంచి పారితోషికము రాఁగలదు. అని పలుకుచు యేదియో యూది ధ్వనిచేసెను. ఆ నిమిషములోఁ బెక్కండ్రు రాజభటు లక్కడికి వచ్చిరి. అప్పుడు చమూపతి యీ నేరములోఁగొంచెము విచారింప వలసియున్నది. వీరి నిచ్చటే యుండనీయుఁడు. తృటిలో వత్తునని చెప్పి రాజభటులతోఁ గూడ నా దేవాలయము దాపున కరిగెను.

కోవెల ముందర గొప్ప గోపురమున్నది. దాని తలుపులు కోట తలుపులు కన్నఁ బెద్దవి. అవి యుత్సవ దినములలోఁ దక్కఁతక్కిన సమయములందు మూయఁబడియుండును. దానిలో నొక తలుపున కమరింపబడియున్న చిన్న ద్వారమునుండి జనులు పోవుచుందురు. పుష్పహాసుం డాతలుపువైచి గడియ బిగించి యున్నవాఁడు. కావునఁ జమూపతి యాలోచించి యంతకు ముందాలోపల నున్నవారి దలుపు తీయుఁడని భటులచే నరపించెను. లోపల వారికిఁ బుష్పహాసుని నిర్బంధమునఁ దలుపు తీయుటకు నవకాశము గలిగినది కాదు.

అప్పుడు చమూపతి వీరభటులఁ గొందర శృంఖలా నిశ్రేణికలనుంచి యా గోడ నెక్కి లోపలికి దింపి తలుపులు తీయించి దేవళము ముఖమంటపము దాపునకుం బోయెను. పుష్పహాసుఁడు గనఁబడలేదు. అప్పుడందున్న వారి నడలించుచు నతం డా పల్లెవాఁడెందున్న వాఁడని యడిగిన వారిట్లనిరి.

అయ్యా ! మేము మీ కేకలు విని తలుపులు తీయఁబోయిన గడియ గట్టిగఁ బట్టుకొని తీయనీయడయ్యె. మీరులోనికి వచ్చుచున్నాహము జూచి రెండవవైపునున్న గోపురము మీదుగా నా గోడ యెక్కి నవ్వలకురికి పాఱిపోయెను. ఇంతలో మీరువచ్చి తిరని చెప్పిరి. వాని సాహసమునకు, బలమునకు నందున్నవారెల్ల వెఱగుపడఁ

తెచ్చిరి. చమూపతి వాఁడిందున్నప్పు డేమి చేసెనో సవిస్తరముగా వక్కాణింపు మని యడిగిన వైఖానసు డొకండు అయ్యా! వాఁడీ గుడిలోఁ బ్రవేశించినది మొదలు నేను వెంట వెంటనే తిరుగుచుంటి. గుడి చుట్టు తిరుగుచు నుత్తరము వైపుననున్న గోడమీఁద నేమియో పద్యములు వ్రాసియుండఁగా విమర్శించి చూచి దాని క్రింద మసి బొగ్గుతోఁ దానేదియో వ్రాసెను. మఱియు నా గోడనన్నియు బరీక్షించుచు దిరిగె. ఇదియే వాఁడు చేసినపని యని చెప్పెను. అప్పుడు చమూపతి వాఁడు వ్రాసిన వ్రాత యేదియో చూడవలయునని యా గోడ యొద్దకుఁ బోయి చూచెను. అంత క్రింది పద్యములు మసి బొగ్గుతో వ్రాయఁబడియున్నవి.

క. ఏరిసవ్వతాపులిపియని
యరుదెంచితి నిందదేమియగపడదయ్యన్.
సరిసరియని యొకతుమ్మెద
హరినెలవునఁ దిరిగెఁ జిత్రితాబ్జంబులపై.

గీ. లలితపదబంధ మీపద్యకలితభావ
మరయు వారలు నాకాప్తులగుదు రెపుడు

ఇంతవఱకు నొకఁడు వ్రాసిన పోలికఁ గనంబడుచున్నది.

తెలిసికొంటిని నెమ్మోము తిలకమనఁగ
గలిసికావింతు నేస్తంబు గానిపింపు.

పై చరణములు మఱియొకడు పూర్తి చేసినట్లు కనంబడుచున్నది. పుష్పహాసుం డీక్రింది పద్యము పై వానిం జూచి వ్రాసెనని చెప్పిరి.

క. మితిమీఱఁగాన నిలుచుట
యతికష్టముగాన నౌరుల నగ్గింపై నన్
వెతగాపునఁ జూపెపె మదు
వ్రతమా! యమరావతిని సుఖంబగు తావుల్.

చమూపతి మహమ్మదీయుఁడగుట వాని యర్థమేమియో తెలిసికొనలేక యా మూఁడు పద్యములు కాగితముపై వ్రాయించి సమయమునకుంబోయి పట్టణమంతయు వెదకి వానిం బట్టుకొని రెక్కలు గట్టి తీసికొని రండని కింకరుల కాజ్ఞాపించి యందు నిలువంబడియున్న యార్యభట్టుం జూచి వీనికర్థ మేమియో చెప్పుమని యా కాగిత మాయన చేతికిచ్చెను. ఆ విప్రుండు సంస్కృత భాషా పాండిత్యము గలవాఁడయ్యు నందలి భావము గ్రహింపలేక పదిసారులు చదివి చదివి యిది యేదియో సాంకేతికముగా స్త్రీ పురుషులు వ్రాసికొనినట్లు కనంబడుచున్నది. దీని భావము నాకేమియుఁ దెలియలేదని చెప్పి యా కాగితము తిరుగ నిచ్చివేసెను. అతండు మఱియు నాఁడటనున్న పెద్ది పండితులఁ బెక్కండ్ర రప్పించి యా పద్యముల భావమేమని యడిగిన వారు విమర్శించి చూచి తెలియక అయ్యా! తరుచు మాలో దేవాలయములలో గోడల మీఁదను

స్తంభము గోడల మీఁదను బాటసారులు వ్రాయుచుండుట వాడుకయున్నది. ఈ పద్యము లెవ్వరికిఁ దోచినట్లుగా వారు వ్రాసిరేకాని వీనికొక యభిప్రాయమందు విప క్షత యున్నట్లు కనంబడదు. ఒకదాని కొకటి సంబంధము లేదని చెప్పిరి.

చమూపతి యంతటితో నా సభ ముగింపుచు వీరభటులం జూచి నిష్కార ణము దొరకిన యపరాధిని విడిచిపెట్టితిరి. పట్టణమంతయు గాలించి రేపు మధ్యాహ్న ములోపుగి వానిం బట్టుకొని నా యెదురఁ బెట్టనిచో మిమ్ముసందర బందీగృహంబునం బెట్టింతునని పలికి శెట్టిం జంపిన నేరము విచారింతునని వారిం కారాగారము కనిపి తా నింటికిం బోయెను.

ఆర్యభట్టు భార్యతో నింటికిం బోయి తమ్ము విడిచి పెట్టినందులకు భగవం తుని కనేక నమస్కారములం గావించుచు మహిళ గావించిన దుర్ణయము గుఱించి యిరుగు పొరుగువారు వచ్చి వెరగు పడుచుండ వారికిఁ దగు సమాధానము జెప్పి తన భార్య గుణగౌరవము చెప్పుకొనుచు నా దివసము వెళ్ళించెను.

నాఁడు తిలకయు మహిళతోఁ గూడ జెఱసాల బెట్టఁబడినది. మహిళ సాధా రణముగా దినమెల్ల సత్యంగాపులకో సైత మనసరమును బట్టి యొకటి రెండుమాటల కంటె నెక్కువగా నాడునది కాదు ఆ దివసమునఁ దన నిమిత్తమై తిలక నిష్కార ణము బద్ధురాలయ్యెనని విచారించుచు మెల్లగా నిట్లనియె.

యువతీ ! నీ వెవ్వతెవో ధర్మాత్మురాలవుగాఁ గనంబడుచుంటివి. నీ ప్రాయము చిన్నదైనను గుణము పెద్దదిగదా. అయ్యో ! యీ మందభాగ్యురాలి కేమిటి కుపకారము చేయఁబూనితివి. కటకటా ! యే పాపమెఱుంగక నా నిమిత్త మూరక శిక్షింపఁబడుచుంటివే అక్కటా ! పాడువిధీ ! నన్నింక నెన్ని చిక్కులు పెట్టి చంపెదవు. అని కన్నీరు మున్నీరుగా విచారించుటయు మారడింపుచుఁ దిలక యిట్లనియె.

అమ్మా ! నా నిమిత్తము నీవు విచారింపకుము. నే నన్నింటికిం దెగించి యున్నదాన. మొన్న నిన్నుఁ జూచినది మొదలు నీ వృత్తాంతము వినవలయునని యూరక తలంచుచుందు. నీ యజమానురాలి దుష్టచేష్టలన్నియుఁ గన్నులార గంటి. జెవులార వింటి కోమటి వలన లంచముగొని నిన్ను గపటంబున గుడికంపినది. నీవు కడునిల్లాలవు ఏ దోషము నెఱుంగవు. నిన్నుఁగామించిన దుర్మార్గుడు నుసింపక నిలుచునా నీవు వీరింటికెట్లు వచ్చితివి. నీ జన్మభూమి యేది. నీ పతి యెవ్వఁడు ? నీ వృత్తాంతము చెప్పుము. మనకు మనమే యోదార్చుకొనవలయు మనల నూరడించువా రెవ్వరున్నారు ! అని యడిగిన విని యక్కలికి మఱియు వెక్కి వెక్కి యేడువఁ దొడంగినది.

అప్పుడు తిలక పెద్దతడవు సానునయముగా నూరడింపుచు అమ్మా ! నా ప్రశ్నమువలన నీకు మఱికొంత విచార మెక్కుడైనట్లున్నది. పోనిమ్ము. మఱి

యనిచెప్పుడు చెప్పెదవు కానిలేయని పలికినది [illegible] యప్పు [illegible] మరల [illegible] వచ్చి [illegible] నేరమును [illegible]చి [illegible] నాకు [illegible] పుత్రు [illegible] స్వామీ! వీఁడే [illegible]

[illegible] పుష్పహాసుఁడు వీఁడ [illegible] యట్లు పొంది [illegible] ఎట్లు [illegible] లిట్లనిరి.

[illegible] మంచరము పు[illegible] [illegible] త్యములు [illegible] గాచికొని [illegible]ంపుచుంటిమి. [illegible] గొంచెము [illegible] సన్నటి [illegible] వచ్చి వీఁడు [illegible] తిరిగి తిరిగి చూచుచు [illegible] గోచయుద్దరుఁ బోయి యందు [illegible] పద్యములఁ బరి[illegible]ధింపుచుండెను.

అందుఁ గావలియున్న రాజభటులరసి తటాలున వీనిం బట్టికొని సంకెళలు దగిలించిరి. ఇంతలో మేమందరము గలిసికొని దేవర యొద్దకుఁ దీసికొని వచ్చితిమి. వీఁడు చూడం జూడ మృదువులాగునఁ గనంబడునుగాని కలియఁబడిన నుఱ్ఱువురఁ బరిమార్పగలఁడు. అబ్బా! నిన్న వీని లాగలేక మా చేతులు తెగిపోయినవి కదా యని యా కథ యంతయుం జెప్పిరి.

అప్పుడు చమూపతి నిజముగా వీఁడు పుష్పహాసుఁ డగునా మఱియొకఁడు కాడుగద. మీరు వీని బాగుగ గురుతెఱుఁగుదురా యని యడిగిన సందేహమేల వీఁడే పుష్పహాసుఁడు. మే మెఱుఁగనిదే పట్టికొందుమాయని యుత్తరము జెప్పిరి. చమూపతి యోరీ! నీవు పుష్పహాసుఁడవేనా రాచపట్టి నేమిటికిఁ గొట్టితివని యడిగిన నా పుర[illegible] నేను పుష్పహాసుఁడనుగాను. మకరందుఁ[illegible]. నా కాపురము ద్వీపాంతర మందున్న యమరావతీ నగరము. మీరు నన్ను నిష్కారణముగాపట్టి తీసికొనివచ్చిరి. ఇంత యన్యాయ [illegible]ందైనఁ గలదా యని పలికిన విని చమూపతి భటుల [illegible] జూచెను.

అప్పుడు వాండ్రు సామీ! వీఁడు గజదొంగ. [illegible] [illegible] గోరగించుకొని పేడివలెనె గనంబడుచున్నాఁడు. [illegible] [illegible] యందఱు నేక వాక్యముగాఁ బలికిరి. చమూపతి [illegible] [illegible] చక్రవర్తికి దెలియ[illegible] మనసేమి [illegible] [illegible] చేయవచ్చు. సంతసమున వీనిం [illegible] గారు [illegible] [illegible] పలికి బోలిశెట్టిం జంపిన నేరము [illegible]గానప్పుడు [illegible] మహిళా

మణి సెట్టిం బంపినట్టును తిలక సహకారిణియైనట్టును ధ్రువపరిచి జారిదుర్వుర నపరాధు సులుగా నిశ్చయించి యట్లువ్రాసి యా పత్రికల న్యాయాధికారియొద్ద కనిపి పైవారి య జయగడనుక వారి నిద్దరఁ జెరసాలనుంపుఁడని కింకరుల కాజ్ఞాపించి చమూపతి యంతటితో సభఁ జాలించెను.

అప్పుడు తిలక యాత్మగతంబున అయ్యో ! యీ యౌవనపురుషు మొగమెక్కడనో చూచినట్లున్నది. వీనిఁ బుష్పహాసుఁడని భ్రాంతి పడుచున్నాను. కాదని చెప్పుదునా. ఓహో ! పుణ్యమునకుఁ బోవఁ బాప మెదురుపడును ఈ మహిళ కుపకారము చేయఁబూనుటఁ గదా యిట్టియిక్కట్టు పడుచుంటి. ఈ గొడవ నాకేల. పాప మీ చిన్నవాఁడు నా మొగమువంక సూటిగ చూచుచున్నాడు. ఒక్కడైనఁ బరిచయము చేసియుంత లేదుగద ఆహా ! యరిడీయిబడుటకు సిద్ధముగానుండి పెట్టె యూహలకుం బోవుచున్నానేయని పలు తెరంగులఁ దలంచుచుండెను.

ఇంతలోఁ గృతాంతకింకరులవంటి రాజభటులు పదుఁడు పదుఁడని యదలించుచు వారి మువ్వుర బందీగృహంబునకుం దీసికొనిపోయి యాపురుషు నొకగదిలోను నాఁడువాండ్రి నిరువుర నొక గదిలోను బెట్టి తలుపులు వైచిరి మకరందుఁడున్న గదికిని వీరున్న గదికిని నడుమ నిసువగవాక్షముంచుటచే నొకరి నొకరు చూచుట కవకాశము గలిగియున్నది రాజభటులు కొంచెము దూరముగాఁ బోయినంత తిలక యూరకొనలేక యా కిటికీనుండి తొంగిచూచుచు సుందరుఁడా ! నిన్నెరిగి చూచుచున్నావు. నీవెవ్వడవు ? పాపము పుష్పహాసుంచవని నిన్ను హింసకు బట్టికొనిరి. ఇది కడుసన్యాయము. పుష్పహాసు నేనెఱుంగుదును. నీ కాపుర మమరావతీపురమని చెప్పితివి. అక్కడనుండి యిక్కడి కెప్పుడు వచ్చితివి? సింధువారనగర కాపురస్థులం దెవ్వరైనఁ గనంబడలేదుగద. యని యడిగిన నాపురుషుఁడు మెల్లగా దానికిఁ బలి యున త్లిదియో చెప్పెను.

బాలా ! నాకథ చాల పెద్దది .పిమ్మటఁ జెప్పెదను. నీ వీ చెరసాల నేమిటికిఁ బడితివి. యామె యెవ్వతే ? నీ మొదటి వృత్తాంతము చెప్పనక్కరలేదు. తద నంతర వృత్తాంతము చెప్పుమని యడిగిన నాజవ్వని సవిస్తరముగాఁ దానాపట్టణముఁ జేరినది మొదలు జరిగిన కథయంతయుఁ జెప్పినది. అప్పుడా పురుషుఁడు మహిళామణి శీలమును గురించి మెచ్చుకొనుచు చమూపతి యన్యాయమును గురించి చింతింపఁ దొడంగెను.

నారిద్వురట్లు సంభాషించుకొనుచుండ మహిళకన్నీట జడిరంబయ్యెం చెక్కులపై మఱ్ఱొము పెట్టి దుఃఖింపఁ దొడంగినది. అప్పుడు తిలక అమ్మా ! మన మిప్పుడు యమలోకమునకుఁ బయనమై సిద్ధముగా నుంటిమి. విచారించి బ్రయోజనమేమి ? నీ యాకారము జూడ గొప్ప వంశమునం బుట్టినదానవలెనె గనంబడుచుంటివి. ఇప్పుడైన నీ వృత్తాంతము జెప్పి నీ సహచరాలి మనస్సునకు శాంతిఁ గలుగ

చేయుడు ! సుమిత్రా [illegible] [illegible] గదాయని [illegible]

గంధర్వదత్తకథ

పు[illegible] ! [illegible] [illegible] గోలు పోవుచుండవు గదా. [illegible] [illegible] ? అయ్యో ! [illegible] పు[illegible] [illegible] [illegible] సేసిన్నను [illegible] [illegible] ? హా! హా! [illegible] [illegible] చెప్పు [illegible] [illegible] సింధుపుర నగరము. [illegible] పేరు [illegible] పేరు [illegible] జయుఁడు నాపేరు గంధర్వ [illegible] [illegible] వింధ్యాటవినగర ప్రభువైన [illegible] [illegible] కిచ్చి [illegible] గావించెను. నేనత్తవారింటికిం జనిన వెంట నా కొక ముద్దుల [illegible] యించెను. అని దగ్గుత్తికచే మాటరాక యొక్కింత తడవూరకొని నిట్టూర్పు నిగుడింపుచు వాని కన్నులు వాని చెక్కులు వాని యందము వాని లక్షణములు జూచి వీఁడు చక్రవర్తి యగునని దైవజ్ఞులు చెప్పిరి. యేదియుం జూవలేకపోతిని.

వానిముద్దు ముచ్చటలం జూచుకొనుచు నాలుగు సంవత్సరములొక [illegible] లాగున గడిపితిని. నాభర్త రాజ్యతంత్రములు మాని సర్వదా వానితోనే కాలక్షేపము చేయుచుండెను. అప్పటి యానందము నిప్పటి దుఃఖము దలంచికొనఁ బ్రపంచమున నేదియు స్థిరము కాదని యసహ్యము వైచుచున్నది. మే [illegible] వసంత కాలమున నొక నాఁడు రాత్రి పండువెన్నెలఁ గాయుచుండ సౌధోపరిభాగంబున బట్టబయలఁ దల్పము [illegible] పించుకొని మే మిద్దరము ముద్దుపట్టిని నడుమ నిడుకొని పెద్దతడవు వాని ముద్దుమాటలు క్రీడలు వేడుక సేయ వెన్నెల సేవించితిమి. అయ్యో ! మా సుఖముల కిదియే కట్టడయని తెలిసికొనలేక పోయితిమి.

ప్రహరద్వయ పర్యంతము నట్టి యానందముతో నుండి యంతలో [illegible] పోయితిమి. తరువాత నేమి జరిగినదో నాకు దెలియదు. [illegible] లేచి చూచ నీ ప్రాంతమందొక యగ్రహారములో సూర్యభట్టను బ్రాహ్మణుని యింటిలో [illegible] మంచముమీఁద బరుండి యుంటిని. ఆ బ్రాహ్మణుఁడు తన పొలములో [illegible] [illegible] దీసి వాసిగా పేసినగన్నిలో [illegible] దప్పి [illegible] [illegible] దీసికొని వచ్చి సేదఁ దీర్చిరని నాతోఁ జెప్పెను. [illegible] [illegible] [illegible] ? నీ పెవ్వతెవు ? నీ పతి [illegible] [illegible] [illegible] విధము

నడిగినను మూఁగదానివలె మాటాడక సమాధానము చెప్పితినిగాను. అదేమి కారణమో నా కథ యాయనతోఁ జెప్ప బుద్ధి పుట్టినదిగాదు. వెఱ్ఱిదానివలె మూఁగ దానివలె సంచరించుచుంటిని. పాపమా బ్రాహ్మణుఁడు నన్నుఁ బుత్రికా నిర్విశేషముగాఁ జూచి పోషింపుచుండెను. నేను పూర్వ చరిత్రమంతయు స్వప్న ప్రచారమని తలంచి వైరాగ్యముతోఁ గాలక్షేపము చేయుచుంటి. ఇట్లుండ గొన్ని నాళ్ళకు నా దురదృష్ట వశంబుననే యా పుణ్యాత్ముఁడు కాలధర్మము నొందెను. ప్రాణోత్క్రమణ సమయంబున సూర్యభట్టు తన తమ్ముడైన యా యార్యభట్టును రప్పించి సంతాన శూన్యుఁడగుటఁ దనసోదరుని గూడ నన్నితని కప్పగించుచుఁ దమ్ముఁడా ? యిది నా కూఁతురు సుమీ ! వట్టి వెఱ్ఱిది యేమియుం దెలియదు. దైవము నాకుఁ దెచ్చి యిచ్చెను. ఇది వెఱ్ఱిదైనను సద్గుణవంతురాలు సుమీ ! మూఁగదే నను జెప్పిన పని చేయుచుండును. కూఁతురుగాఁ జూచి కొని దీని ముప్పు గడుపవలయు నిదియే నీవు నాకుఁ జేయుపని యని తనచేతఁ జేయి వేయించుకొని యా సుకృతి ప్రాణముల విడిచెను. అతనికిఁ నా యందుఁగల యకారణ వాత్సల్యమున కక్కజమందుచు నతని చావునకుఁ బెద్దతడవు వాపోయితిని.

ఆర్యభట్టు నన్నాదరించుచు నను నింటికిఁ దీసికొని వచ్చి భార్యతోఁ జెప్పి యన్న చెప్పిన చొప్పుననే యనురాగముగాఁ జూచుచుఁ బోషించుచుండెను. ఆయన భార్య రామాభాయియు భర్త వలన భయము చేతనో సహజ ప్రేమచేతనో దిక్కులేని దానననియో నన్నాదరముగానే చూచుచున్నది. ఇట్లుండ నటకును సహింపరాని దైవము మఱల నన్నీ యాపత్సముద్రములో ముంచెను. పోనిమ్ము. సర్వదుఃఖ విస్మరణ కారణంబగు మరణంబు సంప్రాప్తించుచున్నది కదా. విచారింప నేటికి మేమా బాలునకుఁ బుష్పదంతుఁడని పేరు పెట్టుకొంటిమి. మీరు పలుమారు పుష్పహాసుండని చెప్పుకొనుచుండ వాఁడు జ్ఞాపకము వచ్చి హృదయంబున విచారము పొడమినది. ఇదియే నా వృత్తాంతము. చెప్పుచుండగనే తిలక విస్మయ మభినయించుచు నేమేమీ ? నీవు గంధర్వ దత్తవా యెట్టి చోద్యము ఎట్టి చోద్యము ! అయ్యో ! మీ కొఱకు మీ సోదరుఁ డెంత విచారించుచున్నాడు. అయ్యారే ! నీ వృత్తాంతము వినిన నమ్మహారాజెంత సంతోషించును. నీ భర్తయుఁ బుత్రుఁడు నేమైరో నీకుఁ దెలియదు కాఁబోలు అహహా విధి యిన్నెట్టి యిడుములం గుడిపించుచున్నాఁడు. అని వెఱఁగుపడఁ జొచ్చిన నా యువతి యిట్లనియె.

పొలఁతీ ! నన్ను నీ వెట్లెఱుంగుదువు, మా సోదరుని పరిచయము నీకు గలిగినది. నీ పేరేమి ? నీ వృత్తాంతము చెప్పితివి కావేమి ? నా భర్తయుఁ బుత్రుఁడును నబ్బుటలేరని నీ కెవ్వరు చెప్పిరని యడిగినఁ దిలక అమ్మా ! నేను మీ [illegible] [illegible]. నా పేరు తిలకయందురు. [illegible] నీ [illegible] మహాగ్రహారంబున [illegible] నుంచగాఁ బల్లవానికి దొరకినది. అది మా రాజునొద్దనుఁ గాంచినఁగాని [illegible]. దానిపై నీ పేరున్నది గురుతుఁబట్టి ధనంజయుఁడు కన్యల నీరుగావ్యుచు నడుచు నీ

వృత్తాంత మంతయుఁ జెప్పెను. నీవు చెప్పినట్లా రాత్రిఁ బుత్రునితో మేడపైఁ బరుండిరి. ఆ యుదయమున నేమైరో తెలియలేదని చెప్పిరి. మీ నిమిత్తము పెక్కు దేశములు వెదకించెనని యా వృత్తాంత మంతయుం జెప్పినది.

ఆ మాట విని మహిళ విస్మయము నొందుచు అగునగు నేనా రాత్రి నా రత్నకంఠాభరణముల జత తీసి తలక్రింద పెట్టితిని. అది యెట్లు దేవ కడుపులోనికి వచ్చినదో చిత్రముగానే యున్నది అయ్యో! నేనొక్కరి తనే యిక్కడ దుఃఖమను భవించు చుంటి ననుకొనుచున్నాను. వారును లేరా? ఓరీ విధాతా? మాపై మంచి కన్నెవైతివిలే యని యక్కజమందుచుఁ దిలకా! మా సోదరుఁడు కుశలియై యున్నవాఁడా! నా మేనకోడలు పుట్టినపుడు వచ్చితిని అది యిప్పుడు పెద్దదికావలయుఁ బెండ్లి జేసిరా దానికి లలితయను పేరు పెట్టిన జ్ఞాపకము. దానియన్న పెద్ద వాఁడు సుందరకుఁడను మగవాఁడుండవలె నున్నాఁడు అని యడిగిన విని తిలక అమ్మా! నీ వడిగిన వారందరు క్షేమముగా నున్నారు, లలిత మాత్ర మిప్పుడింటివద్ద లేదని చెప్పెను.

అత్తవారింటికి వెళ్ళినదాయేమి? దానికి మంచి సంబంధము వచ్చినదా? నా సోదరుఁ డిది నీ కోడలు చూడుకోయని నా చేతం బెట్టె. నా కట్టి భాగ్యమబ్బునా? నా వంటి దుఃఖభాగిని పుడమిలో నెక్కడను లేదు. దాని కేమైనఁ బిల్లలాయని యడిగిన విని తిలక అమ్మా! యింకను బెండ్లి కాలేదు. యౌవన పురుషు నొక్కని వరించినది మనమన గరుసము యుక్తా యుక్త కార్య వివేకము గలుగనీయదు గదా? రూపైకపక్షపాతియగు మన్మథునిచే బెక్కుచిక్కులఁ బొందింపబడుచున్నదని యర్తోక్తిగాఁ బలికినది. అంతలో రాజభటు లాప్రాంతమందు సంచరించుటచే మాటాడికొనుట కవకాశము దొరకినది కాదు. ఆ యౌవన పురుషుఁడు పారిపోవునేమో యని సంతతము రాజప్రణిధులచ్చటనే యుండువారు.

మరికొన్ని నాళ్ళరిగిన వెనుక నౌకనాఁడు దండనాథుఁడు వారి నిల్లుఁ దన చదువునకు రప్పించుకొని తొలుత యౌవనపురుషుడు నుద్దేశించి పుష్పహాసా! నీ చర్యలన్నియు వ్రాసి మా చక్రవర్తి యొద్ద కనిపితిని. అయన విచారించి నీవు రాజద్రోహివనియు దండగుఁడవనియు వ్రాయుచు నీకు ద్వీపాంతరవాస శిక్ష విధించితిమని తెలియఁజేసిరి, అని చెప్పి పోలికెట్టిం జంపిన యాఁడువాండ్ర శిరస్సరణ సంగతి వినింపక ద్వీపాంతరవాస శిక్షయే విధించెను. మా చక్రవర్తి యెంత దయాశాలియో చూచితివా! ఆఁడువాండ్ర కనికరించెనని యూ రెండు తీర్పులు వినిపించి పంపపతి నను బాలింపు మనుటకుం బోయెను. అని యెఱిగించి మణిసిద్ధుం డప్పుడు పై యుత్తి ప్రమించుచు యుఁ దరువాత రథ పై మజిలీయం దిట్లు చెప్పం దొడంగెను.

నలువది నాల్గవ మజిలీ

వజ్రమాలకథ

గోపా ! వినుమట్లు పుష్పహాసుండు రాజభటులం దప్పించుకొని కోవెల ప్రాకారము దాటి యవ్వల కుఱికెనని నీకు విశదమైనదిగదా ! అతండు వలయములు దిరుగుచు నా గోడ ప్రక్కనున్న తోటలోని మల్లి పందిరి మీదికి దిగెను. త్రాళ్ళపందిరిపై దట్టముగా నల్లికొని నెరయఁ బూసియున్న యా మల్లి పందిరిపైఁ బడుటచే నతనికిఁ బడినవ్యధ యించుకయు గలిగినదికాదు. పుష్పశయ్యపైఁ బడిన ట్లంతఁ బిక్కుకొనియెను. అప్పు డందుఁ బదియారేండుల ప్రాయముగల యొకనాగ యొకరిత మల్లి మొగ్గలు కోయుచు నాకసము నుండి తటిల్లత్రపాతము పడినట్లు పడిన యతనిం జూచి వెఱచుచు దూరముగాఁ బారిపోయి యా దెస చూచుచుండెను.

అంత నతం డావల్లి నల్లన దప్పించుకొని లేచి పందిరి దిగి యప్పొగడ దాపునకుఁ బోయి బాలామణీ ! యీ గృహ మెవ్వరిది ? నీ పేరేమి ? నీవు నా కొక యుపకారము సేయవలసియున్నది నీ మొగము చూడ మంచిదానవువలెఁ గనఁబడు చున్నావు. నా కోరికఁ దీరుచు యనుటయు నా జవ్వని యతని మువ్వంపుమూపు తెప్పలారఁ జూచుచు వెఱుగుపడి స్మరశరభిన్న హృదయయై మోహావేశంబున నొక్కింత తడవొత లెఱుంగక సైగయపార స్మారవికారంబులు సూచింపుచు నించుక తలవంచుకొని యిట్లనియె.

సౌమ్యా ! నీవు దివినుండి యవతరించిన జయంతుఁడవని తలంచెదను. నీ యభీష్టసిద్ధియో వక్కాణింపుము. సత్వరంబుగాఁ దీర్చి కృతార్థురాలనగుదును. ఇది వజ్రదత్తుఁడను వర్తకుని గృహము. నేనతని కూతురను నా పేరు వజ్రమాల యండ్రు మా తండ్రి యల్లునితో గూడ స్వాంతంతరమునున్న యమునావతీపురికి వర్తకము నిమిత్త మరిగెను. మా తండ్రి పుష్పహాసపట్టణమునకు నన్నుం దెచ్చి యింటఁ బెట్టికొనియెను. మా తండ్రికిఁ బ్రవహణ వ్యాపారము రత్న వ్యాపారము మాత్రము గలిగియున్నవి. మేము గూడ మొన్ననే యా పట్టణంబునకుఁ బోవలసినదే. మా బంధువుఁడు పోలిసెట్టియనువాఁ డీనడుమ బలవన్మరణము నొందుటచేత నా పయన మాగిపోయినది. దానికి ఫలము మీ దర్శనమే యని వృత్తాంత మంతయుం జెప్పిన విని పుష్పహాసుం డాత్మగతంబున నిట్లు వితర్కించెను.

ఔరా ! యీ నారీమణి నన్ను జూచి మరుకాటం బడినది తాను మగనాలి యయ్యు నిట్టి వికారము బొందుట ధర్మవిరుద్ధం బని యెఱుంగదు. ఆహా! స్త్రీల చేష్టలు కడు విపరీతము లైనవి. కానిమ్ము. నేనిప్పుడు వైరస్యము జూపితినేని కార్యము చెడిపోవక మానదు. పరిచయంబు గలిగిన పిమ్మటఁ గ్రమంబున నొక్కి వక్కాణిం

చెన< గాక. యని తలంచి తనుఁజూచి ! నే నొక బాటసారిని సన్న్యాసియనుగ రాజ భటులు పట్టుకొన< [illegible] పోయి వచ్చితిని. నా యుదంత మంతయు [illegible]. [illegible] యుం[illegible] దాని [illegible] పోవునపుడు నన్నుఁ గూడ సమరాపతిపురంబునకుఁ [illegible] అది [illegible] కోరిక యని చెప్పెను.

[illegible] అమ్మా ! నా జన్మసము నేఁటికి [illegible]. [illegible] సఫలంబైనది. అమ్మక [illegible] ! [illegible] స్వర్గమ్మదియేల? [illegible] నా వగ [illegible] దీనికి నన్నింత బతిమాల వలయునా ? [illegible] నిన్నుఁ గాపాడెద మా యింటనున్న పాలా [illegible] ? ఆ [illegible] మా యనియే సుమీ, లోప లికి [illegible] పరివారపత్రె నం జూడఁ గూడదని పలుకుచు నతని చేయిపట్టు కొని [illegible] దాని నొక [illegible] తీసికొనిపోయి కూర్చుండఁ బెట్టినది.

అంతలో రాజభటులు వచ్చి వాకిట నిలిచి తలుపులు తట్టుచు గేకలు వైచిరి. ఆ రొద విని వజ్రమాల యామేడ దిగి తల్లియొద్దకు వచ్చినది. అప్పుడు పరిచారకులు వచ్చి రాజభటులు మన యిల్లు పరీక్షింతురఁట. ఎవ్వఁడో దొంగ యొకఁ డీవైపునకుఁ బారిపోయి వచ్చెనఁట. తలుపులు తీయుమనుచున్నా రని పలికిన విని వజ్రమాల వానికిఁ గొంత లంచము పంపి యిందెవఁడువాచు కాక మఱియెవ్వరునులేరు. మేమంతయుం జూచి వచ్చితిమని చెప్పుఁడని పరిచారకులను బోధించి యంపినది. రాజ భటు లాపరిచారకు లిచ్చిన లంచముకొని సంతసించుచు నా యిల్లు పరీక్షింపక యవ్వ లికిం బోయిరి. అప్పుడు వజ్రమాల బ్రహ్మర్షసాగరమున మునుంగుచు నాఁడుకాంచన మణి భూషాంబర విశేషంబులం దాల్చి యప్పర మచ్చెకంటి తెఱంగున [illegible]యుచు నుపహారంబులఁ జెక్కు-నికొని అమ్మా ! నేఁడు నేనా క్రీడాసౌధంబునం బండుకొని యెదను. పిలువకుమని చెప్పిన విని యమ్మగువ బాగు బాగు ! నీ మగఁడూర లేడు గదా. యొంటివై నీవా మేడం బండుకొనుటకు, గారణమేమి ! నేఁడు సింగార మేమి టికి సేసితివని యడిగిన బుకి బుకి దుఃఖం బభినయించుచు నమ్మింపఁబోడి తల్లి కిట్లనియె.

అమ్మా ! నీతో జెప్పక దాచనేల ? రాత్రి నా మనోహరునితో గ్రీడించు చున్నట్లు కల వచ్చినది మధ్యను మెలకువ వచ్చుటచే నప్పటి నుండియు నా మనం బున నెట్లో యున్నది. నేఁడు సౌధంబున నా తల్పంబునఁ బండుకొని తత్ప్రతికృతిం [illegible]చుచు స్వప్నదించితి నేని స్వప్న శేషంబు పొందగట్ట శేషించిన క్రీడావిశేషంబు వలం [illegible]నేమో యని భ్రాంతిపడుచు నిప్పటిదాఁ జూచుకొంటిఁ దెలిసినదా ? [illegible] చేయుదుమని పలికిన విని యా యిర్లాలు నల్లుండు దేశాంతరమఱిగె

తదవయ్యెం గూ౦తున కభిలాష గలిగినది కాఁబోలునని తలంచి యంగీకరించినది. పొలంతుకలుకొంపులకు నెలవులుకారా !

అట్లు తల్లిచే ననిపించుకొని వజ్రమాల యా మేడలోనికిం బోయి తలుపులు వైచి గాజుదీపములు వెలిగించి యొకపీఠంబున నొదిగి యేదియో ధ్యానించుచున్న పుష్పహాసుం బలంకరించి ఆర్యా ! నీవిఁక వెఱవవలసిన యవసరము లేదు. రాజభటులువచ్చిరి. లంచమిచ్చి సాగనంపితి. ఇదిగో నీకు కావ్య గడిగికొనుము. ఇవి ఫలము లివి భక్ష్యము లివి పరమాన్నము ఇవి పాలు నీ యిచ్చవచ్చిన వానిం భుజింపుమని పలికిన నతండిట్లనియె.

తొయ్యలీ ! నాకొఱకింత ప్రయత్నము చేసితివేల ? ఇవి యన్నియు నేమిటికిఁ దెచ్చితివి ? నేను వాని భక్షింపనోపఁ బాలుమాత్రము పుచ్చుకొనియెదఁ గొన్ని దినములనుండి నొక వ్యాధి బాధింపుచున్నది. దానంజేసి పథ్యంబు చేయుచున్న వాఁడనని పలికిన విని యప్పడంతి గొంతెత్తి కలుకుమన మనోహరా ! యివి యన్నియు పథ్యములే. వీనిం దినిన నీ వ్యాధి మొదలంట బోవఁగలదు. తలఁచు సుకుమారు లిట్లే పలుకుచుందురు. నా యాన వీనిం భక్షింపక తీఱదని బలాత్కారముజేసి యెట్టకే వానిచేఁ గొన్ని భక్ష్యములు దినిపించినది పిమ్మట నాకులు మడిచి యిచ్చినది. కాని యతండది యందికొనక యా పళ్ళెములోనే యుంచి యిట్లు సంభాషించెను.

పుష్ప — ఓహో నీ మాటలు చేష్టలును బరికింప మిగులఁ బ్రౌఢవువలె గనంబడుచుంటివి. నీ వెవ్వెనం జదివితివా ?

వజ్రమాల — ఎన్ని యేనిం జదివితి. నా చదువులకు నా రసికతకు నానందించు వారెవ్వరు ?

పుష్ప — ఎవ్వానానందింపవలయు నీ భర్తయే యానందించును.

వజ్రమాల — నా భర్త యెప్పటికిఁ దెసచో నాకీ ప్రారబ్ధమేల ?

పుష్ప — (స్వ) ఓహో ? మిగిలిపోవుచున్నదే (స్వ) కానిమ్ము నీ వేయే గ్రంథములు చదివితివో చెప్పుము.

వజ్ర — వసుచరిత్రము, తారాశశాంకవిజయము, [illegible], హంస వింశతి, శుకసప్తతి, రాధికాస్వాంతన, కొక్కోకక, కామసూత్ర కందర్ప చూడామణి, అనంగరంగ, రతిరహస్య, నాగస్వర స్వకాసిరత్న, మన్మథ, సంహిత, మనసిజ సూత్ర, రతిమంజరి, కామమంత్ర, రతికల్లోలినీ, పంచనాయక ప్రభృతి శృంగార ప్రబంధము లన్నియుం జదివితిని సంగీతములో నా ప్రభావము నేను చెప్పు కొనరాదుగాని సరస్వతినైన మెచ్చుకొనను. అన్నియుఁ గలిగియున్నవి అంచునను తొగరుమాత్రము లేదు.

పుష్ప — వైరాగ్య గ్రంథము లేమియుం జదువలేదా ?

వజ్ర — అవి వృద్ధులు చదువుకొనవలసినవి. మనబోంట్ల కేల ?

పుష్ప — పోనిమ్ము కౌక్కోకము కంఠస్థముగా నున్నదియా ?

వ్రజ — (మురియుచు) తలక్రిందుగా నేఁ జువ్వ పెట్టగలను.

పుష్ప — అందుఁ బంద్రెండవ పరిచ్ఛేదము నీకు జ్ఞాపకముగా నున్నదియా ?

వ్రజ — (నవ్వుచు) ఓహో ! పదియేను పరిచ్ఛేదములుంత నీ కది దొరికినదా ? మంచి రసికుండవే. అది స్ఫుటముగానే యున్నది. దానిలో నేమి యడిగెదవు ?

పుష్ప — పదవ శ్లోకము చదువుము.

వ్రజమాల — నాకు రాదనుకొంటిరాయేమి ? వినుఁడు.

శ్లో॥ గతిపతి పయితేతు క్వాపి మాంగళ్య మాత్రా
భ్యపచిత గురుపిప్రా ధారయే స్మంతనాని
అనపసిత విధానె తస్యనిర్వాహయత్నం
వ్రతనియము విధించ క్షేమసి ద్వైవిదర్ధ్యాత్.

ఇదియేనా ?

పుష్ప — అగు నంచలి తాత్పర్యమేమియో చెప్పుము.

వ్రజ — భర్త గ్రామాంతర మరిగినప్పుడు భార్య మంగళసూత్రములో నగు ప్రధానవస్తువులు మాత్రమే ధరింపవలసినది కాని యితరాలంకారము లేమియు ధరింపఁగూడదు. మరియు గురువిప్రపాదుల సేవింపుచు నతని క్షేమముకొఱకు వ్రతములు చేయుచుండవలయు.

పుష్ప — మఱి నీవట్లు చేయుచుంటివా ?

వ్రజ — అమ్మకచెల్లా ! నన్నాక్షేపించుటకా యీ పరీక్ష ! తెలిసికొనలేక పోయితివిగదా.

పుష్ప — నాకిప్పుడు మనస్సు కొంచెము వ్యాకులముగానున్నది. భవదీయ గాంధర్వ పరిశ్రమంబు చేటపడ వీణాగానరసం బించుక చెవులఁ జిలికించి యానందము గలుగఁ జేయుము.

వ్రజ — ఈసారి మంచిదారికి వచ్చితివి. అని సారెలు సవరించి వీణం జేకొని మనోహరముగా సంగీతము పాడుచున్నది.

అప్పుడు పుష్పహాసుండు పీఠమున జేరఁబడి [illegible] దఁ [illegible]గాఁ [illegible] చిన్నది అయ్యో ! వీనికి రసికత్వమే [illegible] [illegible] [illegible] [illegible]గా [illegible] ప్రేమమంతైన [illegible] ! [illegible] [illegible] వీర [illegible] [illegible] [illegible] ! అయ్యో [illegible] చిల్లని [illegible] [illegible] ! [illegible] తి రాత్రి యిపోయెను యని [illegible]ంచుచు [illegible]తండు

మేల్కొనుచునేమో యని పెద్దగా రొదచేయుచు నిట్టూర్పులు విడుచుచు బలుమారలం గుడుసుడుచుండ నింతలోఁ గోడికూఁత వినంబడినది.

అప్పు డప్పడతి యా యింటితలుపులు మూసి తల్లి యొద్ద కరిగి పండు కొన్నది. తల్లియు నవ్వుచు అమ్మా! కలలో నీ మనోహరుఁడు గనంబడెనా? యెంత పేరువోగడా! అంత యేలవచ్చినది? మనము పోవుదము రమ్ము. వారు రమ్మని యిదివఱకే వార్తల నంపిరిగదా. రేపు మనయోడ నొకటి పయనము చేయింపుఁ డని నావికుల కాజ్ఞాపించెదనని పలుకుచు నోదార్చినది. ఆ మాటలేమియు నా బోటి చెవికెక్కలేదు. అత్తరుణి మఱల మధ్యాహ్నమునఁ బహారసుఖంబుఁ గొని యా మేడపైఁ బోయి యాతనికిచ్చుచు సుందరుఁడా! నీ వంటి రసికు నెందును జూడలేదు. రాతి నన్ను సంగీతము పాడుమని నిద్రఁబోయెదవా? బాలు బాలు నేనెంతో మచ్చటపడి మంచిరాగము లాలాపించితినే! నా మగనికన్న వెక్కుడవాఁడవువలె నుంటివని యించుక యలుకతోఁ బలికిన నా చతురుండు మందస్మితము సేయుచు నిట్లనియె.

సాధ్వీ! నాకుఁ బదిదినములనుండి నిద్రలేదు. అదియునుంగాక "దుఃఖితే మనసి సర్వమసహ్యం" అను నార్యోక్తి వినియుందువుగదా? నా వెఱపు నీ కేమి యెఱుక! నన్నెట్లయిన నమరావతికిఁ దీసికొనిపోవుదువేని నా చాతుర్య మక్కడఁ జూతువుగాని మఱియు నాకు వ్యాధి బాధింపుచున్నది. ఇట్టిస్థితిలో నీ సంగీతము నాకు రుచించునా? యని పలికిన విని యజ్జవరాలు నవ్వుచు నిట్లనియె.

నిన్ను ఫాలాక్షుఁడు చూడలేదు. నిర్భయముగా నుండుమని యభయహస్త మిచ్చి యుంటలేదా? ఊరక వెఱచెదవెవ్వరికి? అమరావతీ ప్రయాణము సిద్ధమయ్యే యున్నది. నీ మది సంతసించినం జాలునని పలికిన నతం డిట్లనియె.

సఖీమణీ! నన్నుఁబట్టుకొనుటకై రాజభటు లెల్లెడలఁ గడు ప్రయత్నములతోఁ దిరుగుచున్నారు. వెనుక నోడలోఁ గూర్చుండగనే పట్టుకొనిరి. కావున నేనీ రూపు మార్చి స్త్రీ వేషము వైచుకొని నీతో నచ్చెదను. అట్లయిన బరీక్షించుట కవకాశ ముండదు. నీకనుం దప్పునుండదని పలికిన సంతసించుచు నయ్యింతి భళీ! మంచి యూహ చేసితివి. దాసం బెక్కు-లాభము లున్నయివి. అని యుబ్బుచు న[illegible] యప్పుడే వానికిఁ దలదువ్వి జడవైచి చీరఁగట్టి నగలువెట్టి యద్దము [illegible]పినది. అతిం[illegible] తన రూప మద్దములోఁ జూచుకొని మిక్కిలి వెరగుపడఁజొచ్చె[illegible] [illegible] నున్న యతని స్త్రీ వేషమునుజూచి వ్రజమాలయు సిగ్గుపడఁజొచ్చినది. [illegible] పురుషులకు వ్యత్యయ వేషములు వైచికొనినప్పుడు [illegible] వ్రజమాల యతని దల్లి యొద్దకుఁ దీసికొనిపోయి అమ్మా! [illegible] [illegible] వర[illegible] [illegible]చుదట. దీని ఘర యమరావతిలో [illegible] [illegible]పుమని తెలిపి [illegible] తీసికొనివచ్చి యున్[illegible] [illegible] గృహకార్యములు చక్కఁబెట్టుకొనుచుండెను. [illegible]

నాకు సహవాసముగా నుండును. ఇది తప్పుగా గణించవుగదా ? యని చెప్పిన నామె నవ్వుచు నిట్లనియె.

వృద్ధ: మంచిపనియే చేసితివి. కాని యున్న వస్తువులతో నీ చిన్నదానిని దాసీవారలు లేకుండ విదేశమునకుఁ దీసికొనిపోవుటను గూర్చి యాలోచింపవలసి యున్నది. కానిమ్ము. సమ్మతించి యుంచితివిగదా. దీని మనసు పడియెడు శ్రమ యేమి యున్నదని యనుమోదించినది.

అమ్మయునాఁడు నక్షత్రము మంచిదికాకపోవుటచే వారికాదివసము రాత్రియే ప్రయాణము సేయక తప్పినదిగాదు. దానంజేసి వజ్రమాలకు నాఁటిరేయి పుష్పహారములతోఁ గూడ సంకల్పించిన ప్రకార మా మేడలో వినోదింపఁ దటస్థించినదికాదు. నావికుల రప్పించి భోజన సామాగ్రియుం బట్టలు మంచములులోనగు వస్తువులెల్ల బండ్లమీఁదఁ బంపి వారు మువ్వురు నొక బండిలోఁ గూర్చుండి రేవు యొద్ద చేరిరి.

రాజభటులు వచ్చి వారిం బరీక్షించి యాఁడువాండ్రగుట విడిచి పెట్టిరి. ప్రయాణ మెక్కినతోడనే నావికులు మంచిగాలి విసరుచున్నది కావునఁ దెరచాపలెత్తి యోడను విడిచిరి. అదియు నా సముద్రములో వాయువేగముగా నడువఁజొచ్చినది. ఆ యోడంత పెద్దదికాకపోవుటచేత వజ్రమాల తలఁచుకొనిన ప్రకార మందు స్వేచ్ఛగా వానితో వినోదించుటకు వీలుపడినదికాదు.

ఆ యోడలోఁ బున్నవారుఁ జెప్పటికప్పు డేదియో మిషపన్ని వజ్రమాల తొలఁగఁగా వారిని తప్పించుకొని తిరుగుచుండెను. ఆ ప్రవహణంబు మంచిగాలి విసరుచు నుండుటచే నహోరాత్రములలో బహుదూరము పోయినది. ఇఁక రెండు మూఁడు దినములలో దీవుచేరునని నావికులు సంతసించుచుండ నా గాలియాగి విసిమయ మాతంకము పెంపఁజొచ్చినది. అప్పుడానౌక యటుపోక రెండవదెసకరుగఁ జొచ్చుట గని యా నావికులు భయపడుచుఁ దెరచాపలు మాఁచి సాధనంబులన్ని యొండెసకు నడిపింపఁజూచిరిగాని వారి ప్రయత్నమేమియుఁ గొనసాగినదికాదు.

ఆ ప్రతికూలవాతంబు క్రమక్రమంబునఁబలిసి విసరుచుండుటచేత నత్తజీక తరివాహకులు తత్తరమందుచు తెరచాపలుదింపుటకుఁ బ్రయత్నముచేయుచుండ నింతలో గాలివానబట్టి యా యోడ యట్టిట్టు కొట్టుకొనుచు మునుఁగుటకు సిద్ధపడినది. అప్పుడు నావికులు నిశ్చేష్టులై దైవమును బ్రార్థింపుచుండిరి. అప్పుడా నౌక మునుఁగక దైవవశంబున నౌక గాలివిసరున నొకదీవికిఁ గొట్టుకొనిపోయి యందున్న పర్వతమునకుఁ దగిలి నూఱువ్రక్కలగుటయు నందున్నవారు ప్రాణములతో [illegible] యొడ్డుచేరుట దుర్ఘటమైనది.

వృద్ధురాలును వజ్రమాలయుఁ [illegible] ... [illegible] యే [illegible] లభించిన [illegible] గూర్చుండినదికాదు. శ్రో[illegible]

దీవియని చెప్పిరి. అంతలో పడమదెసకెవరో వచ్చుచున్నట్లు గనంబడిన సంతసించుచు వీరును వారికభిముఖముగా కొంతదూరముపోయి వారినేదియో యడుగఁదలంచునంతలో వాండ్రు దొంగలని తెలిసికొని పారిపోవఁ బ్రయత్నించిరి. కాని యంతలో వాండ్రు వచ్చి కలిసికొని వారి శరీరములనున్న వస్తువులన్నియు లాగికొని కట్టుగుడ్డలతో విడిచిపెట్టిరి. నావికులు మఱియొకదెసకుఁ బారిపోయిరి. కావున వీరు ముగ్వురు మాత్రమే మిగిలిరి.

అప్పుడు స్త్రీవేషము విడిచి పుష్పహాసుఁడు తొంటిరూపముతోఁ దిరుగఁ బ్రయత్నించెను. కాని, వజ్రమాలతల్లి వలన మాటవచ్చునని యంగీకరించినదికాదు. అతం డారూపముతోడనే యుండి వారినవ్వుర నోదార్చుచు ధైర్యము వహించి యందున్న యొకదారి ననుసరించి నడువసాగెను. ఆ పర్వతము దిగినతరువాత నందున్నభూమి తెరపిగానే కనంబడినది. ఆదారి సముద్రముపరిగాఁ బోయినది. వారా దారిననుసరించి నడుచుచుఁ గొంతదూరము పోయిన పిదప నొకచోటఁ గొందఱు మనుష్యులు నేల దున్నుకొనుచు గనంబడిరి. వారింజూచి పుష్పహాసుఁడిది యేదేశము? గ్రామమెంత దూరమున్నదని యడిగెను. కాని వారి కామాట తెలియక వారి భాషతో మీరెవ్వరని యడిగిరి.

పుష్పహాసుఁ డఖిలభాషావేదియగుట, దెలిసికొని వారిభాషతోడనే మరల నడిగెను. వారప్పుడది యవనద్వీపమనియు యవనాధిపతియను పట్టణ మచ్చటికి రెండు క్రోశముల దూరములో నున్నదనియుం జెప్పిరి.

వరుణదత్తుని కథ

ఆ మాటవిని పుష్పహాసుఁడు భయమభినయించుచు బోటులారా! మనము ప్రాణసంకటమైన నాపదఁ దప్పితిమి. ఇది యవనద్వీపమఁట. యవనులతోఁ వర్తకము జేసినవారివలన [illegible] విని యుంటిని. అందున్న వారు లత్యాచారులు. [illegible] యవనులతోఁ జెప్పుచుందురు. పోనిండు యేమి చేయుదుము? దైవము [illegible] పోవలసినదేగదా యని పలుకుచు వారిం వెంటఁబెట్టుకొని [illegible] ప్రొద్దువేళ కాపట్టణప్రాంతమునకు బోయెను.

అట్టి సమయమున నొక్క గొప్ప యుద్యానవనము [illegible] బంగిపిడక విహారార్థము [illegible] నలువైపుల [illegible] మీరెవ్వరు? ఎందుఁబోవుచున్నారని [illegible] పుష్పహాసుఁడు [illegible] దాపునకుఁ [illegible] నేత్రములును. [illegible] అలసుదీర్ఘబాహువులు మెఱుఁగారుచుండగము

సువర్ణచ్ఛాయయుఁ గలిగి మిక్కిలి శోభించుచున్న యాపురుషసౌందర్యమునకుఁ గొదవగు గడ్డము మాత్రమించుక వికారముగానున్నది.

అతని రూపలక్షణములు పరీక్షించి యౌదార్యపురుషుఁడని నిశ్చయించి పుష్పహాసుండు సలాముచేయుచు అయ్యా ! మాది హిందూదేశములో రేవానగరము. అమరావతీపురంబున కరుగుచుఁ గడలి నడుమ గాలివానపట్టి కలము వికలమై యీ దెసకుఁ గొట్టికొనివచ్చి శకలమైనది. పిమ్మట దొంగలు వస్తువులు దోచికొనిరి. దారిఁ గానక యిట్లు వచ్చుచున్నారము. మాదేశమునకు బోవుమార్గ మేదియేనియున్నఁ దెలిపి పుణ్యంబు గట్టికొమ్మని సవినయముగాఁ బ్రార్థించిన నారీవేషము యవ్విజ్ఞాత్ముం డించుక సేపేదియో ధ్యానించి యిట్లనియె.

మగవారి తోడులేక యాఁడువాండ్రు పయనము సేయవచ్చునా ? మీరివ్వ దీపట్టణములోఁ బ్రవేశించితిరేని యీయవనులు మిమ్ము భంగపెట్టకుందురా ! మీ పుణ్యము మంచిది కావున, నాకుఁ గనంబడితిరి. మాయింటికిరండు స్వల్పకాలములో మీ దేశమున కనిపెద, నిందుఁ గూర్చుండుఁడని తనబండిలో నొకమూల తావిచ్చెను.

ఆ పురుషుని యకారణవాత్సల్యమునకు స్తుతిఁజేయుచు పుష్పహాసుఁడా యనుచరులతో నాబండిలోఁగూర్చుండెను. పైవిహారమువాని యాయుద్యోగస్థుఁడు బండి మరలించి యప్పుడే తనయింటికిఁ దోలించుకొనియెను. తదీయమందిర ప్రాకారవిశేషంబులెల్ల జూచి యాశ్చర్యమందుచుఁ బుష్పహాసుం డతనినొక చక్రవర్తిగాఁ దలంచుచుండెను. పిమ్మట వారు మువ్వురు భృత్యనిర్దిష్ట మార్గంబున లోపలికింబోయిరి. ఆ యజమానిభార్య వారి వృత్తాంతము దాసీతరులవలన విని మిక్కిలి గౌరవించుచు నివసింపఁదగు గదులం జూపినది. ఆమెచేసిన సత్కారములకు కడువిస్మయము నొందుచుఁ బరోపకారపారీణు లన్నిదేశములలో నున్నారుగదా యని యగ్గడింప దొడంగినది.

వారింటనున్నప్పుడుకూడ వ్యజమాల పుష్పహాసుఁడు తనమనోరథము దీర్చునని యాసపడుచు నాసన శయనాది సమయములయం దేకాంతముగా దొరకు నేమోయని చూచుచుండెను. కాని యతండట్టి యవసరమీయక తప్పించుకొని తిరుగు చుండెను క్రమంబున పుష్పహాసుండా యజమానిభార్యతోఁబరిచయముగలుగఁజేసికొ నెనొకనాఁడు అమ్మా ! యీపట్టణములోనున్న వారందఱు నొక్క జాతి జనులు గాఁ బడుచున్నారు. మీమతము హిందూమతమువలెఁ దెలియఁబడుచున్నది. మీ దేశమునకు వలసి వచ్చినవారలైతే మీరెక్కడిరీతుల నీపీటిలో నెంతకాలమునుండి వసించిరి ఆ వృత్తాంతమించుక చెప్పియామోదము గలుగఁజేయుమని ప్రార్థించినది ఆ యుపకర్త యి ట్లనియె.

వసంతసేన కథ

సుందరీ ! మాతండ్రి హిందూదేశవాస్తవ్యుండు. శూరసేనుండను నొక సామంతరాజు అప్పటి చక్రవర్తి కాయనపై యేదియో కోపమువచ్చి మున్నిచ్చిన గ్రామంబులు లాగికొని కట్టుగుడ్డలతో వెడలిపెట్టెనఁట. అప్పుడు తనకుఁ గలిగిన యవమానమునకు మిక్కిలి లజ్జపడుచు మాతండ్రి యాదేశమునసుండనొల్లక భార్యతో బయలుదేరి విదేశములయాత్రఁజేయుచుఁ బ్రవహణ ప్రయాణంబున నొక్కనాఁడు మక్కాయను పట్టణంబున కరిగెను.

అప్పుడు దైవవశంబున నీపట్టణపు సుల్తానుగారి భార్య పెద్దగిబ్బియాత్రార్థమై యక్కడికివచ్చినది. ఎట్లో మాతండ్రిగారామెతోఁ బరిచయముచేసికొని తనకుటుంబ గౌరవమంతయు నామెతోఁ జెప్పుకొనిరఁట. అప్పుడామెకు జాలిగలిగి యాదంపతులఁ దనతో సీపీఁటికిం దీసికొనివచ్చి యింటొకయుద్యోగమిప్పించినది. మాతండ్రి మిగుల బుద్ధిమంతుఁడగుటఁ గ్రమక్రమంబున నాశ్రయించి సుల్తానుగారి యనుగ్రహమునకుఁ బాత్రుండై మిగుల ధనము సంపాదించెను.

మాతండ్రి యిక్కడికివచ్చి నలుబది సంవత్సరములైనది. ఇక్కడికివచ్చిన పదిసంవత్సరములకు నేను జనించితినఁట. లేక లేక గలిగినదానగుట నన్నత్యంత ప్రేమానుబంధ పూర్వకముగా జూచుచుఁ బెంచుచుండిరి. కాలచక్రంబున నభివృద్ధి నొందుచున్న నా మేన యౌవనచిహ్నములు పొడసూపుచుండ మాతండ్రికి వివాహ చింతస్వాంతంబున వేధింపందొడంగినది. కామధేనువు గటికివానికి దానమిచ్చినట్లిందలి యవనులకుఁ గూతునిచ్చుట కంగీకారము గలుగదుగదా ! స్వజాతి పురుషుఁడీదేశమునలే దేమిచేయుటకుం దోచక మాతండ్రి దైవముమీఁదనే భారమువైచి కాలక్షేపముఁ జేయుచుండెను.

అట్లుండ గొండొకనాఁటి సాయంకాలమున నొక పురుషుఁ డీపురవీధులం దిరుగుచుఁ గనంబడిన వారినెల్ల అయ్యా ! బాటసారులు నివసింపదగిన సత్ర మెందున్నదని యడుగుచుండఁ దురకలు పరిహాసము సేయుచు నటుయిటు యిటునటు అని త్రిప్పుచుండిరఁట. ఇందున్నవారికి సత్రమన నేదియో తెలియదు. మసీసని యడుగవలయు నా పరిభాష యాపురుషుఁ డెఱుంగడు. పాపము రాత్రి రెండు యామముల దనుక తిరుగుచుండెనఁట. మఱియుఁ ద్రాగిమత్తిల్లి యొడలెఱుంగక తిరిగెడు యవను లతనిం దిట్టుచుఁ గొట్టుచు బారద్రోలుచుండిరి.

మాతంగడింభకుల రాయిడింబడి పరుగులిడు వృషభవత్సంబుకైవడి నతండు వీధులవెంబడి పరుగులిడఁ దొడంగెను. దొంగ దొంగ యని మఱికొందఱు తఱిమిరఁట, హిందువులంజూచిన నిచ్చటివారు నక్కలంబోలె భయపెట్టుచుందురు. వీరికి దయాదాక్షిణ్యములు లేవు.

నీచులకు స్వస్థానబలం బధికము. ఆ పురుషుడు మఱునాఁడుదయ కాలము వఱకు విశ్రాంతిగానక తిరుగుచు బాషాణదండ ప్రహరణంబుల మేనంతయు రక్తము గారుచుండఁ నేకశస్త్రాచ్ఛాదితుండై దుఃఖించుచు నున్మత్తుండువలె మాయింటిదాపునకు వచ్చెను. అపుడు మాతండ్రి వీథియఱుగుపయిఁ గూర్చుండి దంతధావనము జేసికొనుచు దురక బాలురచే దరుమఁ బడుచున్న యా పురుషుం జూచి కాలిపటి నిలునిలుండని వారినెల్ల నదలించి యతనిం దాపునకుఁ బిలిచెను.

అప్పుడతండాహా? ఇంతపట్టణములో నీ మాత్రము చల్లగామాటాడిన పుణ్యాత్ముఁ డిదివఱకు గనంబడలేదు. ఎవ్వరితో జెప్పుకొనినను బాదుమనువారే కాని యాదరించుమనువారొక్కరును లేరు శ్రీరామరామ! యిది రాక్షసనగరమని తోచుచున్నదే! యని పలుకుచు నతండు మాతండ్రి దాపునకువచ్చి నమస్కరించుచు దన దెబ్బలన్నియుం జూపి అయ్యా! ఇంత యన్యాయ మెందైనం గలదా? ఇక్కడఁ బ్రజలం బాలించు రాజులేరా? అయ్యయ్యో? నిన్న రాత్రియెల్ల నన్నీ పౌరులు పెట్టిన బాధ పరమేశ్వరుఁ డెఱుగు. పూర్వజన్మమున నెట్టిపాపముచేసితినో యని దుఃఖింపుచుఁ దనపాటమంతయు మాతండ్రితోఁ జెప్పుకొనియెను.

మా తండ్రి యతని మాటలచే హిందువుఁడని తెలిసికొని యోదార్చుచు లోపలికి దీసికొని వచ్చి వైద్యుల రప్పించి యా గాయములకుఁ జికిత్స జేయించి యన్న పానాదులిచ్చి యాదరించెను. నాలుగు దినములలో నా గాయము లన్నియు మానిపోయినవి. తదీయ రూపరేఖా విశేషంబులు మదికచ్చెరువు గొలుపఁ మా తండ్రి యొకనాఁడు నీ వెవ్వఁడవు? ఇందేమిటికి వచ్చితివి? నీ వృత్తాంతము సెప్పుమని యడిగిన నా పురుషుం డేదియో ధ్యానించుచు నేనొక గొప్పవంశపు క్షత్రియుఁడ నా పూర్వనామ మేదియో నాకే స్ఫురింపకున్నది. తెలిసినట్లే యుండును గాని చెప్పుటకు నోటికిరాదు. శాపోపహతుండనై సముద్రంబునం బడితిని. అందు మునుంగకయీఁది కొని తీరము జేరి నిన్న సాయంకాలమున కీ పట్టణములోఁ బ్రవేశించితిని. తరువాతి కృత్యంబు లన్నియు మీకు విన్నవించియే యుంటినని చెప్పిన వెఱఁగుపడుచు మా తండ్రి యతనిం దనయింటఁ బెట్టుకొని వరుణదత్తుఁడని పిలుచుచుఁ బోషింపుచుండెను.

మఱికొన్ని దినము లరిగిన వెనుక నే వినుచుండ మా తల్లితోఁ గాంతా! మన వసంతసేనకు బ్రాయము వచ్చినది వివాహము చేయవలసినదిగదా. మన జాతి వారీ దేశమునలేరు. ఈ వరుణదత్తుఁడు రూపంబున మన్మథుం బోలియున్నవాఁడు. విద్యాగుణ శీలంబుల నన వద్యుఁడనియే చెప్పదగినది. ఉత్తమ క్షత్రియుఁడట. వీని మన యింటికి భగవంతుఁడే తీసికొనివచ్చెను వీనికి మన వసంతసేననిచ్చి వివాహము చేయవలయునని యున్నది నీ వేమనియెదవని యడిగిన మా తల్లి మా యనురాగము చూచినది. నేనింగితముల నంగీకారము సూచించితిని. అప్పుడా దంపతులు సంతోష

ముతో శుభముహూర్తంబున నన్నాతనికిచ్చి వివాహముఁ గావించిరి. అతండే నా భర్త.

నే నట్లు సకూలావాల్లభ్యంబు లభించుటచేఁ బరమ సంతోషముజెందుచు నీయనతో సకల సౌఖ్యముల ననుభవించుచుంటిని నా భర్త మిగుల దయాళుండు సౌజన్యనిధి. సుగుణాకరుండని చెప్పఁగలను వినుండు. హిందూ దేశమున ద్వీపాంతరవాస శిక్ష విధింపఁబడినవారి నీ దీవిఁ బంపుచుందురు. అట్టివారిం బట్టుకొని యిక్కడి యవనులు పసువులం బోలె బాధించుచుఁ బనులు సేయించుచుందురు. అది యంతయుం జూచి నా భర్త యట్టివారిం బనులు సేయించుటకుఁ దనకధికారమిమ్మని మజ్జనక ముఖముగా సుల్తానుగారిం గోరికొనియెను. సుల్తాను మా తండ్రి మాటలను జవదాటఁడు కావున నట్టియుద్యోగ మప్పుడే యిచ్చెను. నా తలిదండ్రులు కొలఁదికాలము క్రిందనే నాక మలంకరించిరి.

నాటంగోలె నా భర్త యా యుద్యోగము చేయుచున్నారు. నెల కొకసారి యోగ సేవనకుంబోయి మీ దేశమునుండి వచ్చిన యపరాధుల విమర్శించి తీసికొని వచ్చి నేరము ననుసరించి శక్యమగునట్టు పనులం జెప్పి కాపాడుచుందురు.

ప్రమాదవశంబున నెవ్వరేని ఉగన్యాయముగ శిక్షింపఁబడిరని తెలిసినచో నట్టివారిని విడుచుటకు నైతము సుల్తానుగా రాయన కధికార మిచ్చియున్నారు. మన పెరటినంటియున్న పొలములోనే పుష్పజాతులు మొక్కలు వేన వేలు వెయించి యట్టి వారిచేతనే యందుఁబనులు చేయించుచుందురు.

మీరు తొల్లనే యప్పుణ్యాత్ముని కంటఁబడిరి. కావుననే యిక్కట్టు నెఱుంగక మా యింటికి వచ్చితిరి లేనిచో మిమ్మీ యవనులెల్ల చిక్కులు పెట్టుదురు. మీ శీలములఁ జెరుపకుందురాయని యానిద యా వృత్తాంత మంతయుం జెప్పినది.

అమ్మా! నా కిప్పటికి వచ్చినది మొదలు గలిగిన సందియములు తొలగొట్టితివి. మీ వేషములు నలంకారములు చూడ యవనులం బోలియున్నది. ఆచారము హిందూమతానుసారముగా నున్నది. మొదట నేను నీ భర్త జాతి యవనుఁడే యను కొంటిని. మా దేశములో దురకలు గాని గడ్డము పెంచుకొనరు. ఇక్కడ పూజింపుటకే సంశయము పడితిని అన్ని సంశయములు తీర్చితివి. నీవు కులపాలికవు. భర్త నెక్కుడుగా నతిథుల నాదరింపుచున్నావని స్తుతిజేయుచు నమ్మా! మాకీ పట్టణము చూడవలయునని యున్నది. సహాయము నెవ్వరినైన నిచ్చి పంపరా! మా దేశములో నిన్నెల్ల కాలము చెప్పుకొనుచుందుమని కోరిన నామె యిట్లనియె.

యువతీ! నా భర్త యోగసేవనకు రేపు పోవుదురు. అప్పుడు మీరొక బండిమీఁద పోయి పురము చూచివత్తురుగాక. ఆయన వినిన సమ్మతింపరని చెప్పినది. పుష్పహాసుండు తాను స్త్రీ వేషమున నుండుటకు వగచుచుఁ బురుషుఁడుగా మారుట

సహాయ మాలోచించు చుండెను. అమ్మరునాఁడు వసుదత్తుడు ద్వీపాంతరము నుండి వచ్చిన యపరాధుల దీసికొని వచ్చుటకై యోడరేవు నొద్దకుం బోయెను. అప్పుడొక గుఱ్ఱపుబండి యెక్కించి బాబాసుత్వరను పట్టణము చూచి రమ్మని వసంతసేన యంపినది ఆ బండివాఁడు క్రొత్త వాఁడగుటచే గమ్యాగమ్యస్థానము లెఱుగంక సుల్తాను గారి మేడవీథిం బోలికొనిపోయెను. హిందూ సుందరులను జూసుంగ వైచుకొను వాడుకలేదువారు పట్టణ విశేషంబులంజూచు తలంపుతో నా శకటగవాక్షంబులన్నియుఁ దెరచి కూర్చుండిరి. నాఁడు చిన్నసుల్తాను దైవికముగా నా వీథిలో బంతులాడుచు నా చేడియల వీక్షించెను. మఱియు నతం డాబండిదాపునకు వచ్చి యందున్న వారెవ్వరని యడుగ నగిన బండివాఁడు వసుదత్తుగారి బంధువులని యుత్తరము చెప్పెను.

అప్పుడు స్త్రీ వేషముతో నున్న పుష్పహాసుఁడు తిర్యక్ప్రసారితవక్త్రుండై యా బండిలోనుండి రాజపుత్రుం జూచెను. మగువలకుఁ బోలె మగవారికి లజ్జా విభ్రమంబు లెట్లు సహజంబులై యుండెడివి ? తదీయముఖచంద్ర బింబము జిన్నసుల్తాను గారి చూపు గల్వలను వికసింపఁజేసినది. జగన్మోహనం బగు తద్రూపంబు మహర్షుల నైన మోహవివశులం జేయుననుచో నొక యవన యౌవన హృదయుని వలపించినదన టమేమి యబ్బురము ? రాచపట్టి చూపులాబండి ననుసరించియె పెద్దదూరము పోయినవి. పుష్పహాసుని విలోకన విలాసములు యవన కులావతంసుని హృదయ శకుంతములకు వితంసములై తగిలికొనినవి.

అట్లు పట్టణమంతయుఁ ద్రిప్పి బండివాఁడు సాయంకాలమునకు వారినింటికిం దీసుకొనివచ్చెను. పుష్పహాసుఁడును బండిదిగి వసంతసేనతో వారు చూచివచ్చిన విశేషము లన్నియుం జెప్పుచుండ నంతలో సముద్రతీరమునుండి యయ్యగారు వచ్చి [illegible] పరివారము [illegible] దెలియజేసిరి.

అప్పుడు కొంచెము చీఁకటి పడినదిగావున వసంతసేన వాడుక ప్రకారము స్నానము చేయుటకై శరము వెడసిన్ని సిద్ధపఱపించినది. వసుదత్తుఁడు దుస్తుల న్నియుఁదీసి పెరటిలోనికి వచ్చి స్నానము చేసి భోజనము చేయుచున్న సమయంబున వసంతసేన దాపున నిలువంబడి అత్యంతముతో విసరుచు నేఁటి విశేషములేమి యడిగిన నతం డిట్లనియె విశేషముల కేమియున్నది. యెక్కడఁ జూచినను స్త్రీ సాహసమే విశేషముగాఁ గనంబడుచున్నది. ఇదుగో త్రిలోక రత్నవర్తకుని [illegible] మాచ్చిరఁట ! [illegible] ద్వీపాంతరవాసశిక్ష విధించిరి. [illegible] [illegible] [illegible] [illegible] [illegible] రెట్లు పూనికొనిరో [illegible] [illegible] [illegible] సుందర పుష్పహాసుఁడు [illegible] [illegible] వసంతసేన [illegible] [illegible] వీరు [illegible] [illegible] [illegible] [illegible] [illegible] నున్నారని చెప్పగా [illegible] ! [illegible] లేదా ? [illegible] విచారింపుమందురో వారి [illegible] [illegible] పాటు శిక్ష విధిం

చినఁ గలిసి యుందుండునుగదా ! అట్లుకాక యెఱిఁగి వారి భర్తలివ్వట కరుదెంచిన వారిట్లునాయని యడిగిన నవ్వుచు నతండిట్లనియె.

జాతియాభిమానము పోనిచ్చితివి కావు. మగవాలుపై ననేమి ఘోరకృత్యము చేసి శిక్షింపబడిన నట్టివారిని మగలేల యనుమతింతురు. అనుమతించి వచ్చిరేనిప్పుడు నా యిష్టము. స్త్రీ నిమిత్తము నిరపరాధులనుఁ గూడ శిక్షింతురాయని పలికిన నది యుక్కిలికి నాథా నేను ఘోరకృత్యముల శిక్షింపబడినవారి మాటఁ జెప్పలేదు. ప్రమాద వశంబున నేదియేని యపరాధము జేసి శిక్షింపఁబడిన వారి విషయమై చెప్పితిపోనిండు, నాకాయాడు వాన్ప్రతం జూపెదరా ? వారి మాట వినిన జాలియగుచున్నదని పలికిన నతండు రేపు ప్రొద్దున నుద్యానవనములోనికిం బోయిన గానిపింతురు. నీ కిష్టమేని జూపింతునని చెప్పెను.

ఇంతలో నొక పరిచారకుఁడు వచ్చి "అయ్యా ! సుల్తానుగారు రెడ్డిమో చీటిని పంపినారు. తీసికొనిరానా" యని యడిగినఁ దత్తరముతోఁ దెమ్ము తెమ్మని వానింబంపి సుల్తానుగారిప్పుడు చీటి పంపుట కవసరమేమి వచ్చెనది చెప్పుమా యని యాలోచించుచుండెను. ఆ లోపునా భృత్యుఁడా చీటిందెచ్చి యిచ్చెను. ఎడమ చేతితో విప్పి భార్య దాపుగా దీపము చూపుచుండ నా చీటిం జదివి మరల నా భృత్యుని కిచ్చి "సరే చూచితిమని యా చీటి దెచ్చినవానితో జెప్పి పొమ్మనుము" అని చెప్పి యంపెను.

అప్పుడు వసంతసేన ప్రాణేశ్వరా ! ఆ యుత్తరములో నున్న విశేష మేమని యడిగిన నతండు మరేమియును లేదు. నాతో నత్యంతావసరముగా మాట్లాడ వలసిన పని యున్నదట. రేపు సూర్యోదయము కాక పూర్వము వచ్చి చూడవలయు నని వ్రాసిరి శిక్షితులగు హిందువుల గురించి యడుగుటకని తలంచెదనని చెప్పిన నట్టైన నంతయవసరమైన పనియని యేల వ్రాయును ? ఏ రెడ్డిమో కారణమున్నదని యామె చెప్పినది. పోనిమ్ము. రేపన్నియుం దెలియును గదా యని వరుణదత్తుం డుత్తరము చెప్పెను.

వరుణదత్తుండు భుజించి లేచి వేగమ పండుకొని మరునాఁడు సూర్యోదయము కాకమున్న బండియెక్కి సుల్తానుగారి యాస్థానమున కరిగెను వసంతసేనయు నా రాత్రి యంతయును నా వ్రాత గురించి చింతించుచు మరునాఁ డుదయంబునఁ గాల కృత్యంబులు దీర్చికొని పుష్పహాసుం దెద్దిమో వనసీమ నుండుటచే [illegible] [illegible] మాత్రము వెంటఁబెట్టుకొని పరిచారికలు దారిజూప నుద్యానవనమున [illegible] నది.

అమ్మగారు వచ్చుచున్నారని [illegible] [illegible] భృత్యు [illegible] వచ్చి అమ్మా ! [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] యుండియున్నవారో యచ్చటికిఁ దీసికొని పొమ్మని చెప్పిన వాండు అమ్మా ! [illegible]

త్రీలు శిక్షపడినది మొదలు నన్నము తినుటలేదఁట. చాల చిక్కి యున్నాడు. రాత్రి యింత చెప్పినను గుడిచినగారు అయ్యగారికి తెరఁ గెఱింగింపఁ దలచుకొంటిమి. ఇటు రండు అని దారి చూపుచు నామెను వారి యొద్దకుఁ దీసికొనిపోయిరి.

అప్పుడందొక సుందరి పండుకొని దుఃఖించుచున్నది రెండవది ప్రక్కనఁ గూర్చుండి యూరడింపుచున్నది. వసంతసేన వారి యొద్ద కరిగి సహజ దాక్షిణ్యము గలది కావున వారి యవస్థకు వగచుచు సుగుణవతులారా! మీరేమి నేరముఁ జేసితిరి? అయ్యో పాపము గుడుచుటకుసికి మీ ప్రాణములు కన్నులలో నున్నవిగదా ఎన్ని దినములిట్లు పవాసములు చేయుదురు? మిమ్మోదార్చు వారెవరు? భగవంతునే వేడు కొనుచుండవలయు నా జగ్గదక్షకుఁడే రక్షింపవలయు విచారింపకుఁడని కన్నీరు గార్చుచుఁ జల్లని మాటలచే వారి నోదార్చినది. అమృతోపమానంబులగు నా మెసల్లా పంబులఁ దమసంతాపము కొంత చల్లార నందుఁ గూర్చుండియున్న చిన్నది అమ్మా! యిటువంటి చల్లని మాటలు విని యెన్ని దినములైనదో కదా. తప్పుచేసి శిక్షింపఁ బడితిమేని దుఃఖమే లేకపోవును. తొలి జన్మమునఁ జేసిన యపరాధమునకు దైవము మమ్మిప్పుడు శిక్షింపుచున్నాఁడు నీవు గడుసల్లాలవువలెఁ గనఁబడుచున్నావు. మా వంత నీతో చెప్పుకొంటిమేని కొంత తఱుగగలదు. తల్లీ! నిరపరాధులము మమ్ము శిక్షించినారు ఈమె మహాపతివ్రత యీమె నిర్దోషురాలని యెఱింగి నిజముఁ జెప్పి నందుకు నన్నుఁ గూడ శిక్షించిరి. అధికారుల న్యాయమెట్లున్నదో చూడుమని తాను దేవాలయము [illegible] శిక్షింపఁబడువఱకు జరిగిన కథయంతయుఁ జూస [illegible] అపరాధులని యెఱింగినప్పుడే పరితపించెదరు నా యిల్లాలు [illegible] వెట్టి పరితాపముఁ జెందునో దయవలచే [illegible]

అప్పుడత్యంత దుఃఖాక్రాంత స్వాంతయై వసంతసేన యా యింతిని దన [illegible] కన్నీరు తుడుచుచు తల్లీ! మహాభాగ్యశాలీ! తొల్లి చంద్రమతియుఁ సీతయుఁ ద్రౌపదియు నెంతెంతలేని యిడుమలం గుడిచిరో వినియుండలేదా? ధర్మము పతివ్రతలకే వెతలెక్కుడు గలుగుచుండును. విచారింపకుము. నా భర్త కడు మంచివాడు ఆయనతోఁ జెప్పి సాధ్యమైనంత యుపకారము గావించెద. మా యింటికి భుజింతువుగాని రమ్ము. అయ్యో! కుండనపువంటి నీ దేహ ముపవాసములచే నెట్లు కృశించి వాడినదో? నీ పతియెవ్వఁడు?

భవద్వియోగంబున నెంత చింతించుచున్నాఁడో కదా యని యడిగిన అమ్మా! ఆ చరిత్రమంతయు భారతమంత యున్నది. [illegible] [illegible] మా యింటికి [illegible] అయ్యగారికిఁ జెప్పివాని తీసికొనిపోఁగూడదని మనవి చేసెను.

వసంతసేన తన భర్తతోఁ జెప్పియే వారిని రప్పించెదనని చెప్పి యంతలోఁ బ్రొద్దెక్కుటయు నింటికివచ్చి గృహకార్యముల జక్కజేసికొనుచుండగా నప్పుడు వరుణదత్తుఁ డాస్థానమునుండివచ్చి తనగదిలో బండుకొని భార్యకు వర్తమానము జేసెను.

అప్పుడు వసంతసేన పతియొద్దకరిగి కోపవిషాద మేదురహృదయుండై యున్న మగనితో మెల్లన సుల్తానుగారు మిమ్మేటికి రమ్మనిరని యడిగిన నతం డించుక యలుకతో నిన్ను మనయింటనున్న యాఁడువాఁడు బండియెక్కి పురమంతయుఁ దిరిగిరా ? యని పలికిన నప్పుడఁతి గడగడ వడంకుచు నాథా ! వారు పట్టణ విశేషంబులం జూతుమని పదిదినములనుండి నన్నుఁ గోరుచుండ నిన్నుఁ బంపితిని. దాన సుల్తానుగారికిఁ గోపము వచ్చినదా ? యనుటయు నతం డిట్లనియె —

సుల్తానుగారి కథ

అది వాడుఁబీఁదని నేను జెప్పవలెంతలేదా ? అఁడువాఁడు వీధింబడి పోయినం జూచి యీ చెడుగులోచ్చుదురా ? సుల్తానుగారి వీధినుండియే యా బండి తోలించిరఁట ! సుల్తానుజూచి మనస్సులో నా యిల్లుదానిని మోహించెనఁట. రాత్రి యెల్ల నిద్దురబట్టక విరహాతురుండై పరితాపము జెందుచుండెనఁట దాని దనకుఁ బెండ్లి చేయుమనియు, నది మగనాలియని చెప్పినంత దాని మగడెంతసొమ్ము గోరినను నిత్తుననియు నందులకు నీపోతంబవేని బలిమిన్నైనీ దానిం గొనెదననియు బతురుపాయంబులచేతను నన్నుఁ గోరికొనియెను. వాని కేమని యుత్తరమిత్తును ? గోవులం జంపి తినువారికిఁ గనికరముండునా ? మనము చెప్పినట్లు వినుటకు వీఁడు వెనుకటి సుల్తానా ? క్రూరుఁడు. యోచన మనమున నొచలేయుంగకున్నాఁడు. నేనును గొంచె మాలోచించి దేవా ! మీ మాట కాననుటను నే నెంతవాఁడ. ఇంటికిఁబోయి దాని యప్పుడఁతి నొప్పించెద ననుజ్ఞయిండని పలికి యనుమతి వచ్చితిని. ఇదియే యప్పుడు జరిగిన విశేషము. తరువాత నేమి చేయవలయునో ? యాలోచించుకొనుమని పలికిన విని యులికిపడుచు నక్కలికి మూర్ఛపై వ్రాలికొని యిట్లనియె.

భళాభళీ ! సెభాసు. ఎట్టి విపరీతములు వినంబడినవి. యీ క్రొత్త సుల్తా నంత మతిలినాఁడా ? ఒకని పెండ్లామును నెట్లు పెండ్లియాడును ? పతివ్రత లందు కంగీకరింతురా ? అయ్యో ! ఈ యుప్పదవము నాకేమి తెలియును ? పురిటింటతనమే నంపితిని అక్కటా ! నాలుగు దినములు మనయింటఁ దలదాచికొన వచ్చిన యీ యున్నదానితోఁ గూడముగ నీదతిరాగిని గలిసినవని యిట్లు చెప్పనొప్పు. ప్రాణము పోయినను నా నాల్కనుండి యీ మాట రాదు. నడిచిన మార్గమిదియే.

నాతీమణి ! వారిలోఁ బెండ్లియాడినదానిని మరలఁ బెండ్లియాడఁగూడదను నిషేధములేదు. పశువులం గొనినట్లు దాని వారలకు సొమ్మిచ్చి గైకొనుచుందురు.

అదియునుగాక రాజువలఁచిన దెబ్బలకుఁ గొదవా యనినట్లు కానిపనికాదని మందలింప వారెవ్వరు? మన మూరకుందుమేని మన జీవికపును భంగము రాఁగలదు. ఆ మాట నా బోఁటితోఁ జెప్పుటకు నోరాడకున్నది. యేమిచేయుదుము? అని ధ్యానించుచుండ రెండుజాములు దాటినది. ఎవ్వరికిని భోజనములులేవు.

అప్పుడు వారి సంవాదమంతయు సవిస్తరముగా విని పుష్పహాసుఁడు మెల్లన నా గదిలోఁ గిం జని నమస్కరించుచుఁ దల్లీ! మాకు నీవు తల్లివనియు నాయన తండ్రి యనియు మేము భావించుచున్నారము. మా విషయ మిప్పు డెద్దియో కలతపడి భోజనము చేయకున్నారు. అది న్యాయముకాదు. మీ యాజ్ఞయైనచో నగ్నినైనం జొచ్చెదము. మీరు కావించెడు నాదరమే తాప్పశక్యంబేయని పలికిన వరుణదత్తుఁ డర్ధ స్వరముతో నిట్లనియె. పుత్రీ! నీవన్నట్లు మిమ్ము మేమట్లు చూచుకొనుచున్నారము. ఇంక పదిదినములలో నొదవచ్చుననియు మిమ్ము మమరావతికిఁ బంపుదుమనియు దలఁచు చుంటిని.

దైవము మఱియొక యిక్కట్టు దెచ్చిపెట్టెను. నిన్న మీరు నా యెఱుక లేకుండఁ బురము తిరిగివచ్చిరఁట. అప్పుడు సుల్తాను బండిలో నిన్నుఁ జూచి వరించెను. ఇప్పుడు తనకుఁ బెండ్లి చేయుమని కోరుచున్నాఁడు. వలదన బలాత్కారముగాఁ దీసికొనిపోవునఁట! అందులకే మిమ్ము వెలపలకుఁ బోవలదని చెప్పితిని. ఇప్పుడేమి చేయుటకుం దోచక యాలోచించుచున్నారమని చెప్పిన నొక్కింత యాలోచించి యతం డిట్లనియె. ఆర్యా! యీ కార్యమునకు మీరింత సంశయిలవ వలయునా నేనుబోయి శీఘ్రము చెడకుండ నతనిచేతనే వలదనిపించుకొని వచ్చెదను.

అంగీకరించితిమని ప్రత్యుత్తరము బంపుఁడు. దానిమగండెప్పుడును దాని ననుసరించి తిరుగుచుండును కావున జాగరూకతతో మెలంగవలయునిని మాత్రము దానిలో వ్రాయుఁడు. సంశయింపకుఁడు. కార్యము సాధించుకొని వచ్చెదనని యత్యుత్సాహముగాఁ బలికిన వరుణదత్తుఁడు సంతోషముతోలేచి మీరు సన్నాహము చేసికొని వచ్చును మీరు కోరిన చిన్నదాని నీ రాత్రి యనుపుచున్నానని ప్రత్యుత్తరము వ్రాసి తనతో వచ్చి వాకిట నిలిచియున్న రాజభటునకిచ్చి యంపి భోజనమునకు లేచెను.

వాడుకప్రకారము వసంతసేన పతి భుజించుచున్నప్పుడు తాళవృంతమును విసరుచు దాపున నిలువంబడి ప్రాణేశ్వరా! నిన్న మీరుచెప్పిన నాఁడు నాంధ్ర నిరువురఁ బ్రొద్దుబోయి చూచితినిసుండీ! పాపమ్ము కమముగా వారిని శిక్షించిరి. ఆఁడు మూలమునసే రాజ్యాంతమున నరకము వచ్చునని శాస్త్రజ్ఞులు చెప్పుదురు ఆ పరదు నెవ్వఁడో కాగితో దన్ని బంపెనట. కాకతాళీయ న్యాయముగ నమ్మ వారికి సహవాసము లేయ నప్పు డక్కడికిఁ బోయిన నామెమీద నీనేరముంచిరఁట. ఆమె మహా పతివ్రత కావున నేమియు మాటాడినదికాదట.

అది యంతయుం జూచుచున్న రెండవ చిన్నది నిజము చెప్పినదనియు దానిలోఁ గలిసియున్నదని దానింగూడ శిక్షించిరట. ఎంత కపటమో చూడుఁడు. వారి వృత్తాంత మంతయు నాతోఁ జెప్పిరి. ఆమె కడునిల్లాలని నేను బ్రమాణము చేయ గలను. రామరామా! పదిదినములనుండి యేమియుం గుడుచుటలేదఁట. వారి యుసురు వారి కెన్నఁడు తగులునో! ఆ సుందరి చక్కఁదనము చూచితిరేని యుపవాస ముల గృశించి మాసిన చంద్రరేఖవలె నొప్పుచున్నది. మీరు వారినిప్పటికి దీసికొని వచ్చునట్లాజ్ఞ యియ్యవలెను.

వారికి భోజనము పెట్టి రక్షించెదనని పలికిన విని తన జవరాలి కంజర మునకు లోపల మెచ్చుకొనుచు వరుణదత్తుండు నవ్వుచు సరిసరి నిన్నక్కడికిఁ బొమ్మ నుట మాదియేతప్పు. నేరముచేసిన వారందరు నిట్లే చెప్పుచుందురు. వారి మాటల ననుసరించి చేసిన వ్యవహారములు సాగునా? తప్పుచేసి లేదని ప్రమాణికములు చేయుదురు. ఎవ్వరు నొప్పుకొనరు. నీ కాసిదర్శనము చూపెద. భోజనమైన వెనుక నాతో రమ్మని పలికెను. అప్పుడా యెలనాగ దయితా! అదియేమియు నాకుఁ దెలియదు వారింగాపాడక తీరదు.

ఎల్లవారివలె నామాటలు నిరసింపనేల. చూచింపు మీచేతనే మని యెన్నియో విధముల బ్రతిమాలికొన్నది. అప్పుడతండు కానిమ్ముఁ బూనరుగార యని పలికి భుజించిన వెనుక భార్యనుదీసికొని యా యుద్యానవనము నకరిగి యోరీ! నిన్న వచ్చిన యపరాధుల బురుషుల నిచ్చటికిఁ దీసికొనిరండని యొక మామిడి క్రిందఁ గూర్చుండి కింకరుల కాజ్ఞాపించుటయు వారు మహాకారముల వారిందీసికొని వచ్చి యెదురం బెట్టిరి. అప్పుడు వరుణదత్తుఁ డందొకనిం జీరి యోరీ! నీ వేమి నేరము చేసితివి. నిన్నే మిటికి శిక్షించితిరని యడిగిన నతండు తలవాల్చుకొని యేమియు మాటాడినాఁడు కాఁడు.

అప్పుడతండు మఱియొకనిం బిలిచి నీవేమితప్పు జేసితివి. నీ కేమిటికీ ద్వీపాంతరవాస శిక్షవిధించితిరి? నిజము చెప్పుము. నిన్ను విడిపింతునని యడిగిన నితండిట్లనియె. అయ్యా! నే నేపాపము నెఱుంగను. దైవముతోడు ఆ చిన్నదాని నడవిలోనుండి మా యింటికి గృహస్థధర్మమున రమ్మంటిని వచ్చినది. ఆ కడియ మదియే నాకిచ్చినది అది తప్పని యెట్లుచెప్పనగు? దానిం గొనిపోవు యంగడిలో నమ్మజూప వాఁడు తొత్తుకొడుకులు నన్నుఁ బట్టుకొని సింధువార నగరంబునకుఁ దీసికొనిపోయి ధనంజయుని యెదుటఁబెట్టిరి.

అతండు ధర్మాత్ముఁడు కడియము పుచ్చుకొని నన్ను విడిచిపెట్టునను కొంటిని. లలితా! గంధర్వదత్తా! యని యేడ్చుచు వాఁడు నాకొంప ముంచివేసెను. అబ్బబ్బా! యీ రాజభటులు పెట్టిన చిక్కులకు మేరయున్నదా? అన్నమైనఁ దిన్నగా దిననీయరు గదా! నాయుసురు వీరల కెప్పుడు తగులునో! అకటా! ఏ దోస

నెఱుంగక పౌరోహిత్యము సేసికొనుచు గాలము గడుపుచున్న మా యింటికివచ్చి యీ చిన్నదే యీ ముప్పు దెచ్చిపెట్టినది. యింతకన్న నేనేమియు నెఱుఁగను. పలుకుచుఁ గన్నీరుగాఁ నేడువఁ దొడంగెను.

అప్పుడు వరుణదత్తుండు వానిమాట నాలించి యేదియో జ్ఞాపకము దెచ్చికొని హా! గంధర్వదత్తా! నీ వృత్తాంతము మఱచిపోయి యన్యదేశంబున సుఖించుచుంటి గదా! అయ్యో! నీ పేరైన జ్ఞాపకము లేకపోయినదే. హా! పుష్పదంతా! నీ మొగ మొకనిమిషము చూడకున్న పరితపించెడు నే నిన్నినాళ్ళు నిన్నుఁ జూడక యెట్లుంటినో హా! కన్నతండ్రీ! హా! ప్రాణేశ్వరీ! యని పలుకుచు నేలంబడి మూర్ఛిల్లెను. అప్పుడు వసంతసేన విభ్రాంతిపడుచు అయ్యయో! యిదియేమికర్మము నా ప్రాణేశ్వరుఁడిట్లు పలవరింపుచుఁ బడిపోయెనేమి? రక్షింపుఁడు రక్షింపుఁడని పలుకుచు శైత్యోపచారములు పెక్కు చేయించినది కాని తెలివివచ్చినదికాదు.

పరిచారకు లతని మెల్లన నెత్తుకొని లోపలిగదిలోనఁ బరుండబెట్టిరి. వసంతసేన దాపునఁ గూర్చుండి విసరుచుఁ బెక్కుండ్ర దైవములకు మ్రొక్కుచు నాథా! మనోహరా! ఇటుచూడుము. మాట్లాడుము నే నెవ్వతెను? అట్లు పలవరించిరేల? గంధర్వదత్త యెవ్వతె? చెప్పుఁడని పిలిచిన నతఁడు కన్నులం దెరచి నిట్టూర్పు నిగుడించుచు నీవెవ్వతెవో నే నెఱుంగ, నా యర్ధశరీరము గంధర్వదత్త యెందున్నది? నా ముద్దులపట్టి యేడీ? యిక్కడికి నేనెట్లు వచ్చితిని? నా రాజ్యమేమైనది? అని యూరక పలవరించుచుండ భయపడుచు వసంతసేన వైద్యులఁ బెక్కండ్ర రప్పించినది.

వారు పరీక్షించి యాతని కేమియు భయములేదు. సైతాను సోకినది. ఎవ్వరును బిలువవద్దు. తలుపులువైచి పండుకొననిండు. సాయంకాలమున కన్ని దోషములు పోవునని చెప్పి తగు చికిత్సలఁ జేసి యరిగిరి. వసంతసేనయు వారుచెప్పినట్లు తలుపులువైచి పిలువక ద్వారము దాపున గూర్చుండి చూచుచుండెను. అంతలో సాయంకాలమైనది. అప్పుడు సుల్తానువారి యొద్దనుండి యేడు గుఱ్ఱముల బండి పెండ్లికూఁతుం దీసికొని పోవుటకై వచ్చినది. పుష్పహాసుండు వేరొక మేడలోఁ గూర్చుండి యలంకరించుకొనుచున్నాఁడు కావున వరుణదత్తుని వృత్తాంతమేమియు నెఱుఁగక బండి వచ్చిన వార్తవిని వజ్రభూషణ దస్తులఁ బరిహాసమాడుచుండఁ జక్కఁగా నలంకరించుకొని యాబండిలోఁ గూర్చుండెను. అప్పుడు నియంత యత్యంత వేగముగా నాశకటమును సుల్తానుగారి యంతఃపుర నికటంబునకు దీసికొనిపోయెను.

భేరీపటహాదివాద్య ధ్వానంబులు రాజమందిరముఁ జెల్లుగ మ్రోగుచుండ వేసరుపరిచారికలు వచ్చి యచ్చెల్వ నంతఃపురమునకుఁ దీసికొనిపోయిరి. గన్నుసన్నను వేగిరపడుచుఁ బురోహితునితోఁ దొందరగా మంత్రంబులం జదివి పెండ్లి తంత్రము జరపుమని కోరిన నతఁడట్లు చేసెను.

అప్పుడు సుల్తాను తన కులాచార ప్రకారము గాజుపూసనొక దానిని పెండ్లికూఁతురు మెడలోఁ గట్టెను. పిమ్మట నా దంపతుల దివ్యాలంకార శోభితంబగు కేళీమందిరములోఁ బ్రవేశపెట్టి యెల్లరు పోయిరి. ఆ మందిరమునకు నూఱు గజముల దూరములో నితరులెవ్వరు నుండగూడదని సుల్తానుగా రాజ్ఞాపించియున్నారు. ఆప్తులందఱు దూరముగానున్న గదులలోనికింబోయి పండుకొనిరి.

సుల్తాను తలవంచుకొని యొకమూల నిలిచియున్న పెండ్లికూఁతురు చేయి పట్టుకొని తల్పము దాపునకుఁ దీసికొనిపోయి కుడిచేతితో మోమెత్తుచు నో మోహనాంగీ! నిన్నుఁ జూచినది మొదలు సుల్తానుపడిన పరితాపము దేవుఁ డెఱుంగును. నే నింతకుమున్న పెక్కండ్ర యువతులం బెండ్లియాడితినిగాని వారిలో నొక్కరితయు నీవలె నామది నాకర్షింపలేదు. నీయధరసుధారసం బించుకఁ గ్రోల నిచ్చితివేని నాపరితాపము చల్లారగలదు. అని యనేక ప్రకారంబులఁ గ్రీడాభిరతుండై సంభాషించిన నప్పడుచు నక్కపటచపలాక్షి యిట్లనియె.

మహారాజా! నీవంటి మనోహరుండు నామనోహరుండై నప్పుడు నాకుఁ గల సంతోషము శచీదేవికి లేదని చెప్పగలను. దీని కొక యంతరాయము గలుగుచున్నదని దేవరకు విన్నవింపఁ గొంకుచున్నాను. నామనోహరుం డెప్పుడు నన్నావేశించి యుండును. అతండు మిగుల బలవంతుండు. ఇది యపరాధముగా గణించి యలిగి మీకేదియైన పరాభవము గావించునని వెఱచుచున్నాను. ఇంతకన్న యంకిలి యేమియు లేదని పలికిన నతండు శబాసు నీపతినన్నుఁ జక్రవర్తి యని యెఱుఁగదా? యెద్దియేని కోరిక యుండిన గోరుమనుము. సంతస పెట్టెద నింతియకాక నాకపకారము సేయ బ్రహ్మకు శక్యమా యని సావలేపముగాఁ బలికి యక్కలికిం గౌఁగిలింప వచ్చెను.

సంవర్తసమయ స్ఫూర్జద్ఘనారావంబువోలె నాభీలసింహనాదంబు గావించి గిరగిర వలయాకారముగఁ దిరిగి యాసందడిలోఁ బైఁ గప్పికొనియున్న చేలంబుఁ బారవైచి యతఁడు పురుషవేషంబు గాన్పింప నోరీ! మ్లేచ్ఛకులాధమా! నాభార్యంబట్టఁ గమకింతువే? నిన్నిప్పుడే కృతాంతపురి కతిథిగా నంపెదఁ జూడుమని పండ్లు పటపట గీఱుచుఁ గిరీటంబు నేలంబడదన్ని శార్దూలంబు వృషభంబునుంబోలె నెడమచేత గుత్తుక గట్టిగఁబట్టుకొని పడవైచి రెండవచేత ఖడ్గంబుబూని వేయనుంకించుచు నిన్నుఁ జంపుచుంటి నీయభీష్టదేవతల స్మరించుకొనుమని పలికెను. అప్పుడా సుల్తాను తల చిదిమిన పాముపగిది కాలుసేతులఁ గొట్టుకొనుచుఁ గుత్తుక దప్పించుకొను పాటవములేక నిస్సారుండై యోమహాపురుషవర్యా! నీకు సలాము చేయుచున్నాను.

నన్ను విడిచిపెట్టుము. నీభార్య జోలికిరాను. ఎప్పటిచోట నప్పగించెదఁ బెక్కుకానుక లిచ్చెద నాకుఁ బ్రాణదానము చేయుము. నీ పెండ్లాము చెప్పినను సమ్మతించితినికాను. మంచి ప్రాయశ్చిత్తమైనది. బ్రతికినన్నాళ్ళు నీపేరు తలంచుకొను

పంపుము. రక్షింపుమని యనేక ప్రకారములఁ బ్రార్థించిన పూర్వపచ్చునట్లుగా గొం
తుక నొక్కి పిడిచిపెట్టి యెప్పటియట్ల చేలము ధరించి స్త్రీ వేషముతో నిలుచుండి
యెను. ఒక్కింత తడవునకు సుల్తాను తెప్పరిల్లి యుల్లము పగుల బెండ్లి పుష్పహాసతుం
జూచి వదంతుడు బోటీ ! నీ చెప్పినమాట వినక చచ్చినంత పాటుఁబడితిని. నీవొందు
చాలు. పదివేలు సలాములు మాతల్లి కడుపున పెండియుం జనించితి నీ పుణ్యము
నీకోలిచెన్న దాసు రాను నీమగనితోఁ జెప్పుము, క్రమ్మఱ వచ్చునేమోయని వెఱచు
చున్నవాఁడ అతండు కరుణించి విడిచెను. కాని మఱికొంచెము నొక్కినేని నే నీ
పాటికి స్వర్గలోకములో నందును. నీవు నాకుఁ దల్లివి. నీకుఁ గోకలు వసపుకుంకుమ
కానుకలిచ్చెదఁ గైకొని మీ యింటికిం బొమ్మని ప్రార్థించిన నిక్కపటయువతి నవ్వుచు
మహారాజా ! ఇఁక నీవు వెఱవ వలదు. నా మగడు నీపొగడ్తలకు మెచ్చి విడిచి
పెట్టెను. హాయిగా నిద్రబొమ్ము. రేపు ప్రొద్దున నేను మా యింటికిం బోయెదనని
యుండాల్చిన నతండట్లు వండుకొని నడుమ నతండు మఱలవచ్చి కుత్తుక పట్టుకొను
నేమోయని యులికిపడుచు నెట్టకే దెల్లవార్చెను సూర్యోదయము కాకమున్న వెనుకటి
శకటమున దెప్పించి యెవ్వరికిం జెప్పకుండఁ బెండ్లికూతురను దానిమీఁద గూర్చుం
డఁబెట్టి కనకాంబర భూషణము లెన్నియేని కానుకగానిచ్చి మదనదత్తా ! నీవు పంపినది,
యాఁడుదికాదు సైతాను. ఎఱుఁగక వరించితిని బుద్ధివచ్చినది. మఱల దానినిఁ గాను
కలతో మీయింటి కనిపితినని యుత్తరము వ్రాసి యా మదనదత్తునింటికనిపెను.

పుష్పహాసుఁడట్లు సుల్తానును వంచించి యింటికింబోయి యా వృత్తాంతము
వ్రాసినాల వెఱిఁగించి కడుపుబ్బ నాగున నవ్వించెను. పిమ్మట నాయుత్తరమును దీసి
కొని మదనదత్తునొద్ద కరిగిన వసంతసేన యతనిం జూచి అమ్మా ! పోయివచ్చితివా !
నిన్నటినుండి మీ తండ్రికి స్మృతిలేదు. ఏదియో పలవరించును. నేదియును తెలియదు.
నీవుమిగుల బుద్ధిమంతురాలవు వచ్చిచూడుమని పలికినఁ జింతించుచు నాగది లోనికిం
బోయి జనకా ! యిటుచూడుము, నేను సుల్తానుగారి యొద్ద కరిగి వచ్చితిని. ఆయన
మీకేద్దియా యుత్తర మిచ్చిరి, చూడుఁడని పలికిన నులికిపడినట్లు లేచి యేదీ యుత్తర
మని యడిగెను.

అప్పుడాయుత్తర మతనికిచ్చినం బుచ్చుకొని చదువుకొని నవ్వుచు మంచి
నేర్పరివి ! చెప్పినట్లు చేసితివని మెచ్చుచు నంతలో హా ! గంధర్వదత్తా ! హా పుష్ప
వంత ! యని పలవరింపుచుఁ బండుకొనియెను. అప్పుడు వసంతసేన పుత్రీ !
జూచితివా ? రాత్రియెల్ల యిట్లే పలవరింపుచున్నారు.

రెండవమాట లేదు. కారణమేమియో తెలియదని [illegible]
[illegible] పలవరింపు చున్నారని యడిగిన నప్పు [illegible]
[illegible] మొదలు జరిగిన వృత్తాంతము [illegible]
[illegible] తండ్రీ ! గంధర్వదత్త యిది [illegible] పిడిచి

వచ్చితినఁట విచారించుచున్నదని పలికినను దిగ్గునలేచి నాప్రాణసఖియేదీ ? యిటు రమ్మను కుమారునింగూడ దీసికొని వచ్చినదా ? ఎంత స్వప్నము గంటినని పలుకుచు నలుమూలలు చూచుచుండెను. పుష్పహాసుండు [illegible] ! నీపేరు మణికుండలుఁడు కాదా? వింధ్యపాట నగరమున నుండి యిక్కడి కెట్లువచ్చితిరని యడిగిన నతండు పుత్రీ ! నీవు నిజము గ్రహించితివి. నాపేరు మణికుండలుఁడే మా కాపురము వింధ్యపాట నగరమే యిక్కడికి నిజముగా వచ్చితినా ! స్వప్నమా కనుచున్నాను కానిమ్ము నాభార్య గంధర్వదత్తం జూపుమని యడిగెను.

విభ్రాంతస్వాంతయై చూచుచున్న వసంతసేనతోఁ బుష్పహాసుండమ్మా ! వీరి చరిత్రము నాకిప్పటికి బోధపడినది. ఇదివఱకు నేను ధనజయుఁడను రాజునొద్ద కొక కన్యను కానుకగాఁ దీసికొని పోయితిని. ఆరాజు వీరి చరిత్రమంతయు నప్పుడు చెప్పెను. ఈతండు భార్యతోఁ బుత్రునితోఁ గూడికొని మేడపైఁ బండుకొని మఱు నాఁడుదయమునఁ గనఁబడలేదఁట. వీరి నిమిత్తము దేశదేశము లాయన వెదకించెనఁట యెందును గనంబడలేదని విచారించుచున్నాఁడు ఇప్పుడా వృత్తాంత మంతఃకరణ గోచరమైనది దానంజేసి చింతించుచున్నాఁడిదియే కారణము. మఱేమియు భయము లేదని యూరడించెను.

అప్పుడా వసుమతి [illegible] నీవనినది యథార్థము ధనంజయుండు నా [illegible]కుఁడే. పాపము నాకొఱకు వెదకించుచున్నాఁడా ? యిందున్నానని యెవఁ గఁడు కాబోలునని యుత్తరము చెప్పెను. అంతలో నొక పరిచారిక వచ్చి అమ్మా ! వారికెవ్వరికో భోజనము పెట్టితి నంటినఁట వచ్చి పెరటిలోఁ గూర్చుండిరి. అన్నా తురులై యున్నారు. వేగము వస్తు వేయని చెప్పిన అయ్యయ్యో ! ఎంత మఱపువచ్చి నది. పాపము పది దినములనుండి వారు భుజించుటలేదఁట. ఈ గొడవచే మఱచి పోయితిని. పుత్రీ ! నీవిందుండుము. వారికన్నము పెట్టి సత్వరముగాఁ జనుదెంతునని పలికి పోయి వారింగాంచి సాధ్వీమణులారా ! [illegible] కారణంబున మీమాట మఱచి యాలస్యము చేసితినని పలుకుచు స్నానము చేయుట కుష్ణోదకమిప్పించి నూత్నపుట్టములు గట్టనిచ్చి బంధువులంబోలె నాదరించుచు మృష్టాన్నము వడ్డించినది.

అప్పుడు తిలకయు మహిళయువచ్చి [illegible] యాకలిగొని యున్న వారు [illegible] సత్కారముతో భుజించిరి. ఎట్టియాపద యందైన నాఁకలిబాధ [illegible] గదా ! [illegible] భుజించునప్పుడు వసంతసేన సతీమణులారా ! నెమ్మదిగా [illegible] నాకర్తతో మీమాట చెప్పితిని. అప్పటి నుండియు గంధర్వదత్తా పుష్పదంతా యని [illegible] పలవరింపుచున్నాఁడు అందలి కారణమేమియో తెలియదు. [illegible] [illegible]ంచెను [illegible] తోడనే [illegible] చెప్పుచుండఁగనే మహి [illegible] [illegible] పరికింపుచు [illegible].

అప్పుడు తిలక అమ్మా ! భుజించితిమి. ఆ విషయమేదియు నేను

విమర్శించెదనని పలికినది. ఆ మాటవిని వసంతసేన ఆ విషయమేమియునది? లేక య ట్లు కన్నీరు విడుచుచున్నదేమి ? గంధర్వదత్తను మీరెఱుంగుదురా ? యని యడి గిన, తిలక యెఱుంగుదును. నేనువచ్చి నీభర్తగారితో మాట్లాడి చెప్పెదనని పలికి ఘటించిన పిదప వసంతసేన వెనుక నాగదిలోనికిం బోయినది.

ఆ పుష్పహాసుండా తిలకం జూచి గుడుతుపడి సంభ్రమముతో నెలతుకా ! నీ పేరు తిలక కాదా ? నీ విక్కడి కెట్లు వచ్చితివి ? నీ స్నేహితురాలేమైనదని యడి గిన నేను విలికనే ప్రాణములు నిప్పటికి నిలువలు పచ్చినది. నాసఖురాలు నా తోడనే యున్నది కాని గురుతు పట్టజాలకున్నాను. నీపేరు చెప్పి నాకును సంతోషము గలుగఁజేయుమని పలికినది.

అంతలో వరుణదత్తుఁడు లేచి వసంతసేనా ? నాకు బయనము సిద్ధపఱ చుము. వింధ్యకూటనగరంబునకుం బోయి నాప్రాణనాయకి గంధర్వదత్తం జూడ వలయు. నాలస్యము చేయకుమని పలుకగా విని తిలక దేవా ! మీరంతదూరము పోనక్కరలేదు. మీరు మణికుండలులే యైనచో గంధర్వదత్త యిక్కడనే యున్న దని పలికిన విని యేదీ ! పట్టిమాటలు చెప్పుచున్నావు. నేను నిశ్చయముగా మణికుండ లుఁడనే హా ! గంధర్వదత్తా యిటురా నీప్రాణేశ్వరుఁ డిందున్నాడు. స్వప్నఫలము లిప్పటికి ఫలించినవేమో ! యని పలుకగా విని మహిళ యా లోపలినుండి యక్కడకు వచ్చి నాథునోహరుండేడీ ? యని పలికినది.

వరుణదత్తుఁడామెం జూచి మంచము దిగ్గనుఱికి హా ! ప్రాణేశ్వరీ ! హా గంధర్వదత్తా ! నేనందున్న దెట్లెవ్వరు చెప్పిరి. ఎట్లు వచ్చితివని పలుకుచు బిగ్గరఁగా గౌఁగలించుకొనియెను. గంధర్వదత్తయుఁ బెద్ద యెలుఁగున నేడువఁ దొడంగినది.

వసంత తెల్లపోయి చూచుచున్నది. పుష్పహాసుండును నివ్వెరపడి నిలు వంబడియె. తిలకయు నాశ్చర్యసాగరంబున మునింగెను. అట్లు కొంతసేపు వియోగ దుఃఖం బనుభవించిన తరువాత వసంతసేన నాథునెల్ల గూర్చుండ నియోగించి ప్రాణే శ్వరా ! యీ గంధర్వదత్త నీ ప్రాణేశ్వరి యెట్లయ్యెను ? యీ మాటం యెప్పుడుం జెప్పితిరి కాదేమి ? ఇప్పుడైన స్పష్టముగా మీ వృత్తాంతము తెలియఁజేసి నా సంది యము పోఁగొట్టుఁడని వేడికొనిన స్వస్థుండై వరుణదత్తుం డిట్లనియె.

రమణీ ! నేను సముద్రంబునంబడి తేలి యీయూరు వచ్చిన యుదంత మంతయు నీవు విని యుంటివి గదా ! అంతకు బూర్వ చారిత్రము నీకు నేను జెప్పి యుండలేదు. నాకును స్వప్నప్రవృత్తివలె దానిం జెప్పుటకు బుద్ధియే పుట్టకుండెను. [illegible] నేను మా పీఁడు విడిచి నేటికి బదియారు సంవత్సరములైనది. [illegible] గంధర్వదత్తతోఁ బ్రతుకుదము [illegible] [illegible] పిమ్మట తిలక గంధర్వదత్త [illegible] [illegible]

వృత్తాంతము విని వసంతసేన అమ్మకచెల్లా! దైవసంఘటన మెంత చిత్రముగా నున్నది.

ఆనాడే కాంబోలు నీమోము జూచినది మొదలు నా మది యూరక తపించినది ఆహా! యని యచ్చెరువు నొందుచుండెను.

శ్లో॥ వ్యతిషజతిపదార్థానాంతరః కోపి హేతు
ర్నఖలుబహిరుపాధీన్ప్రీతయస్సంశ్రయంతె
వికసతిహి పతంగస్యోదయె పుండరీకం
ద్రవతిచ హిమారశ్మావుద్గతేచంద్రకాంతః॥

ప్రీతులకు బాహ్యోపాధులు కారణములు కావు. అంతరంగికమగు హేతు వేదియో వానికిం గారణము యుండును. అంతరిక్షమందు మిక్కిలి దూరముగా నున్న సూర్యుండుదయించినతోడనే పద్మములు వికసించుచున్నవి. చంద్రోదయమైన తోడనే చంద్రకాంతశిలలు ద్రవించుచున్నవని పుష్పహాసుండు శ్లోకముఁ జదివెను. వరుణదత్తుడు గంధర్వదత్త వృత్తాంతమునువిని మిక్కిలి పరితపించుచు మన పుష్పదంతుండెందున్నవాడో దైవకృపచే నాతండు గూడ గానంబడిన నీ జన్మమునం గోరదగినది లేదుగా యని పలికిన తిలక—

అయ్యో! ఆ కొరంతయు దైవము తీర్పఁదలంచెను. మీ మనగోడలు లలితయు మాతోపాటు చాలా యిడుములం గుడుచుచున్నది. చూచితిరాయని చెప్పిన ధనంజయుని మాటలా? యేమి యిటు తీసికొనిరండు. బంధువుల్లహా మంతయు నొక్కచోటికే తీసికొని వచ్చెనే భగవంతుఁడెంత యనుకూలుండయ్యెనని వరుణదత్తుడు పలుకుచుండగనే తిలకటోయి పురుష వేషముతో నున్న లలితం దీసికొని వచ్చి చూపినది. చూచి వరుణదత్తుఁడు "తిలకా! [illegible] మకరందుండుకాడా? యింతదాక నీ చోటలోఁ జూచితినే! లలిత యేదీ? యని యడిగిన నవ్వుచు తిలక స్త్రీ వేషముతో నందున్న వాఁడు పుష్పహాసుండు [illegible] భగవంతుని మాయ [illegible] నున్నది కాదా! స్త్రీలను పురుషులుగా [illegible] స్త్రీలుగాను మార్చుచుండును. [illegible] పుష్పహాసుని నిమిత్తమై పురుషుండైనది, పుష్పహాసుండు లలిత నిమిత్తమై [illegible] యయ్యెను. ఈ పుష్పహాసుండే మీ పుష్పదంతుండని చెప్పగలను. గంధర్వదత్త పోలికయు వీని పోలికయు నొక్కటిగా నున్నదని పలుకుచు పుష్పహాసుని గంధర్వదత్త దాపున నిలుపం బెట్టిన [illegible] యొక్కటియే [illegible] పోలిక [illegible]. గంధర్వదత్త [illegible] పోలికే వచ్చినవి. వరుణదత్తుండు [illegible] మకరందుని పుష్పహాసుని [illegible] దీసికొని వచ్చి [illegible] మని పలుకుచుండగనే [illegible] సత్యము రాజా! సత్యము. వీడే నీ కొడుకు పుష్పదంతుఁడు.

ఇది నీ భార్య గంధర్వదత్త; అది నీ కోడలు లలిత; నేనే నీకు వియో గము గలుగఁజేసిన దుర్మార్గుండని పలుకుచు వారి ముందు నిలువంబడియెను.

ఎల్లరు చూచి విస్మయం బభినయించుచున్నారు. అప్పుడు వరుణదత్తుఁడు దేవమాతకు నమస్కరించుచు "నార్యా ! నీ వెవ్వఁడవు? మే మల్లనాఁడు మిమ్ముఁ ద బండుకొన్న వుంచమిది కాదా? ఇది మీ యొద్దకు కెట్లు వచ్చినది. మా వియోగము నకుఁ గారణుఁడనేనని పలికితిరి. అది యెట్లో వక్కాణింపుఁడని" యడిగిన దేవమాత యిట్లనియె.

దే వ దూ త క థ

అలకాపురములో నూరేండ్లకొకసారి నిధి పూజామహోత్సవము జరుగు చుండును. ఆ యుత్సవమునకు ఇంద్రుడు జయంతుఁడు ముప్పదిమూడుకోట్ల దేవతలు దిక్పాలురు సిద్ధులు సాధ్యులు విద్యాధరులు గంధర్వులులోనగు వేల్పులెల్ల భార్యలతోఁ ఆరు దెంతురు. మహర్షులు పెక్కండ్రు వత్తురు అచ్చర లెల్ల వచ్చి నాట్యము సేయు దురు. తుంబురు ప్రముఖ గాయకులు సంగీతము పాడుదురు. మునులు ప్రసంగములు చేయుదురు పెక్కులేల త్రిమూర్తులుఁ దక్క తక్కిన దేవలోకములన్నియు నచ్చటికి వచ్చి యయ్యుత్సవము జూచి యానందింతురు. అప్పుడు నవనిధులకుఁ గుబేరుండు భార్యాయుక్తుండై పదిదినము లహోరాత్రము లేకతఁ బూజగావింపుచుండును.

అప్పుడు నలకూబరుండు అరుగు భూలోకంబులనుండి వచ్చిన చక్కఁ దనముసం ప్రసిద్ధికెక్కిన మిథునంబులనేని ఏలు పేరు గూర్పుండబెట్టి వారి వారి సౌందర్యాతిశయంబుల తారతమ్యముల వక్కాణింపుఁడని మహర్షులను దేవతలను ప్రార్థింపుచుండును. ఇది పూర్వము జరిగిన సభలలో నలకూబరుండును, జయంతుఁడును మొదటివారు గాను ఇంద్రుండు వసంతుండును, రెండవ వారుగాను అశ్వినీ దేవతలు మూడవ వారుగాను పరీక్షకులచే నిరూపింపఁబడిరి. మన్మథుండు రూపము లేనివాఁడ గుట నేయంతరములోఁ జేరఁడని కొందఱు, చేర్చితిమేని మొదటివానిగాఁ జేర్పవలయు నని కొందఱు వాదించిరి.

దానంగాదే సుందరుల పరిగణించునప్పుడు వారినే యుపమాన ధాతులుగాఁ జెప్పుచుందురు ! మఱికొన్ని యంతరములు నిరూపించబడినవి కాని వాటిం జెక్కన నేల ? వినుండు. ఈ నడుమ జరిగెడు నుత్సవమునకుఁ బూర్వమునందు నా స్వామియైన కుబేరుఁడు మిత్రులతో నుత్సవగోష్ఠి గావింపుచు భూలోకంబునం దిప్పు డక్కడనంబునఁ బ్రసిద్ధి కెక్కినవారు నెక్కండ్రు గలిగియుందురు ! మన యుత్సవ మునకు వారింగూడ రప్పించిన యుక్తముగా నుండునని యాలోచించి నన్ను పిలిచి యోరీ ! నీవు పుడమి యంతయుం దిరిగి సౌందర్యాతిశయం బునఁ బొగడఁదగిన యొక మిథునము నీ యుత్సవమునకు దీసికొనిరమ్ముఁ వారిని మన్నింపుచుందును కొమరుండు

గలిగియుండ వలయు వేగమ పొమ్మని యానతిచ్చిననే నయ్యాజ్ఞ శిరంబునం దాల్చి తత్తత్కామరూప ప్రభావములతోఁ బుడమియంతయు గ్రుమ్మరితిని.

సీ. మగవాఁడు సౌందర్యమహిమఁ గాంచినచోట
 సుదతి యెక్కుడనాస నొప్పదయ్యె
భార్య సౌందర్యసంపత్తి నతినచోట
 రమణుండు వికృతరూపమున వెలయు
నెలమి భార్యాభర్త లిరువురు రుచిమించి
 పరిగినఁ బుత్రసంప్రాప్తి గలుగ
దట్టివారికిఁ బుత్రుఁడెట్లకే జనియింపఁ
 జూడఁ జక్కనివాఁడు రాడు వాఁడు

గీ. పుడమి గమనీయసంగతి బడయునట్టి
చూడదగువారుగా రెల్ల బోటులట్టు
లన్నలక్షణములు గల్గునట్టి నారి
వెదకి కనలేక తిరిగి నే విసిగిపోతిని.

పుడమి యింతగొడ్డుపోవునే యని యాక్షేపించుచుఁ గార్యసాఫల్యంబు గామి విషణ్ణహృదయుండనై మరల నలకాపురంబున కరుగుచుండ దారిలో నారదమహర్షి తారసిల్లుటయు నమస్కరించితి నమ్మహాత్ముండు నన్ను దీవించుచు నెక్కడినుండి వచ్చుచున్నవాఁడ వేమిటిది కార్యంబని యడిగిన నేను విషయంబుతో ధనపతి శాసన ప్రకారంబు చెప్పి మునివరా! భూమియందేమియో యనుకొంటి నిక్కడిని యొక్క మిథునంబు గనంబడినది కాదే యని సాక్షేపముగాఁ బలికిన నవ్వుచు నత్తాపసోత్తముం డిట్లనియె.

కుబేరానుచరా! సుందరదేవతా మిథునంబులం గాంచుచుండెడి నీ కన్నులకు మానవ దంపతులు రుచింతురా! కావున్న వింధ్యకూటనగరంబునకుం బోయితివా! అందు మణికుండలుండను రాజనందనుం గాంచితివా? అతని భార్య గంధర్వదత్త నీకుఁ గనంబడినదా? వారి కుమారుఁడు పుష్పదంతుండు, నీ కన్నుల పండువు గావించెనా? వారిం జూచిన నీ విట్లనవుగా యని పరిహాసమాడి యా దేవముని యలకాపురంబునకుం బోయెను. అప్పుడు నేనప్పట్టణంబు జూడమికిఁ బశ్చాత్తాపము జెందుచు మరల సత్వరంబున నప్పురంబునకుం జనుదెంచితి. దైవవశంబున మీరు నాఁటి రాత్రి పుత్రుని లాలించుచు నుప్పరిగమీఁద నీ శయ్యపైఁ బండుకొని నిద్ర బోయితిరి. మిమ్ముఁ జూచి యాశ్చర్యము నొందుచు దేవముని ప్రభావము నగ్గింపుచు దిగ్గున నీ మంచము శిరంబున నిడుకొని యుప్పరమున కెగసి యలకాపురాభిముఖుండనై యరుగుచుండ నొకదండఁ బ్రచండఝంఝామారుతంబు వీచినది, తద్వాత ఘాతంబున మీరా శయ్యనుండి పుడమిం బడితిరి.

అది నే నెఱుంగక [illegible] పూరంబునకరిగి యుప్పర్ణాంగ్య గుప్తేశ్వరుని [illegible] [illegible]. [illegible] [illegible] ధనపతి [illegible] చాలిశా ! వట్టి మంచము [illegible] ? [illegible] [illegible] పదంపుడు [illegible] నారదమునీశ్వ [illegible] [illegible]. ప్రమాదం [illegible] జరిగినది. [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] చుంద [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] ! [illegible] [illegible] దంపతులం [illegible] వచ్చి [illegible] [illegible] [illegible] ! [illegible] వారు మరని [illegible] యరసిరన్న. అప్పటను జల్లి [illegible]. [illegible] [illegible] [illegible] గలిపిరన్న. [illegible]. [illegible] [illegible]. [illegible] [illegible] నీ యన్వేష్ట [illegible] [illegible] యానతిచ్చిన [illegible] [illegible] [illegible] [illegible] పలుకుచు సప్తచయల కాపురం [illegible] [illegible] [illegible] దిరిగితిని. [illegible] [illegible] గనంబడినదికాదు. అప్పుడు [illegible] సమసిరని [illegible] చింతించుచు నలసిపఁ జనుచుండఁ త్రోవలో వెంటను నారద [illegible]ంద్రుండు నాకు కన్నుల పండువు గావించెను. గ్రక్కున మ్రొక్కులిడి నేనమ్మునిపతికి జరిగిన కష్టమంతయుం జెప్పి వారెందున్నవారని యడిగిన నద్దేవ ఋషి దివ్యదృష్టింజూచి నోరీ ! వారు * పావురము శాపంబు నిందుక వియోగదుఃఖం బుల ననుభవించి యిప్పుడే యమునా తీరంబునం గలిసికొనుచున్నారు. అందు [illegible]మ్మని యానతిచ్చి యత్తపసి యవ్వలం జనియెను. తద్వచన ప్రకార మీ మంచముతో నే నిచ్చటికి వచ్చితి మీరు గనంబడితిరి. నీ కొడుకు గంగా గర్భంబున బల్లెవాఁడు పన్నిన [illegible]లోఁబడి వానిచే బెంపఁబడి మేనమామ కూఁతురు లలితచే వరింపఁబడి [illegible]ముల పాల్పడి రాజపురుషుల రాయునికి భయపడి యాఁడురూపమునఁ గదలిదాఁటి మీ యింటికి వచ్చిచేరె నీతండే పుష్పదంతుండు పుష్పహాసుండని పిలువం బడు చుండెను.

మఱియు నీ భార్య సూర్యభట్టను బ్రాహ్మణుని వరిగవ్వకాసి పెఁబడి ప్రాణంబులం బాయక తొలుత నాయనచేఁ గొంతకాలము పోషింపఁబడి తరువాత నార్యభట్టు నింటనుండి యాయనభార్య చేసిన కపటంబున గుడికిజని యందు [illegible]ం బంపెనను నేరము కతంబున శిక్షింపఁబడి నీ [illegible]తకరుదెంచె. నీ మహాసాధ్వి గంధర్వ దత్తయే మహిళ [illegible] పిలువఁబడుచున్నది ఈ లలితయు నీ సుతుని వరించి [illegible] వుల పాల్పడి తస్కరాపహృతసర్వమందనయై పురుషవేషంబుదాల్చి [illegible]నగరంబునఁ గ్రుమ్మరుచు పుష్పహాసుఁడను బుద్ధితో రాజభటులు పట్టుకొని తీసికొనిపోవ [illegible]

---

* పావురములు ఈ విధమున మొకగూటిలో బిడ్డలతో నాపరించు చుండఁ వనాగ్రంపలోలుండ్డై యాస్రపు[illegible] మట్టి[illegible] [illegible]చి వానిం గొట్టును. దానం గోపించి పావురములు శపించినని.

పతిచే శిక్షింపఁబడి యిక్కడికి వచ్చినది. ఇది తత్ప్రభువాలు తిలక; మీ చరిత్రము దేవలోకమున సైతము వ్యాపించియున్నదని నారదుండెఱింగించిన ప్రకారము దేవదూత వారి చారిత్రమంతయు నుగ్గడించెను.

ఆ వృత్తాంతము విని యెల్లరు ప్రహర్ష సాగరమున మునింగియుండ పురుషవేషముతోనున్న లలిత దిగ్గునలేచి యవ్వలికిం బోయినది. పుష్పహాసుఁడు పురుషవేషము ప్రకటింపుచుఁ దల్లిదండ్రులకు నమస్కరించుచు ఆహా ! దైవమిది యైంద్రజాలికుండై జనుల బొమ్మలవలె నాడించుచుండును. అది యెఱుంగక మానవులు స్వప్రయోజకత్వము ప్రకటింపుచు సుఖదుఃఖముల నొందుచుందురు. ఊపిరి విడుచుటకైన వీరికి స్వతంత్రములేదు. సర్వము దైవాధీనము. అంతయు నాశ్చర్యకరమైనదే యని పలుకుచుఁ దిలకచేసిన పనులన్నియు నుగ్గడించి తదీయ సాధుమేధకు మిగుల నానందించెను. తల్లిదండ్రు లతని బెక్కయుంబొద్దు గ్రుచ్చియెత్తి ముద్దాడిరి. మఱల నొండొరులు పడిన యిడుమల నొండొరుల కెఱింగించుకొని విస్మయ శోకంబుల నభినయించిరి.

అప్పుడు దేవదూత అయ్యా ! మీరీ మంచముపై గూర్చుండుఁడు. మీ పట్టణంబునకుం దీసికొనిపోయెద నిది మహేశుని శాసనమని పలికిన విని సంతసించుచు రత్నకుండలుఁడు సుల్తానునకుఁ దమ వృత్తాంతమంతయుం జెప్పి యందున్న యపరాధులనెల్ల స్వేచ్ఛగ దిరుగ విడిపించి వజ్రమాలనుఁ దల్లితోఁగూడ నోడయెక్కించి భర్తనొద్దకనిపి తన కుటుంబముతో నా మంచముపైఁ గూర్చుండెను. అప్పుడు గోవిందుఁడను బ్రహ్మచారి దీనవదనుండై చూచుచుండ లలిత తన కపటంబుననే వానికిశిక్ష కలిగినదని యా కథఁ జెప్పుచు వానినిగూడ మంచముపై నెక్కించుమని మామగారికిఁ దెలియఁజేసిన నతఁ డంగీకరించెను

అట్లు వారందఱుఁ గూర్చుండి యిష్టాలాపము లాడుచుండ దేవదూత మంచముఁ బిరంబున నెత్తికొని ద్రోణగిరిఁదాల్చిన హనుమంతునివోలె నతిరయంబున వింధ్యహాటి నగరాభిముఖుండై యరుగుచున్నాఁడు. గోపా ! తిరిగివచ్చి యీసీమ గనంబడినది. తెలిసినదా ? యని పలికినతని యా గోపకుమారుఁడు సంతోషించుచు మహాత్మా ! మీ యనుగ్రహంబు గలుగ నేమి గొఱంత. మీ వృత్తాంతము గూడఁ గొంచెము చెప్పి మీ శిష్యునిఁ గృతార్థుంజేయుఁడని వేడికొను నవ్వుచు నయ్యతి పుంగవుం డిట్లనియె.

విను మట్లా దేవదూత యాకాశగమనమున వింధ్యాటవీనగరమున కరిగి వారి యంతఃపురమున వెనుకటి యుప్పరిగపయి నా మంచమును దింపి యవ్వార్త యందున్న రాజునకుం దెలియఁజేయుటయు నాస్నృపుఁడు తదాగమనమునకు మిక్కిలి యభినందించుచు నప్పుడే యా రాజ్యమతని యధీనము జేసెను. ప్రకృతివర్గము వారి రాక విని వానరాశియుంబోలె నుప్పొంగుచు హల్లకల్లోలముగాఁ బ్రశంసింపఁజొచ్చెను.

ఆ వార్తవిని ధనంజయ నృపాలుండు సకుటుంబముగా వచ్చి [illegible]రింగాంచి తమ యంత
మాన్యంతం [illegible]విని వెఱంగుపడుచుఁ బుష్పహాసుండు తన మేనల్లుఁడ. యని మామను
పొందింతిననియు దండనాథుఁడు తనకు వ్రాసిపంపిన దేవాలయము గోడపైనున్న
పద్యములం జూచి పుష్పహాసుని లలిత వరించి యేగినదనియుఁ దిలక సహకారిణిగా
నున్నదని శిక్షవిధించిన యనంతర మూహించితిననియు మఱల నాశిక్ష తగ్గించి యట్టి
యాజ్ఞ పంపితిననియు లోనగు తంత్రములన్నియుం జెప్పుచుఁ బుత్రికం గారవింపుచు
లలితం గౌఁగలించుచుఁ బలుతెఱంగులఁ దన సంతోషమును వెల్లడించెను. అట్లు
వారు పరస్పరానుగంబులం దెలుపుచు రెండు మూడు దినంబులు గడుపుదురు

అప్పుడు దేవదూత శుభముహూర్తంబున లలితా పుష్పహాసులకు వివాహ
మహోత్సవము గావింపఁజేసి పిమ్మటఁ గుబేరున కాతెఱంగెఱిగించి వచ్చి యతనిచే
సంపఁబడిన నవరత్నమాల యొకటి పుష్పహాసుని కంఠంబునవైచి దీనిం ధరించినవారు
వేయేండ్లు జీవింతురని తత్ప్రభావమగ్గింపుచు నతనిం బట్టభద్రుం గావింపజేయును.
పుష్పహాసుండు తల్లిదండ్రుల యనుమతివడసి యత్తమామల కామోదము గలుగఁ
జేయుచు దేవదూతకు బ్రీతిగా నట్లు పట్టాభిషిక్తుండై ధర్మంబున రాజ్యంబు జేయుచు
సకల సుఖంబుల ననుభవింపుచుండును. దేవదూత వారిచే నామంత్రితుండై యలకా
పురంబున కరుగును అని భవిష్యత్కథ యంతయు జెప్పి మణిసిద్ధుండు శిష్యునితోఁ
గూడ నవ్వలి మజిలీ చేరెను.

నలువది యైదవ మజిలీ

క. త్రుసర ప్రళయ స్థితిస
ర్గైకనిదానప్రధాన హరిహరచతురా
స్యాకారవినుత త్రిగుణ ని
రాకార ప్రపూర్ణ సచ్చిదానందమయా.

దే. యవధరింపుము ——

అయ్యవసరంబున గోపాలుం డెక్కడికిం బోవక యుండున్న [illegible]
యఱుగుపై గూర్చుండి యెద్దియో ధ్యానించుచుండెను. ఇంతలో నయ్యువాడ [illegible]
సముఖం దీసుకొని భుజించి వాకిటకు వచ్చి వానింజూచి పుత్రా ! [illegible]
విచిత్రము ! ఎక్కడికిం బోవక యుంటివి యుంటివి? విశేషము లేమి [illegible]
లేని నమస్కరించుచు స్వామీ ! ఇది కడు చిన్న గ్రామము దాపున [illegible]
[illegible] గనంబడవని తలంచి [illegible]
[illegible] గొప్ప సంచి [illegible]
[illegible] చెప్పవలె ? యని పలికిన నయ్యతిపతి "[illegible] పిమ్మట నంతయుం

చెప్పెదన" నుటయు వాఁడు సత్వరంబునం గుడిచి యాసిద్ధునొద్దకరిగి యిట్లన నిట్లనియె.

తండ్రీ! కృష్ణదేవరాయల భార్య కళానిలయయు రామలింగకవి భార్య మందారవల్లియు మహావిద్వాంసురాండ్రని మీ రిదివరకు నుడివితిరి కథలవలనఁ దెల్లమగుచున్నది గదా. వారిద్దరిలో నేమధ్ధియ బుద్ధిమంతురాలు? మందారవల్లి వాదింపవచ్చినప్పు డప్పుడుతిమాట యేమియుం జెప్పితిరికారేమి? మఱియు వారు పుర నొక్కపీఠియందే యుండిరికదా. తరువాత నెప్పుడైనం వారికి బ్రసంగములు జరిగినవియా? తారతమ్యంబు లెప్పుడైన నిరూపించినారా? ఆ వృత్తాంతమరసి యానతీయుఁడు అని కుతూహలముతో నడిగిన నప్పండితుండు సంతసించుచు మణి మోలనిడికొని యా యుదంతమరసి శిరఃకంపము చేయుచు నోరీ! నీయందేదియో యద్భుతశక్తి యున్నదిసుమీ! నీవడిగిన విషయ మూరకపోవదు. అందుఁ బెద్ద వృత్తాంతము గలిగియుండెడిది. ఇప్పటి నీ ప్రశ్నమువలన మంచికథ దెలియఁబడుచున్నది. వినుమని యిట్లు చెప్పం దొడంగెను.

కళానిలయకథ

మందారవల్లి రాయలవారి యాస్థాన కవులతోఁ బ్రసంగించునప్పుడు కళానిలయం బుట్టినింటి కరుగుటచే నాఁటివారి ప్రస్తావింప నవసరము లేకపోయినది. మందారవల్లి రామలింగకవిం బెండ్లియాడి రాయలవారి వీటిలో విద్యాసనములలోఁ గట్టింపఁబడిన దివ్యసౌధంబున వసించి విద్యావ్యాసంగము చేయుచుండెను. ఆ వనితకుఁ గావలసిన ద్రవ్యము ఢిల్లీనుండి తండ్రియే పంపుచుండెను.

కళానిలయ పుట్టినింటనుండి వచ్చినతరువాత మందారవల్లి వృత్తాంత మంతయు విని యొకనాఁడు రాయలవారితో నిట్లనియె. మనోహరా! నే నిలేనప్పుడు మనవీటికి మందారవల్లి యను వేశ్యాంగన వచ్చి మన పండితులనందఱ గాంచి శీకులం జేసినదఁట. రామలింగకవి కపటంబున దాని నోడించెనని వింటిని. అది యిప్పుడు మనవీటఁ గోటలో నిల్లుకట్టుకొని యున్నదఁటకాదా? దాని నొకసారి నా యొద్దకు రప్పించెదరా? పాండిత్య మేపాటిదియో చూచెదం గాక యని సోవలేపముగా బలికిన నవ్వుచు రాయలవా రిట్లనిరి.

మదవతీ! యా చిన్నది వేశ్యాంగనకాదు. క్షత్రియ కన్యక రామలింగకవిం బెండ్లియాడినదఁట. దానం జేసి మనవీటిలో నున్నది. మనకు పూజ్యురాలు నీవారలితిఁ గణించి చక్కగా బలుకుచుండవలె. సరస్వతియైన నాయువతితోఁ బ్రసంగింపఁజాలము. మన రామలింగకవి కపటముననే యోడించెను. మఱియు నత్తరుణి తండ్రి మా యెల్ల రకు నేలిన హిందూ భూపతియొద్ద ప్రధానమంత్రియై యున్నవాఁడు దానం జేసి మన మాయింటికి రప్పించుకొనరాదు. ఆ చేడియం బూజవలయునను వేడుక

నీకుఁ గలిగియున్న [illegible] యుం[illegible] [illegible]. అని వకిలి [illegible] వృత్తాంతమంతయు [illegible]. అప్పు[illegible] [illegible] [illegible] పనియు చెప్పుచుండి [illegible] [illegible] [illegible] [illegible] గూడ రాదు. అది [illegible] [illegible] [illegible] [illegible] బెట్టికొనుచున్నారు. దానివలని [illegible] [illegible] బున్నెను. ఇప్పు డది మన యింటికి రమ్మని [illegible] [illegible] నా సరసను బాలుబాలు నీ బుద్ధి బలమంతయుం [illegible]. [illegible] [illegible] [illegible] [illegible] యున్నకొని [illegible] [illegible] వ్రాసినది నీకనుంగవ. అతి ప్రసంగ[illegible] [illegible] దలంచుకొనినఁ [illegible] [illegible] లేకున్న [illegible] మందలించెను.

వసుంధరుని కథ

మందారపల్లి విద్యావిశేషము లెల్లరు సద్భుతముగాఁ జెప్పుకొనుచుండ విని యాసుఁజంమును నాకాంతంబరీక్షింపఁదలంచి కళానిలయ యొకనాఁడు పదియేండ్ల ప్రాయముగల కళాపతి యను తన కూఁతుం దీసికొని యశ్వశకటంబుపై మందారపల్లి యున్న యుద్యానవనమున కరిగినది.

ఆమె రాక వనిక త్తెల వలన విని మందారపల్లి యెదురు వచ్చి యాలింగనము జేసికొనుచు రాచపట్టిని ముద్దుపెట్టుకొనుచు దోడ్కొనిపోయి యుచితాసనంబున గూర్చుండఁబెట్టి యెక్కుడుగా గౌరవించినది. అప్పుడు రాజపత్ని విదుషీమణీ ! భవదీయ కళాకౌశల్యము జగమంతయు వ్యాపించియున్నది. నీవనంగ విద్యా స్వరూపిణి వేయని లబ్ధప్రతిష్ఠులు వర్ణించుచున్నారు. నీ వర్ధంతుఁ గామదాయినివఁట. నీ చరిత్రమంతయు గ్రంథములయందుఁ జూచి విస్మయముఁ జెందుచు నిన్నుఁ జూడవచ్చితినని యగ్గించినఁ దలయూచుచు మందారపల్లి యిట్లనియె. అమ్మా ! కళలన్నియుఁ జేతగా గట్టికొని తిరిగెడి నీవును నన్నుగ్గింపవలయునా ? నీ భర్తయు కులీనుండనియు నీవు పండితురాలవనియు దోషజ్ఞులు వర్ణించుచుండఁ బలుమారు వింటిని. నీ సాహసము చెప్పలకు రాదు. కళావంతులు రతి కెక్కుడుగా నీకు భగత్వము గొనియాడుచుందురు. నీకు నీవే సాటి. నిన్నుఁ జూడవలయునని యెన్నియో దినంబులనుండి యనుకొనుచుంటి. నేఁటికి నా కన్నులకరవు దీఱినదని మందారపల్లి పెద్దగాఁ బొగడినది.

అప్పుడు కళానిలయ కొమ్మా ! పోనిమ్ము. నీ స్తుతి వచనములు మనవల వాటు వడినవే కదా ? యీ బాల కావ్యనాటకాలంకారాది గ్రంథములఁ జదివినది. దీనిం బరీక్షించి యడుగుము. తన పాటివారు లేరని గర్వముఁ జెందుచున్నదని పలికిన నవ్వుచు మందారపల్లి వసుంధరా ? [illegible] [illegible] ? [illegible] [illegible]. [illegible] [illegible] [illegible] జేసినది.

అప్పువా లోపలినుండి వం[illegible] [illegible] [illegible] [illegible] [illegible]

చను దెంచెను. దాని మొగము చంద్రబింబము వలె వర్తులమై కళలు గలిగి ముద్దులు గులుకుచున్నది. కన్నులు తామర రేకులవలె సోగలై చెవులవఱకు వ్యాపించియున్నవి. చెక్కులయందము నొసటిసొగసు పలు వరుస తీరు చూచి తీరవలయు నౌదలిరంగు కుందనమే యనందగి యున్నది. అట్టి యర్భకుం దరుదెంచి అమ్మా ! నన్నేమిటికిఁ బిలిచితివి నా చదువున కంతరాయము గలుగఁజేయఁ దగినంత పనియేమి వచ్చినదని యడిగిన మందారవల్లి పట్టీ ! యీ రాచపట్టి గట్టిగఁ గావ్యనాటకాలంకార గ్రంథములం జదివినదఁట. ఆ బాలికం బరీక్షింపు మిందులకే పిలిచితినని పలికిన నా మాణవకుం డా బాలికతో నిట్లు ప్రసంగము గావించెను.

వసుంధరుఁడు — బాలా ! నీ పేరేమి ?

కళావతి — నా పేరు కళావతి యండ్రు.

వసుం — నీ వేమి చదివితివి ?

క — కావ్యములు నాటకములు నలంకార గ్రంథములు లక్షణ గ్రంథములు చదివితిని.

వసుం — నాటకములన్నియుం జదివితివా ?

క — ప్రసిద్ధములైన వన్నియుం జదివితిని.

వసుం — యెవరి యొద్ద ?

క — మా తల్లి యొద్దనే.

వసుం — శాకుంతలము మాళవికాగ్నిమిత్రము విక్రమోర్వశీ యమను నాటకముల మూటిని నెవ్వరు రచించిరి ?

క — మహాకవి కాళిదాసు.

వసుం — అందలి కథానాయకుల యందుగల లోపమేమియో చెప్పఁగలవా ?

క — లోపమేమి యున్నది ? వారు దక్షిణనాయకులు నాయక లక్షణము లన్నియు వారియందుఁ బూర్ణముగా నున్నవిగదా ?

వసుం — వారు దక్షిణ నాయకులో పశ్చిమనాయకులో తరువాత విమర్శింతము. వారి లక్షణముల కేమిలోపము లేదు. ఉన్నదొక్కటియే లోపము.

కళా — అదియేమియో నాకుఁ దెలియదు.

వసుం — ఇంతియేనా నీ చదువు ? ఈ పాటిదానికే పరీక్ష ?

కళా — మహాకవి కాళిదాసునకుఁ దప్పులు పట్టెదము యేమి?

వసుం — కాళిదాసైననేమి తప్పులు గలిగినఁ జూపకుందుమా ?

కళా — ఆ కారణ మేదియో మీరే చెప్పుము.

వసుం — ఎల్ల రకము దెల్పెదనే ! వేర చెప్పవలయునా ?

కళా — మాకుఁ దెలియలేదు. చెప్పుము.

వసుం — అట్లయిన వినుము. లోకమునఁ బ్రాయమునఁ జిన్న సుందర పురుషుని యువతి మోహించినదని వర్ణించిన యుక్తముగా నుండును. శాకుం తలమునఁ బెక్కండ్ర భార్యలం బెండ్లియాడి యౌవనమంతయు గోల్పెట్టి వయసు మీరిన దుష్యంతుని నాయకునిగాఁజేసి నిరుపమాన కళాసౌందర్యాతిశయంబునం మేలు పొందు శకుంతలచే వరింపఁబడినట్లు రసపుష్టి చేసి వర్ణించెను.

కళా — తరువాత ?

వసుం — మాళవికాగ్నిమిత్ర నాటకమునఁ దానదివఱకె యిరువుర భార్యలం బెండ్లియాడి సంతానము గని కాలము గడచిన యగ్నిమిత్రుని నాయకునిగాఁ జేసి యతని పెద్ద భార్య యొద్దఁబరిచారికగానున్న మాళవికను వరింపజేసి శృంగారరసము వెల్లివిరియునట్లు వర్ణించెను. అట్టివానిం జూచి ద్రవ్యమున కాసపడి వారకాంతవరింపవలయుం గాని తరుణి యెవ్వతెయు మోహింపదు. అయ్యో ! యింత కన్న ననౌచిత్య మెందైనంగలదా ! రాజులు పరిచారికలెంత సుందరులైనం గన్నెత్తి చూతురా ? అట్టివారి వలచిరని వినినంతనే కటువుగా నున్నదియే. రాజుల కొ యపఖ్యాతియేకదా యిప్పటికి బాధించుచున్నది మఱియు విక్రమోర్వశీయమున వర్ణింపఁ బడిన విక్రముఁడెన్ని యేండ్లవాఁడో నీవే చెప్పుము. వృద్ధుల రసికులం జేసి రసపుష్టి లేకున్నను మెచ్చిపెట్టి వర్ణించుట మహాకవియని పేరు పొందిన కాళిదాసు మూఁడు నాటకములను బాడుచేసె నీ మాటైన లోపము తెలిసినదా ?

కళా — (తల్లి వంక చూచుచున్నది.)

కళానిలయ — ఏమి బాలికా ! నీ సాహసము. రామలింగ కవి శిష్యుఁ డవు కాబట్టి యీ మహాకవులనే యాక్షేపించుచున్నావు. శకుంతల దుష్యంతుని వరించి నట్లును ఊర్వశి విక్రముని వరించినట్లును బురాణములలో నున్నది నీ వెఱుంగవు కాఁబోలు ఆ తప్పు కాళిదాసునిది కాదు. వ్యాసునిది. ఆక్షేపించిన నతని నాక్షేపింపుము మఱియు మాళవిక పరిచారిక కాదు. రాజపుత్రికయైనట్లు నీ వెఱింగిన నిట్లాక్షే పింపవు.

వసుం — ఓహో ! నీవే కాఁబోలు నీ బాలికకు విద్యఁగఱపితివి. నీకే తెలియనిదే యీ బాలిక కెట్లు తెలియును ?

కళానిలయ — డింభకా ! మాటలు పెక్కు నేరిచితివిలే నాకుఁ దెలియనిది నీకుఁ దెలిసినదేదియో చెప్పుము.

వసుం — ఇంకఁజెప్పినం దెలియదు. వ్యాసునితప్పిది యున్నది పురాణ ములలో నట్లుండవచ్చును. అట్టి కథల నేరి కాళిదాసు నీ నాటకముల నెవ్వరు రచింపు మని ప్రతిమాలిరి ? మంచి కథలే రచింపరాదా ?

శ్లో॥ అనుకూలౌనిషేవేతే యత్రాన్యోన్యం విలాసినౌ
దర్శనస్పర్శనాదీనిసంభోగోయముదాహృతః॥

సమానమైన ప్రాయముగల విలాసవంతులు దర్శన స్పర్శనాది రూపమైన

క్రియలచే నన్యోన్యము గలిసికొనుట సంభోగమని దశ రూపకమునఁ జెప్పబడి యున్నది. అనుకూల శబ్దమున కర్థమేమియో చెప్పుము. నాయిక తరుణియు నాయకుఁడు వృద్ధుఁడైన ననుకూలమెట్లగును. రాజు ధనము గలవాఁడు కనుక ననుకూలుఁడని చెప్పవలయును కాఁబోలు. మఱియు నగ్నిమిత్రుఁడు మొదట మాళవికను వరించునప్పుడు రాజపుత్రికయని వరించెనా యేమి ?

కళానిలయ — దుష్యంతాదులు వృద్ధులనియా నీ యభిప్రాయము ?

వసుం — నీ యభిప్రాయము బాలురనియా యేమి ?

కళానిలయ — కాక యెవరు ?

వసుం — వారి కొడుకులు బాలురకుఁ దండ్రులు. వినుము అగ్నిమిత్రునకు వసులక్ష్మియను కూఁతురును వసుమిత్రుండను కొడుకున్నట్లు వ్రాయఁబడినది చూచితివా ? వసుమిత్రుఁడే కాదా సవనాశ్వము వెంట నరిగెనని చెప్పిరి. పదునెనిమిది యేండ్లైన నుండినంగాని నశ్వము వెంట గాపాడఁ బోవఁడుగదా. అట్టివానికి సంగాన మేలకలుగ కుండెడిది.

కళానిలయ — వారు దేవతలవ్వలు. వారికి జరలేదు.

వసుం — మంచి సమాధానమే చెప్పితివి. చాలు చాలు అమ్మా ! యీమె యెవ్వతెయే ?

మందా — రాయసలవారి భార్య. కళానిలయ యని చెప్పగా విని యుండలేదా ?

వసుం — ఎక్కడనో వినియున్న పేరువలె నున్నది గదా.

మందా — మఱచితివా మొన్న పాఠము చెప్పుకొనునప్పుడు.—

వసుం — ఆఁ ! జ్ఞాపకము వచ్చినది. ఓహో ! ఆమెయా యీమె !

కళా — (స్వ) మదీయ చరిత్ర మీరు పురాణముగాఁ జెప్పుకొనుచున్నారు కాఁబోలు. (ప్ర) బోఁటీ ! మీ పాఠములో నా మాటయేల వచ్చినది ?

మందా — ఏమిటికో వచ్చినది. జ్ఞాపకము లేదు.

కళా — జ్ఞాపకము చేసికొని చెప్పవలయును.

వసుం — అమ్మా ! నాకు జ్ఞాపకమున్నది. నేను చెప్పనా ?

మందా — (కనుసన్నచే వారించుచున్నది)

కళా — సింభకా ! భయము లేదు చెప్పుము.

వసుం — మా యమ్మ అసతీత్వ ప్రశంసలో నీ కథ యుదాహరణముగాఁ జెప్పినది. నీ యొద్ద దాపనేల ?

కళా — మీ యమ్మ నన్నసతినిగా వర్ణించినదా ?

వసుం — సందేహమేల ! నీవు పతివ్రతవేయైనచో భర్తనేల చంప సాహసింతువు ? నీ యొద్ద ననున్నను లోకులు చెప్పుకొనరాయేమి ?

కళా — నీ తల్లికంటే నేనసతినా ? కొన్ని దినములు వేశ్యయై దిరిగి ద్రవ్యము సంపాదించి పెక్కండ్రఁ బతులగా వరించి చివరి కిల్లాలువలెఁ గూర్చుండినసం దెలియదనుకొంటివా యేమి ?

మందా — అమ్మా ! నేను రంకులాడిని. నాతో వియ్యమందవద్దు. ఎఱుఁగక పుట్టువాఁడన్నమాట పాటింపకుము.

కళా — నీతో వియ్యమందకున్న నెవ్వరితో నందుదును నీ పాటి వారు మాకు దొరకుదురా ? వీఁడు కుట్టువాఁడా ! రాజుతోఁజెప్పి వీని నేమి చేయింతునో చూడుము.

వసుం — నీయర చేతికిఁ బండ్లువచ్చినప్పుడే చూతుములే.

మందార — అమ్మా ! వచ్చినవేళ మంచిదికాదు మొదటనే విరసముగా మాట్లాడితివి. ఇప్పటికి దయచేయుము. అని సవినయముగాఁ ద్రోయుచున్నది.

కళానిలయ — అవును మర్యాద గ్రహింపక యిట్టినీచుల యింటికివచ్చుట నాదియే తప్పు అని పలికి కోపముతోఁ బుత్రిక నెత్తికొని బండియెక్కి యింటికింబోయి యీర్ష్యాకషాయిత హృదయయై కోప గృహంబునఁ బండుకొని పరాభవదుఃఖాగ్నిం బొగలుచుఁ దనబాల సఖురాలు పల్లవికయను దాని రప్పించి యిట్లనియె.

పల్లవికా ! నేఁడులేచి యెవ్వరి మొగంబు జూచితినో కాని యిట్టి పరాభవము నాజన్మమున నెఱుంగను. పదియేండ్ల ప్రాయము గల మనకళావతికిఁ బ్రియ మగుసరు మించిన చదువు చెప్పితినని గరువము జెందుచు నేఁడు మందారవల్లి యొద్ద కరిగితిని. దాని పొగరు చానెడు లేదు. పిల్లను నన్నుఁగూడ బూర్వపక్షము లుచేసి మాటాడనిచ్చిన వాఁడు కాఁడు. అది యట్లుండె. వాని పొగరు వింటివా ? మొగమంట ముడిగి సన్నసతినని నొక్కి వక్కాణించెను. తల్లియు వినుచు నూరకున్నది కాని కుమారుని మందలించినదికాదు. పెక్కులేల ? నోఁటికి రాని మాటలాడి వివిచిపెట్టెను. అక్కటా ! యీయవమాన శోకమెట్టులీగికొందును ? ఉపాయమేమి ? ఈ సంతాపము నా మదిం దహించుచున్నదని పలికి పల్లటిల్లిన నప్పల్లవిక యిట్లనియె.

దేవీ నీవొంటివై యేమిటి కక్కడి కరిగితివి ? నాకుం జెప్పితివి కావు. నీ ఆమె నవమానింప సరిగిన దైవము నీకే యవి కలుగఁ జేసెను. ఎదిరి బలాబలముల విచారింపక పోవుదురా ? పోనిమ్ము. ఇప్పుడు రాయల వారితో మాచు చేసిన పరాభవమును వక్కాణింతము. తగిన శిక్ష విధింపకుందురా యని పలికిన వినిన యస్ఫుట తల్లద్రిప్పుచు నిందులకు రేఁడు పూఁటకొనిరాడు. చెప్పినం బ్రయోజనము లేదు. దాని తండ్రి పాదుషా యొద్ద మంత్రిగా నుండెనని వింటిని. ఆ కారణము వలన దాని కుపాయము మనమే యాలోచించ వలయును ఎట్లులో మన మాచారము నమతెర్చితి మేని యాగరిత గరువంబు విడిచి పొగులు చుండును. అట్టి పుట్టిన మనను చూచిన పాపమునకు ఫలంబనుభవించెడిని. ఇదియే కర్జము. సిరింగల నాప్పులు లేవు. నీవు

యీకార్యంబు కొనసాగించి నాయిక్కట్టు బాపెదవని నమ్మియుండెదనని సానునయముగాఁ బ్రార్థించినది. పల్లవిక యట్టి పనులం దంతకుముందు గడితేర యున్నది కావున నప్పని కొడంబడి రాజపత్ని నోదార్చుచు నాటంగోలె వసుంధరుం జంపు తెరంగరయు చుండెను.

వసుంధరుం డెన్నఁడు మందారవల్లిని విడిచి యుండఁడు. సంతతము విద్యాగోష్ఠియే చేయుచుండును. విహారమునకైన బయటకు రాడు. సదా పల్లవిక యా యుద్యానవన ప్రాంతమందే తిరుగు చుండెను. కాని యాబాలకుని జూచుటకైన శక్యమైనదికాదు. అట్లు కొంతకాలము జరిగినది. మరియొకనాడు పల్లవిక కళానిలయ యొద్దకు వచ్చినం జూచి దీర్ఘక్రోధినియగు నమ్ముగువ సఖీ ! నీతో నా కార్యము జెప్పి రెండు సంవత్సరములు కావచ్చినది. సాధించలేక పోయితివిగదా. నీవు నిశ్చయముగాఁ దలంచుకొంటివేని శత్రువులఁ బరిభవింపలేవా ? యశ్రద్ధ చేయుచుంటివని పలికినఁ బల్లవిక అమ్మా ! అట్లనకుము. నాళ్ళకొలఁది యాలోచించుచుంటి శక్యము కాకున్నది. ఆ బాలుం డొక్క మాటైన నీవలకు రాడుగదా. ఇప్పుడు మఱియొక యాలోచన చేసితి వినుము. దక్షిణదేశ మెల్ల దిరిగి సోమశేఖరుండను బ్రాహ్మణుండు మనవీటికి వచ్చెను. మంత్రశాస్త్రమందఱం దాతండె ప్రవీణుండని చెప్పుచున్నారు. ఆ బాపఁడు మంత్ర ప్రయోగంబున నాడింభకుం జంపగలఁడు. అవిమాట నే నాయనతోఁ జెప్పితినేని సమ్మతింపడు దీసికొని వచ్చెదను రహస్యముగా నీవా యాయనతో మాటాడుము. తగిన సొమ్మిత్తునేని యొప్పుకొనునని చెప్పిన సంతసించుచు నప్పుడే పోయి యాబాపనిం దీసుకొని రమ్మని చెప్పినది.

పల్లవిక యొకనాఁడు సాయంకాలమున సమయ మరసి సోమశేఖరు నింటికిం బోయినది. రక్తచేలము గట్టుకొని విభూతి కొఱకుఁ బెక్కండ్రు జనులతని వేచికొని యుండిరి. అతం డప్పుడు దేవమందిరము ముందరఁ బులితోలుపై గూర్చుండి లలాటమునఁ గుంకుమ రేఖ మెఱయ విభూతి రుద్రాక్షమాలికా విరాజిత గాత్రుండై జపము జేసికొను చుండెను. ఒక వంక గాయకులు దేవీ స్తోత్ర కీర్తనల బాడుచుండిరి. యొకమూల బ్రాహ్మణులు స్వస్తి చెప్పుచుండిరి. ఒకవైపు నాట్యములు జరుగు చుండెను.

అట్టి వినోదము చూచి పల్లవిక విస్మయము జెందుచుఁ బూజావసానము దనుకఁ బ్రతీక్షించియుండి ప్రసాదము గైకొని యొక్కో సమయము జేసికొని రాజపత్ని యగు కళానిలయ దేవొకసారి మిమ్ము దర్శన మీయమని కోరినదని చెప్పెను. ఆ మాంత్రికుం డామాట విని సంతసించుచు రేపు పొద్దున వత్తునని యుత్తరముచెప్పి దాని నంపెను.

పల్లవిక మరునాఁడుదయ కాలంబునం బోయి కళానిలయతో సోమశేఖరుని పూర్వప్రకారమంతయు చెప్పుచుండఁగనే సోమశేఖరుం డచ్చటికి వచ్చెను. రాజపత్ని

యుచితసత్కారములచే నతనికి సంతోషము గలుగఁజేయుచు నేకాంతగృహంబునకుం దీసికొనిపోయి పీఠంబునం గూర్చుండఁబెట్టి పాదంబులకు నమస్కరింపుచు మహాత్మా ! మీప్రభావమంతయు నాసఖురాలు చెప్పినది. మీరలోక సామాన్యులుఁట. మీమంత్ర శక్తి చూపించ వలసిన సమయము వచ్చినది. శత్రుం డొక్కఁడు నన్నుకృతఘ్నగాఁ బరాభవించెను. వానికిం దగిన ప్రాయశ్చిత్తము చేసితిరేని మీరు కోరినంత ధనమిచ్చె దను. ఈమాట పరమ రహస్యముగా నుంచవలయునుఁడి ! మీరునాకుఁ దండ్రివంటి వారు గావునఁ జెప్పుచుంటి మీయుపకారము నాయావజ్జీవము మఱచిపోనని స్తుతి పూర్వకముగా పలికినపని యా మాంత్రికుం డిట్లనియె.

అమ్మా ! దీనికి నన్నింత యగ్గింప వలయునా ? మీ రెట్లు చెప్పినసట్లు చేయుదుఁ [illegible] శత్రువు నాశత్రువు కాఁడా ? వానినేమి చేయవలయునో చెప్పుము. సత్వరం [illegible] కృతార్థురాలం జేసెదను. నన్నింతరంగికునిగా నమ్ముమని పలికిన సంతసించుచు నా రాజపత్ని యిట్లనియె.

[illegible] ! చెప్పనేమియున్నది ! శత్రువధయే కావింపవలయు. ఆ క్రియల రీతి యెంతటిదో ! నా హృదయశల్యమును నిర్మూలింతునని నీకుఁ బదివేల దీనారములు కానుకగా నిచ్చుచున్నదాన. దానదోషంబని విచారింపకుము. ప్రాయశ్చిత్తమున నాపాపము బాపికొనవచ్చును. అట్టి సామర్థ్యము నీకున్నదియా ! సందియమందు చుంటిమని పలికిన నా విప్రుండు చేతులు నలిపికొనుచు నిట్లనియె.

అమ్మా ! నీతో నేను నిక్కము వక్కాణించుచుంటిని. ఆ క్రియలకు [illegible] చెప్పినంత చేయలేను. నేను దక్షిణదేశ మంతయు తిరిగి [illegible] మహేంద్రజాలక్రియయుంది యక్షిణీ మంత్రముపదేశము వొంది తి. పిమ్మట [illegible] నుపాసనము జేసి యక్షిణిం బ్రత్యక్షము చేసికొంటిని. అదేవత [illegible] లంఘింపలేదు. ఎక్కడికైన దూరముగా దీసికొనిపోయి పారవేయఁగలదు. [illegible] జంపుటకు సామర్థ్యము లేదు. [illegible] మాఁవచ్చుంగదా నెలవేమి యని యడిగిన నప్పుడతి [illegible] అదియుఁ గొంత చెప్పయే అట్లు చేయును. మహాభైరవుల [illegible] పిమ్మట దేవుఁడే వానిం జంపఁగలండు. అందులకు [illegible] కావలయునని యడిగిన నా మాంత్రికుం డిట్లనియె.

అమ్మా ! తొమ్మిదిదినములు దీక్షవహించి జపము జేసి [illegible] వలయు బ్రాహ్మణ సంతర్పణము గావింపవలయు. దీని [illegible] కావల యును ; పిమ్మట మీ పారితోషిక మున్నది. [illegible] రహస్యముగా [illegible] రహస్యమైనను గావున [illegible] చెప్పకుండవలయు. [illegible] దినంబున [illegible] రహస్యముగా

మీయెత్తు కిసిపెద వానికి కాకితముపై వ్రాసియియ్యఁదని యా విధానమంతయుం జెప్పుటయు నా కొమ్మ సమ్మతించి యా ద్రవ్య మప్పుడే యా విప్రుని వెంట వారింటి కంపినది. మగనిం జంపఁబూనిన సాహసురాలి కా విప్రకుమారునిం జంప యత్నించుట యబ్బురమా !

ఆ విప్రుండును మఱునాఁడు దీక్షవహించి రహస్యగృహంబునం గూర్చుండి యక్షిణీ మంత్రము జపించుచు హోమముగావించి బ్రాహ్మణ సంతర్పణము జేయుచుఁ బూర్ణాహుతిసేయు దివసంబు రాత్రి ఘంటుండను తన శిష్యుంజేరి యోరీ! నీ వీ రేయి గళావతియ యంతఃపురంబున కరిగి యా యుత్తరంబిమ్ము. నీకొక పేరుగల కాకితం బిచ్చును. దాని రహస్యముగా దీసికొనిరమ్ము. నడుమ బ్రహ్మకైనం జూపరాదు సుమీ యని బోధించి పంపిన వాఁడట్లు చని కళావతియకుఁ దనగురుఁడిచ్చిన యుత్తరమిచ్చుటయుం జదువుకొని పరమ సంతోషముతో నా యోషామణి పల్లవికతో నాలోచించి యంతకుముందు మందారవల్లి కొడుకు వసుంధరుఁడు అని యొక కాకితముపై వ్రాసి మడిచి యుంచినది. కావున నది యాయంతే వానికిచ్చి భద్రమని చెప్పి యంపినది.

ఆ ఘంటుండల్లన వీథ్యాంతరంబులు గడచివచ్చుచు సింహద్వార ప్రాంత మందలి వినోద సభాంతరమున వారకాంత యత్యంత మనోహరముగా నృత్యముఁ జేయుచుండుటయు నొక్కింత సేపందుఁ గూర్చుండి యా వింతలం జూచుచుండెను. అప్పుడు గానాయత్తచిత్తుండగు నా ఘంటుని హస్తమునుండి యా కాకితపుమడతయందుఁ జారిపడి గాలిచే నవ్వలి కెగిరిపోయినది.

అంతలోఁ దన ప్రమాదమును దెలిసికొని యా శిష్యుండు వెరపడుచు జేతం గాకితము గానక యందు నలుమూలలు వెదకఁ దొడంగెను. పరిచారకులు పనికిమాలిన కాకితముల పీలికలన్నియుం దుడిచి యందొకచో రాశిగాఁ బోయుచుండుట. ఆ ప్రోగావటుఁడు చూచి యందు దడవి తన కాకితమును వెదకెను. అట్టి కాకితము మడత యొకటి యతని చేతికిం దొరకినది. అదియే యదియనుకొని పరమసంతోష ముతో నా వినేయుఁ డతిరయంబున గురునొద్దకుంజని దంతన భీతిచే నడుమ జరిగిన కథయేమియుం జెప్పక రాజపత్ని యిచ్చినదని యా కాకితము మడత యిచ్చెను

అందుఁ గళావతియ కూఁతురు కళావతి అనియున్నది. ఆ యొజ్జయందలి వ్యత్యాసము విమర్శింపక యా పేరుచ్చరించుచు యక్షిణీ మంత్రము జపించి యా కళావతిని సంకల్పించిన ప్రకారము దూరదేశ కాంతారములోఁ బడవేయుమని కోరుచు నా నిశావసానముతో హోమావసానము గావించెను.

ఆ మంత్రదేవతయుం గార్యసిద్ధియైనట్లు సూచనఁజేయుటయుఁ దనయిష్టార్థ ద్రవ్యము దొరకునని మిగుల సంతసించుచు మఱునాఁ డుదయంబున నక్షత్రలంకొని కళావతియ యంతఃపురంబున కరుగనప్పుడు—

సీ. భర్తృదారికగనం • బడదేమియో యంతి
  పురిలోనలేదని • పొక్కువారు
అయ్యయో! యేమయ్యె • నమ్మ? రాతిరిబండు
  కొనమేడలో గంటి • మనెడువారు
బాల్యపొద్దుసదాఁక • బాలతోఁ గూడి యుం
  పుగఁ బాడితిమటంచు • వగచువారు
అరయరే! నిప్పుట • మందుఁ గ్రుమ్మఱునేమొ
  యనఁ జూచివచ్చితి • మనెడువారు

గీ. ఎందులేదమ్మ? యాకొమ్మ • యేమమాయ
యెం గదమ్మ నృపాంగన • కొక్కప్రాణ
మప్ప యాబాలయెటుసైచు • నమ్మ దేవి
యనుచు శోకింపుచుండిరం • దందుసఖులు.

అట్లు కళావతిని వెదకి యెందునుం గానక కొందలమందుచుఁ గొంత తడవునకు కళానిలయ కతెరంగెఱింగించుటయు నమ్మించుబోడి యయ్యుత్పాతంబు విని పెద్దగాలిం జలించు కదళియుం బోలె వడంకుచుఁ బల్లవికం జీరి యావారిజాక్షితో నేఁడీ విపాతంబునకు హేతువేమని చింతింపుచున్న నాజన్నిగట్టు శిరంబున నొక కాలువ జుట్టి మణియొకటి మేనం గప్పికొనుచు మొగంబున నిండిన గుంపమరేఖ బూపదులకు వెలుపుగలుగఁజేయఁ లోనికివచ్చిన యతనింజూచి రాజపత్ని కన్నీరు దుడుచుచు కొనుచు శిరంబువంచి నమస్కరించి పల్లవికకుఁ గనుసన్న జేసినది.

పల్లవిక యబ్బాయిని లోపలికిఁ దీసికొనిపోయి యార్యా! నీవు పంచి పోయి మా రాజపుత్రికను మంత్రించితివా యేమి? యా చిన్నది కనఁబడుటలేదు. అని యడిగిన నతండు అదియెవ్వతెయో నాకుఁ దెలియదు. మీరు వ్రాసిపంపిన చిన్నదానిపేరు జపించితిననుటయుఁ బల్లవిక యుల్లము తల్లడిల్ల గుండెపై చేయిడుకొనుచు నమ్మయ్యో! చిన్నదనుచుంటివేమి? మేము చిన్నవానిపేరు వ్రాసి పంపితిమే ప్రమాదము జరగలేదు గద యని పలికినవిని యతండు జడియుచుఁ దనయొద్దనున్న కాగితమువిప్పి చూపెను. అందుఁ గళానిలయసూనుతుడు గళావతి యని వ్రాయఁబడి యున్నది. ఇదియే నేను జపించినపేరని చెప్పగా నప్పడఁతి నేలంబడి మూర్ఛ యొక్కింతకు దెప్పరిల్లి అయ్యో! యింక నేమియున్నది? కొంపమునింగినది.

రాజపుత్రికనే యడవిపాలు సేసితివే! మేము పంపిన [illegible] ఇది మీయొద్ద కెట్లువచ్చినది. దీని మొదటి దినమున రాజపుత్రికను [illegible] స్వప్నము లప్పుటచే విభూతిపెట్టుటకై యీ పేరు వ్రాసిపంపితిమి. [illegible] వచ్చినది. ఆహా! మిగుల విస్మయము [illegible] చేసితిరాయని పలికిన నమ్మహానుభావుఁడు [illegible].

తల్లీ! దైవముతోడు నే నేమియు నెఱుంగను. మా శిష్యుఁడు తీసికొనివచ్చి యీ కాగితమే నాకిచ్చెను. ఇంతలిపేరే నేను జపించితిని యిదియే సత్యమని యతం డనేక ప్రమాణములు చేసెను. అప్పుడా శిష్యు నందు రప్పించి నిర్బంధించి యడిగిన వాఁడు భయపడి యథార్థము చెప్పెను. పత్రికా వినిమయ మప్పుడు జరిగినదని నిశ్చయించి యా పల్లవిక యా మాంత్రికుని మరల సబ్బాలిక నిప్పటికి రప్పింప వలయునని కోరినది.

అప్పుడతం డమ్మా! యిది దైవికముగా జరిగినది. దీనికి నేనేమి చేయు దును. ఆఱుమాసములదనుక మరల నే నా జపము చేయరాదు. చేసినను యక్షిణి ప్రత్యక్షముగాదు. అదియునుంగాక మా దేవతకు చేసినదైన దూరముగాఁ దీసికొని పారవేయుటకేకాని దూరమునుండి తీసికొనివచ్చు సామర్థ్యములేదు. మఱియు సబ్బాల యెందు పడినదో యా ఆఱుమాసము లరిగినగాని యిప్పుడు తెలిసికొనఁజాలను. అక్కటా! దైవ మిట్టియిక్కట్లు తెచ్చిపెట్టెనోగదా వీరభటులంబంపి వెదకింపవలయునని యతం డత్యంతసాధ్వసని శోకకంపితచిత్తుండై పలికెను.

గీ. ఒరుల కలిమిఁ జూచి • యోర్వలేక జనుండు
కీడు సేయఁ దనకె • మూఁడు నెపుడు
మింటికేఁగ వైవ • మిడి రాయి యప్పుడ
శిరముమీఁదఁబడి న • శింపఁగాదె.

ఆ మాంత్రికుని మాటలు విని పల్లవిక తల్లడిల్లుచుఁబోయి యా వృత్తాంత మంతయుం గళావిలయ కెఱింగించినది. ఆమెయు మరణమువాదికొనుచు దైవము నూరుచు భూసురుం దిట్టుచుఁ బెద్దయెలుంగున నేడువఁదొడంగినది. శోకోద్రేకము విపరీతముగ మట్టుపడకున్నగదా. అట్లు పెద్దతడవు వాపోవుచు నా పూఁటోడి పల్లవికచే నూరడింపబడి రహస్యభేదముగాఁ గొంత యక్కటే పుత్రిక నెత్తుకొని పోయినదని యుచ్చ రించుచు నావార్త రాయలవారి కెఱింగించినది.

ఆ వార్త విని యా భూభర్త యాశ్చర్యశోకసంభ్రమంబులు చిత్తం బు తలపెట్ట నంతఃపురంబున కరిగి కళావిలయ నూరడించుచుఁ బుత్రికా వృత్తాంతము దెలిసికొనుటకై పెక్కండ్ర వీరభటుల నాలుగు దెసలకుఁ బంపెను.

కళావిలయయు నంతఃపురమునం దనయావియోగశోకాగ్నిం గాఁగులుచు క్షాత్రవర్ఛయము సహింపక యా ఆఱుమాసములు గతించిన పిమ్మట మరల రహస్య ముగా నా సోమశేఖరుని రప్పించి కొమార్తెజాడ నరుగక యీ దేవ మంత్రముంచెప్పుడ పరిశీలింపవలయునని పలుకుచున్నప్పుడే "మందారపల్లి కొడుకు వసుంధరుఁడని" తానే వ్రాసియిచ్చు కాగితముతోఁగూడ నరిపినది. ఆ మాంత్రికుఁ డిందెక్కడికి జని వెండియు దీక్షగైకొని హోమములు చేయుచు దీక్షావసానంబున వసుంధరుని రప్పించునటులు చేసెను. భవపిశాచగ్రస్తులకుఁ గార్యాకార్యవిమర్శన ముండదుగదా!

విద్యున్మాలయను యక్షిణీ మంత్రబద్ధయై వసుంధరుని నెత్తుకొనిపోయి గంభీర కాంతారమునం బెట్టి యరిగినది. అతండు వాడుక ప్రకారము వేకువ జామున లేచి పుస్తకము తడవుకొనుచు నేమియుం గనంబడమి వెఱఁగుపడి అమ్మా! అమ్మా! యని పిలిచెను. ప్రతివచనము వినఁబడినదికాదు. సంశయాకులితమతియై నలుమూలలు చూచి యంతలోఁ దెల్లవారుచున్నది. కావున వృక్షలతా గుల్మాదులు గనంబడెను విభ్రాంతినొందుచు నది స్వప్నమనుకొని కన్నులు మూసి యొక్కింతతడవు పండుకొనియెను.

అందు కఠినశిలాతల సంపర్కంబున గాత్రంబు నొవ్వ నయ్యో యిది మదీయపుష్పతల్ప మింతకర్కశముగానున్నదే. మంచమునుండి క్రిందఁబడితినాయని ధ్యానించుచుఁ గన్నులందెరచిచూడ మహారణ్యము గనంబడినది అప్పటికి రవికిరణంబులు కొన్ని నభంబునం బ్రాకినవి.

వసుంధరుం డప్పుడు మోహవివశుండై తానున్న నేలయుఁ దన శరీరము తన దుస్తులను బలుమారు జూచుకొనుచు విస్మయం బభినయించుచుఁ బెద్దతడవు చింతాసముద్ర కల్లోలడోలికల మునుగుచు నేదియు నిశ్చయింపనేరక యెట్లయిన లెస్సయేయని ధైర్యమూని లేచి యా ప్రాంతమం దున్న యొకమఱ్ఱిచెట్టెక్కి నాలుగుదెసలు పరికించెను. ఎటుచూచినను మహారణ్యమేకాని యెందును దెరపి కనంబడినదికాదు.

ఒక దెసదాపునగనే జలపక్షు లెగురుచుండుటచూచి యతండా మ్రానుదిగి యావంకకుఁ బోయెను. అందొక తామరకొలను వానికి నేత్రపర్వము గావించినది. దానికి నలుచక్కి చక్కని సోపానములు గట్టబడియున్నవి. బహువిధ వర్ణములఁ గొలువొందు జలజముల గదలింపుచు గంధవహుండు మేనికి హాయిసేయ హంసప్రముఖ జలవిహంగ నికరంబులు చెవులపండువగుచుండఁ దీరతరుశ్రేణీ విరాజితమై యొప్పారు నాకాసారము హృదయంగమంబై యంతకుముందు బొడమినచింత మఱపుసేయ వసుంధరుం డందలి వృక్షంబుల మధుర ఫలంబులఁదిని యాసరసిజలంబులం గ్రోలి యాఁకలి నడంచికొని భూరిత చ్ఛాయాభిరామంబులగు తీరసోపానములం గూర్చుండి తనరాక గుఱించి చింతించుచుండెను.

పరివ్రాజకుని కథ

అప్పు డవ్వలితీరమున నొకపరివ్రాజకుఁడు స్నానము చేయుచున్నట్లు కనంబడెను. ఆ సన్యాసిం జూచి వసుంధరుండు పరమానందముఁ బొందుచు [illegible] ఇది తపోవనముకాఁబోలు. మహర్షుల తపఃప్రభావమునఁ దీర్థము [illegible] పొడకట్టుచున్నది. కానిచో నీకోనమి యింత రమ్యమైనగా నుండునా? ఈ మహాత్ముని గలసి నా వృత్తాంతం బడిగెదగాక యని నిశ్చయించి లేచి యల్లన లతాగుల్మంబులం దప్పించుకొనుచు నా మునియొద్ద కరిగెను.

అంతలో నతండును స్నానముజేసి యనుష్ఠానము దీర్చుకొని జటాకలాపము ముడివైచికొనుచు నొసలెల్ల విభూతి ప్రామికొని కమండలువున జలంబుఁబూరించి యవ్వలంజనుచుండెను. వసుంధరుండు వడివడి నడిచి యాజడదారింగలిసికొని యోమునీంద్రా! శరణార్థిని రక్షింపుము రక్షింపుమని యతని పాదములంబడి నమస్కరించెను.

ఆ యతి హస్తసంజ్ఞచే వారించుచుఁ దనతో రమ్మని సూచించిన లేచి వసుంధరుఁడా మునివెంట నతని పర్ణశాల కరిగెను. ఆ విరాగి యందొక మాకందము నీడఁ గూర్చుండుమని వసుంధరు నియమించి తానాపర్ణకుటీరములోనికిం బోయి యారవైచి యుంచిన వల్కలముదాలిచి యగ్ని వేలిచి యందుఁ గందమూలంబులఁ బచించి యాకుననిడి కొంత యతిథికిచ్చుటయు నతండు మహాత్మా! వలదు, వలదు. ఇంతకుమున్న ఫలంబులందిని యాకలిసడంచుకొంటి. యతిమాత్రసత్కారముతోఁ బనిలేదు. మీని శిష్యునిగాఁ భావింపుఁడని వేఁకొనియెను.

తరువాత నాయతి ఫలంబులందిని వార్చి వాకిటకువచ్చియందు వినమ్రింద్రై యున్న వసుంధరుంజీరి వానితోఁగూడ మందార తరుమూలవేదికం గూర్చుండి స్వాగత పూర్వకముగా నీ వెవ్వఁడవు? ఈ యరణ్యమున కెట్లు వచ్చితివి? నీ వృత్తాంత మంతయుం జెప్పుమని యడిగిన వసుంధరుఁడు స్వామీ! ఆంధ్రదేశాధినాయకుండగు కృష్ణదేవరాయలవారి యాస్థాన కవీంద్రుండు తెనాలి రామలింగకవి కౌరసపుత్రుండ నా పేరు వసుంధరుడందురు. నేను మందారపల్లియను మా తల్లి యొద్ద సద్ధాంతములో శాస్త్రములం జదువుచు నిన్నరాత్రి బండుకొంటి నింతియ నే నెఱింగినది. నేఁటి యుదయంబున లేచిచూడ నీ మహారణ్యముకో నుంటి నిందులకు గారణమేమియుం దెలియదు. మీరు సర్వజ్ఞులుగదా! నా రాకకుఁ గతంబరసి మీరే వక్కాణింపవలయు. మఱియు నిది యేదేశము ఈ పర్వతము పేరేమి! ఇందుదవంబు గావించుచు నా దురదృష్టదేవతం బారఁదోల ప్రత్యక్షమైన దేవర నామాక్షరంబు లెట్టివో వివరించి నన్నుం గృతార్థుంగావింపఁ బ్రార్థించుచున్నాడ. నింతదనుక మీరు నాయెడజూపిన యాదరమే నన్నిట్లు వాచాలుని జేయుచున్నది. పరిచయము గొంచమైనను నధీరప్రకృతులకుఁ బ్రగల్భుము గలుగఁజేయునుగదా, యని యత్యంత వినయానుబంధపూర్వకముగా నడిగిన మందహాసము గావింపుచు నా బైరాగి యిట్లనియె

వత్సా! నీవు బాలుండవైనను బరికర్షవచనంబులచే నీ యెంతస్పారంబు దెలియఁ జేసితివి. నీ పాండిత్యమునకు సంతసించితిమి. నీయందు మాకక్కటికము కలిగినది. నీ యాగమంబునకుఁ గారణంబు యోగదృష్టింజూచి ముందు వక్కాణించెద నిన్ను మీ బంధువులం జేర్చుటకేనఘూట. నీవు విచారింపకుము. నాయొద్దఁ గొన్ని దినంబులుండుము. నీకు మంచి మంత్రంబు లుపదేశించెదనని తన వృత్తాంత మేమియుం జెప్పక యప్పుడు వేరొక ప్రస్తావము దెచ్చెను.

తదీయవచనోపన్యాసము విని యతని కేమియుఁ బాండిత్యము లేదని

నిశ్చయించుచు వసుంధరుఁడు మహాత్ముల ప్రభావమచింత్యమురదా యేమియు
నిశ్చయింపరాదని తలంచుచు నతివినయముతో నామహర్షి నాశ్రయించి తిరుగుచుండెను.
నాలుగు దినంబులు గడిచినంత వసుంధరుఁడొండొంద నాయతి యంతశ్శక్తి గ్రహించి
యతనియందు మొదటఁ గలిగిన భయభక్తి విశ్వాసములు క్షీణదశ నొందుచుండ
నొకనాఁడు వేడుకగా మాటలాడికొనుచున్న సమయంబున యతీంద్రా! నేనడిగిన
౨౦ ప్రశ్నమున కుత్తరముఁ జెప్పితిరి కారేమి? మీ తపంబునకు లోపము వచ్చుననియా
యేమీ? వృత్తాంతము చెప్పినంతనే కొరంతపడు తపంబు రంభాదులు వచ్చి యెదుట
నిలిచిన యెట్లు చెడకుండు? నన్నన్యునిగాఁ దలంపక మీ యుదంతము వక్కాణింపుడు
విని సంతసించెద. మీ పూర్వాశ్రమ దేశమేది? అభిధానమేమి? కులశీలంబులెట్టివని
యడిగినఁ దదీయ వచనరచనా చమత్కృతికి లోఁబడి యా తపసి గుట్టువిడిచి తనకథ
యిట్లని చెప్పదొడంగెను.

తుందిలుని కథ

వత్సా! నా చరిత్ర గుప్తంబయినను నీయందుఁగల మక్కువచేఁ జెప్పు
చుంటి వినుము. నేను బ్రహ్మపర్ణీతీరంబుననున్న దేవనిలయమను నగ్రహారమున
౫ వసించు విష్ణుగుప్తుఁడను బ్రాహ్మణుని యేడవకుమారుండ. నన్నుఁ దుందిలుఁడని
పిలుచుచుండిరి. మాయన్నలందఱు వేదశాస్త్రములం జదివికొని రాజసభల కరిగి
పెక్కు ధనము సంపాదించుకొని మంచికన్యలం బెండ్లియాడి గృహస్థ ధర్మముల
నెరవేర్చుచుండిరి. నేను బాల్యంబున నారతాయితనంబునం బెద్దలమాట వినక బడికి
బోవక చదువక నిరక్షరకుక్షినై కాల్చి విడిచిన యాఁబోతవలెఁ దిరుగుచు నిత్యము
శ్రాద్ధంబుల భోక్తగా నిమంత్రితుండనై పొట్టనిండ మెక్కుచుండుకతంబున బలిసి
తుందిలాభిధేయంబు సార్థకమునొంద గర్వాభిభూతుండనయి వర్తిపుచుంటిని.

నా తలిదండ్రులు మదీయవిద్యావిహీనతకును బొగరుఁబోతు తనంబునకును
వగచుచుఁ గొంతకాలమునకుఁ గాలధర్మము నొందిరి. పిమ్మట నాయన్నలు నాయవివేక
మునకుం గినిసి నన్నుఁ బరామర్శింపక విడిచిపెట్టిరి. నాయట్టిహీనునికిఁ బిల్ల నెవరిత్తురు?
నేను వివాహానర్హుండనయి యన్నమిడువారు లేమింజేసి నేనాయగ్రహారము విడిచి
కొంతకాలము దేశాటనము గావించితిని. నాచూడని పట్టణంబులు, చేరని యరణ్యంబులు
౧ కానని తీర్థము లెందునులేవు. పుడమియంతయు గ్రమ్మఱితిని. ఏ విశేషము గనుం[illegible]
నదికాదు.

శతానందయోగికథ

వినుమొకనాఁ డుత్తరకురుదేశంబులఁ దిరుగుచుండ నొక [illegible]
నిప్పుడు నావలెనే యొక పరివ్రాజకుఁ డొక్కరుండు పర్ణశాలఁ గట్టి [illegible]
చుండ దైవికముగా నే నావాసమున కరిగితిని. ఆ యతిం[illegible] పంపను

గలవాఁడుఁగా దోఁచుచుండెను. గడ్డమంతయు నెరసి యురమును మఱుఁగు పెట్టబడిన తెరవలె మెఱయుచున్నది. తదీయ జటాకలాపగ్రంధి వీక్షింప ధవళోష్ణీషభ్రమ గలుఁగ జేయకమానదు. శరీరమంతయు ముడతలు పాఱినను మొగంబుమాత్రము లావణ్యా యుక్తమై యొప్పుచున్నది. రుద్రాక్షమాలికారుచిరవక్షుండును భసితలిప్త సర్వాంగుడునై యయ్యతి రెండవ మేరుకోదండుని వడువున మెఱయుచుఁ బర్ణశాలముంగల దర్భరచిత పటంబునం గూర్చుండి జపమాలికం ద్రిప్పుచు వేడుకలం గ్రీడించు లేడిపిల్లల యాట వీక్షింపుచుండెను.

అట్టి సమయంబునం బోయి నేనమ్మహాత్ముని పాదంబులకు నమస్కరించి యతఁడడుగ మదీయ వృత్తాంతమంతయుఁ జెప్పి తాపసేంద్రా ! ఆజన్మాంతము మీకంతేవాసుండనై పాదంబులచెంతఁ గాలంబు గడిపికొనియెద. నన్నుఁ గృతార్థుం గావింపుమని వేడుకొంటిని. అత్తాపసపురందరుండును దయామేదురములగు చూపులు నాపైఁ బరగింపుచు నిర్భయముగా నిందుండుమని యభయహస్త మిచ్చెను. నేనును నిర్వ్యాజ శుశ్రూషాపరుండనై యత్తపస్విసత్తము నారాధింపుచుంటి. మఱియును—

సీ. మునికన్న మున్న మే • ల్కొని పర్ణనివసథం
బలికి చిత్రముగఁ గ్రము • గ్గులు ఘటింతు
జటి తీర్థమాడంగ • సరసికేగఁగ గమ
దలపు గైకొని ముందు • నడుచుచుందు
దేవపూజకుఁ బ్రియ • త్నింపఁగా సన్యాసి
కమరింతు బాత్రల • నగ్రభూమి
తపసిపడు వేళఁ • దళిపల్కలముతెత్తి
యటకలితో రుద్ది • యారవైతు

గీ. జేయిఁగృష్ణాజినం బమ • రించి పండు
కొనఁగఁ బాదంబులొత్తుదు • మునికి నెపుడు
నిద్రలోనైనఁ జెరెనే • నియుఁ దపస్వి
స్వామి ! పనియేమియని సమ • క్షమున నిలుతు.

అట్లత్యంత భక్తివిశ్వాసముతో శుశ్రూషజేయుచుఁ గొన్ని దినములు గడిపితిని. అతండు రాత్రులఁ బర్ణశాలలోపలఁ బండుకొన నేను బహిర్వేదికపై శయనింతు నిట్లుండ నొకనాఁడు నడిరేయి నేమిటికో లేచితి నప్పుడా పర్ణశాలలోఁ బట్టబగలు వంటి గాజుదీపముల కాంతి గనంబడినది. అది చూచి నేను వెఱగందుచుండ వల్లకీతంత్రీ నాదము శ్రోత్రపర్వము గావించినది. అది విని నేనోహో యిది పర్ణశాల కాదా ? నేనెక్కడకైనం బోయితినా ? కలయా ? నిష్కాముండైన మా యయ్యవారింటిలో నిట్టి వెలుఁగు గలుగుటకుఁ గారణ మేమని యాలోచింపుచు నాపులసందునుండి లోనికిఁ దొంగి చూచితిని.

అప్పువాలోపలి కృష్ణాజినములు కమండలువులు దర్భాసనములు నారచీరలు నేమయిపోయినవో తెలియదు. అయ్యాకుటీరము విచిత్ర రత్నమయ ఖచితగర్భగృహంబై కాంచనాంబరవితాన సమావృతంబై బహువిధచిత్రప్రతిమాసమలంకృతకుడ్యంబై యింద్ర భవనమువలె మెఱయుచున్నది. అమ్మందిరాభ్యంతరమ్మున హంసతూలికాతల్పంబునం గూర్చుండి యొక పికవాణి వీణ వాయించుచున్నది. అయ్యారే! అ తొయ్యలి చెలువం బిట్టిదని చెప్పుటకు నాకు శక్యము కాదు.

క. ఆమెగమనగమనాస
రామేనివిలాసమహిమ • యారం బాచె
రామెఱుఁగుచూపు లా స్తన
కోమల మిన్నంగ బ్రిహ్మ • కును వశమగునే.

మా యయ్యవారయ్యేలనాగ తొడపై శిరంబిడుకొని తరుణ వయస్కుండై పిడపవై చికొనుచు బండుకొని తద్గానం బాలింపుచుండిరి. ఆ వింత గనులారఁ జూచి నేను విస్మయ సంభ్రమములో మునింగి ఈ జవ్వని యెవ్వతె? యీ ఋషికీ యభిలాష యేమిటికిఁ గలుగవలయును? ఇట్టి నారీ మారక్రియాసక్తులై యుంట నా బోఁటివాడు నిష్కామం బెట్లగును? జన్మమెత్తినందుల కిట్టి చక్కెరబొమ్మతోఁ గ్రీడించి నప్పుడుగదా సార్థకము! బాపురే! మా యయ్యవారా నారీమణిం బొందుటకెన్ని యేండ్లు తపంబు సాధించెనోగదా! మేలు మేలు భళీ భళీ. బాపురే! ఆ తపసికిఁక స్వర్గమేల సామ్రాజ్యమేల? చక్రవర్తులకైన వయసు మీరిన భోగవిముఖత గలుగును గదా! [illegible] వారలకెట్లు వచ్చును? ఇట్టి సుందరు లెక్కడ లభింతురు? [illegible] సౌందర్యంబునం [illegible]లుపొందు సిందుముఖం గనుగొంటి [illegible] అని పెక్కు తెఱంగులఁ దలంచుచుఁ దదీయాకృతివిశేషం[illegible] మోహం బొదవుటయుఁ జిత్తవిభ్రాంతి గలిగి [illegible] పడిపోతిని.

[illegible] లేచి చూడ నెప్పటి కుటీరము పోతితపస్వియుం గనంబడిరి. అప్పుడు రాత్రి గనంబడిన విషయములన్నియు స్వప్నగతములని [illegible] యెంచి యాయింతి నోయగమే తలంచుచు నద్వెఱంగుముని కెఱింగింపక [illegible] గడిపితిని, మఱియు నాఁటిరాత్రి నేను నిద్రబోక యా కుటీరముసందునే [illegible] కాని యేమియుం గనపడినదికాదు. అంతటితో విడువక [illegible] చుంటిని. బాలరా! [illegible] రాత్రి మఱల [illegible] [illegible]వలారఁ జూచి చూచి తలయూచుచు నేనప్పు [illegible] తెలిసినది. మా యయ్యగారు [illegible] [illegible] అన్నన్నా! వగలెల్ల [illegible] [illegible] రాత్రి యెన్ని విలాసములు వర్ణింప[illegible]. ఎట్టి రసికత్వము

చూపు చెందెను. ఓహోహో యని మెచ్చుకొనుచు నమ్మచ్చకంటి చక్కందనము తెప్ప పార్చక చూచుచు నంతలో మోహ మావేశింప నొడ లెఱుంగక వివశుండనై పర మఱునాఁడు లేచి యెప్పటి విషయంబులం జూచితిని.

మఱియు నట్లాఱువారములు తప్పక మేల్కొని వారి క్రీడా విశేషంబులఁ జూచితిని. అప్పుడు నాకు మదనోన్మాదము జనించినది. కన్నులకు గట్టినట్లాయన్నుల మిన్నయే యెల్లప్పుడు కనంబడుచుండును. అన్నము రుచింపదు. నిద్రరాదు. తదేక ధ్యానముగాఁ దిరుగుచుంటి. మదీయ ప్రమాదమెఱిగియాయతి యొకనాఁడు నన్నుఁజీజీ యోరీ ! నీ స్థితి వెనుకటిమాదిరిగా లేదేమి ? ఇట్లు చిక్కుచున్నావేమని యడిగిన నేనిట్లంటి,

స్వామీ ! మీరు నా తప్పు మన్నింతు రంటిరేని యథార్థము వాక్రుచ్చెద. నా మది నా యధీనములో లేదు. ఏమి చేయుదును. దేవర పాదసేవకుఁడఁగదా ? నా కామితము తీర్పక తప్పదు. వినుండు అని బెదరుగదుర బలుకకున్న విని నవ్వుచు నవ్వసనాసి తుందిలా ! భయ పనియెనవేల క్రొత్తవాఁడవాయేమి ? సిక్కము పక్కాణింపుము. సందియములఁ దీర్తునని యభయహస్తమిచ్చుటయు వెఱపుడిపికొని నే నిట్లంటి.

స్వామీ ! మీరు నిస్సంగులు గదా. వారమున కొకసారి యా నారీమణిలో నట్లు భోగించుచున్నారేమి ? ఆ జవ్వని యెవ్వతియ ? ఈ పర్ణశాల కా యలంకారము లెక్కడనుండి వచ్చినవి. నా కన్నులార పలుమారావింతలం జూచితిని. ఆ చిగురుఁ బోణిం జూచినది మొదలు నా మది చెదిరిపోయినది మీ యొద్ద దాచనేల మీ వంటి వారికే యట్టి కామ్యము గలిగియుండ నా వంటివానికిం గలుగదా ? ఆ వృత్తాంతము చెప్పుమని యడిగిన నా జడదారి నవ్వుచు నిట్లనియె.

తుందిలా ! ఇందులకా నీ వింత పలవంత గొనుచుంటివి ! విను మది యొక యక్షిణీకాంత నలువదియేండ్లు యక్షిణీశైలమున నారాధించి యమ్మింటిబోఁటిని వశపరచుకొంటి తత్ప్రభావంబున నెప్పటి కప్పుడే యా శృంగార విలాసము లన్నియు నావిర్భవించు చుండును. వారమున కొక తేపవచ్చునట్లు నియమించితిని. ఆ జవ్వని యిచ్చి వచ్చినని వినోదములు చూపి యభీష్టగామంబులఁ దనుపుచుండును. కోరితి నేని స్వర్గపట్టణం బెదురంబెట్టి చూపఁగలదు. వలసినంత ద్రవ్యము తెచ్చియిచ్చును. అద్దేవత వశ్యయైనచో నాకముతోఁ బనిలేదను మాట సత్యమే వృద్ధులకైనఁ దారుణ్య మొసఁగి క్రీడించును. అయుపు వృద్ధిపఱచును. దీనంబరలోకహాని యుండదు. ఐహిక సుఖం బిందనుభవింపుచుఁ బరలోకసుఖంబు కొఱకై తపంబు గావించుచున్న వాఁడ నిదియే దీని వృత్తాంతమని తన కథయంతయుం జెప్పినవిని నేను బ్రమ్మఱ నత్తపసి కిట్లంటి—

స్వామీ ఎఱిఁగియో ఎఱుఁగకయో మీ శిష్యుండొక విన్నపము జేసికొను

చున్నాడు. వినుండు పౌతమినది మొదలు నేఁటివఱకు నిడుములం గుడిచి [illegible] పొందెడి చిట్టము గట్టినది వనిలాసుండు పిండుకయుఁ జెప్పెదవి యెఱుఁగఁబడును గదా ; సంకల్ప శతములకోడనే కాలము సగము గడచినది. పుట్టు బ్రహ్మచారినై యిట్టింటి దొంటి పుట్టువున నెప్పుడో కొంచెము సుకృతము గావించితిని గాఁబోలు మీ దర్శన లాభము గలిగినది. ఇఁకనాకు జేయవలసిన పని యేమియును లేదు. మీ యంతేవాసి కాయక్షిణీ మంత్రముపదేశము సేయుఁడు. అగిరి కరిగి నలుపదియేండ్ల దేవత నారాధించెదను. అక్కన్నియ ప్రసన్నయై [illegible] వాంఛితములఁ దీర్పఁ దీర్పకాక లేకున్న మృతినొందించుఁగాక యంతకన్న వేఱొక దారి లేదు. అట్లు చేయకపోతినేని మీ ముందర నిప్పుడే ప్రాణంబులు విడచువాఁడనని పలుకుచుఁ బాదంబులంబడి లేచితిని దాను.

అయ్యతి నన్ను లేవనెత్తి చిఱునగవుతో తుందిలా ! అమ్మంత్రోపాసన [illegible] ? వినుము విద్యున్మాలఁ చంద్రలేఖ, సులోచన, యనియక్షిణీ దేవతలు మూఁడు తెరంగులఁ బోలు పొందుచుండును అందు విద్యున్మాలను ఐది యేండ్లు చంద్రలేఖ నిరువది యేండ్లు సులోచనను నలువది యేండ్లును ఉపాసింప వలయును. చంద్రలేఖా సులోచనోపాసకులు పుడమి నెక్కడనుఁ కాని లేరు. విద్యున్మాల నుపాసించినవా రద్భుత క్రియలఁ గావించుటయే కాని యిట్టి యభీష్టంబులం బొందలేరు. అదియునుంగాక యా యక్షిణీసాధనమునకుం బోవుటయే దుర్ఘటము. అందు యక్షిణీదేవతలు ప్రకారమ్ముగ స్వరూపముగా వచ్చి యక్కొండశిఖర మెక్కి నీయను నీ పి శ్రమ యెక్కడదనగలవు. నలువదియేండ్లు కందమూలంబులం దినుచు నుదాసునునుపస [illegible] చేయఁగలవు ? సుఖంబుగా నిండుండుమని చెప్పిన నేనిట్లంటి.

స్వామి ! యిన్నియేండ్లు తపంబుచేసిన నేమి యెంతశ్రమ పడిననేమి. అట్లు పన్ను [illegible] [illegible] గ్రీడింపను బాలదా ! యాపద్వివము తపంబు గావించి యుంటిబోతిని పనిపరచుకొనియెదఁ గనికరించి నాకామంత్ర ముపదేశముగావింపుఁ డని ప్రార్థించినపిమ్మట నాతండు సమ్మతించి శుభముహూర్తంబున సాంగముగా నాకమ్మం త్రోపదేశము గావించెను.

ఉపకార పరిగ్రహ మూరకపోవునా మఱియు నతపసి [illegible] [illegible] యిది నీ చెంత నుంచుకొని యయ్యచలంబునకుం బొమ్ము [illegible] [illegible] బాధింపవు. అయ్యక్షిణీ శిల కోటంబునఁ [illegible] [illegible] [illegible]. దాని చెనతిదూరములో యక్షిణీదేవతాలయ [illegible] [illegible] [illegible] సంచలి స్ఫటిక స్తంభంబునఁ [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] నీ నప్పుడే [illegible] [illegible] [illegible] [illegible].

పిమ్మట నమ్మునిశిఖరుని యనుమతి వడసి సుషుమ్నామార్గంబున బయలు వెడలి తన్మార్గ ప్రకారం బీగిరి శిఖరంబున కేయంతరాయమునుం గానక యరుదెంచి జటావల్కలము ధరించి నాటం గోలె నందా యక్షిణీమంత్రానుష్ఠానము గావింపుచుంటి. నిప్పటికి బదిదినములు కొంచెముగా ముప్పదిసంవత్సరములైనది. ఇంక పదియేఁడులు గడువవలయు నిదియే మదీయ వృత్తాంతమని యతం డించుకయేని దాచక తన కథ యంతయుం జెప్పెను.

ఆ యుదంతము విని వసుంధరుండు ఇసిరో ? మీరెంత మూర్ఖులో కదా ! జీవితకాలమంతయు శ్రమపడి క్షుద్రసుఖంబు గోరుచున్నారు. కైవల్యమున నీ పాటి యానందము లేదు గాఁబోలు అక్కటా ! వైరాగ్య ప్రవృత్తి యెఱుంగరుగదా యని తలంచుచు నతని కథ కనుమోదించువానివలె నభినయించుచు నయ్యక్షిణీ దేవాలయ మెందున్నదో నాకు జూపితిరికారేమని యడిగెను.

ఆ తుండిలుఁడు వసుంధరా ! నేను బ్రతిదినము వేకువజామునలేచి యక్కడికే కాదా పోవుచుంటిని. అందు మధ్యాహ్నము వరకు జపంబు జేసికొని వెండియు స్నానము జేసి పర్ణశాలకు వచ్చి కుడుచుచుందును. నీవు జూచెదవు రేపునాతో రమ్మని చెప్పి యమ్మఱునాడు వాని నా దేవళమునకుఁ దీసికొనిపోయెను.

తుండిలుఁడు జపము జేసికొనుచున్న సమయంబున వసుంధరుఁ డచ్చటి విశేషములన్నియుం జూచుచు తాపసయోగి యెఱింగించిన నట్టి స్తంభము నందలి శిలాఫలకమును గనంబడుటయు నందలి లిపి యంతయుం జదివికొని యాశ్చర్యము జేసి కొనియెను.

యక్షిణీదేవి కథ

అందు సులోచనావశ్య విషయమై కొన్ని నిబంధనములు వ్రాయబడి యున్నవి. మొదటిది నలుబదియేండ్లు కందమూలాశనులై దినముఁ దన్మంత్రానుష్ఠానము చేసిన వశ్యమగును. రెండవది ముప్పదియేండ్లు మంత్రానుష్ఠానము చేసి పదునాలు గేఁడుల ప్రాయము గల బ్రాహ్మణుని బలియిచ్చిన వశ్యమగును.

మూఁడవది ముప్పదియేండ్లు తన్మంత్రానుష్ఠానము గావించిన వాని బలి యిచ్చిన సద్యోవశ్యము మఱియు నవి నిబంధనలున్నవి. వానిలో రెండవ నిబంధనము దాపున సవరతుం గలిగియున్నది మూఁడవ నిబంధనము దెలియకుండ మట్టి పూయఁబడియున్నది. పసరు వ్రాసి చదివెను కావున వానికా లిపియెల్ల దెలిసినది. వాఁడు లింగశర్మ పుత్రుఁ డా నా నడతలు గ్రహించి యున్నాఁడు. ఈ సన్యాసి నన్ను బలియియ్య దలచియున్నాఁడని తలంచి యేమియు నెఱుఁగనివానివలె నుంటిని ? నేనవి జూచి తన్ను బలియిత్తునని యెఱుఁగఁ డా లిపి వసివాఁడగు. ఓ ! దుష్టసంపదల కాసపడి నేనట్టి పని చేయుదునా నన్ను జంపఁ బ్రయత్నించెనేని గదలేర్చక మానను. దానఁబాతకము

రాదని తలంచి మూఁడవ సంబంధనము పయి మణల మట్టికాచి తెలియకుండ నెప్పుడు యట్ల యాముని యొద్దకుఁ బోయి కూర్చుండెను. తుందిలుండును బాడుక ప్రకారము జపావసానమున వానితోఁగూడ సరస్సునకుం బోయి స్నానము జేసి పర్ణశాల కరిగి భుజించెను. ఈ రీతి వానితో నత్యంత ప్రీతిపూర్వకముగా మాటలాడుచు నాచరించుచుఁ దొమ్మిదిదినములు గడిపెను. దొంగకు దొంగయై వసుంధరుండు వాని చర్యలన్నియు నరయుచునేయుండెను.

పదవనాఁడు వాఁడుక ప్రకారము స్నానముజేసి వారిరువురు గుడికిఁ జనిరి. తుందిలుఁడు ముఖమంటపమునం గూర్చుండి వత్సా! వసుంధర! నీయందు మా కెక్కుడు వాత్సల్యము గలిగినది. నేఁడు నీకొకమంచిమంత్ర ముపదేశము గావించెద దాన సిద్ధుండవయి పక్షివలె మీదేశమునకుఁ బోఁగలవని చెప్పిన విని యతండు మహాత్మా! ఆ మంత్రము మీరనుష్ఠానము గావించితిరా? మీకు సిద్ధియైనదా? యని యడిగెను. అతండు సందియమేలా? మాకు సిద్ధించనిదే నీకుపదేశము చేయుదుమా! తప్పక నీవు పక్షివలె నెగరఁగలవని మరల జెప్పెను.

స్వామీ! మీకట్టి సామర్థ్యమున్నదియా! యేది యొకసారి యెగిరి చూపింపుడని శంకించినఁ దల కంపించుచు నతం డోహో! విషమప్రశ్నములు వేయుచుంటివే! నీకే మేము త్తరము చెప్పలేమనుకొంటివా యేమి. ఒక మంత్రానుష్ఠానము చేయుచున్నప్పుడు మహిమయొకరికిఁ జూపఁజేయఁగూడదు. దానంజేసి ప్రత్యక్షము నీకుఁ జూపుటకు [illegible] చెప్పినను స్వామీ! [illegible] మంత్రోపదేశము [illegible] వసుంధరుఁడు పలికినఁ [illegible] చనువుగా మాటలాడుచున్నావు [illegible] చాలు! చాలు! గురువుల కెప్పుడు [illegible] దానంగాదె వారిచెప్పుడు సమసరించి తిరుగవలయునని పెద్దలు చెప్పుదురు. [illegible] నాయొద్ద నుపదేశము పొందుదువా? పొందవా? యొకటే మాట చెప్పుమనియు నతం డీషత్కోపకలిత వదనార విందుండయి స్వామీ! కోపగింపకుఁడు మీశిష్యుఁడఁగాన నింత నిర్భయముగా మాటాడుచుంటి నతానందయోగి యొద్ద మీరునుచనువుగా మాటలాడలేదా? కానిండు అటులే యుపదేశము పొందెద నందులకేమి చేయవలయునని యడిగెను. అప్పుడతండు నవ్వుచు వత్సా! మాగురువు నొద్ద నేనెంత జడియుచుండువాఁడనో నీవెఱుంగుదువా! నీవలె కుశంకలు చేసితినేని బ్రతుకనిచ్చునా? వినుము నీవేమియు మాకు గురుదక్షిణ నీయనక్కరలేదు. నాపాదములు రెంటిపై శిరంబిడి నాయుపదేశించిన మంత్రం బుచ్చరింప వలయు నిదియే నీయఁదగిన కృత్యంబని పలికిన విని యావిన్నాణి బాపురే! మూఢ! నీకపటం బెఱుంగని మందమతి నెంత నిట్టు పలుకుము. నా వచనా! యని యంతరంగమునఁ నిందించుచు వాని కిట్లనియె.

స్వామీ ! నేను పుట్టినది మొదలు వెన్నుడును క్రింద బయంకి యెరుంగను. ఇక్కడకు వచ్చినది మొదలు పుడమిం బండుకొను చుండుటచే నాకాశలన్నియు సడలి పోయినవి. అప్పా వెన్నెముక కొంచెమయినను వంగుటలేదు. ఎద్దియయిన పట్టు వైచుకొనవలయునని తలంచుచుంటి నిప్పుడు మీపాదములకు శిరంబునోక మొక్కకాలను. నిలువంబడి యుండిన మంత్రోపదేశము సేయరాదా ? యని యడిగిన నయ్యతి అదిగో ! నీస్వభావము విడిచితివి కావు యతికిం బ్రతి చెప్పుచుండువు. ఒక్కతృటికాలము లలాటము మోపి నిలువలేవా ! ఇంతమాత్రము శ్రమపడిక మంత్ర సిద్ధి యెటులగును ? మేము పడియెడి యిడుములం జూచుచుండలేదా ? శరీరము మృదువు సేయరాదు సుమీ ! యని పలికిన వసుంధరుండు స్వామీ ! మీమాట కద్దు చెప్పినం గోపము వచ్చుచున్నది. మీ యిష్టము వచ్చినట్లే చేసెద మఱియొండు వినుండు పలుమారిట్టనిన నేను వంగలేను. ప్రణామవిధి యెట్లో నాకుం జూపింపుఁడు అట్లు గావించి మంత్రోపదేశము పొందెదనని పలికిన సంతసించుచు నతండింత చదివితివి. ప్రణామవిధియే తెలియదా ? ఇదిగో ! చూడుము ఇట్లేయని యతని పాదముల దాపున నేరగిలం బండుకొనియెను. అప్పుడా క్షత్రియకన్యకా పుత్రుండంతకు ముందు తన శిరంబు ఖండింప నాసన్యాసిచే న్యాసింపఁబడిన స్తంభము చాటునదాచఁబడిన ఖడ్గమును గయికొని వాని జటాకలాప మెడమచేతితో నదిమిపట్టి యోరీ ! ముప్పదియేండ్లు కంద మూలములం దిని తపంబు జేసియు గనికరము లేక భోగంబుల వాసపడి కపటంబున నన్నుఁ జంప నుద్యుక్తుండవై యీ కత్తిదెచ్చి దాచితివి దురాత్మా ? నీ దుర్బుద్ధి నే గ్రహింపలేననుకొంటివా ? యీ కత్తియే నీపాలిటి మిత్తియై ప్రాణముల గ్రోలుచున్నది. నీయిష్టదేవతలం దలంచుకొమ్మని పలికెను.

అప్పుడామాట విని యాబడుగు సన్యాసి కదలలేక హా ! వసుంధరా ? హా ! వసుంధరా ! చంపకు చంపకుము రక్షింపుము రక్షింపుము విడువుము. నీ దాసుండనై తిరిగెదనని బ్రతిమాలం దొడంగెను. వాని దీనవచనంబులు విని జాలి వొడమ నా విప్రపత మాఱుండు ఓరీ ! నీవా ! నీవు నన్నుఁజంపుట కుద్యుక్తుండవైతివా లేదా నిజము చెప్పుము. నిన్ను విడుతునని యతండు జంపబూనినమాట నిజమే గడ్డిం గరచితిని విడువుమని గిలగిలం గొట్టికొనుచు వేడికొనియెను.

అంతలో క్షత్రియ దౌహిత్రా ! వీని విడువకుము నాకు బలియిమ్ము. తృటిలో నీకు వశమగుచున్నానని యశరీరవాక్య మొకటి వినంబడినది. ఆ మాటవిని వసుంధరుడు అమ్మా ! నేను వీనియింటం బదిదినములు గుడిచితిని ఆ విశ్వాసము హృదయము బాధించుచున్నది. వీనిం జంపుటకు జేతులురాకున్నవి. అదియుంగాక తుచ్ఛభోగంబుల గాసపడి బ్రహ్మహత్య చేయుదునా ? అవసరమయినప్పుడు నీవు నన్ను గాపాడుచుండు మదియే నాకుం బదివేలని ప్రార్థించుటయు మేలు మేలు ! నీ కృపాశీలమునకు మెచ్చవచ్చినది. భవదీయ విషయభోగపరాఙ్ముఖతకు సంతసించితిని.

అవసరమయినతరిఁ దలంచికొనుము. కార్యసాఫల్యము గావించెదని మఱల నాయతను ధ్వని వినంబడినది.

మహాప్రసాదమని యవ్వాక్యంబు శిరంబునం గైకొని యతండు "దయా విహీనుండవై మహర్షులవోలె ఆటలనేమిటికి దాలిచెదవు ? నీవు ధంతాలుండవని" పలికి యా కత్తిచే వానిజడలం గోసి విడిచిపెట్టెను. ఆ సన్న్యాసి మృత్యుముఖమునుండి బయలుపడి లేచి మారుమాట పలుకక తలవంచుకొని తనయింటికిం బోయెను.

స్వామాజ్యపదంబు లభించుచుండ లెక్కసేయక తన్నుఁ జంపబూనిన వానిని విడిచిపెట్టిన యా బాలకుని దయాళుత్వము వేనోళ్ళం గొనియాడఁదగి యున్నది గదా ! అట్లు సన్న్యాసి లతావనతము నుండి యరిగిన వెనుక వసుంధరుఁ డెక్కడికిని బోక యందేయుండి మధ్యాహ్నము ఫలములం దిని రాత్రి యా మంటపములోఁ బండుకొని [illegible] నిద్రఁబోవక యెద్దియో ధ్యానించు చుండెను. అర్ధరాత్రమైనంత నతని చెవులకు మనోహరమైన గానము వినంబడినది. ఆ సంగీతము విని యతం డదరిపడి లేచి ఓహో యీ విజనారణ్యమున నిట్టి సంగీతము పాడువా రెవ్వరోకదా ! యని నాలుగుదెసలు పరికింప యక్షిణీదేవత గర్భాలయములో నా వినోదము జరుగుచున్నట్లు తెలియఁబడినది.

అప్పుడతండు మెల్లన లోనికిఁబోయి యొక విగ్రహముచాటున నడఁగి చూచుచుండెను. దివ్యమాణిక్య విభూషాంబరశోభితలై యక్షకన్యలు పెక్కండ్రా యంతర్భవనమంతయు విభూషణమణి ప్రభాధగద్ధగితములగు దేహకాంతులచే మెఱయఁజేయుచు నా దేవతా విగ్రహముచుట్టును గూర్చుండి వీణాతంత్రీస్వరముతో మేళగించి కొందఱు గాంధర్వంబు వెలయింప గొందఱు నృత్యములు సేయుచుఁ బెద్దతడ వమ్మహాదేవి నారాధించిరి. కొంతసేపు వినోదకథాసల్లాప విశేషములఁ గాలక్షేపము గావించిరి. ఆ ప్రసంగములోఁ జంద్రరేఖయను యక్షకన్యక —

సఖులారా ! మనము వచ్చునప్పుడా ముఖమంటపములో నెవ్వఁడో పండుకొని నిద్రపోవుచున్నాఁడు చూచితిరా ? వాని సౌందర్యము మిక్కుటముగా నున్నది సుఁడీ !

విద్యున్మాల — వాఁడు మందారవల్లి కొడుకు. వసుంధరుఁడను వాఁడు. అస్మద్దేవతయే వాని నీగిరిశిఖరమునకుఁ దీసికొనివచ్చి పడవైచినది.

చంద్రరేఖ — ఏమిటికట్లు పడవేయవలసి వచ్చినది ?

విద్యు — సోమశేఖరుఁడను బ్రాహ్మణునిచే మంత్రబద్ధయై తదానుసార మట్లు చేసినది. వీని విద్యచూచి రాజపత్ని యొర్వలేక యట్లు [illegible].

చంద్ర — వీనికి రూపానుగుణ్యమైన విద్యగూడ నున్నదియా ?

సులోచన — విద్యయొక్కటియే ! దయాదాక్షిణ్యాది గుణంబులెన్నియేనిఁ గలవు. వీఁడు కనికరించి యా సన్యాసినిఁ జంపక విడిచెను. కానిచో మా దేవితోఁ గూడ మే మీపాటికి పీనికిఁ బరిచారికలమై యుండవలసివచ్చును.

చంద్ర— సిరితా మోకాలొడ్డువాఁ డుండునా ?

సులో — అట్లే చేసెను. ఉత్తమ బ్రాహ్మణ హృదయంబు వెన్న వంటిది గదా !

విద్యున్మాల — వీని మంచిలక్షణములఁ బరిశీలించియే కాంబోలు మా దేవి రాజపుత్రిక నడవిపాలుచేసి వీని సీయక్షిణీ శైలమునకు దీసికొని వచ్చినది.

చంద్ర— రాజపుత్రిక నేమిటికి నడవిపాలు సేసినది ?

విద్యు— దానికిని నా మాంత్రికుని శాసనమే కారణము.

సులోచన— వీనికి సామ్రాజ్య సౌఖ్యము గలుగునట్లు మనము దీవింప వలయు.

చంద్ర— ఈ సద్బ్రాహ్మణుండు పట్టభద్రుండగుగాక !

విద్యు— ఈ సుకృతిఁ దప్పక వర్ధిల్లుఁగాక !

అని మాట్లాడికొనుచు నంతలోఁ దెల్లవారు సమయమగుచున్నది కావున వారెల్ల నిష్క్రమించిరి. ఆ మాట లన్నియును విని వసుంధరుఁడు రాజపత్నియే తన ప్రయాసమునకు హేతువని తెలిసికొనియు నామెయం దించుకయు నలుగక యుదయంబున లేచి యా దేవతలకు నమస్కరించి సరస్సు కరిగి స్నానముజేసి చేతులు జోడించి 'తల్లీ ! యక్షిణీ ! నే నీ పర్వతము దిగి యరుగునప్పుడు క్రూరమృగబాధ గలుగకుండ ననుగ్రహింపుము నిష్కంటకమైన దారిఁజూపు' మని ప్రార్థించి నడువ దొడంగెను.

అప్పు డతనికి నిరువంకలఁ గుసుమ కిసలయఫలదళమనోహరములగు తరులతా గుల్మములచే నలంకరింపఁబడిన సోపానమార్గ మొండుగనంబడినది. అది యక్షిణీ ప్రభావమని సంతసించుచు నతం డాగిరి నక్రమంబున దిగెను. తత్ప్రదంబుల మూఁడు దెసల సముద్రము, నొక దెస తామ్రపర్ణీనదియు నావరింపబడి యున్నది. వానిం దాటుట యెట్లని తలంచుచున్నంతలోఁ గొందఱు నావికు లొకయోడం దీసికొని యా తీరమున కరుదెంచి వాని నా కలముపై నెక్కించుకొని యవ్వలి రేవునదింపి పోయిరి వసుంధరుఁ డా తీరమునఁ దిగి యందుఁగల జనపదంబులమీఁదుగా బ్రయాణము గావించెనని యెఱింగించి మణిసిద్ధుం డవ్వలి వృత్తాంతము తరువాత మజిలీయం దిట్లని చెప్పఁదొడంగెను.

కళావతి కథ

గోపా ! విను మిట్లు కళానిలయమందుఁ గళావతి యనిచే ప్రభావించుచ దూరదేశ కాంతారాంతరంబునందుకి యత్తెరంగ గెఱుంగక ప్రాతఃకాలమున వాడుక ప్రకారము పీఠం దడువుకొనుచు లేచి నలుమూలలు చూచి యక్కాఱడవి గాంచి మేను వడఁక గన్నులు మూసికొని అయ్యో ! నే నిక్కడి కెట్లు వచ్చితిని ? యంతఃపుర మేమైనది ? ఇట్లు స్వప్నము గంటినా యని పలుతెఱంగులఁ జింతించుచుఁ బెద్దతడవు కన్నులు మూసికొని యది స్వప్నావస్థకాదియట్లు నిశ్చయించి మరలఁ గన్నులం దెఱచి యాత్మగతంబున —

మ. అకటా ! వ్యాఘ్రశరభాది ఘోరమృగవా • ర్యాక్రాంతకాంతారభూ
మికి నే నెట్లరుదెంచితిన్ సఖులిదే • మీ రెవ్వారిందు మా
మక సద్ధాంత మణిప్రభాలలిత హ • ర్మ్యంబెందుఁ బోయెన్ నృపో
యిక గర్తవ్యమదేది ? యేమి గతి ప్రా • పెవ్వారు నాకీయెడన్.

అని పెక్కుగతుల విచారించుచు నశ్రులొలికఁ గదలిక యట్టియొక చెట్టుక్రిందఁ గూర్చుండెను. మిట్టమధ్యాహ్నమైనంత నాదారి సదాచారి యను బ్రాహ్మణుండు పల్లెకుంబోయి తిరిపె మెత్తుకొని వచ్చుచు నెండతాకున నలసట జనింప మఱ్ఱిమూటలు బడఁ [illegible] విశ్రమింపఁదలంచి మూటలు దింపికొనఁబోవుచుఁ దటాలున [illegible] తొంగిచూచి వాల్గంటియుం బోలె మెఱయుచుఁ [illegible] [illegible] నవనవమణిమయవిభూషణములచే నలంకరింపఁబడియున్న యా బాలికం గాంచి [illegible] భయకలితమతియై క్రమ్మఱి చూచుచున్న యాజవ్విగట్టిం గాంచి [illegible] యిట్లనియె.

పాఱుఁడా ! నన్నుఁ జూచి యట్లు వెఱచుచున్నా వేమి ? నేను భూతమును గాను, దాపునకు రమ్ము అని పలుకరించిన నా విప్రుండు గుండె ఝల్లుమన నయ్యో ! నేఁటితో నాపని తీఱినది. ఈ చెట్టుమీఁద బ్రహ్మరాక్షసియున్నది. యది యనేక రూపములతో వచ్చి ప్రజలమోసము చేయునని చెప్పుదురు. నిజముగా నిది మనుష్య బాలికయే యైనచో నిట్టి సుందరము నిట్టి యలంకారములు గల [illegible] యరణ్యమున నేమిటికి వసించెడిది ? ఇది నాపని పట్టుటకే [illegible] వచ్చినది. ఇప్పుడేమి చేయుదును ? [illegible] [illegible] నా [illegible] నేఁడు [illegible] [illegible] అక్కటా ! ఇది గుటేలునలేచి నా [illegible] చంపునుగాఁబోలు.

అదిగో లేచుచున్నట్లు కనంబడుచున్నదని బెదరుచు గదలక ప్రాణములు పోయిన వానివలె నిలువంబడియున్న యా బ్రాహ్మణుం గాంచి యా చిన్నది యల్లన లే వృద్ధుఁడా! నేను పెద్దపులి ననుకొన్నావా? భయములేదని పలుకుచు నతనిదెసకు రెండడుగులు నడిచినది.

అప్పు డతండు తల్లీ! నీకు నమస్కారము. నాజోలికి రాకుము. నాకు పెక్కండ్రు పిల్లలు కలిగియున్నారు. నేనొక్కరుండ వారికిదిక్కు. రక్షింపుమని పలుకుచు వెనుక తిరిగి కాలికొలది పరువెత్తెను. ఆ చిన్నదియు నట్టడవిలో మనుష్య సహాయము దొరకెనని సంతసించుచు నతని వెంబడినే నవ్వుకొనుచు లేచి యా దెసకే నడువఁ దొడంగినది.

అప్పు డతండు కొంచెము దూరము పరుగెత్తి వెనుకకుఁ దిరిగి చూచెను. ఆ చిన్నది తనవెనుక వచ్చుచుండుటచూచి తన్నుఁ బట్టినవాసిగా నిశ్చయించి పోవుటకు కాళులురాక తడఁబడుచుండ నా ముష్టిమూటలు బరువై దిగజారి కాళ్ళకుఁ దగిలికొన మెలికెపడుటయు నేలం బతికిలఁ బడియెను.

అంతలో నాచిన్నదివచ్చి కలిసికొని తనుఁజూచి వెఱచి పిరికి తనమునఁ జారిపోవుచున్నాఁడని తెలిసికొని భయం బుడుపఁదలంచి నేలంబడిన యప్పుడమివేల్పు చేతులు పట్టుకొని లేవనెత్తఁబోయినది. అప్పుడప్పాఱుఁడు మొఱ్ఱోయని యఱచుచు "నన్ను బ్రహ్మరాక్షసి జంపుచున్నది. ఎవ్వరైనవచ్చి రక్షింపరే" యని యఱచెను. అప్పుడా చిన్నది నవ్వుచు విప్రుఁడా "నేను బ్రహ్మరాక్షసినికాను, కృష్ణదేవరాయల" కొమార్తెను. నాపేరు కళావతి యండ్రు. నీవేదియో నాకు సహాయము చేయుదువని తలంచి నీదాపునకు వచ్చుచుండ నన్నుఁజూచి పాఱిపోయెదవేమిటికి? లెమ్ము. లెమ్ము. నన్ను మాయూరుజేర్చితివేని నీదారిద్ర్యము వాయఁజేసెదను. నన్నిప్పుడు మాయింటికిఁ దీసికొని పొమ్మని నైపుణ్యముగాఁ బలికిన నమ్మకతఁడు పెదవెండి బ్రహ్మరాక్షసివా! నీవిలాగననేచెప్పి ప్రాణములు తీయుదువఁట. నీమాట యెట్లు నమ్ముదును? ఇంతమంది యుండ నీకు నేనా దొరకితినా? విడువుము, విడువుము. నీపేరు చెప్పుకొని బ్రతికెద నని మొఱలిడంగనయే విడుకొనఁ దొడంగెను. అయ్యో! పిచ్చిబ్రాహ్మణుఁడా నామాట నమ్మవేమి? నేను బ్రహ్మరాక్షసినైనచో నిన్నింతసేపు బ్రతుకనిత్తునా? ఈపాటికే మ్రింగివేయుదును. దైవముతోడు. నేను రాజపుత్రికను, నన్ను మా విజయ నగరము జేర్పుము. నీకు మంచి పారితోషిక మిప్పింతునని రెట్టించి నాలుగుమాటలు చెప్పఁగా నెట్టకేఁ గొంచెము ధైర్యము దెచ్చుకొని నీవు రాజపుత్రికవైనచో నొక్కరితవ యిక్కడి కెట్లు వచ్చితివని యడిగిన నమ్మనవ యతని కిట్లనియె.

అయ్యో! నావృత్తాంతము వినిన నీవిట్లు జడియక పోవుదువుగదా! నిన్న మాయంతఃపురములోఁ జాలపొద్దుపోవు దనుక క్రీడించి నిద్రించి పండు కొంటిని. ఇదియేమి యింద్రజాలమో తెలియదు. నేఁడి యుదయమున నీయడవిలో

నండి. ఇందులకు సంశయమేమియు లేదు. మీ యాలోచింపఁ దప్పున్న దానఁ గూర్చుండవచ్చుంగదా. ఇంటిలో నీవు నున్నావు. నన్నుఁ జూచుటచే నాయంత కొంత తగ్గినది. [illegible] నీ తండ్రి ప్రసన్నుఁడై [illegible] నన్ను [illegible] నీ వంత పారితోషిక మిప్పింతునని యతండు నమ్ము నట్లు పలికెను.

అప్పు డతండు గుండెఁ గుదురుపఱచుకొని ధైర్యముతోఁ గన్నులం దెరచి అమ్మా! తల్లీ! నీవు రాజపుత్రికవా! యెఱుఁగక బ్రహ్మరాక్షసి వనుకొంటిని నన్ను క్షమింపుము. మీ తండ్రి ప్రసిద్ధి వినియుంటి, మీదేశ మిప్పటికి జాలదూర మున్నది. కావున నెమ్మదిగా నిన్నుఁ మీయిల్లు చేర్పవచ్చును. నీ వప్పుడు మా యింటికిరమ్ము. పోవుదము తలపువులతో నిన్నుఁజూచిన ప్రజలు దొంగలనుదురు. తీసి నాకిమ్ము మూటఁగట్టి గుప్తముగా దెచ్చెదనని చెప్పుటయు నాబాలిక పల్లెయని యామండనము లన్నియుఁ దీసి యాభూసురున కిచ్చినది. అతండు బియ్యము పారఁ బోసి యామండనముల మూటఁ గట్టికొని యాబాలిక వెంటరా తన గ్రామమునకుఁ బోయెను.

గీ. తాటకకు మేనయత్త పూ • తనకుఁ దల్లి
శూర్పణఖ పెద్దకూఁతురె • చ్చుక హిడింబి
కక్కలంకిణిచెల్లెలో • యనఁగ వెలయుఁ
జోలగయ్యాళి యానదా • చారినారి.

ఆ రాగ యింటికివచ్చి మగనిం జూచి దసరాను నీబాలిక నేమిటికిఁ దీసికొని వచ్చితివి? నీ సంతోషమున మ్రుష్టియెత్త మానివేసితివి కాబోలును. నేఁడు మీయం దిరిపొట్ట లెటుల పూడ్చుకొనెదరు? ఈ పాడుకాపురము చేయలేక నేను చచ్చిపోవు చున్నానని నోటికి వచ్చినట్లు ప్రేలుటయు నతండు రహస్యముగా నోసీ? యీబాలి కను నిందింపకుము. శ్రీకృష్ణదేవరాయల కూఁతురు. ఇదిగో! దీని నగలు దీసి నాకిచ్చినది. వీని వెల పదివేలకు మించి యుండును. పాడుబియ్యమెక్కడ పూటకుఁ జాలవని పారబోసి వీని మూటఁ గట్టుకొని వచ్చితిని. తప్పా! చెప్పుము. ఈచిన్న దానినిగన్న తండ్రి కప్పగించిన మంచి పారితోషిక మిప్పింతునని చెప్పినది. మేము రేపే పోయెదమని యాకథయంతయుం జెప్పిన విని యాగయ్యాళిమొగము వికసింప సబ్బురపాటులో నా మండనము లన్నియు లెక్కించుకొని మూటఁగట్టి లోపల దాచి వచ్చిన మగని కిట్లనియె. నీవీ తొందరలందు బెట్టవేసి యొక్కరితం దీసికొనిపోయి తండ్రి కప్పగింతువేని రాజు నగలమాట నడుగక మానఁడు.

అప్పుడు మన మాయలంకారముల నిచ్చి [illegible]గదా? అతండు [illegible] కాపులిచ్చును? వీని వెలతోఁ బదుగురు [illegible] బ్రతికింపవచ్చును. [illegible] దొరకినది విడిచి రాఁబోవు దానినిమిత్తము [illegible] నేల? వినుండీ చిన్న

దాసిని దంతిప్రియుద్దకుఁ దీసికొని పోయెదనని చెప్పి యదివఱలో నేనూఁతిలోనో పార వేసిరండు. పిమ్మట మనల నెవ్వరు నడుగ వారుండరని బోధించినదని యతండు మది యొదంబడకున్నను భార్యవలన భయంబున మాటాడలేక సమ్మతించి యూరి కొనియెను.

మ. కులనిర్మూలనకారిణంబు ప్రతిభా • కుట్టార ముద్వేగకో
పలతాదోహద మాజవంజవసుఖ • ప్రత్యూహ మాత్మవ్యథా
జ్వలనజ్వాలిక కామినీనయన వీ • క్షాపాతసంరోధి ని
త్యలఘుత్వాశ్రయధూమిలేమి యదియా • హా ! యేమిగావింపదో.

అని మున్నొక కవి వ్రాసియున్నాఁడుగదా ! అధూర్త కళావతిని గొన్ని దినములు తనయింటఁ బెట్టికొని యొరులకు తెలియకుండ సన్నపానాదు లొసంగి లాలించుచుఁ గాపాడినది. మఱియొకనాఁ డాబాలిక యాయప్పనితో తాతా ! మనమిక్కడకువచ్చి పెక్కు దినములైనది. మా యూరి కెప్పుడు తీసికొనిపోయెదవు ? ఉపేక్ష చేయుచున్నావేమి ? నన్నుంగాన మావారు విచారించుచుందురు గదాయని యడిగిన నావాఁడుంచు భార్య సదిగినగాని యేమియుఁ జేయను కావున నామాట నావాగతోఁ జెప్పెను.

ఆ వంచనురాలు మఱునాఁడు వానికిఁ బయనము నవరించి చేయవలగిన కృత్యములు మగనికి బోధించి యంపినది. ఆ సదాచారి యా నారీమణిని ఘోటకముపై నెక్కించుకొని యొకయడవి దారింబడి నడుచుచు నొకచో నొక యగాధ హ్రదంబు గాంచి యందా సుందరిం బడవేయఁ బోయి యంతలో నాత్మగతంబున నయ్యో ! నా భార్య దీనింగూపంబున బడవేయుమని చెప్పినది కదా. ఈ ముద్దు బాలికను నాచేతులతో నెట్లుపారవేయుదును ? పాప మీపాప నీళ్ళుత్రాగి పెద్దతడవుబాధపడి ప్రాణములు విడుచును. ఇది మరణమునకు సులభమగు తెరువుగాదు మఱియొకవిధము గావించు నది యాలోచించి యనంగవల్లిపైన నసునఱుకఁగను ఆ హాయుండక్కాలకలితం బంపు తలంపులో నడిపి తెరవులనే నడచుచుండెను. మఱికొన్ని పయనంబులు గడచినంత నొకనాఁడచ్చేడియ తనతొడపై శిరంబిడి నిద్రించుచుండ నావిప్రుఁ డిట్లాలోచించెను. ఇప్పు డీచిన్నది నిద్రఁబోవుచున్నది. దీ కంఠము పిసికిన నిమిషములో బావంగలదు. అట్లు చేయుదునా ? అని చేతు మెడపైవేసి అయ్యో ! ఈబాలిక నాకేమియపకారము చేసినది ? పాపము తననుగల మాటయైన నెప్పుడు తలపెట్టలేదే, ఇట్టిదానినెట్లు చంపుదును ? ఓహో యిది యనుగకున్నను దీనితండ్రి తొడవులేవని యడుగక విడిచి ... ? అప్పుడు నేనింటికిఁబోయిన నాభార్య నన్నుఁ దిట్టకమానదు కావున దీనిం జంపుటయే కర్తవ్యము ఇప్పుడుగాకు నాకెప్పుడు దీనిసంగతి కొంపరనేమివచ్చినను తలంచు చుప్పుడు నిద్రలేపి యా బాలిక నెత్తుకొని తెరువు నడువఁదొడంగెను.

మఱియుకవ్వ నిద్రమేల్కొనకుండ నెగండయ్యో ! నా భార్య చెప్పిన

పని చేయక యింతకాల మూరక పోగొట్టితిని. నేనిఁక నింటికిం బోవలయు. బాలిక మన నా మీఁదికి రాగలదు. నేఁడు దీని నెత్తిపై నాపాషాణము వైచి చంపెద. నట్లైన నాబాధ తెలియక త్రుటిలోఁ బ్రాణము బాయఁగలదు. ఇదియే యుచితమని తలంచి యందున్న యొక పెద్దశిలయెత్తి నెత్తిపై వేయఁబోయి యంతలో నాహా! మఱచిపోయితిని. దుర్మరణము జెందిన యది పిశాచమగునని చెప్పుదురు. ఇప్పుడు దీనిం జంపితినేని పిశాచమై యీ యడవిలో నాపని పట్టకమానదు. ఇదియు నుచితముగా లేదని తలంచి యారాయి నేలం బారవైచెను.

ఈగతి నతండా చిన్నదాని జూచిచూచి చంపలేక యెత్తికొని తిరుగుచుండ గొన్ని మాసములు గడచినవి. ఒకనాఁ డా కళావతి యతనితోఁ దాతా! నీకు దారి తెలియదాయేమి యెప్పుడు నడచిన నడవితెరువు నందే నడచుచుంటి వేల? మార్గములో గ్రామములు లేవా? పాపము నన్ను మోచుటచే నీ భుజములు కాయలు కాచుచున్నవి. నీ యుపకారమునకు బ్రతి యెన్నఁడు చేసికొందునో! యని స్తోత్రము చేయగా నవ్వుచు నతండు అమ్మా మీ యూరికి దారి నాకుఁ దెలియదు. దానం జేసి యిన్ని చిక్కులం బడుచుంటి. నిన్ను మోచుటచే నాకేమియు నలసట లేదు. మున్నిమాటలు మోయుటచే నిదివఱకే నా భుజములు కాయలు కాచినవి. నీవు సంతసించినం జాలునని పలుకుచు మఱికొన్నిఁ బయనములు చేసి దైవికముగా నొకనాఁడు కుముద్వతి యను పట్టణము జేరెను.

అందొక సత్రంబున బసజేసి యాశంగా బాలికతోఁ గూడ సందెలి వాకిలిలో విశ్రమించి నలుమూలలు పరికింపుచుండ నెదుటి గోడపై నొక ప్రకటన పత్రిక గనంబడినది. అందు ఏతత్పట్టణాధిపతియగు విమలస్వాంతుని కూఁతురు కౌముదితోఁ జదరంగమాడి గెలిచిన వారికిఁ బదివేలమాడలు కానుకగా నీయఁబడును. ఓడిపోయిన పురుషుండు తక్షణ మురితీయఁబడునని తత్ప్రకారమంతయు నందు వ్రాయఁబడి యున్నది.

ఆ పత్రికఁ జదువుకొని యాథార్థ్యము తెలిసికొనుచు నవ్వుచు నబ్బాలికతో నమ్మా! నీవు నేర్పుగాఁ జదరంగ మాడఁగలనని నాతోఁ జెప్పియుంటివి. ఈ దేశపు రాజకుమార్తె కౌముదితో నాడి గెలువఁగలవా? పదివేలమాడలు కానుక యిత్తురట. ప్రకటన పత్రిక చూచితివా యని పలికిన నబ్బాలిక నవ్వుచు తాతా! నిజముగా ఆమె యాట చేసియుండ గెలువఁగలను. పదివేలమాడలు నీచేతిలో నున్నవని తలంచి యుండుము నే నాడెదనని వారితోఁ జెప్పిరమ్మని యుత్సాహంబు దీపింపఁ బలికిన నతండు నవ్వుచు నాత్మగతంబున నిట్లు తలంచెను.

ఆహా! దైవము ప్రయత్నము ననే కార్యములు సఫలము జేయుచుండును. నా భార్య మాటిమాటికి చెప్పునట్లు ఈ బాలికను దారిలోఁ గడతేర్పకపోవుటయే మేలైనది. ఈచేడియ చదరంగమాడి యోడిపోయినచో నా చేతితోఁ జంపనక్కరలేకుండ వారే కడతేర్తురు.

గెలిచెనేని బదివేలమాడలు రాఁగలవు. ఎట్లైనను లాభమేగదా ! పాపమేచిన్నది యోడి పోయినఁ జంపబడుదునను మాట గ్రహింపలేదుసుఁడీ. నేనది తెల్లముజేయనేమిటికని తలంచుచు నప్పించుటోఁడి కిట్లనియె.

అమ్మా ! దీనికి మనమిప్పుడొక యుపాయము చేయవలయును. నీవుఁ బురుషవేషమువైచి నాకుమారుండని జెప్పెదను. నీవు రాజపుత్రికతోఁ చదరంగమాడి గెలిచితివేని నీ మూలమున నాకును గీర్తిరాగలదు. ఈపాటి యుపకారము జేయఁదగు దువని నుడివిన నప్పడతియు నందులకు సమ్మతించినది.

కళావంతుని కథ

అప్పుడు గుప్తముఁ గళావతికిఁ బురుషవేషమువైచి యాపాఱుండు తదీయ రూపవిశేషమున కచ్చెరుపడుచుఁ గళావంతుఁడను పేరుతోఁ బిలువఁ దొడంగెను.

అప్పుడు కళావతి పదమూ దేండ్ల ప్రాయముగల చక్కని బ్రహ్మచారి వలెఁ బ్రకాశింపుచుండెను.

సదాచారి యక్కుమారుండీసుతోని మఱునాడు ప్రాతఃకాలమున రాజ సభకుఁబోయి యందున్న యధికారులతోఁ ఉనకుమారుండు గౌముదితో జదరంగ మాడుటకైవచ్చెనని చెప్పెను. ఆ యుద్యోగస్థులు కళావంతుని సౌందర్యాతిశయమున కచ్చెరువందుచు సదాచారితోఁ బాపఁడా ! నీవు ధనమున కాసపడి మన్మథునివంటి కుమారునేల జంపుకొనియెదవు ? కొమ్ములు తిరిగిన వారు వచ్చి యాడలేక యోడిపోయి యరితీయఁబడిరి. వీఁ డెంతవాడు. పాప మాపాపనికింతను ముక్కుపచ్చ వారలేదే ? ఎండయిన ముష్టియెత్తుకొని బ్రతుకఁగలఁడని బలుదెలంగుల బోధించిరి. కాని సదాచారి వారి మాటలఁ బాటింపక యాటకు సెలవిమ్మని ముమ్మాటికిం గోరుకొనెను.

అప్పు డా యధికారు లా సదాచారిచే నోడిపోయినచో నురితీయుటకు సమ్మతించినట్లొడంబడిక వ్రాసి పుచ్చుకొని యా వృత్తాంతము రాజపుత్రికకుఁ దెలియ జేసిరి. రెండు గడియలలో నేఁటికి మూడవనాఁడు మధ్యాహ్న మా విప్రపుపాపని మా యంతఃపురంబునకుఁబంపుఁడని కౌముది యొద్దనుండి యాజ్ఞాపత్రిక వచ్చినది.

ఆ పత్రిక జూచుకొని వారు పాఱుఁడా ! నీ కుమారుని కింక మూడు దిన ములు యాయువు గలిగియున్నది. అప్పుడు తీసికొని రమ్ము పొమ్మని చెప్పుటయు నతండు కళావంతునితోఁగూడ స్వగృహమున కరుదెంచెను. కళావంతుని జూచిన వారెల్ల జాలిపడుచు బాలుఁడా ! మీ తండ్రి సొమ్ము కాసపడి నిన్ను జంపుకొనుచున్నాఁడు. నీ వందుల కొప్పుకొనబోకుమని కళావంతునికి బోధించుచుండిరి. నవ్వుచు నతండు వారిమాటలఁ బాటింపఁడయ్యెను.

అంత మూడవనాఁడు సదాచారి వానిం దీసికొని యాస్థానమున కరిగెను. అంతకుమున్న రాజపుత్రిక సఖులాంద్రిరుప్పరు వాని రాకకై యందు వేచియుండిరి.

కావున నా ముద్దియలిద్దరు కళావంతు నంతఃపురమునకుఁ దీసికొనిపోయి చతురంగ కేళీశాలలోఁ గూర్చుండఁబెట్టిరి. అంతలో నా రాజనందన సకలాభరణభూషితయై సఖీ పరివృతయై యరుదెంచుచు నల్లంతదవ్వున నక్కళావంతుం గాంచి తదీయరూప రేఖా విలాసములకు వెఱఁగుపడుచు నోహో ! పరమేష్ఠి సృష్టి వైచిత్ర్యమున కియత్తలేదు కదా ! ఇట్టి సౌందర్యశాలిని బేదపాఱునికిఁ బుట్టించిన యొక్కటియే యతని లోపమై యున్నది. అయ్యో ! వీఁడు నాతోఁ జదరంగమాడి జయింపఁగలఁడా ! వీనిం జూడ నా యెడద జాలిగొనుచున్నది. కారణమేమియో తెలియదు. వీని నెట్లు జయింతు నని యాలోచించి నాకచీఁటి వ్రాసి చెలికత్తియచే నతనియొద్ద కనిపినది.

"మాణవకోత్తమా ! నీ రూపము దర్శనీయమై యున్నది. నీవు నాతోఁ జదరంగమాడి జయించుట కల్ల. మదీయ శపథంబు కడుదారుణమైనది. ఇప్పుడైనఁ బ్రతుకఁగలవు. లెస్సగా నాలోచించుకొనుము." అని యున్న యా పత్రికం దీసికొని పోయి యొకబోటి వానికిచ్చినది.

దానిం జదివికొని యతండు మఱియొక పత్రిక నిట్లు వ్రాసెను. "తరుణీ ! దాక్షిణ్యము జన్మముతోడనే గలుగవలసినది. నీ హృదయంబునం గనికరమేమియు లేనట్లు స్పష్టమగుచున్నది. కానిచో నట్టి వ్రత మేల పట్టెదవు ? నిపుణమతి కిదియా తెరువు ? చాలు చాలు. నన్ను జూచి జాలిపడనక్కరలేదు. నీవు గెలిచిన పిమ్మటఁ గరుణించి విడుతువుగానిలే. నీ యాటలు మూడును వరుసగఁ ద్రోసిరాజు చేయక పోతినేని నన్ను గెలిచినవానిఁగా దలంపకుము." అని వ్రాసి దానిచేత రాజపుత్రిక నొద్దకుఁ బంపెను. ఆ బోటి యా చీటిం జూచికొని వాని ధైర్యమునకు వెఱఁగందుచు నల్లనఁబోయి దానికభిముఖముగా సవరింపఁబడిన రత్నపీఠంబున గూర్చుండెను. అంతలో సఖురాండ్రు నీలోపల పద్మరాగ మణిశకలములచేఁ గూర్పంబడిన కేళీ ఫలకము వారి నడుమ నిడియందు సితాసితమణి విరచితమైన బలము నవరించిరి.

మఱియుఁ జుట్టునుం గూర్చుండి సఖురాండ్రు వారియాటల జూచుచుండిరి. అప్పుడు మొదట రాజపుత్రికయే మూడెత్తులు జరిపినది. పిమ్మట నా భూసురుండు క్రొత్తమాదిరిగా నెత్తులు వైచెను. వాని జూచి యా చిన్నది యాలోచింపుచుండ నతండహో ! యింత యాలస్యము చేసిననెట్లు ? ఇదియా నీ విన్నాణము ! ఇంత సేపాలోచించి వైచిన యెత్తిదియా ? యింకీయపత్రభంశమున్నది చూచితివా ? [illegible] మాత్రము పాటవము లేకే యింతపన్నిదము వైచితివి ? ఏమో యనుకుంటిని చాలు చాలు. అదిగో మంత్రి వచ్చుచున్నాఁడు. చూచుకొనుము కావలసిన నీ యెత్తిచ్చెద దీసికొనుము అని హేళనగా మాటాడుచు నాటియాడి చేడియా ! పాప మెఱ యని యేమియుగాక మా బంటునే నా మంత్రిం జంపితివి గదా ఇదిగో చూచుచుండుము మొదట నడుచు పెట్టిన బంటుచే ద్రోసిరాజైన నీయాటఁ గట్టినది. అని పలుకుచు తొలి యాట యవలీలగా గట్టెను.

అప్పుడా రాజపుత్రిక విస్మయ రసావేశహృదయయై అమ్మో ! నా బుద్ధి యింత మొద్దువోయినదేమి ! వీని యెత్తులే నాకుఁ దెలియకున్నవి యాలోచించినట్లె కనంబడఁడు. తనయాటఁ గాచుకొనుచున్నట్లు తోచదు. అన్నన్నా ! యెరలువైచి రాజునకు జంతువుల దూరము జేసి తృటిలో నాటగట్టివైచెనే ! ఆహా ! యింతనేర్పరిని నేను జూచి యెఱుఁగనని యక్కజమందుచు వెండియు రెండవయాట ప్రారంభించి తన బుద్ధియంతయు వ్యాపకము జేసి యాడినదికాని యదియు నాతం డక్రమముననే త్రోసి రాజు చేసెను.

అప్పుడా చిన్నది ఓన్నవోయి మూఁడవయాటకు బలము సవరింపుచున్న సమయంబున నతండు నవ్వుచు బోటీ ? నీ యాటపాటవము దెలిసినది. ఈ సారి మంత్రిఁదీసి నిన్నుఁ ద్రోసి రాజుఁజేసెదఁ జూడుము. అట్లు చేయకపోతినేని నీయాట లన్నియు నోడినట్లు సమ్మతింతుననని మూఁడవయాట ప్రారంభించెను. అప్పుడప్పడఁతి తన జంతువు లన్నియుం జంపుకొన్నకాని యతండు చెప్పిన గడిలోని బంటుం జంపలేక పోయినది. అతం డాబంటుచేతనే త్రోసిరాజుచేసి పన్నిదము గెలిచితినని కేకలు వైచెను. అప్పడతి లజ్జావిషాదవిధుర హృదయయై తలవంచుకొని యెక్కింతసేపూరకొని ఓహో ! నీ కృషియంతయు నీ యాటలోనే చేయంబడినట్లు కనఁబడుచున్నది. విద్యలలో నిటువంటి ప్రవేశము గలిగిన లెస్సయంగుగాదా యని పలికిన విని యతండిట్లనియె. పడఁతీ ! నీవే విద్యలలోనైన నాతో బ్రసంగించి గెలువఁగొంటివేని నేను జదరంగములో నోడినట్లే యెంచుకొనియెద. నడుగవచ్చునని యుత్తర మిచ్చుటయు నమ్మచ్చెకంటి తాను జదివికొనిన విద్యలలోఁ గొన్ని శంకలు చేసినది

తత్ప్రశ్నముల కతండవలీలగా నుత్తరము జెప్పి నాలుగువేదములలో నారు శాస్త్రములలోఁ దనకుఁగల పాండిత్యమంతయుం దెల్లమగునట్లుపన్యసించి యా చంచలాక్షికి వాగ్బంధము గావించెను. కౌముది కళావంతుని రూపమునకు విద్యకు మిక్కిలి యాశ్చర్యమందుచు నతండు తన్నెత్తిపొడిచిన మాటలు హృదయశూలములై బాధింప సఖీ ! యీ పాఱుఁడు మాటలు పెక్కు నేర్చియున్నాఁడు తక్కిన పాండిత్యమువెనుక విమర్శింతునాక. ఈ పందెము గెలిచినందులకుఁ బారితోషికము పంపుదుమని చెప్పుమని పలుకుచు లేచి లోపలికిం బోయినది.

అప్పుడు కళావంతుఁడంగనాజనులు మార్గమెఱింగింపఁ గొల్వుకూటమునకు వచ్చి యందున్న సదాచారితోఁ గౌముది గెలిచితినని చెప్పెను. ఆ మాటవిని యతండు గంతులు వైచుచు వానిం గౌఁగిలించుకొని తండ్రీ ! నీ కతంబున నా కులంబు వన్నెకెక్కినది. నేను ధన్యుండనైతినని స్తోత్రములు చేయఁదొడంగెను. అందున్న అధికారులును వాని విద్యాపాటవము విని యచ్చెరువందఁజొచ్చిరి. పిమ్మట సదాచారి కళావంతునితోఁ గూడనధికారుల యనుజ్ఞవైకొని సత్రమునకు వచ్చెను.

అప్పుడు అందున్న బ్రాహ్మణులెల్లరు మూగికొని యోహో ! వీని ప్రాయ

మెంత ? బుద్ధియెంత ? విద్యయెంత ? యని యూరక స్తోత్రములు చేయుచుండ విని వారితో మరియొక్క బ్రాహ్మణుం డిట్లనియె.

విప్రవరా ! మీరీ బాలుండు కౌముదినిఁ జతురంగములో గలిపినందులకే యాశ్చర్యపడుచున్నారు. వీనికంటె రెండు మూడేడులు పెద్దగా నుండును. పాండ్య మహారాజు గారి యాస్థాన పండితుఁడగు విష్ణుగుప్తునికొడుకు దేవగుప్తుండను బాలుఁడీ నడుమ కృష్ణదేవరాయలవారి పండితులతోఁ బ్రసంగించెను. వాని విద్యాపాటవము వినిన నెంత యక్కజమందెదరో గదా ! తద్వృత్తాంతము జెప్పెద నాలింపుఁడు.

దేవగుప్తుని కథ

పాండ్యదేశ ప్రభు వగు మలయధ్వజుండు పండిత ప్రియుండని వాడుక యున్నది గదా ! ఈ నడుమ రాయలవారి యాస్థాన కవులు పెద్దన్న రామలింగకవి లోనగు పండితులు దిగ్విజయము చేయుచుఁ దద్రాజధానియగు మధురాపురమున కరుదెంచి యన్నరపతితోఁ బ్రసంగ సంగరార్థులమై యరుదెంచితిమని చెప్పిరి. అప్పు డప్పార్థివోత్తముండు మిగుల సంతసించుచు విష్ణుగుప్తుండను తన యాస్థానవిద్వాంసునకు వార్తఁ దెలియఁజేసెను. ఆ సూరిసత్తముండు తానా సభకు రాక పదియాఁరేడుల ప్రాయముగల తన కుమారుని దేవగుప్తుఁడను మాణవకుని బంపెను. వాని రూపరేఖా విలాసములు కంతునకు జయంతునకుం గూడ లేవని చెప్పఁగలను. పల్లకీ యెక్కి వచ్చిన యా బాలుని మనోహరరూపముఁ జూచి సభ్యులెల్లరు విస్మయకౌతుకమతులై పొగడఁదొడంగిరి. ఆ విద్యాప్రభావమంతయు నతని పూర్వ పుణ్యఁడు సిద్ధింపలే రాలేదఁట. అదియే ప్రథమసమాగమమగుట దుర్నిరీక్ష్యమగు తదీయ తేజమునకు వెఱఁగుఁ జెందుచు నా భూపతి యడుగ నతండు తన కథ జెప్పెను. అప్పుడతండు ప్రతివాదిగా నిరూపింపఁబడి యా పండితుల కభిముఖముగా నున్న పీఠంబుపైఁ గూర్చుండెను. అంతలోఁ గంట మ్రోగినది ఆ గురుతు గ్రహించి దేవగుప్తుండు లేచి సభ్యులకు నమస్కరించుచు, పొలుపు విద్యాప్రవృత్తిని గుఱించి కొంచె ముపన్యసించెను. ఆ యుపన్యాసము విని సభాసదులు మంత్రింపఁబడినట్లు కదలక యట్టె వినుచుండిరి. తరువాత నతండు వాదుల యభిప్రాయమెట్టిదో తెలిసికొనవలయునని యడిగిన వారి శిష్యుఁ డొకండు లేచి యీ పద్యమును జదివెను.

సీ. రామలింగకవీంద్రు • రాజరత్నమితండి
తెలగాంధ్రకవిప్రియ పి • [illegible]
పెద్దనామాత్యుండు • బుద్ధిమద్భాల ముఖ్యు
తిమ్మనకవి యాసు • ధీమయుండు

అయ్యలరాజ వం • శాబ్ధిసోముఁడు రామ
భద్రుఁడు కవితాస • ముద్రుఁడితఁడు
మల్లనకవి రాజ • తల్లజుంతఁడు ధూ
ర్జటిపొసరతుఁడు ధూ • ర్జటియతండు

గీ. సకలరాజాధిరాజ సం • స్థానకలిత
భూరితకీర్తి పింగళి • సూరియాతఁ
డాటకపితాధురంధరుం • డతఁడు రామ
రాజభూషణ కవిరాజ • రాజమౌళి.

అని యెఱింగించుటయు నవ్వుచు వసుంధరుఁడు ఓహో ! వీరా తెలిసినది తెలిసినది. వీరినే కాదా గజములని పిలుచుచుందురు. వీరి చరిత్రము లింతకుముందే మదీయ శ్రోత్రానందము గావించినవి. నరేంద్రా వీరితోఁ బ్రసంగించుటకేనా విఘ్నగుప్తున కంతతీక్షణముగాఁ బత్రిక వ్రాసితివి ? భళిరేయని యెకసక్కెము లాడిన నారాజు వాని మాటలకు వెఱఁగుపడుచు నీవుగొండికవుగావున నిట్లనుచున్నావు. తత్ప్రాండిత్య మెఱింగి పలుకుమనుటయు దేవగుప్తు డిట్లనియె.

అయ్యా ! నే నెఱుంగఁబట్టియే యిట్లనుచున్నాను. వీరు మందారవల్లి యను మహా విద్వాంసురాలితోఁ బ్రసంగించిన విషయము నెఱింగినచో వీరికి వీరెంత జడియక పోవుదురు గదా. తత్సంవాదమే వీరి ప్రజ్ఞాప్రభావంబులు వెల్లడి చేయుచున్నదని పలుకుటయు భట్టుమూర్తి జనాంతికముగా నోహో ! యా రహస్యము వీని కెట్లు తెలిసినదో గదా ? వీని మాటలు మిగుల బ్రగల్భముగా నున్నవి. సింహపోతంబునెంజూచిన కలభంబుచాడ్పున నా హృదయము వీనిం జూచి వెఱచుచున్న దేమియోయని పలుకుటయు రామలింగకవి మాటకుఁ బదియుక్తులతో చెడు నాతు సైతము వీనికిఁ బ్రత్యుత్తరము చెప్పుట కేమియుం దోచకున్నది వీఁడు మనకు వాగ్బంధము జేసెనా యేమి యని పలికెను. తక్కినవారును వీరికి లనముగా మాట్లాడికొనిరి.

అప్పు డారాజు సూరిసత్తమా ! యుత్తములు తమ ప్రజ్ఞను క్రియారూపముగాఁ జూపెదరు. మాటలతో బనియేమి. వాదమునకుఁ బూనుకొమ్మని పలికిన నతం డయ్యా ! కతులతోనా శాస్త్రములతోనా వీరితో నెవరితోఁ బోట్లాడుదు నని యడిగిన నారాజు నవ్వుచు శాస్త్రములతో బోట్లాడుమని పలికెను.

వీరాంధ్ర కవీంద్రులు శాస్త్రములన్నియు సంస్కృతభాషలో నున్నవి. అవి వా రెఱుంగుదురో యెఱుంగరో యని సంశయించు చున్నాను. పలికిన నలుకతోఁ బెద్దన్న కవి లేచి యేమేమీ ! కాలకా ప్రగల్భములు చెప్పి భాషించుచున్నావు ? ఈ రామలింగకవి మందారవల్లి బరాజయం గావించిన వృత్తాంతము నీ వెఱింగిన నిట్లనవు. మాకు సంస్కృతమురాదనియట్లు వక్కాణించుచున్నావు. ఏ శాస్త్రములోఁ బ్రసంగించెదవో

తుద చెప్పుము. పూర్వపక్షము చేయుదునని పలికెను. అప్పుడు వారిద్దరిసంవాదము జరిగినది.

వసుంధరకుడు — అయ్యో ! మీరు కేవల గుంత మీరు పెద్దన్నలుగదా లోక పితామహులు వృద్ధులతోఁ బరిహాసము లాడరాదు. మీ రింపుక విశ్రమింపుఁడు.

పెద్దన్న — నీవు వాదాలుఁడవగుదువు. సంతసించితిమి నన్నుఁ గెలిచి నీ యౌవన గర్వము చూపుము.

వసుం — మీ రొక్క వర్షమున్న సంవత్సరమునకుఁ జెప్పుదురు ?

పెద్దన్న — అట్లడిగెదవేల గడియకు నూఱుపద్యములు చెప్పఁగలను.

వసుం — ఏమీ ? గడియకే నూఱుపద్యములు ! అందులకేనా అఱువది యేండ్ల కాయవంపల పద్యములు గల మనుచరిత్ర మొక్కటి రచించితిరి నేనుదాని బట్టి విభజించి సంవత్సరమునకుఁ బది పద్యములు చెప్పఁగలరని నిశ్చయించితిని.

పెద్దన్న — అఱువదియేండ్లు మనుచరిత్ర మొక్కటియే రచింపుచుంటి ననుకొంటివా ?

వసుం — పోనీ ! మీరు రచించిన మఱియొక గ్రంథము పేరు చెప్పుడు.

పెద్దన — అవసరము లేక మఱియొక గ్రంథము రచింపలేదు.

వసుం — అవసరమువ్వరికి మీకా ? ప్రజలకా ?

మీరు పుట్టకపూర్వము మీ గ్రంథము లేని యప్పుడు ప్రజలు బ్రతికి రాలేదా ? మీ రొక్కరే కాదు. మీ గజముంపుణు సాటిటి రెండు గ్రంథములు మాత్రము రచించి మా పాటి పండితులు లేరని విఱ్ఱవీగుచున్నారు. మూడాశ్వాసముల రాజశేఖర చరిత్రమను నౌర చిన్న గ్రంథము రచించిన నీ మల్లన్నయును జమా ! యెంత చిత్రము మనము గలుగునట్టి బిరుదాపేరులు సార్థకముగా నున్నవి. మీరు రచించిన గ్రంథములు నేనుంగా నిప్పుడు రచించెద వ్రాసికొనుఁడు.

మఱియు రామలింగకవిగారు మందారపల్లి ని జయించిన విధానమంతయు మాకు బోధపడినది. వారు పూజ్యులు వారి సేమియు ననరాదు. దేవనాగర లిపిలో నున్న గ్రంథములేమైన నిచ్చటికిఁ దెచ్చిరేమో నాకా భాష వచ్చును. అయ్యారే! యొక తొయ్యలికి నోడిపోయి వేషములు మార్చుకొని యుండువాండ్రై బఘిరఖారము వహించి పౌరలిల్లిన మీరు మఱల సిగ్గు విడిచి దిగ్విజయము చేయవచ్చితిరే ! ఇంతకన్న నవివేక మెందైనం గలదా ? మీ గ్రంథములలోఁ బన్నయునను నూఱు తప్పులు పట్టెద సమాధానము చెప్పుడు ఏ శాస్త్రములో వాదింతురో చెప్పుడు. పూర్వపక్షము చేయుదునా ? సిద్ధాంతము చేయుదునా ? యని మేఘగంభీర భాషణంబులఁ బ్రతివాదుల నెల్లఁ జల్లాడుచు చూచుచుండిన సకల శాస్త్రపరిశుద్ధి యుక్తి ప్రచారములచే దుర్గ్రంథస్థ శబ్దదోషంబులెల్ల చెల్లమగునట్లు చక్కఁగా నుపన్యసించెను.

సింహధ్వని విన్న మదగజంబులమాడ్కి నదియుపన్యాసము విని యా పండిత వేదండములు భీతస్వాంతులై పెదవిగదుపఁ జాలక యట్టె చూచుచుండిరి.

అంతలో నియమిత కాలప్రబోధకంబగు ఘంటానినాదంబు శ్రోత్రానందము గావించినది. అప్పుడు రామలింగ కవి లేచి సభ్యులారా! నేఁడీ బాలకుని యుపన్యాసము విని మెంతయు సంతసించితిమి. వీని ప్రశ్నలకు రేపుత్తరములు చెప్పుదుము.

వీని యంతస్సార మెట్టిదియో తెలియవలయునని యింత దనుక నుపేక్షించి చూచుచుంటిమి. రేపు తప్పక మీరందఱు దయచేసి యస్మద్విద్యా పరిశ్రమ యెట్టిదో తెలిసికొనఁ గోరుచున్నారమని పలుకుటయు సభాస్తారులెల్లఁ గరతాళములు వాయించిరి. అంతటితో నా సభ ముగించుటచే నందరు నిష్క్రమించిరి.

అమ్మఱునాఁడు యథాకాలమునకు దేవగుప్తుఁడు మరల సభకరుదెంచెను. పౌరులు పెక్కండ్రా సంవాదము వినవలయునని సభనలంకరించిరి. మంత్రులు సామంతులు హితులు పురోహితులు సేవింప మలయధ్వజుండు కొలువుదీర్చి కూర్చుండి రాయలవారి పండితులరాక నరయుచుండెను. మిక్కిలి విశాలమగు నా సభాభవనంబున నా పండితుల కొఱకునిడిన పీఠంబులు దక్కఁ దక్కిన స్థలమంతయు జనులచే నిండింపఁబడినది. సభ్యుల దృష్టులు రాయలవారి పండితులరాక జూచు నా ద్వారదేశమున వ్యాపించుచున్నవి. ఎంతసేపటికి వారిజాడఁ గనంబడినదికాదు. నియమితకాల మతిక్రమించుటయు నాఱేఁడు కోపము చేయుచు వారిం దీసికొనిరమ్మని తద్వాసస్థానమునకు పలువుర దూతలం బంపెను. వారు వోయి ముహూర్తకాలములో వచ్చి దేవా! ఆ వసతిలో నెవ్వరునులేరు. శూన్యమైయున్నది. నలుమూలలు వెదకిన నొక తలుపున నీ పత్రిక వ్రేలంగట్టబడియున్నది. చూడుఁడని యొక కాగిత మాపతికిచ్చిరి. అందు —

మహారాజా! మేము యథార్థమైన రాయలవారి పండితులముకాము. విష్ణుగుప్తుని కీర్తి కొఱకుం దుష్ప్రవాదమని యెఱుఁగక వానిం బెదరింప నిట్టివేషములతో వచ్చితిమి. మా [illegible] నీ తెలుంగున నతని బరిభవింపవలయునని తలంచితిమి. అతని పాండిత్యము మాకుఁ దెలియును. దేవగుప్తునితో మేము ప్రసంగింపఁ జాలము. నేఁడు [illegible] బరాభవమగునని యంతర్హితులమైతిమి. మా తప్పులు మన్నింపుఁడని వ్రాయఁబడియున్నది. (అందరు పకపక నవ్వుచున్నారు) భూభర్త సంతోషము పట్టఁజాలక [illegible] దేవగుప్తుం గౌఁగలించుకొనియెను.

అప్పుడు సభ్యులెల్లరు [illegible] పూజించిరి. పిమ్మట నమ్మనుజపతి మంత్రులతో నాలోచించి రాయలవారి కప్పుడే యొక యుత్తర మిట్లు వ్రాయించెఁ

కృష్ణదేవ మహారాజా !

దిగంతులని బిరుదములు వహించిన మీ యాస్థాన కవీశ్వరులీనడుమ మా పురమున కరుదెంచి మా యాస్థానకవి పుత్రుండగు దేవగుప్తుండను వానితో ప్రసంగించి యోడిపోయి మఱునాఁడు వత్తుమని చెప్పి యీ యుత్తరము వ్రాసి యంపిరి. అది యిందుతోఁ గూర్చితిమి. అందలి నిజానిజంబు లెట్టివో మాకుఁ దెలియకున్నవి. ఏది యెట్లయినం గానిండు. ఇప్పుడు బాలపండితునితో నేవిద్యలోనైనఁ బ్రసంగించి గెలుచు కొనినవానికి మూడు గ్రామములు పారితోషికముగా నిచ్చుచున్నవాఁడ. మునుపు దబ్బరయైనను నిప్పుడు నిక్కముగా మీ పండితులం బంపుమరని నమ్ముచుంటిని,

ఇట్లు మీ విధేయుఁడు
మలయధ్వజుండు.

ఆ యుత్తరమప్పుడే రాయలవారియొద్ద కనిపి యబ్బాలునకు రత్నకటకాంగుళీయకాద్యాభరణంబులు చెన్నుగాఁ గానుకలిచ్చి వారి యగ్రహారమున కనిపెను. అప్పుడు నేనందుండుటచే నా విశేషములన్నియుం జూచితిని. ఈ కళావంతుఁడా దేవగుప్తునితోఁ బ్రసంగించి గెలిచెనేని నెక్కుడు పాండిత్యముగలవాఁడని చెప్పఁదగినదని యా వృత్తాంత మంతయుం జెప్పుటయు నా బ్రాహ్మణులు హరిహర్యా ? రాయలవారి పండితులు వచ్చిరా ? వారితోఁ బ్రసంగించిరా ? పిమ్మట నేమయ్యె నా విశేషములు వక్కాణింపుమని యడిగిన నతం డవ్వలి వృత్తాంతము నాకుఁ దెలియదు అమ్మఱునాఁడే నేనందుండి వచ్చితినని చెప్పెను.

మాసర్మ చెప్పిన వృత్తాంతమంతయు విని సదాచారి కౌముదిని గెలిచినట్లే కళావంతుండును దేవగుప్తునిం గూడ గెలువఁగలఁడని నిశ్చయించి యా మూడు గ్రామములు తనకు దొరకునని యాసతో నప్పుడా రాజు పంపిన పదివేలమాడలం గొనక యందే యుంచుమని చెప్పి కళావంతుం దీసికొని మధురాపురంబునకుం బోయెను. మలయధ్వజుండు పండితులు, విద్యావినోదములఁ జూడ వేడుకఁగలవాఁడు కావున విద్వాంసులు వచ్చినప్పుడు క్రిందివారు తన కెఱింగింపరని తానువసించు నెలవున నొక గంటఁ గట్టించి దాని త్రాడు సింహద్వారముదాపున వ్రేలాడఁజేసెను. పండితులు వచ్చినవారలా గంట లాగిరేనిఁ దడవుగా శిక్షింపఁబడుదురని ప్రకటన వ్రాయించెను. కళావంతుఁ డెవ్వరినడుగకయే యా ప్రకటనఁ జూచికొని యా త్రాడులాగి ధృఢముగా నాగంటఁ మ్రోగించెను. ఆ ధ్వని వినే యారేఁడు త్రాడులాగినవానిం దీసికొనిరమ్మని యొక భృత్యునంపుటయు వారివురను రాజునొద్దకుఁ దీసికొనిపోయెను.

ఆ యొడయఁ డాపుడమి వేల్పులం జూచి నమస్కరించుచు మీ రెచ్చటివారలు ఏమిపనికి వచ్చితిరని యడిగినఁ గళావంతుఁడు దేవా ! మాది కాశీపట్టణము నా పేరు కళావంతుఁడందురు. ఈయన మాతండ్రి. కుముద్వతీ నగరంబున గౌముదియను చతురంగ మంత్రి తన్ను గెలిచినవానికి బదివేలమాడలు కానుకగా నిత్తునని ప్రకటించిన విని

యక్కడికి వచ్చితిమి. అమద్వైకంటితో నాతి యోడించి యా కానుక నందితిని. ఇక్కడఁ దమ పండితపుత్రుఁడు దేవగుప్తుఁడనువానితో శాస్త్రములలోఁ బ్రసంగించి గెలుపుకొనినవానికి మూడుగ్రామము లిత్తురని ప్రకటించిన విని యిక్కడికి వచ్చితిమి ఇడియే మా రాకకు నిమిత్తమని పలికిన సంతసించుచు నా భూపతి సగౌరవముగా వారికిం దగిన విడిది నియమించి యప్పుడే దేవగుప్తుం దీసికొనిరమ్మని విష్ణుగుప్తునొద్ద కొక దూతం బంపెను. ఆ ప్రాంతమందున్న మహేశ్వరాగ్రహారమునకుం బోయి యా రాజదూత, విష్ణుగుప్తుం జూచి నమస్కరించుచు మీ కుమారుఁడు దేవగుప్తుం గళావంతునితోఁ బ్రసంగింప సత్వరము పంపించుమంటిరని నరనాథుని శాసనం బెఱింగించిన నాలించి యా బ్రాహ్మణు డెద్దియో ధ్యానించి నిట్టూర్పు నిగుడించుచు దేవగుప్తుం డూరలేఁడు. గ్రామాంతర మరిగియున్నాఁడు. పదిదినములలోఁ దీసికొనివత్తునని పార్థివోత్తమునితోఁ జెప్పుము అని గడువుగోరి యా భృత్యునంపి తాను వాని వెదకుటకై బయలుదేరి పోయి పోయి యొకనాఁడు రాత్రికి గుముస్వతీ నగరము చేరెను.

అందొక గృహస్థునింట భుజించి భోజనాంతరమున అయ్యా! ఈ పట్టణమున దేవగుప్తుండను బ్రాహ్మణకుమారుఁడు వచ్చెనుగదా [illegible] చెప్పిన విని యప్పురుషుఁడు విస్మయమభినయించి భూసురోత్తమా అతఁడు నీకేమైనఁ జుట్టమా యని యడిగిన [illegible] నా కుమారుండేయని చెప్పెను. ఆ మాటవిని యా యజమానుఁడు నీ కుమారుం డీయూరెప్పుడు వచ్చెనో మాకుఁ దెలియదుకాని మొన్న రాజపుత్రికను జచ్చినదానిం బ్రతికించె నా వృత్తాంతము చెప్పెద నాలింపుము.

మదపుటేనుగు కథ

మా రాజునకు లేక లేక యొక్కరితియే కొమార్తె యుదయించినది. దాని పేరు కౌముది. ఆ చిన్నది మొన్నటి ప్రాతఃకాలమున బల్లకియెక్కి యుద్యానవనమున కరుగుచున్నది. అట్టి సమయమున నుత్తరపు తోటలోనున్న పట్టపేనుగను మదముదిగిన నది యొడలెఱుంగక గొలుసులం ద్రెంచుకొని మావటీం దజంపి చెట్టుకొమ్మల విరచుచు రౌద్రావేశముతోఁ బట్టణము పైఁబడి కనంబడిన జంతువులనెల్లఁ దుండాగ్రంబున మోది చంపుచు గాలం ద్రొక్కి రాచుచు జిల్చుచు జనుల జిత్రవధ జేయఁదొడంగినది. ప్రజలు హాహాకార నినాదములతో దెసలకుఁ బారదొడంగిరి. కొందఱాయుధపాణులై యెదిరించి సదమదము చేయఁబడిరి. కొందరు ప్రాణభీతిఁ జెట్టులెక్కియుఁ గొమ్మలతోఁ గూడ భక్షింపఁబడిరి. ఈ రీతి నాభద్రదంతావళము వీరభద్రుండువోలె రౌద్రరసంబునఁ బ్రజల మర్దించుచుఁ దనదెస వచ్చుచుండుటం జూచి రాజపుత్రిక పల్లకి మోచెడి బోయెలు వెఱచుచు మరలి పట్టణముదెసకు నతివేగముగా బరువెత్తఁ దొడంగిరి.

అంతలో నాదంతావళము తుండముకొని వారివెంతకు వచ్చుటయు నా

బోయీలాతురము నొందుచు నా శిబిక నేలం బడవైచి తలయొక దారింబాఱిపోయిరి. జీవితముకన్న తీపుగలది మఱియొకటిలేదు గదా! అప్పుడమ్మత్తగజము ఘీంకారము గావించుచు నా పల్లకీ దండికిఁ దొండంబుజుట్టి యెత్తి నంతలో నందున్న రాజనందన తటాలున నేలకు దూఁకి పాఱిపోవఁ దొడంగినది. ప్రాణమున్నంతవరకు జీవితాశ వదలదుగదా.

అట్లావేదండంబు తుండంబున నాపల్లకినెత్తి నేలంబడగొట్టి కాలిచేఁ ద్రొక్కి వేయిచెక్కలు గావించినది. అందా రాజనందన యుండిన నేమగునో ? ఆ దంతియంతటితో విడువక వడివడిఁ బరుగిడుచున్న యా చిన్నదానిమీఁదికి పోఁదొడంగినది. అప్పుడు దూరమందుండి ప్రజలు రాజపుత్రిక చచ్చెనని యఱచిరికాని యెవ్వరైన నడ్డుపడరైరి.

అవ్వేదండంబు తుండాదండము సాచి య య్యండజయానం బట్టి కొనఁజూచు సమయంబున నెక్కడినుండి వచ్చెనో యొక విప్రకుమారుం డంతలోఁ గలసికొని యెడమచేత నా నాతిం బట్టుకొని కుడికరంబున నగ్గజకరం బదిమిపట్టి యట్టెనిలఁబెట్టెను. ఆహా! ఆ మహామహుని బాహాదండంబు తుండంబుపై నిడినంత నవ్వేదండంబు మంత్రించినట్లు కదలక చిత్తరువుపగిది నిలువంబడినది. ఎంత చిత్రమో! అప్పు డప్పడతి యప్పురుషసింహుని యెడమపార్శ్వంబు బిగ్గరం గౌఁగిలించుకొని కన్నులం దెఱవక భయంబునఁ బెనుగాలింగదలు తీవయుంబోలె వణఁకఁ జొచ్చినది.

ఆ భూసురసూనుండు పూవుఁబోఁడీ! భయపడకుము. ఈ మదగజము నిన్నేమియుం జేయనేరదు. దీనిపై నెక్కుము తలపూవు వాడకుండ నిన్ను మీ యింటికిఁ జేర్చెదనని పలుకుచు సంబేరమమును నేలంబడఁ బెట్టిన నా రాచపట్టి యతని పార్శ్వంబు విడువక భీతియై దానిపై నెక్కినదికాదు. అప్పుడతం డగ్గజ నేఁగు తొండంబు బట్టుకొని యొక్కప్రక్క నక్కలికి నానికొని పట్టణాభిముఖుండై నడువఁ జొచ్చెను. అహితుండికునకు వశ్యంబైన కుండలియుంబోలె నమ్మత్తగజం బతని యాజ్ఞకు లోనై యనుచరుండట్లు పార్శ్వభాగమున నడుచుచుండుటఁ జూచి జను లమృతరసావేశ హృదయులై యతని నద్భుతశంగాపాత నరుదెంచిన భగవంతునిగ స్తోత్రములు చేయుచు గ్రామంబున భయంబు వాసిమూగికొనఁ దొడంగిరి

అంతలో మదగజంబు కౌముదిం బరిమార్చుచున్నదను వార్త విని యా భూభర్త యత్యంత దుఃఖముతో నాయుధపాణులైన పెక్కండ్రను వీరభటులం గూడికొని యతిరయంబున నా దెస కరుదెంచుచు నెదుర నమ్మదగజము నడిపించుచు తియ్యంకల నలంకరింప నభిముఖముగా వచ్చుచున్న యా విప్రకుమారుం గాంచి హర్ష పులకాంచిత శరీరుండై యమ్మత్తకాశిని యప్పురుషసింహుని వెనుక నడుగుచుండిన వార్త పౌరు లెఱింగింప నతనిం దైవముగా భావించి సాష్టాంగముగా వంగి నమస్కారము గావించి బహువిధములఁ గొనియాడెను.

మఱియు సాధ్యసవికలమతియై యొదలెఱుంగక వివశయైయున్న కౌముది నూరడించుచు వేరొక యందలమును దెప్పించి యందమ్ముందయానం గూర్చుండఁబెట్టి యంతఃపురమున కనిపెను. అప్పుడా ధోరణులు పెక్కండ్రువచ్చి యవ్వారణమును బటునిగళంబులంగట్టి తీసికొనిపోయిరి. తరువాత నా భూతలనేత నా విప్రకుమారుని ప్రభావము పెక్కు తెఱంగులఁ గొనియాడుచు నతని నొక యందలముపై నెక్కించి యూరేగించి విహారసౌధములోఁ బ్రవేశపెట్టించి యుపచారంబులం జేయ పెక్కండ్ర పరిచారకుల నియమించెను. ఇంతవట్టు కథ నిన్న జరిగినది. ఆ చిన్న వానికిఁ బదియాఱేడుల ప్రాయము గలిగియున్నది. వాని పేరు దేవగుప్తుండని చెప్పినట్లు జ్ఞాపకము. తక్కిన లక్షణములన్నియు మీరు నుడివినట్లున్నదని యా వృత్తాంతమంతయు జెప్పెను.

ఆ వృత్తాంతము విని విష్ణుగుప్తుండు మిగుల సంతసించుచు మఱునాఁడు ప్రొద్దునలేచి యరిగి తెలిసికొని విహారసౌధమునకుఁ బోయి యందు దేవగుప్తుఁడను చిన్నవాఁడున్నవాఁడా? యని యందలివారల నడిగిన వారిట్లనిరి. అయ్యా! దేవగుప్తుఁడు మా రాజపుత్రిక నాపత్సముద్రం బునుండి లేవనెత్తి నిన్నటివఱకు నిండే యుండెను. నిన్న నెవ్వరో కళావంతుఁడను విద్వాంసుఁడు జవరంగమాడి యోడించిన వృత్తాంతము చెప్పుచు నిప్పుడతండు మలయధ్వజుని యాస్థాన పండితులతో బ్రసంగింప నరిగెనని యెఱింగింపఁ దొందర పడుచుఁ గరికలభంబుమీఁది కుఱికెడు సింహపోతంబు చందమున నందు నిలువక హుటాహుటి పయనంబున నతండా ప్రోలి కరిగెనని యా వృత్తాంతము జెప్పిరి.

ఆ కథవిని విష్ణుగుప్తుండు పరమానందము జెందుచున్నందువెడలి కొని దినంబులకుఁ దానుగూడ మధురాపురమునకుం బోయెను. అందు గొండలు విహితు లెదురఁబడుటయు నతండు మిత్రులారా! అచ్చటికి దేవగుప్తుండు వచ్చెనా? సభజరిగి నదా? విశేషములేమని యడిగిన వారిట్లనిరి. విష్ణుగుప్తుండును గళావంతుఁడునుఁజక్కగాఁ బ్రసంగించిరి కుశలవులవలె నొప్పుచున్న యా విప్రకుమారుల నిరువురంజూచి సభ్యులు మిక్కిలి యక్కజమందఁజొచ్చిరి. వారిరువురు మూఁడుదినములు సకల విద్యల యందును హోరాహోరీగాఁ బ్రసంగించిరి. మూఁడవనాఁడు దేవగుప్తుఁడు కళావంతుని దాసోహమనిపించి పందెమును గెలిచెను. కళావంతుఁడు దేవగుప్తుని బృహస్పతియని యా సభలో స్తుతిఁజేసెను.

అప్పుడందఱు దేవగుప్తునిపైఁ బుష్పవర్షము గురిపించిరి. మనరాజుగారు మూఁడు గ్రామములను దానపట్టమువ్రాసి దేవగుప్తునకిచ్చిరి. కళావంతుఁడు దేవగుప్తు న్నాశ్రయించి తిరుగుచుండెను. నిన్ననే యిరువురును గలిసి మీ యగ్రహారమున కరిగి రని చెప్పిన విని విష్ణుగుప్తుండు సంతోష పారావారావీచికలం దేలుచు నతిరయంబునఁ

చనయుంటికింటోయెను. అని యెఱింగించి మణిసిద్ధుండు రసనంతరోసంతం బున్నాలి మజిలీయం దిట్లని చెప్పందొడంగెను.

నలువది యేడవ మజిలీ

కౌ ము ది క థ

గోపా : వినుమొకనాఁడు సముద్వంతుని కూఁతురు కౌముది యంతఃపురమున సఖులతో నిట్లు వితర్కించినది.

కౌముది—ప్రజ్ఞావతీ ! కళావంతున కాయుత్తరమిచ్చి వచ్చితివా ?

ప్రజ్ఞావతి — నీవు చెప్పినప్పుడే యిచ్చి వచ్చితినికాదా ?

కౌ — అయుత్తరము జూచికొని యతం డేమనెను ?

ప్ర — మందహాసము గావించి సంతసించితిమని చెప్పుమనియె.

కౌ — అతండనుకూలుండని నీకు దోచినదా ? నవ్వుచున్నా వేమి ?

ప్ర — వానివలనియే యాటఁ గట్టించుకొంటి వాయేమి ?

కౌ — అమ్మకచెల్లా ? వానిబుద్ధికౌశల మేమని వక్కాణింతును అప్పుడేసుచే నేమాటయుఁ బలికితినికాను.

ప్ర — ఎట్లయినను దనకన్న చిన్నవానిం బెండ్లియాడుట లోకవిరుద్ధమనునని నవ్వుచున్నాను.

కౌ — అందులకు నవ్వనక్కరలేదు క్షత్రియులకదియాచారమే. శ్రీరాముని కన్న సీత యెన్నియేండ్లు పెద్దదిమో యెఱుంగుదువా ?

ప్ర — లెస్సయేకాని మఱియొక వదంతి వింటి నది నీ మనోరథమునకు నిరోధకమని తలంచుచున్న దాన.

కౌ — అదియేమియో చెప్పుము.

ప్ర — ఏనుఁగబారించవచ్చిచి నిన్నుఁ గాపాడిన విప్రకుమారునకుఁ బెండ్లి చేయవలయునని మీతండ్రి తలంచుచున్నట్లు కింవదంతి పుట్టినది.

కౌ — చాలుచాలు ఛామిలో, హారములో, నగహారములో బాని యంత మాత్రమునకే మా తండ్రి నన్ను వానికిఁ బెండ్లి చేయుటకు సమ్మతించునా ? అనుచుఁ గి వట్టిది.

ప్ర — కళావంతునేమి చూచి వరించితివి ?

కౌ — అదియా ? మేలు మేలు వాని విద్య యొక్క టేచాలదా ; [illegible] ప్రతియున్నదా : అంతకన్నఁ గావలసినది యేమున్నది ?

ప్ర — నేను వానింజూచలేదు కాని వాఁడునుసు [illegible] చెప్పెను. మన ప్రజ్ఞావతి యంతయు నెఱుంగును.

కౌ.— ప్రభావతి యెందున్నది?

ప్ర — అదిగో మాటలో నిటే వచ్చుచున్నది.

ప్ర—(ప్రవేశించి) ప్రభావతీ! నావంక(జూచుచున్నా వేమి?

ప్ర—మన రాజపు త్రికను నేను(గనలన విడివించినవాని పేరేమి?

ప్ర—దేవగుప్తుడు.

ప్ర—వానిని నీవు చూచితి౽? వాని యందమెట్లున్నది.

ప్ర—నేను(జూచుటయేకాక పరిచయము గలుగ(జేసికొని మాట్లాడితిని. వానియందము మనుష్యులలేకాక, దేవతలకు, యక్షులకు, సిద్ధులకు, విద్యాధరులకు(గిన్నరులకుంగూడ లేదని చెప్ప(గలను.

ప్ర—అంతయేమిటికి(గళావంతుడు చక్కనివాడా? అత(డు చక్కని వా(డా? ఇద్దరి తారతమ్యము జెప్పుము.

ప్ర—కళావంతు(డు చక్కనివా(డేకాని యా(డుపోలిక వచ్చినది. దేవ గుప్తుడు పురుషసింహు(డు కాదా? వానికి వీనియందము చాలదు.

ప్ర—పోనీ, మన రాజపుత్రికకెవ్వడు తగినవా(డో చెప్పుము.

ప్ర— దేవగుప్తుడే తగినవా(డని నా యభిప్రాయము.

ప్ర — కళావంతుం బెండ్లి యాడుదునని రాజపుత్రిక చెప్పుచున్నది.

ప్ర—మనరాజుగారు దేవగుప్తునికి బెండ్లి జేయుదమని వెంటనే రమ్మని శుభలేఖ వ్రాసియంపినది యీ మె యెఱుంగదు కాఁబోలు!

ప్ర — అప్పుడే శుభలేఖయు పంపిరా! ఇంతను నిజారకింపదంతియని చెప్పితిని.

ప్ర—కింవదంతియేల? నొదయు(డు పెండ్లి ప్రయత్నమే చేయుచుండెనే!

కౌ—ఏమీ మా తండ్రి పెండ్లి ప్రయత్నమే చేయుచున్నవా(డా? దేవ గుప్తుని రమ్మని వార్తనంపెనా! వానిమ్ము అంతకుముందే కళావంతు(డు వచ్చునట్లు జేయు(డు. అప్పుడు మా తండ్రితో(జెప్పి యొప్పించెదను.

ప్ర—వానితండ్రి సదాచారి నినుకటి సొమ్మిమ్మని వాని యుత్తరము దీసికొనివచ్చి యడిగిన నేడు వానిని రమ్మని చెప్పుమని యప్పాలుం బంపెను. వాడెట్లయిన రా(గల(డు.

కౌ— అట్లుకాదు. ఈ విషయము వివరింపుచు(ప్రత్యేకముగా మన సందే శము పంపు(డు.

ప్ర— భర్తృదారిక యెట్లు చెప్పుచున్నదో యట్లుచేయుచున్నము అని యందఱు నిష్క్రమించిరి.

రాజపోదితులంతగు మంచి దేవగుప్తు నగరమున దిరిగి తిరిగి యొకనాడు మధ్యాహ్నమునకు మహేశ్వరాగ్రహారమునకు(బోయి విష్ణుగుప్తునింటిలో నన్నవా(డను

విని సంతసముతో నచ్చటి కేగెను. అప్పుడు వీధి తలుపులు మూయబడి యున్నవి. ఆతని బిలిచినంత భుజింపుచున్నవారు అంతదనుక వారిట నుండుడని యెవ్వరో చెప్పిరి. ఆ మాట విని యామాత యమ్మయ్య ! యిప్పటికి నాకోర్కె సిద్ధించి నది. ఇటువంటి శుభవార్త దెచ్చినందుల కాయన నాకు దగిన పారితోషికమిచ్చునని యని యాలోచించుచున్న సమయంబున మఱియొక రాజభటుఁ డచ్చటికివచ్చి దేవ గప్తుని యిల్లిదియేనా ? యని యడిగిన నందున్నదూత యిదియే యిదియే ఇటువాయని చెప్పెను.

ఆ మాటవిని యా భటుఁడు వానిదగ్గరకువచ్చి యోహో? కౌస్తుభా నీవిక్కడ నుండి యేమని యడిగిన నతఁడయ్యో ! నందకా ! నీవా ? మఱియెవ్వడో యనుకొంటి. నీ విటకి వచ్చితివని యడిగిన నందకుఁడు మన రాజునందన కళావంతుఁడను బ్రాహ్మణ కుమారునికేదియో యుత్తరమిచ్చినది. అతండిక్కడనున్నాఁడని తెలిసివచ్చితినని చెప్పెను. కౌస్తుభుఁడునుమన రాజపుత్రికను మృత్యుముఖంబునుండి తప్పించిన దేవ గుప్తుడను విప్రకుమారునికిఁ బెండ్లిచేయు తలంపుతో మనరాజుగారే వానిందీసికొని రమ్మని నాకి శుభలేఖయిచ్చి యంపిరి అతండు నిందేయున్నాఁడు అందులకై వచ్చితి నని చెప్పెను.

అట్లువారియిద్దరు మాటలాడుకొనుచుండగా దేవగుప్తుఁడును కళావంతుఁడును భోజనముచేసి తలుపులు తెరచుకొని వాకిటకు వచ్చిరి వారింజూచి యాభటు లిద్దరు లేచి జోహారుచేసిరి. వారు మీరెవ్వరని యడిగిన వారిద్దరు కుముద్వంతుని ప్రణిధులమని చెప్పుచు వారుదెచ్చిన పత్రికల వారికిచ్చిరి. అప్పుడు పైవిలాసముల ననుసరించి యెవరి యుత్తరమును వారుదీసుకొని విప్పి చదువుకొనిరి.

దేవగుప్తా ! నీవు దైవముపలెవచ్చి మృత్యుదేవత నోటిలోఁబడిన నా కూఁతురనురాగె బ్రతికించితివి, నీ యుపకారమున కేదియుఁ బ్రత్యుపకారము చేయ నేరను. అప్పుడఁతి యప్పుడే నీవామభాగమైనది. కావున వేగవచ్చి యప్పెల్లిం [illegible] యాడి రాజ్యభారము వహింపుము, అని దేవగుప్తునకుఁ గుముద్వంతుడు [illegible] యుత్తరములో నున్నది.

మనోహరా ! భవదీయ మనోహరాకారముచూచినదే యాదలో [illegible] పొసంగితిని. ఆటఁడు బూర్వమే నా హృదయమర్పించితిని. [illegible] చేయఁగలడు ; నీవు భర్తవని యిదివరకే యుత్తరము వ్రాసి యంపితిని [illegible] ఇప్పుడు

వేగవచ్చి రాజపుత్రి యుక్తముగా మదీయ పాణిగ్రహణముగావింపుము. అని కళావంతు
నకు రాజపుత్రిక వ్రాసినది. ఆ యుత్తరములను చదివికొని వారు మందహాసశోభిత
వదనారవిందులైరి. అప్పుడు తన యుత్తరము చూడుమని దేవగుప్తున కిచ్చినంత
నతండును దన యుత్తర మా కళావంతున కిచ్చె.

దేవగుప్తుండు కళావంతుని యుత్తరము చదివి వయస్యా ! వీరి సందేశ
ములు మిగుల చిత్రములుగా నున్నయవి. ఒండొరుల యభిప్రాయములు తెలియక
యిట్లు వ్రాసిరని తలంచెదను. ఎట్లయినను దొలుత గన్యచే వరింపఁబడినవాఁడవు నీవుగదా !
'పూర్వత్రాసిద్ధం' అను సూత్రార్థము ననుసరించి నీకే యెక్కుడు బలము గలిగి
యున్నది. కావున వేగఁబోయి యాయింతిం బెండ్లియాడుమని చెప్పినఁ గళావంతుండు
అట్లుకాదు దేయము దాతృవశం బైయుండును. అట్టిదాత నీకిత్తునని యుత్తరం
వ్రాసెంగదా ? మఱియు 'సరనిత్యాంతరంగాపవాదినా ముత్తరోత్తరం బలీయః'
అని కౌముదియే చెప్పుచున్నది. కావున నీవే యానాతిమణిం బరిగ్రహింప నర్హుండని
పలికెను. అని వారిరువురు బరిహాసముగా మాట్లాడికొనుచున్న సమయంబున సదా
చారి విచారముతో నరుదెంచుటయుం జూచి యచటనే మాటాడుటకుఁ గళావంతుఁడు
కొంచెము చాటుగాఁబోయెను. అప్పుడా వైశ్యుండు యువతీ ! నాగ్రహచారము
మంచిది కాదు. చేతికి దొరకిన సొమ్ము విడచి పేరాసఁబడి యిటుమలం గుడుగుచున్న
వాఁడ. నీవువచ్చినంగాని యాసొమ్ము నాకీయరఁట. నిన్నుఁ దీసికొనిరమ్మన్నారు.
అలుకస్థల విడిచి యెంత కాలమిట్లు తిరుగుచుందును ? వేగవచ్చి యా సొమ్మిప్పిం
తువా ? పొమ్మందువా ? యని యడిగిన నతం డిట్లనియె.

కావా : మెల్లగా మాటాడుము నేనువచ్చి సొమ్మిప్పించెద. విచారింపకుము.
ఇప్పటికిప్పుడిక్కడే పయనముగ నుండుమని యాదరించెను. వారి సంవాదము దేవ
గుప్తునికి వినంబడినది. తరువాతఁ గళావంతు డీవలకువచ్చి ఆర్యా ! మనమైత్రిసఁ
గుముద్వతి కతన వలసియున్నది. అక్కడికిబోయి యా చమత్కార మేదియో
చూతముగాక యని పలికిన నతండును సమ్మతించెను. ఇరువురు సమ్మతినాఁడు
విష్ణుగుప్తునకుం జెప్పి కుముద్వతి కడకు బయలుదేరి క్రోశదూరము పోయిరో లేదో
విష్ణుగుప్తుడు పిలిచిన వారుగ [illegible] సంతసించుచు నిట్టూరుపులతో
దేవగుప్తా ! నీవు మామాటలకే [illegible] నెంచుచుంటిమి. నిన్ను
నాయనమాయనని చెప్పబోవుటచే మలయధ్వజుం డెప్పటికప్పుడే రమ్మని వర్తమానము

పంపుచుందును. మేమేమి చేయుదుము ! నిన్నెన్నిసారులు శ్రమపెట్టుదుము ? వేరొక యుపాయ మేదియుఁ దోచకున్నదని పలికి రాజు పంపిన యుత్తరము చూపెను.

మా మిత్రులు పాండ్యదేశాధీశ్వరులు వ్రాయించిన యుత్తరము చూచికొని మిక్కిలి యానందించితిమి. మాపండితు లీసడుమ దిగ్విజయము చేసికొని వచ్చిన మాట యథార్థమే కాని మీ పట్టణమునకు పోలేదని చెప్పుచున్నారు. ఏది యెట్లున్నను మీ బాల పండితుని పాండిత్య ప్రకర్షము చూడ మిగుల వేడుకగా నున్నది. మా విద్వాంసులు తిరిగితిరిగి యలసి వచ్చిరి. కావున వెండియు వారికి పయనము సెప్పుటకు సంశయించుచున్నాము. మీ బాల విద్వాంసు నొకసారి యిక్కడకు బంపితిరేని తత్ప్రగల్భోపన్యాస శ్రవణంబున శ్రవణానందంబుఁ గావించు కొనియెదను. వారి రాకపోకలయిన విత్తమును సమర్పణ చేసికొనుచున్నాము. ఇట్లు కృష్ణదేవరాయలు. అనియున్న యుత్తరము రెండవ ప్రక్కను ఇప్పుడు మీకుమారుని రాయలయొద్ద కనుపవలసియున్నది. తత్క్షణమె యిక్కడకే పంపవలయునని మలయధ్వజుఁడు వ్రాసెను.

ఆ జాబుఁ జదివికొని దేవగుప్తుండు అన్నా ! నేనిప్పుడు కుముద్వతి కరిగి యచ్చటినుండి విజయనగరమునకుం బోయి రాయలవారి పండితులతోఁ బ్రసంగించెద. ఆ మాట నీవు మలయధ్వజునొద్దకరిగి చెప్పుమని చెప్పవలసిన మాటలన్నియు బోధించి విష్ణుగుప్తునంపెను.

ఆ ప్రసంగ మంతయు విని కళావంతుండు స్వగతంబున సందియ మందుచు విలాసముగా దేవగుప్తుని కిట్లనియెను. నీవీ విష్ణుగుప్తుని కుమారుండ [illegible] తెల్లమైనది. ప్రచ్ఛన్నముగాఁ దిరుగుటకుఁ గారణమేమియో తెలియదు. [illegible] నామంబులు వివరించి నాకు శ్రోత్రానందము గావింపుము. సఖ్యము స[illegible] గదా ? నేను నీకు శిష్యుండ భృత్యుండ నాప్తుండ నగుట నిక్కము [illegible] నన్నుండనని పలికిన విని నవ్వుచు నతండిట్లనియె. నీవును సదాచారి [illegible] కాని యటుల నాకునుఁ దెల్లమయినది. నీ యుదంతము ముందు [illegible] నా కథఁ జెప్పెదనని నుడివిన నక్కపట కళావంతుఁడు మలదిన్ని[illegible] లంకార మగుచుండ నార్యా ! నీవు మంచారపల్లి [illegible] చెప్పెదనని యుత్తరము చెప్పెను.

అప్పుడతండు నీవు గణానిలయ కూఁతురువయినచో నేను మందారవల్లి కుమారుండనేమిటికి కాకుందును ? నీ యుదంత మాద్యంత మెఱింగింపుమని వాక్రుచ్చిన నచ్చెరమందుచు నాసుందరి ఆహా ? నీవు వసుంధరుఁడవని యప్పుడే యనుకొంటి. అందులకే నిన్నాశ్రయించి తిరుగుచుంటి దైవ మభీష్టము సమకూర్చెనని మెచ్చుకొనుచుఁ దానడవిలోఁ బడి బరితపించినది మొదలు నాఁటి తుదదనుక జరిగిన యుదంత మంతయుం జెప్పి నీవీనామముతో నిట్లు తిరుగుటకుఁ గారణ మేమని యడిగినది.

అక్కాంతవిని యతం డక్కజమందుచు సుందరీ ! నీవరణ్యమునం బడితివని యక్షిణ్యాసంభాషణ శ్రవణంబున నాకుఁ దెల్లమయినది కావున నీవు కళావతియని యనుమానము జెందుచుంటిని. దానంజేసియే యనుసరించి తిరుగుటకు సమ్మతించితిని. సంతసమయినది. నావృత్తాంతము వినుము. నీవలెనే నేనును నొకనాఁటి యుదయమున యక్షిణీశైల శిఖరమునఁ బడియుండి నందలి కారణము దెలియక పరితపించుచుండ నొక పరివ్రాజకుఁడు గనంబడిన నతని నాశ్రయించి తత్పర్ణశాలలోఁ బది దినములు వసించితిని. అతండు నన్ను యక్షిణీదేవతకు బలియిచ్చుటకు సిద్ధపడిన గ్రహించి నేనే వాని శిరంబుఁ ద్రొక్కిపెట్టి యమ్మవారికి బలినీయ నుద్యోగించితిని. అట్లు చేసితినేని యక్షిణి ప్రత్యక్షమయి కోరిన కోరికలన్నియుఁ దీర్చునంట వాని పరిదేవనము విని జాలిపడి బ్రహ్మహత్యకు వెఱచి సంపదల లక్ష్యము సేయక వాని ఆదల గౌఱిగి విడిచిపెట్టితిని.

విష్ణుగుప్తుని కథ

తరువాత నద్దేవికటాక్షముననే యాయక్షిణీ శైలమువలీల దాటి జనపదంబులంబడి నడుచుచు నొకనాఁడు మధ్యాహ్నమునకు నీ మహేశ్వరాగ్రహారమున కరుదెంచి యందు విష్ణుగుప్తుం డతిథుల సత్కరించునని విని వారియింటికిం బోయితిని. యజమానుని యనుమతి నందున్న వారు నన్నెక్కుడుగా గౌరవించుచు భోజనము పెట్టిరి. నాఁడు విష్ణుగుప్తుండును భార్యయుం గుడువక యొకగదిలోఁ బండుకొని యేమిటికో విచారింపు చుండిరి. పలుమారు వారి భృత్యులు పోయి కుడువరమ్మనిరి. కాని వారిమాట వినిపించుకొనలేదు. అప్పుడు తక్కిన వారును గుడువ మానివేసిరి. ఆవిచారమునకుఁ గారణమేమని నేను వారినడిగిన నాభృత్యులలో నొకఁడు రహస్యముగా నిట్లు చెప్పెను.

అయ్యా! యీదేవగుప్తుండు పాండ్యదేశాధీశ్వరుండయిన మలయధ్వజ మహారాజుగారి యాస్థానపండితుండు. ఆ నృపతి వలనఁ బెక్కు బిరుదములతో నీయగ్రహారము గానుకగాఁ బడసెను. ఇప్పుడాజేవి సభగు రాయలవారి యాస్థాన కవులు దిగ్దంతులని బిరుదములు వహించిన వారు వచ్చిరఁట వారితోఁ బ్రసంగింప రమ్మని యింతకు ముందే యాభూపతి పత్రిక నంపెను. ప్రసంగ సంగరములో వారిం బరాజితులఁ గావించి మాదివాణము ఖ్యాతినిగానక పోయితివేని నీ యగ్రహారము లాగికొని వారికిచ్చి వేయుదుమమని యా పత్రికలో వ్రాయబడి యున్నదఁట. ఇతండు వారి పాండిత్య మగ్గడించుకొని వెఱచుచు నగ్రహారము పోవునని పరితపించు చున్నవాఁడు ఇదియే భోజనము సేయని కారణమని యతఁడు నాకుఁ జెప్పెను.

విష్ణుగుప్తుండు ధర్మశీలుఁడని వినియుంటిని కావున నతనింగావఁదలంచి యాలోపలికింబోయి యతనివిం గాంచి యార్యా! నీవు రాయలవారి పండితులకు వెఱచి భోజనము సేయమానివేసితివఁట కాదా? అయ్యయ్యో! ఇంత యనుచిత మేదిమేనింగలదా? వారితో వాదింప సామర్థ్యము లేకపోయిన మఱియొక తెరువాలో చించు కొనవలయుంగాని యూరక పరితపించిన లాభమేమియున్నది! లెమ్ము. భోజ నము సేయుము. నీకు బదులుగా నేనుబోయి వాదించి వారిం బరాజితులఁ గావించెద నిప్పుడే కాశిలో సకల విద్యల జదువుకొని వచ్చుచుంటి. ప్రసంగ మెచ్చటనైన జరుగునాయని వేడుక జెందుచుంటి. నీ యగ్రహారము నిలిపెదనని పలుకుటయు విని దాతహృప్తుండఁడనిసగంబునోలె నామాటవిని యతండత్యంత సంతోషము జెందుచు మంచము దిగి నన్ను జూచి వెఱగందుచు నిట్లనియె.

అయ్యా! నీ పేరేమి? ఎందుండి వచ్చుచుంటివి? జన్మభూమి యెచ్చట? నీవు బాలుండవే! యా ప్రౌఢులతోఁ బ్రసంగింపఁగలవా? వారి వృత్తాంత మెఱుం గవు వారు సామాన్యులుకారు అందు రామలింగకవి యున్నవాఁడు అతని చెయువులు కిథలుగాఁ జెప్పుకొనుచుందురు. నీ సామర్థ్యము దెలియువరకు నా మనస్సంతాపము వాయదని పలికిన నేనిట్లంటి ఆర్యా! నా పేరు దేవగుప్తుండందురు నా జన్మభూమి మళయాళ దేశములో నొక గ్రామము. కాశినుండి చదువుకొని వచ్చుచున్నాను. ఆ పండితులు నే నెఱుంగనివారుకారు వారిం గెలువగలను వెఱపుడుగుము. భుజింపుమని యతండు నమ్మునట్లు చెప్పితి నప్పుడతం డయ్యా! నీ దేజము చూడ నంతవాఁడవు వలెఁ దోచుచున్నది. కాని నీ విజయమువలన నాకేమి ప్రయోజనమని యడిగిన విని నేనాలోచించి నీ కుమారుండననిపోయి బ్రసంగించెదఁ బుత్రుని పాండిత్య ప్రకర్షము

తండ్రికే ఖ్యాతిఁ దెచ్చుంగాదా? పుత్రాదిచ్ఛేత్ప్ర పరాజయమను నార్యోక్తిని వినియుండ లేదా? యని చెప్పి యతనికి సంతోషము గలిగించితిని.

అప్పుడా బ్రాహ్మణుఁడు లేచి భుజించి నన్ను స్తుతిఁజేయుచు నావిద్యలం బరీక్షించుచు నా దివసము సంతోషముతో వెళ్ళించెను. మఱునాఁడు మలధ్వజుఁ డొక పల్లకి బంపెను. సేనాపతిపుత్రులు కుంకలముల శాలువులును గంధములును దాలిచి యా సిబికనెక్కి యా సభకుఁబోయి విష్ణుగుప్తుని కుమారుండనని చెప్పుకొని ప్రసంగించి వారిం బరాజితులఁ గావించితిని. తరువాత వృత్తాంతము నీవు వినినదియేకదా యని చెప్పిన నప్పడఁతి ప్రహర్ష సాగరంబున మునుంగుచు నిట్లనియె.

కళావతీ వసుంధరుల కథ

ఆర్యా! నీ యౌదార్యంబు నీ దాక్షిణ్యంబు నీసౌశీల్యంబు వేనోళ్ళ గొనియాడదగియున్నది. స్త్రీ సాహజ్యంబు గవ్వగాగణించి సన్యాసిం గరుణించి విడిచిపెట్టితివి. పుత్రుండవని చెప్పికొని విష్ణుగుప్తుం బాలించితి వింతకంటె సాధ్గుణ్యమేమి యున్నది అదియట్లుండె గంధసారి జలకతందంబులఁ జందాడెడు మత్తవేదండంబు తుండంబు బట్టుకొని గండరగండడవై నీ రాజనందనం గాపాడితివన్న మిక్కిలి యాశ్చర్యము గలుగజేయుచున్నది. నీకిట్టిపౌరుష మెక్కడినుండి వచ్చినదని యడిగిన నతండప్పుడు యదిజీ దలంచుకొనుటచే నాకాహస్తిపశ్యమైనదని చెప్పుచు మఱియు నతం డింతీ! నీ పురుషవేషము గడువింతగానున్నది సుమీ! దానఁజేసియే గౌముది తండ్రిమాట గణింపక నిన్నువలచి నీ కుత్తరము వ్రాసినది పెగబోయి యాయొలనాగం బెండిలి యాడరా? యని పరిహసించిన నమ్ముంచుఁబోఁడి యార్యా! కరివెరపున నిన్నా యన్నులమిన్న తిన్నగాఁ జూచుచుపోవుటచే నన్ను వరించినది పోనిండు ఎట్లయినను యా జవరాలు మీకే దాసురాలగుచు యజమానునకు భృత్యుని భృత్యుండును భృత్యుఁడే యగుంగదా? యని పలుకుచు శృంగార విలాసము లంకురింప నప్పంకజాక్షి యపాంగ వీక్షణములతనిపై వ్యాపి పఁ జేసినది. అప్పడపూబోఁడి చూపుకైదువుల నాటించి యవకాశము జేసికొని కుసుమశరుం డక్కుమారుని హృదయంబునఁ బ్రవేశించెను.

ఉ. పున్నమినాఁటిచందురుని • బోలుమొగంబును జిన్నిచన్నులున్
సన్నపుకౌను ముత్తియపు • చాలసరాలు రదాలు మేల్పడా
ఇన్నెకనానిమేసిజిగి • వాలుకనుంగవ గల్గి కూకటుల్
చెన్నువహింప బాల రహి • సేయదె జవ్వన మూనువేళలన్.

గీ. సాటిలేనిమేటి • చక్కఁదనము గల్గి
సకల విద్యలందు • జాణలగుచు
నేకదేశమున వ • సించెడు యువజన
లొకరినొకరు వలచు • టొక్కయరుదె.

అతండు దెందంబునఁ బొడమిన వికారంబుఁ దెలియనీయక యదఁటుకొని బాలా! మనమిప్పుడు పద్మావతీ నగరంబున కరుగుచున్నాము. ఆ చంచలాక్షి యెవ్వరిని వరించునో యా నృపాలుం డెవ్వరికిచ్చి పెండ్లి సేయునో యేమివింతలు జరుగునో చూతముగాక యని పలికిన విని యక్కాలికియు సమ్మతించినది.

పిమ్మట సదాచారి యనుసరించిరా వారిద్దఱు కతిపయ ప్రయాణంబుల నప్పట్టణంబుఁ జేరి చూతలవలనఁ దమరాక నృపాలున కెఱింగించిరి. ఆ భూభర్త యా వార్తవిని సంతసముతో వారిని విచిత్ర సౌధంబున విడియఁ జేసి యుపచారములు నడుపఁ బెక్కండ్రఁ బరిచారకుల నియమించెను. వారి చేరినది మొదలు సదాచారి కళావంతుని దనసొమ్ము ప్రీతింపుమని నిర్బంధింపఁ దొడంగినవిని దేవగుప్తుండు తాతా! నీ వెక్కడికిఁ బోయెదవు? నీవు రాజుతో వియ్యమందవలయును. నీ కుమారునికి రాజపుత్రికనిచ్చి వివాహము చేయుదురంట వస్తువులు పెట్టవలయును సొమ్ము మైన దాచితివేమో తెమ్మని పలికినవిని యా పాఱుండేమియు మాటాడక యవ్వలికిం బోయెను. మఱియు నా వీటి వసుంధరుఁడును గళావంతుఁడును పురీవిశేషములరయఁ దిరుగుచు స్వయంవరము దాపునఁ బోవుచు గొందఱు మాటలాడుకొనుచుండ నందు నిలువంబడి యిట్టు మాట్లాడుకొనిరి.

ప్రథముఁడు — మిత్రమా! సభావిశేషములేమి? చివరకు గౌరవము నెవ్వరి కిచ్చుట నిర్ధారణచేసిరి? నీవు చివరంట నుంటివిగదా?

ద్వితీయుఁడు — మొదటివానికి పెండ్లి చేయవలయునని కొందఱు, రెండవ వానికిఁ జేయుట నీతియని కొందఱు వాదించిరి.

తృతీయుఁడు — మీ మాటలేమియు నాకుఁ దెలియుటలేదు. తత్ప్రశ్నోత్తర మేమియో వివరింపుడు.

ప్రథ — మన రాజుగారి పుత్రిక కొన్నిదినముల క్రిందట చెప్పితిని కదా. ఆ చిన్నది తనతోఁ జదరంగమాడి జయించినవానిని పెండ్లియాడుదునని ప్రతిజ్ఞ చేసికొన్నదట.

తృతీ— ప్రకటనలో నట్లు లేవి గెలిచినవో బదివేలమాడలిప్పింతుననీ నోడినవాని నురిదీయింతుననియు వ్రాయఁబడియున్నది.

ప్రథ — వ్రాఁతలో నామాటలేదుగాని హృదయంబున నట్లు నిశ్చయించు కొన్నఁదట అందులకే బ్రహ్మ క్షత్రియ కులజులేకాని యితరులు పనికిరానని వ్రాయించినది.

తృతీ— పోనిమ్ము ఇప్పుడేమి? మొన్న గళావంతుఁడను విప్రకుమారుఁడు జయించెనుగదా। వానిం బెండ్లి యాడరాదా ? సభలేల ?

ప్రథ — వినుము. మొన్న సీనదుమ పట్టపేనుఁగ మదముడిగి కావించిన యల్లరిలో రాజపుత్రిక బావవలసినదియేకదా.

తృతీ— అవును. అప్పు డెవ్వఁడో యొక విప్రకుమారుఁడు రక్షించెనని చెప్పుకొనిరి. నేనప్పుడు రాలేదు.

ప్రథ— ఆ చిన్నది భయమున వానిం గౌగలించుకొన్నది. కావున వానికే పెండ్లిచేయుట యుచితమని రాజు వానికిఁ దెలియజేసెను.

తృతీ— అతండు కుమార్తెపట్టిన శపథ ప్రవృత్తి యెఱుంగఁడుగాఁబోలు తరువాత ?

ప్రథ— ఆ మాట విని యా బోఁటి యంతరుఁ బూర్వమే కళావంతుం బెండ్లియాడెదనని యతని కుత్తరము వ్రాసియున్నది. కావునఁ దండ్రితో నప్పుడు తన యుద్యమము చెప్పినది.

తృతీ— ఓహో ప్రమాదమే జరిగినది.

ప్రథ— రాజు ధర్మశాస్త్ర ప్రకార మెవ్వరి కీకన్య నిచ్చి పెండ్లిచేయ వలెనని పండితుల బిలిపించి సభ జేయించెను.

తృతీ— అదియా కథాసందర్భము తెలిసినది. తెలిసినది. ఈసారి చెప్పు మనుము.

ద్వితీ— చెప్పుట కేమియున్నది. రాజకన్యలకు స్వయంవరము శాస్త్రములోఁ జెప్పబడియున్నది. కావున నా పూవుఁబోడి మొదట వరించినవాఁడే భర్తయగునని మొదటితెగవారు చెప్పిరి.

తృతీ— రెండవ తెగవా రేమనిరి ?

ద్వితీ— ప్రకటన పత్రికలో సిట్టివిషయమేమియు ప్రాయబడి యుండ లేదు. గెలిచినవాని కప్పుడే పదివేలమాడలు కానుకగానిచ్చివేసిరి. అప్పటిసం... లేమి తరువాత నెప్పుడో వ్రాసిన యుత్తరము ప్రధానమురాదు. ... బడిన వరుడే యర్హుడని రెండవ తెగవారు చెప్పిరి.

ప్రథ— నీకేది యుక్తమని తోచెడిని.

తృతీ— ద్రౌపదిలాగున నమ్మగువ యిరువురం బెండ్లియాడిన యుక్తంగా నుండునని నా యభిప్రాయము.

ప్రథ— నిన్ను రాజుగారు కోరునప్పు డట్లె చెప్పుదువుగానిలే.

తృతీ— అట్లే చెప్పెదను. నాకేమియు భయములేదు. కాలున్న స్త్రీల కట్టి స్వతంత్ర మిచ్చినందులకు రాజుదే తప్పు.

ప్రథ— గొడ్డువీగి కినినబిడ్డకావున నామెకోరినట్టు చేయించెను. ... మిత్రమా తరువాత నేది నిర్ధారణచేసిరో చెప్పుము.

ద్వితీ— ఏది నిశ్చయింపలేదు. వారియిరువురను రప్పించి వారెట్లు చెప్పిన నట్లుచేయుట యుచితమని నిశ్చయించి యంతటితో సభ చాలించిరి.

తృతీ— ఇద్దరు కావలయునని కోరిన నేమిసేయుదురో ? ... ండునా యేమి ? రాజ్యముతోఁగూడ నా పిడియు చక్కఁటున్నదిగదా.

ప్రథ— అప్పుడు నీవు చెప్పినట్లే చేయుదురేమో !

ద్వితీ— అవియుం జూతముగా తొందరయేల ?

అని మాట్లాడికొనుచు వారు నిష్క్రమించిరి.

ఈ సంవాదమంతయు విని నవ్వుకొనుచు వారిలో వాదేదియో మాట్లాడి... యా రాత్రి బసలోనికిం బోయి పండుకొనిరి. అమ్మఱునాడు ప్రాతఃకాలమున నా భూపాలుండు ... సభజేసి యా సభకు వారియిరువురను రప్పించి ... గూర్చుండఁబెట్టి సౌమ్యులారా ! మీరిరువురును ... విన్నపం ... వాలింపవలయును. మా కౌముది పత్రికలో ... సులు మీరు సూచియేయున్నారు. తరువాత ... ఇచ్చితిని. తరువాత ... ... నేను మీరు చాటించిన ...

తెలియపరచితిని. ఇవియే జరిగిన విషయములు. మీలో నెవ్వనికిఁ బెండ్లి చేయవలయునో మీరె చెప్పుడు పండితులు వేరువేర యభిప్రాయములు పఠించి యుపన్యాసముగాఁ జెప్పెను.

అప్పుడు కళావంతుఁడు తనకే యక్కన్యకం బెండ్లి చేయవలయునని యుక్తియుక్తముగా వాదించెను. వాని వచనంబులన్నియు ఖండించుచు వసుంధరఁ డా సుందరిఁ దనకుఁ బెండ్లి సేయవలయునని కోరికొనియెను. ఇరువురి వాదమువిని యజ్ఞపతి డోలాయతమనస్కుండై చేతులుజోడించి యిరువురు సమాధానపడి యొకతెరు పరిగింపుఁడని మిక్కిలి వినయముతోఁ బ్రార్థించిన వసుంధరుం డిట్లనియె.

నరేంద్రా ! యిప్పటిరాజులలోఁ గృష్ణదేవరాయలు పెక్కండ్ర పండితులం బ్రోగుచేసుకొని యాదరింపుచున్నాఁడు. తదాస్థాన పండితులచే దిగ్గంతులని బిరుదములు గలిగియున్నవి. ఇప్పటి విషయము లన్నియుఁ బత్రికలో వ్రాసి యా నృపాలు నొద్ద కనుపుము. మేమునుఁ బోయి యా పండితులతో వాదింతుము మా వాదములు విని యందరి పండితు లేది నిర్ధారణ చేయుదురో యట్లు భావింతువు గాక అందులకు మహీపురమునొౌరచటుచున్నారమని పలికిన సంతసించుచు నప్పుడే యా విషయము లన్నియు పండితులచేత వ్రాయించి యుత్తరముతో గూడ రాయలవారి యాస్థానమునకు బంపెను.

అంతట వసుంధరుండు తన పేరు దేవగుప్తుడనియుఁ గళావతి పేరు కళావంతుడనియు వ్రాయించెను. వారి రాజఁ జారుల వలన విని కృష్ణదేవరాయలు మిగుల సంతసించుచుఁ బూవుఁతోటలో [illegible] [illegible] బసచేశ పెట్టించి యుపహారములఁ గావింప దాయాదుల [illegible] [illegible] [illegible] సంగతి [illegible] తెలియజేసెను. దేవగుప్తుని [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] నాఁడు రాయలవారు పంపిన పత్రికలం [illegible] [illegible] [illegible] [illegible] రామలింగకవి యుంటిరిజని యతనిచేత [illegible] [illegible].

ఆర్యా ! మనము [illegible] [illegible] దేవగుప్తుఁడు వచ్చిన వార్త [illegible] తెలిసియే యుండును. నాఁటి [illegible] పెద్దలో దాటించితిని. వాని [illegible] [illegible] [illegible] [illegible] తెలిసికొనవలయునని [illegible] [illegible] [illegible]. మొన్నటి [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] మనలఁ [illegible] [illegible] [illegible]. మన కంతకంటె యపఖ్యాతియేమున్నది ? సభ [illegible] దాసికుపోయి [illegible]

యాలోచింపుము. నాఁడు మందారవల్లిని జయించినట్లె యిట్లే నీనిం బరాజితుని గావించి మమ్ముఁగాపాడుము. వాని యెదుట బృహస్పతియైనను యవమానింపక విడువఁడు. వాని యెదుట బృహస్పతియయినను నిలువఁజాలఁడు. నీ విప్పుడభయహస్త మిచ్చిన నుందుము కాదంటివేని నాలుబిడ్డలతో నిల్లువిడిచి యెక్కడికేనిం బోవుదుమని శోక వాక్యముగాఁ బ్రార్థించిన విని రామలింగకవి నవ్వుచు నిట్లనియె.

మిత్రులారా ! నే నేమి చేయుదును ? నాకును వాని యెదుట నే మాటయు స్ఫురింపదు. ఏమియుఁ దోచకయే కాదా యా రాజున కిట్లు సత్య ప్రతికలం బంపితిని. అంతటితోఁ బోవుననుకొంటిని గాని వెన్నంటి తరిమికొని వచ్చెను. మఱియుఁ గుమ ద్వంతుఁడు మనలఁ బెద్దగా వర్ణించుచు ధర్మసందేహము దీర్పుఁడని పత్రికల్ వ్రాసెను. దానిలో వీఁడొక వాదియఁట అది యేమియో కాని వానిపేరుఁ దలంచినంతనే యెదద వెఱపుగలుగుచున్నది. నాకును వానితోఁ బ్రసంగించుటకు వాక్కురాదు. మనమంద రము పోయి గూఢముగా వాని నాశ్రయించి ప్రసంగము చేయకుండ నవ్వలసాగనంపు టయే యుచితమని చెప్పుటయు నా పనియు నీ పురస్కారముగనే కావలయునని కోరి కొనిరి.

అప్పు డునాఁడు రాత్రి కొంచెము ప్రొద్దుపోయిన తరువాత నా పండితు లందఱు గుమిగూడి విడిసియున్న పూఁదోటకుఁ బోవుచుండిరి. కృష్ణరాయలు రాత్రులయందప్పుడప్పుడు మారు వేషముతోఁ బ్రజల యభిప్రాయములఁ దెలిసికొను టకై తిరుగుచుండును. నాఁడొక పేదపాఱుని వేషమునఁ దిరుగుచు పండితులు సందడిగా మాటలాడికొనుచుఁ బోవుచుండుట జూచి తానును వారి వెనువెంట గూఢముగా నడచు చుండెను. అది వారెఱుంగక క్రమంబున నా పూఁదోటకుం బోయి యొక పొద రింటిదరి నిలువంబడి తమ రాక పరిచారిక ముఖముగా దేవగుప్తునకుం దెలియఁజేసిరి. ఈ లోపల నృపాలుండు వారిఁ దెలియకుండ లోపలికిఁబోయి యొక వృక్షము దాపునఁ గూరుచుండెను.

అట్టి సమయమున వసుంధరుండును గళావతియు నిట్లు మాటలాడుకొను చుండిరి.

వసుం — కళావతీ ! మనమిచ్చటకు విడిచి నాలుగు సంవత్సరములు దాటి నవి. మనల గుఱించి మనవా రేమనుకొనుచుందురో !

కళా — ఏమనుకొని యెదరు ? సమసితిమని విరక్తులయి యుండెదరు. వసుంధరా ! నాకు మా తల్లిదండ్రుల వేగఁబోయి చూడవలయునని యున్నది. నేను పోవుదునా ?

వసుం — అవశ్యము పోవచ్చును. అంతఃపురమున బ్రవేశింతువుకాఁబోలు నన్నెప్పుడయిన స్మరింతువా ?

కళా — నా హృదయమే నీ యొద్దనుంచి పోవుచున్నాను. అట్లనియెద నేల ?

వసుం — మఱిదిగ్గంతుల ప్రసంగ ప్రకారములాకర్ణించిపోవవా.

కళా — స్వగామమును సఖులఁబోవుట యుచితము కాదు. తరువాత నంతయు వినుము కాదా ?

వసుం — పోవద్దు కౌముదిం బెండ్లియాడు విషయమై పండితులతోఁ బ్రసంగించి పొమ్ము వారేమి చెప్పుదురో చూతము.

కళా — రెండు పనులు నీవే చేయఁగలవు. వాదింపనేమి యున్నది. మేమిరువురము నీ దాసురాండ్ర మయితిమి. మఱియు మా తల్లి చేసిన యపరాధము మఱువవలయునని మిమ్ము వేడుకొనుచున్నదాన.

వసుంధరుడు — మీ తల్లి నాకొక్కనికే యపకారము చేయలేదు మనయిరు వురకుఁ జేసినది కాదా ? అదిగో పండితులు వచ్చుచున్నారు మాటాడకుము.

కళా — వీరి రాకకు గతంబేమియో ?

వసుం — ఏమున్నది ? పిరికితనమే.

అని మాట్లాడుకొనుచుండఁగనే తదనుజ్ఞగైకొని యా విద్వాంసులు లోపలికి వచ్చిరి. వసుంధరుండందఱకు నమస్కరించి వారినుచిత పీఠంబులం గూర్చుండఁ బెట్టెను. అప్పుడు వారాశీర్వాదము చేయుచు నక్షతలతని శిరంబున వైచిరి. అప్పుడు వసుంధరుఁ డార్యులారా ! అమేయసంపన్నమైన బ్రాహ్మణాశీర్వాదము స్వీకరించితి మీరందఱు లోకాతీతులు. ఇట్టి యర్ధరాత్రమున నావద్దకు రాఁ గతంబేమియో యెఱింగింపుఁడని యడిగినఁ బెద్దనార్యుం డిట్లనియె.

పండితకంఠీరవా ! నీవు విద్వాంసుండవైనను ప్రాయంబున మాకంటెఁ జిన్నవాఁడవు కావున నాశీర్వచన పాత్రుండ వయితివి. మా కొక కార్యంబు గలిగియే

...నుండను వచ్చితిమి. మా కామితంబు దీరుతునంటివేని చెప్పుదుమనుటయు సతతం ...లిస్తా యార్యులారా ! మీకు నేను ...తునివండివాఁడ. మీ కార్యంబెట్టిదయినను ...చ్చి మీకు మురిపెము గలుగఁ జేసెద. సంశయింపక నుడువుఁడని పలికిన వారిట్ల ...రి.

మేము చిరకాలమునుండి యాదివాహము నాశ్రయించి కాలక్షేపము చేయు చున్నాము. మా పేరు పెట్టుకొని యెవ్వరో మలయధ్వజుని యాస్థానమున కరుదెంచి సీతోఁ బ్రసంగించి పరాజితులైరని వింటిమి అందలి నిజం బరయు తలంపుతో మా రాజు నిన్నిందు రప్పించెనఁట. రాజులకేమి ? కోడి పందెములఁగట్టి వినోదించు కోడె గాంద్రవలె మనలో మనకుఁ గలహములు గల్పించి యానందించుచుందురు. జయాప జయంబులు దైవా యుత్తములు గదా.

నీవు మంచిపరువములో నుంటివి. నీకు మేమోడిపోయితిమేని మాఘాతులకు లోవమురాఁగలదు. ఒకరికిఁ గీడుగావించి వడసిన విత్తంబుత్తమ మైనదా ? కావున నౌరులకుఁ జెప్పకుండ నీ విక్కడి నుండి యవ్వలికి బోయి మమ్ము గాపాడుము. ఇదియే మా కోరికయని పలికిన సతండు నవ్వుచు నిట్లనియె.

అర్యులారా ! యవశ్యము మీ కోరిక ప్రకారము కావించెదఁ గాని నా కది నింకను గపటముగా మాట్లాడుచున్నారు. అది యుచితము కాదు. నాఁడు మలయ ధ్వజుని యాస్థానమున కరుదెంచినవారు మీరదురు కారా ? నిక్కము చెప్పఁడనియడు గుటయు వారు బాలకా ! మా నోటితో నేమిటికిఁ జెప్పించెదవు ? పెద్దలము గదా మమ్మింతటితో విడిచి పెట్టుమని కోరిరి.

అట్టి సమయమునఁ బ్రచ్ఛన్నముగా నుండి తత్సంభాషణ లన్నియు విను చున్న కృష్ణదేవరాయలు సంతోషము పట్టఁ ...లక రాఁగా లోపలికి వచ్చి తటాలున ...బాలుం గౌఁగిలించుకొనియెను. అతండు రాజని తెలిసికొని పండితులల్లెల్లఁ దెల్ల పోయి చూచుచుండిరి. అప్పుడు రాయలవారు ఓహో ! ...బాతఁ దెవడో తెలియక మీరువెఱచి వీనిని శరణుజొచ్చితిరి. వినుండితండు మన రామలింగకవి కుమారుండువసుందరుఁడు నుండియని చెప్పినంత లేచి రామలింగకవి యేమేమీ ? వీఁడు మావసుందరుఁడా యని పలుకుచు వానిం గ్రుచ్చి యెత్తికన్నుల నానంద బాష్పములు గ్రమ్మ దండ్రీ ! ఇంత ...ల ...దంటివి ? మమ్ము మఱచి వెఱపింప వచ్చితివా ? అయ్యో మీతల్లి నీకొఱకుఁ ...గింతించుచు మంచము పట్టినది. పట్టీ ! నీ వంతలో నెట్లు అంతర్ధాన మయితివి ? నీ

మొగము జూచి నాఁడించుక సందియమంది పోలికయట్లున్నదని యుపేక్షించితి. నీవరిగిన తెఱం గెఱింగింపుమని యడిగెను.

అప్పుడు వసుంధరుండు వారినెల్ల సావకాశముగా గూర్చుండఁ బ్రార్థించి తన వృత్తాంతము కళానిలయ వృత్తాంతము నింతయేని కొరంతవెట్టక పూసగ్రుచ్చినట్లు లామూల చూడముగా నెఱింగించి వారినెల్ల నాశ్చర్యవారధిలో ముంచివేసెను. వారట్లు మాటలాడి కొనుచుండగనే సూర్యోదయమయినది. అప్పుడు రాయలవారు పరమానంద భరితహృదయులై తమ్ముఁజూచి లజ్జావిషాదంబులు బాధింప నొదిగియున్న పుత్రికం గౌగిలించుకొని వియోగదుఃఖ మభినయించుచున్న యా బాలిక నూరడించెను. పవం వడి యా యుదంతమంతయుఁ బట్టణంబునఁ జాటింపంజేసి మంగళతూర్యములతో భద్రగజంబుపై వారి నెక్కించి యూరేగింపుచు నా రాజపంచాస్యుండు వారి నిరువురఁ దల్లులయొద్ద కనిపెను.

మందారవల్లియుఁ గళానిలయము నవత్య దర్శనంబునం జేసి సంతాన వియోగ దుఃఖమునకు నానంద బాష్పోదకము ధారవోసి విడిచి వేసిరి. అప్పుడు రాయలవారు కుముద్వంతునకు వసుంధరుని చారిత్ర మంతయు గూఢముగాఁ దెలియ జేసి నా పుత్రికఁ గళావతి నీతనికి బెండిలిఁజేయ బూయచున్నాను. నీవును గౌముదినిఁ గూడఁ బెండిలిసేయుమని యుత్తరమ్ము వ్రాసెను. పిమ్మట రాయలవారు పట్టణమంతయు నలంకరింపఁజేసి శుభముహూర్తమున బెక్కు వైభవములతో వసుంధరునకుం గళావతి నిచ్చి వివాహము గావించిరి. ఆ కల్యాణము జరిగిన కొన్ని దినములకు కుముద్వంతుండును వసుంధరునిఁ దీసికొనిపోయి కౌముదితోఁ గూడ దనరాజ్యమతని యధీనము జేసి పట్టభద్రుం గావించెను.

వసుంధరుఁడును సిద్ధుల భార్యలతో సుఖింపుచుఁ బెద్దకాలము మహారాజ్యము పాలించెను. అని యెఱింగించి గోపా! యీ కథవలన మందారవల్లి కళానిలయలలో నెవతె విద్వాంసురాలో తెలిసినదా? యని యడిగిన వాడు నమస్కరించుచు స్వామీ! మీరు చెప్పినం దెలియదా! మందారవల్లి కొడుకునకే సమాధానము చెప్ప లేక పరితపించిన కళానిలయ మందారవల్లితో నెట్లు తులవచ్చును. అన్ని గతుల నప్పడతియే శ్రేష్టురాలని చెప్పెను.

మణిసిద్ధుండును వాని బుద్ధి విశేషమునకు మెచ్చుకొనుచు నుచితకాలంబున నాఁగదలి వాఁడు గావడియెత్తుకొని నడుచుచుండఁ దదనంతరావ సథమునకుఁ బోయెను.

మంగళమహాశ్రీవృత్తము

స్వస్తియగుంగాత బుధజాతమున కెప్పుడు ప్రజావితతిభూపతతి ధర్మస్వస్త పథప్రబోధితఘనంబు గమనంబులు చితావసరమందు ననువృష్టుల్ నిస్తులముగాం గనిపు నించుతధరాస్థలి వలించుత సుమంగళ మహాశ్రీ విస్తృత గతిన్సభివృద్ధిమనుగాత సురభిప్రజము వత్సపములతోడన్.

గీ. హవ్యవాహనగుణ వారణాంబుజారి
సంఖ్యనొప్పారు వరశాలిశకమునందు
పనరుచుండ విరోధికృద్వత్సరమున
దీని రచియించి ప్రకటించితిని ధరిత్రి

గద్య. ఇది శ్రీమద్విశ్వనాథ సదనుకంపాసంపాదితకవితా విచిత్రాయ
మునిసుత్రామగోత్ర పవిత్ర మధిర కులకలశ జలనిధి రాకాసు
ముదమిత్రలక్ష్మీనారాయణ పౌత్రకొండయార్యపుత్రసోమి
దేవీగర్భశుక్తిముక్తాఫల విబుధజనాభిరక్షిత సుబ్బన
దీక్షితకవివిరచితంబగు కాశీయాత్రావసథచరిత్ర
మను వచనప్రబంధమందు చతుర్థభాగము

సంపూర్ణము.

శ్రీ శ్రీ శ్రీ



ముద్రణ :
శ్రీ లక్ష్మీ గణేష్ ప్రింటర్స్
విద్యాధరపురం, — విజయవాడ 12.

